ఆంధ్రవాఙ్మయ చరిత్రము

సంక్షిప్తం

పండిత వంగూరి సుబ్బారావు పంతులు

★

రివైజ్డ్ ఎడిషన్

పీఠిక, అనుబంధము

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,

ఆంధ్రశాఖాధ్యక్షులు, మదరాసు విశ్వవిద్యాలయము



894.822
SUB

ప్రకాశకులు

కమలకుటీర్

ప్రెస్ అండ్ పబ్లికేషన్స్

సరసాపురము

కాపీరైట్]

1957

[రు. 10-0-0

Dr. B.R. AMBEDKAR
OPEN UNIVERSITY
CALL NO: 891.82709 ACC. NO: 11264
5013
AUTHOR: సుబ్బారావు, V.
TITLE: తెలుగు వాఙ్మయ చరిత్ర

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

ద్వితీయ ముద్రణము

(రివైజ్డ్ ఎడిషన్)

1957 జనవరి.

894.82709
SUB

సర్వస్వామ్యములును
ప్రకాశకులవే!

ముద్రణము

కమలకుటీర్ ప్రెస్

నరసాపురము.

ఆంధ్ర వాఙ్మయచరిత్రము

I

గ్రంథకర్త

పండిత వంగూరి సుబ్బారావు పంతులు

★

పీఠికకర్త

ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులుగ నుండిన

కీ. శే. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి గారు

★

రివైజ్డు ఎడిషన్

పీఠిక, అనుబంధము

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ.,

ఆంధ్రశాఖాధ్యక్షులు

మదరాసు విశ్వవిద్యాలయము

★

ప్రకాశకులు

కమలకుమార్

ప్రెస్ అండ్ పబ్లికేషన్స్

నరసాపురము

కాపీరైట్] 1957 [రు. 10-0-0

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11268

١١٦

IV



కీ॥ శే॥ శ్రీమతి వంగూరి శేషమాంబ

(గ్రంథకర్త్రి సతీమణి)

జననము - 1890 మరణము - 9-4-1920

అంకితము

నాకీగ్రంథముద్రణమునందు సాయమొనరించుచుఁ దన
యూనారోగ్యము నెక్కువగఁ జెడఁగొట్టుకొని గ్రంథ
ముదర్శనము పూర్తికాకుండఁ బ్రాణములఁ
గోలోల్పాయి ననున్న దుఃఖసముద్రమునముంచి
యీ గ్రంథకుమారి శీర్షోదయమైనవెంటనే
దీనినిఁ దల్లిలేని బిడ్డగాఁ జేసిపోయిన
నా సతీమణి వంగూరి శేషమాంబ కీ
గ్రంథము కన్నీటితో నంకిత
మొనర్చుచున్నాను.

—o—

విషయసూచిక

మొదటి భాగము

విషయము	పుట
(1) గ్రంథకర్త విన్నపము	౧౫
(2) శ్రీరామలింగారెడ్డిగారి పీఠిక	౨౭
(3) శ్రీనిడుదవోలు వేంకటరావుగారి పీఠిక	౩౫
(4) గ్రంథప్రవేశము	I - XLVII
(5) మొదటిప్రకరణము	
ఆంధ్రవాఙ్మయచరిత్రము	1
ఆంధ్రశబ్దోత్పత్తి	2
దేశము, భాష, జాతి	3
ఆంధ్రు లార్యులా?	6
జాతి, అంగములు	9
జాతి, సంప్రదాయములు	10
జాతి, చరిత్రము	11
జాతి, సంఘము, ఆంధ్రత్వము	13
వాఙ్మయచరిత్రప్రాధాన్యము	15
(6) రెండవప్రకరణము	
ఆంధ్రభాష	16
ద్రావిడభాషలు	21
ఆంధ్రభాష	21
భాషానామము	21

విషయము	పుట
తెలుఁగులిపి	25
చారిత్రకయుగములు	31
పొరుగుభాషల సంబంధము	34
(7) మూడవప్రకరణము	
వాఙ్మయ మన నేమి?	39
ఎట్టివాఁడు కవి? ఏది కావ్యము?	45
(8) నాల్గవప్రకరణము	
మతములు, వాఙ్మయము	
బౌద్ధులు	51
జైనులు	52
మతము	54
బ్రాహ్మణమతము (స్మార్తమతము)	59
శైవమతము	64
వైష్ణవులు	75
మాధ్వులు	84
మహమ్మదీయులు	85
క్రైస్తవులు	85
(9) ఐదవప్రకరణము	
ప్రభువులు, ధనవంతులు	
ప్రాచీనాంధ్రులు	89
పల్లవులు	93
చాళుక్యులు	93
చోడులు	94
కాకతీయులు	95

AOUAIOSBIGY

విషయము	పుట
విద్యానగరప్రభువులు	95
రెడ్లు	96
పద్మనాయకులు	97
క్షత్రియులు	99
మహారాష్ట్రులు	101
మధురనాయకులు	103
గద్వాలప్రభువులు	106
కాళహస్తి, కార్వేటి నగరపరిభువులు	,,
తొండమాన్ రాజులు	107
మైసూరు ప్రభువులు	,,
ప్రభువులు; శృంగారము	,,
వాఙ్మయరంగములు	109
ప్రస్తుత వాఙ్మయరంగములు	110
(10) ఆఱవప్రకరణము	
కాలమహిమ, వాఙ్మయాభివృద్ధి	112
(11) ఏడవప్రకరణము	
అజ్ఞాతయుగము	
నన్నయకుఁ బూర్వపు వాఙ్మయస్వరూపము	122
అథర్వణుఁడు	147
మధ్యాక్కరలు	156
(12) ఎనిమిదవప్రకరణము	
నన్నయకుఁ బూర్వపువాఙ్మయము మేల నశించినది?	164
నన్నయయే కొంతకారణము	,,

విషయము	పుట
భీమకవి	167
తిక్కనసోమయాజి	169
జైనులపై ద్వేషము	171
పురాణప్రీతి	172
శైవ వైష్ణవ మతభేదములు	174
మహమ్మదీయులు	175
అజ్ఞానము	176
పండితపుత్రులు	178
తెలుఁగన్న నిరసన	179

(13) తొమ్మిదవపరికరణము

అలభ్యకావ్యములు	185
పరిబంధరత్నాకరాదిగ్రంథములు; వాని వలనఁ దెలియుచున్న కవులు, గ్రంథములు	187
లక్షణగ్రంథములు, వానివలనఁ దెలియు గ్రంథనామములు	194
నన్నయభట్టు	201
అథర్వణుఁడు	207
తిక్కన	,,
ఎఱ్ఱాప్రెగడ	208
నన్నెచోడుఁడు	,,
ప్రతాపరుద్రుఁడు	209
చిమ్మపూడి అమరేశ్వరుఁడు	209
వేములవాడ భీమకవి	,,
పేరమరాజు జక్కన	,,
మంచన్న	213
అనంతామాత్యుఁడు	215

విషయము	పుట.
రావిపాటి తిప్పన్న	216
శ్రీనాథుఁడు	,,
పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు	,,
వెన్నెలకంటి సూరన్న	218
ఈశ్వరభట్ల ఫణిభట్టు	220
పోతరాజు భైరవుఁడు	221

రెండవ భాగము.

(1) పురాణములు	231
పురాణవివరణము	240
పురాణసంఖ్య	242
పురాణభాషాంతరీకరణము	244
మహాభారతము	258
నన్నయభట్టు	260
తిక్కన	262
ఎఱ్ఱాప్రెగడ	264
నాచన సోమనాథుఁడు	,,
రామాయణము	267
రంగనాథుఁడు	,,
భాస్కరుఁడు	268
కుమ్మరి మొల్ల	270
డొంకా గోపినాథుఁడు	271
భాగవతము	272
ఇతరపురాణభాషాంతరీకరణములు	274

విషయము	పుట
(2) ప్రబంధములు	281
ఆంధ్రులు, గోమనులు	284
ప్రబంధలక్షణము	285
ప్రబంధవర్ణనములు	317
(3) ద్విపదకావ్యములు	324
(4) ఏకవృత్తసంకలితములు	326
(5) వీరగీతములు	337
(6) గేయములు	341
(7) శతకములు	353
(8) వచనకావ్యములు	362
(9) దండకములు	382
(10) అనేకార్థగ్రంథములు	391
(11) శాస్త్రీయగ్రంథములు	401
(12) అనుబంధము	406
(13) విశేషవిషయసూచిక	419

ఇందు స్థూలవిభాగములు మాత్రము వివరించితిమి. ఆయావిషయములయందువచ్చు విశేషవిషయముల నామములకు గ్రంథపరిసమాప్తికి బిమ్మట నున్న విశేషవిషయసూచిక (Index) చూచునది. విశేషవిషయసూచిక కూడ విపులముగ వ్రాయలేదు. ముఖ్యవిషయములే నిరూపించియుంటిమి.

అనుబంధము

(శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు)

శాసనవాఙ్మయము	...	438
యక్షగానములు	...	441
ఉదాహరణవాఙ్మయము	...	443
అచ్చఁతెనుఁగు గ్రంథములు	...	445
కవయిత్రులు - వారిరచనలు	...	447

సవరణలు - వివరణలు

పురాణములు	...	449
ప్రబంధములు	...	451
ద్విపదకావ్యములు	...	453
వీరగీతములు	...	455
గేయములు - ప్రజావాఙ్మయము	...	,,
పదవాఙ్మయము - సంకీర్తనలు	...	456
శతకములు	...	457
వచనకావ్యములు	...	,,
దండకములు	...	458
అనేకార్థగ్రంథములు	...	459
చిత్రబంధకవిత్వరచనలు	...	460
శాస్త్రీయగ్రంథములు	...	461
అలభ్యకావ్యములు	...	462
సకలనీతి సమ్మతమునండలి గ్రంథముల పేళ్ళు.	...	466
పురాణములు	...	468

చిత్రపటముల వివరణము

	పేరు.	పుట
(1)	వంగూరి శేషమాంబ ...	ముఖపత్రిము.
(2)	శ్రీ చెలికాని లచ్చారావుగారు	పీఠికతగువాత.
(3)	శ్రీమాన్ రేజేటి అప్పలాచార్యులుగారు	,,
(4)	గ్రంథకర్త ...	౧౨
(5)	శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు	౩౫
(6)	బెజవాడశాసనము	1
(7)	గుణగవిజయాదిత్యనిశాసనము	28
(8)	నందంపూడిశాసనము ...	29
(9)	బుద్ధదేవుఁడు ...	51
(10)	శ్రీ బసవేశ్వరుఁడు ...	64
(11)	శ్రీ త్యాగరాజు ...	84
(12)	చాళుక్యశాసనములపైనుండు రాజముద్ర	93
(13)	శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులు	149
(14)	తిక్కన సోమయాజి ...	262
(15)	తిక్కన నివాసస్థానము ...	264

(16) తిక్కన గంటపుదొర ... 265
(17) శ్రీకృష్ణదేవరాయలు .. 304
(18) కంచర్ల గోపన్నకవి 345
(19) వేమన 353
(20) నాగార్జునుఁడు 414
(21) మొదటిపచనశాసనము ... 439

ఆంధ్రులలేఖన సాధనములు (గ్రంథస్థము)

XVI

XVII

XVIII



శ్రీ శ్రీ పండిత వంగూరి సుబ్బారావు పంతులు

గ్రంథకర్త

విన్నపము

శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండనాయకుఁడును, కళ్యాణమూర్తియు నగు శ్రీ సీతారామచంద్రమూర్తి కరుణాకటాక్షమున నీ గ్రంథము నా శక్తికొలఁది వ్రాసి, ముద్రించి, ముగించితిని.

మనుష్యప్రయత్నములు కేవల దైవాధీనములనికాని, పౌరుషోద్దీపకములనికాని మహాత్ములే సరిగ నిర్ణయింపలేక పోయిరి. కొంద ఱిది యనిరి. కొంద ఱిది యనిరి. కొంద ఱుభయ మనిరి. ఇది నాచే భగవంతుఁడు చేయించెనో, నేనే చేసితినో, నిర్ణయించి తత్త్వవిచారము చేయఁగలశక్తి నాకు లేదు. అందువలన నీ కార్యమునందలి మంచిచెడ్డలు, గౌరవలాఘవములు, గర్వావినయములు, కష్టసుఖములు, నిక్కడ నంతగాఁ జర్చింపవలసినయగత్యము కనఁబడదు. ఆ చర్చకుఁ జాలినంత ఘనకార్య మిది యనియు నే తలంపను.

ఐనను లోకాచారము ననుసరించి కొన్నిసంగతులు మాత్రము మనవిచేయుచున్నాను. ఆంగ్లేయభాషయందున్న వాఙ్మయచరిత్రములు కొన్ని చూచితిని. కన్నడము, అవమవము, మహారాష్ట్రము మొదలగుభాషల కాంగ్లేయమునవ్రాసిన చిన్నచరిత్రముల జూచినప్పు డిట్టిది మనభాషకేల యుండరా

దని తలంచితిని. వ్రాయువా రేరి? అని యోచించితిని. "పెద్ద లెవ్వరును వ్రాయరు. మనమేల వ్రాయరాదు?" అని యూహ జనించినది. శక్తిసామర్థ్యములఁ జర్చించుకొనకుండ నీపనికిఁ గడంగితిని. అనేకమిత్రుల ప్రోత్సాహమునఁ జిన్నచిన్న వ్యాసములుగ వ్రాసినది గ్రంథమైనది. అధైర్యము, భయము, సాహససిద్ధాంతము లుండునేమోయని సందేహము, ఆంధ్రవాణి కలంకారమునూట యటుండ నామెజన్మ జీవిత చరిత్రముల నపవిత్రమొనరించి, చెడ్డరంగులతోఁ జిత్రించెదనా? విద్వద్రంజకులున్నారు - విమర్శించివేయుదురా?" అని త్రోక్కుడు లాడితిని. అనేకదినము లాలోచించితిని. తుదకు "గ్రంథకర్త వినిర్మలభావముతోఁ దనకుఁ దెలిసిన యభిప్రాయములఁ బ్రకటించుటవలనఁ దప్పులేదు. సవిమర్శకగ్రంథములు బయలుదేరవలసినదే. నీసిద్ధాంతములు తప్పైన దిద్దుకొనుము. సదుద్దేశముత్తో నీ కార్యమునకు విమర్శకులు సాయపడిన నీకు లాభమే!" అని ప్రబోధ ముదయించినది. శ్రీరామచంద్రమూర్తిపై భారమువేసి ప్రకటింప సాహసించితిని. శ్రీ శ్రీ చెలికాని లచ్చారావుగారి దయవలన నాకు వలసిన కాగితములు చేకూరినవి.

గ్రంథముద్రణమునకుఁ గారణాంతరములచే రాజ మహేంద్రివరము వచ్చి విద్యానిలయముద్రాధికారులచేతిలోఁ జిక్కుకొంటిని. పనికాదు. విడిచిపో వీలులేదు. పండ్రెండు

వత్సరములనుండి దీర్ఘవ్యాధిచే బీడితురాలగు నాభార్యతో వచ్చి రాజమహేంద్రవరమున నుంటిని. ఆమె యెన్నఁడును విడువని తన యేకపుత్రుని పిఠాపురములో మాతల్లిగారికడ విద్యకొరకు విడిచి, నాత్రో వచ్చి నాకు భోజనసమపాయ మొనరించుటకు రాజమహేంద్రవరమున నుండెను. ఈ మహా గ్రంథము ప్రకటనమొందిన నాకువచ్చు కీర్తిధనములతోఁ దాను భాగము నొందవచ్చునను భ్రాంతివలననే వచ్చినదో— నేఁటికిఁ గొంచె మానోగ్యము కలిగినది -- ఒక్క-సారి నా భర్తకు నేనే స్వయముగఁ బరిచర్యచేసెదననియే వచ్చినదో — అత్యుత్సాహముతో వచ్చినది. రెండుమాసములు పరిచర్యచేసినది. ఆకస్మికముగ న్వాధి తిరుగఁబెట్టినది. లోక మునకుఁ జెప్పుకొనవలసినది లేదు. ఆమె యొకమాసము దిన ములు దివ్యత్వమున నున్నది. అట్టిమాటలు చెప్పినది. నన్ను, నా బిడ్డను, యీ పాడులోకమున, విడిచిపోయినది. నాయీ స్రాతలు స్రాయుచున్న హస్తములే యీమెవ్యాధిపీడితశరీ రము నగ్నిహోత్రమున కర్పించినవి. ఆయగ్నికీల లంపిన హస్తములతోనే యీగ్రంథ మీమెనామ మీచంద్రతారక ముగ నుండవలె ననుకోరికతో నీమె కంకిత మొనర్చితిని. ఇంతకంటె నాహృదయగోళమునందలికంపము నిచ్చటఁ జూపఁదలంప లేదు.

ఈ విపత్తుచే నీగ్రంథము కొంతయాలస్యముగఁ బ్రకటింపవలసివచ్చినది. ప్రస్తుతము నేను చెన్నపురిలో నివసించు

చున్నాను. ఐదారువత్సరములనుండి నన్ను పోషించుచున్న ప్రభువులగు శ్రీచెలికాని లచ్చారావుగారిని, సోదరప్రేమతో జూచి గౌరవించెడి శ్రీధర్త్తారావుగారిని, శ్రీసూర్యారావుగారిని, నన్ను పుత్రవాత్సల్యముతో జూచిన శ్రీపానుగంటి లక్ష్మీనరసింహారావు, జూచి నరసింహమువంతులు గార్లను, పిఠాపురపు మిత్రులను, విడిచి వచ్చితిని. ఇందఱికంటె నధికప్రియమైన యాంధ్రపరిశోధకమహామండలిని విడిచి వచ్చితిని.

నా కీకష్టము తటస్థింపకపూర్వము శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు నా ప్రయత్నములకు సంతసించి, వారి సేసాయమైన కోరినఁ జేయుటకు సంసిద్ధుల మని సెల విచ్చిరి. చిన్నచిన్న కార్యములకంటె పట్టినారిచేఁ బెద్దకార్యములు చేయింపవలె నని శ్రీపిఠేశలింగముపంతులుగారు విడిచిపోయిన కవులచరిత్రము తిరిగి నాచే వ్రాయింపుఁడు వ్రాసెదనంటిని. తప్పక మన మాపని చేయుద మనిరి. ఇప్పుడు కొంతకాలమువఱకు నాకుఁ బిఠాపురనివాసము దుఃఖకారణముగ నుండునని చెన్నపురివచ్చి కవులచరిత్రము వ్రాయుటకు నిశ్చయించుకొంటిని. శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు నాకిక్కడనుండుటకుఁ దగినవసతి నొసంగినారు. శ్రీలచ్చారావుగారు నాకు యథాప్రకార మిక్కడ నున్నను ధన మొసంగుచున్నారు. కడచిన మూఁడువత్సరములనుండియుఁ బనిచేసి యీ గ్రంథముద్రణము ముగించితిని. ముం దీగ్రం

థము బయలుపెట్టి తరువాత కవులచరిత్రమునకుఁ బూను కొనుఁడని శ్రీనాగేశ్వరరావుపంతులుగారు పట్టుపట్టి యిది ప్రకటింపఁజేసిరి. వారిసాయముచేతనే యీ గ్రంథముద్రణము కూడఁ బూర్తిచేయఁగలిగితిని.

ఈ గ్రంథము రెండుభాగములుగా వ్రాసితిని. మొదటి భాగము నన్నయకుఁ బూర్వమనియు, రెండవభాగము పర మనియుఁ జెప్పవచ్చును. మొదటిభాగములో వివిధశీర్షికల క్రిందఁ జర్చించితిని. అందువలన మతములు, ప్రభువులు, కాలము, నని యనేకవిధములఁ జర్చించుటచేఁ బునరుక్తి కనఁబడును. రెండవభాగములో నింకను లక్షణగ్రంథములు, నిఘంటువులు, లోకోక్తులు, యక్షగానములు నని కొన్నిరూప ముల వాఙ్మయచర్చ యొనర్పవలసియున్నది. శాస్త్రీయగ్రంథ ములు, నిఘంటువులు మున్నగునవి యుత్తమవాఙ్మయమునఁ జేరవని సైద్ధగ్రంథాదులఁగూర్చియు నిఘంటు లక్షణగ్రంథ ములఁగూర్చియు వ్రాసిన ప్రకరణములే ప్రకటింపక మానితిని. సామెతలు సంపూర్ణముగ సేకరింపవలసియున్నది. విమర్శింపవలసియున్నది. ఇవి వాఙ్మయమున ముఖ్యవిభాగము నకుఁ జెందినవే యైనను వేఱుగ నితరులు వీనివిషయమై చర్చింపకుండుటచేఁ గొంచెము విపులముగ వ్రాయవలసియు న్నది. వాఙ్మయమునం దివి కొంతవఱకుఁ జేరియుండుటను, ముందివి వివరముగాఁ జర్చింపఁదలంచియు నిందుమానితిని.

అక్కడక్కడ నాధునికుల గ్రంథములఁ బేరొక్కనుచు వచ్చినను, నేను ముఖ్యముగఁ బ్రాచీనాంధ్రవాఙ్మయచరిత్ర మునే మిక్కిలి సంగ్రహముగ నింపవ్రాసితిని. మొదటిభాగము విస్తులవిమర్శనమున కవసరమైన దగుటఁ బెంచి వ్రాసితిని. చిన్నయసూరికిఁ బూర్వవాఙ్మయమే నేను చర్చించితిని. ఆధునికములగు నవలలు, నాటకములు, గీతములు, చరిత్రలు, విమర్శనములు, పత్రికలు, మొదలగువానినిఁగూర్చి నేను వ్రాయలేదు.* "ప్రస్తుతవాఙ్మయమునందు నిలుచునదేదియో చూచుకొని విమర్శించి నిగ్గుతేల్చుకొనువారు మనమనుమలు. వారిపని మనము చేయవలసిన యగత్యము కనఁబడదు. అది మానుటయే క్షేమము. కాని ప్రస్తుతకవులు మరణించిన తరు వాతఁ దమకు వచ్చు గౌరవముకొఱకుఁగాని, అనిశ్చితమగు భవిష్యత్ఫలముకొఱకుఁగాని వారు గ్రంథకరణ మెనర్చుట లేదు." కవి కార్యమునకు ఫలితము లోకకళ్యాణమే! కవి పక్షివలెఁ బాడువాఁడే! "కాని కవులును ధనము కోరుదురు. ప్రస్తుత ప్రభువులయు, ప్రజలయు నాదరణము నపేక్షింతురు. అట్టియెడఁ బేడయు బెల్లము నేకముచేసి ప్రస్తుత కవులగ్రంథ ముల మంచిచెడ్డలు విమర్శింపకపోవుట యన్యాయము." ప్రస్తుత గ్రంథముల మంచిచెడ్డలకు సమానోపేక్ష నిచ్చినచో నుత్తమగ్రంథములు పైకిరావు. ఉత్తమకవులు బయలుదేరరు. మన ముపేక్షవహించిన వర్తమానమునందే మన కన్నుల

---

* Mair's Modern English Literature.

యెనుట నుత్తమకావ్యములు పుట్టుచుండును. ఇవియే ముందు మంచిగ్రంథములని మనసంతతివారు పూజింపనచ్చును. కవి మరణించువఱకు 'సమకాలమువారు మెచ్చక' కావ్యముల నిరసించు మనవారి యలసత్వము తగ్గవలసియున్నది. నాశక్తి యందు నాకంతగాఁ బ్రస్తుతము విశ్వాసము లేక — ప్రస్తుత కవులయెడ న్యాయ మొనరింపలేనేమో యనుభయమున — ఆధునికవాఙ్మయచరిత్రము వ్రాయక విడిచితిని. యక్కుగాన ములు నాటకములలోఁ జేరునవని యిందుమూనితిని.

ఇది వాఙ్మయచరిత్ర సంపూర్ణస్థితియని నేను చెప్పను. పరిథమపర్యత్నముగ వ్రాసితిని. పండితులు విమర్శించి చేయవలసిన మార్పులఁ జెప్పిన వందనములతో నందుకొను చున్నాను. కొన్నిచోట్ల నా యభిప్రాయములు వ్రాసినపిమ్మట సరిగ నట్టివే ప్రసిద్ధాంగ్లేయచరిత్రకారులు వ్రాసినవి చూచి తిని. అప్పుడు నాకుఁ గలిగిన సంతోష మపరిమితము. అట్టివి కొన్ని గ్రంథమధ్యమున నుదాహరించితిని. అవి వివరింపవల సిన యవసరము లేదు.

ఈ గ్రంథమునందలి మొదటిభాగమే మిక్కిలిచిక్కినది. ఈ భాగమునందే నాకుఁ జిక్కులు కలిగినవి. భిన్నాభిప్రాయములకుఁ దావలములు. నేను వ్రాసినవే సిద్ధాంతములు కావని నాకే తెలియును. నా యభిప్రాయములు వ్రాసితిని.

నా సందేహాములు వెల్లడించితిని. అవి సత్యనిర్ణయమునకుఁ దోడ్పడుభావములు పరిశోధకులకుఁ గలిగించినచోదన్యుఁడను.

ఆధునికవాఙ్మయమునం దాంగ్లేయవాసనలు పెక్కులు చేరియున్నవి. ఇవి యన్నియుఁ జర్చించి మనభాష, పదజాలము, వాక్యక్రిమము, శైలి, వాఙ్మయము నెట్టిమార్పులొందినవో ముందుఁ జర్చించుటొనవలసియున్నది.

మనదేశమునందు సత్యమైనవిద్య పలుచనైనది. పాశ్చాత్యవిమర్శనపద్ధతులపై సంస్కృతము చదివినవారరుదు. పరిశోధన లొనరించువారు, ప్రాకృతము, పాలిభాషలు చదివినవారు మిక్కిలి తక్కువ. నావంటి యపండితున కభిప్రాయములే యుండవు. పరిశ్రమలేదు. ఉన్నయభిప్రాయములు వాక్కులలోనికి వచ్చుట కష్టము. మాటలాడినంత మానవుఁడు వ్రాయలేడు. మన దురదృష్టవశముచే మనము వ్రాసినంత యచ్చుపడదు. అచ్చువారి స్థితిగతులు కూడ మారవలసియున్నవి.

చాలవఱకు సిద్ధాంతములు చెప్పవలసినచోట్ల నా యభిప్రాయము లిట్లున్నవని చూపుచునేవచ్చితినిగాని, యాత్మవిశ్వాసములేక స్వతంత్రసిద్ధాంతము లొనర్పలేదు. చరిత్ర రచనకుండవలసిన యావేశము లేనివ్రాఁతలును, స్వవిషయము రాని వ్రాఁతలును వ్రాయక, వీని నుపన్యాసములవలె వ్రాసితిని.

చరిత్రచదువుటకిది సరసమని తలంచి యట్లొనర్చితిని. కేవలము సంవత్సరములు, విషయములు వ్రాసి చరిత్రపఠనము కఠినముగ నొనర్చినచో వాఙ్మయచరిత్రము చదువఁదలంచిన వారికి సులభముగ నుండదని యిట్లొనర్చితిని.

సందర్భానుసారముగఁ గొన్ని ప్రతిమలు ప్రకటించితిని. ఇవి చదువరులకు లాభదాయకములనియే తలంచెదను. ప్రతిమల దయతో నొసంగిన పరిషత్తువారికిని, ఆంధ్రపత్రిక కార్యస్థానమువారికిని, నాకింక ననేకవిధముల సాయపడుచున్న వారికిని నా కృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాను. సిద్ధముచేయవలసిన మఱికొన్ని ముఖ్యప్రతిమలు కొన్ని వీల్లు లేక ప్రకటింపలేదు. ఇవి రెండవ ముద్రణమునఁ జేర్చెదను.

ఈ గ్రంథమునందు గుణములకన్న లోపములే యధికముగనుండును. ఈ గ్రంథముపూచి కినిసిన్నైన మనపెద్దలు సరిన్నైన వాఙ్మయచరిత్రము వ్రాసినచో దీనిపుట్టుక వ్యర్థము కానేరదు.

ఈ గ్రంథరచనమునందుఁ దోడ్పడిన పండితులకు, వారి గ్రంథములకును గృతజ్ఞుఁడను. దీనికిఁ బీఠికవ్రాసి ప్రోత్సహించిన శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి సౌజన్యము, యువకులఁ బ్రోత్సహించుటలో వారికున్న యుత్సాహమును, వారు నా యెడఁజూపిన గౌరవప్రేమలును, నాజన్మ

మధ్యమున పుఱువఁజాలను. గ్రంథమునందు గుణములేకపో
యినను నారు కేవల ప్రోత్సాహముకొఱకు వ్రాసినవారివాక్య
ములు నాకు వినయమునే ప్రసాదింప ననుగ్రహించునని పర
మేశ్వరుని ప్రార్థించుచున్నాను. ఈ పీఠిక నా భార్య మూడు
దినములకు మరణించుననఁగా నాకుఁ జేరినది. ఇది యా మెకుఁ
జదివి వినిపించి "మన గ్రహస్థితి మారినది. అదృష్టదినములు
వచ్చినవి. నీవు మరణింపవు. భయములేదు" అని ధైర్యము
చెప్పితిని. ఈ పీఠిక నాయండే కొంతమార్పు నొందవించినది.
రెండవదారికిఁ గాదు. న్యాయమార్గమునఁనే - వినయమార్గ
మునఁనే - నా గమ్యస్థానము నేను చేరఁగలనని నాకు ధైర్య
మొదవించినది.

గ్రంథముద్రణమునకు వలసిన కాగితముల నొసంగిన
శ్రీ లచ్చాచారావుగారికి భగవంతుఁడు సమస్తైశ్వర్యముల
నొసంగి రక్షించునుగాక! నా కనేకవిధముల సాయమొనర్చిన
మిత్రులందఱకు నివే పదివేలవందనములు!

ఇట్లు
విద్వజ్జనవిధేయుఁడు
వంగూరి సుబ్బారావు.

చెన్నపురి
20--10--1920

ప్రకాశకుల విజ్ఞప్తి

—★—

ఆంధ్ర విద్వల్లోకమునకు నేటికి 'ఆంధ్ర వాఙ్మయ చరిత్రము' యొక్క సవరింపఁబడిన ద్వితీయ ముద్రణమును (Revised Edition) సమర్పించుటకు తగిన అవకాశమును లభింపఁజేసినందులకు విశ్వకళ్యాణమూర్తియగు పరమేశ్వరునకు పుష్పాంజలి నర్పించుచున్నాము.

ప్రఖ్యాతపరిశోధకులుగా – ప్రసిద్ధ గ్రంథరచయితలుగా పేర్గాంచిన కీ. శే. పండిత వంగూరి సుబ్బారావు పంతులుగారి గ్రంథములన్నియును "పండిత వంగూరి సుబ్బారావు పంతులు సంపూర్ణగ్రంథావళి" అను పేరుతో సంపుటములుగా ప్రకటింపఁదలచితిమి. ఆ సంపూర్ణగ్రంథావళిలో మొదటి సంపుట మీ ఆంధ్రవాఙ్మయచరిత్రము.

గ్రంథకర్త తన జీవితకాలములోనే కొన్ని సవరణలు చేసి, కొన్ని భాగములు తీసివైచి, కొన్ని సూచనలు వ్రాసి, యీ గ్రంథముయొక్క సవరింపబడిన పునర్ముద్రణమునకై సిద్ధముచేసియుంచిన ఒక అసంపూర్ణ ప్రతి మాకు లభించినది. ఆ గ్రంథములో గ్రంథకర్త వ్రాసియుంచిన ప్రకారమే సవరణలను యథాతథముగ ముద్రించి బ్రాకెట్లలో (అని ఉన్నది) అని చేర్చినాము. ఇట్లు చేయుటవలన భావిపరిశోధకుల కెక్కువ ప్రయోజనముండునని కొందరు విద్వాంసుల

లొసంగిన సూచనలపై గౌరవముంచి అట్లు ముద్రించినాము. అంతేగాక గ్రంథమునం దనేక సవరణలుకూడ చేయబడినవి.

ఈ గ్రంథము యొక్క యీ ద్వితీయ ముద్రణమును (Revised Edition) ప్రకటించుటలో మాకనేక అమూల్య సలహాలనొసంగి, విశేషముగ ప్రోత్సహించి, తా మొక పీఠిక యును, అనుబంధమును వ్రాసి అనుగ్రహించిన ఉదారహృద యులు, ప్రఖ్యాత పరిశోధకులు, సుప్రసిద్ధ గ్రంథకర్తలు, మదరాసు విశ్వవిద్యాలయాంధ్రశాఖాధ్యక్షులు, మాన్యులు శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ., గారికి మా కృతజ్ఞతానేకవందనము లర్పించుచున్నాము.

ఈ గ్రంథ ముద్రణము విషయమై వినుటతోడనే సంత సించి సహాయమొసర్చిన మా శ్రేయోభిలాషులు, మహారాజ పోషకులు, భాషాభిమానులు, ఉభయవైద్యపరీణులు, ఆగమ పండితులునగు శ్రీమాన్ రేజేటి అప్పలాచార్యులు గారికి మా నమస్కృతులు!

తమ పరిముఖ చిత్రములగు 'తిక్కన సోమయాజి' 'నాగార్జున' చిత్రముల ఫోటో బ్లాకుల నీ గ్రంథములో ప్రక టించుకొనుట కంగీకరించి, దయతోనొసంగిన, అంతర్జాతీయ విఖ్యాతినార్జించిన ప్రఖ్యాతాంధ్ర చిత్రకారులగు శ్రీ అంకాల వేంకటసుబ్బారావుగారికి మేమెంతయు కృతజ్ఞులము!

ఇట్లు

నరసాపురము } దుర్ముఖి సంక్రాంతి. } వంగూరి నరసింహారావు
వ్యవస్థాపకుఁడు, కమలకుటీర్ ప్రెస్ & పబ్లికేషన్స్

పీఠిక

ఆంధ్రనామ్నాయమునకు నేఁడుగదా సరియైనచరిత్ర లభించినది! ఈ భూషణమును సేకూర్చి మాతృభాషకు నూతనరాగమును గల్పించినవారు విద్వద్రసికులైన వంగూరి సుబ్బారావుగారు. ఈ కృతిచేఁ దమకును మన ముద్దులభాషకును గృతార్థతఁ బ్రతిపాదించుకొనిరి. మన యీ మోదమునకుఁ దీఁటగు మనస్సంతుష్టిని వారు వడయుదురయేని వారికి మించిన సుఖజీవు లుండరు.

ఈ గ్రంథ మసమగ్రము.* హారము సంపూర్ణముగాఁ గట్టఁబడకున్నను, వేయఁబడియుండు ప్రతిరత్నమును నిక్కము; నిర్దోషము; అమూల్యము. రాశికైనను గుణముకదా ప్రధానము. రాశియు నిఁకముందు సమగ్రమగును. త్వరలో నీ పారంభమును బూరించి ఘనకావ్యవనయసు ఆంధ్రభాషకు కంఠాభరణముగా వేయుదురని నా పార్థన.

కవులచరిత్రల నసేకులు మహానీయులు ప్రాసియున్నారు. కాని, యవి నూత్నచరిత్రలు కావని నామసవి. భాషాచరిత్రకును కవుల జీవితములకును సంబంధమున్నప్పటికిని అవి రెండును ఒక్కటిగావు. మతిభిన్నములు. కవుల

---

* ఈ గ్రంథము మొదటిభాగము మాత్రమే ప్రకటింపఁదలఁచినప్పుడు ఇట్లు వ్రాసిరి. వారి యాజ్ఞానుసారము గ్రంథము పూర్ణముగనే ప్రకటించితిని.

చరిత్రముల నాయుటలో శ్రీవీరేశలింగముగారు అసాధారణపద్ధతులు, వారికి మించినవారు లేరు. వారి గ్రంథముల యందు చరిత్రశోధన యనఁగా ముఖ్యముగా కాలశోధనయ. కాలనిర్ణయము వారి పరిధానోద్దేశము. ఈరీతి జాతకములు నాయుట అనివార్యమైనను, దానికిని చరిత్రరచనకును వ్యత్యాసమెక్కువ. చరిత్రకారుని వివిధార్థములలో కాల నిర్ణయము ఒక్కటి; అది సమస్తముగాదు, పరిధానముగాదు. మఱి యేయర్థములు పరిధానములనఁగా, పరిణామముయొక్క ఘోరణిని వర్ణించుట, దానియందలి ముఖ్యస్థితులకుండు పరస్పరసంబంధములను విశదీకరించుట; వివిధదశలను నిర్ణయించు హేతువులను వానినుండి పరిభవిల్లుఫలములను వివరించుట; ప్రకృతవిషయము.— అనఁగా భాషాచరిత్రాదులు — ఏరీతి సాంఘిక, ఆర్థిక, రాజకీయాదిపరిస్థితులచే నిర్ణీతములో దానిని వ్యక్తపఱచుట, ఇవి మొదలైనవి. పునోహేతునట్లు జన్మనక్రమము నిరూపించినఁ జాలదు; సంఘముయొక్క అంగములయు, వ్యాపారములయు, తద్వికారములయు కారణములనారసి, మార్పులన్నియు సహేతుకములనియు, సహజములనియు నిర్ణయించి, వ్యష్టిసమిష్టులకుఁ గల సంబంధములను జూపి, చరితముయొక్క ఐక్యమును ప్రకటించుట చారిత్రికుని కర్తవ్యము.

ఐక్య మనఁగా నిర్వికారస్థితి కాదు; కేవలత్వము కాలాధీనులమైన మనయందుఁ జెల్లుభాగ్యము కాదు. పుట్టి,

పెరిగి, చచ్చులోపల నెన్నియోమాఱ్ఱులఁ జెందినవాఁడ
య్యును, మనుష్యుఁడు ఒకఁడుగ భావింపఁబడియెడిని.
తానును అట్లే భావించును. దశదశకును భిన్నుఁడైన వేఱొ
కఁడుగా గణింపఁబడఁడు. పదియేం డ్లప్పుడు, ఇరువదిసంవత్స
రముల నాఁడు, ఏఁబదివర్షముల వయస్సైనపిమ్మట, చర్యలు,
భావములు, స్వభావము నెక్కుఁవిధముల మాఱినవైనప్పటికిని
పాత్రము భిన్నుఁడు గాఁడు. కావునఁనేగదా ఇరువది యేండ్ల
ప్పుడుచేసిన అప్పును అరువదియేండ్లప్పుడైనఁ దీర్పవలయు
ననువిధి. "అప్పు దీసిననాఁటికిని నేటికిని నాప్రకృతి యెంతయో
మాఱియున్నది. ఆనాఁటితనమునకును ఈనాఁటితనమునకును
ఏసామ్యము లేదు. కాఁబట్టి యెవఁడో ఇరువదియేండ్ల
మూఢుఁడు చేసిన అప్పును ఈయరువదియేండ్ల సుజ్ఞాని యెందు
నకుఁ దీర్పనవలయును." అని యెవఁడైన వాదించిన వానిని
విచ్చిన్నచేతస్కుఁడని పిచ్చియాస్పత్రికిఁ బంపుదుము. కావున
ఐక్యమునకు నిర్వికారస్థితి ప్రధానముకాదు. వికారములున్నను
ఐక్యస్థితి పూసలలోని దారమట్లు లుండఁగలదు.

హఠాత్తుగ నున్నట్టుండి ఎవఁడైనను "నేను దేవేం
ద్రుఁడను; లోకము లన్నియు నాయధీనములు, నాయింటిలో
వజ్రాయుధమున్నది. రంభాద్యప్సరసలు నృత్యమాడుచు
న్నారు. ఊరివారందఱు ఆ వినోదమును చూచుటకై
రండీ!" యని కేకలు వేసినయెడల వానిని ఉన్మత్తుఁడనియు,

అప్పుడు చేయుకార్యములకును బూర్వము చేసినవానికిని జవాబుదారి కాఁడనియు వానిని దూరస్థునిజేతును. దీనికిఁ గారణము వానియందలినూర్పు సహజపరిణామమునకు విరుద్ధముగనుండుట. అనఁగా సకారణము కాకుండుట. ఇట్లనుటచేఁ బిచ్చియెత్తుటకుఁ గారణములు లేవని యర్థముకాదు. మెదడు క్షీణించుట మొదలగు ఉపాధులు దానికిఁ గారకములు. మఱి అచిత్ప్రభవమచే సృజింపఁబడిన దేవేంద్రత్వము రంభాదులు మిథ్యలనుట.

మొత్తముమీఁద సకారణము, సహేతుకము, సహజము అనునవి సమీపబాంధవ్యముగల తత్త్వము లనియు, అవి కుదిరినచో వికారములున్నను భిన్నత్వ ముండదనియు, ఇట్టి సవికారాభిన్నతయ ఐక్య మను గుణమనియు గ్రహించితి మేని పరిక్కృతవిచారణకుఁ జాలును.

కావున దేశము, సంఘము, భాష ఇత్యాదుల చరిత్ర వర్ణనమున, మార్పులకు నాధారభూతములగు హేతువులను వానిచే నుద్భవించు ఫలములను వివరించి, అవస్థలు ఆవశ్యకము లనియు, అనిరోధ్యము లనియు, చూపితి మేని పరిణామము విఘ్నగుడు లేనిదనియు స్వభావానుసారమనియుఁ జూపినవార మగుదుము.

ఈ తత్త్వప్రదర్శనముచేఁ గలుగు ప్రయోజనము లెవ్వియనిన. (౧) ఐక్య మనునది స్థితియొక్క లక్షణములలో

నొకటి. ప్రపంచమంతయు కార్యకారణబద్ధము. మనము గుర్తించినను గుర్తింపకున్నను అది నిత్యము. అకుంఠితము. ఒక్క భగవంతుని కరుణారసము తప్ప నిర్హేతుకజాయమాన ములు ప్రపంచములో నహి. ఈ యపవర్గము విషయమునం దును భక్తులసాక్ష్యముతప్ప ఇంకేప్రబలసాక్ష్యమును లేక యున్నది. అది యేమాత్రము నమ్మదగినదో నాకుఁ దెలి యదు. ఎట్లును ఈ కలియుగములో దానిప్రచారము తఱు గుడువడినట్లు తోఁచెడిని. కాకయున్న భక్తులతో నిండి యుండు నీదేశము, దురాచారము వలన క్షీయముఁదాల్చిన దయ్యును, ఏల ఆ నిష్కారణకరుణను ఆకర్షించి, యిన్నిశతా బ్దములుగ, నుత్కృష్టస్థితికి రాకయున్నది? నిర్హేతుకజాయ మానమాహాత్మ్యముల నాశ్రయించి మనదోషముల మనము దిద్దికొనకుండుట మూఢమతము. ప్రకృతిలక్షణముల నర యుట శాస్త్రముయొక్కపని. అట్లగుట నీయైక్యతాగుణ మును వివక్షించుట దానిధర్మము. రెండవది అన్నిమా ర్పులు హేతువుల ననుసరించి వచ్చుచున్నవని దృఢముగా గ్రహించితిమేని చాదస్తములు నశించును. మంత్రములు మొదలగు బూటకములమీఁద బుద్ధిపోదు. ప్రతియొక కార్య మునకును దదనుగుణమైన ఫలము అనివార్యమని యెఱింగితి మేని కార్యోత్సాహము ప్రబలును. తద్వారా సంస్కారము లకుఁ బ్రారంభించి, మనముక్తి మనశక్తిలోనిదగుట, దానిని గడింప యత్నింతుము. "కార్యకారణములకును హేతుఫల

ములకును సాంగత్యములేదు. అంతయు దేవునిదయ" అని నమ్మువాఁడు గార్యములుచేసియు ఫలములు కలుగునో కలుగవో అను సందియము చెందియుండుటగానఁ బౌరుషవంతులు గాఁజాలరు. మనదేశస్థులు బీడువడినవారుగా నుండుటకు నిర్హేతుకములు సాధ్యములు అను నమ్మకము మూలకారణము. దీనివలె పౌరుషమును లోలోపలఁదినివేసి జీవితము నిస్సారముచేసెడు చీడపురుగు వేఱొకటిలేదు. కావున ఇంద్రజాలములు, నిర్హేతుకములు, నిష్కారణములు, అవాస్యజములు, ఆకస్మికములు, ప్రకృతియంచు లేవని గ్రహించుట పౌరుషోద్దీపకము. ఈ న్యాయమును ప్రకటించుట మనుష్యులకును దేశమునకును శ్రేయోగౌరవదాయకమగు పని.

కవులయొక్క జీవితములమాత్రము పరిశీలించినచో భాషాసమష్టియొక్క చరిత్రము చక్కగా వేద్యముకానేరదు. వ్యష్టికన్న మొత్తముమీఁద సమష్టి ప్రధానము. వాఙ్మయ సర్వస్వము ఏకసత్తుగాఁగొని చరిత్రశోధనముచేసినవారిలో వంగూరి సుబ్బారావుగారు ప్రథములు. ఈ చరిత్రలోని విషయము లితరగ్రంథములయందును గప్పట్టినప్పటికిని, కర్త గారి దృష్టియు అవి పూర్వంబడిన తీఱును వేఱు. దీనికి మార్గదర్శకములైన గ్రంథములు పాశ్చాత్యభాషలలో వేనవేలున్నవి. మనభాషయందు నాకవి యగోచరములు. ఇటీవల లూయిస్ రైస్‌గారు ప్రాసిన కన్నడ వాఙ్మయచరిత్ర

మును సుబ్బారావుగారు ప్రీతిపదికముగా ననుగమించి యున్నాగు. క్రైస్తవంటి చరిత్రకారోసరుండు చూపిన మార్గము సంభావ్యమని వేఱుగఁ జెప్పవలయునా?


ఆంధ్రవాఙ్మయముయొక్క పరిణామందలి దశలును, వాని హేతువులును ఇందు చక్కగాఁ జూపబడియున్నవి. ఈ విచారణలు తఱుచు సంఘశాస్త్రమునకుఁ జెందినవికాన ఈకర్తగారి దృష్టి, ప్రభుత్వములు, మతములు మొదలగువాని నాక్రమించి వానిచేఁగలిగిన ఫలములను విమర్శించియున్నది. వాఙ్మయచరిత్ర సంఘశాస్త్రసంబంధిగా ప్రాయఁబడియుండుట శ్లాఘనీయమైన విశేషము. అనేకస్థలముల సుబ్బారావుగారు నూతనయోజనముల ప్రయోగించి క్లిష్టార్థములకు నన్వయము నద్భుతభంగి కల్పించియున్నారు. ఇవి మొత్తము మీఁద నెట్టియూహాలకుఁ జేరినవిగాక విమర్శనాపద్ధతి ననుసరించిన దృఢసత్త్వములుగానున్నవి. ఎన్నియోగ్రంథముల పరిశీలించి, పరిశోధనల నెన్నియోచేసి, యట్లు సేకరింపఁబడిన సామగ్రిల తేటతియ్యని విధమున నివేదించియున్నారు. శైలి రసవంతముగాను స్పష్టముగాను ఉన్నది. వాఙ్మయచరిత్ర రచనకు గావలసిన గుణముల నన్నియుఁ దాల్చినట్టి సుబ్బారావుగా రీగ్రంథమున కుద్యోగించుట భాషాభాగ్య మేకాని వేఱుకాదు. వీరికిని వీరి యీ గ్రంథమునకును సర్వ విధముల నభ్యుదయమును జయమును గలుగునుగాక!

బెంగుళూరు

కట్టమంచి రామలింగారెడ్డి

354 A

36B



శ్రీ నిమ్మదవోలు వేంకటరావు ఎం. ఏ.,

ఆంధ్రశాఖాధ్యక్షులు

మదరాసు విశ్వవిద్యాలయము.

శ్రీ:

పీఠిక

ఆధ్యతనకాలమున నాంధ్రసారస్వత ప్రపంచమున నపూర్వమును, నసాధారణమునునగు పరిశ్రమగావించి, ఆంధ్ర వాఙ్మయచరిత్ర రచనకు శ్రీకారముచుట్టినవాగు చిరస్మరణీ యులు వంగూరి సుబ్బారావు పంతులుగారు. వారి యాంధ్ర వాఙ్మయచరిత్ర యిప్పటికి ముప్పదేడేండ్లక్రిందట ముద్రితమై ప్రకటితమైనను నేటికిని యాకాలమునాటి వాఙ్మయపరిస్థితు లను దెలిసికొనుటకది ప్రధానసాధనముగా నున్నది. ఈగ్రం థము ప్రథమముద్రణమున పీఠికాకారచయితలు ప్రసిద్ధ విద్వా నిధులైన కట్టమంచివారు చెప్పినట్లుగా "వాఙ్మయ సర్వ స్వము యేకసత్తుగాగొని చరిత్రశోధనము చేసినవారిలో" వంగూరివారు ప్రథములు. అంతకుముందు తెలుఁగున కవి జీవితములు, కవుల చరిత్రలునూత్రిమే యుండెడివి. వాఙ్మయ పరిణామము దేశము, భాష, జాతి, మతము, వాని పరస్పర సంబంధము ప్రభావములు - రాజకీయ సాంఘిక సారస్వత వ్యవస్థల సమన్వయము - ఆంధ్రజాతి, ఆంధ్రభాష - ఆంధ్ర సాహిత్యముయొక్క ప్రత్యేక విశిష్టత - మున్నగు విషయ వివరణముతో శాస్త్రీయపరిశోధనావిమర్శక పద్ధతులపై మొదట వాఙ్మయచరిత్రమును వంగూరివారు వెలయించిరి.

ఆ వెనుకనే, యీకితి గ్రంథములు వెలువడఁజొచ్చినవి. వానిలోఁ గొన్నింటి నింమ పేర్కొందును.

(1) ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము – కవిత్వవేది.

(2) ఆంధ్రవాఙ్మయచరిత్ర – కీ. శే. శ్రీకాశీనాథుని నాగేశ్వరరావుగారు.

(3) ఆంధ్రకవిత్వచరిత్ర – కీ. శే. భోగరాజు నారాయణమూర్తి

(4) ఆంధ్రకవిత్వచరిత్ర – కీ. శే. బసవరాజు అప్పారావు.

(5) విజయనగరసామ్రాజ్యాంధ్రవాఙ్మయచరిత్ర – కీ. శే. పేకుమళ్ళ అచ్యుతరావు.

ఇట్లు గ్రంథములకే కాక ప్రత్యేక సారస్వతశాఖాపరిణామ చరిత్రలకు ప్రబంధవాఙ్మయము – ద్విపదవాఙ్మయము – యక్షగానవాఙ్మయము – ఉదాహరణవాఙ్మయము – జానపదగేయవాఙ్మయము – వీరశైవవాఙ్మయము – వచనవాఙ్మయము – అను పేళ్ళతో వ్యవహృతమగుటకు సుబ్బారావు గారి రచనయే ప్రాతిపదిక.

ఈ గ్రంథము ప్రథమమున ప్రకటితమైననాటినుండి యాంధ్రవిద్వల్లోకము నాకర్షించినది. క్రీ. శ. 1920 వ సంవత్సరపు టాంధ్రసాహిత్యపరిషన్నివేదికయందు నీ వాఙ్మయ చరిత్రకచన గావించినంమలకు సుబ్బారావుగారి నభినందించుచు పరిషత్తువారు నూటపదార్లు బహుమానమిచ్చుటకు

తిర్మానించిరి. సుబ్బారావుగారి కాసొమ్ము ముట్టినదో లేదో కాని ముద్రణమున మాత్రమావిషయము నిలిచియున్నది. ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము పీఠికలో (1928) కీర్తి శేషులు, కళాప్రపూర్ణులు చిలుకూరి నారాయణరావుగారు గ్రంథప్రాశస్త్యము నిట్లుగ్గడించిరి.

"ఆంధ్రవాఙ్మయచరిత్ర మింతవఱకును గ్రంథ గ్రంథ కర్త నామావళిగనే ఉన్నదిగాని, వాఙ్మయోత్పత్తి వికాసము లనుగాని గుణదోషవిచారమునుగాని చేసి వ్రాసినవారులేరు. కవిజీవితములును, కవిచరిత్రములును వాఙ్మయచరిత్రమందం తటియందును యథాప్రాధాన్యముగ తమతమ స్థానముల యందు నిలిచిననే కాని వాఙ్మయస్వరూప నిరూపణమేర్పడఁ జాలదు. శ్రీ వంగూరి సుబ్బారావుగారి "ఆంధ్రవాఙ్మయ చరిత్రము" క్రొత్తదారి త్రొక్కినది."

1931 సంవత్సరమున - చంచయ్య, భుజంగరావు గారలు ఇంగ్లీషులో రచియించిన History of Telugu Literature అను గ్రంథమున విశేషలింగముపంతులుగారిని వంగూరి సుబ్బారావుగారిని మాత్రమే పేర్కొన్నారు. క్రీ శ. 1949 లో శ్రీ సుబ్బారావుగారి వాఙ్మయసేవ స్వరూపస్వభావాదులు వివరించు నీ క్రింది యుదాహృతిని 'నవ్యాంధ్రసాహిత్యవీథుల' నుండి యుద్ధరించుచున్నాను.

"ఆ కాలములోనే పిఠాపురము దగ్గర చిత్రాడలో చెలికాని లచ్చారావుగారుండేవారు. ఈయనదగ్గర ఆస్థానకవి వంగూరి సుబ్బారావుగారు. ఈయన సామాన్యుఁడుకాఁడు. ఆంధ్రసారస్వతోత్సాహము ఆయనకు ఉన్నంత నే నెన్నఁడు దగ్గర చూడలేదు. ఆయన ప్రేరణముచేత 'రామ విలాస గ్రంథమాల' ఒకటి స్థాపితమైనది. అప్పటి యుగధర్మము నవలారచన. ఈ గ్రంథమాలలోకూడా కొన్ని యెన్నఁదగిన నవలలు ప్రచురింపఁబడినవి. వంగూరి 'ప్రభాతము' ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన నవల. ఈ సుబ్బారావుగారు చిన్న కథలే కాకుండా 'ఆంధ్రవాఙ్మయచరిత్ర'* 'వేమనయోగి!' 'శతక కవులచరిత్ర' అనే గ్రంథాలు రచించినాఁడు. ఈ

---

* ఈయనకు ఆంధ్రాభిమానమెక్కువ. ఈయనా తల్లాప్రగడ సూర్యనారాయణగారూ, భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిగారూ, నేనూ, 1909 ప్రాంతములో పూనాలో జరిగిన "ప్రథమ ఓరియంటల్ కాన్ఫరెన్సు"కు పోయినాము. మాకు ఫెర్గూసన్ కాలేజీ హాస్టలు బసయిచ్చినారు. డాక్టరు గుణీగారు వచ్చి మాకు బసవగైరాలుచూపి సహాయముచేసినారు. ఆ భవనములో కొంతభాగము "మద్రాసు ప్రతినిధులు" అనే శీర్షికతో మద్రాసువారికీ మాకూ కలిపి ప్రత్యేకించినారు. అది సుబ్బారావుగారికి కంటకమైనది. గుణీగారిని పిలిచి *సగంవచ్చిన యింగ్లీషులో "మాకు మద్రాసువారని పించుకోవటము సిగ్గు, మేము ఆంధ్రులము, ఆంధ్రప్రతినిధులని వేరే బల్ల కట్టినదాకా మేము ఆగదములలో ప్రవేశించము" అని గట్టిగా చెప్పినాడు. ఆయన అప్పుడు మార్పించి తెప్పించి కట్టిన తరువాత మేము భవనములో ప్రవేశించినాము. చూచినారా సుబ్బారావుగారికి యెంత పట్టుదలో?

---

* ఇది పొరబాటు అభిప్రాయము. ఇంగ్లీషు ఆయనకు బాగుగనే వచ్చును.

ఆంధ్రవాఙ్మయచరిత్రను ఆంధ్ర పరిశోధక మహామండలి అని ఒకటి స్థాపించి తత్ప్రకాశన పరిచురించినాఁడు. ఇది ఒక నూత నముగా నూతనపద్ధతులమీఁద రచించవలెనని ఉద్దేశించి నాఁడు. కట్టమంచివారు దీనికి పీఠిక రచించినారు. ఆకాల ములో నూతనత్వానికీ, కట్టమంచివారికి అవినాభావ సంబం ధము.

"కవుల జీవితములు మాత్రము పరిశీలించినచో భాషా సమిష్టియొక్క చరిత్రము చక్కగా వేద్యముకానేరదు. వ్యష్టి కన్న మొత్తముమీఁద సమిష్టి ప్రధానము. వాఙ్మయసర్వ స్వము యేకసత్తుగాగొని చరిత్రశోధనము చేసినవారిలో వంగూరి సుబ్బారావుగారు పరిథములు. ఈ చరిత్రలోని విషయములు యితరగ్రంథములలో గన్పట్టినప్పటికినీ, కర్త గారి దృష్టియు నవికూర్చబడినతీరును వేరు. దీనికి పూర్వదర్శ కములైన గ్రంథములు పాశ్చాత్యభాషలలో వేనవేలున్నవి. మన భాషయందు నాకవి యగోచరములు" అన్నారు రెడ్డి గారు పీఠికలో.

రెడ్డిగారి సర్వదృక్పథమూ, సుబ్బారావుగారి గ్రంథ గుణదోషాలూ పై వాక్యాలలోనున్నవి. సుబ్బారావుగారి గ్రంథముమాత్రము నూతన దృక్పథములోనున్నా, సంపూ ర్ణముగాగాని, చాలవఱకుగాని మనఅవసరాన్ని నిర్వర్తింపలే దనీ పట్టిచూస్తే మరొకచోటికి వెళ్లకుండా అధికారముగా

తీసికోదగిన అభిప్రాయాలు లేవనీ, కాని ఆయన చేసిన పని మాత్రము మనము ఆయనకు కృతజ్ఞులమై యుండవలసినదేనని నామనవి. ముఖ్యవిషయానికి అప్రస్తుతాలైన ప్రసంగా లనేకా లందులో నున్నవి. ఆంధ్రవాఙ్మయముయొక్క విశిష్టగుణా లేమిటి అంటే దీనివల్ల తెలుసుకోటానికి వీలులేదు. అంతేగాక 1914 సంవత్సరములో ప్రచురింపబడిన రెడ్డిగారి 'కవిత్వ తత్త్వవిచారము'లో చెప్పిన కొన్నివిషయాల యొక్క పద్ధతి యొక్క ప్రతిధ్వను లందు వినిపిస్తున్నవి.

ఆయనము ఆంధ్రదేశసేవచేయటానికి భగవంతు డాయుచ్చాభగ్య మియ్యలేదు. పొడుగాటికాయం, మంచి మీసం, హస్తభ్రమణాలతో కూడిన మాటలు, గోదావరిజిల్లా ఉచ్చారణ, శరపరంపరగావచ్చే సంభాషణ, నాకు యిప్పటికీ హృదయములో చిత్రితాలైపోయినవి.

ప్రథమభాగము - సంధ్యాకాలము
పుట 146-148 పుటలు.

పై వానినిబట్టి సుబ్బారావుగా రాంధ్రవాఙ్మయ పరిపం చమున నెట్టి యమూల్యకీర్తి గడించిరో, వారి వాఙ్మయ పరిశ్రమ యెట్టిదో వ్యక్తమగుచున్నది.

శ్రీ సుబ్బారావుగారి పరిశ్రమయందున్న విశిష్టగుణ ములు విషయసేకరణము - విషయసంస్కరణము అని చెప్ప వచ్చును. ఈనాటి కొంతమంది వాఙ్మయ పరిశోధకులవలె

గాక, వంగూరివారు సాధ్యమైనవంతవఱకు సాధనసామగ్రి యంతయు సేకరించి, యీ వెనుక రచన సాగించువారు - వారి శతక కవుల చరిత్ర - వేమన మున్నగునవి యిందు కుదాహరణములు. ఆ శతక కవుల చరిత్రలో ఆనాటి కుపలబ్ధములైన ముద్రితాముద్రిత శతకములన్నింటిని సమీక్షించినారు. ఈ పద్ధతివలన వీరేశలింగముగారు విడిచిపెట్టిన యసంఖ్యాకులైన కవులనుగూర్చి మనకు తెలుసుకొనుట కవకాశము గలిగినది.

విషయములను సేకరించి సమన్వయించుటయేకాక, తామొకతూరి ప్రకటించినవెనుక, వెంట వెంటనే వ్రాసిన దానిని తిరిగి సంస్కరించుచునే వచ్చిరి. ఇది యీనాటి *వాఙ్మయచరిత్రకారులు విమర్శకులు ముఖ్యముగా ననుసరింపఁదగినది. ఈ విషయమును స్పష్టముచేయుటకు నేడు పున్ముద్రితమైన యాంధ్రవాఙ్మయచరిత్రమే చక్కని యుదాహరణము. వారు స్వహస్తములతో తమ గ్రంథమున ప్రతిపుటయందును - "ఇది తీసివేయవలెను - ఇది చేర్చవలెను - ఈగ్రంథసూచికలను కూర్పవలయును-విమర్శకావింపవలెను"

---

* దినదినమును వాఙ్మయపరిశోధనవలన నూతనవిషయములు తెలియుచుండగా, ప్రాతవిషయములు పరాస్తములగుచుండగా, నాంధ్రవాఙ్మయ విమర్శకులుమాత్రము తమ రచనల నేనాటివో తిరిగి సంస్కరింపకుండగనే పునర్ముద్రణముగావించి, తమ పలుకుబడిచేతను ప్రాబల్యముచేతను వానిని పఠనీయగ్రంథములుగా నిర్బంధించుట శోచనీయము.

అని యిట్లు వ్రాసికొన్నారు. అప్పటికి క్రొత్తక్రొత్తగా వెలువడిన గ్రంథముల నవలోడించినారు. కాని భగవంతుఁడు వారి కాయుర్భాగ్యము ప్రసాదించలేదు. ఆ గ్రంథము పూర్తిగా వారి సంస్కరణములతో పునర్ముద్రణమునందు భాగ్యమాంధ్రలోకమునకు లభింపలేదు. వాఙ్మయపరిశ్రమ జేయువారల కత్యంతము ననుసరణీయమగునది వారి పద్ధతి యని చెప్పుటయే నా యాశయము.

ఈ గ్రంథము ప్రథమ ముద్రణము నాటికి నేటికి యాంధ్రవాఙ్మయమున పరిశోధన చాలగా పెంపొందినది. ప్రాచీనగ్రంథము లనేకములు బయలుపడినవి. సుపరిష్కృతములై ముద్రితములైనవి. విమర్శనలు వెలువడినవి. అట్టి పరిస్థితులలో నిది తిరిగి యచ్చగుచున్నప్పుడు, నూతనవిషయములు చేర్చుట సమంజసమే యగుచున్నది.

శ్రీ కమలాకుటీర్ ప్రెస్ అండ్ పబ్లికేషన్స్, వ్యవస్థాపకులు, వాఙ్మయాభిమానులు, శ్రీ సుబ్బారావుగారి పుత్రులు నైన నరసింహారావు పంతులుగారు, తమ తండ్రిగారి గ్రంథమును ముద్రించుటకు ముందు, నాతో చాలగా సంప్రతించిరి. నేను శ్రీ సుబ్బారావుగారుచేసిన నాటి పరిశ్రమ లోకమునకు వెల్లడియగునట్లుగా, వారు గ్రంథము నెట్లు సంస్కరించిన స్థితియందున్నదో, అట్లే ముద్రింపుఁడనియు, ననుబంధమున నేడు వెలువడిన నూతనవిషయము

లను, వివరణలను సవరణలను చేర్చెదననియు వ్రాసితిని. వారందుల కంగీకరించి దీనిని సర్వాంగసుందరముగా పునర్ముద్రణము గావించిరి.

నే డాంధ్రదేశమునగల విశ్వవిద్యాలయము లన్నింటియందును ఆనగ్ను, ఎమ్. ఏ. తరగతులకు నాంధ్ర వాఙ్మయ చరిత్రమునకు నీ గ్రంథము పఠనీయముగా నియమితమై యున్నది. కాని గ్రంథము లభింపకపోవుటచే, విద్యార్థులకు, విమర్శకులకు, నే ప్రాచీనగ్రంథ భాండాగారమునందలి ప్రాత ప్రతియో యాధారమగుచుండెడిది. ఆ లోపమునుతీర్చి, యాంధ్రలోకమునకు దీని నందించిన శ్రీనరసింహారావుగారిని మతియొకమాఱు సంభావించుచున్నాను. వాఙ్మయ పరిశ్రమమే ప్రధాన జీవితలక్ష్యముగల నాకీ సదవకాశము లభింపఁజేసినందులకు నా కృతజ్ఞత నిందుమూలముగా తెలుపుకొనుచున్నాను. విశాలాంధ్రదేశమం దెల్లెడల నీ వాఙ్మయచరిత్రము విశ్వవ్యాప్తి నందుగావుత.

ఇతి శివమ్.

చెన్నపురి
దుర్ముఖి సంక్రాంతి

నిడుదవోలు వేంకటరావు.

5n



శ్రీ॥ వే॥ శ్రీ చెలికాని లచ్చారావుగారు

(పుట్టినతేదీ మొదలగునవి - పోటుకరులు)

మహారాజ పోషకులు.




ఉభయవైద్యప్రవీణ, ఆగమపండిత

శ్రీమాన్ రేజేటి అప్పలాచార్యులుగారు.

18

ఆంధ్రుల లేఖనసాధనములు.



(3) మట్టిసిరాబుడ్డి, బాతుకలము.

---

(1) "ఇంచు నీవిపుడు వ్రాలిడుమని యాకుగంటము చేతికిచ్చె"

పరమయోగివిలాసము. 5 ఆ

(2) "పటములందు నాగరలిపి బ్రిస్ఫుటముగ
వరమషీతూలికా రేఖ వ్రాసినట్టి
యర్హాతాగమగ్రింథమత్యాదరమున
సరసఁబఠియింప బోధించుసద్గురుండు

కాశిఖండము. 6 ఆ.

పటము - కాగితము; మషి-సిరా: తూలిక - కలము.

న. వీరరాజుగారు [ఉగాది 4, పుట 75




(4) దుబ్బుకలము.



(5) నెమలికలము



(6) పొన్నుగల గంటము.




(7) గంటము, కత్తి తలగలది.




(8) మడతగంటము, కత్తి.

ఆంధ్రుల

లేఖనసాధనములు.



(1) శిలాశాసనము చెక్కువిధము.



(2) రాగిశాసనము చెక్కు-విధము.

గ్రంథప్రవేశము.

ఇంతవఱకుఁ గవిజీవితముల యందును గవుల చరిత్ర మునందును నన్నయకాలమునుండి యున్న కవుల చరిత్రమును వివరించియున్నారు. ఆంధ్రకవుల చరిత్ర మప్పటినుండియే స్పష్టముగాఁ దెలియుచున్నను దత్పూర్వ మాంధ్రభాష, వాఙ్మయము నున్నవా లేవా యను వివాదములు విరివిగ బయలుదేరియున్నవి. ఆ వివరము లిచ్చట వివరింపవలసిన యగత్యము లేకున్నను, భాష యెట్లుపుట్టును? మానవుఁడే భాషను మాటలాడుటయేమి? భాషకు మానవునకుఁగల సంబంధమెద్ది? యను విషయములను మనము జర్చించుకొందము. భాషాచరిత్రము వాఙ్మయచరిత్రముకంటె భిన్నమైనది. ఐనను స్థూలముగఁ బ్రపంచమున నిన్ని భాషలుండుటకుఁగల కారణములు, మన భాష వయ[illegible] మన భాషకు నితరభాషలకుఁగల సంబంధమును జర్చించుకొందము. ఈ చర్చవలన మన వాఙ్మయ ప్రాచీనస్వరూప మేమైనఁ దేలునేమో ప్రయత్నించి చూతము.

భాష - మానవుఁడు.

భాషయనఁగా నేమి? అది యెట్లు పుట్టినది? భాషకు మానవునకుఁగల సంబంధమేమి? అని మనము ముందు విచారింపనగును. భాష యనునది మానవులకున్నట్లే, జంతువులకుఁ గూడ నున్నదని మనపూర్వులు చెప్పుదురు. జ్ఞానమున్న జంతువు తన యభిప్రాయమును వెల్లడించుట కుపయోగించు ధ్వని కాక సాధన విశేషమే భాషయనవచ్చును. సకీసృపములు, జంతువులునుగూడ నభిప్రాయప్రకటనము చేసికొని గుంపులుగాఁగూడి యాహారవిహారము లొనరించుకొనుచున్నవని వాని చేష్టలవలన మనము గ్రహింపవచ్చును. భయమునొందిన కుక్క, పారిపోవుచున్నకుక్క, సంతోషముగనున్న కుక్క, కోపమునొందిన కుక్క, వేఱు వేఱు సమయముల యందు వేఱు వేఱు ధ్వనుల, చేష్టలను జేయుచున్నది. దాని చేష్టలవలన దానిస్థితి మనము గ్రహింపఁగలుగుచున్నాము. కుక్క కృతజ్ఞతను జూపునప్పుడు, సంతోషమునొందినప్పుడు తోఁక నాడించుచున్నది. భయపడినప్పుడు తోఁక ముడుచుచున్నది. శత్రువును జూచినప్పుడు భయంకరముగ మొఱుగుచున్నది. భావప్రదర్శకమగు నీ చేష్టలు, ధ్వనులును నది తన యభిప్రాయముల వెల్లడించుచున్నదని గ్రహించుట కను వగుచున్నది. ఇట్లే పిపీలికము మొదలు బ్రహ్మవఱకు జీవులు భావప్రదర్శనము నభిప్రాయ ప్రకటనమును జేసి నవరసముల వెల్లడించుచున్నట్లు, మనము చూచుచున్నాము. కొన్ని

మనము గ్రహింపఁగలము. కొన్ని గ్రహింపలేము. కొన్ని పక్షులు మనుజునివలె మాటలాడఁగలవు. కాని యవి చిలుకపలుకలే! మానవునిమాటలు మానవేతరులు సంపూర్ణముగ గ్రహింపలేకపోవచ్చును. చిలుక "కూర! తోఁటకూర!" యనినప్పుడు దానికిఁ దోఁటకూర యెట్టిదో తెలిసి పలుకు చున్నదని చెప్పలేము. ఇట్లే మానవుఁడును భిన్నజాతిపక్షుల మాటలను, జంతువులమాటల ననుకరించినను గ్రహింపఁ జాలఁడు! పక్షులభాషలును, జంతువుల పలుకులును గ్రహింపఁగలశక్తి మానవులలోఁ గొందఱకున్నట్లు మన పూర్వులు కథలలో వ్రాసియున్నారు. ఆ కథ లెంతవఱకు సత్యములో మనము చెప్పఁజాలము; కొన్నిజంతువులును బక్షులును మాన వుని మప్పగడచేఁ గొన్నిపనులు చేయును. అవి యజమా నుఁడు కొట్టుననియో, తినుటకుఁ బెట్టుననియో చేయుచు న్నవి. సింహము, యేనుఁగువంటి వన్యమృగములే మానవుని యాజ్ఞలఁ జెల్లించుట జంతుప్రదర్శకశాలలయందుఁ జూచు చున్నాము. ఇంతమాత్రముచే నా జంతువులు మానవభాష నెఱిఁగిన వనఁ జెల్లదు. కాని వానిలో వానికి భాషకాని, యభిప్రాయప్రకటనమున కనువగు సాధనముకాని యున్నదని మన మంగీకరింపవచ్చును. ఇతరజంతువు లన్నిఁటికంటె మానవుఁడు బుద్ధిమంతుఁడని మానవులందురు. మానవుఁడు బుద్ధిమంతుఁడనుట కుదాహరణముగఁ జూపఁదగిన విషయ ములలో ముఖ్యమైనది భాష! ఈ భాష తక్కిన జీవులకు లే దనలేము.

IV

ఈ భాష యెట్లు పుట్టును?

శిశు వుదయించుటతోడనే యేడుపు ప్రారంభమగును. ఈ యేడుపు భూపతనమువలనఁ గలిగిన బాధచేతనో, ఆహారముకొఱకో యైయుండవలెను. ఏదైన నా యేడుపు భావ ప్రదర్శకమైనది. అది భాషకాదా? ఆ శిశువు భాషవచ్చిన తలిదండ్రులచేతులలోఁ బెరిగి పెద్దదగుచున్నఁది. నల్లులు కుట్టినప్పుడు, పాలువలసినప్పుడు, బాధకలిగినప్పుడు శిశువేడ్చును. అది భావప్రదర్శకమైనదికాదా? శిశువున కేడ్పువచ్చినప్పుడెద్దియో బాధకాని కోరికకాని కలదనియు, నవ్వు వచ్చినప్పుడు సుఖమున్నదనియు మనము గ్రహించుచున్నాము. ఇదియే శిశువుభాష. మూఁగయైన శిశువు, జంతువువలె మాటలాడ శక్తిలేని శిశువు, క్రమముగా భాష నేర్చుకొని యభివృద్ధి నొందుచున్నది.

•

తారంగముపాట పాడినప్పుడు శిశువు చేయి త్రిప్పుచున్నది. ముద్దులాడుమాటల గ్రహించి మురియుచున్నది. కండ్లెట్టి జేసిన నేడ్చుచున్నది. మాటలఁ దెలియకపోయినను శిశువు మన యభినయములను, ధ్వనులయందలి భావమును గ్రహింపుగా గ్రహించుచున్నది. కావున మనమందఱము మన భాష మన తలిదండ్రులకడ నేర్చుకొంటిమని యనుకొనుచున్నాము. కాని మన తలిదండ్రు లెచ్చట నేర్చుకొనిరి? వారి తలిదండ్రులకడ. వారు? ఇట్లు వెనుకకుఁబోయిన భాష

కూడ నెప్పుడు ప్రారంభమైనదో దురూహ్యమగుచున్నది. ఈ ప్రకృతి యెట్లాది తెలిసికొనుటకు వీలులేనిదో యట్లే భాషకూడ నెప్పు డెట్లు పుట్టినదో తెలిసికొనుటకు వీలు కనఁబడదు.

ఒకభాషకాని యాభాషయందలి వాఙ్మయముకాని ప్రకృతివలెనే క్రమాభివృద్ధినొంది సంపూర్ణపదార్థముగాఁ గన్పట్టును గాని, యది యొక్కదినమునఁ బుట్టినదికాదు. ఒకమనుష్యుఁ డొకబల్లనో, పటియొకమంచమునో చేసినట్లు భాషకాని ప్రథమకావ్యముకాని నిర్మింపఁదగినది కాదు. మంచముచేయుటకైన వడ్రంగి కొన్నికట్టుకమ్మల సంపాదింప వలెను. ఆ కట్టుకమ్మలైన నొకచెట్టునుండి కోయవలెను. ఆ చెట్టయినఁ గొన్నివత్సరములు పెరిగి పెద్దదికావలెను. అట్లే మానవుఁడు మొదట జంతువులవలె నవయవసంచాలనము వలసను, వికృత ధ్వనులవలనను భావప్రదర్శక మొనర్చి యుండవలెను. మానవుఁ డన్నిజంతువులవలెనే యడవిలోఁ బుట్టి, పెరిగి, జ్ఞానముకలిగి, సింహగర్జనము వినినప్పుడు, పెద్దపులినిఁ జూచినప్పుడు, ఊరు మురిమినప్పుడు నెట్టిభీతినొం దెనో, రాత్రి, నెత్తిఁగినప్పుడు, చంద్రతారావళులఁ గని నప్పుడు, ఫలముల భుజించినప్పుడు, మలయమారుతసుఖముచే నిద్ర నొందినప్పుడు, నెట్టిసుఖపారవశ్యమునందెనో, చలి, వాన, ఎండల కెట్లుతాళెనో, ప్రచండభయంకరమూర్తి

యగు ప్రకృతితో నాదిమానస్థయం దేమిసుఖదుఃఖము లను భవించెనో, ఎట్టిమనోవికారములకుఁ బాల్పడెనో మన మూహించిజాలిపడుటకైన మనహృదయములు చాలవు.

మానవుఁడు జ్ఞానముకలిగి సుఖదుఃఖానుభవజ్ఞానము కలిగినది మొదలు మానవుని బాహ్యశరీరమున నాయానస ములు చిహ్నితమగును. ఆయారసములు చేష్టలచే ధ్వనులచే వెల్లడియగును. మానవుఁడు మొదటఁ జేతితో సంజ్ఞలుచే సియు, దూరముననుండువారినిఁ బిలిచియు, తనవైపునకుఁ జూడనివారికి ధ్వనిచేసియు, నవయవగాత్రిసహాయమునఁ దన భావముల వెల్లడించి యుండునని మనముహించవచ్చును. ఒకసారి పులివచ్చి తనసోదరుఁ డగు మానవునిఁ జంపుటఁ గన్నులారఁ జూచిన మనుజుఁడు రెండవసారి పులి వచ్చిన ప్పుడు భయముచే సాయముకొఱకుఁ బుట్టెత్తుచు గావు కేకలు వైచియుండవలెను. గర్జిను జూచినకోడి భయప్రదర్శకముగ నఱచి పిల్లలఁ బిలచి తెక్కలక్రింద దాఁచునట్లు మానవుఁడును భయంకరమృగముల యలజడికి మిత్రసహాయము నపేక్షించి యఱచి యుండవలెను. ఈ యఱపులు తనకేసిచూడని వారికిఁ బ్రియోజనకరములని, గాత్రిమువలన ధ్వనిచేయుట సులభ మని మానవుఁడు గ్రహించియుండును. అనునిమిషము ప్రాణ మఱచేతనుంచుకొని బ్రిదుకవలసిన యరణ్యజీవనమున లేళ్లు మొదలగు జంతువులు గుంపులు గుంపులుగా, కదుపులు కదు

ఫ్రులుగా జీవించుచుండుట మనము కనుగొనుచున్నాము. సింహము, ఫ్రులి వంటి జంతువులు వనమున కప్పుడు ఫ్రభువులు. అందువలన నవి యన్యోన్యవైరముచే నిప్పటి ప్రభువుల వలె దూరదూరముగ వనభాగములఁ బంచుకొని జీవించుట కలవాటుపడినవి. ప్రాణాపాయమునకు వెఱపుఁజెందు లేళ్ళ వంటి సాధుజంతువు లైకమత్యముచే భయమును వాపుకొన సస్నేహముగఁ బ్రజలవలె గుంపులుగా జీవింప నలవాటుపడినవి. ఈ వన్యమృగముల భయమే మానవుని గ్రామనిర్మాత నొనరించినది. పగలెల్ల మానవుఁ డాహారార్జనమునకు వేఁటకు వనమునం డెల్లయెడఁ దిరిగినను రాత్రి కొకచోటఁ జేరి వన్యమృగములు రాకుండఁ జుట్టును నగ్నికాని, కంచెకాని వేసికొని నిద్రించి జీవించుచుండెను. కంచె కిప్పుడు మనము "వెలుఁగు" పర్యాయపదముగా వాడుచున్నాము. అగ్నికాంతికి జంతువులు భయపడి రాకపోవుట మానవుఁడు కనుపెట్టి వెలుగు (fire-light) వేయుచుండెను. కొన్నిదినములకు నది కినకొలఁది చెట్లుదూరమై కట్టెలుచాలక ముండ్లకంచెను గను పెట్టెను. ఈ ముండ్లకంచెయే మొదట మానవుని నగరప్రాకారము. దీనికందువలన వెలుఁగని పేరువచ్చినదని తోఁచుచున్నది. ఇది క్రిమముగా గ్రామమైనది. ఫ్రులి వచ్చిన గ్రామమున నందఱు నేకమై దానిని భయపెట్టి, విల్లమ్ములఁ ద్రోలువారు. ఈ కంచె క్రిమక్రమముగా నిండ్లక్రింద మాఱియుండవచ్చును. మనుష్యుఁడు సంఘజీవితమునందుఁ బ్రీతిని జూప

వలసి యిట్లయ్యెను. లేనియెడల నెవరిపొలమునందు నాదే కాపుర ముండియుంచురు. మానవులు గుంపులుగానుండి, దేశము నాక్రమించి, గ్రామముల నిర్మించి, నాగరకతనొందు నప్పటి కెంతకాలము పట్టెనో? ఆ వివరములఁ జర్చించుట కిది తావుకాదు.

అనేకభాష లేల పుట్టినవి?

ఈ మహోంధకార జీవితమునందే భాష పుట్టి క్రమముగా వృద్ధియైనది. ప్రపంచమునం దనేకభాగముల ననేకవిధములు భాషలు పుట్టియుండవచ్చును. లేదా మనుజులు క్రమక్రమముగా వృద్ధియైనకొలఁది వేఱుపడి దేశదేశము లాక్రమించుకొని వృద్ధియగుచున్న భాషనే వదలి వేఱువేఱు సావకాశములు, స్థితిగతుల ననుసరించి జీవించుటవలన ప్రత్యేకతకలిగి వేఱువేఱు భాషలుగా మారియుండవచ్చును. ఆ వివాదముగూడ సునిశ్చితముగఁ దేల్పఁదగినది కాదు. ఎవ్వరైన నూహించి వ్రాయవలసినదే? సకారణమగు బుద్ధిమంతుని యూహ లోక మాదరించును. ఒకప్పు డూహ సకారణముగఁ గన్పట్టినను సత్యబద్ధము కాకపోవచ్చును.

భాష మొదట నొక్కటైనను బెక్కులైనను భాషాభేదములకు వివిధప్రదేశములయం దుండువా రాయా ప్రదేశముల యందలి శీతోష్ణస్థితులు, నాహారవిహారములు, వివిధములుగ నుంటవలన వారివారి ధ్వనులు భేదించి వింతభాషలు

కలుగుటకుఁ గారణమైన దని మన మంగీకరింపవచ్చును. ఒక్క-భాషకే రాష్ట్రభేదము ననుసరించి రూపచలనము కనఁబడుచున్నది. కడపమండలము తెలుఁగును, గంజాముమండలము తెలుఁగును, గోదావరిమండలమువాఁడు సులభముగ నేర్పరించి యీభాష యీభాగమునందలి దని నిర్ణయింపఁగలఁడు. కావున దేశ, కాల, పాత్రములు భాషాభేదములుగఁ గన్పట్టుచున్నవి. కావునఁ బ్రపంచమున నెన్నో భాషలు పుట్టినవి. ఏర్పడినవి. అన్నిభాషలవలెనే యాంధ్రభాషయుఁ బుట్టియుండవలెను. వృద్ధి నొందియుండవలెను. ఏర్పడి యుండవలెనుగదా!

కాని భాష తనకెట్లువచ్చినదో మానవుఁ డూహించి స్థిరపఱచుకొనలేకపోయెను. తెలియనిదానికెల్ల దివ్యత్వమా రోపించుట మానవునకు సహజము. ఇది యజ్ఞానదశయందుఁ గలుగును. అంతమాత్రమున నది దోషమని నిందింపరాదు. ఆ దివ్యత్వమునందలి సత్యమును గనుగొనుటయే మనపని.

ఆంగ్లేయులు తమభాష యాకసమునుండి యూడిపడిన దని నమ్మ్నివారు. నే నసత్యము బ్రాయలేదు.

"In former times, as it seemed to be impossible to account for language as a piece of human workmanship, it was readily admitted that it was of divine workmanship, that it really had tumbled down from the sky in some way or

other, and that, curiously enough, man alone of all animals then living upon earth had been able to pick it up." P. 3 Science of Language by Max Muller, 1st Lecture.

కాని భాష యననేమో యెట్టుఁగని మూఁక యుగు మను జుఁడు భాష యొక వేళ నాకసమునుండి పడినను దానిని గ్ర హించుట యెట్లని మోక్షమూలరుగారే యీ వెట్టిసిద్ధాంత మును నిరాకరించుచున్నారు.

అఱవభాషకూడ నిట్లే పుట్టెనని తమిళుల నమ్మకము. అందొక కథ వినుఁడు.

"Agasthiar:— Many are the legends associated with the name of our renowned ascetic sage ** Three of them stand foremost that relate to the supposed origin and diffusion of Tamil language and Literature. The first refers to Agasthiar's collision with the members of the Sanskrit College at Benares and in his prayer to Cundaswamy to teach him a language, in some respects, better and sweeter than the sacred Sanskrit. To indicate that his prayer was granted the house where the sage was, was on a sudden, all perfume, and the swamy ordered him to search a certain corner for it. Agasthiar hurried to the spot, opened a pack in the nook, discovered, to his surprise, a heap of Cadjan volumes,

and fell out exclaiming Tamil! Tamil! (sweet sweet). Afterwards, he took lessons from the swamy and taught the same in the south as Tamil Language. "Tamil. Lit. P. 11"

ఇట్టికథలు మనయాంధ్రభాషనుగూర్చి లేకపోలేదు. ఈగ్రంథమునందే యుద్ధృతమొనరించిన భాతికకళానిధికథను జూడుఁడు!

ఏవిధమునైననేమి భాష నాడుకలోనికి వచ్చినపిమ్మట వాఙ్మయ మారంభమగును. పిమ్మట బుద్ధిమంతులు పరభాషలఁజూచియో, యగత్యము ననుసరించియో లిపికను గొని తమభాషను, భాషయందలి వాఙ్మయమును, వ్రాయుట కారంభింతురు. ఇప్పుడే భాషయందలి వాఙ్మయము సిరపడుటకు సావకాశ మేర్పడును. ఇది ముందుఁబరికింతము.

వాఙ్మయ మెట్లు పుట్టినది?

మానవుఁడు భయంకరమృగములకు భయపడి గ్రామ నిర్మాణాదుల కెట్లు ప్రారంభించినది మైనఁజూపి యూహించి యున్నాము. ఇఁక వాఙ్మయ మెట్లు సృష్టించుకొనినది చూతము. తనతోఁబాటు శరీరధారణ మొనరించి, కంటికగ పడుచు, నుపాయాంతరములచేఁ గొంతవఱకు జయింపఁదగిన మృగముల బాధకంటె నితరబాధలు మానవున కధికమ యైను. ప్రపథమమున నెండ, వాన, చలి, యివి తప్పించు

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
R.P.R.I.
Acc. No.

కొనవలెను. వీనికిని దుస్తులు, గొడుగులు, యింట్లు, చర్మ
ములు, ఆకులు, గుహలు క్రిమముగాఁ గనుపెట్టి తనకు స్వాధీ
నముకాని యీ ప్రకృతిని జయింపకపోయినను బాధలేకుండఁ
దప్పించుకొనుచుండెను. కాని యుగములు, మెఱుపులు,
వానలు, అగ్ని, సూర్యుఁడు, చంద్రుఁడు యివి తెలిసికొనుట
కనువుగానివి. వాన కావలసినప్పుడు కురువవలెను. పంటలు
పండవలెను. అగ్ని కావలసినప్పుడు మండవలెను. భక్ష్యములు
సిద్ధముకావలెను. కావున మానవుని జీవితము పంచభూత
ములమీఁదను సూర్యచంద్రులమీఁద నాధారపడియుండి
నట్లు మాత్రము గ్రహించెను. తెలియని సంగతులకు దివ్య
త్వమారోపించుట మానవస్వభావమనికదా యనుకొంటిమి.
ఈ యుగముల మెఱుపుల వెనుక నెవ్వఁడోయుండి యీ వానలు
యీ యెండలు కల్పించుచున్నాఁడని తలంచెను. వారిశాంతికై
ప్రార్థించెను. పాడెను. భక్తిఁ జూపెను. నివేదన లర్పించెను.
బలు లిచ్చెను. తాను తినునట్లె యీ భూతము లదృశ్యములై
యుండి తానర్పించు బలుల గ్రహించి తృప్తిపడి తనకు సుఖ
మిచ్చునని తలంచెను. ఈ స్థితి యీ నమ్మకములు నభివృద్ధిఁ
జెంది, యీ కర్మలు యీ ప్రార్థనములును వేదము లయ్యెను.

" To know how they prayed and built their earliest altar-fires and offered sacrifice with song is to know how the forefathers of Hindu and Greek and Briton sought divine grace and divine protection. Through them (Vedic Hymns) the

hopes and fears of the singer and his hearers ring in our ears. In them we come face to face with the joys and sorrows, the war and peace, the funerals and festivals of forty centuries ago."

P. 19 The Rigveda and Vedic Religion by A. C. Clayton.

మానవుఁడు పుట్టినప్పటినుండియు సుఖదుఃఖములకుఁ బాలుపడుచున్నాఁడని మన మంగీకరింపకతీరదు. కామక్రోధ మోహాదులకుఁ జిక్కుచున్నాఁడని మన మొప్పుకొనక తప్పదు. తత్తదుచితరసములఁ గురిపించునాకృతులఁ బలుకు చున్నాఁడు. దీనినిఁ గావ్యమొనరించుటయేకదా వాఙ్మయ ప్రారంభము. ఆస్థితిలోఁ బుట్టినవేకదా తొలిపలుకులు. కావు ననే వానికి దివ్యత్వ మూగోపించిరి. అపౌరుషేయము లనిరి. కాకున్న నప్పటిస్థితిలో నెవ్వరు వ్రాసిరని నిర్ణయింపఁగలరు? భూమ్యాకాశములఁ దలక్రిం దొనర్చినను వేదముల కంటెఁ బ్రాచీనగ్రంథములఁ జూపువఱకుఁ జరిత్రకారులవి పౌరుషేయము లని బుజువుచేయలేరు. కేవల శాస్త్రీయదృష్టి (Scientific vision) తో నవి యెవ్వరో పురుషులే వ్రాసి యుండవలె ననితీర్మానింపఁగలరు.

—: ఆదిఁకావ్యము :—

ఏభాషకైన నాదికావ్య మని యెచ్చటను నుండదు. ఒకవేళ నుండినను మన కగపడుచున్న కావ్యములలో నది

యాదికావ్యము కావచ్చునుకాని యదియే యాదికావ్యము సత్యముగఁ గానేకదు. మానవుఁడు ప్రకృతిసంబంధమున నానందస్వరూపుఁడై తీయుకూనురాగములసంగీతమే యాది కావ్య మని నాయభిప్రాయము. మనుజుఁ డడవిలో సంచరించు చుండ క్షణక్షణము మారుచుఁ గనఁబడు మేఘుమాలికలో, భాగకారణములగు సూర్యోదయ సూర్యాస్తమయములో, వర్షధారలో, కారుమబ్బులో, తీక్ష్ణాతపములో, చిచ్చుబుడ్ల రంగులో, ఇంద్రధనుస్సులో, కని – డిల్లపోయి – పరికించును. కొంతవడికి వెఱగుపడి యొక్కనిట్టూర్పుఁ బుచ్చి తానున్న స్థలము గుర్తించును. తనకు నీప్రకృతికిఁ గలయంతరము తన పర మాణుస్థితిఁ దలంచుకొనును. మఱల మఱచి కూనురాగముఁ దీయును. గంతులువేయును. ఆడును. పాడును. ఈ యావేశ మునందే కవితయున్నది. కాని కాగితము మీఁద కెక్కుట లేదు. కావ్య మగుట లేదు. ఇది కావ్యారంభ మనవచ్చునుఁ మిక్కిలి స్వల్పమైన కవితానందమే కానిండు. ఇప్పుడు పాడిన సంగీతమునందే యానంద మున్నది.

ఈ సంగీత మప్పుడు పుట్టిన కావ్యబీజముల ఫలితమే కానియెడల సంగీతమునకుఁ గళయను పేరుంచుట కే వీలు లేదు. స్వభావము ననుకరించునది కళ. అట్లే స్వభావమునం దలి బాహ్యాంతర ప్రకృతుల భేదములఁ జూపగల కవితయు, చిత్రలేఖనమును గళ లనిపించుకొనగలవు. అవి స్వభావము

నద్దములోఁజూపు ప్రతిఫలముల (reflections) వంటివి. సంగీత మేస్వభావము ననుకరించుచున్నది? ఏ రసమును గలిగించుచున్నది? ఈ కడపటి ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తరము లేకపోలేదు. ఆనందమువలన సంగీతము జనించును. సంగీత మానందజనకమైనది. కాని యిది ప్రకృతికిఁ బ్రతిఫలము కాదు. ఐనను దీనికిఁ గళయనుపేరు వాడుచున్నారు. సంగీతమును గళగా నంగీకరించుట కిందలి పై కవితాబీజములు – అనఁగా మానవునికిఁ గలిగిన యానందమువలన జనించిన దగుట – కలవని నా యాశయము.

– : కళానిర్వచనము. : –

కళానిర్వచన మొనర్చుట కనేకులు ప్రయత్నించిరి. ఆవేశముచేఁ గలిగినయానందమునందుఁ బ్రకృతిని వర్ణించి మానవస్వభావము నద్దములోవలెఁ జూపుట కళ యని కొందఱనిరి. సత్యము కళ యని మఱికొందఱనిరి. ఇవియన్నియుఁ దాము వివరింపలేని విషయములను గూర్చి చెప్పి కప్పదాట్లమాటలుకాని యామాట లెంతమహాత్మ్యములు చెప్పినవైనను సంగతి తెలియనివారి కవి తెలివి నిచ్చునవి కావు. కొన్ని కొంచెము సాహాయ్యపడవచ్చును. ఇందు భిన్నాభిప్రాయములనేకములున్నని. కొందఱు నాటకములోఁ గథ ప్రధానమందురు. ఏకావ్యమైనను గాంతాసమ్మితమై నీతిబోధకముగనుండవలెనందురు. కొందఱు కథప్రధానము కాదు, మానవ

హృదయచలనమునుజూపి స్వభావమును వ్యక్తీకరించినఁజాలు నందుకు. ఈభిన్నాభిప్రాయములమాటయటుండఁగా "టాలు స్టాయి" యనురష్యాదేశప్రఁగవి యొకఁడు "కళ యననేమి?" అని యొకగ్రంథమును వ్రాసెను. అతఁడు పాశ్చాత్యకళల నిరసించి పాశ్చాత్యకళలే కళ లనెను ఈతనిపద్ధతుల ననుసరించియే యిప్పుడు వంగదేశమున నొకపద్ధతి బయలుదేరినది. దీనిని ప్రభుత్వమువాఁకుకూడ నంగీకరించి యున్నారు. అది యొకగుణముకాదు. కళానిర్వచమునకును ప్రభుత్వమునకును గంథమునకు గాడిదకు నున్నంతసంబంధ మున్నందున నది యొకవిశేషము కాదు. ఐనను బాశ్చాత్యకళాస్వరూప మిట్టిదని నిర్ణయించి చెప్పువంగదేశపు విమర్శకుల యభిప్రాయము నాకు దెలిసినంతవఱకుఁ జెప్పెదను. ఈపద్ధతి పాశ్చాత్యదేశములయందలి కొందఱు ప్రసిద్ధవిమర్శకులుకూడ నంగీకరించినట్లు మనము వినుచున్నాము. కళను వంగదేశీయు లిట్లు నిర్వచించినారు.

"భావప్రధానమై మానవుని దైవమునకుఁ దిప్పవలెను. రసాత్మకమై యుండుటయే ప్రధానము. బాహ్య రూపముకంటె భావము ప్రధానము. భావము చూడఁగనే పొడఁగట్టవలెఁ గాని, బాహ్యరూపమునందలి వింతలు భావమును మ్రింగివేయరాదు. ఆంతరప్రకృతికి సంబంధించిన మనోభావములే చూపులకు గోచరింపవలెను. అవి గోచ

రింపకుండ బాహ్యప్రకృతికంగులు చూపరులదృష్టి నాకర్షిం పరాదు. బాహ్యరూపము వికారమైనను భావము ప్రధా నము.'' ఈ పద్ధతుల ననుసరించి చిత్రకళలను ''అవనీంద్ర నాథఠాకూరు, అరవిందఘోషు'' మొదలగు మహాత్ములు విమ ర్శించియున్నారు. రవివర్మ బొమ్మలను వారు విమర్శించి నారు. ''రవివర్మ పాశ్చాత్యకళాప్రదర్శకుఁడుకాని దేశ సంప్రదాయముల నెఱిఁగిన ప్రాచ్యకళాభిజ్ఞుఁడు కాఁడు. ఇతని పౌరాణిక పటములన్నియు బుగ్గగులాబులత్తో, 19--వ శతా బ్దపు చీరలతో, ప్రస్తుత మహారాష్ట్రికాంతల ప్రతిఫలములు. కాలవైపరీత్యము (Anachronism) మాట యటుండఁగా నాతఁడు చిత్రించిన పటములు దివ్యత్వమునుండి మానవత్వ మునకు దిగిపోయినవి. ప్రాచ్యకళలు రాముఁడు, కృష్ణుఁడు వంటి మానవులను దేవతలనుజేసి వారి నభూతపురుషుల నొన రించుచుండి రవివర్మ దేవతలను మానవులుగాఁ జేసివేసి నాఁడు. గరుడ గమనుఁడగు శ్రీవిష్ణువు పూనానగరమునం దలి యిరువురు మహారాష్ట్రికాంతల 19 వ శతాబ్దపువారి నెక్తుకొనిపోవు నట్లుండునుగాని, వారు శ్రీదేవి భూదేవులవలె నుండరు. ద్వాపరము, భారత యుగమునందలి పురుషులు 18 వ శతాబ్దపు పీష్వాల సభలయందలి చొక్కాయిల నెరువుతీసికొని పోయిరి. కాని భారతకాలమునందలి దుస్తులు, భావములు చేష్టలు, నా పటములయందు లేవు. సైగా రవివర్మ బొమ్మలఁ దిలకించుఁడు. స్త్రీ చిత్రములన్నియు నొక్క యచ్చునఁ

గొట్టిన దిమ్మలు. సరస్వతి కిరీటము తీసిన-చో మనమెఱిగిన పద్ధతి-యింటినారి సరస్వతమ్మ యగును. విద్యాధిష్ఠాన దేవత యగు సరస్వతి కుండవలసిన లక్షణము లాబొమ్మయందు లేవు. బొమ్మనుజూచి పేరు చెప్పలేము. రవివర్మ బొమ్మక్రింద ముద్రించిన పేరునుబట్టి చిత్రమును గుర్తింపవలెను. ఆమె పార్వతియని యాతఁడు పేరుంచెను గావునే యామె పార్వతియని మన మనుకొనవలెను గాని పార్వతికుండవలసిన లక్షణము లా బొమ్మలోఁ గనఁబడవు. వరాహావతారము మూఁతిపై 19-వ శతాబ్దపు "గ్లోబు"ను బెట్టి భూమిని ధరించెనని రవివర్మ చూపుచున్నాఁడు. అంతేకాని వరాహావతారమునందలి భావమేమో మనపూర్వ లాబొమ్మను పురాణములో నెట్లు వర్ణించినో - విశేషమును జూపుట కది కల్పించిరో - యాయర్థము బోధయగుటలేదు. పార్వతినే - సీతనే - సరస్వతి యనవచ్చును. వేషములో భేదము కనఁబడదు. పరమపవిత్రమూర్తియగు గాయత్రి చీరకట్టుమడతలు, కంచుకము బిగింపు, పాపిడితీరు, నెట్లున్నవో శకుంతల చీర, రవిక, పాపిడి నట్లేయున్నవి, రంభయు నట్లే చిత్రింపఁబడెను. వేద పురాణకావ్య కాలములయందలి స్త్రీలకు, దేవతలకు, నరులకు, నేభేదమును లేదు. ఇంకొక విశేషము. అన్ని మొగములు నొకటేతీరు. రంభ పటమునే తిలోత్తమ యని యేల యనరాదు? ఆ బొమ్మల మొగములలో, పద్ధతిలో, తీరులో, భేదము కానఁబడదు. పైగాఁ బాశ్చాత్యనాగర

కత, రంగుల డాబునుజూపి రవివర్మ ప్రాచ్య చిత్రలేఖనమును బాడుచేసె'' నని కొందఱి మతము.

ప్రాచ్యకళ యనఁగా ''బుద్ధమూర్తి విగ్రహమును దిలకింపుఁడు. బుద్ధమూర్తి బాహ్యవిగ్రహమది యెప్పుడును గాదు. బుద్ధుని ఛాయాప్రతిబింబమని శిల్పకుని యభిప్రాయము కాదు. బుద్ధవిగ్రహమునుఁ జూడఁగనే యందలి శాంతి మనకుఁ గనఁబడుచున్నది. బుద్ధునికాళ్ళు, మొగము, చేతులు నివి యెప్పుడును బుద్ధుని విట్లుండెనని చూపుట శిల్పకుని యభిప్రాయముకాదు. బుద్ధునిశాంతి, తపస్సు, తేజము, నివి చిహ్నితమగునట్లు చూపుటయే శిల్పకుని యాశయము. బుద్ధుని గుణవిశేషములను జూపుటయే సత్యస్వరూపమైన కళ పరమావధికాని, బుద్ధుని నశ్వరమగు శరీరచ్ఛాయను చిత్రించి నిర్జీవమగు కెమెరా (camera) పనిచేయుటకాదు. రవివర్మ లక్ష్మీవిగ్రహము ప్రక్కనున్న పద్మమును, ప్రక్కనున్న యేనుఁగును దీసివేసిన నావిగ్రహ మెబొమ్మయైనఁ గావచ్చును. ఆ విగ్రహమున కేపేరైనఁ బెట్టవచ్చును. ఇదిగాక రవివర్మ విగ్రహములఁ జూచుటతోడనే మానవులకు సరస్వతి యందు, లక్ష్మియందుఁ గలుగవలసిన పూజ్యభావములకు బదులు, చీరల తళుకును, రవికల సొరును భ్రమఁగొల్పి యొకవిధమయిన మోహమునుఁగూడఁ గలిగించుచున్నవి. సుందరమైన వనిత కనఁబడినప్పుడు మానవునకుఁ గలుగు మనోచలనము మన మారాధించవలసిన స్త్రీ చిత్రములఁ

జూచినప్పుడు కలుగరాదు. సరస్వతిని జూడఁగనే భక్తికలుగ వలెను. సరస్వతి స్తనభారము నసుచరిత్రకారుని వర్ణనల ననుసరించి హెచ్చుతగ్గుగనున్నదా? లేదా? యను స్తనశల్య పరీక్ష పటమును జూడఁగనే చేయవలెనని కోరిక కలుగరాదు. భౌతికశరీరపు మెఱుఁగులు కన్ను నాకర్షింపఁగూడదు. ఆరా ధనస్వరూపమునందలి గుణవిశేషము మనస్సునకుఁ దట్ట వలెను. కావున భావప్రదర్శనమునకై బాహ్యప్రకృతినిఁ గొంతవఱకుఁ బాడుచేసియైన భావమే చూపరులకుఁ బ్రధా నముగ ద్యోతకమగునట్లు చేయవలె" నని యాదర్శక కళాభి జ్ఞులు (Idealistic artists) వాదించుచున్నారు.

"కళ లిన్నివిధముల లేవు. ప్రాచ్యపాశ్చాత్యులకళ లలో రుచిభేదములేకాని వస్తుభేదము లేదు. పై విమర్శకుల మాటలు కవితాకన్య పరిచారిక యగు చిత్రలేఖనమునకుఁ జెందినఁ జెందుఁగాక? మొత్తముమీఁదఁ బాశ్చాత్య లాత్మ లేని శరీరముల సృష్టించిరి. ప్రాచ్యులు శరీరములేని యాత్మ లను సృష్టించిరి. ఈ రెంటిని సమన్వయింపవలె" నని కొందఱు విజ్ఞు లనుచున్నారు. వ్రాయుచున్నారు.

నేను ప్రస్తుతము నాకుఁ దెలిసినంతలో స్వభావోక్తి లక్షణముల ననుసరించి మన వాఙ్మయ మెంతవఱకు సాగినది పరీక్షించి చూచెదను. పాశ్చాత్య విద్యావిశేషముచేఁ గలి గిన యాంగ్లేయవిమర్శకాభిప్రాయముల పద్ధతుల ననుసరించి

కూడ మన వాఙ్మయమెట్లు కనఁబడునో చూచెదను. ఇంకొక దృష్టితోఁ జూచువారి కీయభిప్రాయములు భిన్నముగనుండి నంతమాత్రమున గర్హింపక నా పూనికను మన్నించెదరుగాక!

నేను సంప్రదాయ విరుద్ధముగఁ గేవల పాశ్చాత్యుల యభిప్రాయములతో, మనవారియెడ సానుభూతిలేకుండ మన కవుల గర్హింపను.

షేక్సుపియరు మహాకవియని లోక మంగీకరించినది. నే నామహాకవి కావ్యములఁ జదివి గ్రహించి యానందింప లేనివాఁడ నైనను నా కాతని కళయందు విశ్వాసమున్నది. ఆ దృష్టితో నేను మన వాఙ్మయమును శిఖరమునుండి చూచు పక్షివలె స్థూలముగఁజూచి నా స్వల్పాభిప్రాయముల లిఖించిన సాహసమునకుఁ బెద్దలు మన్నింపకపోరని సాహసించితిని. రుచిభేదము ననుసరించి భిన్నాభిప్రాయములున్నను పాఠకులు దోషములఁ జూపవలదని నా యభిప్రాయముకాదు. షేక్సుపియరును గుఱించి 'కర్నలు ఇంగెర్సాల్‌గారు' వ్రాయుచు నిట్లు సెలవిచ్చియున్నారు.

" He (Shakespeare) was an idealist. He did not, like most writers of our time, take refuge in the real, hiding a lack of genius behind a pretended love of truth. All realities are not poetic, or dramatic or even worth knowing. The real sustains the same relation to the ideal that

a stone does to a statue, or that paint does to a painting. Realism degrades and impoverishes. In no event can a realist be more than an imitator and copyist. According to the realist's philosophy, the wax that recieves and retains an image is an artist." P. 85. Ingersoll's Lectures and Essays (Second series R. P. A. Prints).

"He idealises the common and transfigures all he touches; but he does not preach. He was interested in men and things as they were. He did not seek to change them, but to portray. He was Nature's mirror, and in that mirror Nature saw herself." P. 95. Ingersoll's Lectures and Essays.

షేక్సుపియరు కళయందుఁగూడ భావప్రదర్శకమగు నాదర్శకకళ యున్నదా లేదా యను విషయము నిర్ణయించు భారము చదువరులకు విడుచుచున్నాను.

సింహావలోకనము.

"సంగీతముచేత బేరసారములుడిగె" ననునట్లు సంగీత ప్రసంగముచేఁ గళానిర్వచనమునకుఁ బోయి యసమయమైన యధికప్రసంగ మొనర్చితిని. (పుట 48 ఈ గ్రంథమే చూడుఁడు.) కూనురాగముల సంగీతము క్రిమముగా మారి భావప్రదర్శకమగు మాటలు, పాటలు, పదములును బయలు

దేసును. సామెతలు, బొలుగయాటల సమయములయందలి పాటలు, శ్రమనివారకములగు పదములు నీస్థితిలో ననుభవము హెచ్చినకొలఁది బయలుదేరును. (1) కాళ్లాగజ్జి-కంకాళమ్మా! (2) చందా-మామా-రావే-జాబిల్లి-రావే-కొండ మీఁద-వెండిగిన్నె (3) పిడికెడుబియ్యం పిల్లంగోర్-పిల్లల్లారా రండట్లోయి. మొదలగు పిల్లల పాటలును గవిత్వాంకురములున్నవే! వేదములవలె నీ పదము లెన్ని వేల సంవత్సరములనుండి వాడుకలోనికి వచ్చియున్నవో? భక్తిపాటలు, ఊడుపుపాటలును స్త్రీలలోఁ బురుషులలో నానోట నానోటఁ బడి వ్యాప్తినొందుచున్నవి. అందుఁ బ్రకృతిపరిశీలనమున్నది. ఆవేశమున్నది. కళ యున్నది. ఆనందమున్నది. రసమున్నది. ఇటీవల మనవారిట్టిపాటలయందున్న కవితాగుణమును గను పెట్టి విమర్శనమునకు దొరకొనుట మనవారి వాఙ్మయపరిశోధనప్రీతిని వెల్లడించుచున్నది.* కాని వానినిప్పుడు విద్యాధికు లనుకరించి వ్రాయవలెననుట మానవుని నాగరకతను వెనుకకుఁ బంపనెంచుట. అవి కూర్చు విద్యలాని కవులు పామరులయం దిప్పటికి నున్నారు.

లిపి లేనప్పుడు వాఙ్మయ ముండునా?

లిపి వచ్చినపిమ్మట నీ పదములు, పాటలును గ్రంథమగును. ఇప్పటినుండి వాఙ్మయము సుస్థిరమై పెరుగుట

---

* శ్రీ పు. సూరిశాస్త్రిగారి వ్యాసము, గ్రంథాలయసర్వస్వము.

కారంభమగునని పైనఁ జెప్పియున్నాను. చదువురాని మన స్త్రీలు పూర్వము "కుచ్చలకథ, లంకాయాగము" మొదలగు పాటలు పెద్దవైనను భారంభమునుండి చివరవఱకు వప్పఁజెప్పఁగలిగి యుండెడివారు. ఇంతయేల? జంగముపాటలు, వీరగీతములు (Ballads) బొబ్బిలిపాట మొదలగునవి దాసరులును, ఊడ్పుపాటలు మాలవనితలును నిప్పటికిని యథామూలముగఁ గథానుసారముగ వప్పఁజెప్పఁగలరు. వారక్షరములు వ్రాయలేరు. కావున లిపిలేని సమయమునఁగూడ మనలో వాఙ్మయ ముండవచ్చును. వేదము లిట్లేయుండెనని విజ్ఞులనుచున్నారు. వేదకాలమునాఁటికి లిపిలేదని నా యభిప్రాయము కాదు. లిపిసహాయము లేకుండ వాఙ్మయ ముండ గలదని నా యభిప్రాయము.

"* * Professor Macdonell points out sacred learning in India was for very many centuries, indeed until modern times quite independent of writing" 42 Clayton.

కావున భాష యొకఁడు సృజించెననికాని, వాఙ్మయ మొకఁ డారంభించెననికాని నమ్మఁట వెఱ్ఱితనము. వృక్షములు పెరిగి యడవియైనట్లు, మాటలు పెరిగి భాషయగును. ఆ భాషయందే వనఫలములవలె వాఙ్మయమును బుట్టును. దానిని సంస్కరించి వ్యాకరణబద్ధ మొనరించుటతోడనే శిష్ట వాఙ్మయ మారంభమగును. మనకట్టి వ్యాకరణములు రావణుఁడు, కాణ్వుఁడు, హేమచంద్రుఁడు, పుష్పదంతుఁడు మొదలగువారు వ్రాసిన ట్లధర్వణాదులు చెప్పుచున్నారు.

ఏభాష ముందు ?

ఇట్లు వివిధములైన భాషలు, వాఙ్మయమును బయలు దేరినపిమ్మట భాష ప్రథమస్వరూపము కనుఁగొనవలెనని మన పూర్వులు ప్రయత్నించిరి. అన్ని భాషలకంటె దేవ భాష ప్రాచీనతమైనదని వేదములవలన లోక మంగీకరిం చెను. మొన్న మొన్నటివఱకును బాశ్చాత్యులు దేవభాష నెఱుఁగకపోయినను గ్రీమముగా దానిని గుఱించి తెలిసికొని ప్రపంచ శబ్దశాస్త్రమునకు సంస్కృత వాఙ్మయ మొనర్చిన మేలు వేనోళ్ళఁ బొగడియున్నారు. ఆంధ్రభాషాభూషణాది గ్రంథములు సంస్కృత మెల్ల భాషలకుఁ దల్లివంటిదని వ్రాసి యున్నవి. కాని కొందఱు చరిత్రకారులు తమిళము ప్రాచీన భాషయనియు దానియందు మిక్కిలి ప్రాచీనమైన సంస్కృత సంపర్కములేని వాఙ్మయముండుటచేఁ దెలుఁగు తమిళము నుండి పుట్టినదనియుఁ జెప్పసాగిరి. మనభాష తమిళమునుండి పుట్టినదనుచుండఁగ మా కర్ణాటకమునుండి మీ లిపి పుట్టినదని కన్నడు లనసాగిరి. చూచితిరా! తెలుఁగువారి పదజాల మటు వలది. అక్షర సమామ్నాయము కన్నడులది యైపోగా దెలుఁగునాఁడు భాష, లిపిలేని యనాగరక జాతివారైపోవు చున్నారు. ఇది సత్యమా? మనవారుకూడ నీ సిద్ధాంతము లీవఱకు నమ్మఁచున్నారు. మన పదజాలమునందు సన్నిహి తత్వమున్న కొన్ని పదములుండుటచే మనభాష యటువము నుండి పుట్టినదఁట! తెలుఁగునుండి యటువము పుట్టలేదఁట!

మనకంటె వారికిఁ బ్రాచీన వాఙ్మయ మున్నదఁట! ఇట్టి సిద్ధాంతములు - చూచుటతోడనే సత్యములని కనుపించునవి- పట్టి పరీక్షించిన నొకొక్కప్పు డసత్యములగును. సారూప్య పదము లున్నంతమాత్రమునఁ దెలుఁగు, అబ్బవము, కన్నడ ములకు జన్యజనకసంబంధ ముండనక్కఱలేదు. భాషలో ననేక భాషాపదములు కలియుచుండును. శబ్దకల్పాకరము వనుసరించి మన తెలుఁగులో 12,337 దేశ్యపదములును, 14,814 సంస్కృతములు నున్నవని పరిశోధకులు లెక్కించి యున్నారు.* తద్భవములు 2000 లున్నవి. ఈ తద్భవములు సంస్కృత ప్రాకృతములనుండి పుట్టినవి. కొన్ని యర్థముల యందు సంస్కృతములు, కొన్ని యర్థములయం దచ్చ తెనుఁగు నగుపదములు 302 కలవు. ద్వ్యయము లనఁగా వైకృత్యములు దేశ్యములను మిశ్రమమైనవి 3,227 పదములున్నవి. సంస్కృతాంధ్ర మిశ్రమములు 170 కలవు. దేశ్యవైకృతార్థములు కలవి (యుగళములు) 252 కలవు. కేవల వైకృతములు 3,891. ఈ విభాగ మిట్లుండగా, నైదారువందల తుఱుకపదములు, ఏడెనిమిదివందల యాంగ్లేయపదములును మన భాషలోఁ జేరియున్నవి. చీనా, అరేబియా, పారశీకము, ఈజిప్టు, మలయా, సయామ్, ఓఢ్ర దేశము, బంగాళము, బటేవియా, తురేనియా, తార్తార, మహారాష్ట్ర భాషలనుండి

---

* శ్రీ చిలుకూరి నారాయణరావుగారి పరిషత్పత్రికావ్యాసములఁ జూడుఁడు.

కొన్ని పదములు మన భాషలోఁ జేరియున్నవి. నూటికేఁబది కంటె నధికమగు తత్సమములు, నూటికి 15 వంతున తద్భవములు, నూటికి 10 వంతున వైకృతములు, నూటికి నాలుగు వంతున తుఱకపదములు, ఐదువంతున నాంగ్లేయపదములు నీవిధముగఁ దీసివేసికొనుచు వచ్చుచున్నయెడలఁ దెలుఁగు భాషయే శూన్యమగును. ఇట్లే ప్రతిభాషయు లోకభాషల యందలి సారూప్యపదసమూహమై యుండును. ఇంతమాత్ర ముచే భాషల సన్నిహితత్వమూహించి చెప్పుట ప్రమాదము. భాషా సన్నిహితత్వమునకు సారూప్యపదములకంటె నధిక బల వంతమగు కారణములుండవలెను. సారూప్యపదములే జన్య జనక సంబంధమును సన్నిహితత్వమును నిర్ణయింపఁగలిగినచో నీక్రింది యుదాహరణములవలన నాంగ్లేయభాష తెలుఁగు కంటె సంస్కృతమునకుఁ జేరువుగఁ గనఁబడును. ఇట్టి వనేక ములు చూపవచ్చును.

ఇంగ్లీషు.	సంస్కృతము.	తెలుఁగు.
Father	పిత్ర	తండ్రి
Mother	మాత్ర	తల్లి
Brother	భ్రాతృ	అన్న
Horse	అశ్వ	గుఱ్ఱము
Heart	హృదయ	గుండెకాయ
Debauchery	వ్యభిచార	అంకుతనము

Book	పుస్తక	పొత్తము
Orange	నారంగ	నారింజ
Pot	పాత్ర	కుండ

కావున సారూప్యము లున్నంతమాత్రమున నజవము మన భాషకంటెఁ బ్రాచీనమైనదని కాని, మన భాషకుఁ దల్లివంటిదని కాని తలంచుటకు వీలులేదు. పై ద్రవిళులు మంగోలియా జాతివారనియు వారిభాష పై శాచిప్రాకృత మని పేరుండెననియుఁ జరిత్రజ్ఞులు చెప్పుచున్నారు. (చూడుఁడు పుట 192, 198 పరిషత్పత్రిక. Vol. 5. 5.)

తమిళము సంస్కృతముకంటెఁ బ్రాచీనమా?

ఇది యట్లుండనిండు. తమిళవాఙ్మయము సంస్కృత తముకంటెఁ బ్రాచీనమైనదేమో చూడుఁడు.

Tamil literature is ancient, vast, and essentially religious. Its antiquity may be best inferred from the fact that its most flourishing period was at least two thousand years ago. Its vastness will be evident when we count the number of literary works extant, and take into consideration the volumes swept away by floods from Madura and Kapadapuram." p. 1. Tamil Lit.

నశించిన వాఙ్మయమువలనఁ దమిళవాఙ్మయ వైశా
ల్యము తెలిసికొననగునట! ఆ నశించినదైన 2000 యేండ్ల
కంటెఁ బూర్వము. వీరి సంగములు, ఇలక్కి-యం, ఇలక్క-నం,
మణిమేఖలె, మొదలగు పదములు వైకృతములు. అనఁగాఁ
బ్రాచీనసంఘములు, లక్ష్యము, లక్షణము, మణిమేఖల మొద
లగు సంస్కృతపదజనితములు. అఱవముకూడఁ బ్రాకృత
ములలో నొకటియై యుండనగును. కాని దేవభాషకంటెఁ
బ్రాచీనముకాదు. వీరు ప్రాచీనగ్రంథమనిచెప్పు "శిలప్పాది
గారము" అను గ్రంథనామము "శిలాప్పధికార" పదమునకు
వైకృతము. తమిళవాఙ్మయప్రాచీనతను పాశ్చ్యపాశ్చా
త్యచరిత్రకారు లిప్పు డంగీకరించుటలేదని తమిళ వాఙ్మయ
చరిత్రమే నుడువుచున్నది.

"But now it is challenged by critical scholars both Indian and European, on the ground that it is full of improbabilities and inconsistancies and draws too much on the marvellous as it gives an incredible longevity to each poet and prince who had anything to do with the Sangams. They believe that these Academies must have been the figments of some poetic imagination akin to that of Vallala Senan in his Bhoja prabandham"** p. 8 Tam. Lit.

తమిళ వాఙ్మయప్రాచీనత కవిమనోధర్మమాత్రమే కాని సత్యము
కాదని విజ్ఞులెల్లరు నంగీకరించియున్నట్లు ఈ వాక్యములు

ANDHRA SARASWATA PARISHAD
Acc. No.

సాక్ష్యమిచ్చుచున్నందున వారి దేశభాషావేదము మున్నగు నవి విశ్వామిత్రసృష్టికాని సంస్కృతముకంటె బ్రాచీనము లుకావు. వారి ప్రథమలక్షణగ్రంథమునకు "తొల్కాప్పి యము" అనిపేరు. ఇదియేదో పెద్దవిశేషమని చదువరు లాలోచింపనక్కఱలేదు. "తొలికబ్బ" మను మాటకు మాఱురూపము. 11-వ శతాబ్దమునకుఁ బిమ్మటనేకాని యంతకుఁ బూర్వము తమిళమునందైన మనకంటె విశేష వాఙ్మయములేదు. బౌద్ధజైన వాఙ్మయము మనది నశించి నది. వారిది కొంచెమున్నమాట సత్యము. బ్రాహ్మణవాఙ్మ యము మనవలెనే వారికిని 1100 – 1400 క్రీ॥శ॥ మునందు వృద్ధిపొందినది. (పుట III Tam. Lit. చూడుఁడు.)

తెలుఁగులిపి కన్నడలిపినుండి పుట్టినదా?

క్రీస్తు పుట్టకపూర్వ మాంధ్రులు ఘనసామ్రాజ్య ధురంధరులని ప్రాచీన చీనాయాత్రికులు వ్రాయుచుండఁగా, పురాణములు, శాసనములును ఘంటాపథముగఁ బల్కుచుం డఁగా, నాణెములు మన ప్రాచీనులోడవర్తకము తెలిసినవా రనుచుండగా, భాష, లిపి, వాఙ్మయమును లేని మన పూర్వులు విదేశములతో వర్తకమెట్లు జరిపిరి? 500 సంవ త్సరములు వింధ్యకు దక్షిణభాగమంతయు నెట్లేలిరి? అని మన వారు ప్రశ్నించుకొనరు. పరిపాలకులైనంతమాత్రమునఁ గళా భిజ్ఞులని యెక్కడనున్నది? నాగరకులని యెక్కడఁ జెప్పిరి?

అని కొంద అడుగవచ్చును. ప్రాచీనాంధ్రుల సాంచీస్తూపము భరతవర్షమునకు గొప్ప యాస్తియని ప్రస్తుత ప్రభుత్వము వారది యీ నడుమ బాగుచేయించిరి. దానినిగుఱించి పాశ్చ్యపాశ్చాత్యవిమర్శకులు చర్చించియున్నారు. ఇది యాంధ్రులే నిర్మించినదని గొప్ప పండితులు నిర్ణయించి యున్నారు. (1911 Aug.Modern Review.)

దీనినిఁబట్టి మనకొక్క విషయము తెలియుచున్నది. ఆర్య నాగరకతకు స్థానము పాంచాలము (సప్తసింధు) గంగా తీరమునని చెప్పవచ్చును. ఆర్యనాగరకత యరేబియా, పెరిషియా, గ్రీసుదేశములమీఁదుగా గ్రీమక దేశమునకుఁబోయి పాశ్చాత్యదేశముల వ్యాపించినది. అట్లే యుత్తరహిందూస్థానమునుండి మగధ పతిపాలకులైన యాంధ్రులసాయమున వింధ్యకు దక్షిణదేశములగు మహారాష్ట్ర, కర్ణాటక, చోళ, పాండ్యదేశములకు సంచారము కావించినది. పడమరకు గ్రీకు రోమక దేశస్థులు వాహకులయినట్లే, యార్యనాగరకత దక్షిణాపథమునకుఁ గొనిపోయిన వారాంధ్రులు.* దీని కుపబలముగాఁ గొన్ని యాధారములఁ జూపెదను. కన్నడవాఙ్మయము అనకంటెఁ బ్రాచీనమైనది జైనులు ప్రాసినది కనఁబడుచున్నమాట సత్యము. కాని యీ వాఙ్మయములో

---

* See "Development of Telugu Prose" by M. Venkataratnam garu.

ముఖ్యమైనదంతయు నాంధ్రులు రచియించినదని మాత్రము నమ్మఁడు.

ఆంధ్రదేశమునుండి కన్నడదేశమునకు నెళ్ళి యాభాష యం దసమాన కవీశ్వరులైనవారిలోఁ బూజ్యపాద (470) దండి (7-వ శతాబ్దము), నాగార్జున (8-వ శతాబ్దము), ఆది పంప (941) పొన్న (950) నాగవర్మ (990) రన్న (993) రాజాదిత్య (1120) మైదున రామయ్య (1160) మోళిగయ్య (1160) మయూళదేవ (1160) మల్లికార్జున పండితారాధ్య (1160) హరీశ్వర, రాఘవ, కెరయ, పద్మరస (1165), చక్రపాణి రంగనాథ (1195), పోలాళ్వదండనాథ (1223), భీమకవి (1369), అనువారు ముఖ్యులు.'' [శ్రీ చిలుకూరి నారాయణరావుగారు పరిషత్పత్రిక సం॥ 5. సం॥ 5 పుట 190 చూడుఁడు.] *

ఇంతమందియాంధ్రులు కన్నడదేశమునకుఁబోయి వారివారి లక్ష్యలక్షణగ్రంథముల వ్రాసి, యార్యనాగరకతను కర్ణాటకమున వ్యాపింపఁజేసి కన్నడులకు మహోపకార మొనరించిరికదా! మనము వారిలిపి నెరువు తెచ్చుకొనునంతటి దీనులమా? ఇంకను చూడుఁడు.

కన్నడు లాదికవియని చెప్పుకొను పంపఁడెవరో సందియమున్నచో రిది చదువుఁడు

---

* ఈ విషయములు కన్నడ కవిచరిత్రమునందున్నవని శ్రీ చిలుకూరి నారాయణరావుగా రనుచున్నారు.

"Pampa who will be called Adi Pampa to distinguish him from a later poet was born in 902. He belonged to a Brahmin family of Vengi; his father, however, abondoned the Brahmanical faith for Jainism." (27 p. Kanarese Literature E. P. Rice.)

కన్నడుల రామాయణభారతము లాంధ్రీడు వ్రాసి నప్పు డాంధ్రులు వారిలిపి కన్నడుల కిత్తురా? వారిలిపి వీరు తీసికొందురా? బుద్ధిమంతులు యోజించెదరుగాక! కన్నడ ములో నేటికిని బ్రసిద్ధకావ్యములుగఁ బ్రకాశించుచున్న వన్నియు నాంధ్రులు ప్రాసినవే. పంపఁడు భారతరామా యణములు జైనమతానుసారము తెలుఁగులోనున్నవి భాషాం తరీకరించెను గావునఁనే సులభముగ స్వల్పకాలములో ప్రాయఁ గలిగెను. వినుఁడు.

"It was in 941, when he was thirty-nine years of age, that the poet composed in a single year the two poems which have made his name famous, and which he says were intended to popularise what to the Jainas were sacred and seculiar history, respectively." p. 27. Kan. Lit.)

ఆంగ్లేయ విమర్శకులమాట లంతగా విశ్వాసార్హములు కావని సందేహముకలవారు. "కన్నడకవి చరిత్ర*"

---

* By R. Narasimhachariar.

చూడుఁడు. కన్నడపద్యసార మను గ్రంథమునుండి కొంత చూపుచున్నాను. దేశీయచరిత్రికారులును పంపన్న వేంగి దేశమునాఁడని యంగీకరించిరి.

"పంపనహరియను, వేంగీమండలద వేంగీపళువినల్లి, యిద్దరెందుకులదెల్లి, మొదలు వత్సగోత్రోత్పన్నరాద, బ్రాహ్మణరాగిద్దరెందు, యీతనితండియాద, అభిరామదేవ రాయనకాలదల్లి, జైనమతవన్న, అవలంబిసదరెందు, తిళియ బరుత్తదె. ఈ పంపకవియు, క్రీ॥శ। 902 వర్షదల్లి, పుట్టిదంతె, గొత్తాగూదు. ఇతను పుకిగిరియె రాజనాద, చాళుక్యవంశో త్పన్ననాద, అరికేసరియ, యాస్తానదల్లి పండితనాగిద్దను."
(కన్నడ పద్యసారము.)

వేంగీదేశమునఁ దెలుఁగులో మొదట ప్రౌఢకవియై యుండి, జైనమతప్రియుఁడగు నరికేసరి యను చాళుక్యరాజు కోరికపై నాతనికోఁ గర్ణాటకమునకుఁ బోయి యచ్చట మత వ్యాప్తికై జైనభారతరామాయణముల 10-వ శతాబ్దములోఁ బంపన్న భాషాంతరీకరించెనని మన మూహింపవచ్చును.

ప్రథమ కన్నడ లక్షణగ్రంథమునుగ్రాసిన నాగవర్మ యెవ్వఁకో వినుఁడు.

"About 948 Nagavarma I, the distinguished grammarian wrote the Chhandombudhi or

"Ocean of Prosody" which is still the standard work on Kanarese Prosody. It is interesting to note that it is addressed by the author to his wife and that each verse is composed so as to be an example of the metre described in it.** The author's family had come from Vengi **" p. 29 Kan. Lit.

వేంగిపట్టణమునందలి కౌండిన్యసగోత్రజుఁడైన వెన్న మయ్యపుత్రుఁడ నని నాగవర్మయే వ్రాసికొనుచున్నాఁడు. చూడుఁడు.

"క. జగదొళగిదొందు మిగిలి నె
నెగళ్దిరుదువేంగి విషయమావిషయ దొళా
ళ్రగణిత మెనెసప్ర్రగా
మగళొళమావేంగి పళుకరం సొగయిసొగుం॥

"క. ఆ వేంగిపళు[1] వినోళ్వ్యిళు
దేవసమానం విదగ్ధమంబున జభవనం
తావగ మొళ్గుణనిధియం
తీవసుధయె ళైనిసి వెన్నమయ్యం నెగళ్దం॥"

ఇట్లు ప్రసిద్ధలక్ష్యలక్షణగ్రంథములు ప్రాచీనవ్యాకరణములు నాంధ్ర్రులు కన్నడులకు వ్రాసిపెట్టికని నుడువు

1. ఇది వేంగిపాడు కావచ్చును. ఒక వేంగిపాడు గోదావరీ మండలము, పోలవరము జమీందారీలో నున్నది. (చూడుఁడు. పరిషత్పత్రిక. సంపు. 11: సంచిక 2, 3, పుట 119.)

చున్నవి. ఇవిగాక యింక రెండాధారములఁజూపి మనము కన్నడులకు విద్యాగురువులమని స్థాపించెదను.

(1) కన్నడులనుండియే మనము మన నాజ్ఞాయము, లిపి, నేర్చుకొనినవారమైనచో గన్నడులు వ్రాసిన తెలుఁగు గ్రంథ మొక్కటి చూపుఁడు. (నన్నయ,. నారాయణభట్టు, నన్నెచోడుఁడును గర్ణాటకు లనువారికి సహస్రవందనములు!)

(2) ఈ కిందికారణముల ననుసరించి ప్రసిద్ధగ్రంథ ములు తెలుగులో వ్రాసినపిమ్మటనే కన్నడు లనుకరించినది చూచియైన మనము కర్ణాటకులకు గురువులమని చదువరు లంగీకరింపకపోరు.

(అ) వీరశైవమతస్థాపకుఁడగు బసవన్న తెలుఁగువాఁ డైనను కర్ణాటకుఁడైనను బిజ్జలరాజు మంత్రిగానుండి కర్ణాటక దేశమున నుండెను. ఆతని చారిత్రము వ్రాసినది పాలుకురికి సోమనాథుఁడు. బసవపురాణము తెలుఁగులో వ్రాసినపిమ్మ టనే కర్ణాటకు లది భాషాంతరీకరించుకొనిరి. మనము వారికి గురువులము కామా? కన్నడదేశస్థుని చరిత్రము లిపిలేని తెలుఁగువాఁడా ముందు వ్రాయవలసినది?

"A Telugu Basava purana by him (P. S.) is said to have formed the basis of Bhima Kavi's Basava purana." p. 44, E. P. Rice.

బసవపురాణము చివరనున్న గద్యమునే చదువుఁడు. కన్నడ బసవపురాణకర్తయగు భీమకవియే స్వయముగఁ దాను సోమనాథుని తెలుగు గ్రంథమునుండి కన్నడములోనికి భాషాంతరీకరించికొంటినని వ్రాసెను. ఈ క్రిందిది గ్రంథ గద్యము.

"షట్పది. ఇదుసకళ మహేశ్వరామళ
పదపయోజ పరాగమదష
ట్పదియెనియపాల్కరికి సోమేశ్వరనకారుణ్య॥
ఒదవిదఖిల కళాప్రిపూరిత
హృదయ భీమకవిప్రణీతా
భ్యుదయ బసవపురాణకథయెళు అష్టమాశ్వాస॥

		తెలుఁగు.	కన్నడము.
1.	త్రిలింగ శబ్దానుశాసనము	క్రీ॥శ॥	(1000?) 1604 క్రీ॥శ॥
2.	బ్రాహ్మణభారతము	,,	(1052) 1520 ,,
3.	దశకుమారచరిత్రము (చంపువు)	,,	(1250) 1300 ,,
4.	అశ్వవైద్యము	,,	(1300?) 1400 ,,
5.	భాస్కర రామాయణము (వాల్మీకిభాషాం॥)	,,	(1300) 1590 ,,
6.	జైమినీ భారతము	,,	(1450) 1720 ,,
7.	భాగవతము	,,	(1500) 1600 ,,
8.	ఆంధ్రకవుల చరిత్రము, కవి జీవితములు.	,,	1880 1907 ,,

(ఆ) ఒక్క–బసవపురాణమే యనఁజాలు? మన తెలుఁగు భాషలోనికి వచ్చినపిమ్మటనే ముఖ్య గ్రంథము లనేకములు కన్నడభాషలోనికిఁ బరివర్తనమొందెను. పైని పరిశీలించుఁడు.

(ఇ) ఇవిగాక మన తెలుఁగులోనున్న శుకసప్తతి, హంసవింశతి, భేతాళపంచవింశతి మొదలగు కథల్నన్నియుఁ గన్నడములో నున్నవి. పంచతంత్రము మున్నగునవి మన కంటె ముందే భాషాంతరీకరించుకొన్నవి కన్నడులకు లేక పోలేదు. తెలుఁగువాఁ డగు తెనాలిరామకృష్ణుని కథలు కూడ వారు భాషాంతరీకరించు కొనిరి. కన్నడగ్రంథము లన్నియుఁ దెలుఁగునకుఁ బిమ్మట పుట్టిన వని నేను వాదిం పను. భారత, భాగవత, రామాయణములు మన తెలుఁగు గ్రంథములకుఁ బిమ్మటఁబుట్టినవి. అంతేకాదు. ఈమూఁడు ముఖ్యగ్రంథములను మన తెలుఁగువారే కన్నడులకు వ్రాసి పెట్టిరి. తెలుఁగువారు వ్రాసినపిమ్మటఁ గన్నడకవులు కూడ భారతరామాయణములను దిరిగి వ్రాసికొనిరి. ఇది బహుశః తెలుఁగు వారి భాషాంతరీకరణములకుఁ దృప్తి లేక యైయుండవచ్చును. కన్నడ భాగవతము వెంకనార్యుఁడు వ్రాసి తిరుపతివేంకటేశ్వరులకుఁ గృతి యిచ్చెను. ఇతఁడు కూడఁ దెలుగువాఁ డని నే నభిప్రాయపడుచున్నాను.

తెలుఁగు లక్షణములో జాతులగణములకు సూర్య, చంద్ర,

యింద్రగణము లని పేరులున్నవి. ఇట్లే కన్నడమునందును జాతులున్నవి. వానిగణములకుఁ గన్నడములో బ్రిహ్మవిష్ణు రుద్రిగణము లని నామము లుంచినాఁరు. వేదకాలమునాఁటి నుండి తెలుఁగున్నది. జాతు లున్నవి. వానికి గణము లున్నవి. ౙావున వేదకాలమునందలి సూర్య చంద్రి ఇంద్రి, గణము లని వేదదేవతలనామము లుంచిరి. పిమ్మటఁ గొంత కాలమునకు బ్రిహ్మ, విష్ణు, మహేశ్వరులు ద్రైవములై యారాధనమునకు వచ్చిరి. అప్పటిపేరులు కన్నడలక్షణకర్త లుంచినారు. తెలుఁగువా రైనను కన్నడలక్షణము నట్లు నిర్ణ యించి వ్రాసియుందురు. ఈ భేదముకూడ దెలుఁగుప్రాచీన తనే స్థాపించుచున్నట్లు యుక్తిచే సాధించుటకు వీలగుచు న్నది కాని యిది సిద్ధాంతము కానేరదు.

పై సంగతులనుబట్టి యజువమునుండి షడజాలము కాని, కన్నడమునుండి లిపికాని మన మెరువు తెచ్చుకొనలే దని పాఠకులు విశ్వసింపఁగల రని నమ్మచున్నాను. ఇఁకనైనను దెలుఁగుచరిత్రిలు ప్రాయువాఁరు కాల్డువెల్లుగారి మాటలో శేషగిరిశాస్త్రిగారి సిద్ధాంతములో నమ్మి "పాంబు" అను నజువపదమునుండి "పాము" అను తెలుఁగుపదము పుట్టినదని సిద్ధాంతీకరింపకుందురా? అజువమును దెలుఁగును మఱియొక మాతృభాషకుఁ బిల్ల లను వాదము సంధికుఁదుర్చువాదమే కాని సత్యమనుట కాధారములు లేవు. కావచ్చును.

మనలిపి దేవనాగరికి భిన్నమా?

ప్రాచీనశాసనములఁ బరిశీలించినచోఁ దెలుగుఁలిపి చాలమార్పు లందినట్లు కనఁబడుచున్నది. మొదటిరూపము నకు నిప్పటిరూపమునకు విచిత్రమగు వ్యత్యాసము కనఁబడు చున్నది. విజ్ఞానసర్వస్వమునందలి యాంధ్రాక్షరవికాసమును గాని బర్నెలుగారి యక్షరశాస్త్రమునుగాని తిలకించినవారికి మనలిపి యెట్లు మారినదియుఁ బోధపడఁగలదు. మనలిపి మొదట యశోకాక్షరములకుఁ జేరువుగను బిమ్మట దేవనాగ రాక్షరములకుఁ జేరువుగను గానవచ్చుచున్నది. నన్నయవఱ కును మనశాసనములలో నక్షరములపై నడ్డగీటే తలకట్టుగా నుండెను. అది దేవనాగరాక్షరములపై గీయు తలకట్టువలెనే యుండెను. నన్నయకుఁబూర్వపు దెలుఁగుశాసనములఁ దిల కింపుఁడు. అప్పటి కక్షరము చతుష్కోణముగఁ గూడ నుండెను. ఈ యడ్డగీటు — తలకట్టుగా నేలమారినదో చూతము. అడ్డ గీటు కోణముగా మారుటకు లేఖనసాధనములు కారణ మని చెప్పియున్నాను. (చూడుఁడు 28 వ పుట) ఉత్తర హిందూ స్థానమునందలి లేఖనము భూర్జపత్రములపై నొనర్చిరి. మహా రాష్ట్ర దేశమునందు రంగుపూసిన గుడ్డలపై నొనర్చిరి. దీని వలన నిప్పటికి బొంబాయి కలకత్తా లిపులు స్వల్పముగ భేదించి యున్నవి. ఒక్క-భాషలోనిలిపికే ముద్రిణ మారంభ మైనను లిపిభేదింపఁగా నన్యభాషకు మారుటలో నాశ్చర్య

మేమున్నది? దక్షిణహిందూస్థానమునందు, తాటియాకులపై బదునగు గంటములతో వ్రాయుచువచ్చిరి. తాటియాకుపై దేవనాగరివలె నడ్డగీటు తలపై — నిట్లు గీచినచో దాటి యాకు పంక్తి పొడుగునఁ జిరుగును. కాన్పున నాయడ్డగీ టేయక్షరమున కాయక్షరమునకే ప్రత్యంచి వేసిరి. ఈస్థితి నన్న యకుఁ బూర్వపుశాసనములఁ బ్రదర్శితమగుచున్నది. క్రమ ముగా గంటములువడి, చురుకువ్రాఁతయు, నక్షరముల కొకవిధ మైన గుండ్రికత్తువచ్చుటకుఁ గారణమైనది. నన్నయ 11వ శతాబ్దమున నక్షరస్వరూపమునుగూడ సంస్కరించెను. క్రమ ముగా గుండ్రికత్తు స్థిరపడి కోణమగు తలకట్టుగా మారినది. నందంపూడి శాసనమునందలి తలకట్లును, తరువాత తలక ట్లును బరీక్షింపుఁడు. కన్నడలిపి తెలుఁగువారిచ్చినదయినను దేశభేదముచే స్వల్పమగు భేదము లిటీవల నందినది. నన్న యకుఁ బూర్వము తెలుఁగు కన్నడలిపులకు భేదము కానఁ బడదు. ఇప్పటికైన దత్తమండలముల లిపిలోని తలకట్లకును, కన్నడలిపి తలకట్లకును సామ్యము మున్నది. కన్నడము వ్రాయుచుండినఁ జూచినచో దెలుఁగు వ్రాయుచున్నట్లే భ్రమనొందుదుము. (చూడుఁడు. అక్షరవ్యాసము. విజ్ఞాన సర్వస్వము.)

తెలుఁగువారు ద్రావిడులు కారు.

అనార్యులగు ద్రావిడులు మంగోలియావారని, వారివి చితుకముక్కులని సింహళబర్మాదేశములు వారివలె

వానరరూపములని కపాలనిర్మాణ శాస్త్రజ్ఞులు నిర్ణయించి
యున్నారు. తెలుఁగువారికిని తమిళులకును రూపమునందుఁ
గాని కపాలనిర్మాణమునందుఁగాని సారూప్యములేదు. ఐనను
జనాభాలెక్కలలో మనల ననార్యజాతులక్రింద నిర్వచించి
యున్నారు. ఇది తప్పనియు, మహారాష్ట్రులు తా మార్యుల
మనియు గ్రంథములవ్రాసి కపాలనిర్మాణ శాస్త్రాధారము
లతో బుజువుచేసియున్నారు. విచిత్రమేమనఁగా మహా
రాష్ట్ర లాంఛ్రుల సంతతివారమని చెప్పుకొనినారు. మహా
రాష్ట్ర లార్యులైనప్పుడు వారి తండ్రులమగు మన మార్య
లము కామా? ఆర్యనాగరకతకాని భారతవర్షపూర్వచీనతకాని
యెఱుఁగని పాశ్చాత్యులు మనదేశమునకువచ్చి గుడారము
లలో నాలుగుచోట్లఁ గూగుచుండి మన దేశాచారములను
గుఱించి, వేదకాలమునందలి మన తాతల సంసారచరిత్రము
లను గూర్చియు నేయనాగరకజాతులగుంపులనో చూచి
వ్రాయుటకు సాహసించెదరు. మనవారికి దొరల వ్రాఁతలు
పరమప్రమాణములు? అందువలన మనచరిత్రల కింతముప్పు
వచ్చుచున్నది. పాశ్చాత్యుల పరిశోధన మార్గములు,
చరిత్రప్రీతియు మనము వారినిఁజూచి యింకను నేర్చుకొన
వలసిన యగత్యమున్నమాట సత్యమే. కాని వారికి మన
కంటె మనదేశవిషయములు గ్రాహ్యములుకావు. కావున
వారు వ్రాసిన వ్రాఁతలను మనము ప్రమాణముగాఁ దీసి
కొనుటలో జాగరూకత చూపవలెను. ఆర్యావర్తమునందు

సానుభూతిలేక తామే దివ్యులమనుకొని మనము పశుత్వము నుండి యిప్పుడిప్పుడే తమ విజ్ఞానప్రకాశముచే బయటపడు చున్నా మనుకొనుటచే నిట్టిభ్రాంతి కలుగుచుండును. ఐనను గొందఱు చదువరులకుఁ బ్రమాణముగనుండుటకై యమెరి కాదేశమునం దుపన్యసించుచు మోక్షమూలరుగారు చెప్పిన మాట లుదాహరించుచున్నాను.

"The very Nestor among ethnologists, Horatia Hale, from whose essay on "Race and Language" I have largely quoted, has, after a long life devoted to ethnological and linguistic studies, arrived at exactly the same conclusion, and expressed it with the same openness that the classification of mankind cannot be founded on colour, hair, or skull, but must be founded on language." 47 p.

"Language is surely more of the essence of man than his skin, or his colour, or his skull, or his hair. Blood, flesh and bone are not of our true essence. They are in constant flux, and change with every year, till at last they return to the dust. Our body is our uniform, very tight some-times, very painful to don, very painful to doff, but still our uniform only. It matters very little whether it is black or white."

ఈ సంగతి తెలియక నల్లనాఁడు, తెల్లనాఁడు, నని విభేద మొందుచుండుట చిత్రము.

"Language on the contrary, is the very embodiment of our true self. Take away language, and we shall indeed be mere animals, and no more. And, besides that, it is language that binds individuals together into families, clans, and nations, and survives them all in its constant growth, thus enabling us to base our classification on general and permanent characteristics, and not peculiarities which, for all we know, may be the result of climate, diet, and heredity." 49 p.

"There can be no doubt that in the beginning at all events, the members of one family spoke one and the same language. When families grew into clans and nations, they would continue to speak the same language, and if colonies started from their original home, they could not but carry the same language with them.

But it is objected that in the spreading of nations a mixture would necessarily, occur between, say, white and black tribes.

No doubt it would, and it is for this reason that physiological classification breaks down,

while linguistic classification, though it becomes more difficult, does not become impossible. After blood has once been mixed no scientific testhas yet been discovered for distinguishing its ingredients. How then should we dare in our days to classify mankind according to such variable peculiarities as colour, skull or hair? 49 & 50 p.

"It would be very hazardous to say that classification of the human race according to physiological peculiarities is altogether impossible. What I maintain is that all attempts hither to made have failed and that if we want to classify the species to which we belong, we can only do it on linguistic grounds."

(51 p. Three lectures on "Science of language" by F. Max Muller, 3rd Edition, Chicago 1899).*

భాషాచరిత్రము నందును శబ్దశాస్త్రమునందు నభిమానముగల మోక్షమూలరుగారి యభిప్రాయము లంగీకరింపనివారుండవచ్చును. విన్సెంటుస్మిత్తుగారుకూడ నిట్టియభిప్రాయములే యిచ్చిరి.

---

* ఈ సిద్ధాంతము లిప్పుడు నిలుచుటలేదని 'ఇండోజర్మనిక్' సిద్ధాంతవాదు లందురు.

"In my judgment it is absolutely impossible to decide who were the earliest inhabitants of India, either in the north or south, or to ascertain whence they came. Nor can we say what their bodily type was. The modern population of India almost every where is far too mixed to admit of the disentangling of distinct races each of a well marked physical type. In the United provinces of Agra and Oudh, where I served, the low caste Chamar or leather dresser and even the sweeper (Bhangi etc) often is handsome and better looking than many Brahmans. * * *
The inferances drawn by anthropologists in India often have been quite as absurd. The mixture of races on Indian soil was going on for countless ages before any history was recorded, and it is hopeless now to unravel the different lines of descent."


(p. 6 The Oxford History of India by V. A. Smith 1919.)

యూరపుదేశమునం దింగ్లాండులోఁగూడ నొక దంప
తులకే భిన్నజాతి పురుషు లుదయించిరనియు, సోదరులలో
గపాలనిర్మాణభేదము ననుసరించి వారిని వేఱుజాతు లనుట
పరిహాసాస్పదమనియుఁ గూడ స్మిత్తుగారు వ్రాసిరి.

ఈ పై సంగతులవలన జంతు శాస్త్రజ్ఞులు, కపాల నిర్మాణశాస్త్రజ్ఞులును మనల ననార్యులని, మన భాషలు ద్రావిడము లని నిర్ణయించుట ప్రమాదమని చదువరులు తెలిసికొనఁగలరు. ఇప్పటికిని నూటి కేబదిమాటలు స్పష్ట ముగఁ దెలుఁగు వ్యవహారములో మహారాష్ట్రపదములున్నవి. మహారాష్ట్ర మార్యమై, తెలుఁగుభాష ద్రావిడ మైనదా? ఇంతవింత యెంతైనఁ గలదా? మహారాష్ట్రము ప్రాకృతమై నట్లే యాంధ్ర కర్ణాటకభాషలు పాకృతవికారములని నా నమ్మకము. పండితు లీ విషయములఁ బరిశీలించిన కొలఁది సత్యము బయటపడకపోదను విశ్వాసముతో నీ వాదము ముగించెదను.

48

B50



ఇంద్రకీలపర్వతముమీఁది బెజవాడ శాసనము.

నన్నయకుఁ బూర్వపు తెలుఁగులిపి.

శ్రీ సీతారామచంద్ర పరబ్రహ్మణేనమః

ఆంధ్ర వాఙ్మయ చరిత్రము

మొదటి ప్రకరణము

ఆంధ్రులు, ఆంధ్రదేశము.

(ఆంధ్ర వాఙ్మయ చరిత్రము.)

ఆంధ్రవాఙ్మయచరిత్రమనఁగా నాంధ్రకవులు కూర్చిన గ్రంథజాలము, దాని వృద్ధి క్షయములు, దాని స్వరూపభేదములు, పరస్పరస్వరూపసంబంధములు, ఆంధ్రదేశప్రభువులు, మతములు, కాలము, ప్రజలు, వారి రుచిభేదములు, వీనివలన నయ్యె కాలములయం దేయేమార్పు లొదవినది మొదలగు విషయముల వివరించునది. ఆంధ్రకవులు కూర్చిన గ్రంథములనఁగానే "యాంధ్రు లెవరు? వీరి కీపేరెట్లు వచ్చినది. వీరేకాలమునుండి యుండిరి! వీరేదేశములనైనఁ బాలించిరా?" అను ప్రశ్నములు వెంటనే పుట్టును.

ఆంధ్రశబ్దోత్పత్తి

ఆంధ్రశబ్దమున కనేకపండితులు వ్యాకరణము ననుస రించి, యుక్తి ననుసరించి యనేకార్థములు నిర్వచించియు న్నారు. భగవద్రామానుజమునిసహస్రనామభాష్యమునందు "అంధదృష్ట్యుపఘాతే" యని శబ్దనిష్పత్తి నొనరించినారు. మనుష్యులు వసియింప శక్యముకాని చీఁకటి కలదియగుటచే నీ దేశమున కీపేరు వచ్చినదని వారి యభిప్రాయము. ఐత రేయబ్రాహ్మణమునం దీశబ్దము జాతిపరముగ వాడిరి.(1) స్కాంద పురాణమునందు, (భారతమున)నారణ్యపర్వమునందు,(2)సభా పర్వమునందు (3) నాంధ్రశబ్దము జాతిపరముగనే వాడియు న్నారు. రామయణము కిష్కింధకాండములో (4) నాంధ్ర శబ్దము దేశపరముగ వాడియున్నారు. భాగవతము నవమస్కం ధములో నాంధ్రుఁడను రాజువలన నీ పేరు వచ్చినదని వ్రాసి యున్నారు. దండకారణ్యసమన్వితమైన యాంధ్రదేశము నందు నివసించుటచే మనమాంధ్రులమైతిమని దాక్షిణాత్యులగు రామానుజులవారి యభిప్రాయము. ఆంధ్రదేశము కృష్ణాగోదా వరీ మధ్యదేశమని కొందఱందురు. ఆంధ్రదేశమునందు వసి యించి యాంధ్రులైపోయినవారి భాష యాంధ్రమైనదఁట. ఈ శబ్దోత్పత్తి యెట్టిదైనను, మన ప్రాచీనగ్రంథములనేకార్థ

---

(1) 7 సంచిక 3 అధ్యా 18 కండిక. (2) 188 అధ్యా 35.36 శ్లోక. (3) 31 అధ్య 72, 73 శ్లోక. (4) 41 సర్గ 12వ శ్లోక.

ములఁ జెప్పియున్నను, మనమిచ్చటఁ గొన్ని విషయములఁ జర్చించుకొనవలసియున్నది.

దేశము, భాష, జాతి

భరతఖండమునందలి యాయా దేశభాగములకు ముందె వ్వరో వాని లక్షణములనుబట్టి నామకరణమొనరింప నందు నివసించుటకు వచ్చిన జాతి కాదేశనామము వచ్చినదా? ప్రత్యేకలక్షణముల వలన నొకనామముతో నున్నజాతి వచ్చి నివసించుటచేత నారు నివసించిన ప్రదేశమునకు వారినామము కలిగినదా? వారు మాటలాడు భాష ననుసరించి నారిజాతికి దేశమునకుఁగూడ నామము వచ్చినదా? అనఁగా దేశము జాతి, భాష, యీమూఁటిలో జాతినామమువచ్చుట కేది ప్రధాన మను విషయ మాలోచింపవలసియున్నది.

ఆంధ్రులనఁగా నాంధ్రదేశమున నివసించిన వారాం ధ్రులా? లేక యాంధ్రభాష మాటలాడినవా రాంధ్రులా? లేక యాంధ్రజాతి మాటలాడినభాష యాంధ్రభాషయై వారు నివసించినదేశ మాంధ్రదేశమైనదా? ఈప్రశ్నములకు మనము సరియగు సమాధాన మీయఁగలిగినచో నప్పు డాంధ్రశబ్ద మున కుత్పత్తి యూహించుట సులభసాధ్య మగును.

మన మాంధ్రుల చరిత్రము వ్రాసికొంటిమి. అనేక చారిత్రికవ్యాసముల వ్రాసి విషయములఁ జర్చించుకొను చున్నాము. కాని యింతవఱ కాంధ్రు లెవరు? అను ప్రశ్న

మనకే ప్రత్యుత్తరము వచ్చినట్లు లేదు. అనఁగా నాంధ్ర్ర లనఁగా నాంధ్రదేశవాసులే యైనచోఁ బ్రస్తుతస్థితి ననుసరించి తెలుఁగుదేశమునందున్న మహమ్మదీయులు, పార్శీలు, క్రైస్తవులు, ఐరోపియనులు, మహారాష్ట్ర్రలు, ద్రావిడులు వీరందఱు నాంధ్ర్రలే కావలసియుందురు? మతభేదముల విడిచి మనము మహమ్మదీయులు, క్రైస్తవులు నాంధ్రులే యందము. తక్కిన ద్రావిడాది పరదేశజుల మాటయేమి? పరదేశమునందు నాలుగైదు తరములనుండి నివసించుచు వలసపోయిన మధుర, రంగూను మున్నగు ప్రదేశములయందలి యాంధ్రులున్నారు. వీరి మాటయేమి? కావున దేశస్థులై యుండుటకాని, లేకపోవుటకాని, యాంధ్రత్వమునకుఁ జిహ్నముగాఁ గన్పట్టుటలేదు. ఇఁక భాషమాట. తెలుఁగుమాటలాడువారందఱు నాంధ్రులా? కాఁరు. అనేకులు మాటలాడుచున్నారు. మధ్యహిందూస్థానమునందుఁ బలువురాంధ్ర్రలు తెలుఁగుమఱచి హిందీభాష వాడుచున్నారు. కాని వారాంధ్రులమని చెప్పుకొనుచు వారి నామముల చివర "హరినారాయణకెలాంగు" "రంగనాథకెలాంగు" అని 'తెలుఁగు' పదము ధరించుచున్నారు. వీరికింటిపేర్లు కలవు. ఆంధ్రకన్యలనే వివాహమాడెదరు. కావునఁ గేవలము భాష మాటలాడినను, మాటలాడకపోయినను, మనముచూచు'ఆంధ్రత్వము'న్నట్లు కాని,పోయినట్లుకాని చెప్పుటకు వీలుకాన్పించుటలేదు. ఆంధ్రాచారములు, ఆంధ్రసంప్రదాయములు, ఆంధ్రప్రత్యేకలక్షణములుకలవాఁరందమా?

ఇవి మనవాసు కొందఱు విడువవచ్చును. ఇతరులు కొందఱు మనలఁ జూచి యవలంబింపవచ్చును. కాన్పున దీనినిఁబట్టియైన 'యాంధ్రత్వ' నిరూపణ మగుటలేదు. "ఆంధ్రభాష మాట లాడుమనుజు లాంధ్రులు—వాసు నివసించుదేశ మాంధ్ర దేశము." అని కొందఱు భాష ప్రధానమందురు. "నిర్దేశిం చిన యీ ప్రదేశమున కాంధ్రదేశ మనిపేరు—దీనియందు వసించినవా రాంధ్రులు. వీరిభాష యాంధ్రభాష." అని దేశము ప్రధానమని కొంద అందురు. ఇట్లు వాదోపవాదము లందుటయేకాని నిశ్చయమెద్దియో నిర్ణయముకాలేదు. ఆంధ్రు లనుటవలన, నాంధ్రజాతియని మన యభిప్రాయముకదా! ఒకదేశము నాక్రమించుకొనుటకుఁ గాని, యొకభాష మాట లాడుటకుఁగాని యొకజాతియుండుట ప్రధానము. కావున జాతి యంగి. దేశము, భాష మున్నగునవి యంగములు- జాతి యారంభ మెట్లగునో భూతము. జాతియనఁగా సంఘము. సంఘజీవనమే జాతియేర్పడుటకు బీజము. సమానధర్మములు, నడవడికలు, వృత్తి యివి కలచోట సంఘ మేర్పడవచ్చును. ఒకవ్యక్తి మఱియొకవ్యక్తితోఁ గలసి మాటలాడి యభిప్రాయ ములఁ బ్రకటించుటతో సంఘ మేర్పడుట కారంభమగును. స్త్రీపురుషులు కలసికొనుట, మాటలాడుట, యభిప్రాయసామ రస్యము, సంఘజీవనమునకు బీజములు. కావున సంఘమేర్పడు టకు భాష మూలబీజము. అభిప్రాయసామరస్యమున సంఘ మును, సంఘసామరస్యమున నాయకుఁడు నేర్పడును. ప్రప్రథ

మమున భాష సంజ్ఞలతో నారంభమైనను దానిని భాషయే యనవలెను. హస్తసంజ్ఞలతో నారంభమైనభాష క్రమముగా వృద్ధియైనట్లే, సాంఘికజీవితప్రియుఁడగు మానవుఁడు స్నేహమునుగోరి సంఘమును వృద్ధిచేయును. ఈ సంఘు మారంభమునఁ ద్రిమ్మరి గుంపుగానున్నను దానిని మనము సంఘమే యనవలయును. సంఘమే క్రమముగా వృద్ధియై దేశమాక్రమించును. కావున జాతికి భాష, సంఘము నేర్పడినపిమ్మటఁ గాని దేశముతో నిమిత్త మేలేదు. కొన్నిసంఘములున్న ప్రదేశమునందే జాతిగానేర్పడినను సంఘమునకు దేశము ప్రధానమైనదిగఁ గన్పట్టదు. గుంపులుగానున్న సంఘము దేశమెల్లెడలఁ దిరుగుచు దాని కనువగుచోటు చూచుకొని యాక్రమించుకొనువఱకు దేశముతో జాతి కగత్యములేదు. సమాన వృత్తి ధర్మములుగల సంఘమునందే జాతిబీజము లారంభమైనను జాతి ప్రారంభమునందు దానికి శిష్టతలేదు. సభ్యత లేదు. అది క్రమాభివృద్ధినంది వాఙ్మయము, మతము, ప్రభుత్వము నేర్పఱచుకొని యితరజాతులదృష్టి నాకర్షించినప్పుడే దానికి సభ్యత కలుగుచున్నది.

ఆంధ్రులార్యులా?

ఆంధ్రులార్యులా? అనార్యులా? మిశ్రజాతివారా? యను సిద్ధాంతమునందుఁగూడ భిన్నాభిప్రాయములున్నవి. ఆంధ్రులలోఁ బంచము లెట్టినారైనను వేదమతానుసారము

చతుర్వర్ణములనఁగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు గల మన సంఘ మార్యసంతానములోనిదే కాని యనార్య మనుకొనుట భ్రమజనితము. శరీరవర్ణమునుబట్టికాని కపాల నిర్మాణమునుబట్టికాని, కొందఱు పాశ్చాత్యశాస్త్రజ్ఞులు మనల నన్యథా వర్ణించియుందురుగాక! మన మతము, నాగరికత, ఆచారవ్యవహారములు మొదలగునవన్నియు నార్య సంప్రదాయసిద్ధములగుట మన మార్యులము; అనార్యుల మనియు; మిశ్రజాతివారమనియు వర్ణించుట సాహసమని తోఁచుచున్నది. ఆర్యుఁడగు బ్రాహ్మణుఁడువచ్చి యాది మాంధ్రులవనితను బెండ్లియాడి మనలఁగనియుండెనని కొందఱి సిద్ధాంతము. ఆది మాంధ్రులతో నార్యబ్రాహ్మణులకు వైనా హిక సంబంధములున్నవారే యైనచోఁ పంచమసంఘము నకు నేఁటి దుస్థితికాని, పూర్వకాలమునందు వారిని దస్యులని, యజ్ఞధ్వంసకులని పిలుచుటకాని పొసఁగదు.

వారి నార్యసంఘమునందలి పతితసంతతివారినిఁగా (చండాలురని) ధర్మశాస్త్రకర్తలు చెప్పినవారని చెప్పవలసి యుండును. పంచము లట్టివారైనప్పుడనార్యులెవ్వరో యిట్లు చెప్పనివారు చూపవలసియుందురు. కాఁబట్టి యీ యాధారశూన్య మగు నిట్టి సిద్ధాంతము లొనరించి పరమపవిత్రార్యసంతతినా రగు నాంధ్రుల ననార్యులనుటకంటె దోషమింకొకటి కాన్పిం పదు.

ఆంధ్రు లార్యులని మన మంగీకరించినప్పుడు వారాం ధ్రదేశవాసులే కానక్కఱలేదు; పైనుండి వచ్చినవారై సమాన సంఘజీవనమున్న యాంధ్రజాతి యార్యసంఘము నుండి వేఱుపడి కృష్ణా గోదావరీమధ్యదేశము నాక్రమించు కొనియుండవలెను. 'అట్లాక్రమించుకొనునప్పటికే మనజాతి కాంధ్రనామమున్నదా? లేదా వారాంధ్రదేశము నాక్రమిం చుటచే నాంధ్రులయిరా?' అను విషయములు వివాదాస్పద ములై పురాణకర్తల కాలమునాఁటికే పలువిధముల నూహిం చిన్నాయుట కాకరమైనవి. కావున నీవిషయ మాయాసందర్భ లయందుఁ బరీక్షించుకొనుచుండుటకాక. ఇచ్చటఁ దెలుఁగు జాతికిని, తెలుఁగుదేశమునకును 'ఆంధ్ర' శబ్దమువాడిన నిద ర్శనములఁ గొన్ని వరుసగాఁ జూపెదను.

(1) 13 వ శతాబ్దమునందున్న తిక్కన తెలుఁగువా రిని "ఆంధ్రావలి మోదమున్ బొరయ" అనియున్నాఁడు.

(2) 7 వ శతాబ్దమునందలి కుమారిలభట్టును గూర్చి జనవిజయమునం దిట్లు వ్రాసిరి.

శ్లో॥ ఆంధ్రోత్కలానాం సంయోగే ప్రవితే జయమంగలే
గ్రామే తస్మిన్ మహానద్యాం భట్టాచార్యః కుమారకః
ఆంధ్రజాతి స్థితిరేకో మాతాచంద్ర గుణాసతీ యజ్ఞే
శ్వరః పితాయస్య
మహానాదిర్మహాన్ ఘోరః శ్రుతీనాంచ భిమానవాన్
జనానామాంతకః సాక్షాత్ గురుద్వేష్టాతి పాపవాన్.

(3) 7 వ శతాబ్దము. హ్యూన్‌స్త్యాంగ్, పుట 268
ఆంధ్రుల చరిత్రము. I.

(4) 3 వ శతాబ్దము. మైదవోలు శాసనము.
ఆంధ్ర. చూడుము. పుట 211. ఆంధ్రుల చరిత్రము I.

జాతి—అంగములు.

వ్యక్తిగా మానవుఁడున్నంతకాలము భాషతో నిమిత్తము లేకపోయినను సంఘాభివృద్ధికరమగు స్త్రీ పురుషసంబంధము వచ్చుటకైన నన్నఁగా వ్యక్తి రెండవవ్యక్తితో సంబంధమారంభించుటతోనే భాష యారంభమై తీరుననికదా మన మనుకొంటిమి. అనగా సంఘజీవనమునకు భాష ప్రధానము, అన్నఁగా జాతియగుటకు భాష ముందుఁ గావలసియున్నది. ఇప్పుడు మనము జాతి యనునంగి కీకింది యంగములు కావలసినట్లు నిర్ధారించుకొనవచ్చును. (1) భాష, (2) సంఘము, (3) దేశము, (4) మతము, (5) ప్రభుత్వము. ఇట్లు జాతికొంతకాలము గడచిన పిమ్మట నాజాతికిఁ బ్రత్యేకలక్షణము లేర్పడును. సంప్రదాయములును, వ్యక్తిత్వమును, స్థిరపడును. సమానవృత్తిధర్మములయందు మతమును, నాయకునియందుఁ బ్రభుత్వమును, జాతి ప్రారంభమునందే సంఘజీవనములో లీనమై కన్పట్టుచున్నను మతము, ప్రభుత్వమును జాతికిఁ దుది యంగములని చరిత్రలవలనఁ దెలియఁగలదు. కాని సంప్రదా

యములును, ప్రత్యేక ధర్మములును జాతికొక్క-విధముగఁ గాన్పించుచుండును. ఇవి దేనిననుసరించి యేర్పడునో పరిశీలించుకొందము.

జాతి—సంప్రదాయములు.

ఒక జాతి సంప్రదాయము లేర్పఱుచుటకును వాని స్వరూపము నద్దమునందువలెఁ జూపుటకును నాజాతివాఙ్మయము ప్రధానమైనది. ఆంధ్రుల మనంబుల నాకర్షించి, వారి హృదయముల సంచలింపఁజేసి, వారికి హితబోధముల నొనర్చి, వారి నడత, నీతి, వీనినిఁ దనయిష్టము వచ్చినట్లు ద్రిప్పఁగలది యాంధ్రివాఙ్మయము. ఒకజాతినీతి, సంఘజీవనము, నాశయము లెట్లున్నవని మనము పరీక్షింపఁగోరినచో వారిని మనము చూడనక్కఱలేదు. వారి వాఙ్మయమును బరిశీలించినఁజాలును. కాఁబట్టి యొకజాతిని నిర్మించి, దానిని నడుపునది యా జాతి సృష్టించుకొనిన వాఙ్మయమని సునిశ్చితముగఁ బలుకవచ్చును. సంప్రదాయము లేర్పడుటకు, జాతిలక్షణము లుద్భవించుటకును, వారి వాఙ్మయము ప్రధానమైనను, జాతియందు బలసంపన్నులుద్భవించుటకు, చాకచక్యము కలవారగుటకు, నేర్పరులగుటకు, బుద్ధిసంపన్నులగుటకు, నితర పరిస్థితులు, స్థితిగతులునుగూడఁ గారణములే యగును. ఎట్లనఁగా; వారుపయోగించు భోజనపదార్థములు, వారు పీల్చుగాలి, వారు త్రాగు జలము, వారు సంచరించు భూములు,

నారి మతము, వారిప్రభుత్వము మొదలగున వెన్ని యో యొక జాతి ప్రత్యేకలక్షణము లేర్పడుటకుఁ గారణము లగుచున్నవి.

జాతి.—చరిత్రము.

అందువలన మనము మనజాతి చరిత్రము తెలిసికొన వలయుననన్నచో మన వాఙ్మయ చరిత్రము, దేశభూస్థితిచరిత్రము, సంఘచరిత్రము, మతచరిత్రము, రాజవంశచరిత్రమును గూడ రచియించుకొనవలసియున్నది. మనజాతి ప్రత్యేక లక్షణము మన మెఱిఁగి యాత్మశోధనము చేసికొనవలయు ననన్న మన చరిత్రము మనము తెలిసికొని మన ప్రస్తుతస్థితికిఁ గారణము లరసికొని, పొసగువారి యభివృద్ధి కారణముల వారి చరిత్రలనలనఁ దెలిసికొని, వీలైనవి మన మవలంబించి మన మతవాఙ్మయసంఘముల నభివృద్ధిచేసికొనవలెను. మన వాఙ్మయము, మన నీతివర్తనము, మన శీతోష్ణస్థితులు, మన వృత్తిధర్మములు, మన పరిపాలనా విధానములు, రాజ నీతి, దుష్టశిక్షణము, శిష్టరక్షణము, నివియన్నియు నెట్లున్నవి యని మనము శోధించుకొనవలయును. మన మెట్టిపరిస్థితుల వలన నిట్టినారమై యున్నారమో, యెట్టి మార్పులవసరమో తెలిసికొనఁగోరినచో నీక్రింది విషయములఁ దెలియవలెను.

(1) భాష:— దీనివలన నేర్పడిన వాఙ్మయము. అది ప్రజల నెట్లు తీర్చిదిద్దుచున్నది. వారి మనముల నెట్లుసంచలింపఁ జేయుచున్నది కనుగొనవలెను.

(2) సంఘము:— వారి సంఘస్థితి, వర్ణాశ్రమ ధర్మములు, వివాహధర్మములు, సంఘరక్షణము, సుసంతానరక్షణము, నివి యెట్లున్నవి పరీక్షించుకొనవలెను.

(3) దేశము:— కృషి, యందువలన వారు పొందు శాకాహార మాంసాహారములు, వాని బలవర్ధకగుణములు, వాయువులు, వాని యారోగ్యస్థితి, పానీయములు, శీతోష్ణస్థితులు, దేశసారము, భూములస్థితి, కష్టజీవనమిచ్చు పర్వత మయ దేశమా? నదులు, వానిసహాయమున బొందదగిన పంటలు, చేపలు, అరణ్యములు, మృగములు, నివియన్నియు బరీక్షింపవలెను. దేశభూస్థితి జాతికెట్టి లాభనష్టములఁ గలుగఁ జేయుచున్నదో కనుగొనవలెను.

(4) మతము:— నీతి, భక్తి, జ్ఞానము, వైరాగ్యము, ధనము, యివి యెట్లున్నవి? ఇవి సంపాదించుటకుఁ బ్రజలే మార్గము లరయుచున్నారు? మతమునకు, రాజకీయవిషయములకు, మతమునకు వాఙ్మయమునకు, నెట్టిసంబంధమున్నది? అను విషయము లరయవలెను.

(5) పరిభుత్వము:— స్వపరిపాలనమా? అన్యపరిపాలనమా? దీనివలన జాతియేమగుచున్నది? భిన్నభిన్నపరిదేశములనేక రాజసమన్వితములైయున్నవా? ఆయా మాగ్పులవలన దేశమునందలి కళలు, ప్రజల సౌఖ్యములు, మతములు, నివి

యేస్థితియందున్నవి? రాజునకుఁ బ్రజలకు నెట్టిసబంధంబు న్నది? జాతికిఁ బ్రభుత్వమున కెట్టిసంబంధమున్నది? ఇవి విచారణయోగ్యములు.

ఈ పైవిషయములన్నియుఁ దెలిసికొనిన పిమ్మటఁగాని యొకజాతి సంప్రదాయములను, ప్రత్యేకధర్మములను మనము నిర్ణయింపఁజాలము.

కావున నా యభిప్రాయముచే జాతిబీజముగల సంఘమే ర్పడుటకే యాధారమైన భాషకంటె దేశముకాని, ప్రభుత్వము కాని, మతముకాని, ప్రధానము కాఁజాలవు. ఐనను కొంచెము భిన్నాభిప్రాయముల విడిచినచో పైవిషయము లన్యోన్యాశ్రయములై యున్నవనియు, నవినాభావసంబంధముకలవనియుఁ జెప్పకతప్పదు. జాతినిర్మాణమున కివియన్నియు నంగములై నను మనజాతి చరిత్రమును దెలిసికొనవలయుననఁ బ్రథమమున భాషయే సాయపడుచున్నది. మన నాణెములపై నున్న మాటలు, శాసనవాక్యములు, ప్రబంధములు, మన దేశచరిత్రము నీవఱకే వ్రాసియుంచినవి. అవి క్రోడీకరించి చెప్పుట మన పని.

జాతి—సంఘము—ఆంధ్రత్వము.

ఆంధ్రదేశ మనునామ మాంధ్రులు నివసించుటచేతనే వచ్చినది. సమానధర్మములు నైకమత్యభావమునుగల

సంఘము మాటలాడిన భాషనుబట్టి యాజాతియేర్పడినది. ఆ జాతి నివసించినదేశమున కాపేరు వచ్చినదనుటయే మన యాంధ్రులకు సంబంధించినంతవఱకు సమంజసముగనుదోచు చున్నది. దేశమునుబట్టియే జాతి కీపేరు వచ్చినదనికూడ నిరూపించునారుండవచ్చును. నేను ప్రతిజాతియు భాషను బట్టియే యేర్పడినదని వాదింపను. కొన్ని యట్లేర్పడినవియు నుండవచ్చును. జాతి నిర్మాణమునకు భాషకాని, దేశము కాని ప్రధానములుకావు. సమానవృత్తి ధర్మములు సంఘము ప్రధానము. అనఁగా జాతినిర్మాణమునకు జాతియే ప్రధానము. ఎంతకాలమువఱకైన నాజాతి ప్రత్యేకధర్మ మాజాతి పరిశుద్ధ రక్త రక్షణమునందే యుండును. అట్లు కాదందురా? ఒక యాంధ్రుఁడు డిప్పుడింగ్లాండు దేశమునకుఁబోయి యాంగ్లేయ యువతినిఁ బెండ్లాడి బిడ్డనుగన్నచో నాబిడ్డఁ డాంధ్రుఁడా? ఆంధ్రయువతిని బెండ్లాడి యామె నమెరికా తీసికొనిపోయి బిడ్డను గన్నచో నాబిడ్డఁ డాంధ్రుఁడనుటకు వెనుదీయు దుమా? వాఁడు మన భాషనువిడచి యాంగ్లేయమే వాడుచు న్నను వారిని మనమాంధ్రులందుము. రక్తసమ్మేళనమువలన జాతిభేదము నొనరించెదము. కావున భాషకంటెను జాతినిరూ పణమునకుఁ దలిదండ్రులరక్తము ప్రధానమనితోఁచుచున్నది. ఇట్లొకదానికంటె నింకొకటి ప్రధానముగ బుజువుచేయ వచ్చును.

వాఙ్మయచరిత్ర ప్రాధాన్యము.

వాదము నిడిచిమూచినచో రాజ్యములు నశించినవి, మతములు నశించినవి, సాంఘికాచారములు నశించినవి, కొత్త రెమ్మలు వేయుచు మిాభాషా వాఙ్మయములు మాత్రము వృద్ధినొందుచునేయున్నవి. నశించుటలేదు. ఇది మిాజాతి సుఖదుఃఖములను, మంచిచెడ్డలను, భరించుకొని వచ్చుచున్నది. ఒకప్పుడు వరదలంది యిరుకెలంకుల ముద్దుగొని, యింకొకప్పుడు క్షీణించు నదీప్రవాహమువలె నీ వాఙ్మయ ప్రవాహము వృద్ధిక్షయముల సమముగ భావించి నడుచుచునే యున్నది. తియ్యని యీ ప్రవాహజలము ననేకు లక్కడక్కడ గ్రోలుచు సుఖించుచున్నను సముద్రమెల్లప్పుడు నీ ప్రవాహమును గలుషితముచేసి గర్భస్థ మొనరించుకొనుచునేయున్నది.

ఈ మహాప్రవాహచరిత్రము నించుక పరిశీలించుకొని వేయియేండ్లనుండి మన యాంధ్రజాతిని దిద్దుచున్న మన వాఙ్మయస్వరూపమును గ్రోడీకరించు కొనెదముగాక!

మనము వాఙ్మయచరిత్రము నారంభించుటకుముందు మన భాషాస్వరూపమును, వాఙ్మయ శబ్దనిర్వచనమును, కావ్య నిర్వచనమును, రెండుమూడు ప్రకరణములలో గొంచెము పరిశీలించుకొందము.

రెండవ ప్రకరణము

ఆంధ్రభాష.

ద్రావిడభాషలు:- తెలుఁగు ద్రావిడభాషలలో నొకటనియు, దక్షిణహిందూస్థానమునందలి భాషలలో నొకటనియుఁ గొందఱు వ్రాసియున్నారు. దద్రవిడభాషలనిన దక్షిణభాషలను పదమునకుఁ బర్యాయపదముగా వాడియుండిన నాకభ్యంతరములేనుకాని యీ భాషలతత్త్వము సంస్కృత సంబంధము లేనిదనుకొనుట సమంజసముగఁ గన్పట్టుటలేదు. అనాగరికుల భాషలు ద్రవిడభాషలనుటలోఁ గేవల ద్రవిడ భాషయగు నజువమున కిపేరు సార్థకమయిన నగుఁగాక! కర్ణాటకాంధ్రములు మాత్రమనార్యభాషలుకావని ఘంటాపథముగఁ జెప్పవచ్చును. మహారాష్ట్రభాష ప్రాకృతమని యెల్లంగీకరించినలో యట్లే కర్ణాటకాంధ్రభాషలును ప్రాకృత ములోఁ బ్రాకృతజనితములో యై యుండునని నాయభిప్రాయము. ఒక్క యజువమునైనను దిన్నగాఁజదువక దక్షిణ హిందూస్థానమునందలి భాషాతత్త్వమును గుఱించి పెద్దవ్యాకరణమును వ్రాసిన కాల్డువెల్లుగారి సాహసమునకు మనము చిఱునవ్వు నవ్వి విడిచివేయవలసినదే కాని వారి సిద్ధాంతములు పరమప్రమాణముగఁ దీసికొనుటకంటె వెఱ్ఱితనము కాన్పింపదు. వారి మార్గములు, పట్టుదల, శ్రమ, సాహస్యత

ప్రీతియు మనము నేర్చుకొని పరిశీలింపవలసియున్నది. బెలూ చిస్థానమునందలి సాహిత్యములేని 'బ్రాహుయి' భాషతో మనకు సంబంధమున్నదని పాశ్చాత్యసిద్ధాంతము. ఆ భాష యందు 'క్రియ' యెట్లుపయోగింతురో, అట్లే మనముపయో గించెదమనియో, ఆభాషయందలి వాక్యక్రమము (Syntax) మన వాక్యక్రమమునకు సవతిమేనమామ పోలికనున్నదనియో వారట్టి సిద్ధాంతమొనర్చి సాహసించిరి. కర్ణాటకాంధ్రులు కూడ నార్యులగుట నుండిన నొకవేళ బెలూచీస్థానమునందలి యనార్యభాషతో మనభాషకుఁ బోలికలుండిన నుండుఁగాక! విచిత్రమేమనఁగా: ఏవోకొన్ని స్వల్పమైన పోలిక లున్నవని యుత్ప్రేక్షయైకోపాయందలి 'ఫిన్నిషుభాష'కును, సైబేరియా యందలి 'ఓసియాకుభాష'కును [* ద్రవిడ భాషలని ప్రప్రథమమున కేంబెలుదొరగారివంటి పాశ్చాత్యు లను గ్రహించిన నామకరణము గల] మన దక్షిణ హిం మాస్థాన భాషలకును, సంబంధమున్నదని చెప్ప సాహసించిరి. మనుజునిఁబోలిన మానవుఁ డుండునట్లే భాషనుబోలిన భాష యుండవచ్చును. కొన్ని భాషాసంప్ర దాయములయందు భాషలన్నియు మానవబుద్ధిజనితములే యగుట సమానచ్ఛాయ లుండవచ్చును. అంతమాత్రమున

---

* పంచద్రావిడులు,పంచగౌడులని బ్రాహ్మణులకు నామములుండెను ఆం ధ్రులు పంచద్రావిడులలోనివారే! కాని, తెలుఁగు భాష మొదట బ్రాహ్మ ణులదికాదు.

నాయాభాషలకు సన్నిహిత సంబంధమున్నట్లు చెప్ప సాహసింపఁజనదు. క్రాల్డువెల్లుగారి యీ సిద్ధాంతములు పునఃపరిశీలనార్హములని పాశ్చాత్యులే యభిప్రాయపడియున్నారు.

దక్షిణభాషలయందలి భాషాసంప్రదాయములు, వాక్యక్రమము, ప్రకృతి ప్రత్యయ సంబంధమైన మార్పులు, సర్వనామములు, కొన్ని కృదంతస్వరూపములు, నొకేవిధమగు పద్ధతిని జనించినట్లును, అట్లు పుట్టిన రూపభేదము లుత్తరహిందూస్థానమునందలి శౌరసేనభాషల సంప్రదాయముల కించుక భేదమునొందియున్నట్లును మనకే కన్పట్టుచున్నది. క్రాని తల్లి భాషయగు సంస్కృత భాషతో నార్యావర్తమునందలి పలు భాషలకున్న సన్నిహిత సంబంధమునందలి పోలికలకంటె భేదము లధికములుకావు. ఉన్న భేదములైన యూహాక, విసూర, శీతోష్ణాది విభేదములవలనను, ఆదిమప్రజల సంభాషణానుసారమును, ఆదికవుల వ్యక్తిత్వ వికాసమువలనను, మానవకంఠధ్వని ప్రకృతి స్వరూప విభేదములవలనను గలిగిన స్వల్ప భేదములే యిన్ని భాషలుగఁ గన్పట్టుచున్నవి. క్రాని సూక్ష్మదృష్టిచేఁ బరిశీలించినవారి కార్యావర్తమునందలి భాషలన్నియు సంస్కృత ప్రాకృతజనితములని స్పష్టముగఁ దెలియఁగలదు. ఉదా॥ తెలుఁగుభాష చూడుఁడు. కటకము మొదలు కర్ణాటకము వఱకు వ్యాపించియున్న యీ యాంధ్రదేశమున మండలమున కొక తెలుఁగు, గ్రామమున కొక తెలుఁగు మను

శూన్యమొక తెలుఁగుగఁ గన్పట్టుచున్నది. ఒక గ్రామములో ననుకొను స్వరము రెండవ గ్రామమునకుఁ గొత్తగానుండును. మనుజు లూఁతపదముగా వాడుచుండు, 'ఆపళంగా' అను పదము 'ఆమట్టుగా' అని కొందఱు 'ఆమచ్చున' అని యింక కొందఱు, 'ఆపట్లంగా' అని యింకకొందఱును వాడుదురు. ఇట్లే మనుజుల కొకవిధముగ మారుచుండును. అట్లు మారుట కాకుటుంబ సంప్రదాయమే స్నేహితుల సహవాసమే కారణ మగుచుండును. ఇంక దేశమునందుండు 'ఏస'లఁ గనుఁడు. గంజామువాని 'ఏస' గోదావరి వారికిఁ తెలియదు. బెజవాడ వారి దీక్షములు విశాఖపట్టణమువాఁ విని నవ్వుదురు. నైజా మువాని తెలుఁగు బళ్ళారివారి తేఁటుగు నన్యభాషలని రాజ మహేంద్రివరమువాఁ నవ్వుదురు. చెన్నపురి తెలుఁగుమాట చెప్పనక్కరలేదు. ఒక్క తెలుఁగుభాష- యొక్క యాంధ్ర దేశములో - నిన్ని భేదములొందినది. మాటనుబట్టి మనుజుఁ డేప్రాంతమువాఁడో సులభముగఁ జెప్పవచ్చునుకదా! పెక్కు వేల యేండ్లనుండి సంస్కృత ప్రాకృతము లనోన్యసంబం ధము లేకయుండెను. ఇప్పటివలె పర్యాణసౌకర్యములు లేని పూర్వదినములలో భాషలు విభేదము నొందియుండవా? సం స్కృతమున "ధర్మమ్" అనునది దేశభాషలలో ననఁగాఁ బ్రాకృతములో 'దమ్మమ్' కాలేదా? అదే "దమ్మము" "దమ్మం" ఱూ విధముగ మారి యనేక భాషలైనది. కాశ్మీరదేశము నందలి కారడవుల నివసించువారు మొదలు కన్యాకుమారికడ

వసించు వారి వఱకు మాటలన్నియు సంస్కృతజనితములు. కొన్ని యనాగరిక జాతుల మాటలు, కొన్ని విదేశజుల మాటలునుండ వచ్చును. వానికైన నుత్పత్తులు లేకపోవు. ప్రపంచభాషలకే సంస్కృతము తల్లిభాషయనుట యసత్య మని నాకుఁ దోఁపదు.*

ఆంధ్రదేశము - వైశాల్యము:- తెలుఁగుభాష మాట లాడువారి సంఖ్య 21,000,000. ఈ దేశపుఁ బ్రస్తుత వైశా ల్యము 117,000 మైళ్లు. ఆంధ్రదేశమునకు రాజమహేంద్రవర మునుండి చెన్నపురి వఱకు నొకతాఁడుఁగట్టి యర్ధచంద్రా కృతిని వలయము గీచిన నదియే యాంధ్రదేశమని యొకరు వ్రాసిరి. ప్రాచీన కాలమునందలి యాంధ్రులు రమారమి యార్యావర్తమునంతయుఁ బాలించిననారైనను, మనదేశము చిరకాలమునుండి ప్రస్తుత పరిమాణముననే కొంచెమించు మించుగ నుండెడిదని చెప్పవచ్చునని తోఁచుచున్నది. ప్రాచీన కర్ణాటక గ్రంథములగు కవిరాజమార్గాది గ్రంథములయందుఁ గర్ణాటకదేశము గోదావరివఱకు వ్యాపించెనని చెప్పిరి. కాని యది కర్ణాటక రాజుల పరిపాలిత రాష్ట్రమని యనుకొన వచ్చును. వైఁగాఁ గర్ణాటాంధ్రముల సరిహద్దులు దేశములోఁ

---

* ప్రాకృతపదజాలము కూడ సంస్కృతములోని కెక్కియున్నది. సంస్కృతముకంటె నన్యాగరకములైన ప్రాకృతములం కలవు. వానికి సంస్కృతమే ప్రకృతి!

గాని, భాషలోఁగాని, సునిశ్చితముగ నిర్ణయించుట సులభ సాధ్యముకాదు.

ఆంధ్రభాష :— మనభాష కాంధ్రభాషయనియు, తెలుఁగుభాషయనియు, తెనుఁగుభాషయనియు, నామాంతరములు. ఈభాష మాటలాడుచున్న దేశమును వేంగీదేశమని కొందఅందురు. కాని 'వేంగి' యనుపద మాంధ్రశబ్దమునకుఁ బర్యాయపదమనుకొనుట పొరబాటని తోఁచుచున్నది.

ఆంధ్రదేశము-సరిహద్దులు :- వేంగీదేశ మాంధ్రదేశములో నొకభాగముకాని, వేంగిదేశ మాంధ్రదేశము సర్వమునుగాదు. ఏమనగా? వేంగిదేశమే యాంధ్రదేశ మైన యెడల మనభాషకు వేంగిభాషయని పేరుండవలసియుండును. అట్టినామ మేకాలమునందు నుండినట్లు నిదర్శనములు లేవు. ఇప్పటికి నుత్తరసర్కారులలోఁ గృష్ణానది మొదలు పిఠాపురమువఱకు ననఁగా కృష్ణా గోదావరీ మధ్యదేశము వేంగిదేశమని పిలుచుచుండినట్లు గాన్పించెడిని. 14, 15, 16 వ శతాబ్దములయందు గోదావరి కుత్తరభాగమునకుఁ గళింగదేశమని నామమున్నట్లు మన వాఙ్మయమునందే నిదర్శనములున్నవి* కాని పరిశీలించి చూచినచోఁ గళింగదేశముకూడ నాంధ్ర

---

* తెనాలిరామకృష్ణుఁడు పాండురంగమాహాత్మ్యమునందు 'పిఠాపురము' కళింగదేశములోనిదనియు మంచన కేయూరబాహుచరిత్రమునందు "ఎలమంచిలి' కళింగరాష్ట్రములోనిదనియుఁ జెప్పియున్నారు.

దేశములోని యొకభాగమేకాని వేఱుదేశము కానేరదు. ఏమనఁగాఁ గళింగభాష యనునొకభాష యెప్పుడును వాడుకలో నున్నట్లు మనము వినలేదు. ఉత్కళభాష మాటలాడు 'ఒరిస్సా'యను నుత్కళదేశముక్రిందనున్న భాగము చరిత్ర యుగమునుండియు నాంధ్రభాషాపేత మనియే తెలియుచున్నది. త్రిలింగములనఁబడు దేశముకావున నిది త్రిలింగదేశమనియుఁ గాళేశ్వరము, శ్రీశైలము, దాక్షారామము, ననుసీమాప్రదేశములయందుఁగల లింగములకు నడుమ పరిదేశము త్రిలింగదేశమనియుఁ గొందరు చెప్పుదురు. కాళేశ్వరము విషయమై యున్నతగువ్వను [కాళేశ్వరములు రెండుండుటచే నేది యిమ్మన్నదియని తగువులున్నవి] రెండు విధములఁజూచిన నీ సరిహద్దులు తెలుఁగుదేశ మేకాలమునందు నున్నస్థితినిఁ జెప్పకపోవుటచే నీ సిద్ధాంతమే సరియై నచో దేశమీ మూఁడులింగములనఁబడుమనున్నదనికాక, 'యీ మూఁడులింగములుకల దేశము త్రిలింగదేశ'మని యుత్పత్తి చెప్పుట సమంజసముగఁ దోఁచుచున్నది. ఈ కష్టమును జూచియే కావలయును గొందఱు పరిశోధకులిది "త్రికళింగ" పదమునుండి పుట్టినదనియు, మనదేశమునకే పూర్వ ముత్తర కళింగమని, మధ్యకళింగమని, దక్షిణ కళింగమనియుఁ బేరు లుండెననియుఁ గావున నిది త్రికళింగమనియు వాదించుచున్నారు. ఈ వాదమునకును బలిబంధకములు లేకపోలేదు. ఏమందురా? గోదావరికి దక్షిణభాగమున కెన్నఁ

డును కళింగదేశమని పేరుండినట్లు నిదర్శనములు లేవు. ఇంకొకవిధముగఁ జూచినఁ గవిరాజమార్గము చెప్పుచున్నట్లు గోదావరివఱకుఁ గర్ణాటకదేశము కాఁగా, గోదావరి కుత్తర మునుండి స్వల్పభాగము వేంగిదేశమై, పిఠాపురమునుండి కళింగదేశ మగుచుండుటచే, మనవారు చెప్పిన త్రిలింగముల నడిమిదేశమే త్రిలింగదేశమయి, వారు చెప్పినట్టి యుత్పత్తి సార్థకమగుచున్నది. అనఁగాఁ బిఠాపురమునకుఁ జేరువనున్న దాక్షారామము, నైజామునందలి కాళేశ్వరము, శ్రీశైలము నడుమకల చిన్నపదేశ మాంధ్రదేశమగుచున్నది. ఇదియే యాంధ్రదేశ పరిమాణమని యెవ్వరు నంగీకరింపరు. ఈ సరి హద్దుల నడుమఁ బ్రత్యక్షముగ నాజ్ఞాపించుచుండిన యాంధ్రదేశమని తెలియుచున్న నెల్లూరు గుంటూరు మండలములు, కర్ణాటకదేశములోనివని యంగీకరింపవలసివచ్చును. కావున నాంధ్రదేశపుఁ బ్రాచీనకాలమునందలి పరిమితి విప్పుల పరిశోధనమున నిర్ణయింపవలసియున్నది. ఇందుకొరకుఁ గర్ణాటక తమిళ మహారాష్ట్రగ్రంథము లేమి చెప్పుచున్నవో తెలిసికొనవలసియున్నది. * అంతవఱకుఁ బ్రస్తుతపు సరిహద్దులతో మనము తృప్తిపడవలసియున్నది.

---

*ప్రాగ్దేశజులును గాణింగులును కొన్నిపదములు లకారస్థానముల నకారమే యుచ్చరించుచుండుటంజేసి తెనుఁగు ననంబడును. (లెంపకాయకు నెంపకాయ, లావునకు నావు నని పామరులందురు. లాంగలశబ్దభవము నాఁగలియని కొందఱు పండితులు) త్రినగశబ్దము తెనుఁగని కొందఱు చెప్పుచున్నారు. మూఁడు పర్వతముల నడుమనున్నదని వీరియాశయము.

ఆంధ్రలిపి ప్రాచీనత:- తగువు లేకుండఁ జూపుటకుఁ దెలుఁగక్షరములలో ప్రాసిన తెలుఁగుభాషా విషయములున్న మొదటి నిదర్శనము యుద్ధమల్లుని శాసనమేయైన నింతకుఁ బూర్వము తెలుఁగులిపికాని తెలుఁగు గ్రంథములు కాని లేకపోలేదు.

ఇదిగాక యమరావతీస్తూపమునందున్న యనేక శాసనములు తెలుఁగు లిపిలో నున్నవి. మఱియు నాంధ్రులు 450 సంవత్సరము లేకచ్ఛత్రముగ నూరాష్ట్రమును పాలించిన ప్పుడు వారు వేయించిన శాసనములు, నాశ్రసికొనిన వాఙ్మయము, నుండి తీసును. అట్టివి మాగధి, మహారాష్ట్రి, పైశాచి, మొదలగు భాషలలో నెంచబడ్డవో కనుఁగొనలేమైతిమి. బౌద్ధజైనమతప్రాబల్యము గల కాలమునం దీ దేశచరిత్ర

తెల్ల + అగు = శుభ్రమైనది కావునఁ తెలుఁగని కొందఱమతము. తేనె + అగు = తెనుఁగు, అనగాఁ దేనెవలె మధురమైన దగుటచేఁ దెనుఁగని యింకకొంద ఱూహించి ప్రాసియున్నారు. 'తెంగాళి' శబ్దమునకు దక్షిణకాశియని చెప్పువారు కావున, "తెఱ" శబ్దమునకు దక్షిణమను నర్థమున్నది కావున, మనల నాత్మరేయులు దక్షిణపువారని యనుట కుపయోగించెదరని కొందఱను చున్నారు. అయితే "తెఱ" అనఁగా దక్షిణమను నర్థము తమిళములో నున్నది కాని యాత్మరేయుల భాషలలో నున్నట్లు తోఁచదు. కావున బుద్ధిబలముచేతను, యుక్తిచేతను, శబ్దసామ్యమునుబట్టి యిట్లనేకు లనేకార్థములు సూచించిరి. ఇవి శబ్దశాస్త్రసిద్ధములు, పండిత పరిష్కృతములు కాకపోవుటవలన నిరాకరణీయములని కొందఱనుచున్నారు. ఆంధ్రాక్షరతత్త్వము 53 పుట. చూడుఁడు.

మును, దీని యుండుఁ బ్రచారమొందిన వాఙ్మయచరిత్ర మును దెలిసికొనుటకు మనము పాలీ, చీనా, * సింహళ భాషల నభ్యసించి యుండేమికలదో కనుగొనవలసియున్నది. ప్రాకృతభాష లభ్యసించి యూంధ్రభాష కెద్దిచేయువయ్యెనదో నిర్ణయింపవలసియున్నది. బౌద్ధ జైనాశ్రయములగు నమరావతి, గుడివాడ, పిఠాపురము, తాటిపాకమున్నగు ప్రదేశములయందలి భూములఁద్రవ్వి శాసనములు, నాణెములు, విగ్రహములు, తెలుఁగు మాతృభాషగాఁ గలవారు పరిశోధింపవలసియున్నది. అంతవఱకు మనభాషా పూర్వచరిత్రము మనకుఁ దెలియకుండుటలో నాశ్చర్యములేదు.

తెలుఁగులిపి :— తెలుఁగులిపి చాల పూర్వమైనది. మన యక్షరసమామ్నాయము సంపూర్ణమైనది. మానవుఁడు మనభాషలో నుచ్చరించునట్టి ప్రతిధ్వనికిఁదగిన గుర్తున్నది. ఒక్క మనభాషయేకాదు. ప్రపంచమునం దన్నిభాషల ధ్వనులు నొకటి రెండు ధ్వనులుతక్క తక్కినవి తెలుఁగు లిపిలో సులభముగా వ్రాయనగును. తెలుఁగులిపి యుత్పత్తి

---

* "ఆంధ్రభాషయందు చీనాలిపియందు వ్రాయఁబడిన త్రిపీఠికమును ప్రాచీనగ్రంథము గలదని ఇటీవల భాషావిమర్శకులు గనిపెట్టిరి. ఆ గ్రంథమును సంగ్రహించి దాని ప్రయోజనముల నిర్ణయించుట భాషాభిమానులకుఁ బవిత్రమైన ధర్మమైయున్నది." ప్రాచీనాంధ్రవాఙ్మయము 11.5.1917 ఆంధ్రపత్రిక.

దాని శాస్త్రీయసిద్ధమైన నిర్ణయము, నభివృద్ధిమార్గపుల చారిత్రమును, సంతోషజనకమైనవి. అశోకశాసనముల యందలి బ్రాహ్మి, కరోష్టి మొదలగు ప్రాచీనలిపులకును, మన యాంధ్రలిపికిని, సన్నిహిత సంబంధమున్నది. నా సిద్ధాంత మభిమానపూరితమని కొట్టి వేయునా గుండ వచ్చును. కాని మన తెలుఁగులిపి సంపూర్ణముగాఁ బ్రస్తుత దేవనాగరిలిపికి మాతృకగాఁ గన్పట్టుచున్నది. సంస్కృతభాష ప్రాకృతములనుండి సంస్కరించిన నవీనభాషయని కొందఱును, సంస్కృతమే యనఁగా దేవ భాషయే మాఱి ప్రాకృతములుగాఁ జెడినవని మఱికొందఱును, వాదించుచున్నారు. ఉభయపక్షములవారు చూపు నాధారములును యుక్తి యుక్తముగనే కాన్పించును. కాని దేవభాష యెట్టిదైనను, సంస్కృతభాష పేరునుబట్టి విచారించినప్పుడును, దాని సంపూర్ణత కనుఁగొనినప్పుడు నది మానవు డనుభవము హెచ్చినపిమ్మట సావకాశముగా బుద్ధి నుపయోగించి యెనర్చిన – కాక – తగిన కట్టుదిట్టములతో సంస్కరించిన నవీనభాష యనుటయే [పాణిన్యాదులఁబట్టి] యుక్తిసహనముగఁ దోఁచుచున్నది. అరణ్యమువలెఁ బెరిగి యున్న ప్రాకృతముల నన్నిఁటిని బరికించి, శాస్త్రీయముగ శిష్టులయుపయోగముఁగొఱకుఁ (Cultured classes) సంస్కృ

తము సానఁబెట్టిన పరమోత్కృష్ట భాష. * సంస్కరించిన ఫలపుష్పసస్యాపేత కేదారమువంటిది. కాని దానియంతట నది పెరిగిన స్వభావసిద్ధమైన యడవివంటి యనాగరకభాష కాదని తోఁచుచున్నది. చెట్టుముందా? విత్తుముందా? యను వాదమిచ్చట నాకుఁ బ్రిసక్తిలేదు. కాని నా దృష్టికిఁ దోఁచిన సంగతులఁ జెప్పితిని. కావున నాయభిప్రాయముచేఁ సంస్కృతభాషకుఁ బూర్వము దేవభాషయను గీర్వాణభాష యుండెననియు నదియే శిష్టుల గ్రాంథికభాష యనియు, నది కూడఁ బ్రాకృతములనుండి పుట్టినదనియు నాతలంపు. వేద మునందుఁ బ్రాకృతపదజాలమున్నది. కావున ,నంతకుఁ బూర్వమే ప్రాకృతములకుఁగూడ లిపి యేర్పడి యందు నాజ్ఞాయమునుఁడి యుండవచ్చును. ప్రాకృతములకుఁ గ్రాంథిక గౌరవ మావఱకు లేకుండినచో వేదమువంటి పవిత్రనాజ్ఞాయ మునం దంత ప్రాకృతపదజాలమును మన ఋషులు వినియుం డరు. కావున నా యూహాచేఁ బ్రాకృతములలో నొకటి యైన యాంధ్రభాషయు, లిపియు, నవీనభాషయగు సంస్కృ తముకంటెను, దేవనాగరలిపికంటెను ప్రాచీనములని తలంచు చున్నాను. సంస్కృతముకంటెఁ బ్రాకృతములు ప్రాచీనము లనియు వేదకాలమునాఁటి కవిగ్రంథగౌరవము నందెననియు మన కగపడుచున్నప్పుడు ప్రాకృతములు నేఁటి సంస్కృత


---

* ప్రాకృతము లన్నిఁటికి సంస్కృతము 'Lingua Franca' సామాన్యభాష యనవచ్చును.

మునకు మాతృకలగుటలో నాశ్చర్యములేదు. అశోకశాసన ములు వ్రాసిన బ్రాహ్మలిపినాఁటికే దానికి సన్నిహితసంబం ధముగలిగి మన యాంధ్రలిపియున్నట్లు శాసనములవలన ఋజువుచేయవచ్చును. క్రీ॥ పూ॥ అమరావతి స్తూపమునం దున్న శాసనలిపిని విజ్ఞాన సర్వస్వమునందలి యక్షరవిషయ వ్యాసమునందలి పఙ్తిమలను బోల్చి చూచుకొనుఁడు. మన యాంధ్రలిపికూడఁ జిత్రలిపి (Hieroglyphics) అని ఋజువు చేయుటకు మన ప్రాచీన వ్యాకరణములే సహాయమొనర్చు చున్నవి. ఆంధ్రశబ్దచింతామణిలో నిచ్చిన యక్షర స్వరూపముల యర్థ మింతవఱకు సంపూర్ణచర్చ నొందలేదు.

చాళుక్యుల శాసనములలోఁ జాలభాగము తెలుఁగు లిపిలో వ్రాసియున్నట్లు మనము స్పష్టముగా నంగీకరింప వచ్చును. క్రీ. శ. 5-6 శతాబ్దములలోని శాసనములయందుఁ గూడఁ దెలుఁగు లిపియే వాడియున్నారు. అప్పటి లిపి యిప్పటి తమిళాక్షరములవలెను, దేవనాగరి యక్షరముల మాడ్కిని చతుష్కోణముగ వ్రాసియున్నారు. అనఁగాఁ గొం దఱు బుద్ధిమంతు లూహించినట్లు మన తెలుఁగు లిపి యప్ప టికి రేఖాసమన్వితముగ నున్నట్లు కాన్పించుచున్నది. కాని 11 వ శతాబ్దాదినుండి మన తెలుఁగు లిపి గుండ్రకత్తుగా (చక్ర లిపిగా) మారినది. ఈ రహస్యము నెఱుంగని కొందఱు మన లిపి బిందువునుండి పుట్టినదనియు, నందువలన నిది రేఖాజనిత

28A



(ಇಂತಹ ತೊಂದರೆಯಲ್ಲಿ ನೀವಿದ್ದಾಗ ನಿಮಗೆ ಸಹಾಯ ಮಾಡಿದವರಿಗೆ ಏನಾದರೂ ಉಡುಗೊರೆ ಕೊಡಬೇಕು.)

ಸಹಾಯ ಮಾಡಿದವರಿಗೆ ಕೃತಜ್ಞತೆ ತೋರಿಸಬೇಕು.

ಸಂಪಾದಕೀಯ.

ಕಾಲಕಾಲಕ್ಕೆ ಪತ್ರಿಕೆಯ ಚಂದಾದಾರರಿಗೆ ಸಲ್ಲಬೇಕಾದ ಹಣವನ್ನು ಕಳುಹಿಸಿಕೊಡಲು ಸೂಚಿಸಿದೆ. ಪತ್ರಿಕೆಯ ಪ್ರಕಟಣೆಯ ಖರ್ಚು ವೆಚ್ಚಗಳನ್ನು ಸರಿದೂಗಿಸಲು ಪ್ರತಿ ವರ್ಷ ಜನವರಿ 15 ರ ಒಳಗೆ ಚಂದಾ ಹಣವನ್ನು ಕಳುಹಿಸಿಕೊಡಲು ಕೋರಲಾಗಿದೆ. 16 ನೇ ಪುಟದಲ್ಲಿ ಪ್ರಕಟಿಸಿರುವ ಚಂದಾದಾರರ ಪಟ್ಟಿಯಲ್ಲಿ ನಿಮ್ಮ ಹೆಸರು ಇಲ್ಲದಿದ್ದಲ್ಲಿ ದಯವಿಟ್ಟು ಕೂಡಲೇ ಚಂದಾ ಹಣವನ್ನು ಕಳುಹಿಸಿಕೊಡಿ. ಪತ್ರಿಕೆಯ ಪ್ರಕಟಣೆಯಲ್ಲಿ ನಿಮ್ಮ ಸಹಕಾರವನ್ನು ಕೋರುತ್ತೇವೆ. ಧನ್ಯವಾದಗಳು!

లిప్రులకంటె వేఱుఁగ నుండుననియుఁ గొన్ని నూతన సిద్ధాం
తము లూహించి వ్రాసిరి. ఈ యూహ లుత్తర దక్షిణహిం
దూస్థానమునందలి ప్రస్తుత లిపి స్వరూపముల స్థూలదృష్టిచేఁ
బరిశీలించుటవలనఁ గలిగినవైనను, యుక్తిసహనముగఁ బ్రప్ర
థమమునఁ గాన్పించుచున్నవి. ఇట్టి సిద్ధాంతము నూహించిన
వారలును నిశ్చితమైన బుద్ధికలవారలే! స్థూలదృష్టిచే నిట్టి
సర్వసామాన్యసూత్రమును గనుపెట్టుటయు మెచ్చఁదగినదే!
కాని మనలిపి రేఖనుండి పుట్టినదా? బిందువునుండి పుట్టినదా?
యను విచారణకుఁ బూర్వము మన ప్రస్తుతలిపి పూర్వస్వ
రూపమును ప్రతిశతాబ్దమునకు నేవిధముగ మారుచు వచ్చి
నదో సూచముగొని ప్రపథమమునందున్న లిపిస్వరూపము
కూడ నిప్పటివలె నున్నచో మనవారి బిందుజనన సిద్ధాం
తము నంగీకరింపవచ్చును. కాని మనలిపి 11వ శతాబ్దా
నుండియే గుండ్రికత్తుగాఁ గాన్పించుచున్నది. అంతకుఁ
బూర్వము సరిగ నందమప్రూడి శాసనము పూర్వభాగము
నందే విరుద్ధముగఁ జతుష్కోణయుతముగ రేఖాజనిత లిప్రుల
మాదిరి కాన్పించుచున్నది. క్రానున 11వ శతాబ్దము
నుండి మనలిపి గుండ్రికత్తుగా మాఱుటకుఁ బ్రారంభమైనట్లు
నమ్మ వీలగుచున్నది. దీనినిబట్టి బిందుజనిత సిద్ధాంతము నిలు
చుటలేదు. 10వ శతాబ్దము వఱకు మనలిపి రేఖాజనితమై,
11వ శతాబ్దమున నొక్కసారి యాకస్మికముగ బిందుజనిత
మైనదనుట కంటె లిపి యిట్లు మారుటకుఁ గారణములు

వేఱని బోధపడుచున్నది. నాయభిప్రాయముచే లేఖన సాధన ములగు తాళపత్రములును గంటమును లిపి గుండ్రకత్తుగా మారుటకుఁ గారణములైనవని తోఁచుచున్నది.

ఆంధ్రలిపి దేవనాగరలిపికి మాతృకయైనను గాకపోయి నను దేవనాగరలిపికిని మనలిపికిని సన్నిహితసంబంధము స్పష్ట ముగ శాసనపరిశీలకులకుఁ గన్పట్టకమానదు. మన యక్షరసమా మ్నాయమునందలి వర్ణములలో దేవనాగరికంటె నధికముగ నున్న యక్షరములు తక్క- తక్కినని సంస్కృత లిపికి మాతృ కలోఁ బుత్రికలో యని స్పష్టముగ ఋజువు చేయవచ్చును. మనకధిక్షాక్షరము లుండుటయు, 'క్ష'నంటి యక్షరము సంయు క్తాక్షరమని దేవనాగరలిపిలో స్థానభ్రష్టము నొందుటయుఁ గూడ మనలిపి ప్రాచీనతనే స్థాపించుచున్నది. శుద్ధాంధ్ర వర్ణములు ముప్పదియాఱైనను సంస్కృతభాషా విదులగు నార్యులు ప్రాచీనాంధ్రలిపిని సంస్కరించిన పిమ్మట మన యక్షర సమామ్నాయము దేవనాగరికంటె హెచ్చినది.

ఎ, ఒ, చ, జ, ఱ, ఁ, లేగాక 'ళ' యను నక్షరముకూడ నధికముగఁ గాన్పించుచున్నది. ళ, క్ష, లు కూడ దేవనాగ రియందున్నను వాడుకలో లేవు. ఆంధ్రలిపిశాస్త్ర మక్షరత త్వముగఁ జర్చింపవలసిన దగుట నింతకంటె వివరములకు దిగక విడుచుచున్నాను. తెలుఁగులిపి నన్నయకుఁ బూర్వము

నుండి చిరకాలమునుండి యుండుటచే నప్పటి కనేకవత్సరము లకుఁ బూర్వమే నాజ్మాయ మున్నదను వాదము స్థిరమగుచున్నది. హిందూదేశమునందు బహు ప్రాచీనమైన ప్రాతలఁపోకుని శాసనములు. ఇంతకుఁబూర్వమున్న లేఖనము లింతవఱకుఁ గాన్పింపలేదు. ఈ శాసనముల యందలి లిపికిని తెలుఁగు లిపికిని సంబంధ మున్నట్లు పాశ్చాత్యులుకూడఁ జెప్పియున్నారు.*

చారిత్రకయుగములు:— నాజ్మాయచరిత్రము ననేక విధముల విభాగింపవచ్చును (1) కవిజీవితములయందు నాజ్మా

---

*"The written character which is common to Kannada and Telugu, and which spread over the south and was carried even to Java, is derived, through that of the cave inscriptions in the west of India, and from south Asoka character or that of all his inscriptions except in the extreme north-west of the Punjab. It belongs to about 250 B. C. prior to which date no specimens of writing have been discovered though there are numerous allusions to writing in India. This ancient alphabet has lately been satisfactorily proved by Dr. Buhler to be of Semetic origin. It is properly called the Brahmi lipi and was introduced into India probably about 800 B. C." Mysore Gazetteer. 1.491.

యస్వారూపమునుబట్టి పురాణకవులు, ప్రబంధకవులు, నని విభాగించియున్నారు. (2) కవిచరిత్రమునందుఁ గాలానుసారము వరుసగ వ్రాసియున్నారు. ఇవిగాక మఱికొన్ని పద్ధతులున్నవి. (1) రాజపరంపర ననుసరించి యే యే రాజుల పరిపాలనమున నేయే వాఙ్మయ మెట్లు ట్లభివృద్ధి నొందెనో చూప వచ్చును. కాని దీని కొకబాధ యున్నది. ఒక్క కాలమునందే యాంధ్రదేశము వివిధభాగముల ననేకరాజులు చిన్న ప్రభువులు పాలింపుచు భాషలఁ బోషించియున్నారు.కొందఱు కవులు రాజపోషణములేని వారున్నారు. అరాజక దినములున్నవి. అందువలన నొక సూత్రమున కీపద్ధతి లోఁబడదు. (2) జైన, వీరశైవ, వైష్ణవ, అద్వైతమతవ్యాప్తి ననుసరించి వాఙ్మయాభివృద్ధి సూచింపవచ్చును. కాని మనదేశమునందలి మతవిప్లవ చరిత్ర మింకను నిర్ణయము కావలసియున్నది. ఏ శతాబ్దమునం దేమండలమున నేరా జేమత మవలంబించియుండెనో, ఏ యే మతము లే యే కాలములయందు వృద్ధిక్షయము లందినవో, ఒకమత మభివృద్ధిలో నున్నప్పుడు రెండవ మతము నశించినదో, దాఁగినదో, రెండవ మతముతోఁ బాటభివృద్ధి నొందినదో, సునిశ్చితముగ నిర్ణయమై యుండలేదు. అది ముందు నిర్ణయించినఁగాని యీపద్ధతి నవలంబింప వీలు కనఁబడలేదు. అట్లని వాఙ్మయ చరిత్రకుఁ బూనిన నేను మతచరిత్రమునే ముందు వ్రాయవలసినచ్చును. ఆ మత చరిత్ర కీవాఙ్మయాభివృద్ధిక్షయములు వర్ణించిన వివరములు

కావలసివచ్చును. ఇట్లనోన్యాశ్రయము లున్న వీని విచారణకు దిగిన నేపనియుఁ జేయ లేనివాఁడనగుదునను భయమున నీపద్ధతికూడ విడువవలసినవాఁడనైతిని. (3) దేశభాగముల ననుసరించికాని, ప్రస్తుతమండలముల ననుసరించికాని మఱి యొకవిధముగ ప్రాయవచ్చును. కాని యిదికూడ సులభసాధ్యముకాదు. ఇప్పటి మండలములకును బూర్వపు నాడులకును సమన్వయింపవలెను. పైగాఁ బోతన జన్మస్థానము, తిక్కన జన్మస్థానము, నాచన సోముని జన్మస్థానము, నిట్టి విషయము లింకను విమర్శించుకొని భాషావిశేషము లే యే దేశములయం దే యే శతాబ్దములయం దే యే భాగములనెప్పు డెప్పుడెట్లునాఁటుకలో నున్నవో నిర్ణయించుకొనవలెను. ఆపిమ్మటఁ గవుల జన్మస్థానములు, భాషలఁ బోషించిన రాజాస్థానములు నిర్ణయింపవలెను. ఇదికూడఁ బ్రస్తుతము సులభముగఁ దేల్పఁగలిగినదికాదు. ఒకవేళ సాహసించి యెవ్వరైన నిర్ణయించినను మండలాభిమానములచే పలుతగవులు ఖండనగ్రంథములును బయలుదేరి వృథావాదములు పెరుగకపోవు. అందువలన నిదియు క్షేమకరమైన మార్గము కాదని విడిచితిని.

ఇంక నిట్లే కులముల ననుసరించి బ్రాహ్మణకవులని, క్షత్రియ కవులని విభాగింపవచ్చును. ఇన్నివిధముల నాస్సి కొని చర్చించినఁగాని మన వాఙ్మయచరిత్రము సంపూర్ణము

కానేరదు. అందఱు తలయొకపని చేసినఁగాని—యనేక బుద్ధి మంతులు చర్చించినఁగాని—సత్యము వెలికిరాదు. నాకుఁ దోఁచినంతలో సులభమార్గము నుపయోగకరము ననుకొనిన కవిజీవితవిధానము ననుసరించితిని. 'మాక్డునాల్డు' గారు తల్లి భాషయగు సంస్కృతవాఙ్మయచరిత్రము నిట్లే వ్రాసిరి. ఇంకఁ బలువు రీమార్గమును ద్రొక్కియున్నారు. ప్రస్తుత స్థితిగతుల ననుసరించి నాకిదియే క్షేమమార్గముగఁ దోఁచినది. అదిగాక పురాణములు, ప్రబంధములు, ద్విపదకావ్యములు నని యొకొక్కక విధమైన వాఙ్మయస్వరూపము ననుసరించి దానివృద్ధిక్షయములఁ జర్చించుట యుపయోగకరమని యట్లొనరించితిని. పూర్వమాధ్యమికాధునికకవు లను విభాగము గొంతవఱకు మంచిదే కాని యీ విభాగమునకు హద్దులు శాశ్వతమైనవి కావు. ఐన నీవిభాగముల క్రిందఁగూడ స్థూలముగ సంగ్రహపఱచి వ్రాసియున్నాను.

పొరుగుభాషల సంబంధము:— అచ్చతెనుగుపదముల విడిచినచోఁ దెలుఁగు శబ్దజాలము-ముఖ్యముగా భావ, మత, శాస్త్రీయ, వేదాంత పదజాలము సంస్కృతజనితము. ఆది కావ్యమని యెన్నఁబడు నన్నయ భారతమునందు మూఁడు వంతులు సంస్కృతము నొకవంతు తెలుఁగని చెప్పుచున్నాను. తిక్కనలోఁ జాలభాగము దేశీయశబ్దజాల మున్నను దెలుఁగు వాఙ్మయము సంస్కృతపద సమన్వితమై కనఁబడుచున్న

మాట సత్యము. పొన్నగంటి తెలఁగన్న తనయయాతి చరి
త్రమునం దచ్చతెలుఁగు వ్రాసియున్నను గేవలతత్సమము
లనే యాతఁడు విడిచినాఁడుకాని, తద్భవములను వాడియే
యున్నాఁడు. సంస్కృత ప్రాకృతముల వికృతియని మనలా
క్షణికులు సరిగ నామకరణముచేసిన యీ భాష తద్భవోపేత
ముగాక యన్యమెట్లగును? కావున సంస్కృత ప్రాకృతములు
తెలుఁగుభాషకుఁ దల్లివంటి వనియే నిర్ణయింపవలసియున్నది.
సంస్కృతభాషా జన్యజనకసంబంధమును వీడి యాంధ్రభాష
యందలి దేశీయశబ్దజాలముతోడనే మన యాంధ్రభాషా
స్వరూపమును దిలకించినయెడల ననఁగాఁ దద్భవములఁగూడ
విడిచి కేవల దేశ్యశబ్దజాలముతోఁ దెలుఁగుభాష వ్యక్తిత్వ
మును బరీక్షించినయెడల మనము హతాశుల మగుదుము.
కేవలాంధ్రమున సూర్యుఁడు, చంద్రుఁడు భగవంతుఁడు
మొదలగు ప్రసిద్ధనామముల కే పర్యాయపదములు కనఁబడవు.
ప్రొద్దు, చందమామ,(నెల) దయ్యము నిట్టిమాటల సరిపుచ్చు
కొందమనిన తైవశబ్దభవము దయ్యమనియు, చంద్రమశబ్ద
భవము చందమామయనియు వాదము వచ్చును. ఇఁక
ప్రొద్దు, నెల యివి మిగులును. వీనికి సూర్యచంద్రశబ్దముల
పర్యాయశబ్దత్వము సిద్ధించునని యంగీకరించుటకు నోరాడదు.
పుస్తకశబ్దమునకుఁ దెలుఁగు పర్యాయపదము లేనందున, కవి
శబ్దమునకు దేశ్యపదజాలమున మారుపదము కాన్పింపనందున,
ప్రాచీనాంధ్రులు కవిత్వముకాని, వాఙ్మయముకాని లేనివా

రనవలసివచ్చెను. తుదకు వారములపేర్లు, నెలల పేరులు, దినకృత్యము లనేకములు సంస్కృతనామముల ధరించుచున్నవి. దీనినిఁబట్టి ప్రాచీనాంధ్రులు సంపూర్ణభాష లేనివారనియో, అనాగరికులనియో, వారిభాష నశించినదనియో యంగీకరింపవలసివచ్చెను. కవి, గ్రంథము, యిట్టిపదములకుఁ బర్యాయపదములు గనఁబడనప్పుడు నన్నయకుఁ బూర్వమాంధ్రులు పాటలీపుత్రము రాజధానిఁగా మగధదేశమున నైదువందలయేండ్లుండి యార్యావర్తమును బాలించిరని యెట్లంగీకరింపము? వా రాకాలమున నేభాష యుపయోగించిరని చెప్పుకొనము? కావున సంస్కృత ప్రాకృత సహాయము లేని తెలుఁగు నామరూపములే యేర్పడకపోవును. అందువలన సంస్కృత. ప్రాకృతముల వికృతి తెలుఁగను మనపెద్దల సిద్ధాంతమే సరియైనదని తోఁచుచున్నది. ఈ సంగతి మఱచి మనభాష యజువమునుండి పుట్టినదని, కన్నడమునుండి వచ్చియుండునని కొందఱు గ్రంథములు వ్రాయ నారంభించిరి. ఇట్లుండఁగాఁ గన్నడవాఙ్మయచరిత్రకారులు మనభాష కన్నడభాషలోఁ గొన్నిమాస్పులకుఁ గారణమైనదని యంగీకరించుచున్నారు.*

---

* "Telugu seems to have had some influence in modifying Kanarese inflections. This was probably due to the extensive intercourse which always existed between the two language areas,

అజీవమునుండి తెలుఁగు బుట్టినదని శేషగిరిశాస్త్రులు గారు గ్రంథములు వ్రాయఁగా మా మిత్రులును విపుల పరిశోధకులు నగు శ్రీ రాజగోపాలరావు పంతులుగారు తెలుఁగు నుండి యజీవము పుట్టినదని వాదించుచున్నారు. ఈభ్రాంతి సిద్ధాంతములకు, గారణము తెలుఁగు, కన్నడము, తమిళమును సామీప్యముచే సమానపదములఁ గొన్నిఁటి సముగా వాడుటయే! ఈ పదము లేభాషలోనివో తెలియదు. కావున వీని సన్నిహితత్వముచేఁ బొరపాటుపడి క్యాంబెలు, కాల్డువెల్లు దొరలు మన యీ భాషలన్నియు ద్రవిడభాషలనియు, మనమందఱము 'మద్రాసీల' మనియు రాజకీయముగ నొక్క రాజధానిలోఁ జేర్చివేసిరి. ఆంధ్రమునకు నజీవమునకు జన్యజనకసంబంధము కల్లయని పర్వతములవంటి వేజ్ఞానవాజ్మయములే పరిబలసాక్ష్యములైనను దక్షిణ హిందూస్థాన భాష లొండొంటఁ గొన్నిపదములు మిశ్రమము నొందియున్నవి. రాజకీయముగ వ్యవహారప్రపంచమునఁజేగాక వాజ్మయమునందుఁగూడఁ గొన్ని అరబిక్, పార్శి, యాంగ్లేయాది మ్లేచ్ఛభాషాపదములును మనభాషలోఁ జేరినవికాని యాపద

---

which are not separated by any geographical barrier. Moreover, the two languages have a common alphabet, and their territories have sometimes been under a common or allied sovereignity." II P. P. E. P. Rice.

ములులేకుండ మన సారస్వతమును నడువలేకపోలేదు. ఆంగ్లేయ నాగరికత వ్యాపించిన యీ దినములలో ననేక శాస్త్రీయ వ్యవహారికపదము లాంగ్లేయభాషనుండి మన వాఙ్మయ ములో, వాడుకలోఁ జేరుచున్నవి. ప్రారంభమునసే వీనికిఁ దగినపర్యాయపదములున్నవి వాడియు, లేని వి సృష్టిం చియుఁ గొన్నిపదములకు మారుపదముల నొనర్చుకొనుచు న్నాము. ఉర్దు, ఉరియాభాషలు నైజాము, గంజాముమండ లములయందు మన మధురాంధ్రము వాడుకలోఁ గొంచెను వివర్ణము నొందించినవేకాని వాఙ్మయములోని కావదములు వింతగాఁ జేరలేదు. కారణ మట్టిసంధులలోఁ బ్రతిభాశాలు లగు కవిచక్రవర్తులు భగవదుద్దేశమునసే జన్మింపరా? జన్మిం చియు నట్టి వివర్ణభాష నుపయోగింపరా? అని మనమాశ్చ ర్యము నొందవలసియున్నది. మన శబ్దజాలమునందు వాడు కలో ననేకాన్యభాషాపదములు చేరినను వాఙ్మయమునందుఁ బరభాషాపదములు నూటికొకటిరెండు మనకవులు వాడినను, వారి శబ్దజాలమంతయు సంస్కృతమహార్ణవమునుండి తీసి కొనినదే యని మన మంగీకరింపక తీరదు.

మూడవ ప్రకరణము.

వాఙ్మయ మనగేమి?

వాఙ్మయ మనఁగా వాక్కులతోఁ గూడుకొనునది యనవచ్చును. మయట్ ప్రత్యయము వికారార్థమునందు వచ్చునని వ్యాకరణము. వామన శివరామాప్టేఁడు మయప్రత్యయమున కాంగ్లేయార్థము లిట్లువాసెను. (made of; full of etc) స్వర్ణమయ మనఁగా స్వర్ణవికారమని వైయాకరణుల యర్థము. స్వర్ణవికారమన స్వర్ణాలంకారమైనట్లే వాఙ్మయమనఁగా వాగ్వికారము లేదా వాగలంకారము ననుయర్థమున మనవారీపదము పరంపరగల గ్రంథజాలము (Literature) నకుఁ బర్యాయపదముగా వాడుచున్నారు. 'వాఙ్మఖ'మనగాఁ నుపన్యాసమని శబ్దరత్నాకరము నుడువుచున్నది. వాఙ్మయమునకు నాప్తనిఘుంటువు నీయర్థము నిచ్చుచున్నది. ఆంగ్లేయమునందలి 'లిటరేచ'రను పదమునకు సాహిత్యము, సారస్వతము, వాఙ్మయము నను పదములెవ్వియు సరియైన పర్యాయపదములుగఁ గన్పట్టవు. కాని 'వాఙ్మయి' యను పదమునకు 'సరస్వతి' యని యర్థము కనఁబడుచున్నది. 'వాక్పతి' శబ్దమునకు బ్రహ్మ, బృహస్పతి, కవీశ్వరుఁడు నను నర్థములును, "వాగ్మి" యన బృహస్పతి, యుక్తియుక్తముగ మాటలాడుపాఁడనియు నైఘుంటికులు నుడువుదు

న్నారు. కావున వాగ్వికారమే వాఙ్మయమనుటలో దోషము కనఁబడదు. పైఁగా శబ్దసిద్ధి లోకమువలనఁ దెలియవలెనని కదా పెద్దలయాజ్ఞ. ఈశబ్దము 'లిట రేచకు' అను పదమునకుఁ బర్యాయముగ రూఢమై పండితులు వాడుచున్నందునను, * పైపదములలోఁ గొన్నిఁటివలె లక్షణార్థమునలనఁ బ్రస్తుతార్థము సిద్ధింపవచ్చుననియు నేను వాఙ్మయ మనియే వాడితిని.

ఇఁక వాఙ్మయమనఁగా నెద్దియని చూచుకొందము. ఒకజాతి తనభాషలోఁ దన కవీశ్వరులవలన నిర్మించుకొనిన కావ్యపరంపరలకే సాహస్వతము, వాఙ్మయము ననుమాటలు చెల్లును. కాని నిర్జీవమగు గ్రంథములు వాఙ్మయము కాఁజాలవు. వాఙ్మయము నిర్జీవమగు గ్రంథసముదాయమును గాదు. కావ్యజాలమునకే వాఙ్మయగౌరవము చెల్లును. ఏభాషయందున్న కావ్యముల కైన ననోన్యసంబంధ మెడతెగకుండ నుండును. ఇదివఱకున్న వాఙ్మయ మింకముందువచ్చు వాఙ్మయమునకుఁ గారణమగుచుండును. ఇదివఱకున్న కావ్యము, దాని స్వరూపము,

---

* "వేదాది సమస్త వాఙ్మయము" లందుఁ బ్రకాశితుఁడైనవాఁడు. (సభా. 2-18.)

దాని ప్రత్యేకధర్మము, దాని గుణదోషములును దానికిఁ బిమ్మటవచ్చు గ్రంథమునకుఁ గారణమగును. ఈ కావ్యపరం పర సజీవమగు పదార్థము. ఇది జడముకాదు. ఇందు జాతి పరిత్యేకలక్షణములు, గుణదోషములు, మంచిచెడ్డలు, కష్ట సుఖములు ప్రతిఫలించి వృద్ధినొందుచుండును. ఇట్టి ప్రత్యేక లక్షణము లున్నప్పుడే యాజాతి స్వరూపము ప్రత్యేకముగ జీవించి నిలిచియుండును. ఆ జాతి తన పరిత్యేకసందేశము లోకమున కిచ్చుచుండును. పరిత్యేకసందేశములేని వాఙ్మయ మునకు లోకములో సానములేదు. అనఁగా నా జాతికే స్థాన ములేదని చెప్ప సాహసింపవచ్చును. వాఙ్మయశూన్యమైన భాషకాని, యాభాష మాటలాడుజాతికాని, సభ్యతలేకుండ నుండిన నుండుఁగాక! ప్రత్యేకధర్మములేని కోయ, గోండు జాతు లింకొకజాతిలో లీనమైయున్నట్లే వాఙ్మయశూన్యమైన జాతికిఁ బేరులేదు. తమజాతి పరిత్యేకధర్మమును సూచించు చు, తమ తలంపులు, భావములు, ఆశయములు, సందేశము లును లోకమునకుఁ జాటి చెప్పుకవులును, వారి కావ్యజాల మును వేఱువస్తువులు కావు. ఎవ్వరుచెప్పిన నొక్కటే విష యము. ఎవ్వరు ప్రకటించిన నొక్కటే భావము. ఎవ్వరు పాడిన నొక్కటే గానము. శ్రుతిసహితమగు గానమువలె నొక్కటేగానము. రాగభేదము లుండవచ్చును. తాళభేద ములుండవచ్చును. కాని పాడినగానమంతయు శ్రుతియందే

తుదకు సమ్మేళనమైపోవునట్లు తరంగములవలె భావములుబికి వివిధాకారములు దాల్పవచ్చును. ఒకరు మత్తేభగమనమునఁ బాడవచ్చును. ఇంకొకరు శార్దూలమువలె దుముకవచ్చును. పద్యము కానిండు, గద్యముకానిండు — పాటకానిండు — మాటకానిండు - గీతముకానిండు— గేయమేకానిండు— పాట భేదమేకాని భావభేదములేదు. వేఱువేఱు స్వరూపములున్న వనుకొనుట భ్రాంతి. వాఙ్మయము సజీవపదార్థము.-ఒక్కటే వస్తువుకాని రెండులేవు. ఈ వేదాంతము నింతతో ముగించెదను. ఎట్లుచెప్పినను నా యభిప్రాయముచే వాఙ్మయమని మన కావ్యగ్రంథజాలమున కొక్కసమూహనామమిచ్చుట లోనే యదియొక ప్రత్యేకపదార్థము — సజీవమగు పదార్థము (Living Organism) నని మన యభిప్రాయము.

జాతిధర్మమును నది లోకమునకుఁ జాటుసందేశమును నూతనరూపములఁ దాల్చునట్లుచేయుట వేర్వేఱుకవులపని యైనను, నొకజాతి వాఙ్మయమునం దొకేసందేశము లీనమై యుండును. అది మనకుఁ బ్రత్యేకముగఁ గన్పట్టుచుండును. ఇతర వాఙ్మయములయందుండు గుణములఁ దీసికొని వానినిఁ దన వాఙ్మయముగఁజేసి, దాని స్వరూపస్వధర్మములమార్చి తనవిగాఁజేసికొని లోకమునకుఁ జెప్పువాఁడే యాజాతి వాఙ్మయమును వృద్ధిచేసినవాఁడగును. కాని కేవల భాషాంతర కర్త కవికాఁజాలడు. భాష దుస్తులవంటిది. దుస్తులుమార్చిన

లాభములేదు. అట్లే భాషమార్చిన లాభములేదు. తనజాతి కిదివఱకున్న వాఙ్మయలక్షణముల గుర్తించి, తానలంకరింపఁ దలచిన నూతనవిషయములఁ దనవిగ నొనర్చుకొని తన వాఙ్మయము నలంకరించినప్పుడే నూతన విషయములు తన వగును. కావున భావప్రధానమగు స్వతంత్రకావ్యములు, వానివలె మార్చుకొనిన యనుసరణకావ్యములును, మన వాఙ్మయ మనవచ్చును. రెండవతరగతి కావ్యములనేకములు మనకున్నవి. అవి సరిగ మార్పులొందనివి—భాషాంతరీకరణములేకాని మనకావ్యములుకావు. కావున మన వాఙ్మయమునందుఁ గొన్ని భాషాంతరీకరణములు చేర్చుట కనువుగ లేవనవచ్చును. అవి మూడఁగనే యావస్తువులు మనవికావని మనకే తెలియును. సత్యమిదియైనను మనము భాషాంతరీకరణములు, కేవల పదసమూహాముండు నిఘంటువులు, విషయప్రధానములగు లక్షణశాస్త్రీయగ్రంథములు, చరిత్రలు, విమర్శనములుకూడ మనము మన వాఙ్మయమున కంగములుగ నంగీకరించుచున్నాము. మన పూర్వకవులనేక సంస్కృతపురాణములను, గావ్యములను, భాషాంతరీకరించిరి. కాని పోతన్న భాగవతమును జూడుఁడు. దానియందుఁ దెలుఁగు జాతి భక్తి జ్ఞానవైరాగ్యములు ప్రతిఫలించుచున్నవి. తిక్కన్న భారతమును దెనిఁగించెను. దానియందు మనదేశ భాష తేనెలూరుచుఁ దెలుఁగుజాతి యుద్ధప్రీతిని, మాటల పొందికను, కావ్యనైపుణ్యమును వేనోళ్ళఁ బ్రకటింపు

రించినాఁడు. "ప్రపంచోపయోగమయినది కావ్య" మని యాతని యభిప్రాయము. విశ్వమునకు శ్రేయస్సు నిచ్చునది కావ్యమనఁగా 'గాలి' విశ్వశ్రేయస్సు నిచ్చును గావున నది కావ్యమా? గ్రంథములయందే యనుకొందమనిన నిఘంటువు విశ్వశ్రేయమైన దది కావ్యమా? కావున సీసూత్రమునకు సంపూర్ణత సిద్ధింపలేదు. అతివ్యాప్తిదోషము పట్టినది. మన మిది వినకపూర్వముకంచె వినినందువలన నధికముగ సంతగాఁ దెలిసికొనినది లేదు. ఇదిగాక లోకములో నొకనికొక గ్రంథ ముపయోగించును. ఇంకొకని కింకొకటి యుపయోగించును. లోకసామాన్య మందుమా యదిమఱియు నపాయకరము. పండితలోక మందుమా? రుచిభేదము లనేకములు. ఒకపండి తుఁడు తారాశశాంకవిజయమో—కొకోక్కకమో — విశ్వ శ్రేయ మనును. ఇంకొకఁడు జ్వరచికిత్సయున్న గ్రంథము పరమ ప్రయోజనము నాకొనరించినది కావున నిది విశ్వశ్రేయ మని చెప్పును. కావున నన్నయభట్టారకుని సూత్రము చాలదు. దానితోఁ గావ్యనిర్వచన మగుటలేదు.

ఇఁక సంస్కృతలాక్షణికులు— ఒకరు శబ్దప్రధానము కావ్యమనిరి – ఇంకొక రర్థప్రధాన మనిరి — తగువులు కోరని నాకు శబ్దార్థప్రధాన మనిరి– చీ! ఇవియన్నియుఁగావు శ్లేష ప్రధానమని మఱియొకరనిరి. శ్లేషకావ్యమంత సీచకావ్యము లేదని యింకొక రనిరి. ధ్వనిప్రధాన మంద మనిరి. దోషములు

లేనిది, గుణములు కలది కావ్యమనిరి. ఇట్లే తగవులాట లఘి కమయినవే కాని – కావ్యస్వరూపము తేలలేదు. ఈ నిర్వచనములు చెప్పినవాఁడు – వానిని విమర్శించినవాఁడును సాధారణులా? ఏది చదివినప్పు డావాదమే మనోహరముగానుండును. మన కవసరమైన స్వతంత్రాభిప్రాయముకూడఁ జెదరిపోవును. మైన జూచితిరా? నన్నయ యంతనాని సూత్రమును మనము సులభముగ లాగివేయఁ గలిగితిమి. ఇట్లే–ఒక్కరి మాటయు నచ్చదు. అదికా దిదియని చెప్పువారిమాట మొదలేనచ్చదు. వీరిలో నొకరు "వాక్యం రసాత్మకమ్ కావ్యమ్" అని సెలవిచ్చినారు. అనఁగా "రసాత్మకమైన యొక వాక్యమైనను గావ్యమే" యని వారి యభిప్రాయము. ఇందు శబ్దమా? అర్థమా? అలంకారమా? సగుణమా? ఇట్టిచర్చలులేవు. "గద్యమైన సరియే, పద్యమైన సరియే, రసాత్మకమైన యొక్క వాక్యమైనను గావ్యమే — ఆశ్వాసములున్న ప్రబంధమే యక్కఅలే"దని వీరి యభిప్రాయము. ఇది యిప్పు డనేకులు మై నిర్వచనము లన్నిఁటికంటె మంచిదని యభిప్రాయపడు చున్నారు. పాశ్చాత్యప్రాచ్యపండితుల కందఱకు నీనిర్వచనము కొంతవఱకు సమన్వయమొనరించి తృప్తి కలుగఁజేసి నదని చెప్పవచ్చును.

ఇంకఁ బాశ్చాత్యుల పండితుల యభిప్రాయములఁ బరికించిన నవి మరియు వింతగఁ బరిణమించినవి. ఆ వివరముల నేనిచ్చటఁ జర్చింపఁ దలంపలేదు. కాని యొక్క విషయ

మును మాత్రము చూపెదను. షేక్సుపియరు మహాకవియని మన మాంగ్లేయ వాఙ్మయమును గౌరవించుచున్నాము. షేక్సుపియరు కవిత్వము ప్రకృతికిఁ బ్రతిఫలితము (Reflection) వంటిదని చెప్పియున్నాఁడు. అట్లే కావ్యసృష్టి నొన ర్చియున్నాఁడు. ఆతఁడు మానవుని యవస్థాభేదములఁ బ్రతించి చూపునప్పుడు కొన్ని చోట్ల మన యనుభవములకు సరిపోయి యామహాకవి ప్రకృతిపరిశీలనమును, దేశకాల పాత్రభేదములు లేకుండ మానవస్వభావ మెల్లయెడల నొక్క తీరున నుండుటను మనము చూచి యాశ్చర్యమగ్నుల మగు చున్నాము. తండ్రి మరణించినప్పుడు పుత్రుఁ డాంగ్లేయ దేశమున నొకవిధముగను, నార్యావర్తమున నింకొక విధము గను నేడ్చుటలేదు. కృతయుగమునందలి రామవనవాస వియోగమునకుఁ గౌసల్య యేడ్చినట్లు, దొంగతనముచేసి చెఱ సాలకుఁ బోవుచున్న పుత్రునిఁ జూచి నేఁటి పంచమజాతి యందలి పడఁతియు నేడ్చుచున్నది. దేశ, కాల, పాత్రము లలో మన కవస్థాభేదముచే నాయాకష్టసుఖములయెడ బాహ్య చిహ్నములైన భాష, పద్ధతి వేఱుగఁ గన్నట్టుచున్నట్లు భ్రాంతిపడుచున్నామేకాని యా యా సమయములయందు మానవస్వభావమునందు భేద మేనియు సూక్ష్మదృష్టికి గోచ రింపదు. అట్లు కానినాఁడు కాళిదా సెక్కడినాఁడు— "గెటీ" యెప్పటినాఁడు—శాకుంతల మేఘసందేశములఁ జదివి "గెటీ"

గంతు లేలవేయవలెను? కావున వాఙ్మయమునం దేకత్వమే లీనమైయున్నట్లు కన్పట్టెడిని.

ఇట్లుండఁగా భిన్నాభిప్రాయము లనేకము లుండుట విచిత్రముకాదా? ఒక్క-జలమే సముద్రమునను ండి ఘనపదార్థ మగు మంచుగడ్డ యగుచున్నది—నీటిపైఁ దేలుచున్నది—శ్యామల వర్ణంబులఁ దరంగితమై తెల్లని నురుగులఁ గ్రిక్కు-చున్నది. ఆవిరియై మేఘరూపముఁ దాల్చుచున్నది. వర్ష రూపమునఁ దియ్యనినీరుగాఁ గ్రిందకుఁ బడుచున్నది. ఒక్క-బిందువాళువచిప్ప నోటఁబడి యమూల్యమగు మంచిముత్య ముగా మారుచున్నది. సృష్టియంతయుఁ బంచభూతాత్మక మయ్యు వేర్వేఱురూపములఁ దాల్చుచున్నట్లే వాఙ్మయ మును వేర్వేఱురూపములఁ గనఁబడుచున్నది. అనేకమతము లుద్భవిల్లుచున్నవి.

షేక్సుపియరు కళాస్వరూప మిట్టిదనుచుండ 'టాలు స్టాయి'' యను రష్యాదేశపు మహాకవి ప్రాచ్యకళలే కళల నియు, భగవంతునికై దృష్టిమరల్పనిది, భావప్రదర్శకము కానిది, కళ కానేరదనియుఁ దన రచనలవలనఁ దెల్పుచు 'షేక్సుపియరు' కళాభిజ్ఞుఁడు కాఁడని నిందించుచున్నాఁడు. ఈ వివాదమే సత్యసమన్వితకళ, ఆదర్శకకళ లను భిన్నాభి ప్రాయములున్న విషయములని వేఱొకచో మనవిచేసికొను చున్నాను.

"వాక్యమ్ రసాత్మకమ్ కావ్య" మంటివికదా? రసాత్మకమనఁగ నేమి? యని మరలఁ బ్రశ్నపుట్టును. ఈ లేఖకుని యభిప్రాయ మాచారము ననుసరించి యా యా విషయముల సూచించి విడుచుట యారంభమున నవసరమనికాని, లక్ష్య లక్షణచర్చయెనగ్చ్చటకాదు. కావున నిఁక రసవిచారణ మును విడిచి వాఙ్మయచరిత్రమునకుఁ గడంగుటయే న్యాయ మనుకొందును. రస మనుభవింపఁదగినదికాని చెప్పఁదగినది కాదు. అది ఆత్మస్వరూప నిర్ణయమువంటిది.

50A



ఘంటసాలవందలి బుద్ధవిగ్రహము

నాల్గవ ప్రకరణము.

మతములు, వాఙ్మయము.

బౌద్ధులు.

ఆంధ్రులు మగధదేశమును పాలించినప్పుడును, పల్లవు లాంధ్రిదేశము నేలినప్పుడు నాంధ్రులలో బౌద్ధ మతము వ్యాపించియుండవలెను. అమరావతి, భట్టిప్రోలు, పిఠాపురము మొదలగు ప్రదేశములయందు బౌద్ధులుండినట్లు నిదర్శనములుగఁ గట్టడములు, శాసనములును గాన్పించు చున్నవి. ఆ కాలమునందుఁ బాలిభాషతో సంబంధముగల ప్రాకృతములోఁగాని, యాంధ్రభాషయందుఁగాని కొన్ని బౌద్ధగ్రంథములు ప్రాసియుందురు. బుద్ధదేవుఁడు తనబోధ నములన్నియు దేశభాషలయందు శిష్యులచేఁ జేయించెనని చరిత్రలు నుడువుచున్నవి. అశోకునివంటి మతవ్యాపకుఁడు వేయించిన శాసనములుకూడ నాతఁడు దేశభాషల సాహా య్యముననే హిందూదేశముననేకాక సింహళ, బ్రహ్మదేశము లయందును చీనా, జపానులందును బౌద్ధమతవ్యాప్తినొనరిం చెనని తెలుపుచున్నవి. అట్టియెడ నానాఁడు ప్రాయించిన యాంధ్రభాషాగ్రంథములు నశించినవని నమ్మవచ్చును. ఇది శంకరునినాఁటి బౌద్ధజైనమత వాఙ్మయ నిర్మూలనము.

జైనులు.

బౌద్ధమతమునుండి జైనమతము పుట్టినదని చెప్పుదురు. దానిసత్య మెట్టిదైనను జైనులకాలమునందును దక్షిణ దేశమునందలి దేశభాషలన్నిటియందువలెనే యాంధ్రము నను జైనవాఙ్మయము వ్యాప్తినొందియుండవలసియున్నది. కర్ణాటకమునందు జైనులవాఙ్మయము విరివిగాఁ గానవచ్చుచున్నది. బౌద్ధులకుఁ బిమ్మటఁగాని వారికి సమకాలమునఁ గాని యాంధ్రదేశము జైనమతాక్రాంత మైనట్లే కాన్పించుచున్నది. మనలోని "జేందేవునివలె నెంతపొడుగున్నావు?" అను లోకోక్తియు, క్రీడాభిరామమునందలి "జినదేవుని నున్ననితలవలె" ననుసుషమానమును మనదేశ మొక ప్పుడు జైనాక్రాంతమై యుండెనని చాటుచున్నవి. ఇదిగాక "తాటిపాక జేందేవుఁడ"ను వాడుక గోదావరిమండలము వారందఱు వినియుందురు. తాటిపాక గోదావరిమండలములో నున్నగ్రామము. ఈగ్రామమునఁ బెద్ద జైనవిగ్రహము లిప్పటికి నున్నవి. అవి మనుష్యాకారముననున్న నున్నతవిగ్రహములగుట నీ ప్రాంతములఁ బొడుగుపాటి మనుజులను "తాటిపాక జేందేవుఁ" డని పరిహాసముగఁ బల్కుదురు. *

కన్నడదేశమునందేకాక యాంధ్రదేశము నందలి రాజులుకూడ జైనులైరి. కాకతీయులు, కొందఱు చాళుక్య

---

* కుక్కుటేశ్వర శతకమునందు తిమ్మకవి జైనబ్రాహ్మణుల ప్రసంగము తెచ్చియున్నాడు.

లును జైనులైరని చరిత్రలే నుడువుచున్నవి. * గాంగవంశజులు, రాష్ట్రకూటులు, కాలచుర్యులు, హొయసలలు వీరందఱు జైనమతావలంబకులే. 7వ శతాబ్దములో హూను స్త్యాంగు వచ్చినప్పటికి దక్షిణహిందూస్థానమున ననేకజైనులున్నట్లు వ్రాసియున్నాఁడు. మఱియు వీరు బౌద్ధులతో వాదించి బౌద్ధుల నోడించుచుండిరని కూడఁ దెలియుచున్నది. మధుర పాండ్యరాజులు జైనులు. ఘూర్జరదేశము జైనాక్రాంతమైయుండెను. ఇదియంతయుఁ బదునొకండవ శతాబ్దారంభస్థితి. అప్పటికిఁ గంచిలోనున్న పల్లవులు, ఒరయూరు తంజావూరులలోనున్న చోళులునుగూడ బ్రాహ్మణమతావలంబకులై జైనులకుఁ బ్రత్యర్థులుగనుండిరి.

దక్షిణహిందూస్థానమున జైనమతము క్రీస్తుపూర్వమే వ్యాపించినది. ఒక గొప్ప జైననాయకుఁడగు భద్రబాహు డుజ్జయినీ నగరముననుండి, యుత్తరహిందూస్థానమున క్షామ మువచ్చునని గ్రహించి, జైనుల ననేకుల దక్షిణహిందూస్థానమునకుఁ దెచ్చి, శ్రావణ, బెళగోళ, యను పర్వతములపై దిగెను. ఈ పర్వతములు మైసూరుదేశము నడుమ నున్నవి. ఈ ప్రదేశము జైనదిగంబరుల వలసదేశమని జైనులు చెప్పుదురు. ఈ పైసంగతులలో భిన్నాభిప్రాయములు లేవు. ఈ భద్రబాహుఁడు క్రీ. పూ. 1వ శతాబ్దమునాఁడని కొంద

---

* రాజరాజు తండ్రి జైనమతప్రియుఁడని శాసనము లున్నవి.

అను, కాఁడు చంద్రగుప్తుని కాలమునాఁడు జైనమతస్థాప కుఁడగు మహావీరుని బోధనముల నాతని నుండియే వినిన వాఁడు, కావున "శ్రుతకేవలి" అని జైనగ్రంథములును నుడువుచున్నవి. ఇందలి సత్య మెద్దియైనను చంద్రగుప్తుఁడు భద్రబాహు బోధనములవలన జైనమునియై "సల్లేఖనవ్రత" మూని నిరాహారుఁడై శ్రావణ బెలగోలాలో మరణించెనని జైనులు చిరకాలమునుండి నమ్ముచున్నారు. శ్రావణ బెళ గోళాలోనున్న శాసనముల వలన నెందఱు రాజులు, రాణులు, భక్తులు, స్త్రీలు, నిసల్లేఖన వ్రతముచేఁ బ్రాణములఁ ద్యజిం చిరో తెలియఁగలదు. సల్లేఖనవ్రత మనఁగా ననశనవ్ర తము. ఈ శాసనములలోఁ జాలపాచీనమైనది చంద్రగుప్తునిది. క్రీ. శ. 983 లో నేఁబది యేడున్నర యడుగులు పొడవుగల విగ్రహముగ నాపర్వతాగ్రమునే మలఁచియున్నారు. ఈ విగ్రహ మొక జైనమునిది. కడుదూరము కన్పట్టుచు వేయి సంవత్సరములనుండి యావిగ్రహ మిప్పటికి నచ్చట నే యున్నది. ఇది మిక్కిలి విచిత్రమైనది.

మతము

జైనమత మనేకవిషయములలో బౌద్ధమును బోలి యుండును. ఋషభుఁడు, అజితుఁడు, శాంభవుఁడు, అభినం దనుఁడు, సుమతి, పద్మప్రభుఁడు, సుపార్శ్వుఁడు, చంద్ర ప్రభుఁడు, పుష్పదంతుఁడు, శీతలుఁడు, శ్రేయాంసుఁడు,

వసుపూజ్యుఁడు, విమలుఁడు, అనంతుఁడు, ధర్ముఁడు, శాంతి, కుంథుఁడు, అరుఁడు, మల్లుఁడు, ముని, సువ్రతుఁడు, నమి, నెమి, పార్శ్వుఁడు, వర్ధమానుఁడు నను నిరువదినల్వ్యురు తీర్థంకరులను వీరు పూజింతురు. ఈ తీర్థంకరుల నామాంతరమున నాథశబ్దము బిరుదముగాఁ జేర్చుచుందురు. వీరిలో వర్ధమాన నాథమహావీరుఁడు కొంచెము పెద్ద. ఇతఁడు గౌతమబుద్ధునికి సమకాలికుఁడు. దేవాలయములలో నీతీర్థంకరుల స్వరూపములు నిల్పుదురు. భగవంతునికి మూఁఅుగ నింద్రియనిగ్రహులై మోక్షమునొందిన యీ తీర్థంకరులను వీరారాధింతురు. రెండుమతములయందును నిరీశ్వరవాదమున్నది. ఈ మునుల చరిత్రములే జైనవాఙ్మయములోఁ బ్రధానగాథలు. జైనుల పరమావధి సన్న్యాసము. జైనకవులందఱును సాధారణముగా మునులు. తీక్ష్ణ తపస్వులు. వీరు దిగంబరులుగాఁ గూడ నుందురు. మహావీరుఁ డిట్లు దిగంబరుఁడుగ నుండెనని, స్త్రీ సుఖమునుండి వైరాగ్యము నొందినప్పు డందఱు జైనులిట్లు దిగంబరులగుదురు. అట్లుగాక తెల్లని వస్త్రములను ధరించువారు శ్వేతాంబరులు. ఇట్లు జైనులు రెండుదెఱఁగులుగానున్నారు. దిగంబరు లిప్పుడు ప్రజాభిప్రాయమునకు వెఱచి యడవులలో నుందురు. శ్వేతాంబరులు మనకుఁ గన్పట్టుచుందురు.

జైనుల యహింసాధర్మము ముక్కుపై ప్రవేలిడఁదగినది. వారి కీ విషయమునఁగల జాగ్రత్త మెచ్చఁదగినది. జైన

సన్యాసులు నోటిపై గుడ్డలను ధరించి పురుగులను పీల్చుకుండ భద్రముగ నుందురు. చిన్నచీపురుతో మార్గము తుడుచు కొనుచు సల్పజంతువులఁ దొక్కకుండఁ బోవుచుందురు.

జైనమతము శంకరుని కాలమునుండి క్షీణింప నారం భించినది. గాంగుల రాజ్యనాశనము, చోళుల ప్రాబల్యము, చోళులకు జైనులయెడఁ గల శత్రుత్వము, రాజచోళుఁ డొన ర్చిన జైనదేవాలయాదుల నాశనము, వైష్ణవాది మతప్రాబ ల్యమును జైనమతక్షీణ్యమునకుఁ గారణములని చెప్పనగును. చాళుక్యుల శత్రుత్వము ముందుఁజూపము.

జైనుఁడని మన మనుకొనుచున్న యథర్వణుని గ్రంథ భాగములు, పద్మకవిపేరు, ఆది, జినేంద్రపురాణముల నామ ములు, కవిజనాశ్రయమును, మనకు నారికాలము నాఁటి మన నాఙ్మయ సమూహమునందు మిగిలియున్న చిహ్న ములు. చాళుక్య లాంధ్రవేశమును బాలించుట కాఱవశతా బ్దమున వచ్చుటకుఁ బూర్వ మీ దేశము విష్ణుకుండినులు, సాలంకాయనులు, పల్లవులును బరిపాలించుచున్నట్లు చరిత్ర నుడువుచున్నది. అప్పటి కాంధ్రరాజులలోఁ గొందఱు బౌద్ధ జైన మతప్రియులు లేకపోలేదు. 6వ శతాబ్దమునకుఁ బూర్వ మీ దేశము బౌద్ధజైనాక్రాంత మైనను బిమ్మట నున్న పూర్వచాళుక్యులు బ్రాహ్మణమతప్రియులైరని చెప్పవచ్చును. కాని యరికేసరివంటి కొందఱు చాళుక్యరాజులు పశ్చిమ

చాళుక్యుల రాజ్యమగు కళ్యాణపురమునకు వేఁగిదేశమునుండి కవులను దీసికొనిపోయినట్లును, 9, 10 శతాబ్దములలో వేంగి దేశమునుండి జైనమతపరిష్టులైన కొందఱుకవులు కర్ణాటక దేశమునకు వలసపోయినట్లుండుటచేతను, పూర్వచాళుక్యులు వేఁగిదేశమునకు వచ్చిన కొంతకాలమువఱకు వారు జైనుల జోలికిఁ బోవకపోయినను, 8, 9, 10 శతాబ్దములలో శంక రాగమమునకుఁ బిమ్మట జైనుల కొత్తుఁడు కలిగించినట్లు మనము సంపూర్ణముగ నమ్మవచ్చును. అట్లుగాక జైనకవుల కిచ్చటనే ప్రోత్సాహమున్నయెడల వారుదూరదేశములకుఁ బోయి - మన వేంగిబ్రాహ్మణులు - జైనమతప్రియులు - కర్ణాటకములో నంత వాఙ్మయము సృష్టించి దానిని భాగ్య వంత మొనరింప నవసరము కాన్పింపదు. 9వ శతాబ్దమునఁ గర్ణాటకభాషలోనికి జైనభారతము భాషాంతరీకరించియుండఁ గాఁ బడియవ శతాబ్దాంతమునన్న రాజరాజనరేంద్రుఁడు నన్నయభట్టుతో 'భూదేవతలయందుఁ బ్రీతియు, వేదముల యందు భక్తియు నాకు మెండు. బహుభాషల బహువిధముల భారతమును వినియుంటిని. అందుఁ గృష్ణద్వైపాయనుఁ డొన రించినఁ బ్రాహ్మణభారతమును దెలిఁగింపు' మని నొక్కి చెప్పవలసిన యవసరము కాన్పింపదు. అందువలన 11వ శతాబ్దాదిని రాజనరేంద్రుని కాలమునాఁటికి జైనవాఙ్మయ మంతయు నశింపఁజేసి బ్రాహ్మణ మతోద్ధారకులై తన్మత

వాఙ్మయమును సృష్టింప రాజులు సహాయపడిరని మనము నమ్మవచ్చును. సంస్కృతమున బ్రాహ్మణభారతాదులావఱకే యుండినవి. మతవ్యాప్తికి దేశభాషల నుపయోగించినవారు మొదట బౌద్ధులు; పిమ్మట జైనులాపద్ధతి నవలంబించిరి. అందువలనఁ బ్రామరులుకూడఁ దన్మత సిద్ధాంత పరిచయమున మతాంతరులు కాఁజొచ్చిరి. కావున బ్రాహ్మణ మతవ్యాప్తికి బ్రాహ్మణవాఙ్మయము దేశభాషలలో వ్రాయింప నవసరమైనదని తోఁచుచున్నది. కాని యీ బ్రాహ్మణమతవ్యాప్తికైన బ్రాహ్మణ వాఙ్మయమును దేశభాషలలో బ్రాయ బ్రాహ్మణులలోనే పలువు రంగీకరింపక పోవచ్చును. కావున రాజరాజు తనకాప్తుడైన నన్నయను జేరఁదీసి యీ పని ప్రారంభించియుండును. 11 వ శతాబ్దాదిని జైనులు, జైన వాఙ్మయమును వేఁగి దేశమునుండి స్థాన భ్రష్టతనొంది నిలువనీడ లేక యప్పటి కించుకదూరముగనున్న నైజాము మండలమునకో, కర్ణాటక దేశపు సరిహద్దులకో, ననఁగాఁ బశ్చిమచాళుక్యుల రాజధానికో, తలదాఁచికొనుటకుఁ బోయియుండిరని మన మూహింపవచ్చును. కావుననే మఱి రెండువందల సంవత్సరములకుఁ బుట్టిన తన నాఁటికి మిగిలియున్న భారతమునుబోలె మిగిలియున్న జైన వినాశమునుగూడఁ దిక్కనఁ బూర్తిచేసెను. పూర్వము జైను లాంధ్రదేశమునుండి పారిపోయి కాకతీయులు వచ్చిన పిమ్మట 12, 13 శతాబ్దములలో నాంధ్రరాజులు పాలించు

చున్న యోరుఁగల్లునకుఁ జేరిరి. పిమ్మట సోమయాజి గణపతి దేవునికాలమున నాదమున నోడించి వారి నా రాజ్యమునకు మారులఁ గావించె నని సిద్ధేశ్వరచరిత్రము నుడువుచున్నది. కావున మన తెలుఁగు బ్రాహ్మణవాఙ్మయము, తెలుఁగు జైన వాఙ్మయశైథిల్యానంతరము కల్పించినట్లు మనకు నివ ర్శనములు కన్పట్టుచున్నవి. ఇందువలన బ్రాహ్మణ వాఙ్మ యమునకుఁ బూర్వము తెలుఁగులో రచియించిన బౌద్ధజైన వాఙ్మయములు ప్రస్తుతము నశించినట్లే మనము దుఃఖింప వలసియున్నది. ఎప్పటికైన నే టిబెటు దేశమునందో - యే బౌద్ధారామమునందో — తెలుఁగు గ్రంథములు దొరకఁగల వను శాంతినొంది వీలునుబట్టి వానికై ప్రయత్నించెదము గాక!

స్మార్తమతము.

బ్రాహ్మణ వాఙ్మయము సైనఁజెప్పినట్లు తెలుఁగు లోనికిఁ దెచ్చుట సులభకార్యముకాదు. రెండువిధముల సులభముకాదు. మతగ్రంథములు భాషాంతరీకరించుటకు బ్రాహ్మణు లధికసంఖ్యాకు లంగీకరింప రొకటి; భారతము వంటి యుద్గ్రంథమును దెలుఁగులోనికిఁ దేఁగల సమర్థుఁడుండ వలెను, రెండు. అప్పటికి బ్రాహ్మణులే ప్రతిపక్షులుగ నుండి రనుటకు నన్నయవాక్యములే చూపవచ్చును. నన్నయ*

---

* ఆంధ్రశబ్ద చింతామణి నన్నయ కృతమనియే నా నమ్మకము. కొన్ని ప్రక్షిప్తములు చేరియుండవచ్చును.

"స్వస్థాన వేషభాషాభి మతాస్సంతోరస ప్రలుబ్ధియః
లోకే బహుమన్యంతే వైకృతకావ్యానిచాన్యదపహాయ'
అని యేల వ్రాయవలసివచ్చినది? "సారమతిగ
గవీంద్రులు లోనారసి మేలని" రని యేల సమాధానము
నొందవలసివచ్చినది? 'భారత ఘోరరణంబునందు నారాయ
ణునట్లు నారాయణభట్టు' తనకు సాయపడెనని నిచ్చట
యుద్ధమేది? ఆ పద్యమునందలియుపమలో సాధర్మ్యము
గమ్యము. పండితులు పంచమ వేదభాషాంతరీకరణమునకుఁ
బ్రబలప్రత్యర్థులుగ నున్నట్లును, నా వైరుధ్యము సహోధ్యా
యియైన నారాయణభట్టు సాహాయ్యమున నిర్మూలనమొనర్చి,
రాజు సాహాయ్యమున నెగ్గి, ప్రజల యాదరణమున నన్నయ
మృతజీవుఁ డయ్యెనని తలంపవలసియున్నది.

బ్రాహ్మణపీఠికగల చాళుక్యుల యాదరమున నన్నయ
తెలుఁగు వ్యాసభారతముతోడనే స్మార్తబ్రాహ్మణ వాఙ్మయ
మారంభమైనదని చెప్పవచ్చును. రాజ్యములు నూతనములు
స్థాపించుటకుఁ బూర్వరాజ్యములు నశింపవలసిన యవసర
మున్నను, వాఙ్మయాభివృద్ధికి బూర్వవాఙ్మయము నశింప
కుండుటయే యవసరమగును. కాని బూసంగతి మనవారు
గుర్తింపలేదు. రాజరాజనరేంద్రుఁడు మొదలగు రాజులు
కాని నన్నయవంటి కవులుకాని వారు తెలుఁగులో భార
తము గలిగించినప్పుడు తెలుఁగు వాఙ్మయము నభివృద్ధిచే

యుదమను నూహకంటె నారితలంపు వేఱుగ నుండెను. అది వఱకు జనసామాన్యము నందనేక సంవత్సరములనుండి పాదు కొనియున్న జైనమతాభిప్రాయములఁ బోఁగొట్టి, జైనమత మును విడువనినారినిఁ జంపి, లేదా దేశభ్రష్టత నొనరించి, దేశమంతయు బ్రాహ్మణమతవ్యాప్తి నొనరించుటకుఁగూడ వారు భారతభాషాంతరీకరణము నారంభించిరి. కాని కేవల దేశభాషావాఙ్మయాభివృద్ధికిఁ గాదు. అనగా వారీ కార్యము నందు వాఙ్మయాభివృద్ధికంటె మతాభివృద్ధి నెక్కువగఁ గోరి యుండిరి. ఋణించుచున్న బ్రాహ్మణ మతవ్యాప్తియే నారి దృష్టియందున్నట్లు నన్నయరచనమే వేనోళ్లఁ జాటుచున్నది. ఈ సిద్ధాంతమును ఋజువుచేయుట కనేక నిదర్శనములు మూలముకంటె భిన్నముగనున్న ప్రదేశములనుండి చూప వచ్చును. పూర్వవాఙ్మయము నిలిచియుండినచోఁ బ్రజల యందు జైనమతప్రీతి సంపూర్ణముగఁ బోదని మనపూర్వుల యభిప్రాయము. అట్లే గణపతిదేవుని కాలము వఱకు జైను లున్న నైజాముపాంతముల నేకోమటులోనైన జైను లిప్పటికిని గనఁబడుదురు. కర్ణాటకదేశమునను జైనశేషము లున్నవి—జైనులున్నారు. కాని వేఁగిదేశమున నొక్క జైన గ్రంథముకాని, జైనమతస్థుఁడుకాని కనఁబడఁడు. ఇట్లున వాఙ్మయ మున్నజాతి నశించుటకుఁ గారణములు తక్కువ. ఒకజాతిని రక్షించుట కాజాతియందున్న వాఙ్మయము పెద్ద దుర్గమువంటిది. ఈ సత్యము నెఱిఁగియే పూర్వచాళుక్యులు

జైనులతోఁబాటు జైనవాఙ్మయమునుగూడ నశింపఁజేసిరి. ఇంతవఱకేల? ఇప్పు డాంధ్రదేశమున బౌద్ధజైన వాఙ్మయ ములఁ భాషాంతరీకరించి ప్రచార మొనర్చ్పఁడు. వాఙ్మ యము తెలుఁగులోఁ బుట్టిన మఱుసటి దినమునుండి యాంధ్రదేశమున బౌద్ధ జైన మతప్రీతి, జైనమతస్థులును బయలుదేరి తీరుదురు. * ఒక్కొక్క హృదయమున కొక్కొక్క మతసిద్ధాంతములును, గ్రంథవిశేషములును నచ్చి యామత ప్రీతి యుద్భవించును. కావున వాఙ్మయమును నిలువనిచ్చిన మతమునే నిలువనీయనిచ్చట యని మనపూర్వ్ లీ యకృత్య మొనరించిరని మన మంగీకరింపక తీరనట్లు కనఁబడుచున్నది. కర్ణాటకదేశము 14, 15 వ శతాబ్దములవఱకుఁ గూడ జైన మత ప్రాముఖ్యము లేనిదికావునఁనే, అనఁగా బళ్ళిమచాళుక్యులు జైనమతప్రియులగుటను వారికిఁ బిమ్మట వచ్చిన బళ్ళాల రాజులు మొదట జైనులుగా నుండుటను, చాళుక్యులకుఁ బూర్వమున్న కదంబులును, పల్లవులును, జైనమతప్రియు లగుటను, కదంబులు క్రీ. శ. 1336 వఱకును రాజప్ర తినిధులుగానైన నిలిచియుండుటను, కర్ణాటక దేశము దక్షిణహిందూస్థానమునందు జైనులకు శరణాలయ ముగ నుండెను. శ్రావణ, బెళగోల, వాతాపి మొదలగు మతస్థానములు జైనాశ్రయములుగ నుండెను. తెలుఁగుదేశ

---

* శ్రీపతి భాస్కరకవి బౌద్ధమత పరముగ వేదదూషణ మొనరించుచు చిత్తశతక మొకటి ప్రాసియున్నాఁడు.


మునందువలె జైనులను గర్ణాటకదేశ మసహ్యించుకొనలేదు. అందువలననే 16 వ శతాబ్దములో రామానుజుని వైష్ణవమత ము ప్రబలువఱకును జైనమతదీప్తి క్షీణకాంతులతోనైన నచ్చ ట వెలుఁగుచుండెను. జైనమతము క్షీణించుట కచ్చట కారణ ములను నేను చెప్పఁదలంపలేదు. కాని 16 వ శతాబ్దాదిని శ్రీకృష్ణదేవరాయల పోత్సాహము కలుగువఱకును బ్రాహ్మణ భారతము కర్ణాటకభాషలోనికి భాషాంతరీకరణమొందక పోవుటయే యా దేశమునందు బ్రాహ్మణవాఙ్మయవ్యాప్తి యెంత యాలస్యముగఁ గలిగినదియుఁ దెలియఁగలదు. 16 వ శతాబ్దమునకుఁ బిమ్మట వ్రాసిన జైనగ్రంథము లంతగాఁ గనబడవు. కాని విజయనగర పరిపాలనా కాలమునాఁటికి మతాభివృద్ధికంటె వాఙ్మయవిద్యాప్రీతియు, మతసహనము నుద్భవించినవి. ఆర్యావర్తమునందలి ప్రజ లొండొరులు తమతమ మతములఁ బట్టుదలతో నశింపఁజేసికొనుటకంటె నీ కాలమునాఁటి కన్యదేశజులగు మహమ్మదీయులు నూతన మతముతోవచ్చి యార్యమత వాఙ్మయముల నాశనమును జేయ నారంభించుటచే మనవారికిఁ గొంత సహోదరత్వము ప్రబలినదని మనము నమ్మవచ్చును. ఇప్పటి కాంధ్రదేశ మున జైనమతగ్రంథములు కర్ణాటకమునందున్నట్లు లేకపోవ టకుఁ గల కారణములు చర్చించుకొంటిమి. మన పూర్వులు వాఙ్మయముకంటె మతమును వాఙ్మయసాహాయ్యమున నభి వృద్ధిపఱచిరని చెప్పవచ్చును.

శైవమతము.

లింగాయత మను వీరశైవమతమును బునరుద్ధారణ మొనరించిన బసవేశ్వరుని మనము వినియున్నాము. * బసవేశ్వరుఁ డాంధ్రబ్రాహ్మణుఁడు. శ్రీశైలమునకు బశ్చిమమున నున్న హింగులేశ్వరమున శివభక్తుఁడగు మండంగిమాదిరాజుపుత్రుఁడు. కళ్యాణపురమును క్రీ. శ. 1156–1167 వఱకుఁ బాలించిన కాలచురిప్రభువగు బిజ్జలుని ప్రధానమంత్రి తనూజాతను బసవేశ్వరుఁడు పెండ్లియాడెను. అందువలన మామగారి మరణానంతరము బసవఁడు మంత్రిపదవికివచ్చెను. బసవనికిఁ బద్మావతి యను సోదరియుండెననియు నామె సౌందర్యవతియగుట రాజు పెండ్లాడి బసవనిచేతిలోఁ గీలుబొమ్మయయ్యెననియు, జైనులు చెప్పుదురు. బసవని యింకొక సోదరియగు నాగలాంబికకుఁ జెన్నబసవఁడను మేనల్లుఁ డుదయించెను. వీరిరువురును గలిసి వీరశైవమతోద్ధారణ మారంభించిరి. వీరి కనేక శిష్యులు బయలుదేరిరి. వీరిని జంగములనొనరించి శైవులకు గురువులనుగాఁ జేసెను. ఈ జంగములను బోషించుటకు బసవేశ్వరుఁడు రాజధనాగారము నుండి యమితద్రవ్యమును వెచ్చించుచుండెను. బిజ్జలరాజునకు మంచన్న యను మఱియొకమంత్రి యుండెను. ఆతఁడు బసవ

---

* బసవన్నకంటెఁ బూర్వమే లింగాయతమత మున్నట్లు కొందఱు వీరశైవులు వాదించుచున్నారు.



శ్రీ బసవేశ్వరులు

879

నికిఁ బ్రత్యర్థియై రాజధన మపహరించుచున్నావని విమర్శించి నిందించుచుండెను. పిమ్మట నాతనికి రాజునకును వైర మేర్పడి బసవఁడు రాజు ప్రాణములఁ దీయించెను. తదనంత రము రాజపుత్రుఁడు పితృహంతకుని శిక్షింప నెంచినప్పుడు బసవఁడు పారిపోయి యొక నూతిలోఁబడి మరణించెనని కొందఱును, సంగమేశ్వర లింగములో నైక్యమొందె నని శైవులును జెప్పుదురు. అంతటఁ జెన్నఁబసవఁడు తనతల్లి సోదరిపుత్రుఁడగు రాజపుత్రునకు రాజ్యమప్పగించి యాతని కరుణకుఁ బాత్రుఁడయ్యెను. తరువాతఁ జెన్నబసవఁడే వీర శైవమత నాయకుఁడయ్యెను.

ఈ కథ కనేక చిత్రవిచిత్రగాథలు జేరినవి. బసవఁడు నందియవతారమనియు నాతఁ డనేక యద్భుతచర్య లొన రించెననియుఁ దద్భక్తులు చెప్పుకొనసాగిరి. ఈ విషయము లన్నియు బసవపురాణమునందు వర్ణితమై యున్నవి. బసవఁడు నిజమతవ్యాప్తికి స్వయముగ గ్రంథములు వ్రాసియు, తన శిష్యులనేకులచే వ్రాయించియు నూతనమతమును స్థాపింపఁ గలిగెను. వీరశైవమతము బౌద్ధమతమువలె నతి శీఘ్రముగ దేశమునం దన్నిభాగములయందును వ్యాపించెను. ఈ జయ ప్రాప్తికిఁ గారణము వీరశైవ వాఙ్మయ మంతయు సులభ మైన "జానుతెనుంగు"లో వ్రాసియుండుటయే! స్త్రీలు, బాలురు, పామరులుకూడఁ జదువుట కనువైన పాటలు,

పాండిత్యముకాని సాహిత్యపరిశ్రమముకాని యవసరము లేకుండఁ జదివి గ్రహింపఁగల ద్విపదకావ్యములును సులభ శైలిని మతవ్యాప్తియే నుద్దేశముగ నుంచుకొని ప్రవాహ భాషలో నీగ్రంథములు వ్రాసియుండుటచే నీమత మతి శీఘ్రకాలమున వ్యాపించినది.

బుద్ధుఁడుకూడఁ బాళికృతాది దేశభాషలలో నాతని మతవ్యాప్తి నొనరించెను. అశోకుఁడు తన శిలాశాసనముల దేశభాషలలో వేయించెను. అట్లే వీరశైవులు కన్నడమున వచనములో షట్పదులలో 'రగళె'లలోఁ వ్రాయఁగాఁ దెలుఁగున ద్విపదలలో, సీసములలో, రగడలలోవ్రాసి మత వ్యాప్తి నొనర్చిరి. వీరశైవ మతవ్యాప్తికిఁ బనిచేసిన వా రనేకు లున్నారు. బసవని భార్యయగు నీలమ్మ యను నామె కూడ నొకతె వీరశైవమతవ్యాప్తికిఁ బాటుపడెననుట విచిత్ర విషయము.

బసవని ప్రియశిష్యుఁడు చెన్నబసవఁడు. ఇతఁడు బస వన్న జీవించియున్న కాలమునందే యాతనికంటెఁ గొన్ని విషయములలో నధికుఁడని యెన్నుచుండిరి. అందువలననే మతవిషయమగు కార్యములయందుఁ జెన్నబసవఁడే చక్కఁ బెట్టి మేనమామకు సాయపడుచుండెను. చెన్నబసవఁడు ప్రణవస్వరూపుఁడని భక్తులు నమ్ముచుండిరి. బసవేశ్వరుఁడు నంది యవతారమనియుఁ జెన్నబసవేశ్వరుఁడు శివుఁడేయనియు

విశ్వసించువారు. బసవేశ్వరునికి సాయపడినవారిలో ముఖ్యులు మడివాల మాచయ్య, ప్రభుదేవుఁడు, సిద్ధరాముఁడు మొదలగువారు. చెన్నబసవపురాణము, మాడివాలయ్య సాంగత్యము, ప్రభులింగలీలలు, సిద్ధరామపురాణము నను గ్రంథము లీబసవన్న శిష్యులు, సహాయులు, చేసిన గొప్పకార్యములు నుగ్గడించుచు భక్తులు వ్రాసియున్నారు. [1]పండితారాధ్యులు, [2]సిద్ధరాముఁడు మొదలయినవారు స్వయముగ ననేక గ్రంథములు వ్రాసినట్లు తెలియుచున్నది.

కన్నడదేశమునందు వీరశైవము ప్రబలిన దినములయందుఁగూడ ననేక జైనులుండి కావ్యములు వ్రాయుచు వచ్చిరి. జైనకావ్యసృష్టి యీ వీరశైవ మహావిప్లవమున నేమాత్రమును దగ్గినట్లు కనఁబడదు. 12వ శతాబ్దము మొదలు 13వ శతాబ్దము వఱకును గన్నడదేశస్థ జైనకవులు తీర్థంకరము లను జైనగాథల నొకటి తరువాత నొకటిగఁ బురాణములను పేరులతో వ్రాయుచువచ్చిరి. నెమినాథ, చంద్రప్రభ, వర్ధమాన, హరివంశాభ్యుదయ, పార్శ్వనాథ, అనంతనాథ, పుష్పదంత, శాంతీశ్వర, పురాణము లన్నియుఁ గన్నడములో నీ వీరశైవ ప్రాబల్యకాలమునఁనే జైనులు వ్రాసియున్నారు. మఱియు మన పొన్నగంటి తెలఁగన్న వ్రాసిన యయాతి చారిత్రమువంటి తత్సమరహితమైన కన్నడ

---

(1) శివతత్వసారము (ఇది సిద్ధరామునికి గృతి) (2) సిద్ధరామశతకము.

కావ్యముకూడ నీకాలమునందే జైనుఁడగు 'అండయ్య' 'కబ్బిగరకావ' యను పేర రచియించియున్నాఁడు. దీనికే మన్మథవిజయమను పేరున్నది. మరల నిట్టికావ్యము కన్నడ ములో బయలుదేరలేదు. దీనినిబట్టి కన్నడ వాఙ్మయములో జైనులు బాగుగ భాషాభివృద్ధి యొనర్చిన దీవీరశైవ మత వ్యాప్తిగల దినములయందే యనుటచే వీరశైవులు జైనమత మును గాని వారి వాఙ్మయమునుగాని కన్నడదేశమునందు నాశన మొనర్ప నంతగాఁ బ్రయత్నింపలేదని తెలియఁగలవు. రామాయణము, అశ్వవైద్యము, రెట్టమతశాస్త్రము మొద లగు పెక్కు గ్రంథము లీకాలమునందే జైనులు రచియించి కన్నడ వాఙ్మయమును బోషించి యుండిరనుట మిక్కిలి సంతోషజనకముగ నున్నది.

అజవదేశమునందుఁగూడ బౌద్ధజైను లన్నను వారి వాఙ్మయ మన్నను మనవారివలె వ్యతిరేకాభిప్రాయముల నొందలేదు. సరికదా వారావాఙ్మయమును బోషించినట్లు కూడ నిదర్శనములున్నవి. కావునవే ద్రావిడులకుఁగూడ మన కంటెఁ బ్రాచీనమైన బౌద్ధ జైన వాఙ్మయములు కానవచ్చు చున్నవి.[1]

---

1. "We have already adverted to the religious toleration of the Tamil kings of South India and the consequent progress of the six religious sects in it. In the capital towns there

అత్మమతసంరక్షణార్థము తమిళదేశమునందుఁగూడ వివాదసభలు బౌద్ధజైనసిద్ధాంతములకుఁ బూర్వపక్షములును బయలుదేరినవేకాని యన్యమత భక్షణార్థము కాలేదు. ఇది యుఁగాక ద్రవిడరాజు లన్యమతమున సహనమేగాక ప్రీతిని గూడఁ గనఁబఱుపఁ జొచ్చిరి. *

బౌద్ధజైనమత ప్రాబల్యమునుజూచి ద్రవిడదేశము నందలి శైవులును వైష్ణవులును దమ తగవులాటలఁగూడ

---

flourished Buddhist shrines and Jain monasteries side by side with Siva and Vishnu temples and the kings made liberal grants to all of them. We come across Buddist and Jain poets in the third sangam and noticed that at least six of the minor didactics were of Jain origin." pp 64 Tamil Literature.

"The predominance of Budhism and Jainism in the Tamil land and the frequent conversions of Saivas and Vishnavas to them filled the Hindu religionists with horror so that they were roused to assert the worth of their own faiths and to put an end to proselytising." 80 pp. Purnalingam Pillai's Tamil Literature.

* "The religious toleration of the Tamil kings resulted in the conversion of Kuru Pandya and ended in stirring up enthusiasts for the other sects." 83 pp. Tamil Literature.

మానుకొనిననట్లును వారిరువురును గలిసియే జైన బౌద్ధమత వ్యాప్తి నడ్డగించినట్లును మనకు నిదర్శనములు గానఁబడు చున్నవి. *

మన దేశమునందుఁగూడ రాజన కేందుఁనకుఁ బూర్వ ము జైనమతపోషకులైన రాజులుండిరి. కాని తమువాత నున్న ట్లుగానరాదు. ఒకవేళఁ గాకతీయులకు గణపతిదేవుని వఱు కును జైనమతసహాయమున్నను పాలుకురికి సోమనాథునివంటి శైవులును, శివదేవయ్యవంటి శైవమత ప్రతిగల మంత్రు లును కాకతీయులను జైనముకంటె శైవమునం దధికాదరణ ము మాపునట్లు చేసిరి. ప్రతాపరుద్రుని కాలమునాఁటి కొంటి ప్రాణముతో నిలిచియున్న స్వల్ప జైనమతగ్రంథములు మహమ్మదీయదండయాత్రలవలనను, ఓరుగల్లురాజ్యవినా శనమువలనను, దరువాతరాజుల బ్రాహ్మణమత పోషణల నను సమూలముగ నాంధ్రదేశమునకు దూరమైనవి. ఇప్పటి కాంధ్రదేశమునందలి బౌద్ధజైనస్థానములగు నమరావతి,

---

* "Yet the hymns of Saiva and Vishnava devotees form the huge collections known as Thirumurrai and Nalayiraprabandham respectively. Both the encyclopedic compilations contain, like the Vedas, praises and prayers offered to the Deity and bear no evidence of internal conflict between the two faiths themselves." 84 pp. Tamil Literature.

ధరణికోట, బెజవాడ, పిఠాపురము, తాటిపాక, ఆర్యవటము మొదలగు పెక్కుప్రదేశములు జైనవిహారములు, దేవాలయములును వినాశమునొంది భూమిలోఁ బూడిపోయినవి. జైనవిగ్రహములు వాననుదడిసి యెండకు నెండుచుండ నా విగ్రహముల యాలయములు, అమరావతిస్తూపమునందలి కట్టడములును బ్రాహ్మణదేవతల యాలయములై విరాజిల్లు చున్నవి. కోటగోడలక్రిందఁ గూరుకొనిపోయినవి. ఇట్లన్య మతవిధ్వంసము నొనర్చిన శకాళ్ళతోఁ గట్టిన హిందువుల దేవాలయములను మఱికొన్ని దినములకువచ్చిన మహమ్మదీయులు పడఁగొట్టి మసీదులఁ గట్టికొనిరి. ఇది యన్యమత సహనములేని నిరంకుశాధికారపు దినముల మాహాత్మ్యము. నేనిందువలన హిందూ దేవాలయము లన్నియు బౌద్ధజైన శిల్పలేశములనికాని, మసీదులన్నియు హిందువుల శిల్పలేశములనికాని చెప్పుటలేదు. విషాదకరమైన యీ సత్యమును వెల్లడించుచు జైనుల దేవాలయములనుండి తీసి తిరుగవేసిన శాసనస్థంభములుగల దేవాలయములును, దేవాలయములకు దానములొనరించి కట్టించినట్లు వర్ణించిన శాసనములున్న జాతిస్థంభములుగల మసీదులును నేటికి నక్కడక్కడఁ గానవచ్చుచున్నవనియే నా మనవి.

పీకనైవులలో నతివ్యాప్తిగల నాజ్ఞాయము న్యాసి యీ వాజ్ఞాయముచేతనే యెక్కువగ మతవ్యాప్తి నొనరిం

చినవారిలో ముఖ్యుఁడు పాలుకురికి సోమనాథుఁడు. ఇతఁడు బసవపురాణాద్యనేక గ్రంథములు ద్విపదలో వ్రాసి జనసమ్మతిని వడసియున్నాఁడు. నన్నెచోడుని గురువగు మల్లికార్జున ముని మొదలగువారు కొన్నిగ్రంథములు వ్రాసియుందురు. కాని యవి యిప్పుడు దొరకవు. పండితారాధ్యుల శివతత్త్వసారమను సులభపద్యముల గ్రంథ మిటీవల దొరకినది. * శైవగ్రంథము లనేకములు శ్రీనాథుఁడుకూడ రచియించియున్నాఁడు. ఇతఁడు పండితారాధ్యచరిత్రమను వీరశైవగ్రంథమునేగాక శివరాత్రిమాహాత్మ్యము, కాశీఖండము, భీమఖండము మొదలగు గ్రంథములఁగూడ వ్రాసి శైవవాఙ్మయమును బోషించినాఁడు. కాని యీతని గ్రంథములు కఠిన సంస్కృతపదభూయిష్టములగు జంఘవు లగుటఁ బండిత జనైకవేద్యములయ్యెను. పోతన్నవంటి శైవుఁడు వైష్ణవ భాగవతమును భాషాంతరీకరించుటయు, తిక్కన, నాచన సోమనలవంటి కవులు శివకేశవభేద ముండఁగూడదను హరి హరభక్తులగుటను నాంధ్రదేశమున వీరశైవపు దుపానులు వచ్చినను స్మార్తులందఱును శివకేశవభేదముకాని పట్టుదలలు కాని లేనివారైపోయిరి. [1] రావిపాటి త్రిపురాంతకుఁడు శైవ

---

* ప్రాచ్యలిఖితాగారమునన్నట్లు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించినారు. పరిషత్తువారు ప్రకటించినారు.

1. భైరవుడు, కాళ్లకూరి షేరకవి మొదలగు పలువురు కవులు శైవులయ్యు వైష్ణవగ్రంథములు వ్రాయుట మనవారి స్మార్తమతప్రీతియే యనవలెను.

మతప్రీతిని సూచించు *మదనవిజయము, త్రిపురాంతకోదా
హరణము, అంబికాశతకమును వ్రాసెను. కాని యీతఁడు
వీరశైవ వాఙ్మయమును వ్రాసిన నిదర్శనములులేవు. నిశ్శంక
కొమ్మన్న శివలీలావిలాసమును, గౌరన హరిశ్చంద్రద్విప
దాది గ్రంథములును దగ్గుపల్లి దుగ్గన్న గ్రంథములును శైవ
మతప్రీతిని సూచించుచున్నవి. భైరవకవి శైవుఁడయ్యు శ్రీర
గమాహాత్మ్యమును దెలిఁగించుటయు, పినవీరన శివప్రసాదము
వలనఁ బుట్టినవాఁడయ్యు శివకేశవభేదశూన్యుఁ డగుటయుఁ
గూడ మనవారి హరిహరభేదరాహిత్యమును సూచించు
చున్నవి. కృష్ణరాయల సమీపమునఁ బిడుపర్తివారు వ్రాసి
నవియు, తరువాత ననేకు లప్పుడప్పుడు వ్రాసినవియుఁ గేవల
శైవగ్రంథములు కొన్ని కనఁబడుచున్నవి. మహాకవి యని
చెప్పఁదగిన వేమన శైవుఁడైనను వ్రాఁతలలో నాతఁ డద్వై
తమతమునే ప్రతిపాదించెను. మొత్తముమీఁద శైవ
మతము మన తెలుఁగువాఙ్మయపోషణమునకే సహాయపడి
నది. అదృష్టవశముననో – దురదృష్టవశముననో – దక్షిణ
హిందూస్థానమునందు జన్మించిన మువ్వురు మతకర్తలు నగు
శంకర, రామానుజ, మధ్వాచార్యులలో నొక్కరు నాంధ్ర
దేశమునఁ బుట్టలేదు. వీరశైవమత్రోద్ధారకుఁడగు బసవేశ్వ

---

* ఇది రతి శాస్త్రమట !

రుని యాందోళనము కన్నడదేశమున విజృంభించినది. అందు వలన నా యా మతసంస్కర్తల బోధనములతో నారంభ మగు నాందోళనముల కీదేశ మదృష్టవశమున రంగస్థలము కాలేదు. ముందింటగెలిచి రచ్చగెలువ మనునట్లాయామతా చార్యులు పడుచుదనమునఁ దీవ్రముగఁ దమతమ మతముల నుద్బోధించి, జనుల నావేశపూరితులఁజేసి, రాజులఁ దమ మతములలోనికిఁ ద్రిప్పుకొని రక్తపరివాహము లొనరించి, శాంతించిన పిమ్మట వారు దేశసంచారమునకు బయలుదేరి మన రాజుల నాశ్రయించి శాంతబోధనములకు దిగినపిమ్మ టనే యాయా మతకర్తలో – వారి శిష్యులో – మన యాంధ్రదేశమునకు వచ్చుట సంభవించినదని నేనూహిం చుచున్నాను. * మన దేశములో మొదట శంకరాచార్యుని సర్వజనసమ్మతమగు నద్వైతమతము వ్యాపించి, వేదాదర ణము ప్రబలి దేశమునందంతట నద్వైతమతము పాదుకొనిన పిమ్మటఁ దక్కినమతములు వచ్చినవి. వీరవైష్ణవ వీరశైవ మతములు జాతిభేదములు వర్ణాశ్రమధర్మములను ద్యజించిన గొప్ప సంస్కరణ మతములు – భక్తిప్రతిపాదకములు. ద్వైత మతము వైష్ణవమునుండి భేదించినను భక్తిప్రధానముగ నెంచిన మతము. ఆంధ్రులు తత్త్వముచే జ్ఞానులు. అంత

---

* ఇందువలన నాంధ్రులు వీరవైష్ణవభక్తులు కాని శైవభక్తులుకాని కాక నిదానముమీఁద జ్ఞానసమన్వితమగు నద్వైతమతప్రీతి గలవారైరి. వీరికి భక్తికంటె జ్ఞానమధికము. ఆవేశము వీరిదికాదు.

పెద్దమాట సంగీకరింప నిష్టముండనివారున్నచో జ్ఞానప్రధాన ముగనుండు నద్వైతమతప్రియులు – బుద్ధిమంతులు – ప్రతిభా శాలురు – పరులయందున్న గుణదోషములు గ్రహింపఁగల వారు – వలసినవి సులభముగ గ్రహించుటకు వెనుదీయని వారు. స్వతంత్రమనశ్శక్తి, యాలోచనము, నిశితమైనబుద్ధి నిచ్చు కృష్ణా గోదావరీ పినాకినీ మహానదుల జలంబులఁ గ్రోలు సహజ తీక్ష్ణబుద్ధిశాలురు. – కావునఁ దెలుఁగువారిని కేవలోద్రేకపూరితములగు భక్తిప్రధానములగు వీరవైష్ణవ, శైవ, ద్వైతమతము లంతగా నాకర్షింపలేదని నే నూహించు చున్నాను. అదిగాక నాయామతకర్తల సామాన్యము లేక పోవుట – వారు దేశసంచారము వచ్చినప్పుడుమాత్రమే కలి గిన స్వల్పసంబంధమున్న వారగుటయుఁగూడ – మనవారి కిటీ వల మతవైరుధ్యములు కలుగకుండుటకుఁ గారణమైయుండ వచ్చునని నేను తలంచుచున్నాను.

వైష్ణవులు.

వైష్ణవగ్రంథములనుగూర్చి చెప్పుటకుముందు శైవ మునుగూర్చి చెప్పినట్లే వైష్ణవమునుగూర్చికూడఁ గొంత ముచ్చటించుకొందము. శైవమును బసవాచార్యుఁడుద్ధరిం చినట్లే వైష్ణవమును రామానుజాచార్యుఁడు పునరుద్ధారణ మొనర్చెనని చెప్పవచ్చును. ఈ పునరుద్ధారణమునకు శంక రాచార్యుని యద్వైతమత పునరుద్ధారణమే కారణము. దేశ

చరిత్రమునందేకాదు, మతచరిత్రమునందేకాదు, సాంఘికచరిత్రమునందేకాదు, వాఙ్మయచరిత్రమునందేకాదు, మహారాజులు, మతాచార్యులు, సంస్కర్తలు, మహాకవులు నొకరు చేసినపనిని మఱియొకరు పూర్తిచేయుటకే యుద్భవించి లోక కళ్యాణము నొనరించుచుందురు. ఇందువలననే మహాత్మ్లీశ్వరేచ్ఛ ననుసరించి జనించెదరనియు, వారి నవతారమూర్తులని ప్రజలారాధించెదరనియుఁ బెద్దలు వక్కాణించుచుందురు. బుద్ధమూర్తి 'యహింసయే పరమధర్మ'మను మహోత్కృష్టమైన ధర్మోపదేశముతో నార్యావర్తమును విశ్వమునందలి మహాకళ్యాణరంగముగ మార్చివేయఁగలిగెను. కాని యదివఱకుఁ బవిత్రములుగ నెంచుచున్న వేదముల నిరసనమును, కర్మపరిత్యాగమును, వర్ణాశ్రమధర్మవైరుధ్యమునుగొంతవఱకుఁబరమాత్మాస్తిక్యనిరాకరణమును హిందువులలోఁగొందఱకుఁ గంటకములుగనుండెను. అందువలన శంకరాచార్యుఁడు పుట్టి బౌద్ధమతమునందలి లోపములను గ్రహించి మానవునకు సంతృప్తికరమగు నద్వైతమును బోధించినందువలన శంకరుఁడు ప్రచ్ఛన్నబౌద్ధునికంటె నన్యుఁడుకాఁడని చెప్పియున్నారు. వేఱుగ భగవంతుఁ డుండుటయే సత్యమైనచో భగవంతుఁడు లేఁడనిననేమి? నేనే భగవంతుఁడ ననిననేమి? అహింసా ధర్మము నెవ్వఁడు కాదనఁగలఁడు? కావున నీ రెండు ప్రధాన విషయముల మార్చి యంగీకరించి, శంకరుఁడు వేదములను, బుద్ధునినాఁటికున్న ప్రాచీన సంప్రదాయములగు కర్మలను

వర్ణాశ్రమముల నంగీకరించెను. జ్ఞానుల కివి రెండు ననవసరమే యైనను, లోకసంగ్రహార్థ మవి యుండవలసినవే యని యంగీకరించెను. శంకరుని బోధనములకు వ్యతిరేకమైన యీ విషయము లవసరములని యాతఁ డంగీకరించెనా? అవి యనవసరములా యను విచారణముచేసి సిద్ధాంత మొనరించుటకు నాకధికారము చాలదు. కాని శంకరుఁ డివి యంగీకరించుటకుఁ గల కారణము లెవ్వియో స్థితిగతులనుబట్టి మనము సులభముగాఁ జెప్పవచ్చును. ప్రస్తుత క్రైస్తవమత మిప్పుడు సులభవాఙ్మయము చేతను బోధనముల చేతను బామరజనుల నెక్కువగ నాకర్షించినట్లే బౌద్ధమతము దేశభాషలలో బోధనముల నొనర్చి పామరులకు రంజకముగా నుండెనేమో కాని, విద్వాధికులలో - బ్రాహ్మణులలో — నెక్కువమందికి బౌద్ధమతము రుచింపలేదు. వేదములను, వర్ణాశ్రమ ధర్మములను నిరాకరించెనని బౌద్ధసిద్ధాంతములయెడ వైమనస్యము కలిగెను. బౌద్ధమతమునందలి యీ బలహీన భాగమునే శంకరుఁడు మహాబుద్ధిశాలి కావున గ్రహించెను. తత్క్షణమే యీ మతబలహీనతను దనలాభమున కుపయోగించుకొనెను. పరమసత్యములగు బౌద్ధసిద్ధాంతములఁ దిరుగవేసి సమూలముగఁ దీసికొనెను. వేదములు పరమప్రమాణగ్రంథము లని యంగీకరించెను. కర్మాచరణము లోకసంగ్రహార్థ మవసరమనెను. అంతే! అద్వైతమతస్థాపన మచిరకాలమున సుసిరముగ స్థాపింపఁగలిగెను. నిజమైన యద్వైతి వేదములుఁగానని, కర్మాచరణ

V.R. NARLA MEMORIAL LIBRARY
D.P.R. Acc. No.

ణముగాని మోక్షసాధనములని యంగీకరించునా? కాఁబట్టి శంకరుని మతసంస్కరణ మిరహస్యమ్మునై నాధారపడియుండెను. ఇవి స్థూలదృష్టిచే గ్రాసిన విషయములు.

కాని యద్వైతమతము కూడఁ గొన్ని దినములకు మానవునికి సంపూర్ణతృప్తి నీయఁజాలకుండెను. 'అహమ్ బ్రహ్మాస్మి" యని పద్మాసనమునఁ గూర్చుండినప్పుడు మానవుఁడు తన హృదయమునందుఁ దానే తనశక్త్యాతిశయమును గూర్చి సందేహింపఁదొడంగెను. మహోజ్జ్ఞానులకుఁ గలుగవలసిన యీ సిద్ధాంతము మొదట మనుజుఁడు సులభముగ నవలంబించినను చిన్న గడ్డిపరకను సృష్టింపలేనివాఁడు, అది పెరుగుటకు నశించుటకుఁ గల కారణ మెఱుఁగలేనివాఁడు తానే బ్రహ్మమనుకొనుటయేమి యని సందేహింప నారంభించెను. కష్టసుఖములు, మంచిచెడ్డలు, దాని కనుబంధముగ విచారము, ఆనందము, నవ్వు, దుఃఖమును మానవుఁడు పొందుచుండును. ఏది కలిగినప్పుడు దానికిఁ దగినశాంతి కలుగుచుండవలెను. ఇది శంకరాచార్యుని సిద్ధాంత మేవిధముగను దీర్చలేదు. అందువలనఁ బ్రజలలో నొకవిధమైన యతృప్తి, బెంగ, ఆశాభంగము వ్యాపించియుండెను. మూఁడువందల సంవత్సరము లనఁగా క్రీ. శ. 800–1100 వఱకు నభివృద్ధి నొందియున్న యద్వైతమతముతోఁ దృప్తి లేకపోవుటవలననే రామానుజుఁడు దీనిని సంస్కరింపవలసివచ్చెను. శంకరుని

యేకత్వము (Monism) మాయ యివి హిందూమతమునం దెవ్వరును ఖండించియుండలేదు. శంకరసిద్ధాంతములు భగవంతుని కేవల భావచ్ఛాయగను, అవాఙ్మానసగోచరునిగను, సృష్టిస్థితిలయములకుఁ దటస్థునిగను నొనర్చివేసెను. ఇందువలన భగవంతుని కునికికలదు- కాని యందువలన నుపయోగము శూన్యమైపోయినది. భగవదారాధన మనవసరమైపోయినది. కర్మాచరణము లోకసంగ్రహార్థమే కాని సత్యమైన లాభము లేనిదియైపోయినది. మానవుఁడు భక్తి హృదయము కలవాఁడు - సానుభూతి కావలసినవాఁడు - చూపవలసినవాఁడు. సుఖదుఃఖములు పొంది కృందుమ్మాఁదులకు మారుచుండవలసినవాఁడే కాని స్థాణువు కాఁదగినవాఁడు కాఁడు - సులభముగఁ గాఁగలవాఁడును గాఁడు. విశ్వామిత్రాదుల తపోవిఘ్నమువంటి నిదర్శనము లిందుకుఁ బ్రమాణముగఁ జూపవచ్చును. కావున వైష్ణవు లద్వైతులను మాయావాదులని నిరసించి యుపనిషత్తులకు శంకరభాష్యములకు వ్యతిరేకముగ భాష్యములు వ్రాసిరి. ఏకేశ్వరోపాసనమును బోధించుచు సర్వశక్తుడగు పరమాత్మఁడు దేవుఁడనియుఁ బురుషుఁడని, సచలుఁడని, భక్తి ప్రేమలకు, గౌరవమునకుఁ బ్రత్యుపకృతి చేయువాఁడనియుఁ జెప్పసాగిరి.

ఈ సిద్ధాంతమును బునరుద్ధరించి స్థాపింపఁ బూనుకొనిన వారిలో ప్రథముఁడు రామానుజాచార్యుఁడు (12 వ శతా

బ్దము) ఇతఁడు శ్రీరంగమునుండి బోధనముల నారంభించి [1]కన్నడదేశమునకుఁ బారిపోయి బల్లాలరాజును జైనమతము నుండి వైష్ణవునిగా నొనర్చి 'మెల్కోట'లో నొక మఠమును స్థాపించెను. ఇతఁడనేక గ్రంథములు సంస్కృతమున వ్రాసెను. ఈతని శిష్యులు తమిళమున వ్రాసిరి. ఇది రామానుజమతము.

[2]రామానుజుని బోధనములవలన మానవునకు భక్తి యుండినఁజాలును. మఱి యే వైదికకర్మల నాచరింప నక్కఱ లేదు. ఆచార విహీనుఁడైన సరియే - మఱియే యకృత్యముల నొనరించిన సరియే - భక్తి యుండినఁజాలును - అను దుస్థితికి దిగిపోవుచుండ 13 వ శతాబ్దమునం దీలోపమును సవరింప మధ్వాచార్యుఁడు పుట్టెను. ఇతఁడు భక్తియుండవలసినదే కాని దానితోఁబాటు వైదిక కర్మాచరణమును నవసరమని బోధింపసాగెను. ఇది మాధ్వమతము. మధ్వాచార్యులు కన్నడదేశమున నుడిపిలో జన్మించెను. ఇచ్చట నుండియే

---

1. క్రిమికంఠఁ డనురాజు పోరు నోర్వలేక

2. ఈ సిద్ధాంతము చారిత్రకముగ సత్యమైనను గొందఱు వైష్ణవము చెడలేవనుచున్నారు. వైష్ణవము చెడలేదనుటకు నాకు నిష్టమే కాని కేవల భావచ్ఛాయగ నుండవలసిన భక్తి వంగ, ఘూర్జర దేశములయందు వల్లభాచార్య, రాధాకృష్ణమతములుగ మారి భౌతికసుఖముగ మారినట్లు వైష్ణవులే రచియించియున్నారు. వైష్ణవము చెడక రామానుజ మతానుసారమే యుండి యుండిన మనకీదుస్థితియే లేకయుండి యుండును. వైష్ణవము చెడలే దను కొనువారిది గ్రహింపగోరెదను

తన సిద్ధాంతముల వ్యాపింపఁ జేసెను. ఇతఁడు సంస్కృతములో గ్రంథములు వ్రాసి కన్నడములో నితరులు వ్రాయుటకు, కారకుఁడయ్యెను.

రామానుజశిష్యులను శ్రీవైష్ణవులనియు, మధ్వాచార్య శిష్యులను మాధ్వులనియు నందురు. శ్రీవైష్ణవులు విష్ణువే పరమదైవమందురు. మాధ్వులు శివుని దైవము కాదనరు. ముఖ్యముగా వాయుపుత్రుఁడైన యాంజనేయమూర్తి నారాధింతురు. వైష్ణవులకు భాగవతము మహాగ్రంథము. వారు కృష్ణచర్యలు భక్తితోఁ బఠింపసాగిరి. శైవులుకూడ శంకరాచార్యునకు వ్యతిరేకులై పోయిరి. అందువలన బసవమతము వారు కూడ బయలుదేరి శివుఁడే పరమదైవమనిరి. ఉత్తర హిందూస్థానమున రామానుజశిష్యుఁడగు రామానంద కబీరు, తులసీదాసులు సీతారామభక్తిని ప్రకటించిరి. వంగ దేశమున మధ్వాచార్యశిష్యుఁడగు గౌరాంగుఁడను చైతన్య స్వామి రాధాకృష్ణార్చనమును వ్యాపింపఁ జేసెను. మహారాష్ట్రమున జ్ఞానేశ్వర, ముక్తాబాయి, నామదేవ, ఏకనాథు తుకారాము, మొదలగు భక్తులు పాండురంగ 'విఠోబా' భక్తి నుద్ఘాటించిరి.

రాముఁడును, కృష్ణుఁడును కొందఱు తలఁచిన ట్లవతారపురుషులును, కొందఱు చెప్పినట్లు చారిత్రక పురుషులు

నైన నాదిమూర్తులగు శివకేశవులకంటె నధికపూజల నిప్ప
టికి నందుచున్నారు. ఇతి విచిత్రము – రామభక్తికంటెం
గృష్ణభక్తిలోఁ గొంద అజ్ఞానుల యర్థములచే ననర్థములు
చేరుట విచారకరము.

తెలుఁగుభాషలో వైష్ణవ గ్రంథమనుట కాటంకము లేనియెడల రామాయణము ప్రథమ వైష్ణవ గ్రంథమని చెప్పవచ్చును. నన్నయయే యొక రాఘవాభ్యుదయము వ్రాసెనందురు. (1022) భాస్కర (1330) రంగనాథ (1230) రామాయణములు తరువాతివని చరిత్రజ్ఞు లందురు. తిక్కన నిర్వచనోత్తరరామాయణమును రచియించెను. (1250) ఎఱ్ఱన్న (1350) రామాయణము, హరివంశమును, కాచవిభుని (1250) ఉత్తరద్విపదరామాయణము, నాచనసోమన యుత్తర హరివంశము (1335), మడికిసింగన భాగవత దశమస్కంధము (1420) ను వ్రాసియుండిరి. కాని యివి వైష్ణవులు వ్రాసినవి మాత్రము కావు. తిక్కన్న హరిహరభక్తుఁడు – ఎఱ్ఱన్న శంభుదాసుఁడు తక్కినవారద్వైతులే కాని వైష్ణవులు కారు.

ఇఁక వెన్నెలకంటి సూరన్న విష్ణుపురాణ మొకటి కనఁబడుచున్నది. ఇది వైష్ణవాచార్యుల ప్రోత్సాహముచే వ్రాసినదికాని వైష్ణవుఁడు వ్రాసినది కాదు. ఇఁక బోతన్న భాగవతమును, నారాయణశతకము నున్నవి. పోతన్న వీర శైవ కుటుంబములో జన్మించియు నిట్టి వైష్ణవ గ్రంథములను

వ్రాయుట చిత్రము. ఐన నిందీతఁ డద్వైతమతమునే యెక్కు
వగ నుద్ఘాటించియున్నాఁడు. కేవల వైష్ణవునిచే వైష్ణవమత
పక్షముగ వ్రాసినది కృష్ణరాయని విష్ణుచిత్తీయము. దీనికిఁ
బిమ్మట ననేకగ్రంథములున్నవి. ముఖ్యముగ శ్రీరంగమాహా
త్మ్యములు తెలుఁగులో ననేకము లనేకరూపములఁ గనఁబడు
చున్నవి.

రామానుజవిన్నపము లను వచనగ్రంథములును, విప్ర
నారాయణచరిత్రమువంటి ప్రబంధములు ననేకములున్నవి.
ఆచార్యసూక్తిముక్తావళి, ఆచార్యరత్నహారము, ఉత్తారక
పంచకాభ్యుదయము, ప్రపన్నామృతము మున్నగు కేవల
వైష్ణవ గ్రంథములు వైష్ణవులే రచియించినవి కూడ స్వల్ప
ముగ నున్నవి.* కొన్ని శతకములును, తాళ్ళపాకవారి వేంక
టేశ్వర స్తుతికావ్యములును, త్యాగరాజకృతులును, మువ్వ
గోపాలపదములు, రామదాసు కీర్తనలు, తిరువాయి మొళి
(ద్విపద) మొదలగు గ్రంథము లనేకములు వైష్ణవదేవతా
భక్తి ప్రతిపాదకములున్నవి. పైనఁ జెప్పిన గ్రంథములలోఁ
ద్యాగరాజకృతులును రామదాసు కీర్తనలును బరమభక్తి
బోధకములై యాంధ్రదేశమున నేభాగమునైన నేవేళయం
దైన మనోహర జంత్రీములనుండియో కంఠములనుండియో
వెల్లివిరియుచు భక్తిగానామృతములను వర్షించుచుండును.


---

* ఇంకను మహాభాగవతరసవినోదము, భార్గవ పురాణము.

తెలుఁగుభాషయందున్న త్యాగరాజకృతులు ద్రవిడ కర్ణాటకుల సంగీతపాటకులనుగా నొనర్చుచు నిత్యారాధనము నొందుచు దక్షిణ హిందూస్థానమున నాంధ్రభాషస్థగానము ననునిమిషమును బ్రికటించి మించుచున్నవి. తెలుఁగుభాష యందలి గానము త్యాగరాయకృతులతో నిర్ధారితమై త్యాగరాయని యాంధ్రమాత పుత్రులలో ధన్యుఁడని దక్షిణ హిందూస్థానము బ్రొక్కులిడుచుండును. విశేషమేమనఁగా మనత్యాగరాజకృతులయందును జ్ఞానము లీనమై భక్తితోఁ బాటద్వైతముగూడఁ బ్రకటించుచుండును. ఇది కూడఁ దెలుఁగువారి జ్ఞానప్రీతిని వెల్లడించును.

మాధ్వులు

మాధ్వమత ప్రతిపాదకముగఁ దెలుఁగుభాషలో వ్రాసిన గ్రంథము లెవ్వియు నింతవఱకుఁ గనఁబడలేదు. బహుశః మాధ్వుఁడనుకొను సారంగు తమ్మయ్య విప్రనారాయణచరిత్రమును, వేములగంటి దత్తోజీ పండితుని భగవద్గీతలును గుంటూరు మండలమునందలి 19-వ శతాబ్దములోనున్న మానూరి గోపాలరాయకవి నాల్మీకరామాయణాదులును జూలూరి అప్పయ్య పంతులుగారి కొన్నిశతకములును ప్రాచీన మాధ్వమతస్థులు వ్రాసిన గ్రంథములుగఁ గనఁబడుచున్నవి. ఇవి మాధ్వమత విషయములఁ జెప్పను.



ยกเลิก

మహమ్మదీయులు

మహమ్మదీయమతప్రతిపాదక మగుగ్రంథము లెవ్వియుఁ దెలుఁగులోఁ గాన్పింపవు. కాని మహమ్మదీయుల యాదరణమునఁ దెలుఁగువారు వ్రాసిన కొన్ని గ్రంథములు కన్పట్టుచున్నవి. పొన్నగంటి తెలఁగన్న యయాతిచరిత్రమును, అద్దంకి గంగాధరుఁడు వ్రాసిన తపతీసంవరణోపాఖ్యానమును మహమ్మదీయాదరణమున బయలుదేరిన గ్రంథములు. ప్రాచీన కవులలో మహమ్మదీయులలో నెవ్వరు నఱవమునందుఁ బోలెఁ దెలుఁగులోఁ గావ్యరచన మొనర్చినట్లు కానఁబడదు. మహమ్మదీయులతో మనకింతకాలమునుండి సంబంధమున్నను మనభాషలోనికి వారి వేదమగు 'కొరాను' కూడ భాషాంతరము కాలేదు.* దీనివలన వారు వాఙ్మయ సహాయమునఁ గాక, వాజిసహాయముననే మతవ్యాప్తి నొనరించిరని యూహింప వీలుకలుగుచున్నది.

క్రైస్తవులు.

క్రైస్తవులిటీవల బైబిలు తెలుఁగువచనములో వ్రాయించియుండిరి. ప్రాచీనకవులగు పింగళి ఎల్లనార్యుని తోభ్యచరిత్రమును, మంగళగిరి ఆనందకవి వేదాంతరసాయనమును,

---

* ఇప్పుడు 'కొరాను' శ్రీమల్లాది వెంకటరత్నముగారును శ్రీ చిలుకూరి నారాయణరావుగారును వ్రాసినట్లు వినుచున్నాను.

క్రైస్తవమత ప్రతిపాదకములగు పద్య కావ్యములు కాన్పించు చున్నవి. కాని యిందొక్క చిత్రమున్నది. సైకవులు ప్రబంధములు క్రైస్తవమతపోషకుల ప్రోత్సాహముచే వ్రాసిరను, క్రైస్తవులు ప్రబంధమార్గమున మనవాళికిఁ దమ మత సారము చెప్పఁదలంచుటవలన రెండు విశేషములు తెలియు చున్నవి. (1) మనవారు ప్రబంధమార్గము నెంతయాదరణ ముతోఁ జూచిరో, యదియు, (2) అట్టి యాదరణ మున్న మార్గమునఁ దమ మతమునుగూర్చి వ్రాయించినఁ దమ ప్రయత్నములు సార్థకములగునని క్రైస్తవు లెంతనేర్పుగాఁ దలంచిరో యదియు, మనకుఁ దెలిసికొనుటకు మార్గ మేర్పడు చున్నది. మహమ్మదీయులకంటె వీరిమార్గము మెత్తనికత్తి కదా! బైబిలు తెలుఁగని యపహాస్యజనకమగు విపరీత భాషలో వచనముగ వ్రాసినది మాత్రము నవ్వువచ్చుచుం డును. ఇటీవలఁ గొందఱు క్రైస్తవమతప్రియులు కొన్ని తెలుఁగు గద్యపద్య కావ్యములు సరసమైన శైలిలో వ్రాయు చున్నారు. కాని యా మతమునందుఁగల నైముఖ్యముచే నవి యెవ్వరును జదువరు. ఏ మతమునందలి వాఙ్మయమైనను సరియే చదువరాదని మన పూర్వులు నిషేధించిరి. బుద్ధచరి త్రము చదువుటకాని వ్రాయుటకాని మహాదోషకార్యముగ మనవారు తెగడుదురు. దీనికిఁ గారణ మావాఙ్మయపఠన ముచేఁ గొందఱా మతప్రియులు కావచ్చునను భయముతప్ప మనపూర్వుల కామతగ్రంథములు చదువుటవలన మఱియొక

పిత్యవాయము వచ్చుననికాదు. ఆత్మమతరక్షణార్థము మన సొంత వాఙ్మయమేకాని యన్యమతవాఙ్మయము చదువరాదని మనవారి యూహ. అన్యమత సిద్ధాంతములఁ దెలిసికొని లోకమునందలి మతములన్నిఁటితోఁ బోల్చుకొను విద్యార్థికులు చదువుట కభ్యంతరము లెప్పుడులేవని చెప్పవచ్చును. కాని యొక యన్యమతవాఙ్మయము గొందఱు సంపూర్ణముగఁ జదివినచో నామతపీఠి తప్పక జనించువారు బయలుదేరుదురు. ప్రపంచమమున మతకర్తలందఱును లోక కళ్యాణముకొఱకే వివిధమతములు స్థాపించిరి. కాని, యిటీవల నుదయించిన పట్టుదలలుకాని, ఘోరవిషయములుకాని, దురాచారములుకాని మొదటిమతకర్తల సిద్ధాంతములలో నుండక యనేక నైతిక భగవద్విషయము లన్నిమతములయందును సామాన్యములై యుండును. అన్నిమతములయందును సత్యలేశమైన నుండితీరును. మానవతత్త్వమునుబట్టి యొక్కొక్కని కొకొక్కమతము నచ్చుచు. ఒక మతమును సంపూర్ణముగఁ దెలిసికొని కేవల మతముకొఱకే మతస్థులైనవారు క్రైస్తవ మహమ్మదీయమతములలోఁ జాలతక్కువ. బలవంతముచేతనో, ధనాశచేతనో, గొప్పతనముకొఱకో, పామరత్వమునో యనేకు లన్యమతప్రతిష్ఠులైరికాని యార్యులమతము కంటె మనశ్శాంతినిచ్చు మతము, వివర్శనమునకాగు మతము మఱియొకటిలేదని మన మతగ్రంథములు పఠించిన పెద్దల యభిప్రాయముగఁ గన్పట్టుచున్నది. మన మతగ్రంథ

ములు చదువకుండ నన్యమతగ్రంథములు సులభముగఁ జిక్కు టచేఁ జదివి మతాంతరులైనవారును, మన మతమువారును గూడ నవిమర్శనపూర్వకముగ మనమతమును నిరసించుట విచారకరము. ఈ దుస్థితి చూచియైన మన భాషాభిమానులు సులభమైన తెలుఁగులో మన మతగ్రంథముల వ్రాయించుట యత్యావశ్యకమని తోఁచుచున్నది. మన మతగ్రంథములు ముందు సులభముగఁ దెలియునటుల వ్రాయకుండ నితరమత గ్రంథములఁ దెలిఁగించుట మిక్కిలి యపాయకరము.

ఐదవ ప్రకరణము.

ప్రభువులు — ధనవంతులు.

(1) ప్రాచీనాంధ్రులు — క్రీ. పూ. 300 క్రీ. వె. 225.

ఆంధ్రవాఙ్మయము ప్రారంభమునుండియు రాజపోషణమున వర్ధిల్లినది. ఆంధ్రులు మగధదేశమును జయించి గంగానదికి దక్షిణభాగము నంతయుఁ బరిపాలించినప్పుడు వారు వేయించిన శాసనము .లనేకములు ప్రాకృతభాషలోఁ గాన్పించుటచేతను, తెలుఁగు గ్రంథములుగాని శాసనములు కాని యప్పటివి వేఱుగఁ గనఁబడకపోవుటచేతను, మఱి యొకచోటఁ జూపిన యితరకారణము లనేకములవలనను, ప్రాకృతమే వారి భాషయనియు నా ప్రాకృతమే మన యిప్పటి యాంధ్రభాషాపూర్వస్వరూపమనియు, షడ్విధ ప్రాకృతములలో నెద్ది యాంధ్రభాషకుఁ జేరువుగనున్నదో పరిశీలింపవలసియున్నదనియు మనకుఁ దట్టుచున్నందున నీ యుగమునందలి మన వాఙ్మయ స్వరూపము భావి పరిశోధనలవలనఁ దేలవలసియున్నది. ఆంధ్రరాజులలోఁ బదునేడవ వాఁడగు హాలుని చారిత్రమునకును మన వాఙ్మయచరిత్రమునకును సంబంధము పొడఁగట్టుచున్నది. సప్తశతియను గ్రంథము మహారాష్ట్ర ప్రాకృతమున వ్రాసినది హాలుఁడని

కొందఱును, శాతవాహనుఁ డను శాలివాహనుఁడని మఱి కొందఱును జెప్పుదురు[1]. డాక్టరు భండార్కరుగారు ప్రాచీన దక్షిణహిందూస్థానచరిత్రమునందు హాలుఁడు సప్తశతి వ్రాసి యుండవచ్చును – లేదా కృతి నందియుండవచ్చునని వ్రాసి యున్నారు. కావున నా కాలమునందుఁ బ్రాకృతమే యాంధ్రులు వాఙ్మయమున వాడుచుండిరని చెప్పవచ్చును. అప్పటి యాంధ్రరాజులకును బ్రాకృతమునకుఁగల సంబంధము చాల ముఖ్యమైనదని వారికి సంస్కృతసంపర్కములేదని విన్సెంటు స్మిత్తుగారు తమ ప్రాచీనహిందూదేశచరిత్రమున వ్రాసి యున్నారు[2].

ఈ కాలమునకుఁ బూర్వమే వాల్మీకి షడ్భాషాచందికయుఁ గాణ్వుఁడు తెలుఁగు లేదా ప్రాకృతవ్యాకరణమును

---

1. "శాలివాహన సప్తశతి నొడితివి" యను శ్రీనాథుని వాక్యమువలన శ్రీనాథుఁడు ప్రాకృతభాషయందలి యీ గ్రంథమును "నూనూగు మీసాల నూత్నయౌవనమున" నే భాషాంతరీకరించినట్లు కానఁబడుచున్నది. శ్రీనాథుఁడు "సంస్కృత ప్రాకృతశౌరసేనీముఖ్యభాషాపరిజ్ఞానపాటవంబు" కలవాఁడని యీతనిబావ దగ్గుపల్లి దుగ్గన్న తన నాచికేతూపాఖ్యానమున సాక్ష్యమిచ్చుచున్నాఁడు.

2. Other traditions also associate literature written in Prakrit with kings of the Andhra dynasty. In their time and territory Sanskrit, apparently, was not in ordinary use as the language of Polite literature." p. 209. The Early History of India 1914 V. A. Smith.

ప్రాసియుండవలెను. కాణ్వ డనఁగా •శకుంతలను బెంచిన కణ్వుఁడేయని కొందఱు తలఁచి కణ్వుఁడేమి తెలుఁగువ్యాకర ణమేమి యని నిరాకరించుచున్నారు. చిత్ర మేమనఁగా నాం ధ్రులు మగధదేశమును కాణ్వరాజుల జయించి యాక్రమిం చుకొనిరి. కాణ్వరాజులు తమపేరుచివర కాణ్వశబ్ద మెల్లరు వాడియుండిరి.

దీనివలన నాంధ్రరాజుల కాలమునఁ గణ్వనివంశము వారగు కాణ్వులు రాజులైయుండిరని తెలియుచున్నది. ఈ కణ్వులో, కాణ్వులో, యేల తెలుఁగువ్యాకరణము ప్రాసి యుండఁగూడదు? పైఁగా నీ కాణ్వులు బ్రాహ్మణులు, వాజ సనేయులై యుందురు. వీరి రాజ్యసంపాదనవిధానము వర్ణిం చుట యిచ్చట నాపని కాదు. ఐనను వీ రాంధ్రరాజులకు సమకాలికులు. కడపటి కాణ్వరాజగు సుశర్మకాణ్వుని నొక యాంధ్రరాజు క్రీ. పూ. 28 లోఁ జంపెను*. ఇప్ప

---

* "All that can be affirmed at present is that the slayer of Susarma, the last Kanva, apparently must have been one or other of three Andhra kings..... The year 28 B. C. may be accepted as the approximately true date of the extinction of the Kanva dynasty; .....and this date 28 B. C., apparently must fall within the limits of one or other of the three Andhra reigns named above." p. 206 V. A. Smith 1914.

టికి రెండువందల సంవత్సరములకుఁ బూర్వమునుండి యీ రాం ధ్రరాజ్యముండెను. కాణ్వులకు, శుంగవంశమువారలకు నాంధ్రులకుఁగల సంబంధము చింత్యము. ఆంధ్ర భృత్య వంశము నిజమైన యాంధ్రరాజులఁజంపి రాజ్యము వృద్ధి చేసికొనెనో, కాణ్యులుకూడ నాంధ్రులో ఁ బరిశీలింపవలసి యున్నది.[1]

ఈసందర్భమునందలి చరిత్రమెట్టిదైనను, కాణ్వవంశ జుఁ డైవ్వఁడైన నాంధ్రమునకోకాక యాంధ్రభాషాపూర్వ స్వరూపమగు ప్రాకృతమునకో మన వాఙ్మయమునకు సంబం ధించిన వ్యాకరణము నొకదానిని వ్రాసెనని చెప్పవచ్చును. ఇట్లే రావణాదుల వ్యాకరణములకు నుపపత్తులుండవచ్చును.[2] గాథాసప్తశతిమున్నగు ప్రాకృతగ్రంథములలో మనమిప్పుడు కేవల దేశ్యశబ్దము లనుకొనుచున్న "అత్త" మొదలగు పద ములు కన్పట్టుచున్నవి. కావున ఁ ప్రాచీనాంధ్రులుకూడ వాఙ్మయము నభివృద్ధిచేసి యుండిరనియే చెప్పవచ్చును.

---

1. వీరాంధ్రులని వ్రజేంద్రపరిశోధకమండలివారు ప్రకటించిన ట్లిటీవల వినుచున్నాను.

2. క్రీ. శ. 2వ శతాబ్దములోఁ గనిష్కరాజవంశమున విభీషణుఁడు నింద్రజిత్తు, రావణుఁడు, ననురాజులు పాలించినట్లు చరిత్రలు నుడువుచున్నవి.

See p. 129 Civilisation of the Budhist age R. C. Dutt.

92A

a2B



చాళుక్యశాసనములపైనుండు రాజముద్రిక.

అక్షరములు తెలుఁగు, వరాహలాంఛనము.

(2) పల్లవులు.

మనదేశమును ప్రాచీనాంధ్రులఁ బిమ్మట నాఱవ శతాబ్దమునఁ జోడులు, విష్ణుకుండినులు, సాలంకాయనులును పాలించినట్లు నిదర్శనములున్నవి. వీరందఱకంటె నధికబల వంతులు పల్లవులని చెప్పవచ్చును. ఈకాలమునందు దేశము బౌద్ధజైనాక్రాంతమైయున్నది. దక్షిణహిందూస్థానమునందలి హేమశీతలుఁడు మొదలగు ప్రసిద్ధపల్లవనృపు లందఱును బౌద్ధులే. ఈ కాలమునం దుద్భవించిన నాఱ్నాయమును నింతకుఁ బూర్వవాఱ్నాయమును గేవలభాషకుఁ బనికివచ్చు వ్యాకరణ గ్రంథములు, ఛందోగ్రంథములు దక్క తక్కినవి ప్రాహ్మణ మతప్రియులగు చాళుక్యుల కాలమున నాశన మందినట్లు తోఁచుచున్నది. వీరి శాసనములు ప్రాకృతమున ననేకములు కన్పట్టుచున్నవి. ఇదియే మనకుఁ బల్లవులనాఁటి వాఱ్నాయము.

(3) చాళుక్యులు. (566 క్రీ. శ. (1100.)

చాళుక్యులలో సత్యాశ్రయుఁడు మొదలగు రాజులు తెలుఁగుభాషను భాషించిరని సందేహాస్పదమగు కథలేకాని నిదర్శనములు లేవు. శివభక్తులగు యుద్ధమల్లుఁడు మొదలగు వారు వేయించిన శాసనములవలన 9, 10 శతాబ్దములలోఁ గూడఁ గొన్ని గ్రంథములుండియుండునని తోఁచుచున్నది.

11 వ శతాబ్దమునందు భారతము మొదలగు నన్నయాదుల గ్రంథములు, గణితశాస్త్రము, 12వ శతాబ్దమునందు బయలు దేరిన కావ్యాలంకారచూడామణి మొదలగు గ్రంథములు చాళుక్య యుగమునందలి తెలుఁగు వాఙ్మయలేశములు.

(4) చోడులు. (క్రీ. పూర్వమునుండి (110)

తమిళదేశమునందుఁ జోడులు క్రీస్తుపూర్వమునుండి రాజ్యముఁ జేయుచుండిరి. క్రీ. శ. రెండవ శతాబ్దములోఁ దిరుచునాపల్లికడనున్న యొరయూరు రాజధానిగ వారు రాజ్యమొనర్చిరి. 10 వ శతాబ్దములోఁ దంజావూరు రాజధానిగ మార్చిరి. క్రీ. శ. 1000 ప్రాంతములవారు విజృంభించి యాంధ్రకర్ణాటక దేశముల స్వాధీన మొనర్చుకొనిరి. తూర్పు సముద్రతీరమంతయు వారి స్వాధీనమైపోయెను. చోళులు కొణిదెనయందును, నెల్లూరునందును ముఖ్యస్థానముల నేర్పఱచుగొని 1000-1300 క్రీ. శ. వఱకు వివిధ కాలములలో, వివిధ వంశములవారు పాలించినట్లు కన్పట్టుచున్నది. గొణిదెన చోడుల శాసనములలో నసేకము లాంధ్రపద్యసంకలితములు కాన్పించుచున్నవి. కావున వీరాంధ్రకవులఁ బోషించియుండవలెను. కాని కొణిదెనచోడుల కాలమున బయలుదేరిన వాఙ్మయమేమియుఁ గానవచ్చుటలేదు. నన్నెచోడుని కుమార సంభవము, బద్దెభూపాలుని నీతిసారముక్తావళియు నీకాలమునందు బయలుదేరిన గ్రంథము లేయని చెప్పవచ్చును. ఇఁక

నెల్లూరు చోడులగు మనుమసిద్ధి నృపాలుని కాలమునందే 'యాంధ్రావళిమోదమున్ బొరయ' తిక్కనమహాకవి జన్మించెను. భారతరామాయణాదుల రచియించెను. కేతన దశకుమారచరిత్రము, విజ్ఞానేశ్వరము, ఆంధ్రభాషాభూషణము, మంచన కేయూరబాహుచరిత్రము, అనంతామాత్యుడు నాతని ముత్తాత బయ్యనాదులును వ్రాసిన భోజరాజీయాది గ్రంథములును చోళయుగమునందలివిగ బరిగణింపవలసి యున్నది. చోళరాజులకును మంత్రులకును సంబంధమున్న వాఙ్మయ మీకాలమునందుఁ గొంచెమధికముగఁ గన్పట్టుచున్నది.

(4) కాకతీయులు. (1200-1325)

వీరోరుఁగల్లు ముఖ్యపట్టణముగ నేలిన తెలుఁగు రాజులు. వీరికాలమున నెంతయో తెలుఁగు వాఙ్మయము పుట్టియుండవలెను. కాని యత్యల్పముగానే గ్రంథములు కానవచ్చుచున్నవి. పాల్కురికి సోమన్న, రంగనాథుఁడు, భాస్కరుఁడు, మాకన, కాచవిభుఁడు, చిమ్మపూడి యమరేశ్వరుఁడు, కమలనాభామాత్యుఁడు మున్నగువా రీకాకతీయ యుగమునకుఁ జెందినవారుగఁ గన్పట్టుచున్నారు. ఈయుగమున బయలుదేరిన వాఙ్మయము కనబడుటలేదు. ఇఁక నోరుగల్లు ప్రాంతమున లభించుననియే మన మనుకొందము.

(5) విద్యానగర ప్రభువులు. (1325-1585)

ఆంధ్రరాజ్యలక్ష్మి యోరుఁగల్లు రాజ్యవినాశముతో మహమ్మదీయులకు వెఱచి దక్షిణహిందూస్థానమునకు దూర

ముగఁ బారిపోయి తుంగభద్రాతీరమున విద్యానగర రాజ్య ముగ నభివృద్ధినొందినది. ఇచ్చట బుక్కరాయని కాలమున నాచనసోమనాథుఁడును, సాళువ నరసింహరాయని కాలమునఁ బిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడును, ప్రౌఢదేవరాయని కాలమున శ్రీనాథుఁడును, జక్కన, రావిపాటి త్రిపురాంతకుఁడును, వల్ల భరాయఁడు, దగ్గుపల్లి దగ్గన్నయు, నరసింహరాయని కాల మున నందిమల్లయ్య, ఘంటసింగయ, దూబగుంటనారాయణ, మనుమంచభట్టులును, కృష్ణరాయని కాలమున నష్టదిగ్గజ ములు మొదలగు మహాకవులును జేరి యత్యద్భుత వాఙ్మ యమును వృద్ధిచేసిరి. రాజనరేంద్రుని కాలమునఁ బునరు ద్ధారణమొంది మనమసిద్ధికాలమునఁ దలయెత్తి, యాంధ్ర భారతి కృష్ణరాయని కాలమున దివ్యతేజమునఁ గ్రాలెను. ఇది యాంధ్రసరస్వతికి శుభసమయము. పల్లకులలో నూఁ గేగినది. అత్తయగు లక్ష్మి నజచేత నుంచుకొనినది.

(6) రెడ్లు (1325-1427)

ఓరుగల్లు పతనమునకుఁ బిమ్మటఁ గోశాధ్యక్షులగు హరిహర బుక్కరాయలు తుంగభద్రాతీరమున విజయనగర సామ్రాజ్యము స్థాపించినట్లు, సేనానాయకుఁడగు పోలయ రెడ్డి యద్దంకిలో రెడ్డిరాజ్యము స్థాపించి కొండవీడును బరిపాలింప నారంభించెను. ఈతనికిఁ బిమ్మట రెడ్లు వేఁగిదేశమునుగూడ జయించి రాజమహేంద్రవరము, కోరుకొండలలోఁ గూడ

రాజ్యములు స్థాపింపఁగలిగిరి. కవిత్రయములో నొక్కఁడగు నెఱ్ఱాప్రెగడ వీరి కాలమునాఁడు. ఇచ్చట వేమారెడ్డియు, విద్యానగరమున బుక్కరాయలును భారతపరాంశమగు హరి వంశమును బూర్తిచేయించిరి. శంభుదా సారణ్యపర్వమును బూర్తిచేయుటచే భారతమును బూర్తిచేయించినకీర్తి రెడ్లకుఁ దక్కినది. శ్రీనాథుఁడు రెడ్లయాస్థానకవి, విద్యాధికారియునై యుండెను. మడికి సింగనయు నీకాలమువాఁడే! రెడ్లవంశముకూడ శాఖోపశాఖలుగ విజృంభించి దేశమెల్ల యెడలఁ గ్రిమముగ వ్యాపించెను. దోమకొండ, గుడ్లూరు, నెల్లూరు మొదలగు ప్రదేశములయందు వెన్నెలకంటి సూరన్న, భైరవుఁడు మొదలగు కవులేగాక మల్లారెడ్డివంటి రాజకవులుగూడ బద్దెన, నన్నిచోడులవలెఁ గావ్యములు ప్రాయసాగిరి. ఆధునికకాలమునందుఁగూడఁ గీర్తిశేషులగు రేబా లక్ష్మీనర్సారెడ్డిగారును, కొవ్వూరి చంద్రారెడ్డిగారును గూడ జాలగ భాషాభివృద్ధికి సాయపడి పూర్వపు రెడ్డిరాజుల కీర్తిని నిలువఁబెట్టుటకుఁ బాటుపడిరి. దర్పము లేకుండ భాషా పోషణమొనరించు పరిస్తుత ప్రభువులలో శ్రీ మునగాల రాజా వారి విజ్ఞానచంద్రికాపోషణము మేరొక్కనఁదగినది.

(7) పద్మనాయకులు. (1325-1900)

ఓరుగల్లునందలి సైనికోద్యోగులగు పద్మనాయకు లోరుఁగల్లు ప్రాంతమునఁ స్థాపించిన మూఁడవరాజ్యమిది.

వీరికిఁ బ్రతాపరుద్రునికాలమున నితరులకంటె నధికగౌరవ
మును, క్షత్రియులతో సమానమైన యాదరణము నొందవినట్లు
పల్నాటివీరచరిత్రమునందున్నది. ఓరుఁగల్లు రాజవంశము
నెడల స్వామిభక్తిపరాయణులై వీరు ప్రతాపరుద్రచక్రవర్తి
సంతతివారి నా ప్రాంతములయందే కొంతకాలమువఱకు రాజ
పదవియందుంచినట్లు కానవచ్చెడిని. మఱికొంతకాలమునకు
వీరు స్వతంత్రులైరి. వీరిలో సర్వజ్ఞసింగభూపుఁడు శ్రీనా
థుని సన్మానించుటయెగాక వీరిపూర్వులనేకు లగ్రహారములు
బ్రాహ్మణుల కిచ్చినట్లు కన్పట్టుచున్నది. వీరిలోఁ బ్రాచీను
లాదరించిన గ్రంథములు కానఁబడవు. వేంకటగిరి, బొబ్బిలి,
జటప్రోలు, నూజివీడు, పిఠాపురము మొదలగు ప్రభువులు
స్వయముగఁ జంద్రికాపరిణయాదులు వ్రాసియు బాలసర
స్వతి, కొటికలపూడి వేంకటకృష్ణకవి, శ్రీనాథుని రామకవి,
కుమార ధూర్జటి, కూచిమంచి తిమ్మకవి, గోపినాథము
వేంకటకవి మున్నగు పలువురు కవులచే గ్రంథములు వ్రాయిం
చియు నాదరించిరి. పద్మనాయకులు వ్రాయించినవేమి
వ్రాసినవేమి రమారమి నూఱుగ్రంథములకంటె నధికమగు
ప్రాచీనగ్రంథములఁ జూపవచ్చును. ఇప్పటికే రాజ్యము
లన్నియు భిన్నభిన్నములై చిన్న జమీందారీలుగ మారిపో
యినవి. ఆంధ్రదేశమునందలి జమీందారులలోఁ బద్మ
నాయకు లధికసంఖ్యాకులున్నారు. ప్రస్తుతము పద్మనాయక
ప్రభువులలో నెర్నగూడెము జమీందారులగు శ్రీ శ్రీ చెలి

కాని లచ్చాచినావుగారును, శ్రీ పిఠాపురము రాజావారును భాషకనేకవిధముల సహాయపడి తమ పూర్వులకీర్తిని నిలుపు కొనఁ బాటుపడుచున్నారు. రాఁబడినిబట్టి చూచిన శ్రీ లచ్చారావుగారి భాషాపోషణమును, ఎక్కువ రాఁబడివచ్చు తక్కిన జమీందారులతోఁ బోల్చినప్పుడు శ్రీ పిఠాపురము రాజావారి విద్యాప్రీతియు నగ్రగణ్యములైయున్నవి. కీర్తి శేషులైన శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారి గ్రంథపోషణ మును బండిత సన్మానములునుగూడ నిచ్చటఁ బేర్కొనఁదగి యున్నవి.

క్షత్రియులు.

ఆంధ్రక్షత్రియుల కాదిపీఠము పూసపాటియాస్థాన మనుట యత్తిశయోక్తి కానేరదు. పెద్దాపురము, విజయనగ రము, మొగలుతుట్లు, మొదలగు ప్రదేశములయందలి రాజులు భాషకనేకవిధముల 17, 18 వ శతాబ్దములలో సాయపడిరి. ఏనుఁగువారు పెద్దాపురమున, అడిదమువారు విజయనగర మున, దేవగుప్తాపువారు మొగలుతుట్లునందును బ్రసిద్ధకవి వంశములుగ విరాజిల్లిరి. పూసపాటిరాజు లనేక తెలుఁగు గ్రంథములు గ్రాసియు, వ్రాయించియుఁ గృతకృత్యులైరి. ఇచ్చట బయలుదేరిన ప్రాచీనగ్రంథములలోఁ గృష్ణవిజ యము, ఉషాభ్యుదయము, విష్ణుభక్తిసుధాకరము, హరిహరా లక్షణము ననునవి రాజులే స్వయముగ వ్రాసినవి. అచ్చ తెలుఁగురామాయణము, వేంకటమంత్రి శతకములు,

సీమంతినీకళ్యాణము, సూరకవి గ్రంథములు నీకాలమునందలి యిచ్చటి ముఖ్యమైన గ్రంథములని చెప్పవచ్చును. విజయ నగరాస్థానము మనకు స్వతంత్రసంస్థానములవంటి పెద్దయా స్థానము. ఇచ్చట రాజులు కవిపండిత పోషకులు, విద్యాభి మానులు, వైదికబ్రాహ్మణ భక్తికలవానుగ నుండెడువారు.

వీరిలోఁ గడపటివారు మహారాజాధిరాజనఁదగు శ్రీ శ్రీ ఆనందగజపతిమహారాజుగారు. వీరిపేరు వినినప్పుడు, వీరి మూర్తినిఁ బటమునఁ దిలకించినప్పుడును 19 వ శతాబ్ది మునందు మిగిలియుండిన క్షాత్రచిహ్నములు జ్ఞప్తికివచ్చి యాంధ్రదేశమునఁ గన్నీరు విడువనివారుండరు. ఆంధ్రుల దురదృష్టవశమున వీరు యౌవనదశయందే స్వర్గస్థులైరని చెప్పవచ్చును. ఈ మహారాజే జీవించియుండినచోఁ గడచిన పదిసంవత్సరముల యాంధ్రదేశచరిత్రము నన్యథా యుండి యుండెడిది. స్వదేశ సంస్థానము, కవిపండితశరణాలయము నగు నాంధ్రుల యాస్థానరాజమనఁదగు విజయనగరమునందు భావికాలమున సింహాసనాసీనుఁడగు రాజసింహుని కొఱకాం ధ్రదేశము కనుపెట్టుకొనియున్నదని చెప్పవచ్చును. ఆనందగజపతివారి యాత్మానందముగ ముందు రాజులైన నాంధ్రదేశమును, భాషను, మఱువరని మన మాసలనొందు చున్నాము.

కీర్తిశేషులైన శ్రీతునిరాజావారి గొప్పతనమును, దేశ భాషాభిమానమును లోక మింతవఱకు గుర్తింపలేదనుట

విచారకము. వీరనేకవిధములఁ బండితుల నాదరించి యనేక గ్రంథములు ముద్రించియున్నారు. అందు గోపాలరాయకవి ప్రణీతమగు ధనుశ్శాస్త్రముద్రణ మిచ్చటఁ బేర్కొనఁదగినది.

ఇఁకను దాట్లవారును, జంపెనవారు, పెనుమెచ్చవారు, మంథెనవారు, మందపాటివారు, దంతులూరివారును గృతు లందిన విజయనందన విలాసము, సర్వవరక్షేత్రమాహాత్మ్యము, పోతనామాత్యుని మునిమనుమలు నాశ్రసిన విష్ణుభజనానం దము, జగన్నాథక్షేత్రమాహాత్మ్యము, సంభవకాండము, ధనుంజయవిజయము నను పెక్కు కావ్యముల నాంధ్రభక్తి యులు కవులఁబోషించి వ్రాయించియున్నారు. ఆంధ్రభక్తియు లకు దేశచరిత్రమున స్థానము మఱుఁగుపడిపోయినను, వాఙ్మ యచరిత్రమున వీరి కమూల్యస్థానమున్నదని తెలియుచున్నది.

(8) మహారాష్ట్రులు (తంజావూరు) (క్రీ. శ. 1674-1875)

శివాజీ సవతిసోదరుఁడగు నేకోజీయను వెంకాజీ (తుకా బాయిమోతీయను తులజాంబిక పుత్రుఁడు.) 1674 లోఁ దంజా వూరును బాలించుచున్న నాయక రాజప్రతినిధిని జయించి తంజావూరు స్వాధీన మొనర్చుకొనెను. అప్పటినుండి క్రీ.శ. 1857 లో నాంగ్లేయులు దీనిని సంపూర్ణముగ నాక్రమించు కొనువఱకు నిది మహారాష్ట్ర ప్రభువుల పరిపాలనమున నుం డెను. ఏకోజీ మొట్టమొదట బెంగుళూరినుండి మైసూరి సైన్య ముతోఁ బాండ్యరాజునకు సహాయ మొనరించి చోళరాజ్య

ములోఁ గొంతభాగమునకుఁ బరిపాలకుఁ డయ్యెను. ఈతని మనుమఁడగు జయసింహవల్లభుఁడు నెల్లూరి శివరామ కవిచేఁ గామకళానిధిఁ గృతినందెను. కొందఱు మహారాష్ట్రవాసులు తెలుఁగుభాష మాధుర్యమునకు వశులమై తెలుఁగులోఁ గావ్యములు ప్రాసితి మని చెప్పుకొనినారు.

అనేకరాజులు తాము రాజ్యస్థాపన మొనర్చిరి కాని వారితరమునఁగాక తరువాతితరమునుండి మాత్రమే నాజ్మయ పోషణ మారంభమగుట కన్పట్టుచున్నది. హరిహరరాయలు విద్యానగరము నిర్మించెను. ఆతని తమ్ముఁడు బుక్కరాయలు నాచన సోమన్నను బోషించెను. అద్దంకిలోఁబ్రోలయ రాజ్యము స్థాపించెను, ఆతనికిఁ బిమ్మట వేమయ శంభుదాసునిఁ బోషించెను. ఏకోజీ తంజావూరు రాజ్యమును స్థాపించెను. ఆతని మనుమఁడు కామకళానిధినిఁ గృతినందెను. ఇందువలనఁ జెట్టు పెట్టి పెంచువాఁ డొకఁడు, దానిఫలము ననుభవించువాఁడు మఱియొకఁడు ననుసామెత జ్ఞప్తికి వచ్చుచున్నది. రాజ్యస్థాపకులు క్రొత్తదేశమున రాజ్యము నిర్మించుటచే నిరుగు పొరుగువారితో స్నేహము సంపాదించి, శత్రువులపీచ మణఁచి, కోటలు గట్టి, రాజ్యమునకుఁ బునాదులు వేయుచు రాజ్యస్థాపనమునందే కాలము గడపవలసినవారైరి. వారికిఁ బిమ్మట రాజ్యమునకు వచ్చిన సోదరులో, కొడుకులో, మనుమలో సుఖమును శాంతి ననుభవించుచు విలాసమునకు, సప్త

సంతానములఁ బడయుటకుఁ గవులఁ బోషించువారు. దీనినిఁ బట్టి మనకు వాఙ్మయ మభివృద్ధిగఁ గన్పట్టుదినములు శాంతి ప్రదములని తీర్మానించుకొనవచ్చునని తోఁచుచున్నది. ఐనను గనపడని గ్రంథజాలమును, నిటీవల నాశనమైపోయిన గ్రంథ జాలమును గొంతవఱకు మన యీ సిద్ధాంతమున కడ్డమువచ్చు మాట సత్యము.

(9) మధుర నాయకులు. 1560-1736.

ఈ వంశములో నుదయించిన రఘునాథభూపాలుఁడు విజయనగరాస్థమయమునకుఁ బిమ్మట నాంధ్రభాషను పోషించి మహాయశస్సును సంపాదించెను. ఈతఁడు స్వయముగ రామాయణము, వాల్మీకిచరిత్రము, నలచరిత్రము (ద్విపద), పారిజాతాపహరణము, జానకీపరిణయము, అచ్యుతాభ్యుదయము, సావిత్రీచరిత్రము, మొదలగు గ్రంథము లనేకములు గ్రాయుటయే గాక యితఁడనేక గ్రంథములఁ గృతినంది కవులఁ బోషించెను. ఈతఁడు వ్రాసినవేమి, వ్రాయించినవేమి రమారమి నూఱు గ్రంథము లుండునని వాడుక. ఈతని యాస్థాన కవియగు చేమకూర వేంకటకవి విజయవిలాసము తెలుఁగు వాఙ్మయమున కలంకారము వంటిది. ఈ రఘునాథుని పుత్రుఁడు విజయరాఘవభూపాలుఁడు రఘునాథాభ్యుదయాది గ్రంథములను వ్రాయుటయే గాక క్షాళయకవి వంటి మంచి కవులఁ బోషించెను.

క్రీ.శ.1559 లో విజయనగర సైన్యాధిపతులగు నాయఁకులు విజయనగర రాజులకు సామంతులుగ నుండుట కంగీకరించి ప్రాచీన పాండ్యరాజధాని యగు మధురలో స్వతంత్రులైరి. వీ రాంధ్రులు. వీరికాలమునం దనేక పురాణములు వచనకావ్యములుగ వ్రాయించి కవుల ననేకులఁ బోషించి కీర్తిఁగనిరి. మధుర జయించినప్పుడు రాజప్రతినిధులుగనుండిరి. కాని 1559 లో విజయనగరకల్లోలములలో వీరు స్వతంత్రులైరి. కృష్ణరాయనిచే మొట్టమొదట రాజప్రతినిధిగా నియమితుఁడైనది నాగమనాయఁకుడు. తరువాత నాగమనాయఁకుని పుత్రుఁడు విశ్వనాథనాయఁకుఁడు ప్రభుఁడయ్యెను. ఈతఁ డాంధ్రులఁ బెక్కండ్ర దక్షిణదేశమునందలి తనరాజధానికి రప్పించెను. కాని విజయరంగచొక్కనాథునికిఁ బూర్వమాంధ్రభాషలోఁ గావ్యములు వీరియాదరణ నొంది జన్మించినట్లు నిదర్శనములు లేవు. (1712 క్రీ. శ.) కాని విజయరంగచొక్కనాథుని కాలమునఁ దంజావూరు రఘునాథభూపాలుని యాస్థానములో వారికంటె నెక్కుడు కవులున్నట్లు తోఁచుచున్నది. ఈతనికాలమునందు సముఖ వేంకటకృష్ణప్పనాయఁకుని యహల్యాసంక్రందనము, జైమినిభారతము, రాధికాస్వాంతనమును, కుందుర్తి వేంకటాచలకవి మిత్రవిందాపరిణయమును, కార్తికమాహాత్మ్యమును, వెలిదండ్ల అళగిరికవి సుదంతాపరిణయమును, శేషము వేంకటపతి తారాశశాంకవిజయమును, పెద్దపూడి యెల్లయ్య యువజన

హృదయకంజనమును, శ్యామరాయకవి శ్రీరామాయణ వచనమును, తుపాకుల అనంతరాజు విష్ణుపురాణాది వచనములను, శ్రీపతి రామభద్రకవి హాలాస్యమాహాత్మ్యవచనమును వ్రాసిరని శ్రీహరి సేతురామయ్యగారు వ్రాసియున్నారు.* రాజు స్వయముగ శ్రీరంగమాహాత్మ్యవచనమును వ్రాసెను. ఈ కాలమునాటి వాఙ్మయము వచనరూపము నొందుట విశేషము. విశేషముగ శృంగార, మత సంబంధములగు గ్రంథములు కానవచ్చుచున్నవి.

ఈతనికిం బిమ్మట నవసాలపురవరాధిపుండగు రాయ రఘునాథుని కాలమున(1767) సీసయకవి షణ్ముఖసహస్రమును, భాస్కర వేంకటాచలకవి సేతుమాహాత్మ్యమును, అనంతార్యుఁడు గాథేయోపాఖ్యానమును వ్రాసి సేలము కృష్ణమనాయన కంకితమొనర్చిరి. విశ్వేశ్వరయజ్వ కృష్ణవిలాసము మున్నగునవి వ్రాసి చిన్నచిన్న జమీందారులకును గ్రంథుల నిచ్చెను.

17, 18, 19 శతాబ్దములలో దక్షిణదేశమున ననేక గ్రంథములు బయలుదేరినవి. కస్తూరి రంగకవి, గణపవరపు వేంకటకవివంటి లాక్షణికులేగాక సవరము చిననారాయణ నాయకుఁడు, రేవూరి యనంతయజ్వ, కవిచౌడప్ప, మల్లి

* పరిషత్పత్రిక. సం 7. సం 2.

అనంత భూపాలుఁడు మొదలగు ప్రసిద్ధకవులుకూడ నీకాలము నందే దక్షిణదేశమున వర్థిల్లిరి.

ప్రౌఢదేవరాయల ఆస్థానకవి ద్విభాషియు, కేవల ద్రావిడదేశస్థుఁడును, తమిళభాషాప్రియుఁడు నగు నానంద రంగపిళ్ళై వంటివారును, మహారాష్ట్రులు మొదలగు నన్య జాతులవారును మనయాంధ్ర గ్రంథములకుఁ గృతిపతు లగుట వలననే మనభాష యుత్కృష్టస్థితియు, మాధుర్యమును, వెల్లడియగుచున్నది.

(10) గద్వాల ప్రభువులు

వీరుకూడఁ బండిత సన్మానమునందును, కవిపోషణము నందు నుతికెక్కియున్నారు. వీరు వాఙ్మయ ప్రియులైన ట్లిచ్చట దొరికిన ప్రాచీనగ్రంథములే ప్రబలనిదర్శనములు.

(11) కాళహస్తి, కార్వేటినగర ప్రభువులు.

చెదలువాడ మల్లయకవి విప్రనారాయణచరిత్ర మును, భూర్జటి వంశమువారి కొన్నిగ్రంథములును, ఋగ్వేద కవి వేంకటాచలకవి చంపూరామాయణమును, శిష్టు సర్వ శాస్త్రి జ్ఞానప్రసూనాంబశతకము మొదలగు గ్రంథము లీ ప్రభువుల కాలమునఁ గన్పట్టుచున్నవి. తెలుఁగు వాఙ్మయ మీయాస్థానములయందును గౌరవ మధికముగ నందినది.

(12) తొండమానురాజులు.

వీరే పుదుకోట యాస్థానాధిపతులు. వీరనేకాంధ్ర కవులఁ బోషించియుండిరి. రాయరఘునాథ తొండమాను పభువు స్వయముగఁ బార్వతీపరిణయమును వ్రాయుటయే గాక యా కాలమున బయలుదేరిన నుమురుపాటి వేంగనా ర్యుని యూంఛ్రిభాషార్ణవమునకు, మల్లపురాణమునకుఁ బోష కుఁడయ్యెను. కవిశేషయ, సాంబకవి మొదలగు నుమురుపాటి కవుల కృతులకు నీరాజులే పోషకులు.

(13) మైసూరు ప్రభువులు.

ఈరాజుల దళవాయిలుగానున్న కళువె వీరరాజు నీతని పుత్రుఁడగు నంజరాజును బెక్కు తెలుఁగు వచనకా వ్యము లొనర్చియుండిరి. చామరాజపుత్రుఁడగు కృష్ణభూపతి కాలమునన్న చంద్రకవి తెలుఁగులో కృష్ణరాజీయము, కన్యాకుమారి, కీర్తికాంతాస్వయంవరము, పద్మావతీదండ కము నీరాజుల యాదరణమునఁనే వ్రాసియుండెను. ఇంక ననేక కావ్యములు చిక్కరాయవిలాసము మొదలగునవి కనఁబడుచున్నవి.

(14) ప్రభువులు — శృంగారము.

ఇట్లే దేశమెల్లయెడల సామాన్యధనవంతులుసూడ 17, 18, 19, శతాబ్దములలో ననేకాంధ్ర గ్రంథములు బయలు

దేశమునకుఁ గారకులై కీర్తిఁగనిరి. మన ధనవంతులు కృతినం దుట సప్తసంతానములలోఁ బ్రధానకార్యముగ నెంచుటచే మన కావ్యజాల మభివృద్ధినొందుటకుఁ గారణమైనది. కాని కొందఱు కవులుకానివారి కావ్యముల నాదరించుటచే గుణ హీనములైన గ్రంథములుకూడ బయలుదేరినవి. ప్రభువులు కవిపోషకులై నిర్ధనులగు కవులఁ బోషించుటచే వారు వ్రా సిన రాజుల వంశావళులు, బిరుదులును గల కృత్యాదుల వలన ననేక చరిత్రాంశములు మనకుఁ దెలియుట సంఘటిల్లి నది. భోగపరాయణులగు ధనాఢ్యులు కావ్యపోషకులగుటచే శృంగారరసమే ప్రధానముగ నున్న కావ్యజాల మభివృద్ధి నొందుటకుఁ గారణమైనదని కొందఱందురు. ఇది కేవలము ప్రభువుల భోగపరాయణత్వమునఁ గాక ప్రజల రుచిభేద ములఁ బట్టికూడ నభివృద్ధినందెనని చెప్పవచ్చును. తక్కిన రసములు మృగపక్షిజాతులకుఁ బామరులకుఁ దెలియునో తెలియువో చెప్పఁజాలము కాని శృంగారము పిపీలికాది బ్రహ్మపర్యంతము ననుభవించురసము. ఇది యెల్లర హృద యములకు సులభముగఁ బట్టును. అందువలనఁ బ్రజ లట్టి చాటుపద్యములు, ప్రబంధములు నతి ప్రీతితోఁ జదువుచుండి యుందురు. జనసమ్మతి, కీర్తి, కావలసినకవి యట్టిగ్రంథములకే యిటీవలఁ బ్రబయత్నించినను, సంస్కృతములోఁ గవులు శృం గారము రసరాజమని దీనియందుఁ బ్రీతిఁ గనఁబఱచి యుందు రని నాయభిప్రాయము. శృంగారరసమున నన్నిరసము లిమిడి

యున్నవనియు, నలంకారము లన్నియు నుపమాలంకారములో నిమిడినట్లు, రసములన్నియు శృంగారమున లీనమైయున్న వనియు మనపూర్వీకుల మతము. అందువలన సంస్కృతకవులు దీనికిఁ బ్రాముఖ్యము నిచ్చియుందురు. అవి చదివి వాని ననుసరించిన మనకవులు ప్రథమమునఁ గొంతయౌచిత్య మును బాటించినను నిటీవల వెల్లివాతల వాసిరి. కొందఱు చెప్పినట్లు ధనాఢ్యుల సంపర్కమును దీనికిఁగారణము కావ చ్చును. కాని యవి యనాదరణపాత్రములని మాత్రము మన మనేక కారణములచేఁ జెప్పఁదగదు.

(15) వాఙ్మయరంగము.

ముద్రణయంత్రములు వచ్చినపిమ్మట కవులుపొందు రాజాదరణమునకుఁ బ్రజాదరణము, ప్రజాపోషణమును సాయపడినవి. పూర్వము తాళపత్రగ్రంథములు ప్రకాసినకవికి రాజపోషణముండిన నుండవలెను. లేదా యతఁడు పస్తుపడి యుండవలెను. ప్రజాదరణమునకుఁ గేవలగ్రంథరచన మిప్ప టివలెఁ బ్రాతముక్తా వీలులేకుండెను. ఇప్పుడు ప్రజాస్వామిక మభివృద్ధి నొందుచున్నది. ప్రజలే పరిభువులగుచున్నారు. అట్లే ప్రజాదరణము పరిపోషణమును గవులకుఁ బ్రమ ముగా హెచ్చుచున్నవి. కాని తెలుఁగుగ్రంథములు కేవల పరిపాదరణముపై వర్ధిల్లుస్థితి రాలేదనియే చెప్పవచ్చును.

11 వ శతాబ్దమున రాజమహేంద్రవరము.

13 వ శతాబ్దమున నెల్లూరు, ఓరుఁగల్లు.

14 వ శతాబ్దమున విద్యానగరము, అద్దంకి, రాజమహేంద్రవరము.

15, 16, 17, 18 శతాబ్దములలో మైసూరు, మధుర, పుదుక్కోట, తంజావూరు, కాళహస్తి, కాంచీనగరము, దోమకొండ, గద్వాల యాస్థానములును, వాఙ్మయరంగము లుగ నుండెను.

ప్రస్తుత వాఙ్మయరంగములు.

19 వ శతాబ్దమునుండి రాజమహేంద్రవరము, విజయ నగరము, విశాఖపురి, ఏలూరు, కాకినాడ, నెల్లూరు, గుంటూరు, చెన్నపురినగరములును, వాఙ్మయరంగములుగ, సరస్వతీనికేతనములుగ విరాజిల్లుచున్నవి.

ఇప్పుడు ప్రతిమండల ముఖ్యస్థానమును ప్రజాదరణమున సరస్వతీనికేతనముగా వర్ధిల్లుచున్నదనియే చెప్పవచ్చును. కాని రాజమహేంద్రవరము 11 వ శతాబ్దము మొదలు నేటివఱకు సరస్వతీనిలయమై, వాఙ్మయరంగమై, యత్కౌన్నత్యము నందుచున్నదనిన నెవ్వరును నిరాకరింప లేరు.

శ్రీ మాడుగుల కృష్ణభూపతి, శ్రీ ఆనందగజపతి మొదలగు మహాప్రభువుల మార్గమునఁ బ్రస్తుతము పీఠికాపురాధీ

శ్వరులు విద్యాగౌరవమును నిలుపఁ బండితపరీక్షలుంచి ప్రోయత్నించుచున్నారు. శ్రీ శ్రీ లత్కానావుగారు స్థాపించిన మహోమండలివలనఁగూడ నాంధ్రదేశమున నతి ప్రాచీన నగరమగు పిఠాపురముకూడ నేఁడు విద్యారంగమునఁ దరణమున విలసిల్లుచున్నదని చెప్పవచ్చును. చిరకాలము నుండి యుర్లాము జమీందారులు వేదవిద్యను బోషించుచున్నారు. *లక్షలకొలది రాబడివచ్చు మహారాజులున్నను, మన యాంధ్రదేశమునకు స్వతంత్ర స్వదేశసంస్థానము లేకపోవుటచే మైసూరువారి యాదరణమునఁ బ్రబలుచున్న కర్ణాటకులకంచెను గొన్నివిషయములలో మనము వెనుకబడి యున్నాము. స్వదేశసంస్థానములేని మనము సిళ్ళలేని చెఱువులోని చేఁపలవలె బయటపడిపోయి యున్నాము. అనేక గ్రంథమాలికలు, గ్రంథాలయములు, పత్రికలు, ముద్రణయంత్రములు, పుస్తక విక్రయశాలలును స్థాపించి యేబదమువది సంవత్సరములనుండి తెలుఁగుభాషకుఁ బలువురు సాయపడుచున్నారు. వారి వివరములు వర్ణించుటకిది తావుకాదు. ఇది యాధునిక వాఙ్మయమునఁ జేసెను.

---

* ఉర్లాము, పిఠాపురములయందు విద్వత్పరీక్షలుచేసి వేదశాస్త్రములఁ బోషించు సంస్కృతపండితుల సన్మానించుచున్నారు. కాని మనదేశమునం దిప్పుడు దేశభాషలకుఁ బ్రాముఖ్యమునిచ్చి తెలుఁగుపండితుల సన్మానించు ప్రభువులు కనఁబడరు. తుదకు మనదేశములోఁ దెలుఁగువిద్యాపరీక్షా కళాశాలయైనలేదు. వివాహములలోఁ దెలుఁగుపండితుల కించుక సన్మానము శ్రీ రాజా భుజంగరావుగారొనర్చుచున్నారు.

ఆ ఱ వ ప్రకరణము.

కాలమహిమ — వాఙ్మయాభివృద్ధి.

I

అజ్ఞాతయుగమునందలి కావ్యము లెట్టివో చెప్పలేము. ఉన్నవని చెప్పుకావ్యములు, లాక్షణికగ్రంథములు. ఈయుగమునందు భాషాసంప్రదాయము లనేకబుద్ధిమంతులు పరికించుచుండిరని తోఁచుచున్నది.

II

పురాణయుగములో ననన్నయకాల మనఁగా 11 వ శతాబ్దమునాఁటికిఁ గావ్యరచనము మతవ్యాప్తి కొనరించిరి. నీతులు, ధర్మములు, శాస్త్రములు వీని యుత్కృష్టత పాటించుటకు, అర్థధర్మశాస్త్రములు, ఆర్యనాఙ్మయమును వ్యాప్తి నొందించుట కీనాఁటిగ్రంథములు వ్రాసిరనవచ్చును. అప్పటి కవులు శాపానుగ్రహసమర్థులు, మంత్రశాస్త్రవేత్తలు నని వేములనాడ భీమకవి, భాస్కరకవుల జీవితములును, లక్షణగ్రంథములును దెల్పుచున్నవి.

III

రాజరాజువంటిరాజు లనేకు లదివఱకు భూమినేలినను వారిపేరులైన వినఁబడుటలేదు. సంస్కృతభాషలో భోజుఁడు,

తెలుఁగులో రాజరాజు నెక్కఁకుకీర్తి సంపాదించిరి. వాల్మీకి రామాయణమువలననే రాముఁ డాశేతుహిమాచలపర్యంత మందఱకు దైవమయ్యెను. కావున రాజు కవుల నాదరించుట, కావ్యముల వాయించుట, వాయుట కీర్తికరము నిహపర సాధనము నని యెల్లరాజులును దలంచిరి. 12వ శతాబ్దిములో ననన్నచోడుఁడు బద్దెన్నెలవంటి రాజకవు లుండుట కిదియే కారణమని చెప్పవచ్చును. ఇప్పటికిని వాఙ్మయము నీతిభక్తి ప్రతిపాదకముగ నున్నది. ఇఁక దిక్కనన్నాఁటినుండి కవులు సాధారణులు వాయలేదు. భవ్యభారతియగు బయ్యన్న, గుంటూరుదండనాథుఁడగు భాస్కరుఁడు, మంతి్రయై నతిక్కన్న, కమలనాభామాత్య చూడామణి, యిట్టివారు 12, 13వ శతాబ్దిప్రాంతముల కవులు. వీరు సాధారణకవులు కారు. అనఁగాఁ గేవల కవులుకారు. ఆకాలమునం దసాధారణ మేధావంతులని, విద్యాధికులని, దేశరక్షకులని పేరుగాంచిన మహోత్కృలే కవులైరి. బ్రాహ్మణుఁడు బ్రాహ్మణత్వముచేఁ గవి కాలేదు. రాజు రాజత్వముచే వాయలేదు. బ్రాహ్మణులు మంత్రులు – వీరు కార్యతంత్రజ్ఞులు – లోకజ్ఞులు. సింహాసనముల బంతులాడించినవారు. స్వయముగ యుద్ధము చేయఁగలయోధులు. జ్యానాదముచే నశ్వానోహణ మొనర్చి కదనరంగమున కుఱుకుటకు సిద్ధము – జపహోమతత్పరులై యుపదేశముద్రిఁదాల్చి భారతార్థములఁ జక్రవర్తులకుఁజెప్పి, యద్వైతమతసిద్ధాంతములచే జైనులనోడించి జయపత్రిక

లందుటకు సిద్ధము. నన్నయవలె గేవల బ్రాహ్మణులు కారు. రాజరాజువలె గేవల క్షత్రియులుకారు. ఆధునిక యుగమునందలి ద్రోణాచార్యులు – పరశురాములు – అశ్వత్థామలు – బయలుదేరిరి. "ఇదంబ్రాహ్మ్య మిదంక్షాత్రమ్" అనఁగలిగిరి. వీరేకావ్యములు వ్రాసిరి. ఈకాలము "ఎలిజబెత్తు" పరిపాలనాకాలమునందలి కావ్యజాలము పుట్టిన కొన్ని పరిస్థితులకు సరిపోవుచున్నది[1]. ఇప్పుడు మంత్రిశాస్త్రములకంటె బాహుమనోబలము లధికములు.

మనుమసిద్ధి రాజ్యముపోవ గణపతిదేవచక్రవర్తికి భారత్యములఁజెప్పి, కార్యసాధనము చేసికొనుటకు రాజ్యముల నేర్పఱచుటకు, రాజులఁ బునరుద్ధరించుటకు, కాకతిప్రభువుల ప్రతినిధులగుటకు, కార్యభారము వహించుటకు నిప్పటికవులు సమర్థులు.[2] ఈ వీరిప్రజ్ఞ వీరి కావ్యములఁ బ్రదర్శితము.

---

1. But whether an author was a courtier or a Londoner living by his wits, writing was never the main business of his life: all the writers of the time were in one way or another men of action and affairs"

31 p. Mair's Modern English Literature (H.U.H.)

2. మll కృతులారెండవి రామభారతకథల్, కృత్యంబొ వేదోదిత
కీర్తిసంప్రీణిత సత్ప్రభుక్ష్మాలము మంత్రంబున్న సంగ్రామ ని
ర్జితరాజన్నిజరాజవైభవ పునర్నిర్మాణ కర్మక్షమం
బతిలోకంబులహో మహామహుండు తిక్కామాత్యచారిత్రముల్.
(ఉగాది. నల. 1914) వ. సు. రాయకవి.

తిక్కన యుద్ధవర్ణనములఁ జదివినవాఁ డి క్క న్న ను యోధుఁ డనితీరుదురు. రాజనీతి, యుద్ధాలాపములు, ప్రత్యు త్తరములు, యుద్ధరంగప్రదర్శనము, కృష్ణరాయభారము నివిచూచినవా రాకాలమునందుఁ గవులు కేవలకవులుకారు. పొసఁగఁబల్క్ కార్యసాధన మొనర్పఁగల ధీమంతులు. దేశ రాజకీయవిషయ చలనమునకును వాఙ్మయసంచలనమునకును సంబంధమున్నదని ప్రసిద్ధవిమర్శకు లభిప్రాయపడియున్నారు.[1] అనఁగాఁ దీవ్రరాజకీయాభివృద్ధితో దివ్యమైన వాఙ్మయసృష్టి యారంభమగునని తాత్పర్యము.

IV

[2]14 వ శతాబ్దమునను, 15 వ శతాబ్దారంభమున

---

1. క. రామలింగారెడ్డిగారి 'కవిత్వతత్త్వవిచారము' 19 వ పుట చూడుఁడు.
2. సీ॥ రాజరాజేంద్రసామ్రాజ్య భోగములందు
నన్నయభట్టు పాల్గొన్నవాఁడు
మనుమసిద్ధీశ క్ష్మాచక్రమరుదారఁ
దిక్క్ న్న తనచేతఁ ద్రిప్పినాఁడు
వీరభద్రారెడ్డి విరివియౌ విభవంబు
శ్రీనాథుఁడెంతో భుజించినాఁడు
రాయలయొద్ద గారవమొంది పెద్దన్న
యొక్క్ యందలము నూరేగినాఁడు
వెఱఁగుపడనేల వారి కవిత్వమునకు?
బ్రదుకుపై యాసకూడను బాడుసేయు
ఘోరదారిద్ర్యదుఃఖంబు గుమ్మచకట
యేగతినిబల్క్ పోతన్న భాగవతము.
వ.సు. రాయకవి. ఉగాది. ఆనంద. (1916)

నొక్కవిశేషము కన్పట్టుచున్నది. ఇది కృష్ణదేవరాయని కాలము. ఆతనికిఁ బూర్వ మిరువది ముప్పదిసంవత్సరముల నుండి యనఁగా క్రీ. శ. 1480 మొదలు తల్లికోటయుద్ధము జరుగునఁగా క్రీ. శ. 1550 వఱకును విజయనగరము మహోత్కృష్టదశ నందెను. ఈ కాలమునందుఁ గవిగౌరవము రాజు కంటె నధికమైనదని చెప్పవచ్చును. రాజులయెడఁ గోపము చేతనేమి, భక్తిజ్ఞాన వైరాగ్యములచేతనేమి యీకాలమునం దాత్మస్వాతంత్ర్యము గల కవు లుదయించిరి. ఈ కవుల జన్మమే యాంధ్రవాణి పరమోత్కృష్టదశను సూచించు చున్నది. ఇప్పటికవులే రాజులఁ దృణీకరింపఁగలిగిరి. శ్రీనాథునివంటి రాజాశ్రితులకుఁగూడఁ బలుకుబడి యధికముగ నుండెను. రాజు కవిగౌరవము నీయుగమున స్వధర్మముగ నెంచి కవుల గౌరవించెను. గండపెండేరముల దొడిగెను. కనకాభిషేకము లొనరించెను. కవులు గూరుచుండిన పల్లకుల స్వహస్తములతో నెత్తెను. ఈ కాలమునందే ప్రభువులు దుర్మార్గులని, ధనమదాంధులని దుర్భాందోళి క్రాంతరచయులని, రాజద్వారము నరకద్వారమువంటిదని, రాజసేవ నరకప్రాయ మని, తృణీకారమునొందిరి. ఆహా! కవితారాజ్యలక్ష్మి! పోతనామాత్యుఁడు, ధూర్జటి, సంకుసాల నృసింహకవియు నను త్రిమూర్తుల – నీ కాలమునందలి ప్రభుభయంకరమూర్తు లఁ – దలంచినచో నోడలు జలదరింపను. పోతన్న "ఏల యేడ్చెదే? మదంబా! నినుఁ గర్ణాటకిరాటకీచకుల కమ్మ"నని

తిక్కరణశుద్ధిగఁ జేసిన వాగ్దానమునందును నృసింహకవి 'ప్రభు
దురాత్మ్మల నెవ్వాఁడు పరిస్తుతించు''నని వచించిన యాగ్రహ
జనిత నై రాగ్యమునందును, "చాలుచాలు భోగములు– శరీర
ములు కాయలుగాసెను – కందమూల నదీజలంబు లుండఁ
గడుపుకక్కు–టితి కీకపులేల పాల్పడవలె''నని యుద్బోధించు
ధూర్జటి యనుభవజనితసుబోధనములందును నీవు ప్రత్యక్షమై
యాంధ్రుల నాంధ్రకపుల – నాత్మగౌరవముగల స్వాతంత్ర్య
ప్రియులుగఁ జూటుచున్నావుకదా!* భక్తుఁడగు పోతన్న
జీవితమును దలంచి ధైర్యముచేఁ గలముఁ ద్రిప్పుము బ్రితుకఁ
గలుగు-మన్న కవులెందఱున్నారో?

V

తిక్కననాఁటిస్థితి 14, 15, 16 వ శతాబ్దముల చివర
వఱకు నున్నట్లు నిదర్శనములఁ జూపవచ్చును. మంత్రులు
నుద్యోగులు కవులైనఁ గావలెను – కవిపోషకులై కృతిపతు
లైనఁ గావలెను.

రాజులతో సమముగ రాజసమును బ్రికటించిన మం
త్రుల యుగమిది. ఈ మంత్రులు వ్రాసిన కావ్యజాలము కొంత
వఱకు స్వతంత్రనాకస్మంపూరితము – శుద్ధతేజస్సమన్వితము

---

* మ. ఉదధిప్రాయ నియోగిగోత్రఖనిగర్భోద్భూత సద్రిత్నముల్
గధ, యాంధ్రావనిఁ దిక్కనాది సుకృతుల్, తత్కాధ్యగణ్యుండు కో
విముఁడౌపోతన; చాలవెన్నతనిఁ వేనోళ్లులఁ, భారతీ
వదనాబ్రపుష్పతినోదనత్కుమఘృణావాసుం డతం డల్వుఁడే.
(వసురాయుఁడు)

ననుట కభ్యంతరములేదు. దండనాథులగు పెద్దన్న, నాదిండ్ల గోపన్న లేగాక తిమ్మరుసు, ముక్కు-తిమ్మన్నలు చతుష్షష్టికళా భిజ్ఞులని చెప్పవచ్చును. ఇప్పటికవులును దొరుకులే! కాని తిక్కనసాటికిఁ గల సామర్థ్యము తగ్గినది. ఇప్పటివీరు భోగదే వేందుర్రైపోయినారు. కష్టములు లేకపోలేదు. కార్యసాధ నము బుద్ధిబలముచేఁ జేసికొనిరి. తిక్కన యదివఱకు కేమిచేసి నను భారతము దీక్షఁజోఁ వార్రిసెను. ఆతని క్షాత్రమెంత మెచ్చఁదగినదో బుద్ధిబల మంత నిశితమైనది. మాయమర్మ ములు లేవు. తిమ్మరుసునాఁటికి బార్రిహ్మణ ధర్మముకంటె యుక్తిచేఁ గార్యసాధనము చేసికొనునే ర్పధికమైనది. రాజ్యము తంత్రమైనది. అధర్మమైనను గార్యము ప్రధానము. జయము పౌరుషముచే నొందవలసినదే! కాని యసమయమైనప్పుడు మాయ నుపయోగింపవచ్చును. చాణక్యనీతి నవలంబింప వచ్చును. క్షాత్రముకంటె మాయ హెచ్చైనది. భోగము లెక్కువైనవి. యుద్ధము లెక్కువైనవి. మహమ్మదీయుల మాయకత్తులకుఁ బ్రతిగ మాయలు పన్నవలసివచ్చినది. బల ముకంటె మాయచే నీయుగమునఁ గార్యసిద్ధిఁ బడయువారు. వీరును బవిత్రమూర్తులు, క్షాత్రవంతులు, బ్రాహ్మణధర్మ ప్రియులు, కనుఁగొలుకులరక్తిమచే రాజున్నైన నాజ్ఞాపింపఁగల వారు. తిమ్మరుసు రాయల నెట్లుతిర్చినది నిదర్శనము. కవిత్వ మన్నను గణములన్నను జంపఁగల వనుభయ మీయుగమునఁ దగ్గినది. అనగాఁ బూర్వ మున్నంత లేదు. లలితవాజ్మయము

చిన్నప్రబంధములు బయలుదేరినవి. తిక్కనసోమయాజి దీక్ష లేదు. పట్టుదల లేదు. తాత్కాలికసుఖము – భక్తి యివి యీకాలమునందలి వాఙ్మయమునఁ బ్రదర్శితము లనవచ్చును. రాజులునుఁ గవులు నుచ్చదశ కీయుగమునఁ బోయిరి. "పెరుగుట విరుగుటకొఱకే –" రాజ్యములు, వాఙ్మయము నున్నతదశనుండి క్రిందుమొగము పట్టినవి.

VI

పిమ్మటఁ గ్రిమముగాఁ గ్రిందికిఁ బడిరి. పూర్వరాజుల చరిత్రలు విని దుఃఖింపవలసిన దినములు వచ్చినవి. రామరాజీయము, కృష్ణరాయవిజయము, ప్రతాపచరిత్రమును వ్రాసికొని యాంధ్రులు 17వ శతాబ్దము వఱకుఁ బడిపోయిన యోరుగల్లు నొకసారి, విజయనగరము నింకొకసారి చూచుకొని దుఃఖింపసాగిరి. ఎప్పుడును బూర్వవైభవము నశింప దానికై దుఃఖించుటవలన మనశ్శాంతి నొందుటకో, ఉన్నస్థితికిఁ దృప్తిలేక భావ్యభివృద్ధి నొందుటకో, ప్రజలు తీవ్రముగఁ గోరునప్పుడే చరిత్రలు బయలుదేరును. చరిత్రరచన మిట్టి 16–17వ శతాబ్దములలో నందువలననే ప్రారంభమైనది. తురకల దుండగములఁ జూచుచుఁ బూర్వవైభవములఁ దలఁచుకొనినప్పుడు 17వ శతాబ్దములో రాజవంశములయందలి పురుషులు దుఃఖాక్రాంతులై యది గ్రంథస్థ మొనరింపఁజేసిరి. 16వ శతాబ్దాంతమునుండి 18 వ శతాబ్దివఱకు మనదేశమునం దక్కడక్కడ శాంతి, అక్కడక్కడఁ గష్టములు నుండెను. వాఙ్మయము

నట్లే పలుచనై 18 వ శతాబ్దమునాఁటికి నీరసమై పోయినదని చెప్పవచ్చును. ఇప్పటికవులు యాచకులు. ధనమీాయకున్నఁ దిట్టెద రనుభయము హెచ్చినది. కూచిమంచి తిమ్మకవివంటి భక్తులు, నాత్మస్వాతంత్ర్యప్రియులు, దుష్టప్రభువుల కంకుశ ములవంటివారును గొందఱు పితాపురపర్యంతమున లేకపో లేదు. జగ్గకవి, లక్ష్మణకవుల నుదాహరణముగఁ జూపనగును.

VII

తల్లికోట యుద్ధముతో దక్షిణహిందూస్థానమునందు రాజ్యలక్ష్మి మధురలో మఱుఁగుపడినది. మహమ్మదీయులు నాశనమొనర్చిన యోరుఁగల్లును, విజయనగరమును యుద్ధ రంగమునఁ బడిన యోధులవలెఁ గన్పట్టినవి. ఔరంగజేబు వచ్చి గోలకొండ, విజాపురముల వినాశ మొనర్చెను. మొగలులే మహమ్మదీయుల కోటలఁ బడఁగొట్టిరి. హిందువులు స్వాధీనము చేసికొనినను గట్టడముల నాశన మొనర్పలేదు. హిందువుల కోటలఁ బడఁగొట్టినందులకుఁ బ్రతిఫలముగ భాఙుసి సుల్తాను రాజ్యముల కోటలుగూడ శిథిలములై నిద్రించి మనకు శోకకారణములై పోయినవి. ఇప్పటివాఙ్మయ స్థితియు నిట్టిదే. దక్షిణహిందూస్థానమునందలి యీదుఃఖాం తనాటకము నేఁటికిని మన వాఙ్మయమునఁ బ్రదర్శితమగు చున్నది. హిందూ ముసల్మాను రాజ్యముల కీకాలమునఁ దగిలినదెబ్బ యింక మఱి వానిని లేవనీయలేదు. ఇప్పటికిని యుద్ధ

రంగమునఁ బడిపోయిన యోధుల శిథిలశరీరములవలె నోరుఁ గల్లు, విజయనగరము, విజాపురము, అహమ్మదునగరము, గోలకొండనగరములు తమదుఃఖకరమైన కథల వెల్లడించుచు గాలివానలకుఁ బాత్రములగుచు రాపడియున్నవి.

VIII

ఆధునికయుగమునందు శ్రీనాథుని ఛాయలు, పోతన పోలికలు, తిక్క–నతీరులు కొంచెము కొంచెమైనఁ గలఁకవులు లేకపోలేదు. *ఇప్పటికిని మంత్రికులమువారే వాఙ్మయరంగ మున నాయకులుగ నున్నారు. ఆంగ్లేయ కవిచరిత్రమునందలి యాదర్శజీవితములు, తెలుఁగుకవి జీవితములయందలి నిగ్గుల నేర్చి జీవితములఁ గడుపువారున్నారు. ఇప్పటికినిఁ గవిలోక మునందు ధనము తన యధికారప్రాబల్యమును జూపుచున్నది. కవులు తమ పూర్వులకీర్తిని నిలువఁబెట్టుకొని ధనముకొఱకుఁ గావ్యములుకావు – కవితకొఱకుఁ గావ్యములు వ్రాయుదు మని భారతీకరుణాకటాక్షమున శరపరంపరలుగ బయలుదేర వలసియున్నది! ధనబలమునకు జ్ఞానబల మెన్నఁడును నమ స్కరింపకుండవలెను! ధీమంతులును, తెలుఁగుకవిత ఘనా

---

* ఆంధ్రదేశభాషావాఙ్మయచరిత్రములయం దాంధ్ర నియోగిబ్రాహ్మ ణుల పలుకుబడి సామాన్యమైనదికాదు. ముప్పదియిద్దఱు మంత్రుల చరిత్రము న్నది. అది 320 మంత్రుల చరిత్రముగ వృద్ధిచేయవచ్చును. ఇది సత్యోక్తికాని గర్వోక్తికాదు. ఇది స్వాభిమానమని చదువరులు తలంపకుందురుగాక! నియోగియనఁగా లౌకికవృత్తిగల బ్రాహ్మణుఁడనియే నాయర్థమని తెలిసి కొందురుగాక!

దులు వేసినవారు నగు రాజమంత్రికులమువారి యాత్మస్వా తంత్ర్యము, నాత్మగౌరవమును రాఁగల వేయిసంవత్సరము లలోఁ బుట్టు సర్వాంధ్రకవులును, నిలువఁబెట్టి యేకులము వారైనను 'దెలుఁగుకవికులమును' దాని గౌరవమును రక్షింప వలసియున్నది.

ఏఁడవ ప్రకరణము.

అజ్ఞాతయుగము.

నన్నయకుఁబూర్వపు వాఙ్మయస్వరూపము

మనము ముందుగా నన్నయకుఁబూర్వవాఙ్మయస్థితి యెట్టిదో విచారించి నిరూపించుటకుఁ బ్రయత్నింపవలసియున్నది. మనకుఁగూడఁ జూపవలెనన్నఁ బ్రాచీనకథలు విశ్వసార్హములుగ నిప్పుడు కనఁబడనివి లేకపోలేదు. ఈ యజ్ఞాతయుగచారిత్రము దూరమందున్న ఛాయల ననుసరించి వస్తు నిరూపణ మొనరించుకొనునట్లు, మనకున్న స్వల్పమగు నాధారములవలన నూహించుకొనవలసియున్నది. స్వభావముగ నూహాలందఱకు నొక విధముగఁ గలుగవు. ఒక రూహించిన దింకొకరికిఁ దప్పుగఁ గన్పట్టును. ప్రమాదములుసూడ నధిక ముగ నుండనచ్చును. ఊహించి చెప్పువాఁడు తనయూహకుఁ

దగినయాధారములఁ జూపెనా లేదా యనియే పరులు చూడ వలెను. కాని భిన్నాభిప్రాయము లున్నంతమాత్రమున లేఖరిని నిందింపఁ జనదు. ఒకనియూహాలు చారిత్రికపరిశోధకులకు నూతనవిషయాన్వేషణోత్సాహములగు నాలోచనములు కలిగించుచున్నవా లేదా? సత్యమును సమీపించుటకు సహకారము లగుచున్నవా లేదా? యనియే విమర్శకు లిట్టిపట్లఁ జూడవలసియున్నది. నన్నయకుఁ బూర్వ మాంధ్రగ్రంథము లుండితీరవలెనని నే నొక్కఁడనే చెప్పుటలేదు. ఆంధ్రదేశము నందున్న ప్రసిద్ధచరిత్రకారు లందఱు నంగీకరించి రనియే చెప్పవచ్చును.

ఆంధ్రాభ్యుదయతత్త్వములోఁగీర్తి శేషులైన పాడి వేంకట స్వామిగా *రీయభిప్రాయమునే చెప్పియున్నారు.

శ్రీజయంతి రామయ్యపంతులుగారు నన్నయకుఁ బూర్వపుదగు యుద్ధమల్లుని శాసనమునే ప్రకటించియున్నారు. శ్రీవీరేశలింగముపంతులుగారు, శ్రీమానవల్లి రామకృష్ణయ్యగారు, శ్రీగురుజాడ శ్రీరామమూర్తిపంతులుగారు నిట్టియభి

---

* "అట్లుగానిచో బృహస్పతి, కాణ్వ, పుష్పదంత, రావణ, చతుష్షష్టి కళాధుర్యుండగు నథర్వణాచార్యుఁడు లోనగువారు రచియించిన వ్యాకరణము లేప్రయోగములనుబట్టి రచియించియుందురు? కావున నన్నయభట్టారకుని కాలమునాఁటికే కొన్నికొన్ని చిన్నచిన్న యచ్చతెలుఁగుపొత్తములు పుట్టియుండుననుటకు సందియములేదు. కావున నన్నయభట్టారకుని కాలమునాఁటి కాంధ్రము లక్షణపరిపూర్ణంబును గ్రంథసమన్వితంబును నయినటులఁ గానంబడియెడు." 57 పుట ఆంధ్రాభ్యుదయతత్త్వము.

ప్రాయములనే ప్రకటించియున్నారు. విషయ మిట్లుండఁగా నన్నయభట్టే యాంధ్రకవితాసతిని మొట్టమొదటఁ గనెనని యనదివఱకు కాంధ్రభాష చచ్చటభాషలవంటి కాసటబీసట బాసయనియు భాషాభిమానశూన్యములసత్యసంఘటితములు నగు వెట్టిప్రాతలు ప్రాయుట విచారకరము. నన్నయ భాషా సంస్కరణ మొనరించె ననవచ్చును. ఆతని ప్రతిభ చూప వచ్చును. అంతేకాని యాతఁడు మనభాషకుఁ జనకుఁడనినఁ గాని యాతనికి నాతనివార మనుకొనువారికిఁ గూడ గౌరవము రాదను భ్రాంతిచే గ్రంథములువ్రాసి ప్రకటించుట ధర్మము కాదు. ఈగ్రంథములే తీసికొని మనభాష తమిళ, కర్ణాటక, మహారాష్ట్రముల సంకరమనియు, నంటుమామిడివలె సంకర మగుట మంచిఫలముల నిచ్చుననియు వాదించుట యుక్తిచేఁ గొంతకాలము నెగ్గినను సత్యబద్ధముకానందున నాసిద్ధాంతము నిలువక భాషాభిమానులకు సత్యప్రియులకును దుఃఖముకలుగఁ జేయకపోదు. సత్యముగఁ బరీక్షించిన సంకరముకాని స్వయం భువగు భాషయే కానఁబడదు.

అరవ మనఁగా రవములేనిది. వినుటకు శ్రుతికటువుగ నుండు తంబళమునుండి తేనెవంటి తేట తెనుఁగు వచ్చె ననుకొను తెలుఁగు చరిత్రకారుల నేమనవలెనో తెలియకున్నది*

ఇఁక మనవాఙ్మయచరిత్రము నన్నయభట్టారకునికాల మునుండియు స్పష్టముగఁ దెలియుచున్నది. అంతకుఁబూర్వము

---

* 65 ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. సంపుట 2.

కూడఁ దెలుఁగు వాఙ్మయ ముండితీరవలెను. దానిచరిత్రమే మనకుఁ దెలియదు. మనకుఁ జరిత్రము తెలియనిదెల్ల లేదను కొనుట యజ్ఞానము. భూగోళమునందు భరతఖండ మేర్పడిన పిమ్మట నిప్పుడు మన మాంధ్రదేశ మనుకొనుచున్న ప్రదేశ మునం దేకోయజాతివాకో, యనాగరికులో నివసించియుండ వలెను - లేదా యాక్రమించియుండవలెను. మానవుఁడీదేశ మునఁ బ్రపథమమున నేరూపమున నుండెను? ఎట్టివస్త్రములు ధరించెను? ఏభాష మాటలాడెను? అను విషయముల నిర్ణ యించుకొనలేము. ఆంధ్రదేశమున మొదటినుండియు నివ సించుచున్న మూలవాంధ్రు మొదలగువారే నిజమైన యాం ధ్రులో - కాక యనాగరకజాతులు నాగరికతనొందినవో - ఆర్యులరాకవలన మిశ్రజాతి యేర్పడినదో - ఇప్పు డాంధ్రుల మనుకొను చతుర్వర్ణములనా రాంధ్రులేకారో నిర్ణయింపవల సినపని దేశచరిత్రకారునిది. ఆంధ్రులెవ్వరైనను - ఆంధ్ర దేశమున మానవుఁడు నివసించుట కారంభించినది మొదలొక భాషన్యాప్తియందుండును. ఆదిమస్థితియం దదియేవిధము గానుండెనో మనము నిర్ణయించుట దుస్సాధ్యము. అది యే రూపముననున్నను నాంధ్రభాషయే. అందుండు నాఙ్మయ మాంధ్రమే! ఆ నాఙ్మయమెట్టిదో పరిశీలింతము. వాఙ్మయ మునందలి భాష కాలక్రమమున మార్పునొందక తీరదు. తిక్కననాఁటి నాఙ్మయ మేభాషయందున్నది? అతనినాఁటికిఁ బ్రాతపడ్డ రూపముల వాడుట గర్వ్యాము కాలేదా? ఆతని

నాఁటిమాటలు నేఁడు ప్రాతవడ్డరూపములుకావా? తిక్కన భాష నిప్పుడు మన గద్యపద్య కవులలో నేరైన వ్రాయు చున్నారా? వ్రాయఁగలరా? ఒకవేళఁ బ్రియత్నించి యేరైన వ్రాసిన నది గౌరవకారణమా? కావున మనవాఙ్మయ మజ్ఞాత యుగమునఁగూడ ననేకమార్పు లందియుండును.

తెలుఁగు దేశమునందుఁ బుట్టిన– తెలుఁగుమాటలాడఁ గల – తెలుఁగువాఁడనాని, భాష నభ్యసించిన యన్యులు కాని స్త్రీలైన పురుషులైనఁ గల్పించినది తెలుఁగుకవిత్వ మగును. అంతవఱకేల? వారూహించిన తలంపులు – వాపుపోందిన భావములుకూడ నాంధ్ర వాఙ్మయచరిత్రకథ కంగములే. అట్టితలంపులు, భావములును, గద్యమునఁగానిండు, పద్యము నఁగానిండు, పదములఁగానిండు, పాటలఁగానిండు -- కూర్చినది వాఙ్మయము. ఈకథ కాది తెలియదు. అంత మెవ్వారు నిరూపింపఁగలరు? మన మెఱిఁగియున్నంతవఱకుఁ బ్రత్యక్షనిదర్శనములవలన క్రీ. శ. 6 వ శతాబ్దమునుండియు వాఙ్మయ మున్నట్లు తెలియుచున్నది. 11 వ శతాబ్దమునుండి కనఁబడుచున్నది. ఇప్పటికి రమారమి 900 సంవత్సరములనుండి మన యాంధ్రవాఙ్మయమున్నట్లు సునిశ్చితముగఁ జెప్పవచ్చును. అంతకుఁ బూర్వచరిత్ర మజ్ఞాతము. దానికైనఁ గథలు లేకపోలేదు – అందొక కథ వినుఁడు :–

"భూలోకమునకు భాష లెవ్విధముగా వచ్చియుండును? వానిలోనున్న యాంధ్రభాషయనునది యుగక్రమముగా నీ

కలియుగమునం దేదేశమున నేకాలమున నెవరిచే స్థాపింపబడె
నను సంశయముల నీదిగువ వ్రాయఁబడిన శ్లోకములచే వివరించు
చున్నారము.

శ్లో॥ కలాయుగె ప్రథితవత్సరాం తెయథావిధి । స్వశి
ష్యందమిళం శాంతమగస్త్యోభగవాన్మృషిః ॥౧॥
కృపాబలాత్ససంవీక్ష్యచాక్షుషీదీక్షయాఘనః ।
మాతృకాయాఃపంచదశశాఖామూలమనుంక్రమాత్ ॥
౨॥ తస్మైప్రోవాచవిధివద్భాషామూలరహస్య
కం। మాతృకోనుగ్రహాచ్చైవ స్వగురోశ్చకృపాబలాత్
॥3॥ భాషాచాయన్ త్వమాసాద్య ద్రామిళ సున్నస
మాహితః। గుర్వాజ్ఞ శిరసాధృత్వాలోకానుగ్ర
హకాంక్షయా ॥౪॥ చతుర్దశోత్తరసప్తశతయుక్త స
హ్రసక్తా। భూతలేస్థాపయామాసభాషాభేదాన్య
థావిధి ॥౫॥ తేషాంనామాని వక్ష్యామి దమిళోక్తా
న్యథాక్రమం॥ హైబ్యమారభిణం గైక్యంసంజరం
జమతఃపరం ॥౬। ద్రామిళంతు తతఃప్రోక్తమాంధ్ర
మాంధ్రేయణంతథా॥ పారశీకం మహారాష్ట్రంకరిణాట
మతఃపరం ॥౭॥ ఇత్యాది :—

అర్థము ॥ ఈకలియుగముయొక్క 3-వశతమానాం
త్యకాలమునందు మహనీయులగు నగస్త్య మహర్షులు శాంతి
దాంత్యాది గుణ భరితలగు ద్రమిళబుషియను తమశిష్యునిఁ

గరుణాకటాక్షముచేతను, పునఃచాక్షుషదీక్షాసామర్థ్యముచేతను వీక్షించి శిర విధములయిన మాతృకావిద్యయొక్క ౧౫-వ శాఖకుఁ జేరినదియు భాషావిజ్ఞాన రహస్యమునకు మూలకార ణమైనదియునగు మాతృకామూలమంత్రము నాద్రమిళ బుషికి నుపదేశము జేసిరి. అనంతర మాద్రమిళబుషి తన విద్యానుష్ఠానమహిమచేతను, మఱియు తన గురువులయొక్క నాశీర్వాదరూపమైన కృపాబలముచేతను భాషాచాతుర్యత్వ మునుబొంది సమాహితచిత్తుడై గురువులాజ్ఞను శిరసా వహించి కేవల లోకానుగ్రహా కాంక్షచేత నీభూలోకము నందు ౧౭౧౪ విధములయిన భాషలను స్థాపించెను. ఆభాష లకు ద్రమిళబుషిచేఁ జెప్పఁబడిన నామములను గ్రీమముగాఁ జెప్పెదమని గ్రంథకర్తలు భూలోకభాషల నామములను సమ గ్రీమముగా వ్రాసియున్నారు. వానిలో మనయాంధ్ర భాషావర్గమును దెలియుటకై యిందు శి-ఉ శ్లోకములు మాత్రము వ్రాయఁబడినవి. ఆ శ్లోకములయందలి భాషా నామము లేవన :—

(౧) హీబ్రూభాష, (౨) అరబ్బిభాష, (౩) గ్రీకు భాష (౪) సంజార్ భాష, (౫) రంజాఉ భాష, (౬) దామి ళభాష, (౭) ఆంధ్రభాష, (౮) ఆంధ్యేయణము యనుభాష (౯) పారసీకభాష, (౧౦) కరిణాట లేక కర్ణాటకభాష, ఈ విధముగానె ౧౭౧౪ భాషలకు నామనిర్ణయము జేసిరి.

తరువాత ద్రవిళభుషియుఁ బూర్వోక్తములయిన గీర్వాణ భాషలయందు భాషావిధి ననుసరించి ప్రతిభాషకు వర్ణవిభాగముఁజేసి యీయీవర్ణములకుఁ జేరిన భాషలకు దేశభేదముల ననుసరించి, వంశవృక్షములనువ్రాసి వాటికి నాయుర్నిర్ణయముఁజేసి తమశిష్యుల కొసంగిరి. తరువాత నా శిష్యులందరు గురుభక్తితోగూడినవారై ప్రపంచమునందుఁగల సమస్తదేశములయందును, నివసించియుండు ప్రాణికోటియొక్క కర్తాను సారముగా గురూక్తమార్గము ననుసరించి, గీర్వాణ భాషాభేదములను విస్తరింపజేసిరి. మన యాంధ్రభాషయునది యీ భాషావర్ణములయందు ౭ వ వర్ణమునకుఁ జేరియున్నది. ఈ యాంధ్రభాష యీ కలియుగమునందు మాత్రము బుట్టినదా లేక చతుర్యుగములయందు నుండినదా, అట్లుండినయెడల నొక్కొక్కయుగమునందు భాషాచార్యులెవరు, వారిచేస్థాపింపఁబడిన యాంధ్రభాషానామములేవి, ఒక్కొక్క కలియుగమునందు నీ యాంధ్రభాష యెన్ని ప్రభేదములచే నుండెనను విషయముల నీక్రింద వ్రాయఁబడిన శ్లోకములచే నిర్ణయించుచున్నారము.

శ్లో॥ యుగభేదాదాంధ్రభాషాచార్య భేదఃప్రకీర్త్యతె । కృ
తెసుధాయనః ప్రోక్తస్త్రేతాయాం శుకనాభకః ॥౧॥
దివోదాసశ్చ శల్యాతి రింద్రమిత్రస్తథైవచ । భాషా
చార్యాద్వాపరేస్త్యస్తి ప్యభూన్నందివర్ధనః ॥౨॥

తతోదేవళరాయశ్చ తస్యశిష్యో నియోగికః । ఏతే
క్రిమాదాంధ్ర భాషాచార్యాస్సప్తకీర్తితాః ॥3॥
అథాంధ్రభాషానామానియుగభేదాత్ప్రచక్షతే । ఆం
ధ్రమాంధ్రేయణంచైన మల్లకోగుహ్యాకస్తథ ॥౪॥ కో
సలోద్రామిళశ్చైవ క్రొంచో హారంభకస్తథ । గుహ్య
కోపిఠకశ్చైవ కాళింగోకాదక్రిమేవచ ॥౫॥ ఏతాద్వా
దశ భాషాస్యుర్యుగభేదాదథాక్రమం । ఇత్యాది:

అర్థము:— యుగభేదములచే నాంధ్రభాషాచార్యుల పరిభేద ములను జెప్పుచున్నారు. కృతయుగమునందు నాంధ్రభాషా చార్యులు సుధాయనుఁడు, త్రేతాయుగమునందు శుకనా భుడు, ద్వాపరయుగమునందు నాంధ్రభాషాచార్యులు దివో దాస, శల్యాతి, ఇంద్రమితుల్రనువారలు, కలియుగమునందు నందివర్ధనుడు మఱియు దేవళరాయుడను వారలాంధ్రభాషా చార్యులు, క్రిమముగా నియేడుగురు యుగభేదములచే నాంధ్రభాషాచార్యులని చెప్పబడుదురు. ఈవిధముగా నాంధ్రభాషాచార్యులనామముల యనంతరము యుగభేదము లచే నాంధ్రభాషానామ పరిభేదములు జెప్పబడుచున్నవి. అవి ఏవన :-

౧ ఆంధ్రము	౫ కళింగాంధ్రము
౨ ఆంధ్రేయణము	౬ మల్లకాంధ్రము
౩ కోసలాంధ్రము	౭ ద్రమిళాంధ్రము
౪ హారంభకాంధ్రము	౮ గుహకాంధ్రము

౯ కౌదరికాంధ్రము ౧౦ క్రౌంచకాంధ్రము
౧౦ గుహ్యకాంధ్రము ౧౨ పిశకాంధ్రిము

ఈ ౧౨ విభములయిన యాంధ్రిభాషలు యుగచతు ష్టయమును ననుసరించి కల్పన్యాయములవలె విరాజమానములై యుండును.

ఈ ప్రకారముగా నాంధ్రభాషానామములను నిర్ణయించి ఈ ౧౨ భాషలలో నేయే యాంధ్రభాష నేయుగమునందు నేయే కాలమునం దెవరెవరిచే స్థాపింపబడె ననునది యిఁకముందు వివరించెదము. ఎట్లన. ఆంధ్రమాంధ్రేయణమను రెండుభాషలు కృతయుగమున ర-వ పాదమునందు సుధాయనుఁడను మహర్షిచే స్థాపింపఁబడినవి. ఈవిధముగనే మల్లకాంధ్రము, గుహ్యకాంధ్రము, కోసలాంధ్రము ననునీమూఁడు భాషలనుఁ ద్రేతాయుగమున నాల్గవపాదమునందయోధ్యాధిపతియగు సత్యవ్రతుఁడను రాజుయొక్క యాజ్ఞ ననుసరించి శుకనాభుడను మహర్షి స్థాపించెను. మఱియు ద్రాముళాంధ్రిము, క్రౌంచకాంధ్రము, హారంభకాంధ్రిము, గుహకాంధ్రిము, పిశకాంధ్రిము ననునీయైదుభాషలు ద్వాపరయుగమున రెండవపాదమునందు హరిశ్చంద్రు నాజ్ఞచే దివోదాస, ఇంద్రమిత్ర, శల్యాతి, మొదలగువారిచే స్థాపింపఁబడినవి. ఈ విభమునసే వర్తమాన కలియుగమున ప్రథమపాదమునందు శోతకర్ణియనురాజుయొక్క యనుమతివల్ల కాళింగకాంధ్రము,

కౌదాాంధ్రిము నను రెండుభాషలును,నందివర్ధన, కవికంఠీరవ దేవళరాయులచే స్థాపింపబడినవని భాషాధికరణము వక్ాణించుచున్నది. ఈవిధమున యుగచతుష్టయమునందును భాషాస్థాపనాకమును సామాన్యముగా వివరించి, యీకలియుగమునందుండు నాంధ్రిభాష లేదేశమున నేస్థలమున నెవరికాలమున నెవరిచే స్థాపింపబడెననునది విస్తరించి వ్రాయుచున్నారము, అదెట్లన-

తిష్యేద్భావితి యదుక్తం తచ్ఛ్రణుష్వ సమాహితః। కృష్ణాగోదావరీ మధ్యదేశేపావిసర్జితె॥౧॥ దివ్యాగోకుల్య పార్శ్వస భార్గవక్షేత్రిసన్నిధా। గోదావర్యాశ్చోత్తరస్థ తట గంగాముఖేస్థితాం॥౨॥ యాం పురీంశాసతి విభుశ్శాతకర్ణిర్మహాయశాః। త స్యాం మాహేంద్రిపుత్యాంతు విష్ణువర్ధన పుత్రకః॥3॥ సర్వశాస్త్రవినీతజ్ఞో వేదవేదాంగపారగః। సర్వభాషారహస్యజ్ఞశ్శాంతోదాంత స్సమాహితః॥౪॥ శాతకర్ణేర్మహారాజ్ఞ స్సభాధ్యక్షఃసుబుద్ధిమాన్। నందివర్ధననామాభూత్తస్య శిష్యోనియోగికః॥౫॥ ఆంధ్రభాషా రహస్యజ్ఞో నామ్నా దేవళరాయకః। తావుభావాస్థానసభాప్రదీపావితివర్ణితౌ॥౬॥ రాజాజ్ఞాం శిరసాధృత్వాశాఖభాపండితోత్తమా। కళాయుగే షట్ పంచాశోత్తరత్రిశతవత్సరే॥౭॥ కళింగాంధ్రించ కౌాద్రాంధ్రంస్థాపయాధానతుస్స్వాయం। ఇత్యాది.

అర్థము. కృతెతిప్యేచ డ్వాడ్వాస్యాత్ యని మొదట
వ్రాయఁబడిన శ్లోకమునందు నీకలియుగమున ఏ విధములు
యిన యాంధ్రభాషలు స్థాపింపఁబడినవనిఁ జెప్పఁబడియున్నది
గదా, యీ యంశమును వాచకులకుఁ దెలియఁబఱచుటకై
యీ భాష లేదేశమునఁ బుట్టినవను విషయమును వివరించు
చున్నారము. ఈ భూలోకమునందు కృష్ణా గోదావరీనదుల
మధ్యభాగమునందుండు దేశము పావరహితమై సస్యోత్కృ
ష్టమై ప్రకాశించుచుండెను. అట్టిదేశమున భార్గవక్షేత్రమను
నొకానొక పుణ్యక్షేత్రముగలదు. ఆ క్షేత్రిముఖమునందు
గోకుల్యము లేక గోదాయనుతీర్థము కాలువవలె ప్రవహించు
చుండెను. ఆ తీర్థమునకు దక్షిణముగా గోదావరీనదికి నుత్తర
ముగా ప్రకాశించుచుండు గంగాముఖమను స్థానము నొకటి
యుండును. ఆ స్థలమునందుగల ఏ పట్టణమును మహాయశస్వి
యయిన శాతకర్ణియను సోమవంశమునకు జేరిన మహారాజు
పరిపాలన జేయుచుండెనో ఆమహాప్రసిద్ధికెక్కిన మహాంధ్ర
పురియను పట్టణమునందు విష్ణువర్ధనుఁడను బ్రాహ్మణుఁ డొక
డుండెను. అతనికి నందివర్ధనుఁడను పుత్రుఁడుగలఁడు. ఆ నంది
వర్ధనుఁడు సర్వశాస్త్రవిశారదుడై వేదవేదాంగపారంగతు
డయి శాతకర్ణి మహారాజుయొక్క యాస్థాన సభాధ్యక్షుండై
ప్రకాశించుచుండెను. ఆ నందివర్ధనుండను బ్రాహ్మణునికి
నియోగికుల సంభవుండయిన నాంధ్రభాషారసజ్ఞుడైన దేవ
శరాయుఁడనునాడు శిష్యుఁడైయుండెను. ఆదేవశరాజు గురు

సన్నిధి నాంధ్రభాషాపాండిత్యము వడసి ఘనతనొంది లోక
ప్రసిద్ధుడైయుండెను. అట్టి దేవళరాయుని శాతకర్ణిమహారాజు
చూచి పరమానందభరితుండై తనయాస్థానసభయం దాంధ్ర
పండితునిఁగా నియమించెను. గురుశిష్యులయిన యీనందరి
వధ్ఞన దేవళరాయులను వారిద్దఱు నారాజాస్థానసభయందు
వ్రజదీపములవలెఁ బ్రకాశించుచుండిరి. ఇట్లుండఁగా నొకా
నొక సమయమునం దీపండితోత్తములను శాతకర్ణిమహారాజు
చూచి, అన్యో పండితోత్తములారా? ఈ భూలోకమునం
దుండు సకలభాషలయందును నాంధ్రభాషయనునది నక్షత్ర
మధ్యమునందుండు చంద్రునివలెఁ బ్రకాశించుచుండెను.
చతుర్యుగములయందు నీ యాంధ్రభాషావర్ధమునకుఁ జేరిన
యనేకరాజులు తాము రాజ్యపరిపాలనము చేయుచుండు కాల
మునందాంధ్రభాష నభివృద్ధిఁ జేయుటకై తమతమయాస్థాన
పండితులచే నద్భుతములయిన గ్రంథములను వ్రాయించి ప్రపం
చమునఁ బ్రకటించియుండిరి. ఈకలియుగమునందు నాగ్రంథ
ములన్నియు శిథిలములయి యుండుటచే నాభాషలు కాలక్ర
మము ననుసరించి దినదినమును గృశించుచున్నవి. ప్రకృతము
నం దాంధ్రభాషయను గనియందు మీరిరువురు వజ్రముల
వలె నాకు దొరకినారు. నేనాంధ్రుండనై యుండియు నిట్టి
వ్రజములను లోకోపకారముకొఱకై యుపయోగింపకుండుట
మిగుల నన్యాయముగదా కావున నోపండితోత్తములారా
వర్తమాన కలియుగమునందుఁ బూర్వయుగములవలె మన

యాంధ్రభాషను స్థాపించి, మీరు లోకోద్ధారణము జేయవలె నని యాజ్ఞనొసంగెను. ఆయాజ్ఞను శిరసావహించి కలియుగ మున 3శీవ సంవత్సరమునం దాపండితోత్తములయిన, నందివర్ధన దేవళరాయులు పూర్వోక్తములయిన కళింగాంధ్ర, కాదాంధ్రము లనెడి నామములుగల యాంధ్రభాషలను, కృష్ణాగోదావరీనదుల మధ్యమునందుండు దేశములయందు స్థాపించిరి. ఈ విధమునఁ గలియుగమునందు నాంధ్రభాషా స్థాపన విషయమును విశదపఱచి, యీ కళింగకాంధ్ర, కాదాంధ్రభాషలయొక్క వంశవృక్షములను, దేశభేదముల ననుసరించి వాటియందు గన్పట్టు శాఖాభేదములను, ఈశాఖా భేదము లెవరికాలమునం దెవరెవరిచే వృద్ధిఁ బొందింపఁబడిన వను విషయమును ఆ భాషలయందు రచియింపఁబడిన గ్రంథ ములను, ఆగ్రంథకర్తల నామములను, కాలభేదములతోగూడ నింకముందు వివరింపఁబోయెదము.

(భాతికకళానిధి 1 వ సంచిక 1915 సం॥)

(భాతికకళానిధి 2 వ సంచిక తరువాయి)

శ్లో. యోగోవాసాంఖ్యమాగోవా నిత్యనైమిత్తి కేపివ॥
శ్రౌతస్మార్తాదయోవాపి మతభాషాదయస్తథ॥ ॥౧॥

నాస్తిధర్మస్వరూపత్వాత్కృతేత్వాహసనాతనీత్యాది॥

అర్థము. కృతయుగము సంపూర్ణమైన ధర్మస్వరూప ముగా యుండుటవల్ల సార్వికోట్ల చిత్తశుద్ధి కొఱకు జెప్పి యుండు యోగముగాని, సాంఖ్యముగాని, నిత్యనైమిత్తిక కర్మములు గాని, శ్రౌతస్మార్తాది కర్మములుగాని, మఱియు, నటువలెనె మతములుగాని, భాషలుగాని, ఈయుగమున నేవియు నుండలేదని వేదమాత బలుకుచున్నదని శుక్రా చార్యులునాకు రావణేశ్వరునికి జెప్పినాను. ఇట్లుండగా, నీకృతయుగము నాలుగవపాదమున సుధాయనుడను భాషా చార్యునిచే నాంధ్రభాష స్థాపింపబడెనని, జెప్పియుండు విషయము సప్రమాణముగానందున; నిది శిష్టపరిగ్రహమున కర్హముగాదని, బూర్వపక్షము రాగ, సిద్ధాంతమును జెప్పు చున్నారు.

శ్లో. స్మృతిముఖ్యానిశాస్త్రాణి కర్మశాస్త్రాదికాన్యపి।
మతభేదాజ్జాతిభేదా న్భాషాదీంశ్చవిశేషతః ॥౧
పూర్వకల్పవదేవాస్మిన్కల్పే దేశానుసారతః।
యావద్ధర్మాధర్మయోస్సాన్యత్సంధిః కాలానుసారతః
తావదేవస్థాపయేయుర్ఋషినశ్శంకరాజ్ఞయా॥ఇత్యాది.

అర్థము. ధర్మశాస్త్రములు మొదలగు శాస్త్రములను మఱియు కర్మశాస్త్రము మొదలగు నితరశాస్త్రములను, విశేషించి మతభేదములను జాతిభేదములను, మఱియు

భాషలు మొదలయిన నానిని, దేశభేదముల ననుసరించి బూర్వకల్పమువలె నీకల్పమునందును యుగకాలసంధి ననుస రించి, ఎదివజుకు ధర్మాధర్మములకు సంధియగుపడదో నంత్రో నిశ్వరాజ్ఞచే జ్ఞానస్వరూపులగు మహర్షులు వానిని స్థాపిం చుదురు. వివరణము — నడుచుచుండు యుగము గడచిపోవుటకు కొంచెము ముందుకాలము మఱియు రాబోవు యుగప్రవేశ మునకు కొంచెము ముందుకాలము, ఈ రెండు కాలములకును యుగసంధికాలములని పేరు. వీనిలో కృతయుగాంత్యపాదము యొక్క నాలుగవ పాదమునందు, త్రేతాయుగముయొక్క ఆదిభాగకాలము వ్యాపరించుటచే యధర్మస్పర్శ ధర్మము నకు కలిగి ఎల్లటికిని ప్రజ్ఞామాంద్యము గలుగజేయును. దీనిచే, మహర్షులు దప్ప, నితరులకు వేదరహస్యములు దెలియుట నరుదుగానుండును. గనుక సర్వులు ప్రజ్ఞామాంద్యముచే సనాతన ధర్మముల స్వరూపములను ఎఱుంగనివారలై జెడు దురని దెలిసి కేవలకృపచే యధర్మపరివేశము గలుగుటకు మొదలే వేదధర్మములు సర్వులకును దెలియునట్లు నావేదా భిప్రాయమును ధర్మశాస్త్ర కర్మశాస్త్రాది సమస్తశాస్త్రరూ పముగా నిర్ణయించి దేశానుసారముగా భాషలను గల్పించి, నాశాస్త్రరహస్యములను నాభాషలయందు రచియించి ఆ భాషానుసారముగా చాతుర్వర్ణేతర జాతి కులగోత్రాదులను నిర్ణయించి, ప్రాణికర్మానుసారముగా జ్ఞానులు లోకమునందు స్థాపింతురని నారదులు నుడినియున్నారు. కావున కృతయు

గము నాలుగవపాదమునం దీశ్వరాజ్ఞానుసారముగా సుధా
యనుఁడను మహనీయుఁడు నాంధ్రభాషాచార్యుఁడై యాం
ధ్రభాషను స్థాపించెనను విషయము సప్రమాణమేగాని స్వక
పోల కల్పితముగాదు. గనుక నీయాంధ్రభాష సర్వాదరణీయ
మని జెప్పబడును. మఱియు నీసుధాయనుఁడు స్థాపించిన
భాషకు నాంధ్రిమని పేరు గలుగుటకు కారణమును విశ్వే
శ్వరభట్టాచార్య లనువారు భాషాముకురమను నాంధ్రగ్రం
థమునందు ఇట్లు వ్రాసియున్నారు.

సీ. ఖేచరకిరణాగ్ని డగ్గిబోడరముచే
సత్య భాగుడి యింద్లభాసముదర
అగ్నిమిత్రుడంధకతరుడంగెడుమ్మిలో
కడిజగ్ధి భాస్కరుం మననమొంది
బొరవిన జెరణినింగడగుడిగెరగించి
గుడగనోచి భాబిందులడగ దొడసె
అడుగనాభామణి నవభవకరమొంద్రు
త్నలరించి వరుణకరగాగర్భ బవిడె
గ్రిడు వించు ద్రధూమ్నులగరిమమనడై
దిభ్ముఖములరలించు భోగరింద్లభాసమొరెయు
భాసముబ్బరించె నానికంశుగురుడు.

అర్థము. ఖేచరకిరణాగ్ని డగ్గిబోడరముచే = సూర్య
కిరణములయొక్క ఉష్ణము నొకటితో నొకటిచేరి మథింపఁగా

బుట్టిన ఎండమాన్పులు లేక ఎండపిడుగులచే - సత్యభాగుడి యిండ్లు కండ్లయొక్క, భాసము = ప్రకాశము ఉదర = నశించగ అనగా ఎండ పిడుగుచే కండ్లిమిరిబోగ, డుమ్మిలో - భూమియందు, అగ్నిమిత్రుడు = అగ్నిమిత్రుడనువాడు, అంధకతఱుడంగె=గ్రుడ్డితనమును బొందెను, కడి = అనంతరమునందు, భాస్కరుం=సూర్యునిని, జగ్గిచే=భక్తిచే,మనమొంది=యోగమార్గముచే ధ్యానముచేసి, బొరవిన=కుంభకమార్గముచే, జరణినిం=జీవాత్మను, గడగుడిగెరగించి=సూర్యుని యందర్పించి, గుడుగనోచి = సూర్యప్రార్థనచేసి, భాబిం చులడగదొడసె = గ్రుడ్డితనమునుబోగొట్టి కన్నులివ్వవలెనని వేడుకొనెను, అడుగక = అడిగినందుకు, ఆభామణి = ఆసూర్యుడు, నవభవకరమొండు = చంద్రకిరణములవలె, తనలరించి = చల్లని స్వభావముగలవాడై, వరుణకరగాగర్భబవిడె = సూర్యునిజల కిరణములచే గర్భముదాల్చిన మేఘమునుంచి, గ్రుడవించు ర్రుమ్ము గరిమమనుడై = చల్లగ కురియుచుండు వానచినుకులనుబోలు మనఃముగలవాడై, దిజ్ముఖములరలించు = దశదిక్కులను వ్యాపరించునట్లు, భోగరిండ్లభాసమొరెయ=దంతకాంతులు ప్రకాశించుచుండగ అనగా చిరునవ్వుతో గూడినవాడై, అంశుగురుడు = సూర్యుడు, వానికి=ఆయగ్నిమిత్రునికి, భాసముబ్బరించె=ఒకానొక భాషను నుపదేశించెను.

తాత్పర్యము:- ఒకానొక కాలమునందు ఎండ యధిక మై ఎండపిడుగులు గలిగెను. అప్పుడగ్నిమిత్రుడను వాడు నా యెండపిడుగులకు జిక్కగా దాని యుష్ణముచే వానికండ్లు మిరి గుడ్డినాడై నిలిచెను. తరువాత యానగ్నిమిత్రుడు తనకు నేత్రములు రానలయునని భాస్కరునిగుఱించి భక్తితో యోగమార్గముచే ధ్యానము జేసెను. అప్పుడాసూర్యభగవంతుడు ఇతని తపస్సునకు మెచ్చి ప్రత్యక్షంబై కృపచే నాతనికి, పూర్వకల్పమునందుండిన నొకభాషను అనుగ్రహించెను. ఆభాషాప్రభావముచేతను, సూర్యుని యనుగ్రహమువల్లను నాయగ్నిమిత్రునికి మునుపటివలె కనులు గలిగెను.

గీ. భాగుసు భాషా బ్రొమ్మున భాగుడి
బొమ్మిండ్లు బిందులాభసమునందెక్
భాబుష్పభాషవానాంధమున్ రాతియ్యగ
నది నాంధ్రమనుంచు బరువడినందెక్.

భాగుసుభాషాబ్రొమ్మన = సూర్యునిచే యనుగ్రహింపబడిన భాషాప్రభావముచే, భాగుడి బొమ్మిండ్లు బిందుల్ = ఆయగ్నిమిత్రుని నేత్రబిందువులు, భాసమునొందెన్ = గ్రుడ్డితనముపోయి ప్రకాశమును బొందెను, భాబుష్పభాష = సూర్యునిచే వచ్చిన భాష, వాని = అయగ్నిమిత్రుని, అంధమున్ = గ్రుడ్డితనమును, రాతియ్యగ = నాశపఱుచగా, అది-ఆభాష, ఆంధ్రమనుంచు = ఆంధ్రభాషయనుచు, బరువడినందెక్ = భూమియందు ప్రసిద్ధి బొందెను.

తాత్పర్యము :- సూర్యానుగ్రహముచేవచ్చిన భాషా ప్రభావమువల్ల అగ్నిమిత్రునికి గుర్డితనముపోయి కనులు ప్రకాశించెను. ఇవ్విధమున సూర్యునినుంచి వచ్చిన భాష వాని గుర్డితనమును నాశపఱచినదానిచే నాభాష లోక మునందు అంధ్రభాషయను పేరు గలిగి ప్రసిద్ధిబొందెను. మఱియు చకార్యణీయనువారు భాషాకల్పచంద్రికా యను గ్రంథమునందు అంధ్రభాషను గుఱించి నిటుల నుడువుదురు.

పద్యము. జలమండబండిలోనీశ్వర గరిమచేపంచ
ద్రొమ్ముల నాంధ్రబుడికమగుచి । భాగురాంశుల బొరగు భూ
లోకశ్రేణిలలో మూలనరకుసరములొసరడించి వేదవేదాంత
భావార్థబ్రహ్మాలను నాంధ్రభాషఫలములను భూసురలు
లెంక । ఆదిత్యము గరణిన్ నాంధ్రిత్వముగడినా నగ్ని మిత్రు
నగ్ని కుహరుచేత । బాగుండ్రగద్దిలోభూర్గుచుండు నాగు
ర్జొవ్వి జలలహరి గరిమబొరగు । భాగిండ్లగ్రద్దినిమొరెయు
జృమ్మెన్మదరించు । సర్వజరణిశాపమణగదెంప । కోడగ
మర్యాద దిఙ్ముఖములనొరంగ । పుడమి నాంధ్రభాషజొవ్వి
పరగడించె ॥

అర్థము:- జలమండబండిలో=నీటిసూగడయనంబడు భూలోకమునందు, ఈశ్వరగరిమచే=ఈశ్వరాజ్ఞచేత, పంచ ద్రొమ్ముల=ఐదుశాఖలుగల, ఆంధ్రబుడిక=అంధ్రభాషయను వృక్షము, మొగచి=బుట్టి, భూలోకశ్రేణిలలో=భూలోక

దేశములయందు, భాగురాంశులబొరగు = సూర్యకిరణముల వలె, మూలనర కుసురములు = వేరులశాఖలు, ఒసరడించి= వ్యాపించినిలిచి, వేదవేదాంత భావార్థ బృహ్మలను = వేద వేదాంతముల నైజార్థ బోధలనెడి ఆంధ్రిభాష ఫలములను ఆంధ్రిభాషావృక్షమునందు బుట్టిన గ్రంథములనెడి ఫలము లను, భూసురులు = బ్రాహ్మణులు, లెంక = రుచిమూచునట్లు, ఆదిత్యమగరిణి = ఆదిత్య బురుషుని యను గ్రి హ ము చే, ఆంధ్రత్వముగుడిన = ఆంధ్రుడను పేరుబొందిన, ఆయగ్ని మిత్రుని = ప్రసిద్ధుడగు నాయగ్నిమిత్రుడనువానియొక్క, అగ్ని కుహరచేత = అగ్నిస్థానమైన వాక్కుచేత, భాగుండ్లగ్రద్దినై = స్వర్గమునందు, భూగురుచుండు = పరివహించుచుండు, నాగు జోవ్వి జలలహరి గరిమబొరగు = ప్రసిద్ధమైన, దేవగంగా ప్రవాహమహిమలనుంబోలు, భాగిండ్లగ్రద్దిని = నక్షత్రిమండ లస్థానమును, మెరయజ్మమ్మిదిరించి = అతిక్రిమించి వ్యాపరిం చునట్లు, సర్వజరణిబాపము = ఈ యాంధ్రిభాషననుసరించి యుండు సర్వజనపాపమును, అణగదెంప = నాశనముజేయునట్టి ఆంధ్రిభాషాజోవ్వి = ఆంధ్రిభాషాయను గంగాప్రవాహము, భుజమిల = భూమియందు, కోడగమర్యాద దిఙ్మ్మఖములనో రంగ = దేశమున సీమాసానమునందుండు దశదిక్కులముఖము లను కొరుసునట్లు, పరగడించె = పరివహించెను.

తాత్పర్యము:- భూలోకమునందీశ్వరాజ్ఞచే నైదుశా ఖలుగల యాంధ్రభాషాయనువృక్షముబుట్టి, సూర్యకిరణము

లెట్లు భూలోకమునంతయు వ్యాపరించునో నటువలె సకల దేశములయందును వేరూరి వేదములు మఱియు ఉపనిషత్తులు మున్నగువాని యర్థరహస్యబోధకములనియెడి ఆంధ్రభాషా వృక్షముయొక్క ఫలములను గ్రంథములయొక్క సారమును అనగా ఆంధ్రభాషచే రచింపఁబడియుండు రహస్యగ్రంథసార ములను బ్రాహ్మణులు చదివి సంస్కృతగ్రంథముల సారము వలెనుండునని సంతోషించునట్లు స్వర్గమునందు ప్రవహించు గంగాపరివాహమువలె సూర్యానుగ్రహముచే నాంధ్రత్వ మును బొందిన యగ్నిమిత్రుని వాక్కునుంచి ప్రవహించు చుండు యాంధ్రభాషయను గంగాప్రవాహము నక్షత్రమండ లస్థానముల నతిక్రమించి వ్యాపకమైయుండునో యన్నట్లు దిఙ్ముఖములను కొరసుకొని యాంధ్రభాష ననుసరించువారి పాపములను నాశనముజేయునట్లు ప్రవహించెను.

(పండిత టి. సుబ్బరాయశాస్త్రిగారు బెంగుళూరు నుండ ప్రకటించిన భౌతికకళానిధియను పత్రిక 1-2 సంపుట ములనుండి యుద్ధృతము.)

దీనినిఁబట్టి యుగములనుండి యాంధ్రభాష వర్ధిల్లు చున్నట్లు కనఁబడుచున్నది. ఇందలిపద్యముల లక్షణముకాని పదముల యర్థముకాని మనకుఁ బరిచయములేనిది. సీస పద్యము లెన్నిదినములనుండియో వ్రాయుచున్నట్లు కనఁబడు చున్నది. కొంద ఱాధునికచరిత్రకారు లిది కేవలము కల్పిత

మందురు. పూర్వకాలమువారెవ్వరైన మన పూర్వవాఙ్మయచరిత్రమును దాళపత్రములపై వ్రాసియుండవచ్చును. మన కిప్పు డభూతచర్యలవలెఁ గన్పట్టుచున్న పైవిషయములు నిశ్చయమని మనము వాదింపలేము. అవి నిశ్చయచరిత్రములో – కల్పితములో – మన మూహించుటకైన వీలులేదు. అవి సత్యమని నిర్ణయించుటకు మనకెట్టి యధికారములేదో, అసత్యములని సిద్ధాంతమొనర్చుటకు నట్టి యధికారములేదు. నిశ్చయముగ నట్టిది మన ప్రాచీన వాఙ్మయచరిత్రము. అది మన పూర్వులు వాస్తవముగ వ్రాసియుందు రనుకొనుఁడు. దానిని బలపఱచుటకుఁ దగిన యాధారములు లేవని మనము కొట్టివేయుట ప్రమాదముకాదా? అవి కల్పితములనుటకుఁ దగిన సాక్ష్యమున్నచో మన మది కాదనవచ్చును. కాని మనకుఁ దెలియదుకావున మన మాపూర్వవృత్తాంత మసత్య మందుమనుట న్యాయముకానేరదు. మనవారు చిరకాలము నుండి చరిత్రల కభూతచర్యలు కలిపి వ్రాయుచువచ్చిరి. వాని కితిహాసము లని నామకరణముంచిరి. అవి వారు ప్రయో జనాంతరము లపేక్షించి యట్లుచేసికో – సత్యముగ నట్టివిశే షములు, నాశ్చర్యములును బూర్వముండెడివో – మన పౌరాణికయుగ మంతయు నట్టివిశేషములతో నుండెనో నిర్ణయించుట మనకు దుస్సాధ్యము. రావణుఁడున్నట్లు శాస నములులేవు. రాముఁడు పరిపాలన మొనరించిన గుర్తులు లేవు. కావున రామాయణకథ యసత్యమందుమా? రామా

యణమునం దెంతసత్యముగ జరిగినకథ యున్నదో – ఎంత వాల్మీకి బుద్ధిజనితమైన కావ్యమో ఎవ్వరు చెప్పఁగలరు? వాల్మీకిని సంస్కృతమున కాదికవి యందురు. అదిసత్యమా? అట్లయిన-చో వేదముల యందున్న ఛందోబద్ధమైన శ్లోకముల కేమిగతి? శ్రీరామచంద్రమూర్తి చారిత్రము సత్యమని యాసేతుహిమాచలపర్యంత మిన్ని వేల సంవత్సరములకుఁ బిమ్మటఁగూడఁ బ్రతిమానవుని నాలుకచివరను – ప్రతి హిం దువుని హృదయసీమ – నాక్రమించుకొని రాజ్యము చేయు చున్నది. రామచంద్రమూర్తిని నేఁడు నెడలఁగొట్టి యెవ్వరు కాదనఁగలరు? రామాయణము సత్యముగఁ గల్పితకావ్య మైనను మనకది చరిత్రకంటె నధికసత్యమువలెఁ గన్పట్టుచు న్నది. అట్లే పై కథయందలి సత్యాసత్యములను నిర్ణయిం చుట దుస్తరము. దీనినిఁబట్టి చిరకాలమునుండి యాంధ్ర భాష వర్ధిల్లుచుండి యుండవలెనని మనము ప్రారంభమున నిర్ణయించుకొనిన సూత్రము సత్యబద్ధమని నమ్మవలసియు న్నది. లేనియెడల నిట్టిచరిత్రము పుట్టుటకు హేతువు లేదు. కల్పించినవారికి లాభమును గనఁబడదు. నే నీభౌతికకళానిధి పత్రికల నెంతయో కష్టపడి సంపాదించి చదివి విమర్శించి నాబుద్ధికిఁ దోఁచిన యభిప్రాయములతో నివి ప్రకటించిన లాభమని ప్రాసితిని. ఈ పత్రిక ప్రకటించిన శ్రీసుబ్బారాయ శాస్త్రిగారిని నే నొకసారి చూచితిని. వారుపన్యసింపఁ దణు కులో వినియుంటిని. వా రద్భుతమైన పాండిత్యము కలవార

నియు ననేక నూతన విషయముల నెఱిఁగినవారనియుఁ దలం చితిని. వారి మాటలయందు నాకు విశ్వాస ముండెను. ఇవి యూనడుమఁ గవుల చరిత్రమును దిరిగి ముద్రించి ప్రకటించిన శ్రీ. రా. వీరేశలింగముపంతులవారికి వారి కోరికపై నిచ్చి యుంటిని. ఆసంగతి వారు తమ గ్రంథములో నంగీకరిం పలేదు. కాని వారు వి - పరిశీలించిరో - పరిశీలింప కరో - యుగములు శాస్త్రములు మున్నగు ప్రసంగము లుండుటనో - వారిమతాభిప్రాయములకు నైరుధ్య ములనిరో - ఇవియన్నియు మనయిప్పటి పండితులకల్పనములని కొట్టివేసినారు. మనభాష యతిప్రాచీనమైన దని మాపుట కిట్లు మనవారు కల్పించి రీగ్రంథము లని తామె స్వయముగఁ జూచినట్లు నిర్ణయించినారు.

ఒక్క-సందేహము పొడముచున్నది. ఇట్లు కల్పించిన వారికి లాభ ముండవలెనుగదా! అది యేదిరో సరిగఁ జర్చించి నిర్ణయింపలేకపోయిరి. ఇప్పుడు మనమిట్లు చరిత్ర తెలియక చిక్కు-పడుదుమని వారెఱుంగరు. 'ఖేచర కిరణాగ్ని డగ్గిబోడరముచే' నని యొక వెట్టిపద్యమును శ్రీసుబ్బారాయ శాస్త్రిగారో - విశ్వేశ్వరభట్టాచార్యులనారో - కల్పించు టకుఁ దగిన కారణములు లేవు. అట్లు కల్పించినంతమాత్ర మున మనభాష యతిప్రాచీనమైపోవు ననుకొనునంతటి వెఱ్ఱివారును గారు. కావునఁ దగినంత వ్యతి రేక నిదర్శనములు బలవత్తరమైనవి కన్పడువఱకును మనము

దొరకిన ప్రాచీనాధారములఁగాని, సంప్రదాయముగ వచ్చు కథలనుగాని, నిరాకరించుట ప్రమాదము. కథలు సంపూర్ణముగ సత్యములుకాక యానోట నానోట వృద్ధియై, వారి యనేకాభూతచర్యోపేతములై పోవుట చూచుచున్నాము. గ్రంథస్థము కానికథలు మారిపోవుట సహజము. మానవుఁడసత్యప్రియుఁడు – అనఁగాఁ దనమిత్రులకుఁ దాను వినినసంగతులకు రంగువేసిచూపు స్వభావము కలవాఁడు. కవి యంతకంటె నసత్యప్రియుఁడు. కావునసే సంప్రదాయముగ వచ్చు కథలు గావ్యములవలె రంగుతోఁ బ్రదర్శితమగుచుండును. అంతమాత్రమున నట్టి కథలును, గావ్యములును, సత్యబద్ధములు కావని చరిత్రకారులు నిరాకరించుట విశేషముకాదు. అట్టి కథలయందును గావ్యములయందును సత్యచరిత్రమును గనుగొని విమర్శించి చరిత్ర కుపయోగపఱచుకొనువాఁడు బుద్ధిమంతుఁడు.

అథర్వణుఁడు.

అథర్వణుఁడును వేములవాడ భీమకవియు సమకాలికు లని యొక వాదము కలదు. అథర్వణుఁడు వంత పూర్వుఁడు కాఁడని శ్రీవిశేశలింగముపంతులుగారి యభిప్రాయము. అథర్వణుఁడు వ్రాసిన వ్యాకరణమును తెరచిచూడు. అందుఁ దానిచివర "పరిమాణమకలంకస్య పూజ్యపాదస్య" అని వ్రాసియున్నాఁడు. ఇది యాధారముగాఁ దీసికొని "పూజ్యపాద" శబ్దమునకు గురువని యర్థము చేసి కర్ణాటక భాషలో నొక

MEMORIAL LIBRARY G.R. NARLA P.P.R.I. ACC. NO.

వ్యాకరణము వ్రాసిన యకలంకభట్టు పాణినీయాదుల ననుసరించి యాతఁడు క్రీ. శ. 1604 వ సంవత్సరమునకుఁ బిమ్మటివాఁడనిరి. ఇది కల్పిత మనిరి. అకలంకభట్టు అకలంకయోగి శిష్యుఁడనని యాతఁడు చెప్పుకొనుచుండఁగా నా శ్లోకమునకు విపరీతార్థము చేసిరి. అకలంకయోగి, అకలంకముని, అకలంకభట్టు లందఱు నొకరేయని శ్లోకమునకు విపరీతార్థము నొనరించిరి. ఆంధ్రశబ్దచింతామణివంటి సూత్రము లకలంకభట్టు వ్యాకరణమునఁ గలవనియు నకలంకభట్టు వ్యాకరణమును జూచియే వికృతి వివేకము కల్పించి వ్రాసిరనియు వారి వాదము. నన్నయ వ్రాసిన యాంధ్రశబ్దచింతామణి ననుసరించి యకలంకభట్టొక గ్రంథము వ్రాసె ననుకొందము. లేదా యాంధ్రశబ్దచింతామణినే యకలంకభట్టు గ్రంథమును జూచి బాలసరస్వతి కల్పించె నందము. లేదా యివి రెండును సంస్కృతవ్యాకరణమగు సిద్ధాంతకౌముదినిఁ బోలియుంట నిరువురును వేఱువేఱుగా సంస్కృతవ్యాకరణానుసారము రచియించియుందు రనుకొందము. ఏమైనను బోలిక యిసుమంతయులేని వికృతి వివేకమీయకలంకభట్టు గ్రంథమునుజూచి వ్రాసిరనుట యేమిసరసము?

ఇంతకు భట్టాకలంకుఁడు వ్రాసి స్తుతించిన యకలంకమునిగాక వ్యాకర్త మఱియొక యకలంకుఁడు కలఁడు. అతఁడు చాల ప్రాచీనుఁడు. *

---

* Akalanka a Jain teacher from Sravana Belagola, who had been educated at the Baudha



శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులు

ชีวิตา

క్రీ. శ. 788 లో నొక యకలంకుఁడు, విద్యాధికుఁడు హేమశీతలుఁ డను పల్లవరాజుకడ బౌద్ధుల నోడించినవాఁడు, పొనటంగా బౌద్ధకళాశాలలో విద్యనభ్యసించిన పఱిబలుఁడు, కలఁడని తెలియుచున్నది. అథర్వణుఁడు చెప్పిన యకలంకుఁ డీతఁడేల కాఁగూడదు?

ఇదిగాక ప్రాకృతవ్యాకర్తలలోఁ బూజ్యపాదుఁడు నకలంకుఁడును ప్రాచీనులు. వీరి నిరువుర స్తుతించుట జైన వ్యాకర్తల కాచారము. క్రీ. శ. 1490 లో రచియించిన "బౌదార్యచింతామణి" యను ప్రాకృత వ్యాకరణమునఁ దత్కర్త యగు శ్రుతిసాగరుఁ డను నాతఁడిట్లు వ్రాయుచున్నాఁడు.

"సమంతభద్రై రపిపూజ్యపాదైః కలంకముక్తైరకలం కదేవైః। యదుక్త మప్రాకృత మర్థసారమ్ తథా ప్రాకృతమ్ చ శ్రుతసాగరేణ। శ్రీపూజ్యపాదసూరి ర్విద్యానంద సమంత భద్రగురుః। శ్రీమదకలంకదేవో జినదేవో మంగళందిశతు॥

శ్రీపూజ్యపాద నకలంకసమంతభద్ర
శ్రీకుందకుంద జినచంద్ర విశాఖసంజ్ఞా

College of Ponatanga (near Tiruvathur south of Kanchi) disputed in the year A. D. 788 with the Buddhists at Kanchi in the presence of Buddhist king of the Pallavas, Hemasitala" 265 Sewell's Antiquities vol. II.

శ్రీమాఘనంది శివకోటిశివాయ నాఖ్యాః
విద్యాదనంది గురవశ్శమీ దిశంతు॥,

ఈ గ్రంథము శ్రీ పరవస్తు రంగాచార్యులవారి విశాఖ పట్టనార్వ గ్రంథాలయమున నున్నది. *

జైనుల కీక్రింది ప్రార్థన శ్లోకము చిరకాలమునుండి వాడుకలో నున్నది.

శ్లో॥ ప్రమాణమకలంకస్య పూజ్యపాదస్య శాసనమ్
ద్విసంధానక వేఃకావ్యమ్ రత్నత్రయ మిదంస్మృతమ్

ఇందలి యకలంకుఁడు 8 వ శతాబ్దమువాఁడైనట్లే పూజ్యపాదుఁడుకూడఁ బ్రాచీనుఁడునాఁడు. అతఁడు ప్రసిద్ధ వ్యాకర్త * ఈ పూజ్యపాదుని కాలమునుగాని పై యకలం

---

* ప్రబంధరత్నావళి పీఠిక పుట 5.

* Pujyapada also called Devanandi belongs to the end of the 5th century as he appears to have been preceptor to the ganga king and author Durvinita, who ruled from Talkad A. D. 482—522. He was a Jaina Muni or anchorite, who practised yoga and was belived to have acquired the extraordinary physic powers, which yogi's claim. He is said to have visited Behar. He wrote a Jaina Philosophy; but his fame rests on his grammatical works. He not only wrote

కుని కాలమునుగాని యెప్పుడో చర్చింపకుండ శ్రీ పంతులు గారు 17 వ శతాబ్దాది నున్నవారని సాహసించి వ్రాసిరి. నిర్ధారితమైన 5 వ శతాబ్దమునందలి పూజ్యపాదుని 8 వ శతాబ్దమునందలి యకలంకుని 17 వ శతాబ్దాదికి గెంటఁగలిగిన శ్రీ పంతులవారు 10–11 శతాబ్దములలో నుండుటకు వీలున్న యథర్వణుని 17వ శతాబ్దమునకుఁ ద్రోసివేయుటలో నంత యథర్మము పైకి గోచరింపదుకదా!

ప్రసిద్ధులైన యీ యకలంక పూజ్యపాదులనే మన యథర్వణుఁడును బేర్కొనియుండవలయును కాని 17 వ శతాబ్దాది నున్నవానినే పేర్కొనెనని నిశ్చయించుట ప్రమాదమని తోఁచుచున్నది. పోనిం డీనాఁడ మిట్లుండనిండు. అథర్వణుఁడు తనగ్రంథములలోఁ బూర్వకవుల వర్ణించియున్నాఁడు.

త్రిలింగశబ్దానుశాసనమునకుఁ[1] బూర్వము బృహస్పతి, కాణ్వుఁడు, హేమచంద్రుఁడు, పుష్పదంతుఁడు, రావణుఁడు, గౌతముఁడు, ధర్మరాజు, మొదలైనవారు

---

a commentory on Panini called "Sabdavatara," but he composed a Sanskrit grammar of his own, entitled Jainendra which obtained great repute."
E. P. Rice, Kan. Lit.

(1) బార్హస్పత్యానిసర్వాణీకాణ్వం వ్యాకరణమ్ విదఁ
కరోమ్యథర్వణం శబ్దం సర్వలక్షణలక్షితమ్.
త్రిలింగశబ్దానుశాసనము.

తెలుఁగువ్యాకరణములు వ్రాసిరని యథర్వణుఁడు చెప్పుచున్నాఁడు. ఇదియు నసత్యమని శ్రీ పంతులుగారు నిరాకరించినారు.

మండ లక్ష్మీనృసింహాకవి తన యాంధ్రకౌముదిలోఁ గూడఁ గొందఱు [2]ప్రాచీనాంధ్రవ్యాకర్తలఁ బేర్కొనియున్నాఁడు. అధోక్షజుఁడను మఱియొక వ్యాకర్తకూడఁ[3] గొందఱఁ బేర్కొనినాఁడు.[4]

ఇందఱుపండితులు – వేఱువేఱు కాలములయందున్న పండితులు – మనకంటె బొపభీతి గలదినములలోఁ బుట్టినవారు – ద్వైవము, ఇహము, పరము, కలదని నమ్మకముకలవారు, జన్మాంతరమున్నది, కర్మకుఁ దగిన శిక్షగలదు, అసత్యము మహాదోష మని నమ్మువారు – పై గ్రంథకర్తలపేర్లు

---

(2) అథర్వణాని కాణ్వాని బార్హస్పత్యానిసంవిదఁ.
కాముదీమాంధ్రిశబ్దానాం సూత్రాణిచ కగోమ్యహమ్.
ఆంధ్రకౌముది.

(3) వాక్పతిం పుష్పదంతంచ। కాణ్వం సోమ మథర్వణమ్.
హేమచంద్రం నమస్కృత్య। వక్ష్యేధోక్షజభక్కికాం.
ఆధోక్షజభక్కికలు.

(4) పాల్కురికి సోమన్న పండితారాధ్యచరిత్రములో 6 వ పుటలో "నీతులుగాన యని యతిగణోక్తి। ని మును బ్రాసోవా యనియు యతిర్వ్యా
య।నియు జెప్పు ఛందోవినిహితోక్తి కాన। ప్రాసమైనను యతిపై వడియైన దేసిగానిలిపి యాధిప్రాసనియతి" చెప్పెదనని 12 వ శతాబ్దమున లక్షణగ్రంథము లున్నట్లు చెప్పెను. అవి ఏవి? ఆంధ్రశబ్దచింతామణియా?

కల్పించినారా? ఇంతమంది కేమిలాభమున్నదని యసత్యము లాడినారు? 19 వ శతాబ్దములో కాల్డువెల్లుగారో శేషగిరి శాస్త్రిగారో పుట్టి యజువమునుండి యాంధ్రము పుట్టినదన, న్ధాంధ్రము తమిళముకంటె ప్రాచీనమైనదని మనసంతతివారు బుజువుచేయుట కాధారములుండవనియు, మనభాషకూడ దమిళమువలె బురాతనభాషయే యని చెప్పుకొనవచ్చు ననియు నీ సృష్టి నొనర్చిరా? ఎంత వింత!

అజ్ఞానముచే జరిత్రజ్ఞానములేక పైవారందఱు ప్రబ్రహ్మతో దుల్యులని మన పూర్వులు పొగడిరందము. వారిపేర్లు తమకుఁ బూర్వ లెవ్వరో వాగ్యంగా వానిని వీరు గుర్తిడితన మునఁ ప్రతిధ్వనించిరందమా? మన పూర్వులు సృష్టికర్త లగుట కిష్టములేక యజ్ఞానులని మనము శ్రీ వీరేశలింగము పంతులుగారి వాదము ననుసరించి కొంతకాలమైన నమ్ముటకు వీలు కలుగుటలేదు. వారి యజ్ఞానదోషారోపణమునకును ప్రతిబంధకములు లేకపోలేదు.

పైని మనవారు పేర్కొనిన పురుషులు కాల్పనికులు గాఁ గనఁబడుటలేదు. వారు ప్రాసిన వ్యాకరణములును గొన్ని కానవచ్చుచున్నవి. చిత్రమేమనఁగా? నవి ప్రాకృత వ్యాకరణములు. వారు ప్రాసిన యాంధ్రవ్యాకరణములు పోయియుండవలెను. లేదా ప్రాకృతమే పూర్వ మాంధ్రమై యుండవలెనని మన మనుకొనినమాట సత్యము కావలెను.

ఎలకూచి బాలసరస్వతి షడ్భాషావివరణము మున్నగు గ్రంథములఁ బరిశీలించి ముందావిషయము నిర్ణయించుకొనవలసియున్నది. ప్రస్తుత మొక్కవిషయము చెప్పుచున్నాను. అధోక్షజభక్తికలలో బృహస్పతి శారదాదర్పణము, కాణ్వనివ్యాకరణము, పేర్కొనియున్నాఁడు. పేర్కొనుటయే కాదు. ఆ గ్రంథములనుండి సూత్రము లెత్తివ్రాసి విమర్శించియున్నాఁడు. ఇప్పుడేమందురు? అధోక్షజునినాఁటి కాగ్రంథములుండియుండవలెను. "పుష్పదంతః సాహిత్యకౌముద్యాం" అని సూత్రమిచ్చుచున్న యధోక్షజుని ప్రాఁతతాటియాకుల వ్రాఁతల నమ్మ్నదురా? శ్రీ వీరేశలింగము పంతులుగారిదియంతయు మన పండితులకల్పన మన్న యాధారశూన్యములగు నచ్చుకాగితముల మెచ్చుకొందురా? *

---

* ఈ సంగతి పాఠకులే స్వయముగఁ జూచుకొనుటకుఁ గొన్ని ప్రాచీన సూత్రములఁ జూపుచున్నాను. ఇవి యౌపవిభక్తికములనుగూర్చిన సూత్రములు. కావునఁ గాణ్వపుష్పదంతులు మొదలగు వ్యాకర్త లాంధ్రవ్యాకరణములనే వ్రాసిరని తెలియుమయగాక! ఔపవిభక్తికములు సంస్కృతమున లేవు.

"అధాపశాబ్దిక్యాదిప్రసంగః"

కాణ్వాః॥ సర్వపదవ్యాపిన్యాః ఔపశాబ్దిక్యావృత్తేః కిం వాలక్షణమ్ కింతుసంపృష్టి శబ్దార్థస్యకేవలాంధ్రే "తిరుగు" ఇతితద్ధర్మక్రియాయాశ్మిలావాచక "కలి" శబ్దె పరేసతి - తిరుగలి ఇతి స్థితె, తత్ర్పికవర్ణలోపాత్తిరుగలీతికేనసూత్రేణజాతం॥

ఏతల్లక్షణం జ్ఞేయం॥ తత్ర

హేమచంద్రః - సూత్రం: - టస్యోపశాబ్దిక్యాం ద్వ్యత్వమాదేః

నా విశ్వాస మిన్ని నిదర్శనములుండుటచే గొన్ని లక్షణగ్రంథములు పురాతనము లుండియుండవలె ననియే!

నన్నయకుఁబూర్వ మిందఱు లాక్షణికులుండుటచే లక్ష్యగ్రంథములు నుండియుండవలెను. లేదా భాషాతత్త్వ వేత్తలు వాడుకభాషకే వ్యాకరణములు ప్రాసియుండవ చ్చును. వాడుకభాషలోఁగూడ వ్యాకరణమున్నది. ఆ వ్యా కరణమునకు స్వరూపమిచ్చి గ్రంథస్థ మొనరించుటయే వారి పనియై యుండెనేమో?

వృత్తిః :- ఔపశాబ్దిక్యాం వృత్తిఃశబ్దాభ్యక్షరాట్టస్యద్విత్వంభవతి యథా। పట్టపగలు। నట్టనడుమ। చిట్టచిగురిత్యాది॥

సూత్రం॥ ప్రతిషేధార్థిః॥

వృత్తిఃఁ॥ నిషేధార్థే గివర్ణాదేశః॥ రాముఁడు గీముఁడు విభీషణుఁడు గిభీషణుఁడు ఇత్యాది॥

*　　*　　*

సూత్రం॥ తుచ్ఛార్థేఁడు జొ, లు గామాంత్రణే.

వృత్తిఃఁ॥ తుచ్ఛార్థే విద్యమాన 'గాడు' శబ్దడువర్ణకస్య ఆమంత్రణే సంబుద్ధి క్సాత్॥

ఊ॥ ఓరి శేషిగా! ఓరి కుప్పిగా! ఓరి ఉపాధ్యాయిగా!

(గద్య) ఇత్యధోక్షజ విరచితాయాం భక్తికాయామాపశాబ్దిక్యాది ప్రసంగోనామషష్ఠఃఁ॥"

ఇట్లు తెలుఁగువ్యాకరణములు సూత్రములు, వృత్తులు; ఉదాహరణో పేతములు కన్పట్టుచుండఁగా నట్టిగ్రంథములన్నియుఁ గాల్పనికములనుటకంటె సన్యాయ మింకొక్కటి కనఁబడదు.

ఇంకఁగొన్ని చిన్నవిషయములమాత్రము చూపెదను. ఇన్ని లక్షణగ్రంథము లున్నట్లు కనఁబడుచున్నను మనకు నన్నయకుఁబూర్వపు దని నిశ్చయముగఁ జూపఁదగినది యొక్కపద్యమైన లేదా? అట్టివేమయిననున్నఁ జూతము.

మణగవిజయాదిత్యుని కాలమునఁ బెక్కు తెలుఁగు పద్యముల శాసనములు పాండురంగవిభుఁడు వేయించినవి.[1]

మధ్యాక్కరలు.

1. స్వస్త్రశ్రీ నృపాంకు శాత్యంత వత్సలసత్యత్రిణేత
విస్తరశ్రీ యుద్ధమల్లు డనవద్యవిఖ్యాతకీర్తి
ప్రస్తుత రాజాశ్రియుండు త్రిభువన భరణుండు సకల
వస్తుసమేతుండు రాజసల్ల భూనల్లభుండర్థి.

2. పరగంగ బెజనాడ కొమకుస్వామికి భక్తుఁడై గుడియు
నిరుపమమతి నృపథ్వాముఁ డెత్తించె నెగిదీర్చెమఠము
గొరగాలాకొరులించువిడిసి బృందంబుగొనియుండువారు
పరిగాక యబ్భరనాసి వర్చిన పాపంబుగొండ్రు.

3. వెలయంగ నియ్యెట్టుడస్సి మలిను రెవిడిసిన్న్రభోల
గల తానపతులును రాజు పట్టముంగట్టిన పతియు

---

1. ఈకాలమునందుఁ దప్పక తెలుగు వాఙ్మయము మిక్కిలి ప్రాముఖ్యదశకు వచ్చియుండవలెను.

నలయంబయ్యారల వెల్వరించిన నశ్వమేధంబు
ఫలముపేక్షించి నాలింగబడసిన పాపంబు దమకు.

4. జసనుతచేబ్రోలనుండి బెజవాడ జాత్రకువచ్చి
త్రిణయన సుతఁడొండుచోటు మెచ్చకతివిరియిన్నెలవ
యనఘుండు చేకొని యందుపర్త్యక్షమైయున్న నచ్చ
గని మల్లడెత్తించె గుడియును గార్తికేయునకు.

* * * * *

5. రమణతో బెజవాడకెల్ల బెడగును రక్షియుంగాను
దమతాత మల్లపరాజు వేర్వేఱుదానుగట్టించె
గ్రిమమున దానిక కలశమిడ్డట్లుగా మొగమాడు
వమరంగ శ్రీయుద్ధమల్లు డెత్తించె నమిత తేజుండు.

ఈ పైపద్యములు మధ్యాక్కరలు. ఇవి బెజవాడలో నున్న శ్రీమల్లేశ్వరస్వామి యాలయములో నున్నట్లు పరిషత్పత్రికాధిపతులు వ్రాయుచున్నారు. ఇప్పు డీశాసనము కొండక్రింద శివాలయములో నొకగదిలో నున్నది.[1] ఈశాసన ఫలకము నేను బ్రత్యక్షముగాఁ జూచియుంటిని. ఈశాసన కాలమును నిర్ణయించుచు శ్రీజయంతిరామయ్య పంతులుగారట్లు వ్రాసియున్నారు.[2]

---

1. పరిషత్పత్రిక సం 6. సం 2 చూడుఁడు.

(2) "♦♦అట్లయినచో మొదటిశాసనము గుణగవిజయాదిత్యుని రాజ్య కాలావసానదశయందు, అనఁగా 890 క్రైస్తవాబ్దప్రాంతమందును, రెండవది

ఇది శిలాశాసనము. క్రీ. శ. 890 ప్రాంతములఁ బుట్టి నది. శ్రీరామయ్యపంతులవా రిది నన్నయకుఁ బూర్వపు దని యేకదా నిర్ణయించిరి. ఇందలి పద్యములు మధ్యాక్కరలు. వీనిని నన్నయ యెక్కువుగ వాడియున్నాఁడు.

ఇఁక నన్నయకు సమకాలమునఁ బుట్టిన పద్యములఁ జూపెదను. ఈ క్రింద సీసమాలిక "దీర్ఘాసి" శాసనమునం దున్నది. ఇది చాలవఱకు నన్నయ సీసనియమములఁ బోలి యున్నది.

సీ. శ్రీశకునేండులు భూసతిపైశైల (౭)
(౯) నన్దాబ్జభవ (౯) సంఖ్య నొందవేంగి (శా॥ శ॥ ౯౯౭)
దేశంబుగిమిడియ గోసలగ్రిదిసింగి
దేశంబుమఱియొడ్డ దేశమనఁగ
జనిత భూపాలుర ననినొచ్చె చలమర్థి
గండడై నెగడిన మండలికుఁడు
భూసురవంశుండు వాసవనిభభోగి
బణపతిసౌజన్య గుణయుతుండు
'దీర్ఘాసి' భగవతి దేవిదేనాలయ

దీనికి నలువది యేఁబది సంవత్సరములకుఁ బిదపను బుట్టియుండవలయును. నన్న యభట్టారకుఁడు 1022 వ క్రైస్తవాబ్దమునఁ బట్టాభిషిక్తుఁడైన రాజరాజు నాస్థానకవి గాన నీశాసనములు వాగనుశాసనుకాలమునకంటె బూర్వము పుట్టినవియే యగును."

పరిషత్పత్రిక సం 6. సం 2. పుట 57.

మునముందటంగడు ఘనతరముగ
మండపమెత్తించె భండనవిజయుండు
గండగోపాలుం డఖండవర్తి
దీవియనెల్ల నద్దేవికిన్నెలం
దనమనోవల్లభి వనజనేత్రి
దీవియనెల్లెంబదామ్నవతియునునా (?)
క్షోణీనశశులుగలయంతకునుముదమున

ఆ. వె. గగనభూమిచంద్ర ఖరకరోదక శిఖి
మారుతాత్మమూర్తి మహిషమథన
యిష్టపూర్తిఫలము లెల్లకాలంబును
మెచ్చతోడ దమకు నిచ్చచుండ. *

ఈ శాసనము క్రీ.శ. 1075 లోఁ బుట్టినది. క్రీ.శ.1056 లో నున్న నన్నయ కిది సమకాలమునఁ బుట్టిన దనవచ్చును.

ప్రసిద్ధులగు పై యిర్వురు చరిత్రకారులును బ్రికటిం చిన పై శాసనములేగాక (నన్నయకుఁ బూర్వమున్న యుద్ధ మల్లుని శాసనమును, సమకాలమునఁ బుట్టిన దీర్ఘాసి శాసనము నుగాక యనేక ప్రాచీన శాసనములు పదోన్నతములై కన్ప ట్టుచున్నవి.

See Epigraphica Indica Vol. IV. pp. 316, 317. Inscription deciphered by Rao Saheb G. V. Ramamurty Pantulu gar, Parlakimidi.

(1) గణకవిజయాదిత్యుని కాలమునఁ బాండురంగ విభుఁడు నెల్లూరుమండలమున వేయించిన శాసనమునందుఁ దెలుఁగుపద్యము లున్నవి.

(2) చోడుఁడగు పుణ్యకుమారుఁడు క్రీ. శ. 750 లో నున్నట్లు చరిత్రకారు లభిప్రాయపడియున్నారు. ఈతని శాసనములు పద్యోపేతములై యున్నవి.

ఈ పై రెండు విషయములు నాంధ్రచరిత్రకారులగు శ్రీ చిలుకూరి వీరభద్రరావుపంతులుగారు చెప్పియున్నారు.*

ఇది యిట్లుండఁగా నెల్లూరిశాసనసంపుటములలోఁ బ్రాచీనాంధ్రలిపిలో క్రీ.శ. 6-9 శతాబ్దములయందలి యిరు వదిహేను శాసనములు తెలుఁగుపద్యసంకలితములని నే ననుమానించుచున్నాను.

సంఖ్య	3	ఒంగోలు తాలూకా
	29	,,
	40	,,
	64	,,
	9	కందుకూరు ,,

---

* Epigraphica Indica Vol .VI. p 123 note; Sasanum no. 384 of 1904; no. 405, 406, 408 of 1904; 393 of 1904; తుమకూరుశాసనములు Epigraphica Carnatica (ఆంధ్రులచరిత్రము, పూర్వయుగము 349 పుట చూడుఁడు.)

కడపటిశాసనము పల్లవులది. ఈ శాసనములు కొన్ని పగిలినవి. కొన్ని చెడిపోయినవి. అందువలన మూలములఁ జూడకుండ నాపద్యముల స్వరూపములు చెప్పుటకు వీలులేక పోయినది. ఇంకను బరిశోధకులు మూలములఁ బరీక్షించె దరుగాక!

ఇవి యన్నియును యుద్ధమల్లుని శాసనమును గొన్ని విషయములలోఁ బోలియున్నవి. లిపియేగాక కొన్నియొట్లు, పదములు, శాసనపద్ధతి, యిట్టి వన్నియుఁ బ్రాచీనపద్ధతి నున్నవి. శాసనము లన్నియు నన్నయకుఁ బూర్వముపుట్టినవే. నాయనుమానమునకుఁ గారణముగ నున్న యొక శాసనమును జూపెదను.

త్రిభువనాంకుశుఁడు కిట్టెపుదుర్గము, మున్నగు నిర్దిష్ట నామములు కనఁబడుచున్న యొక శాసనము నాకుఁ బద్యాపే తముగ స్థూలదృష్టికిఁ గనఁబడినది. ఇందలి శబ్దములు, బారణాసిని గోవులఁ జంపిన పాపమును బొందుదురని యున్నమాటలును, గొన్ని యుద్ధమల్లుని శాసనమును బోలియున్నవని నైని చెప్పియున్నాను. త్రిభువనాంకుశబిరుదము రెండవవిజయాదిత్యున కున్నది. *ఈ శాసనము నెల్లూరుమండలములో నద్దంకిలో నున్నది. తరువోజలగు శాసనభాగమును జూడుఁడు.

---

*క్రీ.శ. 799-843 చూడుఁడు. ఆంధ్రులచరిత్రము. పూర్వయుగముపుట 275(2) *ఈగుర్తుకలచోట సంయుక్తాక్షరములముందుపుటలో విడఁదీసితిమి.

తరువోజ.

(2) "పట్టంబుగట్టిన పృథమంబునేడు
బలరవం బొప్పగఁ బైలేచి శేన
పట్టంబుగట్టించి ప్రభుబంటర (యిన)
భండనసమ యుక్త పదువంశబోయ."

ఈ శాసనము లన్నియుఁ బునర్విమర్శన మొనర్చినచో క్రీ.శ. 6వ శతాబ్దము మొదలు మనమనేకాంధ్రపద్యముల శాసనములలోఁ జూడవచ్చునని నానమ్మకము.

లక్ష్యలక్షణగ్రంథములిన్ని కనఁబడుచుండఁగా నన్నయ యాదికవియనువాఁడు 10 వ శతాబ్దమున నుండఁజాలఁడు. ఈ శాసనసంపుటములలోఁ గొన్ని లిపిశాస్త్రజ్ఞులకుఁగూడఁ దెలియరాని శాసనములున్నవి. "శ్రీరామచంద్రమూర్తి గౌతమీమాహాత్మ్యము నిచ్చటఁజెప్పెను" అని యొకశాసన మున్నది. దీనికి బట్టరువర్తుగారు తప్పర్థము చెప్పియున్నారు. ఇవికూడఁ బరిశోధకులు పరిశీలింపవలసియున్నది.

నన్నెచోడుఁడు, సుమతి [జైనమునిఁ] గ్రాసినట్లుచెప్పుచున్న సుమతిశతకకర్త, వేములవాడ భీమకవి మున్నగువారు నన్నయకుఁబూర్వులని, పరులని వాదోపవాదములున్నవే

వర్ణములు కొంచెము మార్చితిమి. మూలము పుట 897 Nellore Inscriptions of Butterworth.

కాని సత్యము తేలలేదు. కావున నన్నయకుఁ బూర్వ మనేక యుగములనుండియో - బ్రాహ్మణముల కాలమునుండియో - ఆంధ్రభాషలో లక్ష్యలక్షణగ్రంథములున్నట్లును, శాసనాదు లవలన, బద్యరచన మున్నట్లును దెలియుచున్నది. కాని గ్రం థములు సంపూర్ణముగఁ జిక్కుటలేదు. అందువలన నేను మొదటఁజెప్పినట్లు నన్నయకుఁ బూర్వము మనభాషలో ననేక గ్రంథములు పుట్టి నశించియుండునని నిర్ణయించుకొనుటకు వీలు కలిగినది.

ఛాయలతోఁ బ్రబయత్నించిన యీ వ్యాసమునందు స్వరూపములు సరిగ నేర్పడకయుండును. నాచేతనైనట్లు నేను ప్రయత్నించిచూపితిని. బుద్ధిమంతులింతకంటె శ్రద్ధగాఁ బరిశీలించి యెక్కువ విషయములు కనుఁగొని సత్యనిర్ణయ మునకుఁ దోడ్పడుదురని నమ్మెచునాఁను.

ఎనిమిదవ ప్రకరణము.

నన్నయకుఁ బూర్వపు వాఙ్మయ మేలనశించినది?

నన్నయభట్టారకునకుఁ బూర్వము వాఙ్మయమున్నట్లంగీకరించిన మన మానాఙ్మయ మేల నశించినదో కారణములు చెప్పవలసియుండును. నన్నయకుఁ బూర్వము కవులుండిన నుందురుగాక లేకపోయినను లేకుందురుగాక. నన్నయకు సమీపమునన్నైనఁ గవులుండిరా? లేదా? అని మనము సర్వసాధారణముగాఁ బ్రశ్నించుకొనవచ్చును. నన్నయకుఁబూర్వమున్న వాఙ్మయము నశించుటకుఁ గల కారణముల నరయుదము. నన్నయకుఁ బూర్వమున్న వాఙ్మయము నశించుటకు నన్నయయే కొంతకారణము.*

(1) నన్నయయే కొంతకారణము.

ఎట్లు? నన్నయకాలమునం దథర్వణుఁడను కవియున్నట్లు మనము వినియున్నాము. ఆతఁడు భారతాదిగ్రంథములు రచియించినట్లు మనమెఱుంగుదుము. కాని యిదివఱకుఁ

---

* "పూర్వకాలమున ద్విపదకావ్యములు, రగడలు, ××× చాల వాడుకలో నుండెననియు నన్నయాదిమహాకవుల ప్రౌఢకావ్యములు జనించిన తోడనే యవి క్షీణించెననియు నేను దలఁచుచున్నాను." మా. రామకృష్ణ కవిగారి త్రిపురాంతకోదాహరణ పీఠిక చూడుఁడు 5 వ పుట.

చరిత్రకారులు పాశ్చాత్యుడగు బర్నెలు సిద్ధాంతమును నమ్మి యీతడు 12 వ శతాబ్దమువాడని నిర్ణయించుచుం డిరి. వీరియుక్తులఁ ద్రిలింగశబ్దానుశాసనము ననుసరించి కీ. శే. పాడి వేంకటస్వామిగారి గ్రంథస్థవిషయముల వలన నా వ్యాకరణము నన్నయకుఁ బూర్వపుదనుచున్నారు. * బర్నెలుగారి మాటలు ప్రమాదజనితములని తెలియుటవలన మన కిప్పటి కథర్వణుఁడు నన్నయకాలమువాఁడను జన్రశు తియే సత్యమని తోఁచుచున్నది. నన్నయనాఁటికున్న యాం ధ్రకవీశ్వరులగు నారాయణభట్టాదుల కావ్యములైన మనకు నిలిచియుండలేదు. అథర్వణుని భారతమైలి నన్నయమైలి వలెఁ ద్రాచీనముగఁ గానఁబడదు. కొన్ని ప్రాచీనకావ్యము లుకూడ మధురమైలికలిగి నూతనకావ్యములవలెఁ గానవ చ్చుటకూడఁ గలదు. అథర్వణుని భారతమునందలివని మన వారు చెప్పు పద్యములన్నియు నొక్కతీరునలేవు. ఆతఁడు జైనుఁడని కొంద ఱభిప్రాయపడుచున్నారు. రాజదర్శన మథ ర్వణునకుఁ గాకుండ నన్నయ చేసెననియు, భీమన రాఘవ పాండవీయము నణంచెననియుఁ గొందఱు చెప్పుచున్నారు. ఇది జన్రశుతి యనుకొని కొట్టివేయుదమనిన నప్పకవి, యహోబలపతి, మొదలగువా రీసంగతి గ్రంథస్థ మొనరించి యుండుటవలన నిది చిరకాలమునుండి ప్రజలు చెప్పుకొను చున్నట్లు కన్పట్టుచున్నది. రెండువందల సంవత్సరములకీనల

---

*(1) 2వ ఉగాది సంచిక (విరోధికృత్) పుట 211 చూడుఁడు.

నున్న వీరి మాటలఁ గొట్టివేయుదమనినఁ బింగళి సూరన్న కూడ భీమన రాఘవపాండవీయమును వ్రాసెనని చెప్పియున్నాఁడు. ఆ సంగతి తనపెద్దలనాటికే ప్రచారమున నున్నట్లు చెప్పియున్నాడు. శ్రీనాథుని "వచియింతు వేములవాడభీమన భంగి"యనువాక్యము ననుసరించి భీమన నన్నయకుఁ బూర్వుఁడను చరిత్రలుకూడఁ గలవు. ఈక్రింది పట్టికను బరీక్షింపుఁడు.

(1) నన్నయ 1 రాఘవాభ్యుదయము (రామకథ)
2. భారతము. (పాండవుల కథ)
3. చాముండికావిలాసము.
4. ఇంద్రవిజయము.
5. లక్షణసారము. (ఛందము)
6. ఆంధ్రశబ్దచింతామణి (వ్యాకరణము.)

నను గ్రంథము లాఱు వ్రాసినట్లు చెప్పుచున్నాఁడు. ఈ గ్రంథములలో భారతరామకథలేగాక, ఛందస్సు, వ్యాకరణమును గనఁబడుచున్నవి.

(2) అథర్వణుఁడు 1. భారతము. (పాండవులకథ)
2. త్రిలింగశబ్దానుశాసనము. (వ్యాకరణము)
3. అథర్వణచ్ఛందము. (ఛందస్సు)
4. వికృతినివేకము. (వృత్తి.)

మన కీతఁడు వ్రాసినటు తెలియుచున్నవి నాలుగు గ్రంథములు. అందవి సరిగ నన్నయగ్రాసిన గ్రంథములకుఁ

బ్రితులే. అనఁగా నిరువురు నొకేవిధమగు గ్రంథముల వ్రాసి యున్నారు. ఇరువురు ఛందము వ్రాసినారు. ఇరువురు వ్యాకరణము వ్రాసినారు. ఇరువురు భారతమును వ్రాసియున్నారు. అథర్వణుని త్రిలింగశబ్దానుశాసనమునకుఁ బ్రతిగ నన్నయ సకలభాషావాగనుశాసనబిరుదము కానవచ్చును. అథర్వణు నిది జైనభారతమనుట స్పష్టము.

(3) భీమకవి.

1. రాఘవపాండవవీయము. (రామపాండవకథలు)
2. భీమనఛందము.

అథర్వణుఁడు వ్రాసిన జైనభారతమునందలి శైలి గాని, మతభేదముకాని, నన్నయకాతనియెడ నాగ్రహకారణమైనను, భీమనయెడ నాతఁడు శివభక్తుడగుట మతభేదము కారణము కారాదు. భీమన రెండు కథలనుగలిపి సంస్కృతమునందలి గవిరాజమార్గమున రాఘవపాండవీయమును రచియించెను. రామపాండవకథలు వేఱుగ రచియించిన నన్నయకంటె భీమన రెండర్థముల కావ్యము ప్రశంసనార్హమైనది కాదా?

వీరిరువ్వురు నొకేవిధమగు గ్రంథములను వ్రాసినవారగుచున్నారు. నన్నయ తెలుఁగుభారతమను పేరిట్లో నారాయణభట్టు సాహాయ్యమున సంస్కృతభారతమునే

కొంచెము మార్చి వ్రాయఁగలిగెను. అంతకంటె సులభమైన యథర్వణభారతమున కాతఁడు భయపడియుండును. అథర్వణ చ్ఛందమునకుఁ బ్రతిగ లక్షణసారమును రచియించెను. అది వఱకొక లక్షణమున్నప్పుడుకాని నన్నయ "సారము" వ్రాయ నవసరములేదు. అదివఱకే సంస్కృతమునందున్న భాషువ పాండవీయమార్గమున భీమన వ్రాసిన రాఘవపాండవీయము కంటెఁ దన భారతరాఘవాభ్యుదయములు లొక్కగునని నన్నయ భయపడియుండును. వేములవాడ భీమకవి కవిజనా శ్రయకర్తయే యైనయెడల నాతఁడు జైనసంపర్కమున్న వాఁడని చెప్ప వీలగుచున్నది. కావున నన్నయపైనున్న చెడు వాడుకను బోఁగొట్టుటకుఁ బ్రబలతరాధారములు కావల యును. నన్నయపై సత్యప్రియులగు మనపూర్వ్య లవాంతర ములు కల్పించుటకు నన్నయ వారికి జ్ఞాతి కాఁడుగదా! అప్పకవి యహోబలపతులు నన్నయకు శత్రువులని మనము నిర్ణయింపలేము. కావున వారిమాటలు కేవలకల్పితములని కొట్టివేయుటకుఁ బ్రబలతర వ్యతిరేకనిదర్శనము లున్నప్పుడే కాని యిప్పుడు మన కధికారములేదని చెప్పవచ్చును. రాజా శ్రితులగు కవులాకాలమునందేకా దిప్పటికిఁ దమకంటెఁ బ్రబ లభాశాలుర భయమునను, నశక్తుల లాభమేమనియు, రాజ దర్శన మొనరింపఁ బ్రయత్నింపరు. దర్శన మటుండనిండు ప్రసంగవశమునైన రాజుకడ నితరకవి పేరెత్తరు. అట్లు చేసిన వారి ప్రతిభ తగ్గునని వారిభయము. ఇది మానవ

స్వభావము. నన్నయమాత్రము మానవుఁడుకాఁడా? ఒకవేళ నట్లు చేసియుండఁగూడదా? నిత్యసత్యవచనుఁడైనంతమాత్రమునఁ గనఁబడినవారికెల్ల నాత్మలాభమునువీడి రాజదర్శనము కలిగింప వలెనయున్నదా? రాజదర్శనము కలిగింప లేదని కవులకుఁ గోపము వచ్చియుండును. నన్నయ స్వలాభాపేక్షచేతనే యీపని మానియుండక పోవచ్చును. అన్యమతసహానము లేక దర్శనములు కలుగకపోఁగా కవు లది నన్నయమూలమునఁ గాలేదని భ్రాంతిపడి యాతని నిందించియుండవచ్చును. ఈనిందయే నన్నయపైఁ గాథల వలె ప్రాకియుండును. కావున జనశ్రుతియు నంతగా విశ్వాసార్హమునాని సైకథయు నన్నయ సమీప నాజ్ఞాయనాశన మునకుఁ గారణములఁ దెల్పునదియైయున్నది. నన్నయ నిశ్చయముగ నట్టి యకృత్య మొసరించెనని నేను తీర్మానించుట లేదు. చేసినఁ జేసియుండవచ్చును. ఆ కథకూడఁ గొంతవఱకు మన పూర్వగ్రంథ వినాశనమునకుఁ గారణములఁ జెప్పుచున్నదనియే నా యభిప్రాయము.

(2) తిక్కనసోమయాజి.

తిక్కన గణపతిదేవునికడకుఁబోయి భారతకథల వినుపించి, వాదమున నచ్చటి జైనుల నోడించి, వారిని గ్రంథములతో దేశమునకు దూరుల నొనర్చెననియు నా రమణసింహుని గ్రంథములుతక్క తక్కినవన్నియు నిరుపయోగములగునని శపియించిరనియుఁగూడఁ గథలు కన్పట్టుచున్నవి. కొన్ని విషయములు సిద్ధేశ్వరచరిత్రమునఁ దెలియుచున్నవి.

ఈ విషయములు చదివినప్పుడు పాఠకు లొక్క-సంగతి మనస్సులో నుంచుకొనవలసియున్నది. మన శంకర, నన్నయ, తిక్క-నాదు లాకాలమునం దీయన్యమతములనారి నాశనము నకుఁ గారకులగుట యిప్పుడు మనకుఁ గష్టముగను సహింప శక్యముకాని యకృత్యముగను, గన్పట్టినను వారిది దేశహిత్తై కమగు సుకృత్యముగనే తలంచి చేసిరి. దేశక్షేమముకొఱకు వా రీకార్యము మంచిదని తలంచి యొనర్చిరి. ఆకాలమునం దలి స్థితిగతులు వా రీకార్యములు చేయుటకుఁగల కారణ ములు, నప్పటి ప్రజలస్థితి, యీ మతవ్యాప్తివలనఁ గలుగు నష్టములును బరికించినవారి కాకార్యములు ప్రతిష్ఠాకరములు గను నుండెను. ఆ వివరములు తెలియకుండ విమర్శించువారి కవి యకృత్యములుగఁ గన్పట్టకపోవు. చారిత్రిక పురుషుల విమర్శించునప్పుడు చరిత్రకారుఁడప్పటి దేశకాలపాత్రముల మనమున నుంచుకొని చారిత్రకపాత్రల సానుభూతితో విమ ర్శింపవలెనని ధీమంతుల యభిప్రాయము. *

---

* "The historian essays hard and complex task, one of the hardest which can fall to any writer of prose. Its hardness consists in the fact that it is partly 'scientific' and partly 'literary,' and that neither part can be safely neglected by any writer who would really succeed as an historian. The historian must sift and weigh evidence with a scrupulosity which is

జైనులపై ద్వేషము.

మన పూర్వనాజ్ఞయ మదృశ్యమగుటకు మనము జైనులయెడఁ జూపిన శత్రుత్వము కారణమని పలుమారులు నుడివియున్నాము. ఇది సత్యమని నమ్మటకొక్క యుదాహరణము చాలియుండును. జైనకవులగు నథర్వణునికాని, పద్మకవినిఁగాని, జినేంద్రునిఁగాని, యాదికవులలోఁజేర్చి తెలుఁగు కవు లెవ్వరైన స్తుతించినారా?[1] వారిపేరు తలఁపెట్టినారా?

---

purely scientific; he must sternly refuse to exhibit as fact what is neither fancy or conjecture; he must subject his authorities to an enlightened and unsparing criticism. Along with this scientific and critical gift there must go intellectual qualities of a high and unusual kind. The historian must have power of imagination sufficient to enable him to sympathise with and understand periods far removed from his own. He must have the power of truthfully presenting characters with whom he cannot sympathise, and of stating opinions and allowing for beliefs which are not his; and he must do these things without any unnatural suppressions of his own individuality and convictions." p.77 Elements of Style (D. W. Rannie M. A.,)

---

1. 1700 కాణాదన పెద్దన స్తుతించెను. See p. 448. ఆం. క. చ. 1899

1590 తురగా రామకవి స్తుతించెను. See p. 319 ,,

వారి అథర్వణకారికలు, త్రిలింగశబ్దానుశాసనము, ఛంద మును, వాడుకొనిరి. వ్యాకర్తలొకరిద్ద అథర్వణుని పేరెత్తి నారు. వారీతని జైనుఁడని యెఱుఁగక స్తుతించిరో - కాక వారు భేదబుద్ధి లేనివారో - తెలియదు. అధ్యోక్షజుడొక్కఁ డథర్వణుని స్తుతించెను. ఇతడును జైనుఁడేమో తెలియదు. మండ లఙ్మీనృసింహకవి మొన్న మొన్నటివాఁడు. మత విద్వేషములే మన వాఙ్మయనాశనమునకుఁ గారణములైన వనుట కింతకంటె నేమినిదర్శనములు కావలెను? కావున జైనమతద్వేషమువలనఁగూడ ననన్నయకుఁ బూర్వపు వాఙ్మ యము నశించుటకు మూడవకారణముగాఁ జెప్పవచ్చును. లేనియెడలఁ బంపన్నవంటి జైనకవులు కన్నడదేశమునకు వలసపోయియుండరు.

(4) పురాణప్రీతి.

ఇదిగాక మనభారత భాగవత రామాయణములే మన పూర్వవాఙ్మయనాశనమునకుఁ గారణములని చెప్పనచ్చును. కొత్త యొకవింత ప్రీత యొకరోత యనుసామెత మనకు నూతనము కాదు. అదివఱకున్న వాఙ్మయముకంటె నార్యుల, బ్రాహ్మణుల వాఙ్మయము, వింతగాఁ గన్పట్టినది. అనఁగా సంస్కరింపఁబడిన సంస్కృతభాషలో వ్రాసిన వాఙ్మయము ప్రాకృతముల వాడుచున్న యార్యులగు నాంధ్రులకు వింతఁగాఁ గన్పట్టినది. *అదిగాక మనవారి పురాణప్రీతి వర్ణనాతీత

---

*పుట 27 వెనుకకుఁ జూడుఁడు.

మైనది. భారతభాగవతరామాయణముల ముందర నితరకావ్యములు సూర్యునిముందట దివ్వెటీల వంటివిగఁ దోఁచినవి. ఈ గ్రంథములయం దిప్పటికిని మనవారి ప్రీతి కన్పట్టుచున్నది. రెండుమూడువందల యేండ్లనుండి వ్రాసి నిలువయుంచిన తాళపత్రగ్రంథములను రమారమి యేఁబదియేండ్లనుండి ప్రభుత్వమువారును, ఏడెనిమిదేండ్లనుండి పరిషత్తువారును, రెండుమూడేండ్లనుండి ఆంధ్రపరిశోధకమహామండలివారును సంగ్రహించి సమీకరణ మొనర్చుచున్నారు. పరిషత్తువారికి దొరికిన గ్రంథములలో సగమిపురాణములే! ఆంధ్రపరిశోధకమహామండలివారికి దొరకిన యీ గ్రంథసంపుటములు తక్కిన గ్రంథములకు కెట్టింపుగలవు. ఇవి వ్రాసినచో నిహపరములున్నవని మనవారిభక్తి యితరగ్రంథముల వ్రాయనీయలేదు. పైగా రమారమి క్రీ.శ. 14వ శతాబ్దాంతమున నున్నట్లనుమానింప వీలున్నఁ గవిరాజసుఁడు నియమించిన కవిత్రయ వైరుధ్యమగు ప్రయోగము దూష్యమైనది. అందువలనఁ బండితులకు భారతము, భక్తులకు, వేదాంతులకు రామాయణ భాగవతములు ప్రమాణములై తెలుగులో నవి మాత్రమే వ్యాప్తినొంది తత్పూర్వగ్రంథములు నశించుటకుఁ గారణమైనవి. పూర్వమచ్చుయంత్రములు లేకపోవుటచే వ్రాఁతప్రతులు తిరిగి వ్రాసినప్పుడే రక్షణమగుచుండెను. ఒక గ్రంథము వ్యాప్తిగ్గి పుత్రికలు వ్రాయకున్నచోఁ గొన్ని పదులవత్సరములలో నది నశించెడిది. ఈ విధముగ నితర

కావ్యములయెడ నశ్రద్ధ కలుగుటవలన ననేక కావ్యములు నశించియుండును. రామాయణము వ్రాసినపుణ్యము- వ్రాసి నదే మరల వ్రాసి మిత్రులకు బంధుగులకు నిచ్చి గ్రంథదాన ములనలనఁ బుణ్యము సంపాదించుచుండిరి. ఇంకను దీరిక యున్నవారలు రామకోటి వ్రాసిరి. భారత భాగవత రామా యణములు వ్రాయునప్పటికే కొన్నివత్సరములు పట్టును. అందువలన వారు రామాయణాదులవలె నిహపరములీయఁ జాలని వనుకొనిన యుత్పాద్య (original) కావ్యములు విస్మ రించిరి. అవి యడుగునఁ బడినవి. ఇవియే నన్నయకుఁ బూర్వ మున్న స్వతంత్ర కావ్యములు నశించుటకు ముఖ్యకారణములు. మన మిప్పుడిట్లు పూర్వకావ్యములచరిత్రము తెలియక చిక్కు పడుదుమని వారికి దూరదృష్టి యుండదుకదా! ఒకవేళ నున్న దనుకొన్నను. వారికాలమునందే వా రేకావ్యములు నశిం చునో చెప్పఁజాలరు. వారికడ నున్న కావ్యములు ముందు వాను వ్రాసికొందురనియే వాను తలంచియుందురు.

(5) శైవ వైష్ణవ మతభేదములు.

ఇవిగాక మతవిప్లవములు పెక్కులు. శైవవాఙ్మయము చూచిన వైష్ణవుల కనిష్టము. వైష్ణవులవాఙ్మయము స్మార్తుల కనిష్టము. వా రొక యుపయోగకరమైన గ్రంథమును వ్రాసి నప్పుడు ప్రతిపక్షులు తమ మతపరముగా నింకొక గ్రంథమునే వ్రాసిరి. కాని యుపయోగకరమైన మొదటిగ్రంథము నాద

రింపవైరి. అనుసరణమగుట రెండవగ్రంథము నిరుపయోగమే యగుటఁ స్వభావము. కొందఱు శత్రుత్వముచేఁ బరమత గ్రంథముల నశింపఁజేయుటకూడ నున్నట్లు మన మూహింప నగును. వలసినయెడల విష్ణుచిత్తీయాది గ్రంథములయందే గాక చరిత్రమునందు నిట్టినిదర్శనములఁ జూపవచ్చును.

(6) మహమ్మదీయులు.

మహమ్మదీయులు 'కొరాను' వంటి పవిత్రగ్రంథ కర్తలు. వారికి గ్రంథప్రీతి పరమపవిత్రకార్యము. కాని మహమ్మదీయమతమునం దొక్కలోపముండెను. వారిమతము వారి గ్రంథములే పరమపవిత్రములు. తక్కిన వెట్టివైనను నాశన మొందవలసినదే! వారిదృష్టిలో హిందువులు కాఫరులు. విగ్రహారాధనము వారిమతమునకు వ్యతిరేకమైనది. వారికది నచ్చలేదు. కావున హిందువుల దేవాలయములను గ్రంథములను వారు తమ మతవ్యాప్తి కడ్డములని నిరసించిరి. నాశనమొనర్చిరి. అది వారొనర్చిన గొప్పయకృత్యము. రెండవ ప్రతాపరుద్రుని కాలమున మహమ్మదీయుల ప్రచార మాంధ్రదేశమునఁ బ్రబలినది. కాకతీయులనాఁటి వాఙ్మయ మునం దనేక గ్రంథములు వారి కాహుతిచ్చియుండి తీరవ లెను. మనకుఁ బ్రతాపరుద్రుని కాలమునాఁటి నాఙ్మయ మేమియుఁ గానవచ్చుటలేదు. దేశమునందు జైనశైవవైష్ణవ మతకర్తలున్నను గ్రంథములు పూర్ణముగ నశించుట కవి

కారణములు కాలేదు. ఆకఱలే యొండొరుల ఖండించు కొనుచు వ్రాసినప్పుడు కొంత గ్రంథజాలమును వృద్ధికూడఁ జేసినవి. కాని మహమ్మదీయప్రచారము చేసిన యపకారము వర్ణనాతీతము. వారు దేశమును జయించుట యొకయెత్తు. దేవాలయముల బ్రద్దలఁగొట్టుట యొకయెత్తు. ఇందువలన ననేకగ్రంథములకు నిలయములగు దేవాలయగ్రంథాగారము లీక్షాలమున నశించియుండును. ఐనను రాజమందిరముల యందుఁ గవుల గృహాములయందు నింకను గ్రంథములు మిగిలియుండవలెనుగదా! పేరుగల రాజమందిరములన్నియు, పేరాసగ తురకలే మ్రింగివైచిరి. దేవాలయములే పడగొట్టిన వారు రాజమందిరముల దూరకుందురా? ఇప్పుడు తంజావూరునందున్న పుస్తకాగారము కృష్ణరాయలభాండాగారములో రక్షణమొందిన భాగమని వాడుకకలదు. టిప్పుసుల్తాను మైసూరు రాజమందిరమునందలి గ్రంథజాలముతోఁ దనసై నికుల గుఱ్ఱముల గుగ్గిళ్లు వండించెనని చరిత్రలు* నుడువు చున్నవి. హైదరాలి మున్నగువారి దురంతచర్య లిచ్చట వర్ణింప నలవికాదు. అప్పటికిని వాఙ్మయప్రియులగు మనవారి గ్రంథము లన్నియు నశింప వీలులేకపోయినది.

(7) అజ్ఞానము.

ఇంకగవులయిండ్లకడ గ్రంథము లుండవలెను. అప్పుడు గ్రంథము లిప్పటివలె ధనసాధ్యములు కావు. ఎవ్వరైన

---

* See article in Royal Asiatic journal
(Selections by Higgimbotham & Co.)

లేఖకులకు గరిసెడు ధాన్యమిచ్చి గ్రంథములు వ్రాయించు కొనుటకుఁ గవులు ధనధాన్యవంతులుగా నుండరు. అందు వలన వారు శరీరకష్టమున కోర్చి దేశములు తిరిగి స్వయ ముగ గ్రంథములు వ్రాసికొనవలసియుండెను. అష్టకష్టముల కోర్చి గ్రంథసంపాదన మొనర్చుకొని తాను గవిత్వమో, వ్యాఖ్యానమో, లక్షణమో, వ్రాయుటకుఁ బూనుకొనవలసి యుండెను. ఇప్పటివలె నకారాది నిఘంటువులు, ప్రయోగ దర్పణములు "ఇండెక్సులు" వారికి లేవు. గ్రంథపరిశోధన మన దుష్కటకార్యముగ నుండెను. ప్రతాపరుద్రీయవ్యాఖ్య నొకపండితుఁడు ప్రతిదినము నాలుగు క్రోశముల దూరమున నున్న గ్రామమునకుఁ బోయి గ్రంథస్వామి యిచ్చిన రెండు పత్రములఁ దెచ్చుకొని యవి పరిత్రవాసికొని తిరిగి యాపత్ర ముల నిచ్చి నాలుగైదుమాసములలో గ్రంథము వ్రాసికొంటి నని యొక వృద్ధపండితుఁడు చెప్పెను. ఇంతకు మహమ్మదీ యాది పరపరిభుత్వములు వచ్చినవి. పండితాదరణము పోష ణము లేకపోయినది. ఇఁక బరిశ్రమముచేయువారికి వాఙ్మయ ప్రీతికాక మఱియొకలాభ ముండెడిదికాదు. ప్రేమముచేతనే కష్టపడు నిట్టి భాషాచకవర్తులు మిక్కిలి తక్కువగ నుందురు కదా! వారికి గ్రంథము లనిన యెంతభక్తి యుండును! శ్రమ కోర్చి వ్రాసిన వారిగ్రంథము లితరుల కిచ్చెడువారు కారు. అందువలన వ్యాప్తి తగ్గినది. "పుస్తకమ్ వనితావిత్తమ్ పర హస్తగతంగతమ్" అని పుస్తకము లెరువీయఁ గూడదను

నీతితో మనపూర్వులు కాలము గడుపవలసియుండెను. అందు వలనఁ బ్రాచీనకావ్యము లపరూపములై యక్కడక్కడఁ గవులు పండితులును దాఁచియుంచినచోట్ల మాత్రము కనఁ బడుచువచ్చెను.

(8) పండితపుత్రులు

అట్టి గ్రంథసముదాయము లాపండితులు మరణించిన పిమ్మట వారిపుత్రులు పండితపుత్రు లగుట వలననేమి పుత్ర హీనులైన స్త్రీలపర మగుటవలననేమి భోషాణములలో – తోలుపెట్టెలలో – యటుకలలో – నుండవలసివచ్చినవి. లేదా పండితపుత్రుల నిరాదరణము నొందినవి. ఇంటికివచ్చిన బందు గులు కొందఱు తలయొక గ్రంథమును దీసికొనిపోవుటకూడ జరిగినది. కొన్ని పూజలపీఠము లెక్కఁచుండెను. కొన్ని సూత్రములు తెగి యటుకమీఁదనుండి క్రింద కాకులు రాలు చుండెను. మనపూర్వులు సరస్వతినిఁ దొక్కిన బాపమని గ్రంథగౌరవముకొఱకు నీమము లేర్పఱచిరి. మన మిప్పటికిని మండలకార్యస్థానములయందుఁ బ్రాఁత కాగితములఁ దగులఁ బెట్టుటఁ జూచుచున్నవారమయ్యుఁ గాగితమునీకు నిప్ప ముట్టించినఁ బాపమని యెంచుచుందుము. అందువలన మన పండితపుత్ర లింటిలోఁ బీడాకరములుగ నున్న తాటియాకు గ్రంథముల నేమిచేయుదురు? తగులఁబెట్టుటకు వీలులేదు – క్రొక్కుటకు వీలులేదు – తోలుపెట్టెలవరుస లూరగాయ కుండలకు స్థలములేకుండ నాక్రమించినవే యని తలంచి,

వాకవి మెల్లగాదింపి కొంచెము బుద్ధిమంతు లైనవా రేరికైన నిచ్చివేసిరి. లేదా పాతర గోతులఁ బూడ్చివేసిరి. ఈ రెండు పనులు చేయుట కిష్టములేని ఘనమేధావంతులు కదళీతరు ఖండముల తెప్పలుకట్టి వానిపై నీగ్రంథములుమాత్రిముంచి బోణపుఁబెళ్టెలు తీసికొని ఫలములుంచి హారతికర్పూరములు వెలిగించి క్రొత్తయేటికాలమున హరహరాయని నీటిలో విడిచిపెట్టువారు. సరస్వతిని సరస్వతిలోఁ గలిపితిమని తృప్తి పడువారు.

(9) తెనుఁగన్న నిరసన.

శ్రీనాథుని సామాన్యమైన తెలుఁగుకవియని నిరసించిన రాజమహేంద్రివరపండితులు తినినతిట్లును, తెలుఁగు చంద్రికేఖావిలాస మేల? సంస్కృతగ్రంథమునే కృతి యిత్తు నన్న యూనివెళ్ళ వేంకటశాస్త్రి మొగమువాచునట్లు పడిన చీవాట్లును వినిన వారికి మనయార్యపండితులకు మాతృభాష యని మన మిప్పుడు గౌరవించుచున్న తెలుఁగుపై నెట్టిగౌరవముండెడిదో తెలియఁగలదు. పూర్వము బ్రాహ్మణులం దఱు పరిశుద్ధమైన సంస్కృతభాషాజ్ఞానమున్న శాస్త్రజ్ఞులనే గౌరవించెడివారు. అది పరమోత్కృష్టభాషయుఁ బరలోక చింతనిచ్చు గ్రంథజాలము కలదియునగుట బ్రాహ్మణులు దానియం దధికగౌరవ ముంచెడివారు. ఈ పండితులలోఁ గొందఱు రాజనీతిని బోధించు కామందకీయము, చాణక్య నీతి, భారతమును జదివి రాజులకుఁ బ్రారంభమున నుపదేశ

కులుగా నుండవలసివచ్చినది. క్రమముగా రాజులకంటె బ్రాహ్మణులు శాకాహారముచే బుద్ధిమంతు లగుటవలనను, భాష వీరికి బాగుగ వచ్చుటవలనను, రాజనీతియందు నైపుణ్యము సంపాదించిరి. క్షత్రియుఁడగు రాజనరేందుఁడు కులబ్రాహ్మణుఁడైన నన్నయభట్టారకునిచే భారతము నిందువలననే భాషాంతరీకరింపఁ జేయవలసివచ్చినది. చోళరాజగు మనుమసిద్ధిరాజు మంత్రియైన తిక్కన్నచే భారతమును దెలిఁగింపఁ జేయవలసివచ్చినది. రెడ్డిరాజులకొఱ కెట్టన్న విజయనగర రాజులకొఱకు సోమన్న హరివంశమును దెలిఁగించిరి. దీనినిఁ బట్టి రాజులకొఱకుఁ గొందఱుపండితులు తెలుఁగులో గ్రంథములు వ్రాయవలసివచ్చినది. వా రుభయభాషలలో సమర్థులే యైన నిటీవలఁ దెలుఁగుకవులకుఁ బాండిత్యప్రభ తగ్గుటవలననో, వీరభద్రారెడ్డిని శ్రీనాథుఁ డాశ్రయించి తమరాజుకడ నగ్రహారాదుల నొందుట యేమి? యని యనిష్టముననో, కేవలసంస్కృతపండితులు తెలుఁగు భాషలోఁ బరిశ్రమ చేయు శ్రీనాథుని నిరసించిరి. అతఁడు కోపిష్టి కావునఁ బచ్చిబూతులు విప్పినాఁడు. ఈ తగువులు పిండిపోఁగలు లక్ష్మణకవికడ భగవద్గీత భాషాంతరీకరింపవలదని యభిజనము కూర్చుండి శపథము చేయించుకొన్నవారి కథలున్న చరిత్రలు* చదివినవారికి బోధపడఁగలవు. ఇందు

---

* కీ. శే. గురుజాడ శ్రీరామమూర్తి పంతులుగారి కవిజీవితములు (వావిళ్ళ) పుట 434 చూడుఁడు.

వలన దేశభాషలయెడ మనసంస్కృతపండితులకు వేదాంతులకు నిరసనభావ ముండెడిది. అంతవఱకుఁ దామే యర్థము చెప్పవలసిన యగత్యము రాజుల కుండఁగా నందఱకు సులభమగున ట్లీపురాణములు వీరు భాషాంతరీకరింతురా? యని కడుపుకాలి కొందఱు - ఆంధ్రకవుల పలుకులు రాజులకుఁ డీకలు వ్యాఖ్యానము లక్కఱలేకుండఁ దెలిసి వారినే గౌరవించుటచేఁ దమకు గౌరవము లేకపోయినదని కొందఱు- భగవద్గీతలు మొదలగునవి తెలిఁగించి మన వేదాంతమును మంటఁబెట్టుచున్నారు - పామర జనపఠనార్హముగ నొనర్చుచున్నా రనుకోపముచేఁ గొందఱు - దేశభాషాపండితుల నిరసించిరి. ఇప్పటికి నానిరసనబుద్ధి సంస్కృతపండితులలోనున్నది. కాని దేశభాషలకు లోకాదరణముకలదు. అంతకుమించి యబ్రాహ్మణప్రభువులగు రాజుల యాదరణము కలదు. మొదటినుండి సంస్కృతపండితుల నిరసనముచే బ్రష్టిపోకుండుట కీయాదరణమే యింత గ్రంథజాల మభివృద్ధియగుటకుఁ గారణము. ఐనను రాజాదరణము లేనప్పుడు దేశభాషలపైఁ బ్రీతి కవులలోఁగూడఁ గఱువయ్యెడిది. సాధారణముగా విద్య నార్జించువారు విద్యవలన గౌరవధనములు రెండపేక్షింతురు. దేశభాషాపాండితి కలవారికి దేశమునందలి సంస్కృతపండితుల గౌరవము రానప్పుడు ధనమైన రావలసియుండెను. అది లేనప్పుడు మొదటిది యుండవలెను. ఈ ధనగౌరవయుద్ధము సంస్కృతమునకును, దేశభాషలకును

జరిగిన యుద్ధముగా బుద్ధిమంతులకుఁ దోఁపకపోదు. కొందఱు బ్రాహ్మణులు త్యాగముచేసి రాజుల ప్రీతికొఱకు దేశభాషల నభ్యసించిరి. ఒక్కొక్కప్పుడు రాజపోషణాభావముకూడ నడుమనడుమఁ దెలుఁగుగ్రంథముల యుత్పత్తి లేకపోవుటకే గాక నాశనమునకుఁగూడఁ గారణమై యుండియుండును.

'తెలుఁగు తెలుఁగ'ను పలవరింతలు, దేశభాషలలో విద్య గఱపవలె ననునాందోళనములు, నిప్పుడుకదా బయలు దేరినవి. ఈవఱకు ముఖ్యముగ రాజపోషణమువలననేమి, ప్రజాసంబంధమునఁజేమి, దేశభాషలను బట్టుకొని బ్రాకులాడి నవారొక లౌక్యబ్రాహ్మణులేకదా! అది వారి యుద్యోగ ధర్మమైపోయినది. పిదపఁ గులధర్మమైపోయినది. ఇప్పుడైనఁ దెలుఁగన్న గౌరవ మెవరికున్నదో చూడుఁడు. జనసామాన్యమును, రాజవంశములునుగాక బ్రాహ్మణులలో నాంగ్లవిద్య నభ్యసించి యుద్యోగములు చేయుచు లౌక్యజీవనము గడుపుచున్న బ్రాహ్మణులకే దేశభాషలన్నఁ బ్రేమము కలదు. వేదవిదులకడకును సంస్కృతసాహితీ సంపన్నులకడకును బోయి తెలుఁగుమాటఁ జెప్పుడు. చెప్పుటతడవుగా నిరసనబుద్ధితో వారు జప్పరించెదరు. కావున మనపూర్వుల సంస్కృత విద్యాప్రీతికూడఁ దెలుఁగు వాఙ్మయనాశనమునకుఁ గారణమైన దనుటలో దోష మిసుమంతయులేదు. అనడుమ నొక సంస్కృతపండితుఁ "డయ్యా! నాకడనున్న తెలుఁగుగ్రంథము లన్నియుఁ దీసికొనిపొండు. సంస్కృత

గ్రంథములు పూజలపెట్టెలలోని కుండవలె'' నని చెప్పెను. సంస్కృతగ్రంథములేకాని తెలుఁగుపుస్తకములు పూజనొంద నర్హములు కావని యాపండితుని యభిప్రాయము. ఆర్యులు వారి పురాణములును, గ్రంథములును బవిత్రముగానుంచి వారిభాష నిట్టి గౌరవస్థితికిఁ దెచ్చుకొనినారు. ఆర్యాచారములు, నార్యనాగరికతయు క్షీణించుచున్నను వారు కలుగఁజేసిన గౌరవబుద్ధి (Sentiment) మనలో నశింపకుండ నార్య మతమును నాగరకతను నిప్పటికి రక్షించుచున్నది. ఆర్యుల యీ సమ్మోహనయంత్ర మెట్టిదో యూహించుకొనుఁడు.

"నన్నయకుఁ బూర్వమందుఁగాని పరమందుఁగాని యనేకగ్రంథము లుండినట్లును, అవి నశించియుండినట్లును, బ్రబలనిదర్శనము లున్నప్పుడు వాని నాశనమునకు నీవు చెప్పిన పైకారణములగునా? కాదా? యని విచారించెదము. ఏతాయి యైననేమి పండ్లూడఁగొట్టుకొనుటకు? కారణము లతోఁ బని యేమున్నది? మొదటఁ గావ్యములున్నట్లు నీవు స్థిరపఱచి యవి నశించుటకుఁ గారణమూల నేకగుప్పెట్టుచున్నావు. మొదటఁ గావ్యములున్నవని నమ్మ్నటకే నీవు చెప్పిన కారణములు తృప్తికరముగ లేవే! ఏమో పురాణ గాథలున్న విశ్వేశ్వరభట్టారకునిమాట లెవ్వరు నమ్మ్నదురు? శాసనములలో నెక్కడనో యొక మధ్యాక్షరమాలిక కాని, యక్షరములు పూర్తిచేసినగాని తరువోజకాని కావ్యము లున్నట్లు చెప్పుటకుఁ జాలియుండలేదు. అవి కల్పితములై

యుండవచ్చును. అథర్వణుఁడు చెప్పిన రావణాదులేమి? ఆంధ్రమున వ్యాకరణములు ప్రాయుటయేమి? ఆనకట్టునకుఁ బూర్వపుమాట లాడకుము. అవి యిప్పుడు పనికిరావు'' అని కొందఅనవచ్చును.

కావున మనకున్న గ్రంథనిదర్శనములనుబట్టి తప్పక నమ్మవలసిన వాక్యముల నుదాహరించుచు నన్నయకు సమీపమున నెంత వాఙ్మయముండెడిదో యది సైరైనలేకుండఁ బోయినదో - లేదో చూచుటకుఁ బ్రయత్నింతము.

నన్నయతరువాత వాఙ్మయమే - సమీపవాఙ్మయమే భారతభాగవతరామాయణముల కాంతిలో నిలువనలేకపోయి నప్పుడు పూర్వవాఙ్మయముకూడ నశించియుండవచ్చునని మన మంగీకరింపవలసియుండునని తోఁచుచున్నది.

సందేహనివారణమునకు నేనీతరువాత ప్రకరణమును ప్రాయవలసివచ్చినదికాని నన్నయభట్టు వ్రాసిన 'ఇందు విజయము, రాఘవాభ్యుదయము'ను దిక్కున వ్రాసిన 'విజయసేనము' ను భారతకాంతిలో ప్రగ్గిమండిపోయినప్పు డితరగ్రంథములు నాశనమగుటలో నాశ్చర్యమేమియున్నది?

తొమ్మిదవ ప్రకరణము.

—~~~~★~~~~—

అలభ్యకావ్యములు.

ఆంధ్రవాఙ్మయమునందు నన్నయ మొదలు కృష్ణరాయని వఱకు నున్న గ్రంథములు తక్కువగనున్నవి. కృష్ణరాయని కాలము మొదలు గ్రంథాభివృద్ధి యధికముగఁ గాన వచ్చుచున్నది. ఇది ప్రాగభావమా? ప్రధ్వంసాభావమా? యని పండితులకు శంకలు కలుగవచ్చును. నిజమే! మహమ్మదీయులతోఁ బోరాటములు కలిగిన 16వ శతాబ్దము మొదలు గ్రంథములు వృద్ధియైనట్లు కానవచ్చుటయు నంతకుఁబూర్వము గ్రంథజాలము తక్కువగ నుండుటయుఁ జూచినవారికిఁ గొన్నిసందేహములు కలుగకమానవు. చాళుక్యులకాలములో బయలుదేరిన భారతాదులును, చోడులకాలమున బయలుదేరిన కుమారసంభవ, దశకుమారచరిత్రాదులును, కొలఁదిగా నున్నవి. కాకతీయుల కాలమున వారాంధ్రరాజులయ్యు మార్కండేయపురాణాదులు మాతృభాషలోనఁ జెప్పిరి. అప్పుడింతేగ్రంథములు బయలుదేరి యాంధ్రభాషలో తప్పటడుగులు వేయుచుండెనా? నన్నెచోడుఁడు, మొదలగువారి గ్రంథములవలెఁ గొన్ని కావ్యము లిందు వ్రాసిన వున్నవా? హిందూమతవాఙ్మయవిద్వేషులగు మహా

V.R. NATIONAL LIBRARY No.

మ్మదీయులు ప్రజలఁ దిన్నఁగఁ దినసీయక దేశశాంతి లేకుండ నలజడి కలుగఁజేసిన యీ 16 వ శతాబ్దమునకుఁ బిమ్మట నింతవాఙ్మయ మేమి? దక్షిణహిందూస్థానమునఁ దురకల పేరైన వినఁబడని కృష్ణరాయనికిఁ బూర్వకాలమున భారతి కీమందగమన మేమి? గ్రంథజాల మధికముగా బయలుదేరి యున్నయెడల నదియేది? నన్నయనాఁడే వాఙ్మయ మారంభమై క్రమముగా వృద్ధినొందియుండునా? నన్నయనాఁటికే వాఙ్మయము విజృంభించియుండెనా? అను పరిబలసందేహములు కలుగుచునేయున్నవి. ఇవి యూహించి తలయొక విధముగఁ బ్రత్యుత్తరమిచ్చుటకంటె గ్రంథాధారములననుసరించి 16 వ శతాబ్దమునకుఁ బూర్వము వాఙ్మయ మున్నదేమో పరిశీలించుకొందము. గ్రంథముల కాలనిర్ణయము తెలియక పోయినను గొందఱు కవు లనేక కావ్యములు వ్రాసినట్లు మనకు నిదర్శనము లున్నవి. అవి యేవి? లోక మెఱుఁగని యనేకాముద్రితగ్రంథము లిప్పుడు తంజావూరు, చెన్నపురి, పిఠాపురములలో సమకూర్చియున్నారు.*

---

*గవర్న మెంటు ఓరియంటలు లైబ్రరీ, చెన్నపురిమ్యూజియము; ఆంధ్రసాహిత్యపరిషత్తు, చెన్నపురి; ఆంధ్రపరిశోధకమహామండలి, పిఠాపురము; ఆర్ష గ్రంథాలయము, విశాఖపట్టణము; తంజావూరు లైబ్రరీ, వీరిజాపితాలఁ జూడుఁడు.

ప్రబంధరత్నాకరాదిగ్రంథములు.

వావివలనఁ దెలియుచున్నకవులు, గ్రంథములు.

మనపూర్వులు తమకుఁ బూర్వమున్న మంచిగ్రంథములనుండి మంచిపద్యము లని వాకిఁదోచినవి సూర్చి ప్రబంధరత్నాకరమని, ప్రబంధమణిభూషణమని కొన్ని గ్రంథముల సమకూర్చియున్నారు. ఇట్లుసమకూర్చిన గ్రంథములలోఁ గొందఱు పూర్వకావ్యములు తత్కర్తల నామముల నుదాహరించుచు వచ్చిరి. *ప్రబంధరత్నావళి పీఠికలో "సంస్కృతమున శార్ఙ్గధరునిపద్ధతి జల్హణుని సూక్తిముక్తావళి, వల్లభదేవుని సుభాషితావళి మొదలగు సంధానగ్రంథముల మూలమున నిప్పు డనుపలభ్యమానములగు కావ్యములయుఁ గవులయు వృత్తాంతము లెన్నో గుర్తింపఁబడుచున్నవి." అని వ్రాసియున్నారు. ఇందువలన నీకూర్పులయాచారము సంస్కృతమునుండియే మనవారు గ్రహించి రనవచ్చును. సంస్కృతమునం దిట్టికూర్పు లున్నట్లే కన్నడమునఁగూడ నిట్టిగ్రంథము లున్నవి. క్రీ. శ. 1245 లో నున్న కేశిరాజు జనకుఁడగు మల్లికార్జునుఁ డనుముని హొయసలరాజగు వీరసోమేశ్వరుని కాలమునఁ గావ్యసార మను సూక్తిసుధార్ణవమును సమకూర్చి

---

*అట్టివి రెండు సంపూర్ణగ్రంథముల సమకూర్చి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు "ప్రబంధరత్నావళి" యను గ్రంథముగఁ బ్రకటించియున్నారు.

యున్నాఁడు. దీనియందు సముద్రము, పర్వతము, నగరము, ఋతువులు, చంద్రోదయము, సూర్యోదయము, స్నేహము, శృంగారము, యుద్ధము మొదలగు పదునెనిమిది విషయము లుగఁ గావ్యములనుండి రత్నము లేరినట్లు పద్యములగ్రహించి వ్రాసియుండెను. మనప్రబంధములయందలి యష్టాదశవర్ణ నము లివియే. మనప్రబంధరత్నాకరకర్తయగు పెదపాటి జగన్నాథకవికూడ నిట్లే శతాధికవిషయవిభాగ మొనర్చి యైదాశ్వాసముల గ్రంథము వ్రాసెను. ఇంకొకకూర్పునం దలి యీశ్వాసము లెన్నో తెలియదు. కన్నడములో 1600 క్రీ.శ. నందు అభినవవాదివిద్యానందుఁడను నతఁడుకూడ నొకకావ్యసారమును వ్రాసియున్నాఁడు. ఈ కావ్యములు ప్రబంధములయం దష్టాదశవర్ణనము లుండవలె ననుసిద్ధాం తము బయలుదేరిన పిమ్మటఁ బ్రబంధము వ్రాయఁదలంచిన వాఁడు పూర్వకవు లాయావిషయములఁ గూర్చి యెట్లువ్రాసిరో చూచుకొనుటకే బహుశః మనపూర్వ లీకూర్పు సంతరించి యున్నను మనకుఁ బెక్కు ప్రాచీనకావ్యలేశములనైన నిచ్చి యనేకాంధ్రకవులు మనోహరకావ్యముల నెన్నియో వ్రాసి యుండిరని తెలుపుచున్నవి. ఈకూర్పులు సంతరించినవారు క్రీ. శ. 1600 ప్రాంతములవారని కొందఱనుచున్నారు. కావున నీకిందఁ జూపు గావ్యము లంతకుఁ బూర్వములని మనకుఁ దెలియఁగలదు. ప్రబంధరత్నావళివలనఁ దెలియు చున్న కవులయు, కావ్యములయు, నామములు:—

కర్త.	గ్రంథము.
అథర్వణాచార్యులు	భారతము
అన్నమయ్య - తాళ్ళపాక	తిరుపతివేంకటేశ్వరశతకము
అప్పన్న	చారుచర్య
అమరేశ్వరుఁడు - చిమ్మపూడి	విక్రమసేనము
ఎట్టయ - కూచిరాజు	*కొక్కోకము
ఎట్టాప్రెగడ - పెదపాటి	* సకలపురాణసారము
	కుమారనైషధము
	మల్లాణచరిత్రము
కసవరాజు - తేళ్ళపూడి	కళావతీశతకము
కేతనప్రెగడ - భాస్కరుని	కాదంబరి
కేతన	కువలయాశ్వచరిత్ర
కొండయ - బొడ్డపాటి	చాటువు
కొమ్మయ - నిశ్శంకుని	వీరమాహేశ్వరము
గంగరాజు - చిరుమూరి	కుశలవోపాఖ్యానము
గంగాధరుఁడు - క్రీకమూని	బాలభారతము
గణపయ - రాయసం	సౌగంధికాహరణము
గౌరనకవి	నవగ్రహస్తవము
చంద్రిసూళి	హరిశ్చందచరిత్ర
చిక్కయ - చందలూరి	నాసికేతూపాఖ్యానము

* ఈగుర్తుగల గ్రంథములు ప్రాచ్యలిఖితాగారముననున్నవి. లేదా యితరులకు దొరకినవి.

కర్త.	గ్రంథము.
చౌడయ్య - గంగరాజు	నందనచరిత్ర
	సాముద్రికశాస్త్రము
తిక్కన	విజయసేనము
తిప్పరాజు - కుడిచెర్ల	కాంచీమహాత్మ్యము
తిమ్మయ - కుంటముక్కుల	శైవాచారసంగ్రహము
త్రిపురాంతకుఁడు - రావిపాటి	అంబికాశతకము
	తారావళి
దుగ్గన - దగ్గుపల్లి	*నాసికేతూపాఖ్యానము
	శివకాంచీమాహాత్మ్యము
దేచిరాజు - రాపరది	———
దేవరాజభట్టు	హరిశ్చంద్ర
నరసింహభట్టు - ఆమడూరి	షోడశరాజచరిత్రము
నాగనాథుఁడు - పశుపతి	శ్రీవిష్ణుపురాణము
నన్నిచోడుఁడు	కళావిలాసము
పద్మకవి	జినేంద్రపురాణము
పెద్దిరాజు - పొన్నాడ	పద్మ్యమ్మచరిత్రము
పెమ్మన - భావన	అనిరుద్ధచరిత్రము
పేరయ - బొడ్డపాటి	అనంతమహాత్మ్యము
	పద్మినీవల్లభము
	మంగళగిరివిలాసము
	శంకరవిజయము

కర్త.	గ్రంథము.
	సూర్యశతకము
పోతరాజు	బేతాళపంచవింశతి
పోలమరాజు	పర్వతపురాణము
బసువయ - అంగర	ఇందుమతీకళ్యాణము
బసువయ - తులసి	సావిత్రికథ
మల్లయ్య - నంది	మదనసేనము
మల్లయ - నండూరి	హరిదత్తోపాఖ్యానము
మల్లయ్య - మద్దికాయల	రేవతీపరిణయము
మల్లుభట్టు - ఘటసాసి	జలపాలిమహాత్మ్యము
మాధవుఁడు - ఫణిధన్వ	ప్రద్యుమ్నవిజయము
ముత్తరాజు - నెల్లూరి	పద్మావతీకళ్యాణము.
ముద్దరాజు - రెడ్డిపల్లె	అష్టమహిషీకళ్యాణము.
ముమ్మయ - బైతరాజు	విష్ణుకథానిధానము.
రంగనాథుఁడు	మిత్రవిందాపరిణయము.
రామయ్య - ఆంధ్రకవి	విష్ణుకాంచీమాహాత్మ్యము.
రామరాజు - ఎలకుర్తి	రామలింగశతకము.
రామలింగయ్య - తెనాలి	హరిలీలావిలాసము.
	కందర్పకేతువిలాసము.
వీరయ్య - పిల్లలమఱ్ఱి	పురుషార్థసుధానిధి.
వీరయ్య - పోతరాజు	త్రిపురవిజయము.

కర్త.	గ్రంథము.
శేషనాథుఁడు	పర్వతపురాణము (అచ్చుపడినది)
శ్రీగిరన్న - చెన్నమల్లు	శ్రీరంగమాహాత్మ్యము.
శ్రీనాథుఁడు	వల్లభాభ్యుదయము (?)
సర్వదేవుఁడు	ఆదిపురాణము
	విరాటము.
సింగన్న - ఏర్చూరి	కువలయాశ్వచరిత్రము
సిద్దన్నపెగడ	శాకుంతలము
సూరయ్య - కంచిరాజు	కన్నప్పచరిత్ర
సూరయ్య - నూతనకవి	ధనాభిరామము.
సోమయ్య - దామరాజు	భరతము.
సోమయ్య - పెదపాటి	అరుణాచలపురాణము.
	కేదారఖండము.
	త్రిపురవిజయము.
	శివజ్ఞానదీపిక.
సోమేశ్వరుఁడు - పాలపర్తి హరిభట్టు	ఉత్తరనృసింహపురాణము
	అన్నదానమహాత్మ్యము.
	ఇంద్రసేనము.
	కౌమందకము.
	పంచతంత్రము.
	పురాతనచరిత్రము.
	కవులషష్ఠము.

	రంగనాథశతకము.
సర్వాన్న - మలయమారుత	షష్ఠస్కంధము.
సోముండు - నాచన	వసంతవిలాసము.

ఇవిగాక కవిగ్రంథనామములు లేని పద్యములుగూడఁ గొన్ని ప్రబంధరత్నావళియం దుదాహరించియున్నవి. ఈ పట్టికవలన 63 గ్రంథకర్తలు వ్రాసిన 82 గ్రంథములకుఁ బైఁగా నశించినట్లు తెలిసి మనకు విచారము కలుగుచున్నది. ఈ గ్రంథనామముల విమర్శదృష్టితోఁ బరిశీలించినచో ననేకాంధ్రగ్రంథములు మనమూ పోఁగొట్టుకొనఁజాలినవికావు. ఆదిపురాణము, అరుణాచలపురాణము, జినేంద్రపురాణమును మన వాఙ్మయచరిత్రకుఁ బోషకములు. ఇవి బహుశః పురాణయుగమునందలివే యైనచో వానినష్ట మపరిమితమైనది. అష్టమహిషీకళ్యాణము ద్విపద దొరికినదని మురియుచుండ మనకింకొక పద్యకావ్య మాపేరిదే పోయినదని దుఃఖ మొదవుచున్నది. ప్రబంధయుగపోషకములైన నామము లధికముగఁ గన్పట్టుచున్నవి. శివకాంచీమాహాత్మ్యమువంటి గ్రంథములు శైవవైష్ణవమతభేధములఁ జూపుచున్నవి. ఇందుమతీకళ్యాణము సూర్యశతకమువంటి గ్రంథములు మరికొన్ని మనకిప్పుడున్నను, జిరకాలముకిందనిట్టిగ్రంథములేయున్నట్లు తెలియుచున్నది. నల్వైదుగురు కవులను, నాలుగైదు కావ్యములను, మన మెఱిఁగియున్నను దక్కిన నామములు మన

కశ్రుతపూర్వ్యములు. ఇంకను నిట్టి కావ్యసారములున్న సంపుటము లెన్నినశించినవో తెలియదు. నామములనుబట్టియు, దొరికిన గ్రంథభాగములనుబట్టియు నశించిన యీ గ్రంథములుకూడ మన ప్రస్తుత వాఙ్మయముకంటె భేదములున్నవిగాక సంప్రదాయానుసారములని యూహింప వీలుకలుగుచున్నది. ఇందలిగ్రంథము లొకటిరెండు దొరకి యింకను ముద్రణము నొందకయున్నవి. కొన్ని గ్రంథములపేర్లు తెలియుచున్నవి. కవులపేర్లు తెలియవు. కొందఱి కవులపేర్లున్నవి. వారిగ్రంథముల నామములు తెలియవు. చాటుపద్యములు వ్రాసిన కవులు నూర్లకొలఁది కనఁబడుచున్నారు. ఈ యదృశ్యమైన కవి కావ్యనామము లూహించుటకైన వీలులేనన్ని కనఁబడుచున్నవి. *

లక్షణగ్రంథములు.

వానివలనఁ దెలియు గ్రంథనామములు.

మనపూర్వులు లక్షణగ్రంథములు వ్రాయుటలోఁ గూడఁ గొన్ని పూర్వగ్రంథములనుండి యుదాహరణముల నిచ్చియున్నారు. గణపవరపు వేంకటకవి ప్రయోగరత్నా

---

* చాటుపద్యములు వ్రాసిన కవులు, వారి నామములు తెలియఁగోరువారికింది గ్రంథములఁజూడుఁడు. (1) చాటుపద్యమణిమంజరి, శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు (వావిళ్ళవారు, చెన్నపురి) (2) చాటుపద్యరత్నాకరము, శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు, బొమ్మరాజుపల్లె, ఈపూరు పోష్టు వినుకొండతాలూకా, గుంటూరుజిల్లా. (3) అప్పకవీయాదిలక్షణగ్రంథములు.

కరము, అప్పకవీయము, సర్వలక్షణసారసంగ్రహము, పెద్ది రాజులక్షణము, రంగరాట్ఛందము మొదలగు గ్రంథముల వలన ననేక గ్రంథములు వాని కర్తలును దెలియుచున్నారు. కొన్ని పేరు లుదాహరించెదను.

గ్రంథము.	కర్త.
అధోక్షజభక్తికలు	అధోక్షజుఁడు
అథర్వణఛందము	
అనంతచ్ఛందము	అనంతుఁడు
అనిరుద్ధచరిత్రము	
అలంకారసంగ్రహము	
అలంకారరత్నావళి	
ఉత్తమగండచ్ఛందము	
సంక్షేపభాగవతము	వెల్లంకి తాతంభట్టు
బృందారసంభవము	పరాతం అప్పన
లక్షణసారము	నన్నయ
ఇంద్రవిజయము	,,
రాఘవాభ్యుదయము	,,
రామాయణము	ఎఱ్ఱన
విజయసేనము	తిక్కన
పరమభాగవతచరిత్రము	అప్పన్న
వ్యాకరణము	కవిభల్లటుఁడు

గ్రంథము.	కర్త.
వ్యాకరణము	కాణ్వుఁడు
పద్మపురాణము	కమలనాభామాత్యుడు
కవిరాక్షసీయము	కవిరాక్షసుఁడు
కువలయానందము	
కవికంఠపాశము	
కవిమూషికమార్జాలము	
కవిగజాంకుశము	భైరవుఁడు
కవిసర్వగారుడము	బసవన్న, ఎట్టాప్రగడ (9)
కవిలోకసంజీవని	ముద్దరాజు రామభద్రుఁడు
కవికంఠాభరణము	
కావ్యచింతామణి	వెల్లంకి తాతంభట్టు
గోకర్ణచ్ఛందము	గోకర్ణుఁడు
చమత్కారచంద్రిక	
చారుధేష్ణచరిత్రము	
ఛందోదర్పణము	
లక్షణసారసంగ్రహము	
విశ్వేశ్వరచ్ఛందము	
విద్వత్కవికర్ణరసాయన సకలవర్ణనాపూర్ణ రామాయణము	} చిత్రకవి రమణకవి
అభిమన్యువిలాసము	
కుమారగురువిలాసము	

గ్రంథము.	కర్త.
నీలకంఠచ్ఛందము	
ఇందుమతీపరిణయము	అంగర బసవయ్య
త్రివిక్రమవృత్తి	త్రివిక్రముఁడు
త్రిశంకోపాఖ్యానము	సింగన్న
సాహిత్యకౌముది	పుష్పదంతుఁడు
బ్రహ్మాండపురాణము	
శశిబిందుచరిత్రము	
ప్రద్యుమ్నోపాఖ్యానము.	
శమంతకమణిచరిత్రము	వణుకూరి గువ్వరాజు
శారదాదర్పణము	బృహస్పతి
రాఘవపాండవీయము	భీమన (?)
ఛందము	,,
లక్షణవిలాసము	
లక్షణదీపిక	
యాదవాభ్యుదయము	యాదవాభ్యుదయకారుఁడు
రఘునాథయలక్షణము	
రసమంజరి	
ద్విపదరుక్మాంగదచరిత్ర	రామయభాస్కర
కూర్మపురాణము	మలయమారుతం మల్లన్న
శివజ్ఞానదీపిక	కవిలోకబ్రహ్మ
శైవపురాణము	రాజలింగకవి

గ్రంథము.		కర్త.
మత్స్యపురాణము		లింగమగుంట రామన్న
వామనపురాణము	(1)	,, (2) నంది సింగన్న
శూద్రకరాజచరిత్రము అనిరుద్ధచరిత్ర ఆదినారాయణచరిత్ర	}	,, తిమ్మన్న ఉదాహరించెను
వ్యాకరణము		నాల్మికి
వాదాంగదచూడామణి		
వాగీంద్రచూడామణి	(1)	నాదాంగచూడామణి
వీరరాఘవశతకము		అ. త్రిపురాంతకుఁడు
హరివిలాసము		నాచన సోమన్న
వృత్తరత్నాకరము (తెలుఁగు)		
హనుమచ్ఛందము		
* మరుత్రాట్చరిత్రము		శ్రీనాథుఁడు
* శాలివాహనసప్తశతి		,,
పండితారాధ్యచరిత్రము		,,
దేవీవిజయము		
మధుసేనము		
పంచబాణవిలాసము		
ద్వాదశరాజచరిత్రము		కట్టవరపు చిట్టమరాజు.
* ధనంజయవిజయము		,,

---

* ఈ గుర్తుగల పుస్తకములు లక్షణగ్రంథములలోనివి కావు.

గ్రంథము.	కర్త.
సునందనోపాఖ్యానము	భాస్కరుఁడు
నందనందనచరిత్రిము	శ్రీనాథుఁడు
శబ్దానుశాసనము	ఈశ్వరముని
శ్రీధరచ్ఛందము	శ్రీధరుఁడు
నరసింహపురాణము	భీమన్న
శారదాదీపిక	
మిత్రివిందాపరిణయము	రంగనాథుఁడు
శారదాముకుటము	
ధ్రువచరిత్రిము	
శారదాతిలకము	
శేషధర్మములు	
షడ్భాషాచంద్రిక	వాల్మీకి
సాహిత్యచంద్రోదయము	చిత్రికవి పెద్దన
సర్వలక్షణసారసంగ్రహము	
సాహిత్యరత్నాకరము	
సర్వలక్షణశిరోమణి	
* గారుడపురాణము	పిం. సూరన్న
చతుర్భుజాభిషేకము	సోమనాథుఁడు
చమత్కారరామాయణము	
యూవనచరిత్రము	
గంగాగౌరీసంవాదము	

గ్రంథము.	కర్త.
జయదేవచ్ఛందము	
* సరసమనోరంజనము	కంసాలిరుద్రయ
వ్యాకరణము	హరి
వ్యాకరణము	హేమచంద్ర
* భాషాముకురము	విశ్వేశ్వరభట్టు
భేతాళపంచవింశంతి.	

పుస్తకములపేర్లు తెలియని కవులు.

(1) గరుడాంకుఁడు 448 పేజీ. ఆం. క. చ.
(2) అయ్యలు.
(3) బ్రౌఢసరస్వతి.
(4) శరభాంకుఁడు.

ఇవిగాక యనేక లక్ష్యలక్షణగ్రంథనామము లనేక ములు కవిజనకల్పవల్లి, రంగరాట్ఛందము, సర్వలక్షణసార సంగ్రహము, ప్రయోగరత్నాకరమును దెలుపుచున్నవి. పట్టిక విస్తారమగునని ప్రబంధ పురాణముల నా మ ము లు పెక్కులు కన్పట్టుచున్నవి యిందుదాహరింప మానితిని. ఇట్లు పరిశీలించినకొలఁది పర్వతములవలె గ్రంథజాలము పెరిగి యదృశ్యమైనదనియు, మన సా ర స్వ త స్వ రూ ప

---

* ఈ గుర్తుగల పుస్తకములు లక్షణగ్రంథములలోనివి కావు.

ఊహింప నశక్యమగునంత విరివియైనదనియుఁ దెలియుచు న్నది. దీనినిఁబట్టి మనకు నశించిన గ్రంథములకంటె మిగిలి నవే మిక్కిలి తక్కువయని తెలియఁగలదు. ఈ పైనిఁజూపిన గ్రంథములలోఁ గొన్నిగ్రంథముల భాగములైనఁ గానఁబడు చున్నవి. ఈ క్రిందఁజూపఁబోవు గ్రంథకర్తల నామములు మాత్రమే వినఁబడుచున్నవి. ఇది మఱియు విషాదజనకము.

నన్నయభట్టు.

ఇతఁడు తనభారతములో నాతనికాలమునఁ గొందఱు కవులున్నట్లు చెప్పుచున్నాఁడు. చూడుఁడు——

" అఖిలజలధివేలావలయవలయితవసుమతీవని తావి భూషణంబైన వేఁగిదేశంబునకు నాయకరత్నంబునుం బోని రాజమహేంద్రపురమునందు × × సుఖంబు లనుభవించుచు సకలభువన లక్ష్మీవిలాసనివాసంబైన రమ్యహర్మ్యతలంబున మంత్రి, పురోహిత, సేనాపతి, దండనాయక, డౌవారిక, మహాప్రధానానంతసామంతవిలాసినీపరివృతుండై యపార శబ్దశాస్త్రపారఁగులైన వైయాకరణులును, భారతరామాయ ణాద్యనేక పురాణపవీణులైన పౌరాణికులును, మృదుమధుర రసభావభాసురనానార్థవచనరచనావిశారదులైన మహాకవు లును × నాదిగాఁగలుగు విద్వజ్జనంబులు పరివేష్టించి కొలువ విద్యావిలాసగోష్ఠిసుఖోపవిష్టుండై యిష్టకథావినో దంబులనుండి యొక్కనాఁడు——"

ఇందు "మృదుమధురరసభావభాసురనవార్థవచన రచనావిశారదులైన మహాకవులు"న్నట్లు చెప్పెను. వీరెవరు? ఏకావ్యములు వ్రాసిరి? పోనిండు వీరు సంస్కృతకర్ణాట కవులందమనిన

ఉ॥ సారమతిం గవీంద్రులు పరిసన్నకథాకవితార్థయుక్తులో
నారసి మేలునా నితరు లట్టిరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు డెనుంగునన్నహా
భారత సంహితారచనబంధురుఁ డయ్యె జగద్ధితంబుగన్.

ఈ కవీంద్రులు "సారమతింబరిసన్నకవితార్థ యుక్తితో నారసిన" దేది? మే లన్న దేది? నన్నయ వ్రాసిన తెలుఁగు భారతముకదా! సంస్కృత కర్ణాటకకవులు తెలుఁగుభారతము నారయుట యెట్లు? అది మే లనుట యెట్లు? బంగాళీభాష వచ్చినవాఁడు తెలుఁగుకవిత్వము మంచిచెడ్డలు నిర్ణయింప నగునా? అను ప్రశ్నలు వెంటనే పుట్టగలవు. అది యేమి మాట? రాజనరేంద్రుఁ డేలినది తెలుఁగుదేశముకాని బర్మా దేశము కాదుకదా - ఆతని యాస్థాన సంస్కృతకర్ణాటభాషాభిజ్ఞులు తెలుఁగురానివారని నీకెట్లు తెలియును? వారు తెలుఁగువచ్చినవారు కావున సంస్కృతమూలముతోఁ బోల్చి తెలుఁగులో సరిగనున్నది లేనిది చూచి మేలుగా నుండ నన్నయ రచనము మేలనిరి. కావున నన్నయ చెప్పిన కవులు సంస్కృత కర్ణాటక కవులగుట కభ్యంతరమేమున్నదని పూర్వ

పక్షము గాఁగలదు. "ప్రసన్న కథాకవితార్థయుక్తో" ననఁగనేమి? "ప్రసన్నమైనకథ, కవిత, అర్థయుక్తి యివి యున్నవా లేవాయని యోచించుటకదా! అనఁగా సంస్కృత భారతమునకు సరియైన భాషాంతరము, సరసమైన శైలి, కవి తలో సౌభాగ్యము, సరియైన యర్థము, ఇవి యున్నవా లేవా? యని యోచించిరి. ఉండుటచే మేలనిరి" అని మఱల వారు ప్రత్యుత్తర మిచ్చిరనుకొందము. సంస్కృత కర్ణాట భాషాభిజ్ఞులని మన మనుకొనుచున్నవారు వారెఱింగిన సంస్కృత లక్షణముతోడనో - కర్ణాటకలక్షణముతోడనో - తెలుఁగులక్షణము నెట్లు పరీక్షించిరి? తెలుఁగుశబ్దముల ప్రయోగములెట్లు సాధువులో - అసాధువులో తెలిసికొనిరి? "నానారుచిరార్థసూక్తినిధి"యైన నన్నయ రచనమునందలి యక్కరలు, జాతులు, వీని గుణదోషము లెట్లు పరీక్షించిరి?" అని మనము శంకచేసినవారిని ప్రశ్నింపకమానము. "సంస్కృ తకర్ణాటకపండితుల కామాత్రము తెలియకపోదు. వారు సమస్తవిషయముల నెఱిఁగియున్నవారే. నాకు పండితు"లని ప్రతిపక్షులు చెప్పవచ్చును. అప్పుడు మనము వారికిఁ బ్రతివిధముగఁ బ్రత్యుత్తరమీయవచ్చు ననుకొందును. "సరియే! వారు సంస్కృతమునఁ గవిత్వము చెప్పఁగలవారని మీరే యంగీకరించుచున్నారు. తెలుఁగుభాష వారి మాతృభాష; తెలుఁగులక్షణమునందలి గుణదోషముల నెఱుఁగఁగలవారు "ప్రసన్నకథాకవితార్థయుక్తి" యెట్టిదో తెలిసినవారని మీ

రనుచున్నారు. కాఁబట్టి వారు తెలుఁగు కవులే! తెలుఁగు కవికిఁ గావలసిన లక్షణములన్నియు వారికడనున్నవి. నన్నయ భట్టారకవికుంజరసమూహములో నొకఁడు. వారు తనకంటె ఘనులని నన్నయయే వారి యభిప్రాయమును ఘనముగా నెంచి తన గ్రంథమున ప్రాసియున్నాఁడు. భారతము భాషాంతరీకరణముగాని యుత్పాద్యకావ్యము కాదు. కావునఁ బైసంగతులన్నియు నెఱిఁగినవారుకూడఁ దెలుఁగు కవీంద్రులే యని తేలుచున్నది. అయినచో వారు ప్రాసిన కావ్యము లెవ్వి? కానఁబడవు.

నన్నయ యభిమతము ననుసరించియే రాజరాజు నారాయణభట్టునకుఁ బ్రస్తుత మంబాజీపేటకడనున్న ముంజవరపు కొట్టునకు సరిహద్దగు నందంపూడిగ్రామము నగ్రహారముగా నిచ్చెను. ఆ శాసనమునందు నారాయణభట్టు సంస్కృత, ప్రాకృత పైశాచీ కర్ణాటాంధ్రభాషాసుకవిశేఖరుఁడని వర్ణింపఁబడెను. *

ఆంధ్రకవిచక్రవర్తియని నారాయణభట్టును వర్ణించియున్నారు. ఇతఁడకలంకశంకనామాత్యునకును సామెకాంబకుఁ బుత్రుఁడు. ఇతఁడు వ్రాసిన సంస్కృతకర్ణాటాంధ్రకావ్యము లెవ్వియు నున్నట్లు కానఁబడవు. రాజు కవినిఁ బొగడి

---

* యఃసంస్కృతకర్ణాటప్రాకృతపైశాచికాంధ్రభాషాసుకవిరాజశేఖర.

యుండఁడుకదా! సత్యమే వ్రాయును. ఈ శాసనమును నన్న యయే వ్రాసి మిత్రున కీయగ్రహారము నిప్పించినాఁడు. నారా యణభట్టు వేఱుఁగ నేమైన కావ్యములువ్రాసి రాజనరేంద్రుని మెప్పువడసెనో - కాక నన్నయ తనయభిమతానుసారము భాషాసంస్కరణయుద్ధమునందు సాయపడెనని యీ యగ్ర హారము నిప్పించెనో నిర్ణయింపలేము. ఐనను నారాయణ భట్టు కొన్ని తెలుఁగు కావ్యములు వ్రాయనిది యాతని తెలుఁగుకవి యనరు.

ఇంకొక్క వైచిత్ర్యము. నన్నయ నారాయణభట్లు సహాధ్యాయులుకదా! వీరేభాషలో సహాధ్యాయులు? నన్న యకును గర్ణాటము వచ్చునా? ఇరువురు నాంధ్రభాషలోఁ గవులుకదా? వీరిరువురకు నాంధ్రభాష నేర్పిన గురువెవరు? ఆతఁడును గవియై యుండవలదా? లక్షణమైన నెఱిఁగియుండ వలదా? ఆతఁడు వ్రాసిన గ్రంథములేవి? లేదా వీరిరువురు సంస్కృతాంధ్రములయందుఁ బండితులు; నారాయణభట్టు వైశాచికర్ణాటక భాషలఁగూడ నెఱిఁగినవాఁడు. కావున శబ్ద తత్త్వము (Philology)శా స్త్రముగా వారెఱుఁగకపోయినను భాషాసంప్రదాయములఁ గనుపెట్టినవి వారేదోయొక పద్ధతి ననుసరించి ప్రణాళిక నేర్పఱుచుకొనియే యీ యాంధ్రమును సంస్కరించియుందురు.

క. బహుభాషల బహువిధముల
బహుజనములవలన వినుచు భారతబద్ధ

స్పృహ లగువారికి నెప్పుడు
బహు యాగంబుల ఫలంబు పరమార్థమిల్ల.

అని రాజరాజనుటవలన నతఁడు కర్ణాటకమునందలి పంపభారతమావరకే రచియింపఁబడుటచేఁ గర్ణాటకభాషాభిజ్ఞుఁడగు నారాయణభట్టుచే వినియుండవచ్చునని యూహింపనగును. అవఱమునం దదివరకేయున్న పేరునోయివారి భారతము నాతఁడు వినియుండవచ్చును. ఇది సిద్ధాంతమనికాదు. లేకుండిన "బహుభాషల బహువిధముల" ననుట కవసరములేదు. జైనభారతము ననుసరించి *రానాసిన పంపభారతమునకును సంస్కృతమునందలి వ్యాసభారతమునకును గల భేదమును రాజనరేంద్రుని సభలోఁ జర్చలు జరిగిన పిమ్మట బ్రాహ్మణప్రియుఁడగు రాజరా జీవ్యాసభారతమును దెలిఁగింపుమనియుండును.

క. జననుత కృష్ణద్వైపా
యనముని వృషభాభిహితమహాభారత బ
ద్ధనిరూపితార్థ మేర్పడఁ
దెనుఁగున రచియింపు మధికధీయుక్తి మెయిన్.

అని వ్యాసమతబద్ధముగనే భాషాంతరీకరింపవలసిన దని నొక్కిచెప్పుచున్నాఁడు. కావున రాజరాజు "బహు

---

*కన్నడ జైనభారతమున కథానాయకుఁ డర్జునుఁడు. ద్రౌపది కైదుగురు మగలులేరు. అర్జునుఁడే పతి.

భాషల బహువిధముల'' భారతమును విని, కన్నడమునందలి జైనభారతమునకిష్టపడక వ్యాసభారతమును దెనిఁగింపఁ జేసెను.

అథర్వణుఁడు.

ఆంధ్రకౌముది, త్రిలింగశబ్దానుశాసనాదిగ్రంథములలో స్తుతింపఁబడి, అభోక్తృజభక్తికలో నుదాహరింపఁబడిన రావణ, కాణ్వ, బృహస్పతి, హారి, పుష్పదంత, వాల్మీకుల వ్యాకరణములును, భాతికకళానిధిలో నుదాహరింపఁబడిన విశ్వేశ్వరభట్టాచార్యాదులను గల్పితపురుషులనువారికి నేను చెప్పవలసినది లేదు. కాని విశ్వాసముగల పరిశోధకుల కది పరిశీలనార్హమని యిదివఱకే చర్చించియుంటిని.

పండితారాధ్యుఁడు, నన్నెచోడుఁడు, బద్దెన్న వీరి కావ్యముల పూర్వకవిస్తుతి, పండితారాధ్యచరిత్ర 7వ పుటలో పండితయ్య సుకవిమండలపూజితుఁడనెను.

తిక్కన.

గీ. సారకవితాభిరాము గుంటూరివిభుని
మంత్రిభాస్కరు మత్పితామహునిఁ దలఁచి
యైన మన్ననమెయి లోకమాదరించు
వేఱనాకృతి గుణములు వేయునేల?

ఈ 'శాపానుగ్రహశక్తియుక్తుఁడమలాచార్యుండు సాహిత్యవిద్యాపారీణుఁడైన, భాస్కరుఁడు చేసిన గ్రంథము

లేవి? ఒకానొకరు ప్రసాదించిన యేభాస్కరశతకమును గానఁ బడదే? ఈతని నల్వురు కొడుకులు విద్యాకేళియందుఁ గమలాసనతుల్యులని దశకుమారచరిత్రము చెప్పుచున్నది. వారి గ్రంథము లేవి? తిక్కన లలితనానాకావ్యములు చెప్పెనని యభినవదండి చెప్పెను. అవి కానఁబడవుకదా!

ఎఱ్ఱాప్రెగ్గడ.

శా. ప్రాజ్ఞప్రస్తుతభవ్యభోగవిభవస్ఫారాత్మ్మడారాధ్య స
ర్వజ్ఞ ప్రతిమాద్భుతోభయకవిత్వప్రౌఢశబ్దార్థయో
గాజ్ఞాసిద్ధిఘనుండు మజ్జనకుఁ డుద్యత్కీర్తి శ్రీసూర్యుఁ డీ
విజ్ఞానాత్మక*వాఙ్మయంబున ముదావేశోజ్వలుండయ్యెడున్.

దీనినిబట్టి శంభుదాసు తండ్రి యాంధ్రకవి. అతఁడు ప్రవాసిన కావ్యములు కానఁబడవు.

నన్నెచోడుఁడు.

ఇతని కళావిలాస మేది? కానఁబడదుకదా!

---

* వాఙ్మయశబ్దమును నీతఁడును వాడియున్నాఁడు. నన్నయకూడ నారాయణభట్టును గూర్చి వాఙ్మయధురంధరుఁడనివాడెను.

"వేదాది సమస్త వాఙ్మయములంబుఁ బ్రకాశితుఁడైన వాఁడు."
(సభా 2. 17.)

పావులూరి మల్లన్న శివ్వన్న మొదలగువారిని భారతీజ్ఞానులని చెప్పెను. (Quote అని వున్నది.)

దేసి సత్కవుల - శ్రీరామకవీశ్వర - చూడు. పుట 187. ఆంధ్ర చ.
(New edition)

ప్రతాపరుద్రుఁడు.

ఈతఁడు నీతిసారము వ్రాసెనఁట. కనఁబడదు.

చిమ్మపూడి యమరేశ్వరుఁడు.

ప్రసిద్ధుఁడైన యీ కవి విక్రమసేనాది గ్రంథముల నొక్కటియైన నిప్పటికిఁ గానఁబడదు. ఇఁక ముందైనఁ గాన వచ్చునని ధైర్య మొందుదము.

వేములవాడ భీమకవి.

ఈతని దొక్కగ్రంథమైన దొరకకపోయినను గవుల చరిత్రమున కెక్కియున్నాఁడు.

పేరమరాజు జక్కన.

ఇతఁడు తన విక్రమార్కచరిత్రములో నెందఱనో కవులను బేరొక్కనినాఁడు వినుఁడు.

జక్కన తాతను గుఱించి చెప్పుకొనుచున్నాఁడు.

సీ. సంస్కృతప్రాకృతశౌరసేన్యాదుల
ఘటికలో నొకశతకంబుఁ జెప్పఁ
బ్రబహసనప్రకరణభాణాదిబహువిధ
రూపకంబులయందు రూఢిమెఱయఁ
జక్రిచతుర్భద్రచతురుత్తరాధిక
క్షుద్రికావ్యములు పెక్కులు రచింప

నాంధ్రకవిత్వంబునందుఁ బ్రబంధంబు
మేలుగాఁ దద్జ్ఞులు మెచ్చఁజెప్ప
నిమ్మల నేరీతి నేధాతువుల నేమి
రసమునైన వర్ణనము చేయ
సరి నేకసంధాద్విసంధాత్రిసంధలఁ
దొడరినఁ బొరిఁబొరిఁ గడమఁ జదువ
నెవ్వఁ డేయవధాన మెఱుఁగు నయ్యవధాన
మున వాని కించుక ముల్లుచూప
వృత్తకందము, గందవృత్తంబును జతు
షఁ్కందంబు మొదలుగాఁ గలుగుగర్భ
కావ్యవర్గముఁ జెప్పఁగాఁ బ్రబంధంబులు
క్రొత్తలు పుట్టించుకొని లిఖింపఁ
గా నక్షరచ్యుతకంబు మాత్రాచ్యుత
కంబు బంధచ్యుతకంబు నామ
గోప్యంబులుం గ్రియాగోప్యంబులుం
భావగోప్యంబులును జెప్ప గోష్ఠియందుఁ
బద్యంబు గీతికార్భటి నొగిఁ జదువంగ
నెల్లవిద్యలసంచు లెఱుఁగనేర్తు

గీ. ననుచు నెల్లూరి తిరుకాళమనుజవిభుని
సమ్మఖమున సాహిత్యసరణి మెఱపి
మహిమఁ గాంచిన పెద్దయామాత్యసుకవి
మనుమఁడవు నీవు నీ వంశమహిమయెప్పు.

ఈ కవి కావ్యము లేవియుఁ గానఁబడవు. ఇఁకనీతని తండ్రివిషయమునుఁ జూడుఁడు.

క. ఆడఁడు మయూర రేఖను
గాడం బొజుండు బాణగతి మనమెఱియ
బ్రోడగు పెద్దయయన్నయ
మాడకు మాడెత్త యతనిమాటలు జగతిఁ.

ఈ మాడకుమాడెత్తుమాటలు కవిత్వమే కావలెను. గదా!

క. అని మీతండ్రిమహత్వము
జనవినుతరసప్రసంగసంగతకవితా
ఘనతేజులు కవిరాజులు
గొనియాడుదు రఖిలరాజకుంజరసభలఁ.

ఇఁక జక్కనవైదుష్యము చక్కనిదేగదా! అది యేమియదృష్టమో జక్కన తాతతండ్రులు కవు లైనట్లే విక్రమార్కచరిత్రకృతిపతి తాతతండ్రులుకూడఁ గవులే! చూడుఁడు.

కృతిపతితండ్రిని గూర్చి
"పరమహృద్యంబయిన పద్యశతంబున
దేవకీతనయు విధేయుఁ జేసె"

నని దేవకీనందనశతకము నొకదానిని వెన్నెలకంటి జన్నయ వ్రాసినట్లు చెప్పుచున్నాఁడు. ఈతఁడే 'గురులఁ బోషించె సత్కవీశ్వరుల మించెఁ బ్రజలపాలించె భాగ్యసం పదవహించె" ననుచున్నాఁడా సత్కవుల పేరు లైనఁదెలియవు.

ఇంకఁ గృతిపతియైన సిద్ధమంత్రినిగూర్చి

సీ. చిత్రగుప్తునకైనఁ జింతింపనగుదైన
గణితవిద్యాపౌఢి ఘనతకెక్కి
నవరసంబులయందు నవ్యకావ్యంబులు
కవిజనంబులు మెచ్చఁగా నొనర్చి
నాణిముత్యములసోయగము మించిన వ్రాలు
వరుసతో నిరుగేల వ్రాయనేర్చి
నాత్మీయలిపియట్లు లన్యదేశంబుల
లిపులను జదువంగ నిపుణుఁడయ్యె

గీ. దేవరాయ మహారాయధీవిధేయ
మంత్రివల్లభ 'చామనామాత్య' దత్త
చామరచ్ఛత్ర భూషాదిసకల భాగ్య
చిహ్నముల నొప్పె జన్నయసిద్ధమంత్రి.

ఉ. 'వేయువిధంబులందుఁ బదివేవురు పెద్దలు సుప్రబంధముల్
పాయక చెప్పిరట్లు రసబంధురభావభవాభిరామథా
రేయులు శబ్దశాసన వరేణ్యులు నాఁగ్రబశస్తికెక్కి రే!'

అని జక్కనప్రాయుచున్న పదివేవురు పెద్దలు మన కవు లున్నా రనుచున్నాఁడు. నూటికిఁ బదిమందినైన నతి శయోక్తులని తీసివేయఁగా మనము మిగుల్చుకొన్నను బహు సంఖ్యాకులైన కవులు వేలకొలఁది యున్నట్లు కానవచ్చుచు న్నది. రాజులు, మంత్రులు, దండనాథులుకూడ గ్రంథ ములు నాీయుచు వచ్చిరి — వీరి గ్రంథము లేవి?

మంచన్న.

ఇతని కేయూరబాహుచరిత్ర పీఠికవలనఁ దెలియు చున్న కవులఁ జూడుఁడు—

"పురాత నాథునాతనకవినమస్కారంబుఁ గావించి నారి యనుజ్ఞవడసి' యని చెప్పుచున్నాఁడు. ఈతని సమకా లికులగు నా కవు లెవ్వరో తెలియదు. నండూరిగుండన కేయూరబాహుచరిత్ర కృతిపతికదా! ఆతని ముత్తా తయనఁగా దాతకుఁదాతయగు గోవిందప్రధానిని గురించి చెప్పిన మంచనపద్యము వినుఁడు.

మ॥ విహితాస్థానములందుఁ జూపుఁదగగోవిందాభిదానప్రభుం
డహితోర్వీధరవజ్రిగొంకవిభురాజ్యాధిష్ఠియై సంధివి
గ్రహముఖ్యోచితకావ్యసంఘటనవాక్ప్రౌఢత్వముఁ బాఢస
న్నహనోద్యద్గరిపుక్షితీశ బహుసైన్యధ్వంసనాటోపముఁ

పేరయ నన్నయ నవ్యకావ్యములు. See కృత్యాది and add. (అనిఉన్నది)

ఇంక దండ్రి భీమన్న. ఇతఁడేమియుఁ బ్రసిద్ధుఁడైనట్లు కనఁబడదు. ఇతనికి మువ్వురు పుత్రులు. పెదకేతన, చినకేతన, గుండన. ఈ గుండన కృతిపతి. పెదకేతనకే ఖడ్గకేతన (దండనాథుఁడు) చినకేతనకే కవికేతన, గుండనకే మంత్రి గుండన యని పేరులు తగియున్నట్లు వర్ణన లొనరించెను. అందుఁ బ్రస్తుతాంశమగు నండూరి కేతనకవి వర్ణనము వినుఁడు.

ఉ॥ నూతనదర్పకుం డన మనోహరమైన సురూపమొంది వి
ఖ్యాతకవిత్వసంపదఁ బొగడ్తకునెక్కి యశేష బాంధవ
వ్రాతహితాత్మఁడై గణకవర్గకళామహిమ ప్రభల్భఁడై
కేతనమంత్రి దిగ్భరితకీర్తి వహించె నమాత్యకోటిలోన్

కొంత యతిశయోక్తులని కొట్టివేసినను మన మాతఁడు కవియని యంగీకరింపవచ్చునుకదా! ఈతని గ్రంథము లేమియుఁ గానరావు. కాదంబరి వ్రాసిన యొక కేతన కలఁడు. అతఁడు భాస్కరుని కేతన్న యఁట. ఇతఁడు నండూరివారి వంశములోఁ బుట్టిన భీమన కేతన్న. ఈతని గ్రంథములపేరు లైన మంచన్న చెప్పలేదు. పోనిం డభినవదండియగు దశ కుమారచరిత్ర కర్తయైన మూలఘటిక కేతన్న తిక్కన్న వంశవర్ణన మొనరించుచు సోమయాజి పినతండ్రియైన కేతన్న కవియని చెప్పనేలేదు. ఇట్లు చెప్పక విడిచిపెట్టినకవులెందఱో?

అనంతామాత్యుఁడు.

చ॥ క్షితిఁ గ్రతుకర్తనా వినుతిచేకొని పంచమవేదమైన భా
రతముఁ దెనుంగుబాస నభిరామముగా రచియించినటియు
న్నతచరితుండు తిక్కకవినాయనుఁడాదటమెచ్చి భవ్యభా
రతి యనఁ బేరుఁగన్న కవిరత్నము బయ్యనమంత్రి
యల్పుఁడే॥

తిక్కనసోమయాజి యంతవాఁడు మెచ్చిన యీ భవ్య భారతి యభినవదండికంటె మిన్నయై యుండియుండవలెఁ గదా! ఈ భవ్యభారతి వ్రాసిన కావ్యము లేమియుఁ గానఁ బడవు. తన తమ్ముఁడు చిట్టన సత్కవియని యనంతామాత్యుఁ డనుచున్నాఁడు.

ఉ। భూనుతకీర్తి ముమ్మడివిభుండు మదగ్రిజుఁ డేను నైష్ణవ
ధ్యానసమాహితాత్ముఁడ ననంతసమాఖ్యుఁడ నాదు
తమ్ము లజ్ఞానవిదూరు లక్కనయు సత్కవి చిట్టనయుక్త
వివేక విద్యానిధి రామచంద్రుఁడు నుదారుఁడు లక్ష్మణ
నామధేయుఁడున్॥

ఈ చిట్టనసత్కవి యేమి కావ్యము వ్రాసెనో పేరైనఁ దెలియదు. ఇంక ననంతామాత్యుఁడు తన పూర్వులలోఁ గొందఱు "బ్రబంధ సాహిత్యుఁ" డని "అక్షరాది విద్యల యందుఁ జతురు"లని జెప్పియున్నాఁడు. ఇట్టినారంభటును వ్రాసిన కావ్యములును దెలియవు.

రావిపాటి తిప్పన్న.

ఈతని ప్రేమాభిరామము, చంద్ర తారావళి, అంబికాశతకము, మదనవిజయమునుగూడఁ గనఁబడవలెను.

శ్రీనాథుఁడు.

ఇతని గ్రంథము లనేకములు చిక్కలేదు. పలాశటివీర చరిత్రమును, వీధినాటకమును బూర్తిగఁజిక్కలేదు. లాక్షణికులు 'వీధి' నుండి పద్యము లెత్తి వ్రాయుచు వల్లభామాత్యుని వీధిలోనివికూడ శ్రీనాథుని వనుకొని పొరపాటుపడిరని నా యూహ. మఱియు నతనితాత కవి.

మ॥ కనకక్ష్మాధరధీరు వారిధి తటీకాల్పట్టణాధీశ్వర్
ఘనునిర్ బద్మపురాణసంగ్రహకళాకావ్యప్రిబంధాధిపున్
వినమత్కాకతిసార్వభౌముఁ గవితావిద్యాధర్ గొల్తునా
యనుగుండాతఁ బ్రిదాత శ్రీకమలనాభామాత్య చూడామణిన్॥

ఈ కవితావిద్యాధరు గ్రింథములు చిక్కవుకదా! ఈతని శిష్యుఁడైన చెన్నమరాజు గ్రంథములేవి?

పిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁడు.

క॥ తాతయుఁ దండ్రియు నగ్ర
భ్రాతయునుం దాను భువనభాసురకృతి ని
ర్మాతలు పిల్లలమఱి వి
ఖ్యాతునిఁ బినవీరుఁ బోలఁగలరే సుకవుల్॥

అని తాతలు, తండ్రులు, సోదరులును గవులని చెప్పు చున్నాఁడు. అసత్య మనుకొందమనిన, కోవెల గోపరాజు తన విక్రమార్క-చరిత్రములో నిట్లు వ్రాయుచున్నాఁడు.

చ. అనఘు హళక్క-భాస్కరు మహామతిఁ బిల్లలమఱ్ఱి పెద్దిరా
జును బినవీరరాజుఁ గవిసోమునిఁ దిక్క-నసోమయాజిఁ గే
తన కవి రంగనాథు నుచితజ్ఞుని నెట్టిన నాచిరాజు సో
మన నమరేశ్వరుం దలఁతు మత్క-లచందు్రల సత్క-వీం
ద్రులన్॥

అని పిల్లలమఱ్ఱి పెద్దిరాజునుగూడఁ గవిగాఁ జెప్పియు న్నాఁడు. ఇతఁడు పినవీరన సోదరుఁడని పినవీరనచరిత్రమును జూచినఁ దెలియును. పినవీరన్న మనుమలుకూడఁ గావ్యకర్త్రు లయినట్లు మునిమనుమఁడు వ్రాసిన సీమంతినీకళ్యాణ* మను గ్రంథమువలనఁ దెలియుచున్నది. ఈ కావ్యము లెవ్వియు దొరకలేదు. పినవీరన్నయే వ్రాసితినని చెప్పుకొనిన యీ గ్రంథములు దొరకవు.

సీ॥ రచియించినాఁడవు రమణీయవాగ్గీతి
నవతారదర్పణం బభినవముగఁ
బలికినాఁడవు తేటపడఁచేసి నారదీ

* ఈసీమంతినీకళ్యాణము 'అముద్రితాంధ్రగ్రంథసర్వస్వము, చిత్రాడ వారు' ముద్రించిరి.

యమునతఁ-విశేషిణి యాదరింపఁ
జెప్పినాఁడవు శేముషీ విశేషంబున
మాఘమాహాత్మ్యంబు మంజుఘనితఁ
గావించినాఁడవు ఘనబుద్ధి మానసో
ల్లాససారము సముల్లసితశయ్య

గీ॥ భారతీతీర్థయతిసార్వభౌమగురు కృ
పాతిశయలబ్ధకవితావిభూతి గలిగి
గౌరవముఁ గాంచినాఁడవు కవులచేత
విపులచాటూక్తినిర్ణిద్ర వీరభద్ర॥

అని శృంగారశాకుంతల కృతిపతి పల్కినాఁడు. ఈ కావ్యము లేవియుఁ గానఁబడవు.

వెన్నెలకంటి సూరన్న

విక్రమార్క-చరిత్ర కృత్యాదియందుఁ జిక్కిన షష్ఠ్యం తములలో నిట్లు వ్రాసియున్నాఁడు ఇది వెన్నెలకంటి సిద్ధన్న (కృతిపతి) పెద్దతండ్రి నుద్దేశించి యనినమాట.

ఉ॥ వెన్నెలకంటిసూర్యుఁడు వివేకగుణాఢ్యుఁడు వేదశాస్త్రసం
పన్నుఁడు రెడ్డివేమనరపాలకుచేత మహాగ్రహారముల్
గొన్నకవీంద్రకుంజరుఁ డకుంఠితతేజుఁడు పెద్దతండ్రిగా
సన్నుతిఁగన్న సిద్ధనకు సంతతదానకళావినోదికిన్॥

ఈ యగ్రహారములొందిన కపీంద్రకుంజరుని గుఱించి యే విష్ణుపురాణకర్తయగు మఱియొక వెన్నెలకంటి సూరన్న యిట్లు వ్రాయుచున్నాఁడు. ఇతనివాక్యము బహువచనమును సూచించుచున్నది.

ఉ॥ ఈ నిఖిలంబు మెచ్చ నమరేశ్వరదేవుఁడు చూడఁ గృష్ణవే
ణీనదిసాక్షిగా ననికి నిల్చిన రావుతు గేసభూవిభు
గానకుఁదోడ్రలి వెన్నడఁచికాచిన వేమయయన్న పోతభూ
జానికి సత్ప్రబంధములొసంగిన వెన్నెలకంటివారిలోన్॥

ఈయన్నపోతారెడ్డికిని, పై రెడ్డి వేమనరపాలకునకును, వెన్నెలకంటివా రిచ్చిన కృతులేవియో తెలియదు.

సీ॥ హరితగోత్రపవిత్రు నాంధ్రభాషాకావ్య
రచనాభినయవిశారదుఁ బ్రబంధ
కర్తను వెన్నెలకంటి సూర్యుని మను
మనిఁ చెరుకోరి యమరమంత్రి
సత్పుత్రి"

నని తన్నుఁగూర్చి చెప్పుకొనినాఁడు. విష్ణుపురాణము తక్క యితని యితరగ్రంథములును జిక్కవు. ఈతఁడు రాఘవరెడ్డిసభలో నుభయభాషాకవు లుండిరని వర్ణించెను. కాని పేరులు లేనందున నమ్మనివారుందురు కాఁబోలు. అయి నను రాఘవరెడ్డి గురువైన సింగరాచార్యునిఁగూర్చి వ్రాసి నది వినుఁడు.

"సీ॥ వేదాంతవిద్యావివేకి షడ్దర్శన
పారంగతుఁడు పరపర రహస్య
వేది బ్రహ్మాండాది వివిధ పురాణజ్ఞుఁ*
డసమాన ధర్మశాస్త్రాభినేయ
కుశలుండు పరమార్థకోవిదుం డఖిలాధ్వ
రక్రియానిపుణుఁ డవక్రకావ్య
నాట కాలంకార నానాకళాభిజ్ఞుఁ
డుభయభాషాకవితోజ్వలుండు

గీ॥ పరమవైష్ణవమార్గ తత్పరుఁడు కీర్తి
ధనుఁడు తిరుమల తాతయ్య మనుమఁడైన
సింగరాచార్యగురువుగా సేవచేసి
రమణఁజెలువొందె బసవయరాఘవుండు॥

ఈ "యుభయభాషాకవితోజ్వలుం"డగు సింగరాచార్యులు వ్రాసిన తెలుఁగు గ్రంథములేమైనవో?

ఫణిభట్టు (ఈశ్వరభట్టు?)

ఈ తఁడు తెన పూర్వుఁడగు ఫణితభట్టును గురించి యిట్లు వ్రాసెను.

"సీ॥ సురుచిరాపస్తంబ సూత్రుఁడీశ్వరవంశ
పాత్రుఁడు గార్గ్యసగోత్రుఁ డఖిల
వేదశాస్త్రపురాణ విఖ్యాతుఁ డభినవ
వ్యాసుండు సద్యశోభాసురుండు॥"

---

*నన్నయభట్టు కూడ "బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞాననిరతు" నని చెప్పుకొనెను.

ఈ యభినవవ్యాసుం డేపురాణములఁ దెలిఁగించెనో కద. ఇతఁడు సంస్కృతగ్రంథములనే వ్రాసెనా? అట్లయిన నభిననదండివలె నీతని కీయభినవవ్యాస బిరుదమేల?

పోతరాజు భైరవుఁడు.

ఇతఁడు తన శ్రీరంగమాహాత్మ్యమున నిట్లు వ్రాసి నాఁడు.

క॥ రహిఁనిక్కిన కవితలఁ దహఁజొక్కిన నృపులచేతఁ దగసత్కృతులై
మహిఁదక్కిన కళలందును
మహినెక్కినఁ గవులనేఁటి వారలఁబ్రీతిన్॥ 1-8

ఇతఁడు తనకు సమకాలికు లనేకులు కవులున్న ట్లనేక ప్రబంధకర్తలు చెప్పినట్లే చెప్పినాఁడు. ఆయాకవుల సమకాలికులగు కవులెవ్వరును గానఁబడరు. ఇట్టి పేరులులేని సమకాలికులగు కవులెంతమందియుందురో? పై సమకాలికులే గాక కృతిపతి రాఘువమంత్రిదుర్గాధీశుఁడనియు నాతనిసభ "సచమత్కార కారణగుణానుబంధ బంధుర ప్రబంధవచనానిస్తంద్రులగు కవీంద్రులును" గలరని చెప్పుచున్నాఁడు. రాఘువమంత్రి పూర్వులఁ గొందఱు వర్ణనమును జూడుఁడు.

శా। శ్రీవిభ్రాజితుఁ డుల్లసద్గుణమణిశ్రేణీ సుధాంభోధివి
ద్యావాణీపతి యన్యరాజ సచివోద్యద్వంశవంశాటవీ

దావజ్వాలిముకుందపాదకమలద్వంద్వార్చనోత్సాహి యా
గోవిందప్రభుఁడొప్పు బంధుజనచక్షుఃపూర్ణిమాచంద్రుఁడై॥

అని గోవిందుఁడు "విద్యావాణీపతి" యని చెప్పు చున్నాఁడు.

గీ॥ అయ్యమాత్యమణికి నంగనారత్నంబు
మాణిక్కాంబకును సమగ్రబాహు
శౌర్యశాలి భాగ్యసంపన్నుఁ డుదయించెఁ
బరగ విశ్వనాథపండితుండు॥ 1-31

ఇంకొక పండితుఁడు.

గీ॥ భవ్యచరితుండు నరసింహపండితుండు
భాగ్యవంతుఁడు విశ్వలప్రభువసుండు
రాజ్యలక్ష్మీవిలాసుండు రామదేవ
మంత్రిమణియును ననొప్పు మానధనులు॥ 1-35

ఇందు నరసింహుఁడు పండితుఁడని విశ్వలుఁడు ప్రభుఁడని వేఱువేఱుగా నెవ్వరిగుణములు వారికే వర్ణించెను. కవి భల్లటుఁడు, కవిరాక్షసుఁడు మొదలగువారెప్పటివారో తెలియక కొందఱున్నారు. Add some more from Mss. (1)* (అని ఉన్నది.)

---

* (1) లింll తిమ్మన్న తాత See p. 340. ఆం. క. చ. "కవితా విశేష శేషతులిత సర్వార్యపాత్రుఁడ."

సకలనీతిసమ్మతమునందలి గ్రంథముల పేర్లు. (అని వ్రాయబడియున్నది)

పై సంగతులవలనఁగూడ మనకు నన్నయ మొదలనేక కావ్యములు పుట్టి నేఁడవి యలభ్యములుగ నున్నట్లు కనఁబడుచున్నదికదా! నన్నయకుఁ బిమ్మటఁ బుట్టిన యీ కావ్యములు మన కనుపలభ్యమానములగుచున్నప్పుడు నన్నయకుఁ బూర్వకావ్యములు నశించుటలో నాశ్చర్యమేమున్నది? మిక్కిలి ప్రచారమున్న గ్రంథములే మనకు మిగిలియున్నవి. తక్కినవి ప్రచారములోనికి రావీల్లులేక నశించియుండెనను కొన వీలగుచున్నది. కృష్ణరాయనికిఁ బూర్వమున్న కవుల గ్రంథములలోఁ బురాణములుగాక మిగిలినవికూడఁ బ్రచారము నొందలేదు. ఇప్పటికైన దేశములో నాగ్రంథముల తాళపత్రప్రతులు చిక్కవు. మంచన కేయూరబాహుచరిత్రము, అనంతుని భోజరాజీయము, నన్నెచోడుని కుమార సంభవము, పండితయ్య శివతత్త్వసారము, వల్లభుని క్రీడాభిరామము, మొదలగు గ్రంథము లీవఱ కొకటి రెండుప్రతులు మాత్రము దొరికినవి. అవియైన నాజ్ఞాయమునందలి వివిధ కావ్యముల వ్రాయింపఁగల ధనవంతులగు తంజావూరు ప్రభువుల భాండాగారమునఁ జిక్కినవి. ప్రాచీన సంస్థానలేఖముల లోనున్న తాటియాకుల గ్రంథములయందే మనకు నిధి నిక్షేపములవంటి ప్రాచీన ప్రబంధములు చిక్కినవికాని దేశములో నా ప్రబంధములన్నియుఁ బ్రచారమునొందిన నిదర్శనములు లేవు. ఇప్పటికైనఁ బ్రాచీన రాజవంశముల కోటలలోనుండు వ్రాతప్రతులు పరిశీలనార్హములు.

ఇఁకఁ గృష్ణరాయని కాలమునందును, అతనికిఁ బిన్న టను బుట్టి నశించిన గ్రంథములపేర్లును, కవులపేర్లును, వేల కొలఁది యున్నవి. అవియన్నియు వివరించుట కిది యదను కాదు. అందనేక గ్రంథములు రసహీనములైనవియే! అవి పోయినందులకైన మన మంతగా విచారింపము. కాని కృష్ణ రాయనికిఁ బూర్వము పుట్టి నశించిన గ్రంథజాలము పరిమితి నూహించుటకైన వీలులేదు. ఇంక నెందఱు కవులుండెడి వారో! ఎందఱి పేళ్ళు మనకు దొరికిన గ్రంథములలోఁ జెప్ప లేదో! ఎందఱు నూతనమార్గములనుండు మంచికావ్యముల సమకాలికులు మెచ్చక, ప్రభువులు పోషింపక నశించినవో. ఇంక నెందఱురాజు లెన్నికృతులందిరో తెలియదు. ఆగ్రంథ పరిమితి నూహించుట కీ పైవిషయముల వాఁడి చదువరులకు విడిచితిని.

ఆ పురాణయుగమునందలి కావ్యముల యోగ్యత మనకుఁ దెలియనిది కాదు. కాకతీయయుగమునఁ గొన్ని వేల గ్రంథములు పుట్టి నశించియుండవలెను. ఇటీవల దొరికిన దగ్గుపల్లి దుగ్గన్న నాసికేతూపాఖ్యానము, నిశ్శంక కొమ్మన శివలీలావిలాసము, పండితయ్య శివతత్త్వసారము నత్యంతోప యోగకావ్యములని వినుచున్నాము. గ్రంథభాగములఁ గను చున్నాము. మన మీవఱకు నన్నెచోడుని పేరైన వినలేదు. తెలుఁగుకవిచరిత్రములలో మొదటిదగు కావలి *వేంకట

---

* (?) అని ఉన్నది.

రామస్వామిగారి "డెక్కపొయట్ను" అను గ్రంథములో బద్దెనను గుఱించి వ్రాసియుండిరి. ఆ గ్రంథమునకుఁ బిమ్మటఁ బుట్టిన కవిజీవితములయందుఁగాని, దాని నభివృద్ధిచేసిన కవులచరిత్రమునందుఁగాని బద్దెన నీతిసారముక్తానళి ప్రసంగము లేదు. "బద్దెన నీతులు" పాశ్చ్యలిఖితాగారమునఁ జెన్నపురిలోఁ జిరకాలమునుండియున్నవి. కాని మన చరిత్రకారులు వేమనవలెనే బద్దెనను విస్మరించిరి. ఇది శోచనీయము. తిక్కనకవికంటె నతిరమ్యముగ, నిమిడికగ, మనోహరముగ నున్న బద్దెన నీతులును పామరులకుఁ గూడఁ బాఠములు చెప్పు వేమన వేదాంతములును వివరింపని కవిచరిత్రములు నిరీవములనుట సాహసము కాదు.

ఈ చోడుల రెండు గ్రంథములును బ్రాచీన పద్మవంశజులు వ్రాసిన గ్రంథములు; అవి తెలుఁగువాణి కావ్యాహారములకు నాయకమణుల వంటివి కదా! మంత్రులతో సమముగ సంస్కృతాంధ్రములయందుఁ బ్రాచీన యుగముల యందుఁ బ్రభువులే కవిత్వము చెప్పఁగలిగిరి.

నన్నయకుఁ బరమందున్న యీ గ్రంథపర్వతములే కాల ప్రవాహమున మటుమాయమైపోఁగా నంతకుఁగార్యము కావ్యములు నశియించుటలో నాశ్చర్యమేమున్నది?

* * * * *

ఈ మన పూర్వనాజ్ఞయము నాశన మగుటకు మతనైరుధ్యములకంటె, మహమ్మదీయులకంటె, నజ్ఞానులకంటె

నధికముగ మన భారత భాగవత రామాయణములే కారణ మని తోఁచుచున్నది. రామాయణమును భక్తులు భాగవతము జ్ఞానులును వ్రాసికొనిరి. కాని భారత మాంధ్రులకు నాంధ్ర భాషకు జీవమువంటిది. అది పవిత్రతలోఁ బంచమవేదము. భాగవతము లాక్షణికము కాదని కొట్టివేసిరి. రామాయణము కావ్యము. దానిలోఁగూడ దప్పులున్నవి. పైఁగా రామా యణము లనేకములున్నవి. భారత మట్టిదికాదు. అది వ్రాసి నది కవిత్రయము. కవి కాఁగోరునాఁడు తెలుగుమకుగులు తెలిసికొనఁ గోరువాఁడు, భాషాసంప్రదాయముల నెఱుగఁ గోరువాఁడు, పురాణకథలఁ దెలియఁ దలఁచినవాఁడు, పామ రులకుఁ జదువఁ దలఁచినవాఁడు, భారతమును జదువవలెను. ఎల్లరకు భారతమే శరణ్యము. అది ప్రాచీన గాథాసర్వస్వము. అర్థ ధర్మ శాస్త్రములు, పురాణకథలు, నీతికథలు, రాజధ ర్మములు, యుద్ధ ధర్మములు, మొదలగునవన్నియు భార తాంతర్గతములై యుండెను. భారతము మనపూర్వులకు విజ్ఞాన సర్వస్వము. లక్ష్యలక్షణముల కదియే యాధారము. భారత ప్రయోగముండినచో నిఁకనది సాధువు. భారతమునందు లేని ప్రయోగము సాధువు కాదని కవిరాక్షసుఁడు శాసించెను. తెలుఁగుకవులు, పండితులు, నెల్లరు విద్యాభ్యాసముకొఱకు, తమప్రయోగముల సాధించుటకొఱకు భారతము వ్రాసికొని తీరవలెను. చదివితీరవలెను. ఇప్పటికిని భారతప్రాముఖ్యము తగ్గలేదు. ఏ పల్లెటూరునకైనఁబోయి చూడుఁడు. మఱియే

గ్రంథమైన దొరకదు కాని గుజలీప్రతి భారతభాగవతరామా
యణములు లేని బ్రాహ్మణజనపదము నాంధ్రలోకమునఁ
జూపలేము. ఆంధ్రపతికి లెన్నఁడును జొరని పల్లెలున్నవి.
అగ్గిపెట్టెనెఱుఁగని కోయగూడెము లుండవచ్చును. కాని
యాంధ్ర భారత భాగవత రామాయణము లేరూపమునఁనో
ప్రవేశింపని యంగుళప్రమాణము స్థల మాంధ్రదేశమున
లేదని ఘంటాపథముగఁ జెప్పవచ్చును. ఇది యతిశయోక్తి
కాదు. వర్ణనముకాదు. ఈ భారత భాగవత రామాయణము
లాంధ్రములోనికివచ్చి మన దేశమునం దార్యబ్రాహ్మణమత
వ్యాప్తినొనర్చి మహోపకారమొనర్చినమాట సత్యమేకాని,
ప్రాచీనభాషకుఁ, బూర్వవాఙ్మయమునకు, దేశీయసంప్రదా
యములకు నీగ్రంథము లొనర్చిన యపకారము వర్ణింపరానిది.

ఈ నడుమ మనపెద్దలు మేలుకొని మాతృభాషాభి
మానముచే దేశభాషలఁ బునరుద్ధరింపఁ బూనుకొనుటచే
నిప్పుడు దేశభాషల ప్రచారము వృద్ధినొందినదేకాని, లేని
యెడల నాంగ్లవాఙ్మయ మీసరికి మనవాఙ్మయమును మ్రింగి
వేసియుండును. ఈ ప్రమాద మిరువది సంవత్సరములక్రింద
మన భాషాస్థితికినిఁ బ్రస్తుతస్థితికినిఁ బోల్చినవారికి బోధపడఁ
గలదు. దేశభాషలయందు విద్య, బిరుదములు, ఉన్నతపరీ
క్షలు, వాని ననుసరించి జీవనోపాయములగు నుద్యోగములును
వచ్చువఱకు నీ విపత్తు వెడలిపోయినదని మనము తలంచుట

వెట్టితనము. కేవలము భాషాభిమానముచే భాషయందలి వాఙ్మయ మెంతకాలము కొందఱైనఁ బట్టుకొని వేఱిలాడుదురు. ఇరుగుపొరుగువారాంగ్లేయ బిరుదముచే వేలార్జించి గుఱ్ఱపుబండ్లపైఁ దిరుగుచుండఁ దెలుఁగుపండితుఁడుకాని, కవికాని, యెంతకాలము కడుపుమండుచుండ నోటఁ్రవేలుంచుకొని మిడుకుచుండఁగలడు? మనగ్రహచారముకాని మన వ్యవహారములు మనభాషలో మన యుద్యోగులేల చక్కఁబెట్టరాదు?

పూర్వ వాఙ్మయచరిత్రసాధనములను, పరిజనను, పరిభుత్వమును, మతమును, సంప్రదాయములను, నాగరికతను విమర్శించుకొని స్వరూపము తెలిసికొనకుండుటకుఁగూడ నను వుగాకుండ నాకర్షించు నూతనవాఙ్మయము, చరిత్రము, పరిజలు, పరిభుత్వము, మతమునుగూడ నాదేశముపయిఁ బడుటకుఁ గారణములు వేఱుగలవు. ఆ కారణములు నాలోచించినచో నపకార మొనరించినవేకాని, యెంత యభివృద్ధియున్నట్లు కనఁబడుచున్న నుపకార మొనరించినవి కావని నా తాత్పర్యము. ఆర్య నాగరకత, ఆర్యవాఙ్మయము, ఆర్యమతము, నివి పూర్వవిషయముల నేమిచేసిన దియు విమర్శనాంశము. మన యార్యవాఙ్మయము తెలుఁగులోనికివచ్చి పూర్వప్రస్తుత వాఙ్మయాభివృద్ధికిఁ బ్రత్యర్థిగానున్నదనియే నా మతము. వేమనశతకముకంటె భారత మధికమని మనము తలంచునంతకాలము, మన మాంధ్రశబ్దా

ర్థమునే గ్రహింపనివారమని సాహసించి పలుకవచ్చును. కాని భారతము - తిక్కన భారతభాగము - తెలుఁగు తేనెలో నూరవేసి సంస్కృత భారతమును దెలుఁగు భారతముగఁ జేసి వేసినాఁడు. కావున నేమియు నింక వ్రాయలేక తిక్కన్న భారతమునందలి నుడికారంబులకు నమస్కారంబుఁజేసి విర మించుచున్నాను. పూర్వ వాఙ్మయమునకు భారత మొనరిం చిన యపకారము శోచనీయమైనను దప్పనిది యైపోయినది.

231

శ్రీరామచంద్రసహాయమ్

ఆంధ్ర వాఙ్మయ చరిత్రము.

రెండవ భాగము.

పు రా ణ ము లు.

అష్టాదశపురాణములు నుపపురాణములును సంస్కృతమున నున్నవి. నాని పరిమితి మన మూహింపలేము. కాని యివియన్నియు భాషాంతర మొందలేదు. చాలతక్కువభాగ మాంధ్రీకరించియుండిరి. మనకు దొరికిన గ్రంథజాలమును బరిశీలించినచో బురాణవాఙ్మయములో సగమైనఁ దెలుఁగు లోనికి రాలేదు. కాని చాల పురాణములనుండి భాగములైన వచ్చినట్లు నిదర్శనములు చూపట్టును.

పురాణములు భారతగ్రంథమును బోలియుండును. అనఁగా భారతమువలె నీతిబోధకములు. అవి మతభేదముల వలన నుద్భవించిన వనవచ్చును. పురాణశబ్దార్థము ప్రాచీన మని కదా! "సృష్టిరహస్యములనుగూర్చి ప్రశ్నించు నవి" యను నర్థమునఁ బురాణశబ్దము బ్రాహ్మణములలో నుపయో గించిరి. మహాభారతమునందుఁ బురాణమనఁగాఁ బ్రాచీన

వంశవర్ణనల సంపుటమని తెలిపిరి. కథలు నీతిబోధకముగ నుండుటయే పురాణసంప్రదాయమనియు నట్టి పురాణకథలను గూర్చి చెప్పువానికే పురాణచిహ్నము లున్నవని భారత మంగీకరించుచున్నది.

త్రిమూర్త్యాత్మకమైన వివిధ దేవతారాధనమే పురాణ ములయందు వర్ణించిరి. రాముఁడును కృష్ణుఁడును చరిత్రము నకు సంబంధించిన పురుషులైనను వారినిఁ బురాణపురుషులుగ నొనర్చిరని కొందఱు వాదింతురు. సృష్ట్యాది మానవుఁ డూ హింపఁగలిగిన సృష్టిచరిత్రాదుల సంపుటములే పురాణము లని నాయూహ. వేదములయం దంతఁగాలేని విగ్రహారాధ నము, అవతారముల నమ్మకమును బురాణములయందు స్పష్ట ముగఁ గన్పట్టు ముఖ్యవిషయము. దేవదానవులు,గంధర్వులు యక్షులు మొదలగు మానవాతీతమైన స్వభావముగల పర లోకవాసులును, దీర్ఘాయువుగల రాజులు, తపశ్శక్తిగల ఋషులు, ప్రపంచములనే సృష్టింపఁగల ఋషులు, శాపాను గ్రహశక్తిగలవారు, మృగపాషాణాదిరూపముల నొందినవా రు, దివ్యశక్తులుగలవారును, పురాణములయందలి పాత్రలు. పురాణములలో వేదములకంటె విశేషమొకటి కానవచ్చును. వేదములయందు మానవునకుఁ దెలియని పంచభూతములశక్తి నాశ్చర్యముతో నారాధన మొందుచున్నది. మానవశక్తి కతీతములై సృష్టిలో మానవునకుఁ దెలియనిమార్పు లన్నియు

నాశ్చర్యజనకములై పూజనీయములైనవి. తెలియని ప్రపంచ స్వభావము నారాధించిన మనుజుఁడు పురాణములలోఁ దనకుఁ దెలిసిన ప్రపంచమునందలి స్థితిగతులను, పాత్రలను, తెలియని ప్రపంచకంగముల నూహించి, కలిపి, దివ్యమూహోత్పత్తి ములుగ నొనరించెను. విశ్వామిత్రుఁడు ఋషి. మానవస్వభావమునగల రాజు. తపస్సుచే లోకాతీతుఁ డయ్యెను. మేనక యను దివ్యకాంతను మోహించెను. ఈ సహవాసముచే శకుంతల జననమొందెను. తెలిసిన ప్రపంచము నందలి విశ్వామిత్రుఁడు తెలియని ప్రపంచము నందలి మేనకను బొంది, శకుంతల యను మానవ దివ్యకాంతను గనెను. ఆమె, భూపతియగు దుష్యంతునిఁ బెండ్లియాడెను. ఇట్లే తెలిసిన ప్రపంచమునందలి సావిత్రి ప్రేమచే దెలియని ప్రపంచమునందలి యమునితో మాటలాడి భర్తను దెచ్చుకొనఁగలిగెను. ఇట్లు ప్రతికథయందును తెలిసినపాత్రలకును, దెలియని పాత్రలకును సంబంధము కనఁబడును. వేదములయందువలెఁ గాక యీస్థితి పురాణములలో నధికము. ఈ కథలన్నియు నిజమైనవి కానిండు, భావనాప్రపంచమునందలి సృష్టియే యనుఁడు, చరిత్రములే యనుఁడు. ఈ కథలన్నిఁటియందును మానవలోకవిషయములతో మానవలోకాతీతవిషయముల మిశ్రమము స్పష్టముగఁ గానవచ్చుచుండును. వేదవాఙ్మయముకంటెఁ బురాణవాఙ్మయమునం దిది యధికముగను స్పష్టముగను ద్యోతక మగుచుండుమాట సత్యము.

శివపురాణములన్నియు శివుని పరమదైవముగాఁ జెప్ప, విష్ణుపురాణములన్నియు విష్ణువే గొప్పయని చెప్పును. శివుఁడు విష్ణువునకు భక్తునిగా నొనర్చిన వైష్ణవగ్రంథములకుఁ గినిసి కృష్ణుని శివునికొఱకుఁ దపంబుచేయించిన శైవగ్రంథములు కొన్నికలవు. పురాణములు మొదట నెట్లుద్భవాసిరో, యీశివ కేశవభేదము లున్న వ్యాసుఁ డొక్కఁడో, కలఁడో, లేఁడో ఈ భేదములకుఁ గారణమేమియో, వ్యాసరచనానంతరము పోయినదెంతయో, మఱలఁ జేర్చికూర్చినదెంతయో, తెలియదు. ఒకదేశము నందలి పురాణపద్ధతులకు నింకొకదేశము నందలి పురాణపద్ధతులకును సంబంధము, సామరస్యమును గానఁబడదు. ఇఁదువలనఁ బురాణవాఙ్మయముపై ననేకులనే కాభిప్రాయముల వెల్లడించుచున్నారు. ఎవ్వరికి విశ్వాస మున్నట్లు వారు నమ్మవలసినదే కాని పురాణవాఙ్మయమును గూర్చి యేమిచెప్పుటకును వీలులేదు.

సృష్టితత్త్వము, భూగర్భభూగోళతత్త్వములు, వంశ వర్ణనములు, రాజవంశపరంపర, యివి యెంతవఱకు సత్య ములోఁ గనుగొనుటకు వీలులేదు. కాని యందులోఁ గొంత భాగమైన సత్యము లేకపోలేదు. ఇటీవలఁ దెలియనివారి మార్పులవలననేమి, అప్పటి వ్యాసకారుల నమ్మకమువలన నేమి, విషయములలో సత్యము లెవ్వియో, అతిశయోక్తు లెవ్వియో వారి నమ్మకము లెవ్వియో, తెలిసికొనుట కనువు

పడదు. భారత భాగవత రామాయణముల యందలి సంది గ్ధాంశములకుఁ బ్రశ్నలు పుట్టినవి తీర్చుటకై కొన్ని పురాణ ములు పుట్టినట్లు కనఁబడుచున్నందున నివి యాపురాణము లకుఁ బిమ్మటనే సంస్కృతమున రచియించియుందుము. మనము పురాణములుగా నెంచుచున్న భారత భాగవత రామాయణములకుఁ బిమ్మటనే యష్టాదశ పురాణములను రచియింపఁబడిన క్లెల్లను నంగీకరింతురు గాని, మనమిప్పుడు జూచుచున్న పురాణములే పురాణముల ప్రథమస్వరూపములు కావనియు, వ్యాసరచనకుఁ బూర్వమే యీ పురాణముల న్నియుఁ గలవనియు, వ్యాసుఁ డివి సంగ్రహపఱచె ననియు నొక వాదమున్నది. వాదమేకాదు గ్రంథస్థనిదర్శనమున్నది.

విడివిడిగా నున్నకథలను గూర్చియో పుజల జీవిత ముల ననుసరించి సంగ్రహపఱచియో మనపురాణములకుఁ బ్రస్తుతస్వరూపము నిచ్చినవాఁడు వ్యాసుఁడని వాడుక కలదు. ఈ పురాణములు దండకవిలెలవలె మొదటనుండి కేవల రాజవంశ పరంపరలచే విరాజిల్లియుండవచ్చును. అవి మార్చి వానియం దితర మతవిషయములఁ జేర్చి ఋషులు పెద్ద గ్రంథము లొనర్చియుందురు. పురాణము లిప్పటికిని మార్పులొందుచున్నవని కొంద ఱందురు.

బ్రాహ్మ, పాద్మ, వైష్ణవ, శైవ, భాగవత, నార దీయ, మార్కండేయ, యాగ్నేయ, భవిష్య, బ్రహ్మవైవర్త,

లింగ, వారాహ, స్కాంద, వామన, కౌర్మ, మాత్స్య, గారుడ, బ్రహ్మాండములను నష్టాదశపురాణములలోను, హరివంశము నందును గూడ పదునెనిమిదిపురాణముల నామములఁ బేర్కొనియున్నారు*. ఇపు డీపురాణములు సంపూర్ణముగఁ జిక్కవు. ఉపపురాణములలోఁ జాలభాగము లపరూపమ్మలైపోయినవి. స్కాంద మింకను వ్రాయుచునే యున్నారని మనవారి నమ్మకము.

సనత్కుమార, నరసింహ, నారదీయ, శివధర్మ, దుర్వాస, కపిల, మనవ, ఔశనస, వారుణ, కలిక, సాంబ, నంద, సౌర, పరాశర, ఆదిత్య, మహేశ్వర, భార్గవ, వసిష్ఠ మారీచపురాణములు పదునెనిమిదియు నుపపురాణములు. ఇవిగాక వైశ్య, మనువంశ, చాముండిక, పురాణములని కొన్నిగ్రంథము లిటీవల బయలుదేరినవి. ఇవి క్షేత్రమాహాత్మ్యములు, కులప్రశంసలు, కలయిటీవలి కల్పితగ్రంథములై యుండునని కొంద అందురు.

ఎట్లయినను బురాణస్థములైన విషయముల ననుసరించియు, పురాణములయందలి రాజుల పేరుల ననుసరించియు, వానికాలము నిర్ణయింపఁబూనుటలో మనము సత్యమార్గము

---

* "మద్వయమ్ భద్వయమ్ చైవ బ్రత్రియమ్ వ చతుష్టయమ్
అనాపలిఙ్గకూస్కానిపురాణానిపృథక్పృథక్ ॥"
ఈశ్లోకము పురాణనామముల జ్ఞప్తియందుంచుకొనుటకుఁ గూర్చినది.

ననే వెడలఁజాలము. చాలమార్పు లొందినవిషయములఁ బరిశీలించుటలోఁ బరస్పరవిరుద్ధాంశము లనేకము లుండునని కొందఱుతలంపు. వానిని సమన్వయించుకొనుటఁకు గష్ట మెక్కువయుండును.

పురాణోపపురాణనామములయందుఁగూడ భిన్నాభిప్రాయములున్నవి.

అమరసింహుఁడు పురాణము పంచలక్షణసమన్వితమని వచియించియున్నాఁడు. కొంద ఱష్టలక్షణసమన్వితమందురు. దశలక్షణమను వాదము లేకపోలేదు. అమరసింహుని పురాణనిర్వచన మిది.

"ఆఖ్యాయికోపలబ్ధార్థా పురాణమ్ పంచలక్షణమ్
(సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశమన్వన్తరాణిచ
వంశానుచరితం చేతిలక్షణానాంతుపంచకమ్)"

అమరము.

దీనికిఁ దెనుఁగుభాషాంతరీకరణము.

"తే॥ సర్గమన్వంతర ప్రతిసర్గములును
సకలనృపవంశవంశానుచరితములును
ననఁగ నెంతయు నొప్పుచున్ వైదులకు
ణములఁ బొలుపొంది సభలయందమసుదాని॥"

—మారన (మార్కండేయపురాణము)

(1) సృష్టిక్రమము (2) పునఃసృష్టి (3) జ్యోతిషము (4) దేవవంశవర్ణనము (5) మన్వంతరములు (6) చరిత్రము (సూర్యచంద్రవంశపురాజుల పరంపర.)

క్రీస్తుపూర్వము ప్రథమశతాబ్దములో నున్నట్లు చెప్పుచున్న యమరసింహుని కాలమునాఁటికిఁ బురాణ మీపంచ లక్షణములు కలదిగా నుండెననుట నిర్వివాదాంశము.

కాని యిప్పుడాలక్షణము లన్నియుఁ బురాణములకుఁ బట్టవని కొందఱందురు. వారు బహుశః అసంపూర్ణగ్రంథ ములఁ జూచియుందురు. పురాణములలో మార్పు లనేక ములు జరిగినట్లు కొందఱనుచున్నను, తమతమ యిష్టదైవము లకు వ్యతిరేకవిషయము లనుకొనుభాగముల, తద్భక్తులుతీసి వేసినవేమి, యేలానది, తుల్యానది మొదలగు కొండవాగు లకు మాహాత్మ్యమున్నట్లు వర్ణించి తమతమపురమును, నదు లును, కాశీగంగలుగఁ జేసికొనుటకు జరిగిన చేర్పులుపొందిన వేమి యనేకభాగము లున్నవనుచున్నను నిశ్చయముగఁ బురాణము లన్నిఁటియందు సోదరత్వము కన్పట్టకమానదు. సర్వసాధారణముగాఁ బూర్వకథలు, మన్వంతరములు, షడ్చక్రవర్తులు, షోడశమహారాజులు, సృష్టిక్రమము, అవ తారములు, యీ విషయములన్నిఁటియందును సమానమే. కొన్ని చోటులఁ గేవలము సాంగముగ గ్రంథభాగములే తీసి కొనఁబడినవి. తంత్రసంబంధము, విగ్రహారాధనము మున్నగు

వానిపై శైవులకు నప్పటికున్న యభిప్రాయములు, దైవ మును సాకారునిగఁజేసి వాని స్వరూపస్వభావవేషములను నర్ణించుట మున్నగునవియు నప్పటి ప్రజలనమ్మకములఁ దెలి యఁజేయును. వేదకాలమునకును పురాణకాలమునకుఁ గల భక్తికి, పూజకు, భేద మనంతము. ఇంద్రుఁడు, యజ్ఞములు, హోమములును గల వేదకాలమునందలి యారాధనము మారి పురాణకాలమునాఁటికి యజ్ఞము కామముకొఱకే చేయఁ బడుచు వచ్చినది. అశ్వమేధము, పుత్రికాష్టేష్టి మొదలగు నవి దిగ్విజయమునకో సంతానమునకో దిగిపోయినవి. ఇంద్రుఁడే ఋషుల దైవముకాఁడు. వేదకాలమునాఁటి కాతనికున్న పలుకుబడి పురాణకాలమునాఁటికి లేదు. ఇందుఁడు పురాణ కాలమునాఁటికి శివకేశవుల ప్రతినిధి, సేవకుఁడు నైపోయి నాఁడు. ద్వైతము, అద్వైతము. మనుష్యుఁడు, సృష్టి వీనికిఁ బరమాత్మనుఁగల సంబంధము, సాంఖ్యము, యోగము, పురాణకాలమునకుఁ బూర్వమే యుపనిషత్కాలమునాఁటికే మానవుఁడు యోచింప నారంభించెను. 8-వ శతాబ్దమునం దున్న శంకరుఁడు, 12-వ శతాబ్దమునందలి రామానుజుఁడు, 13-వ శతాబ్దమునందలి మధ్వాచార్యులు, 16-వ శతాబ్దమునందలి వల్లభుఁడు, వీ రాయా పురాణములలో గొన్నిచోట్ల మార్పులొనరించియుందురని కొంద ఱూహింపుచున్నారు. ఇందువలన మనము పురాణము లిప్పటివనిగాని, యిప్పు డుఁ యీమార్పు లీయీసమయములయందు దిద్దినవనికాని, సిద్ధాం తము లొనర్చుటకుఁ బరీక్షించుటకుఁగూడ ననువుపడదు.

LIBRARY ACC. NARIM P.P.

కొందఱు పురాణములయందుండు భవిష్యద్విషయము లిట్లుండునని వ్రాయు భాగములు విశ్వాసార్హములు కావందురు. ఇది యెవరు నిప్పుడు నిర్ణయించుటకు వీలులేని విషయము.

నైమిశారణ్యమున లోమహర్షణపుత్రుఁడగు నుగ్రశ్రవసుఁడు (సూతుఁడు) శౌనకాది మహామునులకుఁ జెప్పినట్లే పురాణములన్నియు సాధారణముగాఁ బ్రారంభింపఁబడును.

సృష్టిక్రమము, సప్తసముద్రములు, పర్వతములు, సృష్టికాలమునందలి మార్పులు, దేవతల సాహసములు, ఋషుల కృత్యములు, విష్ణుని యవతారములు, సూర్యచంద్ర వంశపురాజుల కథలనేగాక శివపురాణమైనచో శివసహస్రనామములను, విష్ణుపురాణమైనచో విష్ణుసహస్రనామములను దేవీసహస్రనామములనుజెప్పును. అద్వైతమతము నెల్లయెడల బోధించుచుండును. విష్ణుపురాణము భక్తిప్రధానమయ్యు జ్ఞానవిషయము విపులముగఁ జర్చింపఁబడిన దనుటకు భాగవతమే సాక్షి! వ్రతములు, ప్రార్థనలు, ఉపవాసములు, పండుగలు, ఉత్సవములు, యాత్రలు నిందు వర్ణింపఁబడుచుండును. ఇవి పురాణలక్షణములే. ఇందు పురాణములన్నియు సమానములే!

పురాణ వివరణము.

విష్ణుపురాణమునందు పురాణముల వివరణము కొంత చేయఁబడియున్నది. లోమహర్షనుని కార్ష్ణులు శిష్యులున్న

ట్లును, వారిలో మువ్వురు మూఁడుసంహితలు రచియించి నట్లును, లోమహర్షణుఁడు నాల్గవ సంహితను రచియించిన ట్లును గలదు. సంహిత యనఁగా సంకీర్ణ విషయములఁ జేర్చి గుదిగ్రుచ్చిన గ్రంథము. అట్లుకూర్చిన ఋషి పేరితో నా సంహిత నామము ప్రసిద్ధమగును. అదివఱకు విడివిడిగా నున్నకథ లోమహర్షనునిచే సంహితగాఁ జేయఁబడఁగా దానిని లోమహర్షణసంహిత యందురు. వైశ్రేయ, వైశంపా యన, లోమహర్షణ సంహిత లను పురాణసంహిత లన్నియు నీ తరగతులలోనివే. విష్ణు పురాణమునకుఁగూడ సంహిత యని పేరున్నది. దీనినిబట్టి యష్టాదశపురాణములు వ్యాసుఁడు సమకూర్చుటకుఁ బూర్వము సంహితలనుపేరితోఁ బ్రసిద్ధి నొంది యిప్పుడు మనము చూచుచున్న పురాణములకుఁ బూర్వరూపమున నుండియుండును.

పురాణముల కింకొక విభాగముకలదు. మత్స్య, పద్మ పురాణములయం దీక్రిందివిధముగ విభజన మొనరించిరి.

అది మతభేదములనుఁబట్టి యేర్పడిన విభజనము. పద్మపురాణోత్తరభాగమునఁ బురాణమునందు వర్ణితమగు విషయము ననుసరించి మూఁడువిధములుగఁ బురాణముల నారంభించిరి. విష్ణు, నారదీయ, భాగవత, గారుడ, పద్మ, వరాహపురాణములు సాత్త్వికపురాణములనియు, మత్స్య, కూర్మ, లింగ, శివ, స్కాంద, అగ్నిపురాణములు తామస

ములనియు, బ్రహ్మాండ, బ్రహ్మకైవర్త, మార్కండేయ, భవిష్య, వామన, బ్రహ్మపురాణములు రజస్సులనియుఁ జెప్పిరి. ఈ విభజనమువలన విష్ణునకు సంబంధించినవి సాత్త్వికములనియు, శివపురాణములు తమస్సులనియు, తక్కినవి రజస్సులనియుఁ జెప్పినట్లు తోఁచుచున్నది. మత్స్యపురాణ మందు వలననే విష్ణు మాహాత్మ్యములున్నవి సాత్త్వికము లనియు, అగ్ని శివ వర్ణనములున్నవి తమసములనియు, బ్రహ్మవర్ణనములున్నవి రజస్సులనియుఁ జెప్పుచున్నది.

పురాణ సంఖ్య.

అష్టాదశ పురాణములనియు అష్టాదశయుపపురాణములనియు నెల్ల రెఱిఁగినవిషయమే. కాని యిం దేపురాణము మొదటిది? యేది కడపటిది? యని నిర్ణయించుటకు వీలు లేదు. ప్రతి పురాణమునందును దక్కిన పురాణములనామము లీయఁబడును. ఇందులకు వ్యాసుఁడే యీ గ్రంథములన్నియు సమకూర్చుట కారణమై యుండును. లేదా యావఱకున్న ప్రసిద్ధపురాణములే సంకుచిత మొనరింపఁబడుటయే పురాణ రచన మగుటయుఁ గావచ్చును.

విష్ణుపురాణ భాగవతములయందుఁ జెప్పిన పేర్లకును, తక్కిన పురాణముల పేర్లకును భేదములు కొన్నించుచున్నవి. కూర్మపురాణమునం దష్టాదశపురాణనామములు చెప్పుచు నగ్నిపురాణము పేరు తీసివేసి వాయుపురాణము పురాణ

ముగాఁ జెప్పుచున్నది. అగ్నిపురాణము శివపురాణనామ
మును విడిచి వాయుపురాణమును జెప్పుచున్నది. వరాహ
పురాణము గరుడబ్రహ్మాండపురాణముల విడిచి వాయు
నరసింహపురాణములఁ బేర్కొనుచున్నది. మత్స్యపురా
ణము శివపురాణమును ద్రోసివేయుచున్నది. ఇందువలన
బహుశః మతభేదములచేఁ గొంద ఱిటీవల తమకిష్టములేని
పురాణనామములఁ దొలఁగించి యుపపురాణములగు వాయు
నారసింహపురాణనామములఁ జేర్చియుందురు. కావున నుప
పురాణములను బురాణము లొనర్పఁ బ్రయత్నించిన పురా
ణముల వాక్యములు విశ్వాసార్హములు కావని తోఁచు
చున్నది.

అగ్ని మత్స్య భాగవత పద్మపురాణము లాయాపురా
ణముల శ్లోకసంఖ్యనుగూడ నిచ్చుచున్నవి. ఒకటి రెండు
చోట్ల భిన్నాభిప్రాయములును గన్పట్టుచున్నవి. పురాణము
లన్నియు 4 లక్షుల గ్రంథసంఖ్యగలవి. 1,600,000 పాద
ములు (గ్రంథములు) కలవి. ఇవి ప్రాఁతపురాణముల సంగ్ర
హములని చెప్పుచున్నవి. కావున నింతకుఁ బూర్వ మీ
సంఖ్యకు మీరిన పురాణములనుండి వ్యాసుఁడు ప్రస్తుత
పురాణముల సంగ్రహమొనరించెనని తలంపవలసియున్నది.
వ్యాసునకుఁబూర్వము పురాణములు కోటిశ్లోకసమన్వితము
లని యింకనధికమనికూడఁ జెప్పఁబడియున్నది. అనేకప్రదే
శములయందుఁ జెప్పఁబడిన క్షేత్రమాహాత్మ్యములు, నదీ

మాహాత్మ్యములు కలిపినయెడ నీ వాఙ్మయము పరిమితిలేని దనుట నిశ్చయమని కొందఱందురు. మతభేదములు, కలవారును స్థలజ్ఞానములేనివారును గొన్ని భాగముల విడుచువచ్చిరి. అందువలనఁ బురాణము లనేక దేశములయం దనేక విధములైన మార్పులొందినవి. పైనఁజెప్పిన శ్లోకసంఖ్య వ్యాసుఁడు వ్రాయునప్పటికి సత్యముగ నుండియుండవలెను. ఇప్పుడు మనకుఁజిక్కు పురాణముల శ్లోకసంఖ్య యీపైని చెప్పినట్లైనఁ గానఁబడదు. ఇందువలనఁ బురాణవాఙ్మయ మనేకవిధములగు మార్పుల నొందుటచే సత్యనిర్ణయమునకుఁ గష్టమగుచున్నది. కాని యెవ్వరైన నీ పురాణపద్ధతులు వివిధదేశములనుండి తెప్పించి వివరముగఁ బరిశీలించినచో సత్యమున కించుక దగ్గఱగఁ జేరఁగలము. లేకున్న నొకసత్యమార్గమునైన నిర్ణయింపఁగలము.

పురాణ భాషాంతరీకరణము.

సంస్కృతవాఙ్మయచరిత్రవికారమే యాంధ్రపురాణ వాఙ్మయచరిత్రస్థూలస్వరూప మనుట యసత్యము కాదు. మన వాఙ్మయములో నూఁటికిఁ దొంబదిపాళ్లు సంస్కృత వాఙ్మయవికార మైనప్పు డిది యిట్లగుటలో నాశ్చర్యమే మియుఁ గానఁబడదు. మనపూర్వులు వేదములను తదంగములను బవిత్రవాఙ్మయముగను దివ్యవాఙ్మయముగను దలంచిరి. అవి వినఁబడుటవలన శ్రుతులనిరి. అవి వ్రాయఁగూడ

దని, స్వరయుక్తముగఁ బఠింపవలసినవని నియమమొనర్చిరి. కొంద ఱిప్పు డనాదిసిద్ధములగు వేద వేదాంగములు పౌరు షేయములనియు, వానిరచనావిభేదము ననుసరించి కాలనిర్ణ యమున కనుకూలములనియు వాదించి వాని వాని కాలనిర్ణ యమునకుఁ బ్రబయత్నించి సాధించియున్నారు. వేదములు వ్రాయఁబడఁగూడదనియో పామరజనులు వినఁగూడదనియో మనవారు తలంచియుండిరి. అందువలనఁ బ్రగమముగా జనసా మాన్యోపయోగమునకై యైహికాముష్మికజ్ఞానప్రదము లగు భారతాది పురాణముల నేర్పఱిచిరి. అధికారము ననుసరించి మానవుఁ డాయా గ్రంథములను జదువుకొని యభివృద్ధి నొందుననియే గూఢవిషయములుండు – స్వరముచేతనే యర్థము మాఱిపోవు – వేదములు సామమరులు చదువరాదు వినరాదనిరి. ఏమైననేమి? వేదములు నాలుగేయుండఁగాఁ బ్రజాసామాన్యమునకు ముప్పదియారు పురాణములు భార తము, రామాయణమును ప్రాచీనగ్రంథములు రచియించి యున్నారు. ఇంత ప్రాచీన వాఙ్మయము జనసామాన్యము కొఱ కేదేశమునందును లేదు. ఈ గ్రంథముల నొకమాన వుఁడు రెండువందలయేండ్లు జీవించినను చదివి పూర్తిగ గ్రహింపఁజాలఁడు. ఇట్టి మహాసముద్రమున కేతము నెత్తి శంకరునకుఁ బిమ్మట భరతఖండమునందలి దేశభాషలలోనికిఁ బరివర్తింప నారంభించిరి. ఋషులకాలము నాఁడు బ్రాహ్మ ణులు పామరజనుల కొఱ కింతవాఙ్మయము ప్రాసినను, బౌద్ధ

మతమునకుఁ బిమ్మట బ్రాహ్మణుఁ డిది పామరుల కొఱకు దేశభాషలలో వ్రాయుటకు సులభముగా నంగీకరింపలేదు. భారతము మొదటఁ గవిత్రయముకాని పూర్తి చేయలేక పోయెను. ఐహికాముష్మిక విషయములుండు నీ పంచమవేద మును మొట్టమొదట రాజులు, ప్రజలుకూడ సంస్కృతపౌరా ణికులవలన వినుచుండిరి. ఆ వినినకథ ననునరించి చిన్నపాటలు, పెద్దగీతములు, ఊడుపుపాటలు ననేకములు పుట్టియుండును. బొమ్మలాటలు మొదలైనవి జనసామాన్యమునందు పురాణ విద్యాభివృద్ధికొఱకు వ్యాపించియుండును. పల్లెటూళ్ళయం దును, రాజాస్థానములయందును, జీవితముకొఱ కిప్పటివలె నంతగా శ్రమనొందవలసిన యవసరములేని యీనాదినములలో నీసంస్కృతపురాణపఠన మధికముగ నుండెను. కొంచెము సంస్కృతము వచ్చినవారు కూడఁ బౌరాణికులు కావలసి వచ్చుచుండెను. ఏమనఁగా? ఇప్పటికి నొకపడవలోఁ గొందఱు ప్రయాణముచేయుచుఁ గాలక్షేపమున కందున్న యక్షరాస్యు నిచే నేగరుడాచలనాటకమునో చదివించి తప్పుల చదువునకే మురియుచుందురు. అందువలన దేశమునం దప్పటికి బ్రాహ్మ ణులందఱు సంస్కృతవిద్యాభిమానులు పండితులే యైయుండి నను, సర్వకాలములయందును, సర్వప్రదేశములయందుఁ బండితులే పౌరాణికులుగా నుండలేదు. ఒకచోటఁ గావ్యపఠ చక జ్ఞానముకలవాఁడే పౌరాణికుఁడైన మఱియొకచోటఁ గావ్యత్రయము పఠించినవాఁడే పురాణము చెప్పవచ్చును.

తుదకుఁ బ్రకృతి ప్రత్యయజ్ఞానము లేనివానికూడ స స్కృత పురాణములఁ జదివి, యేదియో "మొత్తముమీఁద" నర్థ మును వచించుచు వచ్చియుందురు. అట్టి పౌరాణికులు పామ రులకొఱకు ప్రాయఁబడిన భారతమునే సులభముగా నర్థము జేసికొనలేని దుస్థితికి వచ్చినప్పుడే యది సర్వజన సులభముగ నుండునట్లు భాషాంతరీకరింప వలసిన యగత్యము కలిగినది. అట్టి పనికి మహాకవియగు నన్నయ పూనుకొనెను. రాజనరేం ద్రుఁడు నియోగించెను. రాజనరేంద్రుఁడు భారతమునే భాషాంతరీకరించుటకుఁ జెప్పిన కారణములలో నొకటి తన పూర్వుల చరిత్రమని, రెండు తనకది ప్రీతియని, చెప్పి మూడవ కారణము నిట్లుచెప్పియున్నాఁడు.*

"చ. విమలమతిం బురాణములవింటి ననేకము లర్థ ధర్మశాస్త్రముల తెఱుంగెఱిఁగితి" ఆది. 1. 10.

కె. బహుభాషల బహువిధముల
బహుజనములనలన వినుచుభారతబద్ధ
స్పృహులగువారికి నెప్పుడు
బహుయోగంబుల ఫలంబు పరమార్థ మిలన్॥ఆది 1.17.

---

* ఇటీవలఁగనఁబడిన యొకశాసనమువలన భారతమును రాజరాజనరేం ద్రుఁడే ప్రాసెనని శ్రీ చి. నారాయణరావు ఎం. ఏ. గారనుచున్నారు. కాని యది నా కంతగా విశ్వాసార్హముగఁ దోఁపలేదు.

కావున భారతమును మనరాజు లర్థధర్మశాస్త్రముల కొఱకుఁగూడఁ బఠించుచువచ్చిరి.

మఱియు నదివఱకు సంస్కృతపౌరాణికులు దొరకక చిక్కఁపడువారు, సంస్కృతపురాణముల కర్థముచెప్పి జీవించువారు, భారతరచన మారంభమైనతోడనే వందలు వేలు పత్రులు వ్రాసికొని చదువుకొనుచుండిరని మనమూహింప వచ్చును. పూర్వము పౌరాణికవృత్తివలనను, గ్రంథలేఖనము వలనను, జీవించువా రనేకు లుండెడివారు. ఈ తేట తెలుఁగు భారతము వచ్చినతోడనే యదివరకుఁ బౌరాణికులు దొరకక చిక్కఁపడువారు, విద్యాప్రీతిగలవారును భారతప్రతులు వ్రాసి కొనుటకు రాజమహేంద్రవరము గుంపులుగుంపులుగాఁ బోయి నన్నయభట్టారకు నింటియొసగలపైఁ గూరుచుండి వేలకొలఁది పత్రు లాతని జీవితకాలమునందే వ్రాసికొని పోయియుందురని తలంపవలసియున్నది. ఆ వఱకు భారతము తెలుఁగులో లేకపోవుటవలన స్థితియెట్లుండెనో యెట్టాప్రగడ, మడికి సింగన్నల మాటలవలన సులభముగఁ దెలియఁగలదు.

ఉ. భాసురభారతార్థముల భంగుల నిక్కఁమెఱుంగనేరమిఁ।
కాసటబీసఁటే చదివి గాథలఁద్రవ్వి తెలుంగువారికిఁ।
వ్యాసమునిప్రణీతపరమార్థము తెల్లగఁ జేసినట్టి యా
భాసనకల్పులం దలఁతు నాద్యుల నన్నయ తిక్కనార్యులఁ॥
(శంభుదాసు)

భారతార్థములభంగీయు సత్యాసత్యములు తెలియక కాసట బీసటగఁ బొమ్మలకుండు సంస్కృత మూలమును జదివి యర్థము తెలియక గాథలుత్రివ్వి రట్టిదుస్థితి బాపిన వారికి వందనము లనుచున్నాఁడు.

ఉ॥ భారతవేదవాక్యరసభావము లజ్ఞు లెఱుంగలేక ని
స్సారమనస్కులై తిరుగుచందముఁజూచి తెనుంగుబాసబెం
పారరచించి యందఱఁ గృతార్థులఁ జేసిన పుణ్యమూర్తుల
సారమతిన్భజింతు ననిశంబును నన్నయ తిక్కనార్యులన్॥

(మడికి సింగన)

అందఱఁ గృతార్థులఁ జేసినయని, అజ్ఞులు భారతవేద రసము నెఱుఁగకపోవుటవలన నిది యెవరించునియు, నిది ప్రజోపయోగకరమైన మహాకార్యమనియు నభినందించియున్నారు. ఇంతవఱకేల? నన్నయ యేమనుచున్నాఁడో వినుఁడు.

"భారతభారతీసముద్రముఁ దఱియంగ నీఁదను విధాత్రునకైనను నేరఁబోలునే?" "అయినను దేవా నీయనుమతంబున, విద్వజ్జనంబుల యనుగ్రహంబునం జేసి నానేర్చువిధంబున నిక్కావ్యంబు రచియించెద."

ఉ॥ సారమతిం గవీంద్రులు ప్రసన్నకథాకవితార్థయుక్తిలో
నారసి మేలునా నితరు లక్షరరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు డెనుంగునన్మహా
భారతసంహితారచనబంధురుఁడయ్యె జగద్ధితంబుగన్॥

అని యీ కార్యభారము నుగ్గడించి, జనుల యాదరణ మెట్లున్నది చెప్పినాఁడు. ఇఁక దిక్కున యేమనుచున్నాఁడో వినుఁడు.

ఉ॥ కావున భారతామృతము గర్ణపుటంబులనారఁగ్రోలి యాం ధ్రావలి మోదముం బొరయునట్లుగ సాత్యవతేయసం స్కృతిఁ, శ్రీవిభవాస్పదం బయినచిత్తముతోడ మహా కవిత్వదీ, క్షావిధినొంది పద్యముల గద్యములఁ రచియిం చెదఁ గృతుల్॥ విరా. ఆ. 129.

ఆంధ్రావలి మోదమునొందునట్లుగా "మహాకవిత్వ దీక్షానిధినొంది" రచియించితి ననుచున్నాఁడు. కావున భారతభాషాంతరీకరణము క్షత్రియ వైశ్య శూద్రకులము లవారిచే నాదినములలో నధిక గౌరవముతోఁ జూడఁబడి నది. అందువలననే తిక్కన, "జనసంప్రార్థ్యంబుగా" నున్న భారతమును దెలిఁ గించుచున్నానని చెప్పెను. రాజో ద్యోగముల చేత నేమి, దేశములతోడను దేశజులగు జన సామాన్యముతోడను సంబంధ మధికమగుటచేత నేమి భార తము కావ్యజీవనము గల బ్రాహ్మణులకు నమృతప్రాయముగ నుండెను. వీ రది చదువుటకును, వ్రాయుటకును, నూతనగ్రం థముల సృజించుటకునుఁ బూనుకొనిరి. తెలుఁగు లందువలన లోకబ్రాహ్మణులకు రాజులకుఁ బ్రియములైనవి.

మఱియొకవిశేషము. ఆ కాలమునం దిప్పటివలెఁ బట్ట పరీక్షలు లేవు. ఇఁక జనుల కుద్యోగాదు లిచ్చుటకు నారి విద్య నెట్లు పరీక్షించువారు? ఏవిద్యవచ్చిన నుద్యోగము లిచ్చువారని మనము పరీక్షించుకొందము. ప్రాచీనాంధ్రుల కాలమునఁ బ్రాకృతములు రాష్ట్రభాషలు, చాళుక్యులకాలము నాఁటికి వానివికృతులగు దేశభాషలే రాష్ట్రభాష (court language) లని మన మంగీకరింపవచ్చును. అందువలన దేశ భాషాపండితులకే యుద్యోగము లిచ్చువారని మనము తలం పవచ్చును. ఇప్పటికిని దెలుఁగుటాన్సులేటరుపదవి కాని, బడిలోఁ దెలుఁగుపండితోద్యోగము కాని యేగుణము చూచి యిచ్చుచున్నారు? అభ్యర్థులు దేశభాషలలో ప్రావీణ్యగ్రంథ ములఁ జూచుచున్నారు. ఇట్లే యాకాలమునందును సంస్కృత మునఁ జతుఃషష్టికళల నెఱిఁగి, తెలుఁగులోఁ గావ్యములు నాల్గిసి, లోకజ్ఞానము, దేశభాషలలోఁ బాండిత్యమును జూపిన వారికే యుద్యోగము లిచ్చెడివారని మనమూహింపవచ్చును. కావుననే రాజమంత్రులు, రాజోద్యోగులు, దండనాథులును ద్విపదకావ్యమునైన వాల్గిసినవారే తఱుచుగాఁ గన్పట్టుచు న్నారు. ఇదిగాక పావులూరి మల్లన్న ప్రావీణ గణితశాస్త్ర మువంటి గ్రంథములు గణకులకుఁ బఠనీయగ్రంథముగనుండి యిప్పటి "సర్వేమాన్యులు" వలె నుపయోగపడెడిదని యా గ్రంథప్రతులు కరణముల యిండ్లలోనే తఱచుగఁ గన్పట్టుట వలన నూహింపవచ్చును. కావున రాజోద్యోగులగు బ్రాహ్మ

ఱులే మనదేశమునందుఁ దెలుఁగులోఁ బండితులు కవులు నైరి. మన దేశములో నిందువలననే నియోగులు తెలుఁగు కవులైరి. రాజులు, దండనాథులుసూడ – క్షత్రియులు శూద్రులుకూడఁ – బ్రిభుకోటిలోఁ గవులుగఁ గన్పట్టుచున్నారు.

ప్రభువులును మంత్రులును దేశభాషలలోఁ బ్రిజల కొఱకుఁ బాండిత్యము సంపాదించి వారు చదివిన యుత్తమ వాజ్మయ మగు సంస్కృతమునందలి వాజ్మయమును దేశ భాషలలోనికిఁ బరివర్తించిరి. వారికిఁగల దేశభాషాసంబంధమే మనవాజ్మయమునకుఁ గారణము.

ఐహికరాజ్యసుఖవాంఛ లున్నరాజులు, మంత్రులును బ్రిజలతో సంబంధము కలవారగుట పురాణకావ్యములయందును, దేశ, భాషలయందును ప్రీతిఁ జూపిరి. ఆముష్మికసుఖ వాంఛ లున్నవిప్రులు వేదములు, వేదాంగములు, వేదాంత మును బఠించుచు దేవభాషలయందుఁ ప్రీతిఁజూపిరి. ఈ రెండు శాఖలవారికి నింతియ భేదము. నన్నయతిక్కనాది మహాసియులు లోకజ్ఞులై, రాజాశ్రితులైనను, యజ్వాలు. ఐహికా ముష్మికములు రెండును జూచఁగొన్నవారు. అంతియకాదు దేహాభిమానమే యుండఁగూడని యద్వైతు లయ్యు వారిప్వరును దమతోఁబాటు జనసామాన్యమునకుఁగూడ నీతి, మోక్షమార్గము, ఐహికాముష్మికసౌఖ్యభేదములను జూపి యుండిరి. అది వారియుదారస్వభావమును, లోకప్రేమమును,

జాటుచున్నది. వీరియీకార్యముమాత్రము నిరాటంకముగ సాగినదని తలంపకుఁడు. అదివఱకు సంస్కృతగ్రంథములను జదివి పౌరాణికులుగా నుండిన విప్రులు వీరి యీకార్యమునకు మెచ్చలేదు. మెచ్చకపోవుటయే కాదు - నిందించిరి - తెగడిరి. కాని రాజాశ్రయము, ప్రజాదరణమును వారి కార్యములు నిర్విఘ్నముగ సాగుటకుఁ గారణములైనవి. భగవద్గీత మున్నగుభాగములు పామరజనపఠనార్హముగ నొనర్పఁగూడదని వారి ననేకులు వారించియుందురు. లేదా వారి భయమున వీరు మానియుందురు. వారికే భాషాంతరీకరింప నిచ్ఛలేకపోయినదనికూడఁ జెప్పవచ్చును. ఇందువలన సంస్కృతమునే చదువు పండితులకును, ప్రజలకొఱకు దేశభాషయందు గ్రంథములు వ్రాయు కవులకును, మనస్పర్థలారంభమైనవని చెప్పవచ్చును.

మొన్న మొన్నటి పిండిపోళ్లు లక్ష్మణకవిని భగవద్గీత భాషాంతరీకరణము నాఁపిన బ్రాహ్మణనియభోజనముకథ కవిజీవితపాఠకులకుఁ గ్రొత్తకాదని చెప్పియున్నాము. ఇందువలన మన వాఙ్మయములో (Conservatives and liberals) యిప్పటి గ్రాంథిక గ్రామ్యవాదులవలె వైదికులు, నియోగులును రెండు తెగలు విడిపోవుటకుఁ దగిన ప్రారంభ మీ భారత భాషాంతరీకరణ ప్రారంభమేయని నాయూహ! శ్రీనాథుఁడు తెలుఁగుకవియని రాజమహేంద్రవరపండితు లాడుటయు,

నతఁడు బూతులు విప్పుటయు, కూఁచిమంచి జగ్గకవి చంద్ర రేఖావిలాసము వ్రాయఁగా నాణివెళ్ళ వేంకటకవి సంస్కృత గ్రంథమును గృతియిచ్చెద నాగ్రంథము పుచ్చుకోవలదన జగ్గకవి బండబూతులకు దిగుటయు, నీ రెండుశాఖలవారి మన స్పర్థలకు బాహ్యసూచనలు. భారత భాషాంతరీకరణమునకుఁ బ్రత్యర్థులే లేనియెడల, సంస్కృతపౌరాణికుల యుసురుతగిలి నన్నయ యారణ్యపర్వమున మృతినొందెనను ప్రవాదమే బ్రాహ్మణులు బయలుదేరఁదీసి పురాణములు తెలిఁగింపఁ బ్రవృత్తి కొక భయంకరమైన నమ్మకమునే ప్రకటించి విద్వాధికులలోఁ గూడ నట్టి భయము కలుగునట్లొనరింపనియెడల, క్రీ॥శ॥ 1200 వఱకు ననఁగా 200 యేండ్లవఱకు భారత భాషాంతరీకరణము పూర్తి కాకపోవుటకుఁ గారణము కానఁబడదు.* 'సారకవితాభి రాముఁడు (తిక్కనతాత) భాస్కరుఁడు' మొదలగు కవులనేకు లుండిరి. పాల్కురికి సోమన్న, బద్దెన, ననెచోడునివంటి కవులున్నారు. ఇంక నెందరుండువారో? నీగెవ్వరును భారత భాషాంతరీకరణమునకు దిగకపోవుటయే దీనికిఁ బ్రత్యర్థులగు సంస్కృతపౌరాణికు లుండెడివారని నమ్మవచ్చును. అదిగాక యాకాలమునందుఁ గవిత్వమనినఁ గవులకే కొన్ని నమ్మకము లున్నవి. భయములున్నవి. నన్నయ లక్షణసారము, అథర్వ ణచ్ఛందము, తిక్కన కవినామగ్బంధము, మొదలగు లక్షణ

---

* తిక్కన "పదునేను పర్వములును దెనుంగుబాస జన సంప్రార్థ్యం బులై" యిండియుఁ గాలేదని తిక్కన పలికెను. (విరా. 1.7.)

గ్రంథములు, గణములు, యతులు, ప్రాసలు, "ఆరింట త్ర" మొదలగునవి మనుష్య ప్రాణాపాయకరములని నమ్మెడువారని తెలుపుచున్నవి. వేములవాడ భీమకవి చాటుకథలేగాక యథ ర్వణచ్ఛందమునందలి "ఔంకణాదిత్యుడనిక" అను పద్య ముకూడ నీ నమ్మకముల వ్యక్తీకరించుచున్నది. కావున దిక్కనవంటి ధైర్యశాలి సంస్కృత పౌరాణికులవార్తల నమ్ము చేయుటకుఁ బుట్టుట యవసరమయ్యెను. తిక్కన భయముచే నారణ్యపర్వము ముట్టలేదని కొందఱును, నాతనినాఁటికిఁ బూర్తిగ నన్నయవ్రాసినది తిక్కన పిమ్మట నశింప శంభు దాసు పూరింపవలసివచ్చెనని మఱికొందఱును వాదించు కొనిరి. శంభుదాసు నన్నయపేరనే పూరించుటచే నట్టినమక మప్పటి కవుల కుండెననియే తలంపవచ్చును.

ఇప్పటికి మన పండితులందఱు తెలుఁగు భారతమునకే టీక వ్రాసికొనవలసిన యగత్యము, సంస్కృతమునే మఱచి పోవలసిన దుస్థితి, ప్రజాసామాన్యముతోడనే మన విద్యాధికు లందఱు పోవలసినదను నుదారాభిప్రాయములు "దేశభాషలు దేశభాష లను ప్రతిధ్వనులు, ఉచితముగ, బలవంతముగఁ ప్రారంభవిద్య యుండవలె ననువాదములు వచ్చినవి. దేశభాషలలోనే పురాణాదులుండవలెనను నన్నయ భట్టారకుని మహోద్యమము నేటికి సఫలమొందినది. ఇది యభివృద్ధియో కాదో నేను చెప్పలేక బుద్ధిమంతులకు విమర్శ

చున్నాను. అనఁగా విద్యాభివృద్ధి వ్యాపనమగుటయైన నిధి యభివృద్ధి. ఎవ్వనో కొందఱకే విద్యాధికు లగుటయైన నిధి యభివృద్ధికాదు.

ఆంగ్లేయులు కష్టపడి యనేకదినములకుఁగాని మన వేదముల ప్రతులే సంపాదించుకొనలేకపోయిరి. తుదకు జయపూరు ప్రభుఁడగు ప్రతాపసింగు మహారాజు దయవలన "పోలియర"ను నాంగ్లేయుఁడు వేదములప్రతిని సంపాదించి 1789-వ సం॥రములో నింగ్లాండునకుఁ బంపుకొనెను.* వేదము లాంగ్లేయభాషలోనికి భాషాంతరీకరించిన పిమ్మటఁగాని తెలిఁగింపఁ బ్రారంభము కాలేదుకద! నా యభిప్రాయముచే ననుమయ భారతభాషాంతరీకరణమునకుఁ బిమ్మట 888 సం॥రముల కాతఁడు తలపెట్టిన కార్యము సిద్ధిపొందినది. పంచమ వేదము నాతఁడు తెలిఁగించెను. నుఱి 888 సం॥రములు తెలుఁగుకవి కుటుంబముచేసిన ప్రయత్నములచేఁ గలిగిన దేశభాషాపరిశ్రమమున కనేక సాంఘిక రాజకీయపరిస్థితులు సాయపడి వేదములే తెలిఁగింపనగునని మన మంగీకరించితిమి. ఇదియే మన యాంధ్రవాఙ్మయ విజయచరిత్రము. ఈ 888 సం॥రముల చరిత్రమును బరిశీలింతము.

---

* మొట్టమొదట వేదములప్రతి యెంతకష్టపడి సంపాదించిరో తెలియఁ గోరువారు 326 పుట Vol. 7 (1818) సం. రం. చూడుఁడు.

R. A. Journal

దేశభాషల ప్రాముఖ్యమును గ్రహించి యార్యులగు బ్రాహ్మణులు తమమతవ్యాప్తికి సంస్కృతము జనసామాన్యమునకుఁ దెలియనందున దేశభాషలసాయము నొందవలెనని తలంచిరి. ఇది శంకరజన్మమునకుఁ బిమ్మట జరిగినది. ''ఆర్య మతబోధకులు లేక జనసామాన్యము వెనుకఁబడియుండె ననియు, ప్రజలలోఁ జాలభాగ మజ్ఞానమునననుండఁ గొలఁదిగ వేదవిదులై బ్రాహ్మణులు నింకను గొలఁదిగ సంస్కృత మును నేర్చి పురాణములు చదివిన శూద్రులును మాత్రమే శిష్టులనియు, మంచియభిప్రాయము లనఁగా సులభాచరణము లగల, శాంతిప్రదమైన, యహింస లేని, సర్వసోదరత్వభావ ముగల మత మవసరమనియు, నది వ్యాప్తినొందిన, ప్రజలు జ్ఞానవంతులు కాఁగల రనియు'' బుద్ధమూర్తి గ్రహించెను. వటవృక్షముక్రింద, కళ్యాణమూర్తి యగు బుద్ధుఁడు తెలిసి కొనిన పవిత్రాదర్శమును – జనసామాన్యమున కీయఁదలంచిన బుద్ధమూర్తి – యభిప్రాయప్రకటనమున కవసరమైన వాహన (conveyance) మగుభాష యేదియైన నేమని తలంచెను. స్వరయుక్తములై – కఠినములై – బ్రాహ్మణులకు మాత్రమే స్వాతంత్ర్యము గలవేదముల నాతఁడు తృణీకరింపవలసి వచ్చెను. విశాలమైన విశ్వమానవ కోటికి విద్యవ్యాప్తిచేయ వలె నని తలంచెను. వ్యవహారమునందున్న ప్రాకృతముల సహాయమునఁ దనబోధనలు సాగించెను. తనశిష్యులు వివిధ ప్రాకృతములలోనే బోధలొనర్పవలె నని యాజ్ఞాపించెను.

అశోకాదు లట్లే యొనర్చి శాసనములు వేయించిరి. కావున బుద్ధమూర్తి మొదటివ్యవహారికభాషావాది! నన్నయభట్టు మనకు రెండవవాఁడు. బౌద్ధగ్రంథము లనేకము లందువలననే ప్రాకృతములలో నున్నవి. కొందఱు బుద్ధునినాఁటికి సంస్కృతము లేదందురు. వారికి మనము వేదములు చూపఁగలము. స్యమును దరువాతనారు గ్రహించిరి. అందువలననే దేశభాషలయందున్న జైనభారతాదులకుఁ బ్రత్యర్థిగ బ్రాహ్మణ భారతమును తమిళాంధ్రకర్ణాటకములలోని కిటీవల భాషాంతరీకరించిరి. బ్రాహ్మణమతవిద్య వ్యాప్తిలోనికిఁ దెచ్చుటకుఁ బూనుకొనినవారిలో నన్నయ ప్రథముఁడు. జైనుఁ డగు నథర్వణుని భారతమును నన్నయ నాశనమొనర్చె ననుకథ యీ సిద్ధాంతముచే బలమగుచున్నది.

మహాభారతము.

ఆంధ్రభాషలో మనకు దొరికిననానిలోఁ బ్రప్రథమమున ప్రవాసిన యుద్గ్రంథము శ్రీ మహాభారతము. పంచమ

వేదమనఁబరగు దీనిని రామాయణకావ్యముతోడను, తక్కిన పురాణములతోడను జేర్చి విచారింతము. సంస్కృతమునఁగల పురాణములు నుపపురాణములును సరిగ లేవు. అవియన్నియు వ్యాసాదులు రచియించిరని చెప్పుదురుకాని, భిన్నభిన్నదైవ తముల నారాధించు జైనశైవవైష్ణవాది మతములవారును, స్థలాభిమానులును జేర్చిన క్షేత్రిమాహాత్మ్యాదులు నెక్కువగ నుంట గ్రంథకర్తృత్వమును, పరిమాణమును మిక్కిలి సందేహముగ నున్నట్లు విమర్శకులు కొందఱు శంకించుచున్నారు.

మత్స్యపురాణమునందున్న పురాణవివరణమునకు సరియగు శ్లోకసంఖ్యగల సంస్కృతపురాణము లిప్పుడు చిక్కుట యేలేదు. ఇంకొకపురాణములోఁ జెప్పిన శ్లోకసంఖ్యకు దీని శ్లోకసంఖ్యకు సరిపడదు. అమరసింహుఁడు చెప్పిన పంచలక్షణములు గల పురాణములును బూర్తిగఁ గానఁబడవు. మనవారిట్టియసందర్భముగనున్న సంస్కృతపురాణములను మొదటఁగొలఁదిగ మార్చియుఁ, దమకిష్టమైనభాగములఁ జేర్చియుఁ, గొన్నిభాగములు విడిచియు భాషాంతరీకరించుచు వచ్చినట్లు కనఁబడును. ఇటీవల ననఁగా శ్రీనాథునికాలమునాటికి బురాణాంతర్గతభాగములనే భాషాంతరీకరించుచు వచ్చిరి.

ఆ భాషాంతరములైన నిష్టమువచ్చిన ట్లూహించినవే కాని యథామాత్మకములు కావు. పోతన్న భాగవతమును బెంచి వ్రాసియుండెను. కావున నిప్పుడు సరియైన పాఠములు

నిర్ణయించుట కష్టము, ఒకవేళ మనప్రతులతో సంప్రతించి చూచినను బ్రియోజనమిప్పుడంతఁగా నాకుఁ గానవచ్చుట లేదు. ఒక కవి యథామూలముగఁ దెలిఁగించెనో లేదో కనుగొని, కవిస్వతంత్రించి వ్రాసిన భాగములఁ దెలిసికొనుట కుపయోగపడు నంద మసిన మనపూర్వుల కాలమునాఁటి కావ్యగ్రంథకర్తల కేయేప్రతులు దొరికినవో తెలిసికొనుట దుర్లభము. అది తెలియకుండ నాయాభాషాంతరములబాగో గులు నిర్ణయించుట సర్వదా యదార్థనిరూపణము కాకపో వచ్చును. నాకంటెఁ బరిశోధనాశక్తిగల విద్వాంసుల కాపని విడిచిపెట్టి తెలుఁగు గ్రంథముల మంచిచెడ్డలు నాకుఁ దట్టినట్లు పెద్దలవలన వినినట్లును జెప్పుటకుఁ బ్రయత్నించెదను.

నన్నయభట్టు.

మనమహాభారతాంధ్రీకరణమే మనభాషలో నుత్తమ కావ్యరచనారంభమని మనవిచేసియున్నాను.[1] దీనిని భాషాంతరీకరింపఁ జేసినవాఁడు రాజరాజనరేంద్రుడు[2](1022 క్రీ.శ.)

---

1. ఇచట Discuss more అని వున్నది.

2. ఈ క్రింది వాక్యములపలన రాజరాజే యాంధ్రభారత కర్తయని శ్రీ చి. నారాయణరావుగారనుచున్నారు.

"శ్రీ రాజరాజనృపతిస్సువిశాలకీర్తిః యాస్సూరిభిఃస్సహాఖిలస్మృతి జాలసార మంధ్రీచకార వరభారతవంశవృత్తమ్॥"

(Epi-Indica Vol 5. p. 32) శ్రీ కూర్మక్షేత్రశాసనములు.

ఈ రాజు పాండవవంశములోనివాఁడగుట, తన పూర్వుల చరిత్రము ననేకభాషలలో విన్నను దనియనని చెప్పి, తణుకువాసియు, కులబ్రాహ్మణుఁడు నగు నన్నయభట్టారకు నిచే నీ గ్రంథము తెలిఁగింపఁజేసెను. ఇతఁడు తూర్పు చాళు క్యరాజులలోఁ బ్రసిద్ధినొందినవాఁడు. రాజరా జావఱకు సంస్కృతభారతమును, కన్నడమునందలి పంపభారతమును, అఱవభారతమును వినియుండవచ్చును. కన్నడభారతము జైనభారతకథానుసారమగుట, బ్రాహ్మణాభిమానియగు రాజరాజు సంస్కృత వ్యాసభారతానుసార మీ గ్రంథమును దెలిఁగింప నభిలాషపడియుండును. సత్యాశ్రయుఁడు (?) మొదలు చాళుక్యులు కావ్యప్రియులగుటచేత రాజరాజోపనికిఁ బూనియుండెను.[1] పాపము నన్నయభట్టారకుఁడు రెండుపర్వ ములన్నర వ్రాయునప్పటికి మతి చలించెనని చెప్పుదురు. లేదా మరణించియుండును.

* నన్నయ భారతరచనము మృదుమధురమైనది. ఇతఁడు శబ్దశ్లేషకిష్టముకలవాఁడు. సంస్కృతపదభూయిష్ట ముగఁ దెలిఁగించును. కొన్నిచోట్లఁ దెలుఁగుపదములుకూడఁ బొందికగ వాడియున్నాఁడు. "ఎఱుకగలవారి చరితలు" అను

---

1. సత్యాశ్రయుని తెలుఁగు వాఙ్మయప్రియునిగాఁ జెప్పు కుమార సంభవ పద్యము విశ్వాసార్హముకాదని కొందఱు పరిశోధకు లనుచున్నారు.


* ఇచ్చట write more అని ఉన్నది.

పద్యమునందలి భాష, శైలి, యివి "మదమాతంగతురంగ కాంచనలసత్‌మాణిక్యగాణిక్య" యను పద్యమునందలి భాష, శైలి పరికించినప్పుడు మన కాశ్చర్యముకలుగుచున్నది. ఆ పద్యమువ్రాసిన దీపద్యము వ్రాసినవాఁడేనా యని సందే హింపవలసిన భాగములు, ఆది సభాపర్వములఁ బెక్కులు చూడనగును. మధ్వాక్కరలు మొదలగు పద్యములరచనము నన్నయ ప్రాచీనరచనమున కుదాహరణముగ నుండును.

తిక్కన.

నన్నయకుఁ బిమ్మట మఱి రెండువందలయేండ్లకుఁ దిక్కనసోమయాజియను మహాకని గుంటూరుల్లోఁ (?) బుట్టిన వాఁడును, నెల్లూరులోఁ బరిపాలించిన మనుమసిద్ధి యను చోడరాజుకడ మంత్రిగా నెల్లూరులో నివసించినవాఁడు నగు నాతనిచేఁ "నాంధ్రావలి మోదముం బొరయఁ" మహా భారతము పూర్తి కావింపఁబడినది. (1250 క్రీ. శ.)

ఈతని భాషాంతరీకరణమునందలి తెలుఁగునుడికా రము వినఁదగినది. తెలుఁగుభాషకున్న మాధుర్యమెట్టిదో యీతని విరాటోద్యోగపర్వములఁ దెలియును. వినసొంపగు పలుకుబడులు, భావార్థబోధకములగు పదప్రయోగము, పద్యముల చిక్కదనము, గడుసుపోకడలు, జిగిమెఱయుశైలీ సౌకుమార్యమునందు నీతని కితఁడే సాటి. రాజనీతి, యుద్ధ వర్ణనము మొదలగుచోట్ల మంత్రియగుట నతినేర్పుతోఁ



శ్రీ తిక్కనసోమయాజి.

(శ్రీ అంకాల వెంకటసుబ్బారావుగారి అనుమతితో)

262B

జెప్పను. తదువాత పర్వములయందు ముఖ్యముగ శాంత్యను శాసనికపర్వములు విషయమునుబట్టి కొన్నిచోట్ల నన్నయ క్లిష్టముగలిగి వ్రాతలు గడుసుతనముగ నుండును. నన్నయ భట్టారక చరిత్రమునందుఁ జెప్పినట్లు నన్నయవలె, తిక్కన సంస్కృతశ్లోకమునకు "డు, ము, వు, లు" చేర్చి వ్రాయలేదు. నన్నయవలె సంస్కృతవాక్యక్రమమునే స్వీకరింపలేదు. తెలుఁగుభాష ప్రాణమును సచలనమగు భాషలో వ్రాసి చూపినాఁడు. ఇది నన్నయమార్గము ననుసరింపకపోవుట యని, తిన్నగాఁ దెలియకపోవుట యనియు నొకానొకఁడను చున్నాఁ డది పరిత్యాజ్యము.* తిరుపతి కవుల భారతనాటక ములు, ఆధునిక భారతము.

---

* తిక్కన కవిత్వము గోమనువాఙ్మయమునందలి 'హోరేసు' కవిత్వ ముపలె నుండునని చెప్పవచ్చును.

"The form of his poems is adopted with exquisite skill to their general tone; the diction is un-erring in its rightness, there is subtlety without obscurity; stateliness without bombast; terseness and directness without abruptness and baldness. Of all the classic poetry of the world, there is none in which it is so impossible without loss to alter or displace a word as in the odes of Horace." p. 97 A. S. Wilkins, Roman Lit.

విల్కిన్సుగారి కీ మాటలు తిక్కన్న తెలుఁగుభారతము చదివి గ్రహింపఁ గలిగియుండిన-చో "తిక్కనయెడఁదకు యింక నెచ్చటను గనఁబడదు." అని వ్రాసియుండునని చెప్పవచ్చును.

ఎట్టాప్రెగ్గడ.

తిక్కన కేఁబదిసంవత్సరములకుఁ బిమ్మట భారత ఖిలమగు హరివంశమును, నన్నయభట్టు వ్రాయక విడిచిన యారణ్యపర్వశేషమును నీతఁడు రెడ్డిరాజుల యాదరణమున వ్రాసి భారతాంధ్రీకరణమును బూర్తియొనరించెను. (క్రీ॥ శ॥ 1360) ఇతని వ్రాతలు నన్నయ తిక్కనలతో సమమైనవి. ఈతఁ డారణ్యపర్వశేషమును నన్నయశైలి నారంభించి తిక్కన విరాటపర్వాది శైలితోఁగలిపి కృతార్థుఁడయ్యెను. శంభుదాసుని యాకొక్కెర మతుకు కనుగొనుటకు వీలులేనంత పనినానితనము కలది. ఈతని హరివంశము మూలానుసరణమయ్యుఁ గొంతభాగము లోపించియున్నది. ప్రసిద్ధమైన ప్రభావతీప్రద్యుమ్నాది కథలుగల భాగముల నీతఁడు విడిచివైచెను. ఆ భాగముల నిటీవల నొక కవి పూరించినట్లు వినుచున్నాము. ఈ ప్రతి శ్రీ పిఠాపురము రాజానాకికడ నున్నట్లు కొందఱు చెప్పుచున్నారు.[1]


నాచన సోమనాథుఁడు.[2]

ఈతఁడుత్తరహరివంశమును విజయనగరనిర్మాణకాలమున బుక్కరాయని పోషణమునఁ దెలిఁగించెను. (క్రీ॥ శ॥

---

1. Add all other హరివంశముల కవులు. (అనిఉన్నది)
2. See essays శ్రీ నడకుదుటి వీరరాజు 11 సంవత్సరాది సంచిక.
   శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ 12 సంవత్సరాది సంచిక.
   శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ - పరిషత్పత్రిక
   సోమఁడు by వేలూరి శివరామశాస్త్రి.

264A




ఫుట్టూరుగ్రామమునందలి తిక్కన నివాసస్థానము.


2648

264c

264D



ముందువైపు



తిక్కన గంటపుటొర

వెనుకవైపు

1344) ఈతఁడు తిక్కన్న వార్థక్యమునఁ బడుచువాఁడై యుం
డును. ప్రబంధ మేకారణమునఁనో పూర్తిగఁ జిక్కుటలేదు.
లక్షణగ్రంథములలో నుత్తరహరివంశ మనియే యుదాహరిం
చుటవలనను, కృత్యాది చిక్కనంచనను, కర్త ప్రబంధ మింత
మాత్రమే వ్రాసెనని సందియ మొదవుచున్నది.

ఈతనిభాషాంతరీకరణము స్వతంత్రకల్పనాభూయి
ష్టమై, యచ్చ తెలుఁగుపలుకుబడుల మిగుల వన్నె కెక్కి యు
న్నది. శైలి కఠినమైన నారికేళపాకమున నుండునని కొంద
ఱందురు. ఇతఁడు తిక్కనతో సమమైనధీశక్తి కలవాఁడని ప్రా
సినస్వల్పభాగమే ప్రకటించుచున్నది. పైమువ్వురు కవులను
గవిత్రయమందురు. తెలుఁగు వాఙ్మయమునందు లక్ష్యలక్షణ
ములకు వారు పెట్టినది బిచ్చమని యెల్లరు నెఱుంగుదురు.
ఈ మువ్వురితో సోమన్ననుజేర్చి కవిత్రయమనుటకు బదులు
కవిచతుష్టయ మన్నచోఁ బ్రసిద్ధమైన భారత దుష్టచతుష్ట
యము జ్ఞప్తికి వచ్చునని మనవారట్లు పిలువ సందేహించె
దరుకాని యీతఁడు పూర్వపండితుల యభిప్రాయానుసారము
కవిత్రయముకంటె ఘనుఁడనుట కిసుమంతయు సందేహము
లేదు. పాండితియందే ఘనుఁడగుటయుఁ గాక కవితయం
దును వారికిఁ దీసిపోవఁడు.

తెలుఁగుభారత మారంభించినపిమ్మట రెండువందల
యేఁబదిసంవత్సరములకుఁగాని పూర్తికాలేదు. దైవదత్త

మో యను నట్లాయాభాగము లాయాకవులకు సమర్థతను బట్టియే విభాగము నొంది హరిహరదేవుని కృపచే బరిపూర్తి నొందెను. నన్నయ రాజనరేంద్రునకును, శంభుదాసుఁడు హరి వంశము నన్నవేమారెడ్డికిని, తిక్కన హరిహరదేవునకును, సోమనయు హరిహరదేవునకును, దమతమ భాగముల వేర్వే ఱుగఁ గృతు లిచ్చిరి. తెలుఁగుభారతము సంస్కృత భారతముకంటె రసవంతముగ రచియించిరని పండితుల యభిప్రాయము. తిక్కన ద్రౌపదిశీలమునకును, వ్యాసుని ద్రౌపదిశీలమునకును భేదమున్నదందురు. కథ పెక్కుచోట్ల మారినట్లుకూడఁ బాఠ్యజ్ఞులు నిర్ణయించిరి. ఇందలి యౌచిత్యవిచారణమునకు నే ననర్హుఁడ నని మనవిచేసియున్నాను.

భారతపఠనము మన తెలుఁగురాజుల తరువాత చరిత్రమునందు, జీవితమునందు, రాజనీతియందు, గృహజీవనమునందు, దినచర్యయందు నెక్కుడు మార్పు లొదవించినది. భారతమునందలి పాత్రలజీవితము నాదర్శముగ నుంచుకొని మన ప్రభువులు జీవితములఁ గడపిరి. భారతమునందలి రాజనీతిని, యుద్ధధర్మములను, ఆర్థికపరిస్థితులను గమనించి దాని ననుసరించి రాజ్యములొనరించిరి. మన ప్రస్తుతప్రభువులు పాశ్చాత్యాచారముల నవలంబింపనివారి దినచర్య, ఆచారములు, ధర్మములు, సంఘజీవనమునందును భారత పాత్రల గుణవిశేషణములు, ధర్మబోధనములును ప్రతిఫలించు

మన్నట్లు సూచనగును. ఇప్పటికిని దురదృష్టముగఁ బాడై పోయి మిగిలియున్న రాజసేవకులగు కాసాలు, భృత్యులు, దాసులు, వీరు భారతము నందలి సంజయవిదురులవంటి రాజసేవక చిహ్నాములని ఋజువుచేయవచ్చును. విదురసంజయుల ప్రవర్తనము, వారికిని రాజులకునుఁ గల సాంఘిక సంబంధమును సూక్ష్మదృష్టితోఁ బరిశీలించినవారి కిప్పటి కాసాలకును బ్రస్తుత రాజులకుఁ గల సంబంధములతోఁ బోల్చుకొనుట కనువగుసాధనములు పోలికలు కనఁబడక పోవు. ప్రస్తుతమున్న రాజసేవకులగతి నీచమైపోయినను, పూర్వసేవకుల రాజభక్తి ధనభక్తిగా మారిపోయినను, వారి సాంఘికస్థానము చర్చించుకొని పోల్చుకొనుటకు మాత్రము వీరు సాధనములుగా నుపయోగించెదరని ప్రస్తుతాస్థానలేశము లతో స్వల్పసంబంధమున్నవారికిఁగూడ గోచరమగును.*

రామాయణము.

రామాయణమును రచియించిన పూర్వకవులకాలము మనదురదృష్టవశముచే నింకను దెలియకయే యున్నది. కాలము తెలియకపోయినమానె తత్కర్త లెవ్వరోకూడ నిశ్చయముగఁ దెలియకున్నది.

రంగనాథుడు.

రామాయణము ద్విపదకావ్యముగా వ్రాసినట్లు కనఁబడుచున్నది కోనబుద్ధరాజు. కాని యీరామాయణము రంగ

---

* జైమిని భారతము, చమత్కారభారతము, చిత్రిభారతము, త్యాగరాజమొదలి భారతము etc., note. (అనిఉన్నది)

నాథుఁ డనుకవి వ్రాసి రాజుపేరు పెట్టుటచే దీనికి రంగనాథ రామాయణమని పేరువచ్చినట్లు కొందఱందురు. రంగనాథ రామాయణమని పేరువచ్చుటకు విఠ్ఠలరంగనాథుఁడు కారణ మని యొకరనుచున్నారు. కాని రంగనాథుఁడు రామాయణ కర్తయని పూర్వకవులు పలువురు స్తుతించియుండుటచే నీవా దము పరిశీలనార్హము. కవులు పొరబాటునఁగాని చరిత్రఘ్ను నము లేకకాని రంగనాథుని కవిగాఁ బరిగణించియుందు రని కొట్టివేయఁజూత మన్న, కొందఱుకవు లీతని యింటిపేరుతోఁ గూడ "వెలిచేటి రంగనాథుఁ" డని చెప్పియుంటచే నాయుక్తి కూడ నిలువదు. రంగనాథరామాయణము రసవంతమైన కావ్యము. స్త్రీలకు బాలురకుఁగూడఁ దెలియునట్లు సందర్భో చితమగుశైలిలో నున్నది.

భాస్కరుఁడు.

రామాయణమును జంపువుగా ప్రాసినవాఁడు భాస్కరుఁడు. భాస్కరుఁడు పూర్తిగా ప్రాయకపోవుటనో – వ్రాసినది నశియించుటనో పలువురుకవులు, దానినిఁ బూర్తిచేసియున్నారు. తిక్కనసోమయాజి తననిర్వచనోత్తరరామాయణము నందుఁ దనతాతయైన భాస్కరమంత్రి కవియైనట్లు చెప్పుట చేతను, ఆతఁడుత్తరరామాయణమునే రచియించుటచేతను, భాస్కరరామాయణ మనుపేరువలనను రామాయణచంపూ కావ్యము భాస్కరమంత్రి రచియించినట్లు చెప్పుచున్నారు.

భాస్కరమంత్రి రచియించె ననుట కిష్టములేక యిది హుళక్కి భాస్కరుఁ డనునాతఁడు వ్రాసెనని యొకానొకరు వాదించుచున్నారు. రామాయణమును రచియించినది భాస్కరమంత్రియైనట్లు పూర్వకవులు కొందఱు చెప్పియుండుటచే నతఁడే భాస్కరుఁడైనను మంత్రికులమువాఁడని తెలియుచున్నది. భాస్కరరామాయణముకూడ స్వేచ్ఛగ భాషాంతరీకరించిన యుద్గ్రంథము. రామాయణము 13-వ శతాబ్దములో రచియింపఁబడె నని కొందఱు వాదించెదరు. అట్లయినచో రంగనాథరామాయణ మైనను దిక్కనకుఁ బూర్వము రచియింపఁబడవలెను. లేనియెడల నాతఁ డుత్తరభాగమునే రచియించుట పొసఁగదు. అతఁ డుత్తరరామచరిత్రమును జూచి వ్రాసెనుకొందమనిన నతనికావ్య మట్లొనరింపఁబడినది కాదు. ఆకాలమునాటికి నాటకములు భాషాంతరీకరించువాడుక లేదు.*

కంకంటి పాపరాజుకూడ నుత్తరరామాయణము వ్రాసియున్నాఁడు. అదియుఁ జంపూప్రబంధమే. తిక్కన నిర్వచనోత్తరరామాయణముకంటె నిది సరళమైనశైలిలో నున్నది. పాపరా జితీవలివాఁడైన నతని రచనాసౌకుమార్య మెన్నఁదగినది.

14వ శతాబ్దములో "ఎఱ్ఱాప్రెగడ" యొక రామాయణమును హరివంశాదులకుఁ బూర్వము రచియించెను. కాని యది పేరులేకుండఁ బోయినది.

---

* జయంతి రామభట్టుమాట వ్రాయవలెను. (అనిఉన్నది)

యథావాల్మీకరామాయణమను పూర్వకావ్యమొకటి కాన్పించుచున్నది.* దానికిఁ బూర్వమొక యయథావాల్మీక ముండవలెఁగదా? అది యెద్దియో తెలియదు.

మనభాషయందేకాక యార్యావర్తమందలి మఱి యే భాషయందైన రామాయణము వ్రాసినట్లు వెట్టిగఁ గవులు మఱియొక గ్రంథమును వ్రాసినదే వ్రాయుట జరిగియుండ దని తోఁచుచున్నది. మనభాషలో రామాయణకథ నిప్ప టికిఁ బలువురు వ్రాయుచున్నారు.

మొల్ల.

ఈమె కుంభకారప్రతిష్ఠకయని చెప్పుదురు. సత్యము తెలియదు. ఈ స్త్రీరత్నము వ్రాసిన రామాయణసంగ్ర హము పేరొక్కనఁదగినది. ఇది యాంధ్ర దేశమున స్త్రీలు బాలురకుఁగూడఁ జదువుదురు. వీధిబడులలోఁ బూర్వము పఠనీ యముగ నుండెడి చక్కని చిన్న రామాయణము. కవయిత్రి మణులలోఁ దెలుఁగులో మన మెఱిఁగినంతవఱ కీమెయే మొదటి కవయిత్రి.

అయ్యలరాజు రామభద్రుని రామాభ్యుదయము,
కూచిమంచి తిమ్మకవి యచ్చతెనుఁగురామాయణము,

---

* See p. 303. D. C. O. M. L.

శారదారామాయణము, లేపాక్షిరామాయణము,[1] పట్టాభిరామాయణము[2], ధర్మపురిరామాయణము[3] పాటలరామాయణము మున్నగున వనేకము లీసందర్భమునఁ బేర్కొనఁదగినవి. కడపటి రెండును యక్షగానములు.

డొంకా గోపినాథుఁడు.

ఈతఁ డొకశిష్టుకరణము. విశాఖపట్టణమండలమున నూరేండ్లక్రింద నున్నవాఁ డోఢ్రభాషనుండి విచిత్రరామాయణమను నొకదానిని వచనకావ్యముగ రాసియున్నాఁడు. ఇది సరసమైన శైలిలో నున్నది.

కాని మన దౌర్భాగ్యవశమున మన పూర్వులు వచనకావ్యములనాదరింపరైరి. మనమైన పూర్వము వచనకావ్యములు లేవని విచారింతుముకాని సత్యము పరిశీలింపము. ఈ విచిత్రరామాయణమును మువ్వురుకవులు పై గోపినాథకవి వచనము ననుసరించి పద్యకావ్యములుగ నొనర్చిరి. అవి మూఁడును ముద్రితములు. గోపీనాథుని వచనమునకా వ్యాప్తి లేదు.

ఇదిగాక మఱియొక గోపినాథరామాయణ మున్నది. అదియు వాల్మీకము ననుసరించినదియే. కాని దానికిఁ దృష్టి పడక యిటీవల నావిలికొలను సుబ్బారావుగారు తిరిగి

---

(1) వేంకటకవి. (2) ఘట్టు వేంకటరామ కృష్ణమాచారి.
(3) శేషాచలదాసు.

రామాయణమును యథావాల్మీకము రచియించిరి. ఇప్పుడు నూజివీటి దాసీకులజుఁ డొకఁడు యథావాల్మీకము వ్రాయుచునాఁడు.

ఎవ్వ రెన్నివిధములఁ రచియించినను రామకథ చెడదు కదా! వ్రాసినకొలఁది యాముష్మిక ఫలాపేక్షాపరులసంఖ్యయే వృద్ధియగుచుండును. రామకథ జనసమ్మతినొందిన పూర్వ కావ్యమయ్యు నపూర్వరుచుల నిచ్చుచుండును. ఇంక ననేకులు వచనరామాయణములు, సంగ్రహరామాయణము లును వ్రాసియున్నారు.*

భాగవతము.

భాగవత మాంధ్రులయదృష్టవశమున బమ్మెర పోతన వంటి భక్తాగ్రేసరుని చేతఁబడినది. ఇంతవఱ కాంధ్రవాఙ్మయ మాంధ్రరాజులచేఁ బోషణమందుచు వచ్చినది. వారి యాదరణమునఁ బుట్టి పెరిగినది. కాని భాగవత మాచరణములేని యుపదేశముకాక యభినవవ్యాసుఁడే యనఁదగిన భక్తిజ్ఞానవైరాగ్యమూర్తియగు పోతనమహాశయునిచే రచియింపఁబడినది. రాజాహ్వానములు, పల్యంకికములు పోతన

---

* అద్భుతరామాయణము. ముడుంబి కృష్ణయ్య. See p. I. Vol. I. D. C. of O. M. L.

Add Bibliography of all Ramayanams from catalogues. (అని ఉన్నది.)

నిరాకరించినాఁడు. ఎద్దులఁ దోలుఁచు కందమూలములఁ దినుచు, నొక్క ప్రక్కకడుపు కాలుచుండ, కాలుచున్నకుండలోనికి బియ్యము లేవనువిచారము లేకుండ, నులకమంచములపై శయనించి, భాగవతమును బరమదరిద్రదశలోఁ బూర్తి చేసినవాఁడు పోతన! పోతనవంటికవులు మన కనేకులుండవచ్చును. ఆతని మించినవా రుండవచ్చును. కాని పోతన్నవంటి విరాగమూర్తి యగుకవి యుండుట యరుదు. ఐహిక వాంఛావిముఖుఁ డయి "శ్రీకైవల్యపదంబు చేరుటకునై చింతించు" కవి యుండుట దుర్లభము.

ఈతని రచనలు శబ్దాలంకారశోభితములై భక్తిపూరితములై, భగవన్నామము వచ్చుసరికి శ్రోతలయొడలు పులకరించు భక్త్యావేశకారకములై ధన్యములై యుండును. ఇతఁడు సహజపాండిత్యము కలవాఁడ నని చెప్పుకొనెను. అందువలననే దోషము లని కొందఁ బాక్షేపించిరి. "కారణ మదికాదు. గ్రంథము కృమిభక్షితమై యిటీవలి వారిచేఁ బూరింపఁబడుట" యని కొందఱు పూర్వులు సమర్థించిరి. మొత్తముమీఁద నీతఁడే వ్రాసినట్లు చెప్పఁబడు భాగములు దోషరహితములు.*

గ్రంథబాహుళ్యముచేతనే యైయుండును మన భారత భాగవత రామాయణములు మూడును బలువురు కవులు కలిసి పూర్తిచేయవలసి వచ్చినది.

---

* Write more (ఆని ఉన్నది.)

ఇతనికంటె బూర్వము మడికి సింగన దశమస్కంధము ద్విపదగను, ఈతనికిఁ బిమ్మట హరిభట్టు మొదలగువారు ఏకదశద్వాదశస్కంధములను,* షష్ఠస్కంధమును బూరించిరి. దోనేరు కోనేరుకవి మొదలగువారు బాలభాగవతము, భాగవతసారమును రచియించిరి. దేవీభాగవతమే యష్టాదశ పురాణములోనిదికాని విష్ణుభాగవతము కాదనియొక వాదమున్నది. దేవీభాగవతము కూడఁ దమ్మన చొరయనునాతఁడు, పూర్వుఁడు భాషాంతర మొనర్చియుండెను. ఇటీవల దాసు శ్రీరాములు పంతులుగారు రమణీయముగ దీనిని రచియించి యుండిరి. ఇంకను శ్రీ తిరుపతి వేంకటకవులు దీనినిఁ దెలిఁగించుచున్నట్లు తెలియుచున్నది. ఇటీవల భాగవతవచనములు, భాగవతసారములునుగూడ బయలుదేరినవి.

ఇతరపురాణభాషాంతరీకరణములు.

ఇవిగాక యీ క్రిందిపురాణములుకూడ రచియించినట్లు తెలియుచున్నది. పురాణములును, ఉపపురాణములును, పెక్కులు తెలిఁగించినట్లు కనఁబడుచున్నది. అవి పూర్తిగ లేవు. కొన్ని దొరకవు. కొన్ని ఖండములే తెలిగించిరి. నా కింతవరకుఁ దెలిసిన పురాణములును నానిభాషాంతరీకరణము లును తెలిపెదను.

---

* ఏర్చూరి సింగన, నారయ, చొప్పయ, etc., add హరిభట్టు, కవుల షష్ఠము etc., భాగవత కవులు from O. M. L. & Academy (అని వున్నది.)

నామము.	రమారమికాలము క్రీ॥ శ॥	కర్త.
1. ఆదిపురాణము		సర్వజ్ఞుడు
2. ఆదిత్యపురాణము	1700	ఎలకూచి పినయాదిత్యుడు.
3. విష్ణుపురాణము	1500	తుపాకుల అనంత; దాస కవి; వెన్నెలకంటి సూరన్న; పశుపతి నాగనాథుడు.
4. కూర్మపురాణము	1600	గాజలింగకవి; మండ చిట్టికామశాస్త్రి
5. గరుడపురాణము	1530	పింగళి సూరన్న; కట్టా వరదరాజు; భైరవుడు.
6. నారదీయము	1460	పిల్లలమఱ్ఱి పినవీర భద్రుడు.
7. ,,	1600 (?)	అల్లాడు నరసింహకవి.
8. జినేంద్రపురాణము		పద్మకవి.
9. పర్వతపురాణము		పోలమరాజు
10. ,,		శేషనాథుడు
11. అరుణాచలపురాణము		వెదపాటి సోమయ్య.
12. ,,	1100	హరిభట్టు.
13. ,,		
14. భాగవతము	1480	పోతన్న

నామము	రమారమికాలము క్రీ॥ శ॥	కర్త.
15. ద్విపదబాల	1546	దో॥ కోనేరుకవి.
16. సంక్షేప	1500	వెల్లంకి తాతంభట్టు
17. ద్విపద	1880	తరికొండ వెంకమ్మ.
18. వచన	1920	శతఘంటం వెంకట రంగకవి.
19. బృహన్నారదీయము	1550 (?)	వాసిరాజు రామన్న.
20. ,,	1800	క్రొత్తలంక మృత్యుం జయుఁడు.
21. పద్మపురాణము (సంగ్రహము)	1350	కమలనాభుఁడు (శ్రీనాథుని తాత).
22. ,, (ఉత్తరఖండము)	1420	మడికి సింగన్న
23. బ్రహ్మాండపురాణము	1600 (?)	కాపూరి యెల్లన్న.
24. ,,	1900	జనమంచి శేషాద్రిశర్మ
25. బ్రహ్మవైవర్తము	1900 (వచ)	చిలకపాటి వెంకట రామానుజశర్మ
26 (కృష్ణజన్మఖండము)	1850	గోపినాథము వేంకటకవి
27. మత్స్యపురాణము	1500	చంద్రాభట్ల హరిభట్టు
,,	1600	లింగమగుంట రామకవి

నామము	రమారమి కాలము క్రీ॥ శ॥	కర్త.
మత్స్యపురాణము		సంది మల్లయ, సింగయ
28. వాయుపురాణము	1500	ఒడ్డెపూడి పెద్దయ్య.
29. వామనపురాణము	1600 (?)	లింగమగుంట రామకవి ఒక పద్మనాయకుఁడు.
30. భాగవతము (దేవీ)	1880	ములుగు పాపయ్య త్రిపురాన తమ్మన దాసు శ్రీరాములు తిరుపతి వేంకటేశ్వరులు
31. శైవపురాణము	(197 ibid)	రాజలింగకవి.
32. వరాహపురాణము	1500	నంది మల్లయ్య, ఘంట సింగయ, హరిభట్టు.
33. బసవపురాణము	1180	పాలుకురికి సోమన్న.
34. కన్యకాపురాణము	1600	భాస్కరపంతులు.
35. మనుపంశపురాణము	1600	
36. సూతసంహిత ధర్మఖండము		పట్టుమట్ట సోమనాథ; ఈ. భవానీశుఁడు అనుమంచి జగన్నాథకవి
37. స్కాంధపురాణము		

నామము	రమారమికాలము క్రీ॥ శ॥	కర్త.
కాశీఖండ, భీమఖండములు.	1450	శ్రీనాథుఁడు
38. శివరహస్యఖండము		కోడూరి వెంకటాచలకవి
39. భార్గవపురాణము	(1700?)	కాండూరి వేంకటకవి, వీరభద్రకవి, రేపూరి అనంతయ్య.
40. మార్కండేయ పురాణము	1325	మారన
,,		(వచ) తిమ్మరాజు లక్ష్మణ రాయనింగారు; మండ కామశాస్త్రి, ముది గొండ బ్రహ్మయ
41. నృసింహపురాణము	1340	శంభుదాసుఁడు, (ఎట్టా బ్రెగ్గడ), భీమకవి (?) హరిభట్టు.
42. సకలపురాణము		పెదపాటి
43. విశ్వకర్మపురాణము		వీపూరి వెంకటా చార్యుఁడు 505 Triennial
44. భవిష్యోత్తర		తిరుమలరాయ.

ఇంకను నరుణాచలపురాణము, ఆదిపురాణము మొదలగు పెక్కు గ్రంథములు తెలిఁగించినట్లు నిదర్శనములున్నవి.

(1) హాలాస్యమహాత్మ్యము–తిరుమల శెట్టి జగన్నాథము etc.,
(2) శివతత్త్వసుధానిధి – వరదరాజు నందికేశ్వరశాస్త్రి 1874 A. D.
(3) బ్రహ్మోత్తరఖండము, (4) కార్తికమహాత్మ్యము – మండపాక కామేశ్వరశర్మకవి 1870 A. D.* ఇట్టివి క్షేత్ర మహాత్మ్యము లనేకులు పురాణభాగముల వ్రాసిరి. గ్రంథ ములు దొరకవు. కొన్ని పేరులైన వినఁబడుటలేదని తలంప వచ్చును. మొత్తముమీఁద మనవారు పురాణవాఙ్మయ ములో భాగములనే వ్రాసిరి. మిక్కిలి తక్కువగనే తెలిఁ గించిరనియుఁ జెప్పవచ్చును. పైనఁజూపిన 33, 34, 35 సంఖ్యగల పురాణములు కేవల నామమాత్రములేకాని యవి నిజమైన పురాణములుకావు. పురాణవాఙ్మయ మిటీవల వచనముగ వ్రాయుచున్నారు.

పురాణములనుగూర్చి పాశ్చాత్యులు వ్రాయుచు ననేక విపరీతాభిప్రాయములు వెల్లడించి యున్నారు. ఆగ్యులపురాణ వాఙ్మయమును గుఱించి విమర్శింపఁదగినవారు పాశ్చాత్యులు కారు. ఎప్పటికైనను పురాణతత్త్వమును దెలుఁగులో వెల్ల డింపఁగల విజ్ఞులు బయలుదేరకపోరు. పురాణములనుగూర్చి హిందువులలో నాంగ్లేయ విమర్శనములను జదివినవారు

---

* See pp. 31-35 D.C.O.M.L. for another. (అనిఉన్నది)

మంచి యభిప్రాయములను వెల్లడింపకపోయినను గొందఱు వాని తత్త్వమును జర్చింపక యుండ లేదు.* "పురాణములు-వర్తమాన శాస్త్రీయదృష్టి" అను గ్రంథమున కె. నారాయణస్వామి అయ్యరుగారు జాలఁజర్చించి వ్రాసియున్నారు.

---

*"The puranas are no mere fairy tales. Thought old, they are perennially new, the more we apply the modern science to them the more we go into them, the deeper is the knowledge we get out of them. Only they have to be approached with a proper reverential spirit." p. 280 (Second edition.)

"Puranas; in the light of Modern Science" by K. Narayanaswamy Ayer.(Theosophical Publishing House, Adyar).

ప్ర బం ధ ము లు.

ఆంధ్రవాఙ్మయము సంస్కృతవాఙ్మయమునకుఁ బుత్రిక యే యైనను మనవాఙ్మయమునందు మన ప్రత్యేకతనుదెల్పు నట్టియు, మన ప్రజ్ఞావిశేషమును, కవితాశక్తినిఁ బ్రబదర్శించు నట్టియు విశేషములు లేకపోలేదు. మనవాఙ్మయమునందును సంస్కృతవాఙ్మయముకంటె నధికగుణవంతము లగు భాగములు లేకపోలేదు. మనప్రాచీనాంధ్రుల ప్రాకృతవాఙ్మయము నశించిపోయినది. దాని గుణవిశేషము లంతగా మనకుఁ దెలియవు. కాని మనప్రస్తుతవాఙ్మయము స్వరూపమునందార్యుల సంస్కృతవాఙ్మయమునకుఁ బుత్రిక యనవచ్చును. అనఁగా దేవభాషను సంస్కరించి యార్యులు సంస్కృతభాష నొనర్చి దానిలో శిష్టవాఙ్మయమును సృష్టించి యభివృద్ధి నొందించిన పిమ్మటఁ బ్రాకృతభాషలు మాటలాడువా రందఱును నార్యుల సంస్కృతవాఙ్మయము నభ్యసింపసాగిరి. విద్యాధికుఁడు కావలె నన్న నిప్పు డాంగ్లేయవిద్యయే విద్యయను కొని తెలుఁగు మఱచిపోవుచున్నట్లు, పూర్వము ప్రాకృత పండితులు సంస్కృతమును బఠించి ప్రాకృతములు మఱచిరి. ఇదియే ప్రాకృతవాఙ్మయక్షీయమునకుఁ గారణము. కొన్ని వందల వత్సరములు శిష్టు లందఱు సంస్కృతమున మునిఁగి యుండిరి. సంస్కృతములోఁ బురాణములు, కావ్యములు, నాటకములు, వ్యాకరణములు, శాస్త్రములు, మున్నగునవి

సంపూర్ణముగ నున్నవి. ఇవి శిష్టులందఱును బఠించుచుండిరి. ప్రాకృత గ్రంథసృష్టియుఁ బ్రబీతియు నొకవేయివత్సరములలో నశించిపోయినది. ఇఁకఁ బ్రాకృతజనులు బౌద్ధజైన మతావలంబకు లైపోవుచుండిరి. బౌద్ధజైనమతములతోఁ బాటు వారు వాడు ప్రాకృతగ్రంథముల నిరసించి, బ్రాహ్మణమతప్రియులు, గీర్వాణమునందు మిక్కిలి పక్షపాతమును, మతకక్షలచేఁ గూడఁజూపిరి. ఇదికూడఁ ప్రాకృతవాఙ్మయము క్షీణించుట కొక కారణముగఁ జెప్పనగును. దేశోపద్రవములు, విదేశములనుండి వచ్చుగుంపులు, నశాంతియుఁ బ్రబలుచుండ సంఘము లల్లకల్లోలమున మునిఁగిపోవుచుండెను. మతవిప్లవము మాట చెప్పనక్కఱలేదు. బౌద్ధయుగములో సంస్కృతము విస్మరించిరి. శంకరుఁ డెనిమిదవశతాబ్దమునఁ బుట్టెను. ఆర్యవాఙ్మయమును బునరుద్ధరణ మొనర్చి దక్షిణహిందూస్థానమును మేలుకొలిపెను. కాని సంస్కృతము పామరులకుఁ దెలియదు. కావున దేశభాషలలో గ్రంథములగత్యమయ్యెను కడపటి ప్రకరణమునందు 9, 10, 11-వ శతాబ్దములయందే పురాణవాఙ్మయము దేశభాషలలో బయలుదేరినట్లు కనుగొంటిమి. 8-వ శతాబ్దమునఁ బుట్టిన శంకరమతవిప్లవమే 9, 10, 11-వ శతాబ్దములయందలి పురాణభాషాంతరీకరణ మన్నిభాషలయందును బయలుదేరుటకుఁ గారణమని తెలియకపోదు.

11-వ శతాబ్దము మొదలు 15-వ శతాబ్దము చివర వఱకుఁ బురాణయుగ మని యాంధ్రవాఙ్మయ విషయముగఁ

జెప్పవచ్చును. 11–13–వ శతాబ్దములలో భారతము సంపూర్తినొందెను. 13–14 శతాబ్దములో రామాయణము పూర్తియయ్యెను. 15–16 శతాబ్దములలో భాగవతము తెనుఁగులోనికి వచ్చెను. ఈ యుగమునందు సంపూర్ణముగఁ బురాణవస్తువు, స్వరూపమునుగూడ సంస్కృతజనితములే! కాని భేదము లేకపోలేదు. సంస్కృతకథకును తెలుఁగుకథకును కొన్ని మార్పులున్నవి. పాయికముగ నేకఛందోబద్ధములగు శ్లోకములును, స్వల్పముగ వచనములును, భిన్నవృత్తములు నున్నపురాణముల యందలి స్వరూపము తెలుఁగులోఁ జంపువుగామారినది.* ఈ పురాణకాలమునందు బయలుదేరిన కొన్నిప్రబంధములు పేరులే మనము వినుచున్నాము. దీనికిఁ బిన్నట బయలుదేరిన ప్రబంధములలోఁగూడ వస్తువు సంస్కృతజనితమైనను, స్వరూపము కొంచెము వేఱు. భేద మతి స్వల్పమయ్యు మనప్రబంధముల ప్రత్యేకత కనఁబడుచున్నది. మనకు స్వల్పముగ నూతన విషయములు కథలోనో వస్తువులోనో స్వరూపమునందోయున్నను, మనవాఙ్మయము చాలవఱకు సంస్కృతవాఙ్మయస్వరూపప్రతిబింబ మనవచ్చును. సంస్కృతములో నదివఱకే చంపువు లున్నవి. మనప్రబంధములు వాని కనుకరణములనవచ్చును. భిన్నవృత్తసంకలితము

---

(1) భారతమును "ప్రబంధమండలి" యని తిక్కన నిర్వచించెను. (విరాట 1-8.)

లగు చంపువులఁ జూచియే మనవారు పురాణములుకూడఁ జంపువులుగా రచియించిరి.*

---

* మనవాఙ్మయమునకు భాషకుఁ బ్రత్యేకత యున్నట్లు విదేశములయం దుగూడఁ బలుకుపడి యున్నది. తెలుఁగు "ఇటాలియను" వలెను నజంతభాష కావున దీని కీపేరు వచ్చినదందురు. ♦ ఇది నిజమే కావచ్చును. ఏ మైనను మనభాషయందుఁ బదములు "రాముఁడు, చెట్లు, కలప, వెళ్లుము." ఇట్లజం తముగ నున్నట్లే ఇటాలియనులోఁ గూడ "Desdamona, Antonio, ludi comodia togata," యిట్లే యచ్చుతో నంత్యమగుచుండును. ఇతరభాషలలో "Dog, cat, man," ఇట్లు హలంతములుగ నుండును. దేశభాషలలోఁగూడ మాటలు హలంతములు. కావునఁ దెలుఁగే ఇటాలియను భాషను బోలియున్నదని Italian of the East అని మన భాషను, Telugu of the west అని ఇటాలియను భాషను బిలువ వచ్చును.

ఇదివఱకు భాషయందున్న పోలికల ననుసరించియే ప్రాచ్యపాశ్చాత్య భాషాతత్త్వజ్ఞు లీరెండుభాషలు నజంతములని కనుపెట్టి చెప్పిరి. కాని వైచి త్ర్యమేమనఁగా ననేకవిషయములయందు మనకును రోమనులకును బోలిక లున్నట్లు రోమనులచరిత్రము చదివిన ననుమానము కలుగుచున్నది.

(Roman Literature by A. S. Wilkins.)

గ్రీకువాఙ్మయము రోమనులకు సంస్కృతము మన వాఙ్మయమున కుప కార మెనరించినట్లే యుపకరించినది. రోమనుభాషావాఙ్మయచరిత్రముల యందును, దానికి గ్రీకు భాషావాఙ్మయములకుఁ గల సంబధము నందు నున్న పోలికలు కొన్ని మనభాషావాఙ్మయములకును సంస్కృతమునకును గల సంబంధములతో సరిపోయి మన కాశ్చర్య మొదవించుచున్నవి. చరిత్రిచక్ర మెచ్చటను నొక్కవిధముగనే సంచరించు ననుట కిదియే సాక్ష్యము. ఈ సంద ర్భమున నేనింతకంటె నధికముగ నీవిషయమునుగూర్చి చర్చించుటకు వీలులేసం దున బుద్ధిమంతులీవిషయమును జర్చించి చూచెదరుగాక!

♦ కీ॥ శే॥ రెంటాల వెంకటసుబ్బారావుపంతులుగారి "హెచ్చరిక" ఉగాది సంచికలోఁగాని, కామధేనువుకథ పీఠికలోఁగాని చూడుఁడు.

ప్రబంధలక్షణము.

సంస్కృతములో లక్ష్యలక్షణకావ్యములు పెరిగియున్నవి. వాని నాంధ్రు లనుసరించిరి. కావున మనప్రబంధము నాటకములు నవలలవలెనే క్రమముగాఁ బుట్టిపెరిగినదిగాక దత్తమైనదని చెప్పవచ్చును. మనలో ముందుఁ ప్రబంధములు పుట్టి, వానినిఁజూచి లక్షణము వ్రాసికొనలేదు. సంస్కృత లక్షణములనుగూడ భాషాంతరీకరించుకొని యభివృద్ధినొందియున్న యొక వాఙ్మయమును మన మనుసరించితిమి. అందువలన మన ప్రబంధవాఙ్మయము సంస్కృతము రానివారికిని, జనసామాన్యమునకును దురవగాహముగనుండెను. కావుననే సంస్కృతమునందున్నట్లే తెలుఁగులోఁగూడఁ బంచకావ్యము లుండవలసివచ్చినది. ఇవి విద్యార్థులు పఠింపవలసివచ్చినది.

(1) ప్రబంధమునకు వస్తువు (కథ) ప్రసిద్ధమైనదుండవలెను. దృశ్యమైనసరియే, శ్రవ్యమైనసరియే కావ్యమునకు మూలకథ ప్రసిద్ధమైన దుండవలెను.

"ఇతిహా సోద్భవమ్ వృత్త మన్యద్వా సజ్జనాశ్రయమ్
చత్వార స్తస్యవర్గాస్యు స్తే ష్వేకంచ ఫలంభవేత్"

గ్రీకు రోమనుల వాఙ్మయమునకు సాయపడినట్లే, సంస్కృత మాంధ్ర వాఙ్మయమునకు సాయపడినదని నాయభిప్రాయము. ఇఁక మనప్రబంధకర్తల యాశయములు, దాని వృద్ధిక్షయములను బరిశీలించుకొందము.

అనివిశ్వనాథపంచాననుఁడు సూత్రీకరించియున్నాఁడు. భారతము మొదలగు గ్రంథములనుండి యనఁగా నితిహాసజనిత మగుఁ కథను దీసికొనవలెనని వారి యభిప్రాయము. ఈ యభి ప్రాయమునే శ్రీనాథుఁడు, పిల్లలమఱ్ఱి పినవీరన్న, పెద్దన్న, రామరాజభూషణుఁడు, సంకుసాల నృసింహకవియు, తమకృ త్యాదులఁ బ్రతిధ్వనించినారు. ఉత్పాద్యకావ్యముల కంటె మిశ్రికావ్యములు మంచివను నభిప్రాయము మనప్రబంధకర్తల నావరించియుండెను. అందువలననే యిట్టియభిప్రాయములను వారు వెల్లడించియున్నారు. వెల్లడించుటయేకాదు, అట్టికా వ్యములనే వ్రాసియున్నారు. సంస్కృతలాక్షణికులు కథయెట్టి దైన నందు వారిసూత్రముల ననుసరించి యీయీవిశేషముల వర్ణించి తీరవలెనని శాసించినారు. కావ్యములయం దిది సర్వ సాధారణవిషయమని ప్రాచీనకావ్యములఁజూచి చెప్పవలసిన లాక్షణికులు భావికవుల శాసించినప్పుడే నూతనసృష్టి మర ణించుట కారంభించినది. కవులకుఁ బూర్వకావ్యరీతిఁ జూపి సహాయముచేయవలసిన లాక్షణికుఁడు శాసననిర్మాణము నొన రించి తనకు లేనియధికారము నెప్పుడు నెఱపెనో యప్పటి నుండియే కవిచక్రవర్తి లాక్షణికునికి దాసుఁడై పోయెను. సూత్రుఁడు. ముఖము, ప్రతిముఖము, గర్భము, నిమర్శ, ఉప సంహారములు నను సంధిపంచకమును గావ్యముల నుండునట్లు కథ నిర్మింపవలెనని శాసించినారు. కథలో నిజముగా జరిగి నను జరుగకపోయినను గవి లాక్షణికులకు వెఱచి గ్రొడ్డాలి

కైన గర్భోత్పత్తి నొనరింపవలసినదే! ఇది యట్లుండనిండు! వియోగము లేకుండినచో ప్రేమము వృద్ధినొందదు. ప్రేమ స్వరూపమును వారు గ్రహింపలేరు. చదువరులంతకుముందే గ్రహింపలేరు. కావున గథలో భార్యాభర్తలు వియోగము నొందకపోయినను, గవి విప్రలంభశృంగారవర్ణనముకొఱకు "నవినావిప్రలంభేన సంభోగః పుష్టిమశ్నుతే" యని చెప్పినాఁడు కావున, వియోగమొనరింపవలసినదే! ఇట్లే కావ్యాంతమున దంపతులు సుఖముగాఁ గలిసికొనవలెను. అందులో నొకరు చచ్చినను గవి లేఖినీమహాత్మ్యముచేత నేశంకరుఁడో ప్రత్యక్షమై బ్రతికించును. దీనికి మెచ్చి యొకరనినట్లు "సిగ్గు మాలిన దేవతలు వచ్చి పుష్పవృష్టి" గురియుచుందురు. అయితే నట్టి సందర్భముల కన్నిటికి మన ప్రాచీనుల మతమున ననేక ప్రయోజనముల సాధించి చూపవచ్చును. వారేవో కొన్ని యభిప్రాయములతో నిట్టి కావ్యముల వ్రాసియుందురు. ఆ యభిప్రాయము లెఱుఁగకుండ గ్రుడ్డియెద్దు చేనఁబడిన ట్లవసరముండినను లేకపోయినను, విప్రలంభ శృంగారవర్ణనము, కథకుఁ బ్రయోజనమున్నను లేకపోయినను దంపతులవిజయము, సంగమమును వర్ణించుట గొప్ప దురదృష్టము.

ఇంకొకటి చూడుఁడు. ప్రబంధమున కష్టాదశ వర్ణనములని సంస్కృతమునను నప్పకవి మహాప్రబంధమున కిరువది రెండు వర్ణనలఁగూర్చి చెప్పుఁడని ప్రబోధించెను.

"సంధ్యా సూర్యేందురజనీ ప్రదోష ధ్వాంతవాసరాః
ప్రాతర్మధ్యాహ్న మృగయా శైలర్తు వనసాగరాః
సంభోగ విప్రలంభౌచ మునిస్వర్గ పురాధ్వరాః
రణప్రయాణోప యమమంత్ర పుత్రోదయాదయః
వర్ణనీయా యథాయోగమసాంగోపాంగా అమీఇహ."

దీని నప్పకవి యిట్లుచెప్పెను.

సీ॥ పుష్కమును ఋతుషట్కమును ప్రయాణంబును,
శైలంబు వేటయు సాగరంబు
మానీంద్రపుణ్యాశ్రమంబును మంత్రంబు
ద్యూతంబు పిదప నద్భుతరణంబు
విజయంబు మద్యపానజవికారంబును,
వనవిహారంబును వారికేళి
కన్యాంగసౌందర్యకథనంబు హిమకరా
భ్యుదయంబు విప్రలంభోచితంబు

తే॥ పద్మమిత్రోదయంబును బరిణయంబు,
సురతమును దౌహృదంబును సుతజననము
ననఁగ నిరువది రెండు వర్ణనలుగూర్చి.
చెప్పవలయుఁ బ్రిబంధంబు శ్రీనివాస ॥

"చెప్పియుండిరి." అని చెప్పవలసిన లాక్షణికుఁడు "చెప్పవలయును" అని యెప్పుడు తనకులేని యధికారము

తనపై వేసికొనెనో యప్పుడే కవి స్వాతంత్ర్యము కాలిపోయినది. ఇట్లే ధీరోదాత్తుఁడే నాయకుఁ డుండవలెను. వేశ్య నాయిక కాఁగూడదు. జూదము, తాగుఁడు లేనినారికైన నవి వర్ణింపవలెనను ఛాందస మప్పకవికిఁ దరువాత మఱియు నెక్కువై మనవాఙ్మయము 17, 18, శతాబ్దములలో మఱి యుఁ జెడిపోయినది.

గ్రంథారంభము నిట్లుచేయవలె నిట్లు ముగింపవలెనని కూడ లాక్షణికులు ప్రబంధలక్షణము నచ్చుదిమ్మగా నొనర్చిరి. ఆ యచ్చుదిమ్మకుఁ బ్రతికలుగా మన ప్రబంధములు పరిణమించుటలో నాశ్చర్యమేమున్నది? ఇష్టదేవతాస్తుతి, సుకవిస్తుతి, కుకవినింద యు నిందువలననే మనప్రబంధారంభ మున నవసరమైపోయెను. ఇదిగాక గ్రంథమునకుఁ దప్పక కృతిపతి యుండవలసిన యవసరముకూడ నేర్పడిచిరి. కాళిదాసు భోజుని గ్రంథమున వర్ణించుటవలననే భోజునికిఁ గీర్తి వచ్చినదనిరి. బ్రాహ్మణుఁడే కవి కావలెననిరి. *కృతిపతి గుణవర్ణన

---

* "అదౌ సమస్క్రియాఽశీర్వావస్తునిర్దేశ ఏవవా
క్వచిన్నిందా ఖలాదీనాం సతాంచ గుణకీర్తనమ్"

తే॥ మణినలనఁ గంకణమును గంకణమువలన
మణియును బ్రకాశమగునట్లు మదిఁదలంప
సుకవివలన నాయకుఁడు నాయకునివలన
సుకవియుఁ బ్రసిద్ధిగాంతురు సకలదిశల॥ I. 144, 151.

అప్పకవీయము

ముండవలెననిరి. ఇట్లే ప్రతివిషయము నిర్ణయించివేసిరి. పరిబంధములయందలిపోలికలు, దొంగతనములు, పుష్ప లావికలు, సూర్యోదయములు, కృతిపతి కవినిఁ బిలిపించి కావ్యము ప్రాయుమని యర్థించుటలు, షష్ట్యంతములు, స్వప్నగాథలు, కృతిపతిసంబోధనములు, ఆశ్వాసాంతసంబోధనములు; నిట్టి కృతిలక్షణము లన్నిఁట నొకటే! ఇఁక బాలికల క్రీడలు, మోహాముకలుగుటలు, భర్తకై వేఁగుటలు, మూర్ఛలు, శిశికోపచారములు, పూలతోఁటలు, చంద్రోపాలంభనము, మన్మథోపాలంభనము, వేకువ, కోఁడికూఁత, పెండ్లి, గర్భాదానము, ఉపరతిప్రశంస, విహారము, వియోగము, పుత్రజననము, మొదలగు విషయము లొకదానివలె నింకొకటి బయలుదేరినవి.

వేఁట వర్ణించినప్పు డొకకవి వర్ణించినది చూచి రెండవనాఁడు ప్రాయసాగిరి. ఇట్లే వివిధవిషయము లనేకుల వ్రాత లఁజూచి ప్రాసినవగుటనే పోలిక లధికమయ్యెను. 17-వ శతాబ్దమున నప్పకవికి సమకాలికుఁడుగానున్న పెదపాటి జగన్నాథకవి యిందువలననే పరిబంధరత్నాకరమును ప్రాయవలసివచ్చెను. అష్టాదశవర్ణనల వారు వారెట్లొనరించినో పద్యములు నేర్చికూర్చెను. ఏది మంచిపద్యమైన దాని ననుసరించుట కా కూర్పు సాయపడెను. మన యాంధ్ర పరిబంధమి ట్లనుకరణము నియమబద్ధము నైనప్పటికి నిది పుట్టుటకుఁ గొంతకాలము పట్టకపోలేదు.

పవిత్రమైన పురాణ వాఙ్మయారంభముతోనే మన వాఙ్మయచరిత్ర మారంభమైనప్పటికిని మన పూర్వులు సంస్కృతములోనున్న పదునెనిమిది పురాణములు, పదునెని మిది యుపపురాణములు భాషాంతరీకరించుకొనలేదు. ఆపని పూర్తిగాకుండగనే భారత భాగవత రామాయణములతోను మఱికొన్ని పురాణభాగములతోడను దృప్తిపడిరి. భారత మితిహాసము. రామాయణము కావ్యము. భాగవత మొక్కటే పురాణము. అదియైన దేవీభాగవతమే పురాణముగాని యిది కాదని తగవులున్నవి. ఇట్లుండగాఁ బురాణముల విడిచి ప్రబంధములేల వ్రాసిరో కనుగొందము.

తిక్కనగారొక్కమార్కండేయపురాణము, ఎఱ్ఱన్న నాఁడు నృసింహపురాణము, కమలనాభామాత్యుని పద్మపురా ణము, మడికి సింగన పద్మపురాణోత్తరము, కృష్ణరాయనికిఁ బూర్వము వ్రాసియున్నారని మనకుఁ దెలియును. ఇంక ననేక పురాణములు పుట్టి నశించినవో, తెలిగింపకయే యుం డిరో మనకుఁ దెలియదు. భారతము నల్వగు కవులు రమా రమ మూడువందల సంవత్సరములలోఁగాని పూర్తిచేయలేక పోయిరి. రామాయణము ననేకులు పూర్తిచేయవలసివచ్చెను. భాగవతము వెలిగందల నారయాదులు పూరించిరి. కావున నీ గ్రంథములు పరిమితిచేఁ బెద్దవగుట నొక్కొక్క పురాణము పూర్తిచేయుటకే పలువుర కర్తలు కావలసియుందురు.

అందువలనఁ గమలనాభుఁడు పద్మపురాణము నొకభాగమునో, సంగ్రహముగనో వ్రాయఁగా మడికి సింగన పూరింపవలసి యుండెను. కావునఁ బురాణభాగములు, కాండములు, ఖండములు, తెలిఁగించుటకుఁ బ్రారంభమైనది. రసవంతమైన భాగములు - ఆంధ్రదేశమునకుఁ బ్రజలకు సంబంధించిన భాగములు - భారతభాగవతములయందు లేని భాగములు - మాత్రము భాషాంతరీకరించినఁ జాలునని తలంచియుందురు. నాచన సోమనాథుఁడు పాప మేకారణముననో ఉత్తరహరి వంశభాగమునే వ్రాసెను. ఇచ్చటఁ బ్రబంధబీజము సంభవించినది.

శ్రీనాథుఁడు కవిత్వమును గాసులరాసులకు మార్చిన కవి.* అతఁడనేకరాజుల సందర్శించి, యనేక ధనవంతుల నాశ్రయించి, కృతుల నిచ్చుచు వచ్చెను. కర్ణాటకము మొదలు కటకమువఱకు నాతఁడెఱుఁగని యాస్థానము లేదు. పోవని సీమ లేదు. పరిచయములేని మంత్రి లేఁడు. సప్తసంతానములఁగోరు ధనవంతులు, రాజులు, మంత్రులు ననేకులు. అందులో శ్రీనాథునివంటి–ప్రసిద్ధకవి–భయంకరకవి–యను గ్రహమువారికిఁ గావలెను. భీమకవివలె శపియింపకపోయినను

---

* "Although as a fact no poet in a short life ever contrived to make as many pounds sterling out of verse as Byron made;" p. 177, Arnold Bennet's Author's Craft.

తిట్టి యితరప్రదేశముల నపకీర్తిపాలు సేయకుండ నాతనియను గ్రహము కావలెను. శ్రీనాథుఁడు ధనార్జనముకొఱకుఁ గవిత చెప్పువాఁడని నారెఱుఁగుదురు. కావున ధనమిచ్చి యొక కృతి నొందుట వారికి సులభము. మంత్రియైనచో రాజుచే నగ్రహార మాతని కిప్పించుట సులభము. అందువలన నితనిఁ బలువురు కృతు లిమ్మని కోరసాగిరి. ఇతఁ డగ్రహారముల కొఱకు మంత్రుల నాశ్రయించి రాజాశ్రయము నొందుట కును మంత్రులకుఁ గృతు లీయవలెను. కానునఁ గొలఁదికాల ములోఁ జిన్నచిన్నకృతు లాతని కవసర మయ్యెను. పురాణ ముల నెన్ని యని భాషాంతరీకరింపఁగలఁడు. అందువలనఁ జిన్నచిన్న గ్రంథముల ధనముకొఱకే వ్రాయసాగెను. ధనము కొఱకేకృతి – తప్పులున్నను సరియే – తత్సమక్రియలు, శబ్ద ములు పూర్వకవిసమ్మతములు కాకపోయినను సరియే–గ్రం థము కావలెను. అందువలనఁ బురాణములు ఖండములలో నికి దిగిపోయిన వని చెప్పనచ్చును. నాచన సోమనాథుని యుత్తరహరివంశము నందలి మెఱుఁగులు, ప్రబంధశైలి, కల్పనము, సౌకుమార్యము, వచనములబిగి, యివి శ్రీనాథుఁడు చూచినాఁడు. హరివంశఖండమైనను ఖండశర్కరవలె నున్న దని సంతసించినాఁడు. తానుఁగూడ నట్లే పురాణఖండములఁ బ్రబంధవర్ణనములతో నేలఖండఖండములుగా వ్రాసి లోకము మూరింపలేక పోవలె ననుకొనినాఁడు. ప్రారంభించినాఁడు.

కాశీఖండము భీమఖండము నిట్టివే. భీమఖండము బెండపూడియన్నమంత్రి కిచ్చి వీరభద్రా రెడ్డికడ నాశ్రయము మంత్రియనుగ్రహముచే నంది రెడ్డికిఁ గాశీఖండమును గృతి యిచ్చెను. మంత్రి కొకకృతి—రాజును కొకకృతి స్వల్పకాల ములో ముగింపవలెను. వారిచ్చినది స్వీకరింపవలెను. ఆధనము వ్యయమైపోయినది. ఇతఁడు తనతనూజాతను కొండవీడులో మాధవమంత్రిసంతతిలోనివాని కిచ్చి పెండ్లిచేసెను. ఆమంత్రి సేనానాయకుఁడై యుండెను. రెడ్డిరాజుల యుద్ధములో నాతఁడు మరణింప వితంతువగు శ్రీనాథునికూతురు గంపెడు బిడ్డలతో శ్రీనాథు నిల్లుచేరెను. వారినందఱి నీతఁడు పోషిం పవలసివచ్చెను. కుటుంబభార మధిక మయ్యెను. దౌహిత్రులు తండ్రిలేని బిడ్డలు. వారిముద్దుముచ్చటలు తీరవలెను. శ్రీనా థునకు ధనమధికముగఁ గావలెను. అందువలన "కాలేకడుపు నకు మండేబూడిద" యనునట్లు గ్రంథము—దానినిఁ గృతి యిచ్చి ధనము—నివియే శ్రీనాథుని యాదర్శములుగ నుం డెను. కర్ణాటకు లైనసరియే—కిరాటకీచకు లైనసరియే—జంగ ములయిన సరియే—గ్రంథము వ్రాసెను—కృతు లిచ్చెను—ధనము స్వీకరించెను. కుటుంబమునకు వ్యయపెట్టెను.*

---

* కొంద అనునట్లు శ్రీనాథుఁడు జారుఁడనుటకు నిదర్శనములు లేవు. అతఁడు నీచుల నాశ్రయించె ననుటకును జెప్పవలనుపడదు. తిప్పయ్యశెట్టి వైశ్యుఁడైనను బాల్యమిత్రుఁడు. ముమ్మిడిశాంతయ్య (శివరాత్రీమాహాత్మ్యకృతి పతి) జంగ మైనను, శ్రీశైలము నందలి శైవగురువు. శ్రీనాథుఁడు శైవుఁడు.

శ్రీనాథుఁడు చిన్నతనమునుండియు ధనార్జన మొనర్చు చుండెను. ఈతని ధనాశయే తెలుఁగులోఁ బ్రబంధము పుట్టు టకుఁ గారణమైనదని చెప్పవచ్చును. సంస్కృతపురాణములు పెద్ద వగుట ఖండములకు దిగినట్లే చిన్నతనమునుండియు నీతఁడు కృతులు రచియింపుచు వచ్చెను. శ్రీనాథుని దారి ద్ర్యమో ధనాశయో మన కిన్నిగ్రంథము లాతఁడు వ్రాయు టకుఁ గారణమయ్యెను. ఇన్ని గ్రంథము లుండుటవలననే మన మనేకరాజవంశచరిత్రములు, సమకాలికులైయున్న వారిజీవితములును దెలిసికొనఁ గలుగుచున్నాము. శ్రీనాథుఁడు చదువుకొనువిద్యతోనే సంపాదన మారంభించినవాఁడు.

సీ॥ చిన్నారిపొన్నారి । చిఱుతకూఁకటినాఁడె
రచియించితి మ । రుత్తకాట్చరిత్ర
మూనూఁగువీసాల । మూత్నయౌవనమున
శాలివాహనసప్త । శతినొడివితి
సంతరించితినిండు । జవ్వనంబునయంము
హర్షనైషధకావ్య । మాంధ్రభాష

జంగములు శైవులకు శివస్వరూపులు. శ్రీనాథుఁడు ధనముకొఱకు గ్రంథములు వ్రాసెనవచ్చును. తప్పేయైన నది తప్పనుఁడు. ఇతరదోషము లున్నవనుటకుఁ గవి చరిత్రకారుఁడు నుడువుకారణములు, సమర్థించిన వాదములును మిక్కిలి విషాదజనకములుగ నున్నవి. ఆంధ్రసంఘమున కవమానకరములుగ నున్నవి. సత్యబద్ధములుకాక యీవాదములు జ్ఞానపంథుఁడు వ్రాసినట్లు లేకపోవుట శోచనీయము - చూడుఁడు. "శ్రీనాథుఁడు, ఆంధ్రకవులచరిత్రము 1918"

ప్రౌఢనిర్భరవయుఁ । పరిపాకమునఁగొని
యూడితి భీమనా । యకునిమహిమ

గీ॥ ప్రియమింతకు మిగుల గైర్వాలకుండఁ
గాశికాఖండ మను మహాగ్రంథ మేనుఁ
దెనుఁగుజేసెద గరాటదేశకటక
పద్మవనహేళి శ్రీనాథభట్టసుకవి॥

కమలనాభామాత్యుని మనుమఁడయ్యు ధనసంపాదన మొనరిం పవలసివచ్చుట చింత్యము. ఆతఁడు గురువుదగ్గఱఁ బ్రాకృతము చదువుచు మహారాష్ట్రీపాకృతమునన్నను శాలివాహనసప్తశతి భాషాంతరీకరించెను. నిండుజవ్వనమున నైషధమునకు వాఖ్యవ్రాసి, శిష్యులకుఁ బాఠముచెప్పుచు నైషధము భాషాంతరీకరించెను. ఏసింగన్నమంత్రికో కృతియిచ్చెను. ధనార్జన మొనరించెను. "గమ్మాకర్మ్మకృత నైకనీవృతుఁడనై" యనుట కంటెఁ గాలములేదు. వీలులేదు. యథామూలముగనే కొన్ని చోట్ల తెనిఁగించెను. ఆ స్వల్పకాలములో నంతకంటె వివరించిన మూలముచెడును. "నైషధమ్ విద్వదౌషధ"మ్మని తెలుఁగులోమాత్ర మేలయుండఁగూడదు? కఠినపాకమైన నతనికేమి? అధికారతారతమ్యము ననుసరించి యది సంస్కృత కావ్యములవలెనే కావలసినవారే చదువుకొందురుగాక! పైఁగా మూలగ్రంథమునకున్న కీర్తి ప్రతికలలోఁగూడ నిలువ యుండవలదా? అని యతఁడు నైషధమును భాషాంతరీకరించెను.

శ్రీనాథునకుఁ బూర్వము నన్నయ గాథునాభ్యుదయము, తిక్క-నవిజయసేనము, దశకుమారచరిత్రము, కుమారసంభవము మున్నగుగ్రంథములు పరిబంధమార్గమునఁ గాన్పించుచున్నవి. ఇంక ననేక గ్రంథములుకూడ నుండియుండును. కాని యివియెట్లు వృద్ధిపొందినవో, ఇవి యెంతవఱకు శ్రీనాథునికి సాయపడినవో చర్చించుటకుఁ దగిన సాధనసామగ్రి లేదు. ఐన నట్టి చిన్నగ్రంథముల యునికికూడ శ్రీనాథునికిఁ జాల సాయపడెననియుఁ బరిబంధోత్పత్తి కవికూడ బీజములనియు మనము నమ్మవచ్చును.

ఈతనికిఁ బూర్వము చిన్నగ్రంథములు లేకపోలేదు. కాని యవి పురాణములకంటెఁ జిన్నవైనను బురాణముల సంప్రదాయము లున్నవే! దశకుమారచరిత్రమువంటి వచన కావ్యమునే కేతన భాషాంతరీకరింపఁగా పద్యకావ్యమగు నైషధ మేలకాఁగూడదు? తాను జదివి యానందించిన నైషధమునందలి యందములు తెలుఁగువారిలో శిష్టులుమాత్ర మేల చదివి యానందింపరాదు? అని శ్రీనాథుఁడు నైషధమును దెలిఁగించియుండును. ఇదిగాక శ్రీనాథుఁడు సర్వస్వతంత్రుఁడు. కేవల కల్పనాకథలు కృత్రిమరత్నము లను వాఁడుకాఁడు. పల్నాటివీరచరిత్రమువంటి దేశీయవాఙ్మయమును, చరిత్రలను, వీధినాటకములను, జనసమ్మతి నొందు కావ్యములను వ్రాయనిష్టమున్నవాఁడు. కాని స్వతంత్రించి

యట్టికావ్యములనే వ్రాయ సాహసింపలేకపోయెను. పలాశటి వీరచరిత్రము పామరులు మెచ్చినను రాజాస్థానములయం దుండు పండితులు మెచ్చరు. ధనమురాదు. పాడుకొని బిచ్చ మెత్తుకొను పిచ్చుకుంటనాం డ్రేమిధన మాతని కీయంగలరు? కావునఁ బురాణసంప్రదాయములున్న ప్రబంధములే వ్రాయ వలెను. నైషధము సంస్కృతభాషలోఁజదివించి విని రాజులు మంత్రులు మెచ్చుచుండిరి. దీనిని భాషంతరీకరించిన నాకీర్తి వచ్చునని భూతఁ డట్లొనర్చెను. పురాణయుగసమీపమున నున్న భూతఁడు కాలమహిమను, బ్రజానురక్తిని, ప్రభువుల ధనమును విడువలేకపోయెను. పురాణసంప్రదాయములేని గ్రంథములు వ్రాయ సాహసింపలేకపోయెను. ఇతఁడు స్వతం త్రకావ్యములు వ్రాయఁగల బుద్ధిసూక్ష్మత కలవాఁడయ్యు, పండితుఁడయ్యు నూతనసృష్టి నొనర్పలేకపోయెను. ప్రబంధ సృష్టికి బీజమాత్రము నాటఁగలిగెను. ప్రకృతిపతి కాకృతిపతికే వేఱువర్ణనము, పురవర్ణనము, పురమునందలి దేవతలవర్ణనము, సూర్యోదయ చంద్రోదయ వర్ణనములును గల్పించినాఁడు. ఖండములఁ బ్రబంధములోనికిఁ దానెఱుఁగ కుండ ధనాగత్యము ననుసరించి శ్రీనాథుఁడు దింపినాఁడు.

"శ్రీనాథుఁడు శ్రవ్యకావ్యమగు నైషధమునే భాషాం తరీకరించినప్పుడు దృశ్యకావ్యమగు శాకుంతలమేల భాషాంత రీకరింపఁగూడదు! మంచన్న విద్ధసాలభంజికానాటకమును

బ్రబంధ మొనర్పలేదా? భారతాంతర్గతమగు నలునికథ శృంగార నైషధముకాఁగా, భారతమునం దేయున్న శకుంతల కథ "శృంగారశాకుంతల" మేలకాఁగూడదు?" అని పిల్లల మట్టి పినవీరన్న శాకుంతల నాటకమునకు మిశ్రమ మొనర్చి "శృంగారశాకుంతలము"ను వ్రాసెను.

సీ॥ గీ॥ భారతప్రోక్తకథ మూలకారణముగఁ
గాళిదాసుని నాటక క్రమముకొంత
తావకోక్తికి నభినవశ్రీవహింపఁ
గూర్మిఁ గృతిచేయు నాకు శాకుంతలంబు ॥*

పినవీరన్న శ్రీనాథునివలెఁ గేవల నైషధభాషాంతరము వలె-శాకుంతలము నొనర్పవీలులేదు. హర్షనైషధము శ్రవ్య ప్రబంధము. శాకుంతలము దృశ్యకావ్యము. కావున, గొంత భారతకథ, కొంత నాటకపుఁకి, కొంత సొంతకవిత్వము, కలిపి మిశ్రప్రబంధ మొనర్చెను. నాటక కథయే ప్రధానముగ భాషాంతరీకరించెను. శ్రీనాథునికంటె, మూలమునుండి యెక్కువ భిన్నముగ పినవీరన్న వ్రాసెను. కేవల భాషాంత రీకరణము కాదు. శ్రీహర్ష కాళిదాసులచే నివికూడఁ జక్కని వ్యాప్తిలోనికివచ్చి కర్తలకుఁ గీర్తినిచ్చినవి. మన వాఙ్మయ మునకుఁ బోషకములైనవి. మూలమునుండి వేఱుపడి స్వతం

---

* పిల్లలమఱ్ఱి పిన్నవీరన్న శృంగారశాకుంతల కృత్యాది చూడుఁడు.

త్రముగ భాషాంతరీకరించుట నన్నయనాఁటినుండి యున్నది. కాని పినవీరన్న కాలమునాఁటికి సగముకంటె నధికముగ స్వతంత్రముగ వ్రాయుట కలిగినది. పురాణములు ఖండ ములై, కావ్యములై, నాటకములుకూడ భాషాంతరమొంది ప్రబంధములగుచుండెను. నాటకము లాడు పద్ధతి యీ ప్రబం ధకరణమునుబట్టిచూడ నంతగా వాడుకలో లేదనికాని, మన వారు నాటకములఁ బఠించిరేకాని ప్రదర్శింపలేదనికాని, యప్పటికిఁ ప్రబంధమునం దభినివేశ మధికముగనున్నదని కాని చెప్ప వీలగుచున్నది. ఇది విచారణయోగ్యము.

ఈకాలమునందే నంది మల్లయ్య, ఘంట సింగయ్యలు కృష్ణమిశ్రకృతప్రబోధచంద్రోదయనాటకమును, వరాహ పురాణమును దెలిఁగించిరి. వరాహపురాణమువలన నింకను బురాణప్రీతియుండి వెనుకటిదినములు జ్ఞప్తికివచ్చుచున్నవి. ప్రబోధచంద్రోదయముచే వారి కించుకపూర్వుఁడో సమ కాలికుఁడో యగు పినవీరన్న నాటకభాషాంతరీకరణపుఁ బలు కుబడి కలిగినట్లు కనఁబడుచున్నది. వీరు వరాహపురాణము నంతయు భాషాంతరీకరింపలేదు. ప్రబోధచంద్రోదయమును మూలముకంటెఁ గొన్నిచోట్ల వృద్ధిచేసిరి. కొన్నిచోట్ల సంగ్రహపఱచిరి. నాటకములనుగూడ వీరిట్లు ప్రబంధము లొనర్చుటఁజూడ యీ కాలమునం దాంధ్రమున సంస్కృత మునందుఁబోలె నాటకప్రదర్శనములు లేవాయని సందేహ మొదవించుచున్నది.

ఇట్లే యీ కాలమునందలి మూబగుంట నారాయణకవి పంచతంత్రమును జంపుమార్గమున భాషాంతరీకరించెను. పంచతంత్రము కన్నడులకంటె మన మాలస్యముగ భాషాంతరీకరించుకొంటిమి. లేదాయింతకుఁబూర్వమింకొకటియుండెనా!

నాచనసోముని యుత్తరహరివంశము, మడికి సింగన్న జ్ఞాననాశిష్టము, జక్కయ విక్రమార్కచరిత్రము, అనంతామాత్యుని భోజరాజీయము, వినుకొండ వల్లభరాయని క్రీడాభిరామము, గౌరనమంత్రి హరిశ్చంద్రోపాఖ్యానము, దగ్గుపల్లి దుగ్గన్న నాసికేతూపాఖ్యానము, భైరవకవి శ్రీరంగమాహాత్మ్యము, కేతనమంత్రి కాదంబరి మొదలగు గ్రంథములు సంస్కృతకావ్యభాషాంతరములై, పురాణసంప్రదాయములఁ గొంచెకొంచెము వదల్చుకొనుచు, ప్రబంధనిర్మాణమునకుఁ బోషకములై విరాజిల్లినవి. ఇందలి ప్రతిగ్రంథమును స్వల్పముగఁ బ్రబంధనిర్మాణమునకుఁ గారణమైనది దీనిచేయనగును.

ఈ విధముగ శ్రీనాథుఁడు మొదలు సంస్కృతము నందలి మనోహరములు నుపయోగకరములు నగు కావ్యప్రబంధములు తెలుఁగులోనికిఁ జండ్రపాటుగా మార్చి పురాణప్రబంధములకు నడుమ గొలుసులలోని కొక్కెములవలె నుపకరించినవి. మన కవులు ప్రతివిషయమును ప్రబంధ

BIRLA MEMORIAL
V.R.N.A.
D.P.R.I.
Acc. No.

రూపముగనే వ్రాయుట కిష్టపడిరి. సంస్కృతమునందలి నాటకములు పరిబంధమార్గమున నుడివిరి. నిఘంటువులు వైద్యగ్రంథములు నట్లేనుడివిరి.

ఒక్కటి చూడుఁడు. మనము చూచుచుండఁగా నాంగ్లేయవాఙ్మయము నందలి భావగీతములవంటివి మనభాషలోని కెట్లు వచ్చినది పరీక్షింపుఁడు. మొదట టెన్నీసన్, వర్డ్సువర్త్, షెల్లీ, కీట్సు వంటి కవుల చిన్నగీతములు పాఠశాలలో విద్యార్థులుగా నుండి చదివితిమి. అవి టీకలసహాత ముగఁ జదివి భావముల గ్రహించి యానందించితిమి. ఇట్టివి తెలుఁగునలేవే యని భ్రాంతిపడి విచారించితిమి. ఉన్న నెంత బాగుగ నుండెడిదని నిట్టూర్పు విడిచితిమి. ఆమోఘముగు లాంగ్లేయము రానివారికిఁ జూపించుటకుఁ జదివి యర్థముచెప్పితిమి. యథామూలముగ భాషాంతరీకరించితిమి. కొన్నిఁటి ననుసరించి మనదేశస్థితుల కనువగునట్లు చేసికొంటిమి. ఇప్పు డట్టి స్వతంత్రగీతముల మనయువకులు గీతమాలికలుగా ద్విపద మాలికలుగా వ్రాసి మనల నానందపెట్టుచున్నాను. మన పూర్వులు శతకములు, కీర్తనలు మొదలగు భావగీతములు (Lyrics) వ్రాసియే యున్నారు. కాని వానియందలి రసమును మనపండితులంతఁగా గ్రహించినట్లు కనఁబడదు. ఆంగ్లేయుల చిన్నగీతము లన్నియు మనకీర్తనలవలెఁ బాడఁదగినవే కాని పద్యములవలెఁ జదువఁదగినవి కావు. అనఁగా వారి భావగీతములు మనకీర్తనలవంటి పాటలే కాని పద్యములుకావు.

ఇట్లే మనకుఁ దెలియకుండ నాంగ్లేయనాఙ్మయసంప
ర్కము మనకుఁ గలుగుచున్నట్లే, సంస్కృతవాఙ్మయము
నందలి కావ్యజాల మనుసరణులలోనికి దిగినది. మనపూర్వ
లును దాము చదివి గ్రహించి యానందించిన పురాణముల
రాజులకు సంస్కృతముననే వినిపించి యర్థము చెప్పిరి. ఇదియే
పురాణపఠనమైనది. రాజాజ్ఞచేఁ దెలుఁగున రచియించిరి.
పురాణములు వ్రాయ నోపికలేనివారు, పురాణముల కంటె
సంస్కృతకావ్యనాటకములు మనోహరము లనుకొనిన వారు
సంస్కృత మభ్యసించు నప్పుడు నాని మెఱుఁగు లాంధ్రు
లకుఁ జూపుటకు చదివినవానిని భాషాంతర మొనర్చిరి. ఇది
రెండవదశ యని చెప్పవచ్చును.

మూడవదశలోఁ బ్రబంధ మొట్లుద్భవించి పూజలొం
దినదో కనుగొందము. "నాటకమునకుఁ బ్రసిద్ధకథ మూలమై
యుండవలెను. ఇట్లే శ్రవ్యప్రబంధమునకును గదా! భారత
మునం దంగుళీయప్రశంస లేని చిన్నశకుంతలకథను మూలా
ధారముగాఁ జేసికొని, కాళిదాసు పద్మపురాణాంతర్గత కథను
జ్ఞేయాభిజ్ఞానశాకుంతలమును రచియించెను. దానినే పిల్లల
మట్టి పినవీరన్న శృంగారశాకుంతల మని ప్రబంధమొనర్చి
యానంద మొనఁగూర్చెను. కేవలకల్పనాకథలు వలదు!
పురాణాంతర్గతమగు కథను మనమే కాళిదాసువలె నేల యభి
వృద్ధిచేసి వ్రాయఁగూడదు? కాళిదాసు వృద్ధిచేసినదానినే

మన మేల భాషాంతరీకరింపవలెను? అట్లు వృద్ధిచేసిన నాటక ములు సంస్కృతమున మాత్ర మెన్నిమనోహరమైన వున్నవి? పరిబోధచంద్రోదయాదు లీవఱకే భాషాంతకీకరించిరి. ఇతి హాసాంతర్గతకథను దెనుఁగువారే వృద్ధిచేసి యుత్పాద్యకావ్య ములవలె ప్రాసినఁగాని వాఙ్మయాభివృద్ధిలేదు.'' అని కవు లును బండితులును జర్చించుకొనసాగిరి. కృష్ణదేవరాయని సమ్ముఖమున నిట్టిచర్చ లెన్నియో జరిగియుండిన నుండవ చ్చును. ''అవునట్లు చేయనేవచ్చును. బ్రహ్మవిద్యయా యేమి? మనముమాత్రిము బుద్ధిశాలురము కామా?'' అని పెద్దన యనుకొనెను. ఆయన చేసిన బ్రహ్మాండమైన కార్యమును లేదు. మార్కండేయపురాణాంతర్గత మైనకథను మూలముగాఁ దీసికొనెను. కథ పెంచెను. ఎట్లు! శ్రీనాథుని సీసపద్యముల పోకడలు – పినవీరన్న వేఁటవర్ణన లందలి వివరములు – నున్నవి యున్నట్లే లాక్షణికుల యభిమతానుసార మాయా సందర్భములఁ జేర్చెను. తనయాలోచనములకు, భావములకు, నివర్ణనలు కలిపి నప్పుడు వృద్ధియైనకథకే ''మనుచరిత్ర'' మని పేరుపెట్టెను. కాని ప్రథమప్రయత్న మగుటచే వైవి క్యత లేకపోయినది. పరిబంధమునకుఁ బట్టని పెద్దకథను దీసి కొనెను. తిననూతనప్రయత్నమునకు భంగము కలుగు నని పెద్దన భయపడి కథావస్తువు నెక్కువగాఁ దీసికొనెను. వేఱు వేఱు కథలఁగూర్చిన కావ్యములజంటయైనది కాని మనుచరిత్ర మేకపరిబంధము కాలేకపోయినది. ఐన నీపెద్దన్నమహాకార్యో



శ్రీకృష్ణదేవరాయలు

305 B

త్సాహసమయమున నాంధ్రు లీలోపమును గనుపెట్టలేదు. అందఱు నాహాహా యనిరి. ఆంధ్రకవితాలత మొగ్గ దొడిగి వికసించిన పిమ్మట వచ్చు సునాసనలకే యాంధ్రులు మురిసి పోయిరి. "ఆంధ్రకవితాహితామహా! అల్లసాని పెద్దనార్యా!" యని పిలిచినపేరు సార్థకమైన దనుకొనిరి. ఆంధ్రకవిత నందలములకెక్కించిరి. అందెల దొడగిరి. గండపెండేరములఁ గానుకలు వెట్టిరి. ఏనుఁగుల నెక్కించిరి. కథ యెచ్చటిదైన నేమి? కల్పనము ప్రేతదైననేమి? స్వభావసిద్ధముగ రెండు పాత్రల సృష్టించి – కాదు – సృష్టినొందినవారినే చైతన్య యుక్తులుగ నొనరించి – మనయెదుటఁ బెట్టి – తన చిత్ర కళానైపుణ్యముచే మనల నానందపెట్టు పెద్దన యేల వందనీయుఁడు కాఁడు? ప్రవరాఖ్యవరూధినీ సంభాషణము నందలి యుక్తి ప్రియుక్తులు, చేష్టలు, నాటకకళ, సంభాషణసమీచీనత మఱి యింతవఱ కేప్రబంధకర్త తేఁగలిగెను?

ఇది ముక్కుతిమ్మన్న నిదానించి చూచెను. "మగవానికి మొక్కులిడిన యాఁడుది వరూధినివంటి వేశ్యయైన నుండుట దుష్కరము. నేను ప్రతిదినము ప్రతి గృహస్థుఁడును బ్రకృతిలో వనితకు మ్రొక్కులిడుభావమును సూచించెదఁ గాక" యని ముక్కుతిమ్మనార్యుఁడు పారిజాతాపహరణమును రచియించెను. ఇది వ్రాయుటకుఁ గారణము రాజునకు భార్యపైఁ గలిగిన కోపమే కావచ్చును. దానితో మన

కిచ్చటఁ బ్రసక్తి లేదు. కాని యది చదివిననారు "ముక్కు-తిమ్మనార్యు ముద్దుపలుకు" లని శ్లాఘించినారు. కృష్ణదేవ రాయఁడే దానియందలి సత్యము నంగీకరింపవలసినవాఁడయ్యెను. స్వభావోక్తియం దతిప్రీతిగల కృష్ణరాయఁ డదిచూచి యానందింపకున్నఁ దిమ్మన కగ్రహారము లేలయిచ్చెను?

ఈ కావ్యయుగమునకుఁ బోషకముగ మాదయ్యగారి మల్లన్న రాజశేఖరచరిత్ర మనుశైవగ్రంథమును వ్రాసెను. పెద్దన్న దానికి విరుగుడుగ హరికథాసార మనువైష్ణవగ్రంథమును వ్రాసెను. ధూర్జటి శివభక్తుఁడు కావునఁ గాళహస్తీమాహాత్మ్యమును వ్రాసెను. తెనాలిరామకృష్ణుఁడు పాండురంగమాహాత్మ్య మను వైష్ణవగ్రంథమును వ్రాసెను. ఒక్కసారి ఘుమ్మన నాంధ్రకవితాలత ఘుప్పించినది – పరిమళించినది. కాని శివ కేశవభేద మున్నట్లు కనఁబడుచున్నది.

పాల్కురికి సోమనాథుని వీరశైవగ్రంథములును, శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యము, కాశీఖండము, భీమఖండము మున్నగునవి శైవగ్రంథము లున్నవి. ఇట్లే కొన్ని వైష్ణవగ్రంథములు నాకాలమున బయలుదేరి 12, 13, 14-వశతాబ్దములలో శివకేశవభేదములు వృద్ధియైనట్లు మన మనుమానింప వీలుకలుగుచున్నది. దగ్గుపల్లి దుగ్గన్న శివకాంచీమాహాత్మ్యమునకు, ఆంధ్రకవి రామయ్య విష్ణుకాంచీమాహాత్మ్య

మును, శ్రీనాథుని శివరాత్రిమాహాత్మ్యమునకు, ప్రౌఢకవి మల్లన ఏకాదాశీమాహాత్మ్యమును, రామానుజవిన్నపములకు భవానీ శంకరవిన్నపములును, బసవపురాణమునకు విష్ణుపురాణమును, శ్రీరంగమాహాత్మ్యమునకు శ్రీశైలమాహాత్మ్యమును ప్రతిపక్షముగఁ గన్పట్టుచున్నవి. కాని భైరవుని వైష్ణవగ్రంథములు, పోతన్న భాగవతము, తిక్కన్న, నాచన సోమన్న, దూబగుంట నారాయణ, బైచరాజు వేంకటకవుల హరిహరభక్తియు శివకేశవభేద ముండరాదను సమభావములు వెల్లడించుచున్నవి. నాచనసోమన్న "పరినాదాస్వద వాదమోద మదిరాపానంబుచే మత్తులై హరిమేలంచు హరుండు మేలనుచు నేలావాదముల్" అని గర్హించియున్నాడు. ఇది యాశతాబ్దముల యందలి మతకక్షలు తత్సామరస్యప్రయత్నములను వెల్లడించుచున్నది. ప్రబంధయుగపోషకుఁడని చెప్పఁదగిన పెద్దన మాండలికప్రభుఁడు. ఈతఁడు లక్ష్మీసరస్వతుల సమముగ నేలెను. ఈతని యేలికయగు శ్రీకృష్ణదేవరాయలు కవిచక్రవర్తి. వైష్ణవుఁడగు కవిచక్రవర్తి యాముక్తమాల్యదను రచియించి తన భాషావైదగ్ధ్యమును, వాఙ్మయప్రీతినిఁ జాటియున్నాఁడు. ఇతఁడు కవితాశక్తి యందుఁ బెద్దనాదులకు మిన్నయనుట కితని స్వభావోక్తులు మనుష్యజీవితపరిశీలనమును సాక్ష్యమిచ్చుచున్నవి. తా నంతఃపురముల నుండువాఁడయ్యు బీదబాపలయింటిలో వానకాలమునఁ బుల్లలులేక కొబ్బరిడొక్కలఁ దవులించి తన కన్నులు

పోవునట్లు, భార్యకన్నొబగసారకుండ గృహాయజమాని పొర్లియ్య నూడుటలు, రెడ్లు మేఁ కెఱువుకుంపట్లు పెట్టుకొని యత్యుష్ణతచేఁ జలిఁ బాపుకొనుటలు, మంచముకోళ్ళకుఁ గట్టినదూడలు రెడ్లకాళ్ళ నాకుటలు, జడివానలు, ఉద్యాన వనసీమలలో నడచు దివిడాంగనలతీరులు, గొడ్లు జీకొట్టు స్రూలమాలికలు, పేపపుటికలు, నూతులలోఁ జేఁపలఁ బట్టు లకుముకిపిట్టలు, వీనినన్నిఁటినిఁ జూచినట్లు, చదువరు లిప్ప టికిఁ జూడఁగల్గినట్లు చిత్రించి కవిచక్రవర్తి యయ్యెను. ఈతని వ్రాతలఁ గొన్ని భాగములు నారికేళ పాకమున నుండును.

అల్లసాని పెద్దనార్యునికి మనుచరిత్రమువలన వచ్చిన గౌరవ మపరిమితమానమైనది. ఇది రామరాజభూషణుఁడు కనుగొనినాఁడు. విమర్శించినాఁడు. తన గురువగు పెద్దన్న గారు పరిబంధమునం దుండవలసిన కథకంటె నధికముగఁ గథనుజేర్చినాఁ డని కొంద అనుకొనుమాటలు వినినాఁడు. లోపము కనుపెట్టినాఁడు. దీనికంటె మనోహరముగఁ దానొక ప్రబంధమును వ్రాయవలయునని తలంచినాఁడు. తానుకూడ నితిహాసరాజమగు భారతకథ నేరికొనినాఁడు. తాను విద్యా ర్థిగానుండి చదివిన కుమారసంభవము, శాకుంతలము, నైష ధముల యందలినిగ్గుల నేర్చి తీసికొనినాఁడు. మూఁట కట్టి నాఁడు. ఇతఁడు సంగీతసాహిత్యములయం దసాధారణశక్తి గలనాఁడు. ఘటికాశతగ్రంథకర్తయని బిరుదము నొందిన

వాఁడు. పెద్దన్నగారికంటె నధిక సౌందర్యమును జూపవలె నని కష్టపడి ప్రాసినదే ప్రాసి, నూతనరూపమునఁ జెప్పినదే చెప్పి శ్లేషాలంకార భూయిష్టముగఁ ప్రబంధ మొనర్చినాఁడు. కవిత్వముతో గానమును గలిపి వసుచరిత్ర మను మనోహర మగు వీణియను సృష్టించినాఁడు. ఆ వీణకు బంగారుతీఁగెలు సింహపు మొగము – నున్నని కడుపు – దంతపు మెట్లు, మొలి చినట్లు సృష్టించినాఁడు. ఎక్కడ మంచివస్తువున్నను దెచ్చి తనవీణ కలంకరించినాఁడు. వీణ చూచుటకు మనోహరమై నదే యైనది. వీణియ దానియంతట నదియేపాడును. పద్య మారంభించినఁ జాలును. ఎట్లు విరచిన నట్లే విరుగును. కాని యేతీఁగెధ్వని యాతీఁగెదే యైపోయినది. ఏ పద్యమ్రోవ యా పద్యముదే యైపోయినది. ఉక్కుతీఁగెలతోఁ జేసిన పెద్దన ప్రబంధమువలె వసుచరిత్రము సమాన సంగీతధ్వని నీయలేకపోయినది. పెద్దన్న వీణవలె శ్రుతిగీతములు మేళ వింప లేకపోయినాఁడు. అన్నియు బంగారుతీఁగలైపోయినవి. అంతయు మాధుర్యమే యైపోయినది. అన్నియు మంచిపద్య ములే యైపోయినని. పెద్దన్నకథ యెక్కువ ప్రాసెనని యాతఁ డొక్కడకక్కడే కథ తగ్గించియైచెను. తానుఁజదివిన కుమారసంభవము, శాకుంతలము, నైషధము, మున్నగు గ్రంథములనుండి, మనోహరశ్లోకము లేర్చికూర్చినదే చూచు కొనినాఁడుకాని కావ్యాగత్యము గమనింపలేదు.* మనుచరి

---

* పుట 21, 22 చూడుము. శ్రీ వఝుల చినసీతారామస్వామిశాస్త్రుల వారి వసుచరిత్ర విమర్శనమును జూడుఁడు. (వావిళ్ళ 1915)

త్రము ననుసరించినాఁడు. ఎచ్చటెచ్చట నేయేమెఱుఁగు లున్నలో యవి యన్నియు నలంకరించినాఁడు. ఒక్కసరిగా ధనవంతుని భార్యయైన బీదబాలికవలె నొడలంతయు నలం కారములే. సహజసౌందర్యము లేదు. పుట్టక పుట్టక పుట్టిన మహారాజపుత్రునికి లోపలికిఁదిండి, పైకినగలు, ఆరోగ్యము సున్న. ఏపద్యమున కాపద్య మానందదాయకమే. కాని స్వారూపైక్యత లేదు. కథ మిక్కిలి పలుచనైపోయినది. ఒక్కవర్ణన మారంభించెనా యిఁకఁగథ గంగలోఁ గలిసిపో వును. అయిన నీయద్భుత గానకళాసర్వస్వమున కాంధ్రులో కము భక్తులైపోయినాను. "శివుఁడు నృత్యముచేయుచుండ భూతప్రేతములవలె" నెల్లరు నాట్యమాడ నారంభించినారు. తనువాత కవులకు వసుచరిత్ర మాదర్శమైపోయినది. అబ్ధి ములోనికిఁగూడ వెళ్ళినది.

వసుచరిత్రమునందలి పద్యము లన్నియు రత్నములే. కాని పెద్దన్న మనుచరిత్రము రత్నహారమువంటిది. రామ రాజభూషణుని రత్నములంతకంటె విలువలో నత్యధికమైన వగును. పనితన మున్న వగును. ప్రకాశమానమైన నగును. కాని యారత్నములను రామరాజభూషణుఁ డొకగుడ్డను మూఁటగట్టి తెలుఁగుసరస్వతికిఁ గట్టియైన ధన్యుఁడు కాలేక పోయెను. ఆతఁ డారత్నముల నామెమూర్తిపై దిమ్మరిం చెను. పెద్దన యొక సన్ననిదారమునఁ దనరత్నముల హార

ముగాఁ గుర్చి రెండుమూఁడు పేటలుగాఁ గుర్చి వెలలోఁ దక్కువయైన నైనను సరస్వతి కంఠసీమ నలంకరించి ధన్యుఁ డైనాఁడు. ఇదియే వీరిరువురకునుగల భేదము.[1]

పెద్దన్న మనుమరాలిభర్తయని వాడుకయున్న పింగళి సూరన్న యీ కాలమునందే గరుడపురాణమును దెలిఁగిం చెను. ఇంకను బురాణప్రీతి చూపట్టుచున్నది. ఈగ్రంథ మింతవఱకు దొరకలేదు. గిరిజాకళ్యాణమును రచియించెనని ఒక్కొకగ్రంథములు నుడువుచున్నవి. ఈతనిగ్రంథము లిప్పుడు మూఁడు కనఁబడుచున్నవి. (1) రాఘవపాండవీయము (2) కళాపూర్ణోదయము (3) పరిభావతీప్రద్యుమ్నము. ఈమూఁ డును గ్రొత్తమాదిరి ప్రబంధములే. ఈ ప్రబంధత్రయమునను సూరనార్యుని ధీశక్తిని వేనోళ్ళఁ జాటుచున్నవి. ఈతఁడే ప్రబంధయుగమునందలి సార్వభౌముఁ డని యుద్ఘాటించు చున్నవి. వసుచరిత్రమున కీస్థానమిచ్చుటకు వీలు కనఁబడదు.[2]

---

1. ఈవిషయమై వివరములు తెలియఁగోరువారు మనుచరిత్ర విమర్శనములు చదువుఁడు. శ్రీ కాశీభొట్ల బ్రహ్మయ్యపంతులుగారును, వెన్నేటి రామచంద్రరావుగారును వ్రాసియున్నారు.

2. గ్రీకుల వాఙ్మయమునందు 'సిసిరో' యనుకవికాలమున వాడు కలోనికి వచ్చిన 'ఆసియానీజము' అను శైలినిగురించి యేమివ్రాసిరో చూడుఁడు.

"Its main feature was display, sometimes in the direction of bombastic inflation, sometimes

* "కవితయసంగ నెవ్వనికి గాదిలిపట్టియొ యేనిపోషణం
బ్రివిమల రూపసంపదలు భాసిలఁగల్గెనో మేన నామెకుఁ
సువచనగుంభనల్ నడలసొంపులు భావరసప్రవృత్తి లే
నివలనఁగలిగె వానిని గణించెద పింగళి సూరనార్యునిఁ"

రాఘవపాండవీయము చమత్కారప్రధానగ్రంథము. ఇందు భారతరామాయణ కథలు రెండు నొక్కసారి వర్ణించెను. ఒక పద్యమే యర్థద్వ్యయసంఘటిత మైయుండును. ఒకసారి భారత కథయు నింకొకసారి రామాయణకథయు నొకగ్రంథము

---

in that of brilliant antitheses and conecits. In sharp contrast with the best classical work in any form of art, the whole was less thought of than the parts; and any kind of tinsel ornament was used without taste or self-restraint" 43 p. Roman Literature.

" The reign of Nero (54-68 A. D) is the most flourishing period of what is called the spanish school. This is marked by much brilliancy, but by overstrained and often contorted emphasis. Rhetoric, both in prose and verse, assumes undue prominence" p. 10 Roman Literature.

* త. సూర్యనారాయణరావు.

నుండియే సాధింపవచ్చును. అది సంస్కృత రాఘవపాండ వీయసాయము నందకుండఁ గేవలము తెలుఁగుశబ్దముల విరుపు తోనే రెండర్థములగును. ఇది మిక్కిలి చమత్కారమైనపని. దీనివలన సూరన్న పాండితియే తెలియుచున్నదికాని కవితా శక్తి తెలియదు. పండితు లాహాహా యనిరి. దీనిని విన్న రామరాజభూషణుఁ డూరకుండలేదు.* కొంతవఱకు సమాన కథాప్రణాళికగల రామభారతకథలు జోడించుటలోఁ బ్రజ్ఞ యేమున్నదని రామరాజభూషణుఁడు నలహరిశ్చంద్ర కథల జోడించినాఁడు. ఇందొక యర్థము నలచరిత్రము రెండవ యర్థము హరిశ్చంద్రచరిత్రము వచ్చును. ఒక్క-పద్యము నందే శుభప్రదమైన రాజచిహ్నముల వర్ణనము రెండవ యర్థమున భయంకరమైన శ్మశానవర్ణనమును ఘటితమయిన ట్లొనర్చును. కాని కేవలము పద్యమంతయు శబ్దములు విరిచి ప్రతిశబ్దమునకు వేఱర్థము సాధింపవలసియుండును. అందువలన నిది చేఁతకస్తూరివలెఁ బరిమళమునుమాత్ర మిచ్చి రామరాజ భూషణుని యసాధారణశక్తిని జూపును. ఈ రకము గ్రంథ ములు మూడర్థములు గలవి యాదవరాఘవపాండవీయము, నాలుగర్థములు కల నలయాదవరాఘవపాండవీయము మున్న గునవి పిమ్మటఁ గొందఱు రచియించి కవితాసతికి వికార రూప మొదవించిరి. ఒక్క తరములో నాంధ్రిప్రబంధము పుట్టి రెండవతరములో వెట్టితలలు వేసి గిడసబారినది.

---

* త్రిలింగపత్రిక చూడుఁడు.

పింగళి సూరన్న రెండవగ్రంథ మత్యద్భుతమైన కథా కల్పనము కలది. ఇది కళాపూర్ణోదయము. ఇందలి కథా చమత్కార మత్యద్భుతమైనది. ఇందు సూరన్న విశాలభావ నాశక్తి విదితమగును. ఈకథ స్వకపోలకల్పితము. వేశ్య నాయిక. ఈతని మూడవగ్రంథము ప్రభావతీప్రద్యుమ్నము. ఇది బహుశః సూరన్న కడపటిగ్రంథము. ఇది తన తండ్రి యగు నమరనమంత్రికిఁ గృతియిచ్చెను. సూరన్న తండ్రి రాజులకు వేదాంతగురువు. మహాదాత. ఆతఁడు కృష్ణరాయ లచే విడుమూనూరగ్రహారముగాఁ బడసెను. ప్రభావతీప్రద్యు మ్నకథ హరివంశములోనిది. అది సూరన్న మిగుల నేర్పుతో సులభశైలిని పౌఢముగ రచియించెను. ఇందలి నాటక కళయు, కవితాశక్తియు, స్వభావోక్తులు నీతని నొక గొప్ప కవిగాఁ బరిగణింపఁ జేయుచున్నవి. కవికుండవలసిన శబ్ద జ్ఞానము, భావనాపటిమ, రసప్రకటనము నీతని మూఁడు గ్రంథములయందును వరుసగా ద్యోతకమగుచున్నవి. సూరన్న యింపులనింపు రచనాసౌకుమార్యమునందును, సత్కవితా కళయందును తిక్కనతో సమానుఁడనుట సాహసము కానేరదు.

ఈ కాలమున బయలుదేరిన తాళ్ళపాక చిన్నన్న యష్టమహిషీకళ్యాణము, సంకుసాల నృసింహకవి కవికర్ణ రసాయనము, మాదయ్యగారి మల్లన రాజశేఖరచరిత్రమును ప్రశంసార్హములైనవి. మాడయ మైరావణచరిత్రము,

నాదింట్ల గోపన్న కృష్ణార్జునసంవాద మను ద్విపదకావ్యము, శంకరకవి హరిశ్చంద్రోపాఖ్యానము, సారంగు తమ్మయ్య నైజయంతీవిలాసము, కంసాలి రుద్రయ్య నిరంకుశోపాఖ్యానము, తెనాలి అన్నయ్య సుదక్షిణాపరిణయము, కట్టా వరద రాజు శ్రీరంగమాహాత్మ్యమును బేరొక్కనఁదగినవి. కృష్ణరాయనికిఁ బిమ్మట దోనేరు కోనేరుకవి భాలభాగవతమును, కుమారధూర్జటి కృష్ణరాయవిజయము, అందుగుల వెంకయ్య రామరాజీయమును, మల్లారెడ్డి షట్చక్రవర్తి చరిత్రము, శివధర్మోత్తరము మున్నగు గ్రంథము లనేకములు చరిత్రకు, వాఙ్మయమునకుఁ బోషకములై గౌరవస్థానము నాక్రమించుచున్నవి.

పిడుపర్తి బసవన్న, సోమన్న మున్నగు శైవకవులు కొంద ఱీకాలమునఁనే బసవపురాణము, ప్రభులింగలీలను దెలుఁగులోఁ జంపువులుగా రచియించిరి. ఇవి మఱలఁ గొందఱు పర్వభువులు శైవమతప్రియులు బయలుదేరుటచేఁ బునరుద్ధారణ మొందినట్లు తలంపవలసియున్నది. మట్ల అనంతభూపాలుఁడు, మల్లారెడ్డి, దామెర వేంకటపతి మొదలగు ప్రభుపరంపరలోనినా రీకాలమునఁ గొన్ని గ్రంథముల రచియించి వారికిఁగల భాషాభిమానమును వెల్లడించియున్నారు.

ఇదిగాక యీ పరిబంధయుగములోఁ జేర్పవలసిన ప్రతిపద్యచమత్కారముగల విజయవిలాస మొక్కటి కాన్పిం

చుచున్నది. ఇది వ్రాసిన యతఁడు చేమకూరి వేంకటకవి. తంజావూరు రాజుల యాశ్రితుఁడు. ఈతఁడే సారంగధర చరిత్రముకూడ వ్రాసియుండెను. సుభద్రాపరిణయాది కథలుగల విజయుని (అర్జునుని) భూప్రదక్షిణవృత్తాంతముగల కావ్యము కావున విజయవిలాస మైనది. ఇందలి పద్యములు వసుచరిత్ర పద్యములవలె మనోహరములుగనుంట దీనికిఁ బిల్లవసుచరిత్రమను నామముకలదు. ఇటీవల మఱికొందఱు కవులు పిల్లవసుచరిత్ర లనిపించుకొనవలెనని వ్రాసిరి. కూచి మంచి తిమ్మకవి గ్రంథములతోఁ దెలుఁగు ప్రబంధమున కవ సానదశ ప్రాప్తించిన దనవచ్చును. పూర్వ మెవ్వరో ప్రసిద్ధ కవులు వ్రాసిన పద్యములనే - శబ్దములనే - యనుకరించుచు నేనుఁగు లక్ష్మణకవి మొదలైనవా రాధుని కాంధ్రకవ్ర్ణ యమును బోషింపఁ బ్రయత్నించిరి. కాని గ్రంథము లభికి ముగ వ్రాసిరి. ఈ కాలమునందలి ప్రబంధములలో స్త్రీవర్ణ నాదులు మిక్కుటము. అప్పకవి మొదలగు లాక్షణికులు వ్రాసిన యష్టాదశవర్ణన లుంటయే ప్రబంధమగుటకు వీలై నది. సత్కవిత్వము పూర్వ ప్రబంధములయందువలెఁ గొంత యైనలేక యీ 17, 18 వ శతాబ్దములయందలి ప్రబంధము నీరసించినది. శేషము వేంకటపతి తారాశశాంకవిజయము, చెదలునాడ మల్లయకవి విప్రనారాయణచరిత్రము మొదలగు మధురశైలిగల ప్రబంధములు కొంత గుణముకలవి లేకపో లేదు. కాని యవి శృంగారవర్ణనలతో నిండి కొందఱు నవ

నాగరికుల కనిష్టజనకములుగ నున్నవి. ముద్దుపళని రాధికా స్వాంతనము, కృష్ణస్వామి బిళ్హణీయమును సుకుమారశైలి మార్దవరచనముకల పీమాదిరి ప్రబంధములలో శృంగారవర్ణనల కగ్రతాంబూలము నందినవి. మొత్తమ్మీఁదఁ దెలుఁగులోనీవఱకు ప్రబంధరూపమననే వాఙ్మయముండి తెలుఁగు కవిత్వ ప్రత్యేక సుగుణములఁ జాటఁగల్గిన ధన్యయుగ మిది. కడపటిభాగమున నుపజ్ఞశూన్యులగు పండితులే కవులగుటచే నా స్థితికిఁ బ్రమాదము కలిగినది.

ప్రబంధ వర్ణనములు.

మనప్రబంధములలో గృత్యాదివర్ణనలలోఁ గొందఱు కవులని ప్రభువులని, మంత్రులని వర్ణించుచు వచ్చియున్నాను. 18, 19 వ శతాబ్దములయందలి గ్రంథజాలములో మన పూర్వుల ప్రభుత్వము చెడి యూంగ్లేయ ప్రభుత్వమునకు లోఁబడిన పిమ్మట వర్ణించిన కూచిమంచి తిమ్మకవి దొరవారి విభుత్వముతోఁ బూర్వమంత్రిత్వ ప్రభుత్వములు బోలుచున్నవి సరికాదు. అప్పటివర్ణనలు మూఁడువంతులఁ యదార్థములు. ఇటీవల గతానుగతికముగ కృత్యాదిని సన్నుతి కాఱణమేం ద్రుని సభలో మంత్రి, పురోహిత, సేనానాయక, డాఁబారికుల వర్ణించెను గావునఁ బ్రతికృతిపతిసభయు నట్లే యున్నట్లు వర్ణించుటయు, తిక్కనసోమయాజి వంశవర్ణనలఁ జూచి దశకు

LIBRARY MEMORIAL D.P.R. NAGAR Acc. No.

మూర చరిత్రానుసారము మంత్రుల వర్ణించుటయుఁ గొన్ని యిటీవల ప్రబంధములలో జరిగినట్లు తోఁచినను, ఆంగ్లేయ రాజ్యమునకును, అంతకంటె నధికముగ మహామ్మదీయరాజ్య మునకును, భూరాజ్యము మనప్రభువులు, మంత్రులు నత్యధిక తేజశ్శాలురుగా, దేశపరిపాలకులుగా, విలాసపట్టణవాసు లుగా, సమస్తైహికసుఖసంపాదిస్తులుగా, భోగదేవేంద్రులుగా నుండితీరిరి. వారిరాజసము, వారినీతి, వారిదర్పము బహుశః మనకావ్యవర్ణనల మించియుండెడివి. చిరకాలమునుండి భూని సలుగానుండి, రాజ్యభ్రనముల స్వప్నములలో నైనఁ గనని మనము వారిసుఖములు, రాజ్యైశ్వర్యము లిట్టివని యూహిం పలేము. మనవారదేమిగ్రహాచారమో కాని, సత్యప్రియు లగు మనపూర్వుల మాటల, ప్రాఁతల నమ్మక యేపోర్చు గీసువాకో ప్రాసిన వాఁతలఁ జూచువఱకుఁ గృష్ణరాయని గొప్పతనమే గుర్తింపలేకపోయిరి. కృష్ణరాయని కాలమునుం డియు మనచరిత్ర మాప్రభునివర్ణించుచునే యున్నది. కాని మనవారు నమ్మిరా? ఇప్పుడు పోర్చుగీసువారి వ్రాఁత లొకఁ కారిచదివి యవి మనప్రబంధవర్ణనలకంటె నధికముగనున్నవో లేవో చూడుఁడు. రత్నరాసు లిప్పుడు బజారులో బియ్యపు రాసులుపోసి యమ్మునట్లు విజయనగరములో నమ్మెడువారని పోర్చుగీసువారి వ్రాఁతలు చెప్పుచున్నవి. అవి కథలా? సత్యములా? ఒకవేళ పాశ్చాత్యదేశములవారు వచ్చి యీ దేశము తమ పోర్చుగలుజాతివారు జయింపవలెనని యూదే

శపు రాజులను, ప్రజలను నూరింపుటకు ప్రాసిన వాక్యములని వానిని మనము సందేహింప మేమి? మనపూర్వుల వాక్యముల యం దింతవిశ్వాస మున్నమనము నిశ్చయముగ నభివృద్ధి లోనికి వచ్చువారలమే! ఆంగ్లేయమహ్మదీయ ప్రభుత్వాము లకుఁ బూర్వము తెలుగుపరిభువుల – మంత్రుల – పరిభవ తె లిసికొనుట రాజ్యహీనులమగు మనవలనఁగాదు. మన కాయా లోచనశక్తి రాదు. రత్నరాసులమ్ముపట్టణములలోఁ బుష్ప లావిక లుండిరా? యని మనము సందేహించుచున్నాము. పుష్పలావిక యన నేమో యెఱుఁగనిమనము, పూర్వరాజ్య వైభవము నెఱ్ఱెఱుఁగఁగలము? చాలవఱకు దారిద్ర్య మనుభ వించుచున్నను, యిప్పటికిని కాసులరాసులు పళ్ళెరము లలోఁ బోసి స్వదేశసంస్థానములలో నమ్మినట్టి యంగళ్ళ న్నవి. ఒక్కసారి హైదరాబాదుకాని మైసూరుకాని పోయి యచ్చటియంగళ్ళతోఁ బాశ్చాత్యనాగరకతలమెఱుఁగు సోడా బుడ్లు, అగ్గిపెట్టెలు, పింగాణీచిప్పలు, సింగపుకుట్టు యంత్ర ములు, తెల్లమల్లుతానులు, గాజుపూసలు నుండు మనయాం గ్లేయనాగరకతతో నిండినయంగళ్ళను బోల్చిచూచుకొని నచో భేదము తెలియును. మనదారిద్ర్య మెంతహెచ్చెనో తెలియఁగలము. మనకవులైనఁ బదిమంది పురుషులను వంశ ములో వర్ణించినప్పుడు పరిభాషాలురనేకాక, ఉన్నవారి నందఱను వర్ణింపవలసి వచ్చెడిది. అది మనహిందూవంశ వర్ణనధర్మము. మన సాంఘికజీవన మట్టిసమత కలది. అట్లని

యందఱి గొప్పగా మనకవులైన వర్ణింపలేదు. ఏదైన నొక వంశవర్ణనము తీసికొనుఁడు. నిజముగాఁ గొప్పతన మున్న చోట నితఁడు ఫలానా దేశమునకుఁ బ్రభుఁడనియో, మంత్రి యనియో, ములికినాటిపోఁ బాలించెననియో మొద్దులనా టిలో యుద్ధమొనరించెననియో చెప్పును. ఏమియుఁ జేయని భోజనప్రియులగు కృతిపతుల పినతండ్రికొడుకులను, పెద్దతండ్రి మనుమలను వర్ణించునప్పు డితఁడు మన్మథుఁడనియు, జ్ఞాన వంతుఁడనియు, బుద్ధిమంతుఁ డనియు, కీర్తిమంతుఁ డనియుఁ జెప్పును. అట్టిపద్యము లొండు రెం డుదాహరించెదఁ జూడుఁడు.

ఉ॥ తమ్ముల దాయఁగేరు; వెలిదమ్ములతోఁ గలహాం
బొనర్చు; గుందమ్ముల నిందసేయుఁగుముదమ్ములతో
సరసంబులాడు; జిందమ్ములమించు; శారదకదమ్ముల
మేల్విదళించుహంసబృం; దమ్ములసారుఁ గాంచినగుఁద
మ్మయమంత్రి యశోవిలాసముల్॥

ఇంతే. ఇతనిగుఱించి మఱేమియుఁ జెప్పలేదు. ఇతఁడు మంచి దేవతార్చనప్రియుఁడనవచ్చును. ఇంకొకటిచూడుఁడు.

శా॥బుధదారిద్ర్యతమోదివాకరుఁడు సంపూర్ణేందుబింబాననుం
డధిపప్రౌఢవచోవిలాసుఁడు దురంతారాతిసామంతతో
యధికుంభోద్భవుఁ డీశ్వరాంఘ్రికమలధ్యానస్థిరాత్ముండు దా
త్తధనశ్రీయుఁడు వీరమంత్రివరుఁడేతన్మాత్రుఁడేమూడఁగన్॥

వీరు కేవలము భాగ్యవంతులై యధికముగ దానములు చేసి భక్తులుగానుండి యుండవచ్చును. చరిత్రకు వీరిజీవనము పోషణముకాదు. "ఇట్టివర్ణనలలో దారిద్ర్యతమోదివాకరుఁడన్నాఁడు. ఇది కేవలకల్పనము." అని యాకృత్యాది సంతయుఁ గొట్టివేయుట సాహసము.

ఉ॥ హాజిహుసేనుచేతఁ గనకాంబరభూషణతారహారస
ద్వాజిసుఖాసనాదిసముదంచిత సత్కృతిఁగాంచెవిద్విష
ద్రాజులఁగెల్చెభూపతిజలరంజిలఁజేసె గుణాభిరాముఁడై"

అని యున్న వర్ణనము నేమందురు? ఇతఁ డేదో కొంత చరిత్ర కుపయోగపడుపని చేసినవాఁడు. ఈతనిగుఱించి చేసిన వర్ణనలలో కర్ణుఁడు, మన్మథుఁడు, భీముఁడు మొదలగు పదములు లోపింపఁజేసి తక్కిన వర్ణనలు సత్యము లని తీసికొనక తీరదు. నే నిదివఱకే చెప్పినట్లు సత్యము 18, 19 శతాబ్దప్పుఁ గావ్యములలోఁ బూర్వప్రబంధచ్ఛాయలవర్ణన లున్నవి వీలు ననుసరించి నూటికేఁబదివంతునఁ దీసివేసినను సత్యము కనబడును. తక్కినవి వ్యతిరేకనిదర్శనములు లేనంతవఱకు నమ్మవలసియుండును.

ఇంకొక్కటి చూడుఁడు.

సీ॥ గజరాజనృపదత్త గజనాజిచామర
ధ్వజభూష ణాంబరవ్రజవిరాజి

డిండీరకుండలి కుండలాఖండల
తుండిపాండురయశోమండలుండు
దుష్టభంజనసర్వ శిష్టరంజనజనా
భీష్టపూరణ మహోత్కృష్టబలుఁడు
రాధాకుమార ధాతాధరేందుక్షీర
పాదోధిదాన విద్యాధరుండు.

గీ॥ వైరినరనాథ మంత్రికోటీరఘటిత
భూరినవరత్నగణ విభాంకూర దీప
చారు నీరాజితాంఘ్రిపంకేరుహుండు."

ఈ పద్యము నందలి శబ్దాలంకారము లగు కుండలు, 'ష్టలు,' 'థలు,' తీసివేసికొనుఁడు. అదియంతయు నతిశయోక్తియని కొట్టివేయుఁడు. "గజరాజన్యపదత్తగజనాజిచామరధ్వజభూషాణాంబరవ్రజవిరాజి" యనుపాదము నందలి "వ్రజవిరాజి" యనుమాటతైనఁ దీసివేయుటకు వీలుకాన్పించుచున్నదా? కావునఁ గవులయినఁ దమవర్ణనలలో నసత్యములు వర్ణింపలేదనియు, కొన్నిచోట్ల పద్యములనడక కేమి వర్ణనా సౌభాగ్యమున కేమి, కృతిపతి బంధువులు చిన్నఁబుచ్చుకొన కుండనేమి కొన్ని కేవలపదాడంబరము లున్నవ్రాతలు వ్రాసిరి. అట్టివారిని వర్ణింపవలసినచోట్ల నారికేమియు లేనిగుణము లాగోపించియుండరు. ప్రతిభాశాలియో బలశాలియో యగు నొకప్రభుఁడుకాని, మంత్రికాని యున్నప్పు డాతని పినతం

డిరియో తమ్మ్నాడో యుండిన గేవలనిరర్థకుఁ డగునా? ఆతఁడేదియో కొంతదానము, ధర్మము, సహాయము చేసియే యుండును. అది చరిత్ర కుపయోగింపనిదయ్యు నావంశవర్ణన కవసరమైనదియే. కావున మన ప్రబంధకర్తల నసత్యవాదు లని, యతిశయోక్తిని వ్రాసినవా రని చరిత్రోపయోగవిష యములఁ దీసికొనుటయందుఁగూడ మనము శంకించుచుండుట మనకే నష్టము.

తెలుఁగుకవులు చంపూమార్గమునఁ దమయుత్త్వ వాఙ్మయమును వ్రాసియున్నారు. తెలుఁగు ప్రబంధము తెలుఁగుకవుల ప్రత్యేకతను సూచించుచున్నది. కొన్నిదిన ములకుఁ బ్రబంధము వ్రాసిననే కవినామమున కర్హుఁడు కాఁజాలెను. దీనినిఁబట్టి మనవారు స్వరూపమునందుఁ జంపు వులందుఁ బ్రీతినిఁజూపియున్నా రనవచ్చును.

Bibliography of Prabandhams.
Discuss more about ప్రబంధములు.
(అని వున్నది.)

ద్విపదకావ్యములు.

—〰〰★〰〰—

ద్విపద యనఁగా రెండుపాదములు గలది. ప్రాచీను లీద్విపదలలో భారత, భాగవత, రామాయణముల వంటి మహాపురాణములు మొదలు స్త్రీలు పామరజనులు చదువు పదములు, కథలు, పాటలుకూడ రచియించియున్నారు. కాని వచన ద్విపదకావ్యములయందు మనపూర్వుల కాదరణము లేన ట్లనేక నిదర్శనములు చూపవచ్చును. వేణుగోపాలశతక మునందు ద్విపదకావ్యములను, వానిని వ్రాసిన తాళ్ళపాక చిన్నన్నను తచ్ఛతకకర్త యీవిధముగనిరసించియున్నాఁడు.

"ద్విపదకావ్యంబు, ముదిలంజ, దిడ్డిగంత,
యియ్యనేరనిరండ, నా ల్లేకరాశి. 61."

వేణుగోపాలశతకము.

"అలతాళ్ళపాక చిన్నన్నకోమము లైనఁ
దంబురదండెకుఁ దంతు లౌనె?. 54."

వేణుగోపాలశతకము.

పోనిం డొక్క-వేణుగోపాలశతకమువంటిదూషణ గ్రం థముతోఁ బనియే మున్నది? ద్విపదకావ్యంబు లనేకములు వ్రాసిన పాల్కురికి సోమన్న తనకృత్యాదిని ద్విపదకావ్య మెప్పునా? అని సందేహింపవల దని ప్రజల నుద్బోధించు చున్నాఁడు.

*"ఒప్పనే ద్విపదకావోక్తి నా వలవ
దారూఢగద్యపద్యాది పరిబంధ
పూరిత సంస్కృతభూయిష్టరచన
మానుగా సర్వసామాన్యంబుగామి
జాను తెనుఁగు విశేషప్రసన్నతకు
నట్టులుగాక కావ్యప్రౌఢిపేర్మి
నెట్టనరచియింప నేర్చినఁజాలు
నుపమింప గద్యపద్యోదాత్తకృతులు
ద్విపదయు సమము" (పండితారాధ్యచరిత్రము.)

కావునఁ బాల్కురికి సోమన్నవంటి మహాత్ములు గద్యపద్య ద్విపదకావ్యములన్నియు సమమనియు, సంస్కృత పదభూయిష్ట పద్యకావ్యములకంటె జాను తెనుంగు (current Telugu) లో ప్రాసినఁ బామరజనైకవేద్యములగుఁ గావునఁ గవితాపదార్థ మేరూపమున వాసిన నొక్కటియేయని మన

---

* ఇవి యీ క్రింది వాక్యములకుఁ బ్రత్యుత్తరము

సీ॥ గీ॥ పాలుకురికి సోమపతికుఁ డీనడుమను
పెనచె మధ్య వళ్ళు పెట్టి ద్విపద
యపరిమాణమిది యనాద్యంబు పదమన్న
నరిగె రాజుభక్తు లదియెరింగి ॥

See p. 94. ఆం. క. చ. 1899.

ప్రజలిట్లు సోమన్నను ద్విపదకావ్యములు అప్రమాణములనఁ జెప్పిన పరిత్యుత్తరమువలన మనవారికున్న గౌరవము తెలియును.

లాక్షణికుల యభిప్రాయము నుద్ఘాటింపవలసివచ్చినది. దీనినిఁ బట్టికూడ మనప్రాచ్యులకు ద్విపదకావ్యములయం దాదరబుద్ధి తక్కువగనుండెనని మన మంగీకరింపవలసివచ్చుచున్నది.

కావ్యమునకుఁ బ్రధానము రస మగుటను, విషయ ప్రధానముగ సులభగ్రాహ్యముగ రచియించిన నేరూపమైన నా కావ్యమునందుఁ గవితాపదార్థ మున్నదా లేదా యని మనము పరీక్షించుకొనవలసినదేకాని యది చంపువా, గద్యమా, యను విచారణ మనసరము లేదు. "సమర్థులగు మహానుభావులకుఁ గార్యసిద్ధి సత్వమునందుండునేకాని ఉపకరణము సాధనములయందుండదని" సంస్కృతన్యాయము ననుసరించి* ద్విపదకవిత్వ ముపకరణమునందు బలములేనిదయ్యు మహాత్ములు కవితాకళ ప్రదర్శింపఁజాలిసదేయని కొందఱు భాషాభిమానులు సాధించుచున్నారు.

ఏకవృత్త సంకలితములు.

మనభాషలో శతకములును, ద్విపదకావ్యములును దక్క సాధారణముగాఁ బద్యకావ్యము లన్నియుఁ జంపువు లుగనే కన్పట్టుచున్నవి. కందపద్యరామాయణము, ఉత్పల

---

* శ్రీ అక్కరాజు ఉమాకాంతముగారు పల్నాటివీరచరిత్ర పీఠిక యందును, కావ్యతీర్థులు శ్రీ పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారు 10-వ సంవత్సరాది సంచికయందును ద్విపదకవిత్వముపై చక్కని వ్యాసములు వ్రాసియున్నారు.

మాలాగామాయణము మొదలగు కొన్ని యేకజాతివృత్త సంకలితకావ్యము లున్నను సంస్కృతమునందువలె సర్గ కొక జాతివృత్తములతోనున్న కావ్యములకుదు. కన్నడమునందు షట్పదిలో రామాయణము భారతమువంటి పెద్ద కావ్యములు గూడఁ గన్పట్టుచున్నవి. కాని మన వాఙ్మయమునందు ద్విపదకావ్యములును, శతకములునుదక్క నితర పద్యకావ్యములు తఱచుగాఁ జంపువులు. గద్యపద్యసంకలితములగు నీ చంపువులలో సర్గలయందు నియమరహితముగ ననేకవిధ పద్యములును గద్యములు నుండును. దీనికిఁగారణము లనేకములున్నవి. మన భాషయందు ద్విపదలు వేఱుగఁ గావ్యములు వాయుట కుపయోగించికేకాని చంపువులలోఁగూడ నీ జాతిని విడిగా వాడినట్లు నిదర్శనములులేవు. కావున నిది మాలికగానుండి పాడుట కుపయోగపడవలయుననియే మన వారి యాశయమైనట్లు తోఁచుచున్నది. అదియునుంగాక సంస్కృతంబున వాల్మీకిరామాయణ, భారతములవంటి పురాణములు ఋషులు వేదములవలె నవి పాడుట కుద్దేశించిరి. పాటవలెఁ బాడుటకు ద్విపదమాలికవలె నొకవృత్తమే యుండుటవలన సాగునుకాని చంపువు గీతమొనర్చుట కంత గాఁ దగదు. కావున ఋషులు వేదములవలెనే పురాణములను సంస్కృతములో నొకరకము ఛందములో వాసిరి. దీనికి వేదశైలియు, నప్పటికున్న శ్రుతిపద్ధతియుఁ గారణములని కూడఁ జెప్పవచ్చును. వేదసమీపవాఙ్మయములో వేదముల

పోలిక వచ్చుటలో నాశ్చర్యములేదు. సంస్కృతపురాణము లకుఁ బిమ్మట ప్రవాసిన కావ్యములయందుఁగూడ గీర్వాణ లీపద్ధతినే యవలంబించిరి. కాని కేవలము గానముసేయుట కుద్దేశింపనివగుట కావ్యములు పూర్వాచారమును గొంత సడలించుకొనినవి. కాళిదాసు నాఁడు సర్గమున కొకరకము శ్లోకమువంతునఁ బ్రారంభించినవి. కావ్యములలో నీపద్ధతియు రమ్యముగ నుండదని తుదకుఁ జంపుపులు బయలుదేరినవి.

ఇఁక మన తెలుఁగులో రంగనాథరామాయణము వంటి కావ్యములు పాటలవలెఁ జదువుకొనుటకు ద్విపదలు గానే రచియించినారు. కాని నన్నయభట్టారకుఁడు భారత భాషాంతరీకరణమును జంపువుగా నొనర్చెను. దీనికిఁ గారణ ములు నూహించెదముగాక! నా కేమి తోఁచుచున్నదనఁగా భారతము భాషాంతరీకరణముకాని స్వకల్పితముకాదు. అందువలన రచనలో గ్రంథకర్త స్వాతంత్ర్యము కొంత తగ్గి పోవును. భావ మన్యులది, భాష తనది. ఆతని యిష్టము వచ్చిన పదములు వాడుటకు వీలులేదు. ఇదిగాక యాశ్వాస మొక చంపకమాలలో ప్రాయుదమన్న నాయాశ్వాస మంతయు నొక్క ప్రాసముతో ప్రాయవలెను. సంస్కృత మునలేని యీ పాశ్రిస మొకటి యడ్డము. అట్లుగాక ద్విప దకు రెండేసిపాదములకు ప్రాసమూరినట్లు చంపకమాలకు నాలుగేసి పాదముల కొకసారి పాశ్రిసము మార్చుకొనుచు

వ్రాయవలసియుండును. అప్పుడుకూడ నొక బాధయున్నది. సంస్కృతముభాష మైనమువంటిది. గురులఘుభేదములు వచ్చినప్పుడు కవి యవసరమునుబట్టి మార్చుకొనవీలున్నది. 'కరుణ' యనుశబ్దముతో శ్లోకము ప్రారంభింపవలసియుండి నచో గుఱువే కావలసిన "కారుణ్య" యనియో మఱి యొక విధముగనో మార్చుకొన నవకాశమున్నది. తెలుఁగులో దేశ్యశబ్దములకట్టి వీలులేదు. దేశ్యశబ్దముల యుత్పత్తులు సరిగాఁ దెలియవు. శబ్దసిద్ధి లోకమువలనఁ దెలియవలెను. మార్చుటకు వీలులేదు. యథాసిద్ధముగ లోహనాణెములవలె వాడవలెను. జాతులలో నింక నింద్రచంద్రి గణములున్నవికాని, వృత్తములలో "నజభజజల్ జరేఫము" లుండవలె నన్న నట్లే యుండవలెను. గురువుతోనో, లఘువుతోనో శబ్దమున్నట్లు ప్రారంభింపవలెఁగాని దేశ్యశబ్దములు మాకవు. ఈనిబంధనచే ననేకశబ్దములకు దేశ్యములలో ననేక రూపములు సిద్ధింపవలసివచ్చెను. ఒకిఁంత, ఒక్కఁంత, అచ్చోట, అచ్చొట, అచ్చోటు, ఆచోటు, మొదలగు వికారములకును, నవి కవిత్రియప్రయోగసిద్ధములు రూపాంతరములని మనము గ్రహించుటకును, మన ఛందమును, వడిప్రాస నియమములును గారణములని, మన మూహించినఁ దెలియుచున్నది. గద్యకావ్యములలో నిన్నిరూపము లేర్పడుటకు వీలులేదు. అవసరమునులేదు. దేశ్యశబ్దముతోఁ బద్యము తట్టినది తట్టినట్లుగ స్వభావసిద్ధముగ మంచికవిత వ్రాయవలెనన్న

స్వరూపములో భాష కొంత యడ్డమువచ్చును. వైఁగా భాషాంతరమునఁ గొన్ని వచనము లవసరము. మూల మన్ని భాగములును ఛందోబద్ధ మొనరించినంత మాత్రమున లాభములేదు. పద్యకవిత మనోహరత చెడును. కావునఁ జంపూమార్గమున వ్రాయుట క్షేమమని నన్నయ తలంచి యుండును. గీర్వాణవాఙ్మయము సంపూర్ణతనొందినపిమ్మట బయలుదేరిన రామనువాఙ్మయము దానికి ప్రతికయైనట్లే, నన్నయనాఁటికే చంపువులున్న సంస్కృత వాఙ్మయము నందు సంస్కృతవాఙ్మయ వికృతికర్తయగు నన్నయ చంపూ మార్గము మనోహరమైనదిగఁ దలంచి యాచంపువులనే యనుసరించియుండునని యుఁ జెప్పవచ్చును. నన్నయకుఁ బిమ్మటఁ దిక్కన యుత్తరరామాయణమైన నిర్వచనముగ వ్రాయఁగలిగెనేకాని చంపూమార్గమును విడువలేకపోయెను. భారతములోఁ దిక్కన నిర్వచననియమమునుకూడ సడలినది. సర్వవిధములఁ గవిత్రయమును ననుకరింపవలసిన తరువాతవారు చంపువులనే నిర్బాధకములని న్యాయమొడఁగిరి. ద్వ్యర్థి, త్ర్యర్థి కావ్యములు, నిగూఢార్థ నిర్వచన కావ్యములు, చిత్ర కావ్యములు, బంధకావ్యములును బయలుదేరినవేకాని చంపు వుల మాని యేకవృత్తసంకలితసర్గములతోఁ గావ్యములు తలచుగా వ్రాయరైరి. ఈ స్థితివలన మనకు మూఁడు సిద్ధాం తములు తట్టుచున్నవి.

మన నన్నయతిక్కన లసమర్థతచేఁ జంపున్ను లారం భించిరనుట కిష్టపడనివా రుండవచ్చును. సంగీతసారమగు తెలుఁగుభాష సర్గమునకొక వృత్తముతో వ్రాయ నసాధ్యమై నదనుట కంగీకరింపనివా రుండవచ్చును. కొందఱు కన్నడ భాషలో షట్పదిలో భారత భాగవత రామాయణము లుండఁగా మనభాషయందేల యుండకపోరాదని తగవులాడ వచ్చును. ఈ వాదముల కన్నిఁటికి సమాధానములు చెప్పు టకుఁగూడ వీల్పున్నవి. కాని నేను పైనఁజెప్పిన సంగతులు నా యూహాలుకాని సిద్ధాంతములుకావు. తెలుఁగులోగూడఁ గన్నడమునందు షట్పదసంకలితకావ్యములవలె భారతభాగ వత రామాయణములు ద్విపదలలో లేకపోలేదు. కావున మన పూర్వులైన మహాకవుల కసమర్థత చెప్పితి ననువా రికిఁదివిధముగఁ దలంపవచ్చును.

"పురాణ మొక్కవిధ మైనశ్లోకములో నున్నది. విసుగుపుట్టించు ననియో, పాటవలెఁ బాడుటకుఁగాక చదు వఁదగిన దని తలంచియో కావ్యము సర్గమున కొకవిధ మగుశ్లోకము వంతున మార్చుకొనినది. దీనికంటె మనోహా రముగ నుండవలెనని చంపువును వ్రాసిరి. చంపువులోఁ గవికిఁ బద్యరచనము నందేకాదు - గద్య మునుంచుటలోనే కాదు - స్వాతంత్ర్య మధిక మగుటఁ బద్యరచనము పుట్టినది పుట్టినట్లుండి మనోహరముగఁ గన్పడనారంభించినది. చదువ

రులు చంపువులనే ప్రేమింప సాగిరి. పండితులు చంపువులను జదువునప్పుడే తక్కినవానికంటె సులభముగ రసప్రాప్తి కలిగినది.

కావున నాటకాగమము చంపువులోఁ దలుక్కున మెఱసినది. శ్రవ్యకావ్యమునకు దృశ్యకావ్యమునకు నడుమ చంపువు మనోహరతనిచ్చినది. కథావిధానము ననుసరించి రసము మాఱుచుండును. రసము మారినప్పుడు రాగతాళములు మారినచో పఠకుని కప్రయత్నముగ వాచకమున మార్పు శ్రోతలకు రసానుభవసిద్ధి ప్రాప్తమగుట సులభము. కావున పురాణపఠకు డేకపాత్రినాటకములోని నటకుండగును. ఈ శ్రవ్య, దృశ్య కావ్యములకుఁ జంపువు వంతెనవలె నుపకరించినది. చంపువు చదివినప్పుడు నాటకములో సగము సుఖము, దృశ్యకావ్యమునందము సమకూరినది. పండితులు చంపువులఁ బ్రేమించిరి. కావున ననన్నయతిక్కనలుకూడఁ దమభారతము చంపువుగానున్నచో దృశ్యకావ్యముతోఁ దుల్యమైన కావ్యానందము పురాణపఠకులు సేవింపఁగలరని చంపూమార్గమున ప్రాసిరని మనము తలంపవచ్చును."

"ఇట్లు చెప్పుటలోఁగూడ సత్య ముండవచ్చును. కావున మన మీసందేహముకూడ యోచింపఁదగినదే"యని యంగీకరింపవచ్చును.

ఈపై చర్చవలన మనకు మూఁడుసిద్ధాంతములు తేలినవనుకొంటిమి.

1. తెలుఁగుభాషయు, ఛందమును, వడిప్రాసము లును, గ్రంథములు చంపూమార్గమున వ్రాయుట కెక్కువ యనుకూలమైనవి.

2. తెలుఁగులోఁ బురాణములు పాటలవలె గీతము సేయుటకుఁగాక (పురాణ) పఠమున కుద్దేశించినవగుట నాటక ములవలె మనోహరముగనుండి శ్రోతలకు వినుటలో విసుగు లేకుండుటకుఁ జంపూమార్గ మవలంబించియుందురు.

3. స్త్రీలును పామరులును బాడుటకు రంగనాథరా మాయణము మొదలైనవి కన్పించుచున్నవి. కావున శిష్ట లీకాలమునాఁటికిఁ బురాణముల గీతముచేయుట మాని సభ లలోఁ బురాణమును జదివింప నారంభించియుందురు. అప్ప కవీయములో నన్నయ, భీమన, పెద్దన, మూర్తి, తాతంభట్టు, సోమయాజి, అనంతుఁడు, లింగమగుంట తిమ్మన మొదలగు లాక్షణికులు ద్విపదకు లక్షణ మిట్లు చెప్పి రని వ్రాసియుం డుటచే ద్విపద నన్నయకుఁ బూర్వమునుండియు నున్నదని స్థాపించియున్నారు. జాతు లన్నియు నన్నయకుఁ బూర్వము నుండి యున్న వని నాయభిప్రాయము. ఆచర్చ యెట్లున్నను మనసామెతలును బామరజనులయందు వాడుకలో నుండు కొన్ని నానుడులును యతిప్రాసయుక్తములై ద్విపదలఁ బోలి

యుంట సంస్కృతభాషయందు వాల్మీకి కనుష్టుప్శ్లోక మాదిని శోకహృదయమున సహజముగఁ దట్టినట్లు, తెలుఁగు భాషకు ద్విపద సహజమైనపద్య మని చెప్పవచ్చును. దీనికి సిద్ధాంతపూర్వపక్షముల యగత్యమే కాన్పింపదు. తెలుఁగు భాష ద్విపదకొఱకును, ద్విపద తెలుఁగు భాషకొఱకును బుట్టినట్లు సామెతలును, సామెతలవంటి వాడుకవాక్యములును బ్రిబలనిదర్శనములు. అదియుఁగాక ద్విపద తెలుఁగుభాషలో విశ్వవ్యాప్తి నొందియున్నదనుమాట సత్యము.

BIBLIOGRAPHY.

ద్విపదలో భారతభాగవతరామాయణములే గాక యనేక వైష్ణవ శైవగ్రంథములనుగూడ రచియించియున్నారు. అందు ముఖ్యమైనవి కొన్ని చెప్పెదను. రంగనాథుని రామాయణము, కాచవిభుని యుత్తరకాండము, దోనేరు కోనేయకవి (1560) భాగవతము, తిమ్మకవి భారతమును రచియించిరి. పాల్కురికి సోమనాథుఁడు బసవపురాణపండితారాధ్యచరిత్రముల ద్రావి శైవమతాభివృద్ధి నొనరించెను. గౌరన హరిశ్చంద్రచరిత్రమును నవనాథచరిత్రము నతిమనోహరముగ ద్రావెను. (1390) శ్రీనాథుఁడు పల్నాటివీరచరిత్రమును ద్రావి తాను ధన్యుఁడై మనల ధన్యులఁ జేసెను. (1450) మడికి సింగన దశమస్కంధమును ద్విపదగా నొనరించెను. (1420) ఇవిగాక చరిత్రాత్మక మగుగ్రంథములు నవచోళరాజులచరిత్రము. పాండ్యరాజులకథలు, పతివ్రతలకథలు, భల్లాణరాజుకథ, కరికాలచోళకథ, ప్రతాపచరిత్ర మను సిద్ధేశ్వరచరిత్రము, పెలనాటివిజయమును, వేదాంతగ్రంథములలో మాయా చిదానందమంజరి, ఆత్మైక్యబోధము, రాజయోగామృతసారము, తత్త్వానుసంధానమును రచియించియున్నారు. ఇవిగాక "గోపీగోపాలసంవాదము, తారాశశాంకము, రంగనమంత్రిశివభక్తిప్రదీపిక, నాదెండ్ల గోపప్రధాని కృష్ణార్జున సంవాదము, కాచకవి మైరావణచరిత్రము, కపోతవాక్యము, చేమకూర ఆప్ప

కవి, బాణాల శంభుదాసుల సారంగధరచరిత్రములు, రత్నాకరము గోపాల కవి సౌగంధికాహరణము, పరమానందుని శివజ్ఞానమంజరి, రాఘవాచారి, రఘునాథభూపాలవిరచితము లగు నలచరిత్రములు, నిజలింగచిక్కయకథ, మొదలగు పెక్కుగ్రంథములు ద్విపదలుగ గన్పట్టుచున్నవి.

పై గ్రంథవిషయములను బద్ధతులను బాగుగఁబరిశీలించిన నివియన్నియుఁ బాటలుగాఁ బాడుకొనుటకే యాయాకవులు వ్రాసిరని సర్వసాధారణసూత్రము ప్రతిపాదించుట కనువగుచున్న దని చెప్పవచ్చును.

కావున మనద్విపదవాఙ్మయము పాటలవాఙ్మయమను టయే సమంజస మని తోఁచుచున్నది. ఆదిని ద్విపదకావ్యములే చంపూమార్గమునకు దారిని జూపినవయ్యు నిటీవల ననేకప్రబంధములు మనుచరిత్ర, నలచరిత్రలవంటి చంపువులు ద్విపదలుగా నొనర్చుట స్త్రీలుపాడుకొనుటకొఱకే! రామాయణ భారత భాగవతములు ద్విపదలుగా నొనర్చుట యటుండ నవియు గ్రహింపరాని బాలికలకు, పామరులకు లంకాయాగము. కుచ్చలకథలవంటి పాటలచంద మొకటి బయలుదేరినట్లు కన్పట్టుచున్నది.

పల్నాటివీరచరిత్రము వీరభాగవత మనుపేర పల్నాడులోఁ బిచ్చికుంటనాండ్రు పాడుట సుప్రసిద్ధము. ఇట్లే ద్విపదకావ్యముల వికృతులుగాఁ గాటమరాజుకథ, బాలనాగమ్మకథ, బంగారు తిమ్మరాజుకథ, కాపుకథ, బొబ్బిలికథ, మొదలగునవి కేవలము బిచ్చగాండ్రు పాడుటకొఱకు జంగము పాటలు బయలుదేరినవి. ఈ వాఙ్మయాభివృద్ధి యపరిమిత

మైనది. దేశింగురాజుకథ, ఆసుమరాటీలకథ మొదలగున విప్పటికిని దాసరులచే నుత్తరసరాకారులలోఁ బామరజనులు పాడించి యధికప్రీతితో విందురు. గొల్లసుద్దులు నిట్టివే. ఇవి గాక పంచములలోఁగూడ నిట్టివాఙ్మయ మపరిమితముగ నున్నది. మాలవాండ్రలో స్త్రీ లూడ్చుటకుఁ (మాగాణివ్యవసాయసునకు) వచ్చినప్పుడు వరియాకు నాటుచు భారత భాగవత రామాయణములు సంపూర్ణముగఁ బాడుదురు. కామమ్మకథ పాడుదురు. ఇదిగాక సారంగధరచరిత్ర మంతయు నొకవిధమైన నాటకమువలె ద్విపదకృతిలో నొకప్రక్కతోలుమూసి నడుమ దారముగట్టి వాగించు గవ్వలతో సారంగువాండ్రను పంచములు రాత్రులయందు వినోదముగఁ బాడుచు నాడుదురు. వీరు పగలు బిచ్చమెత్తుకొందురు. ఇవియన్నియు ద్విపదలవిక్రతు లగుపాట లని చెప్పవచ్చును. వీనిని దేవరపదములని, బొబ్బలిపాట లని, పేర్కొనుచున్నాను. పురాణకథల విడిచిన నివి సర్వసాధారణముగా వీరులకథల నుగ్గడించుచుండుటచే వీని నింతనుండి మనము వీరగీతము లనవచ్చుననుకొందును. ఇవి సంస్కృతవాఙ్మయము నాబాలగోపాలము వ్యాప్తినొందునట్లు చేయుచు పునజాతితత్త్వమునే నిర్మాణమొనరించుటకు సాయపడు చున్నవనవచ్చును.

వీరగీతములు.

—*—

తెలుఁగుభాషలో నిట్టిపాటలు ప్రారంభమున నేమి యుండెడివో తెలియదు. ఇవి యనేకవిధములైన ఛందము లత్తో వ్రాయఁబడినవి. కొన్ని ద్విపదలు, కొన్ని దసరా పద్యములమట్లు, కొన్ని స్త్రీలపాటలమట్లు, కొన్ని బొబ్బలి పాటమట్లు, కొన్ని కన్నడభాషయందలి షట్పదములవంటి మట్లు. నన్నయనాఁటి కున్న 'యక్కర' లొకవిధమైన వీర గీతములమట్లకు సరిపోవునేమో యని నా సందేహము. ఈ రకముపాటలు పెక్కులు శ్రీనాథుఁడు వ్రాసెనని కవిజీవిత ములలోఁ జెప్పియున్నారు.

ఈవిధముగఁ బ్రజాసామాన్యమున కనువైనవిధ మున సులభమైన ఛందములో వ్రాయఁబడిన కావ్యములలో రంగనాథరామాయణము గొప్ప గ్రంథము. ఇది చాలప్రౌఢ శైలిలో వ్రాయఁబడినను వీధిపురాణములక్రిందఁగూడ నుప యోగింపఁ దగినది. ఇది భాస్కరరామాయణ మంతపరిమితి గల చక్కని గ్రంథము.

పాల్కురికి సోమన్న 'జానుతెనుంగు' బసవపురాణము; పండితారాధ్యచరిత్ర మొదలు శైవగ్రంథము లన్నియు సులభముగఁ దెలియఁదగిన ద్విపదకావ్యములు. ఇవి చదువు నప్పుడే నిశ్చయమైన తెలుఁగుపలుకుబడులు వినబడును.

దేశచరిత్రకు సంబంధించినవీరులచరిత్రగానమే వీర గీతములుకదా ! పైనఁజెప్పిన రామాయణభవపురాణములు కూడ నాయభిప్రాయముచేఁ బ్రాచీనచరిత్రకు సంబంధించిన వీరగీతము లనవచ్చు ననియే.

మనకు దొరికినంతలోఁ జరిత్రయుగమునకు సంబంధించినంతవఱకు పల్నాటివీరచరిత్రము ప్రథమవీరగీతము గాఁదోఁచుచున్నది. ఇది శ్రీనాథుఁడు రచియించెనందురు. దీనినే పల్నాటివీరభాగవత మందురు. ఈ ద్విపదకావ్యము రెండవప్రతాపరుద్రునికాలమునాఁటికే వాడుకలోనికి వచ్చినట్లు క్రీడాభిరామమువలనఁ దెలియుచున్నది. ఇది పల్నాడులో జరిగిన వెలమనారియుద్ధము నందలి శౌర్యపరాక్రమముల వర్ణించు రసపూరిత మగుకావ్యము.

ఉత్తరసరాకారులలో వాడుకయందున్న బొబ్బిలిపాట నెవ్వరు రచియించిరో తెలియదు. దీనిని నారాయణకవి రంగరాయచరిత్ర మనుపేరఁ బ్రబంధముగా రచియించెను. ప్రెంచివారి సహాయమున విజయరామరాజను విజయనగరపు రాజు బొబ్బిలివారితోఁ జేసినయుద్ధ మిందు వర్ణింపఁబడినది ఇది చదువునప్పుడు ప్రజల హృదయమునఁగల్గు నావేశము వర్ణనాతీతము. బుస్సీదొరప్రవర్తనము, విజయరామరాజు శీలము, హైదరుజంగునడవడి, వెలమవారిపరాక్రమమును యథాస్వరూపముగ వర్ణింపఁబడినవి. ఈ యుద్ధము 1756 సంవత్సరములో జరిగినది. కథ సుప్రసిద్ధ మైనది.

బహుశః బాలనాగమ్మకథ, కాపుకథ, బంగారుతిమ్మ రాజుకథ, మొదలగు నీరకముపదము లన్నియు జంగమదేవ రులు వ్రాసి రని తెలియుచున్నది. వాని కాలనిర్ణయాదులు గ్రంథములవలనఁజేయ సులభము కాదు.

పూర్వము రాజులకడ వందిమాగాధులుండి తగుణకీర్త నముచేయు వాడుక కలదు. భట్రాజు లిప్పటికి నట్టి స్తుతినా చకు లున్నారు. వారు రచియించిన గ్రంథములు కాన్పింపవు.

కాటమరాజుకథ యని నెల్లూరిప్రాంతముల వాడు కలో నుండెడికథ రణతిక్కనకు సంబంధించిన వీరగీతము. ఇది శ్రీనాథుని వచనమునుండి వీరగీతముగా వ్రాసితినని కర్త చెప్పుచున్నాఁడు.

తెలుఁగువాఙ్మయ మన్నిశాఖలనలెనే వీరగీతములు నాంధ్రప్రభువులయు మంత్రులయు వీరులయు చారిత్రమునే ప్రకటించుచున్నవి.

మనుమసిద్ధిరాజు సేనానాయకుఁడగు రణతిక్కన యను ఖడ్గతిక్కన యొనర్చిన యుద్ధము కలియుగమున మన చరిత్రకాలమున జరిగినది. పోయిన ద్రోణ కృప శ్వత్థామల "ఇదంతాత్రిదంబాహ్మ్య" మను పలుకును బలపఱచు టకుఁ జాలియున్నది.

ఆంధ్రవాఙ్మయచరిత్రమునందేకాక దేశచరిత్రమునందును మంత్రులలో నియోగులగు తిమ్మరుసు, కరణము మల్లమంత్రి, ఖడ్గతిక్కన్న, నండూరి గుండన్న మొదలగు మంత్రు లనేకులును, పల్నాటివీరచరిత్ర, బొబ్బిలిపాటల వలనఁ బ్రభువులును దేశమున కొనర్చినమేలును, నారిరక్త మెట్టి వీరరస పూరితమో వారొనర్చిన కార్యములును లోక మునకుఁ జాటుచున్నవి. ఆంధ్రజాతి కూపిరియున్నంతకాలము చాటఁగలవు. ఈ కథలనుగురించి వినినప్పుడే యుద్రేకము పుట్టునుకదా! వ్రాయునప్పుడు స్థలాభావమున నింతతో విరమింపవలసివచ్చినదని మనవిచేయుచున్నాను.

కృష్ణచర్యలు వివరించు గొల్లసుద్దులు, ఊకుడుకథలు, వీరగీతములు, రామభజనలు, భాగవతములు, బొమ్మలాటలు గల యిఱువది వత్సరములనాఁటి యాంధ్రజాతి రెండువందల సంవత్సరములక్రిత మెట్లుండెడిదో మనము తెలిసికొనుట దుర్లభము. ఈ వాఙ్మయము మన ప్రజల మనస్తత్వము నెట్లు మార్చుచున్నదో వివరించుట కొక గ్రంథమగును.

పామరజనులు వేలకొలఁది చేరు తీర్థములయందుఁ గూడ పాశ్చాత్యనాగరకత, పాశ్చాత్యచిత్రపటప్రదర్శనములు, గాలిదీపములు, కనఁబడుచున్నవి. ఇఁక నాదినములు నాయుత్సవములును గాన్పింపవు కాఁబోలు!

వీరగీతములవాఙ్మయము మంచి ప్రచారమునకు వచ్చుట కవి మంచిపండితులు సంస్కరించి ప్రకటించుట లాభకరము.

Bibliography of Dvipadas (ఆని ఉన్నది.)

గేయములు.

ద్విపద కావ్యములే కొన్నివికృతులై పాటలైన వని కడపటిపరికరణమున ననుకొంటిమి. ఇవిగాక కృతులు, కీర్తనలు, మంగళహారతులు, (స్త్రీలపాటలు) పదములు, జావళీలు, ఏలపాటలు, తత్త్వములు నని పలువిధము లగు గేయములు వాడుకలో నున్నవి. ఈ గేయము లాంధ్రదేశమునందెన్నియోవిధముల పండితపామరజనపరనార్హములై వ్యాప్తినొందియున్నవి. అనునిమిషము నివి దేశమునం దెల్లభాగములవినవచ్చును. అక్కరాస్యులకు, ననక్కరాస్యులకు, స్త్రీలకు బాలురకు, బాలికలకు, నెల్లరకుఁ గొన్నిగేయము లైనవచ్చియుండును. మతము, వయస్సు, జాతి, తరగతి, ననుసరించి యెల్లవారికినిఁ గొన్నిపాటలు వచ్చియుండును. పాటరాని వారొక్కఁ మూఁగవారు తక్కఁ తక్కినవా రందఱు నేదియో యొకవిధమైనపదము వచ్చినవారే యైయుందురు. పడవవాండ్రు, కూలివాండ్రుకూడఁ బాటలు పాడుచుందురు.

ఈపదములకు మనలాక్షణికులు గేయము లని నామముంచిరి. ఇవి యనేకవిధము లున్నవి. ఇవి జాతులవలెనే యతితోఁగాని, ప్రాసయతితోఁగాని వ్రాయవచ్చును. అంత్యనీమ మున్నప్పుడు యతిప్రాసలయవసరముకూడ నుండనక్కఱలేదు. వీనిని మట్టు ననుసరించి, గానపద్ధతిని లయప్రధాన

ముగ, వ్రాయవలెను. వీనిపరిమితికిఁగాని, పద్ధతులకుఁగాని విధినిషేధములు లేవు. వీనికిఁ బద్యములవలెఁ బాదములు లేవు. కాని చరణము లున్నవి. జాతి, వృత్తములవలె నియమితాక్షరములలోఁ బాదము నిడివి నిర్ణీతముకాదు. మట్టు ననుసరించి, లయ ననుసరించి, భావ మెట్టిచరణముగనైన వ్రాయవచ్చును. పాట యెల్లప్పుడును, పల్లవితో నారంభమగును. పల్లవి యున్నయతిప్రాసలలో నొకదానితో ననుపల్లవి వ్రాయవలెను. అనుపల్లవితోఁ బల్లవి పూర్తియగును. పిమ్మటఁ జరణము లుండును. ప్రతిచరణము చివరను బల్లవి తిరిగియందుకొని పాడుచుండవలెను. గేయములు హరికథల లోను, యక్షగానములలోను, విడిగను మనపూర్వులు వ్రాసి యుండిరి. కొందఱు గేయములతోనే యధ్యాత్మరామాయ ణాదిగ్రంథములనుగూడ రచియించియుండిరి. ఉదాహరణ ముగ నొక గేయము రామదాసచరిత్రమునుండి చూపెదను.

కీర్తన.

పల్లవి

నన్నుఁ బ్రోవు మని తెల్పవే । సీతమ్మతల్లీ ॥నను॥

అనుపల్లవి.

ననుఁ బ్రోవుమని తెల్పవా । నారీశిరోమణీ ।
జనకునికూఁతుర! । జననీ జానకమ్మా ॥నను॥

చ ర ణ ము.

లోకాంతరంగుఁడు । శ్రీకాంత నినుఁగూడి
యేకాంతమున నేక । శయ్య నుండువేళ ॥నను॥ ౧॥

ఇది భక్తిప్రతిపాదకమైన గ్రంథములోనిది. ఈక్రిం దిది పామరజనులు వాడుకొనుపదము. వీని కేలపాట లందురు. ఇందు దుష్టశృంగారవర్ణనము నసభ్యపదజాలము తఱుచుగా నుండును.

కోరుమిల్లిజూహి రే! నే । కనుగొంటా నుండే ॥నా॥
అల్లూ మల్లోలుకాడ । కల్లూపాకాలకాడ
కల్లమిన్నకారణమేమో । కనుగొంటానుండే ॥నా॥

ఇందుఁ గొన్నిచోట్ల యతిప్రాసలు చెడిపోవును. ఇవి శూర్చినవారుకూడఁ బామరులైయుందురు. ప్రివాహభాష యందుండు వివర్ణపదములుకూడఁ గూడియుండును. కాని గేయములు పూర్వలాక్షణికులుకూడ శిష్టనాజ్ఞయుగ నెంచియున్నారు. విషయమునుబట్టి కవితకు శిష్టతనిర్ణయ మగునుగాని రూపమునుబట్టి కాదనుట కిదియుఁ బ్రిబలనిదర్శ నముగఁ జూపవచ్చును.

గేయములలో ముఖ్యవిభాగముల నిరూపించి విభా గించి వాడుకనుబట్టి వానిస్వరూపనిర్ణయ మొనరించు కొందము.

(1) కృతులు.

ఇవి భగవద్భక్తులు దైవపరముగ వ్రాసినవి. ఇందు భక్తిశృంగారములు ప్రధానరసములు. ఇతర రసము లుండక పోవు. ఇవి శిష్టవాఙ్మయములోఁ జేరిన రసవంతములగు కావ్యములు. ఇందు సంగీతసంప్రదాయము శాస్త్రసిద్ధము. త్యాగరాయకృతులు, మువ్వగోపాలపదములు (క్షేత్రయపదములు) మొదలగున వీతరగతిలోనివి. ఇవి శాస్త్రజ్ఞులగు గాయకులే పాడుచుందురు. అధ్యాత్మరామాయణకీర్తనలు గ్రంథముగా రచియించిన విందుఁ జేర్పనగును.

(2) కీర్తనలు.

ఇవికూడ భగవద్భక్తులు రచియించినవే. కాని యివి భజనసమయముల యందును, సంగీతజ్ఞాన మంతఁగాలేని మూఢభక్తులును కేవలోద్రేకపూరితహృదయులును పాడుదురు. రామదాసు కీర్తనలు, నిట్టల ప్రకాశదాసుకీర్తనలు, నిట్టివి. ఇందు సంగీతసంప్రదాయ ముండకపోదు, కాని కృతులవలె నివి శాస్త్రజ్ఞులే పాడరు. ఈ కీర్తనలు దాసరులు, మూఢభక్తులు, భజనమందిరములవారును బాడుచుందురు. కృతులయందున్న లాలిత్యమును సంగీతకళయు లేని కొంచెము మొఱుకుతనము నీకీర్తనల ప్రత్యేకలక్షణము. కీర్తనలుకూడఁ గృతులవలెఁ బాడఁగలశాస్త్రజ్ఞు లుండవచ్చును. కాని వీనికి సంగీతకళాపారిచుర్యము ప్రధానముకాదు.

34UA



శ్రీ కంచర్ల గోపన్న

(భద్రాచలరామదాసు.)

3448



(3) మంగళహారతులు. *

ఇవి స్త్రీలు శుభసమయములయందు హారతులిచ్చుచుఁ బాడుదురు. ఇంచే తలుపులదగ్గరపాటలు, మేలుకొలుపులు, లాలిపాటలు, జోలపాటలు, మొదలగు స్త్రీలపాటలన్నియుఁ జేర్పవచ్చును. లంకాయాగము, కుచ్చలకథ, గోవిందనామములు, లక్ష్మణదేవరనవ్వు, మొదలగు దీర్ఘగీతములవరుసలు, పాటలు, వేరుగనుండును. అనేక పురాణకథలీవరుసలలో వ్రాసియున్నారు. ఇవికూడ స్త్రీలకొఱకుఁ బ్రత్యేకముగ వ్రాసిన సులభశైలినుండు పరివాహవాఙ్మయమని చెప్పవచ్చును.

(4) పలపాటలు.

ఇవి పడవవాండ్రును, పామరులును బాగు విలాసగేయములు. ఆంగ్లేయదేశమునందు యువకులు రాత్రివేళలఁ దాము ప్రేమించుకన్యలయిండ్లకడ వీధులలోఁ దిరుగుచుఁ బాడు గేయములవంటి వనవచ్చుననుకొందును. ఇందుఁ గొంచెము మోటుపదములనఁగా నసభ్యవిషయములుండును. వీనియందు హాస్యశృంగారములు పరిధానవిషయములు. ఇవి

---

* మంగళహారతులు (స్త్రీలపాటలు) మంజువాణీ ముద్రాలయాధికారులగు శ్రీ నందిరాజు చలపతిరావుపంతులుగారి గేయవాఙ్మయము ముద్రితాముద్రితములను శ్రద్ధతోఁ జిరకాలముక్రిందటనే సేకరించి మూఁడు సంపుటములుగా "స్త్రీలపాట"లని ప్రకటించియున్నారు. ఇట్లే "వీరగీతములు" ప్రకటింపవలసియున్నది.

సాధారణముగ సహజకవిత్వముండు విద్వాని పామరులే కూర్చుచుందురు. ఇందుఁ గొన్ని స్వభావసిద్ధములైన పాటలుండును. భావము లుదయించినవి వెంటనే యేలక్షణమును గుర్తింపకయే పామరు లివి తమయానందమ కొఱకు గానము చేయుదురు. ఇట్టిపాటలు పామరు లిప్పటికినిఁ గూర్చుచుందు రనుటకును, విద్వా రానివారియందుఁగూడఁ గవితాధార యుండుననుటకును, నిదర్శనముగ నీ క్రిందిగేయము వ్రాయుచున్నాను. కంట్రోలుబియ్యమను విషయము కొత్తకఅవుతో మనదేశమునకువచ్చిన నూతన విషయముకదా! ఒకనాఁడు గోదావరిమండలము నందలి యొంకెద్దుబండి వాఁడ్రిది పాడుచుండగాఁ వింటిని. ఇందలిభావము కంట్రోలు బియ్యము కొనుమని చెప్పినతల్లికిఁ బుత్రిని యాలాపము.*

ఓలమ్మా! ఓలమ్మా!
కంట్రోలుబియ్యమొద్దే!
సర్కారుబియ్యమొద్దే! ఆ!
ఎట్టిటోపీ *ల్లిగాఁడు
పిట్టిమీఁదఁ గొట్టినాఁ డోలమ్మా ॥ఓ॥

ఇది స్పష్టముగఁ బామరులలో నొకఁడు ప్రస్తుతస్థితిఁ జూచి వ్రాసినదికదా! పామరుని వ్రాఁతయందుఁగూడ

---

* ఉదాహరణముగఁ జూపిన యిందలి పదముల మోటుతనము పాఠకులు మన్నింపవలయును.

స్వభావసిద్ధముగవచ్చిన ప్రాసమును దిలకింపవలసియున్నది. "ఎట్టి, పిట్టి" అని వచ్చినది. యతిప్రాసయుక్తముగ మాటలువచ్చుట మన తెలుఁగుభాషకున్న ప్రాణమని యతి ప్రాసలు లేనిపద్యములు ప్రాయవలె ననువారు గ్రహింప వలసియున్నది.

(ఏ) తత్త్వములు.

ఇవి వేదాంతబోధకములు. మతసిద్ధాంతములను బోధింప యోగులు, దాసులు, నీగేయములఁ గూర్చినవారు. వేమనవంటివారే యివి వ్రాసినవారు. అంతరార్థ ప్రబోధకములుగ నుండును. దూదేకుల సిద్దప్ప, ఎట్లగ రామదాసు మొదలగు వేదాంతు లాధునికులు ప్రాసినవేగాక ప్రాచీనులు ప్రాసినవియు ననేకములున్నవి.

"చూడ చక్కనిచిన్నది ॥ కడ
మేడగదిలో నున్నది ॥చూడ॥"

అని పైకి శృంగారముగఁ గన్పట్టును. ఆత్మప్రబోధము నొనరించును. "ఏక్‌తార్"* మీటుచు యోగులివి గీతముచేయుచు బిచ్చమెత్తుకొందురు.

---

* ఒంటితీగ తంబుర.

(6) చూర్ణికలు.

ఇవి దండకములవలె రాజదేవతాస్తుతు లొనర్చుటయం దధికముగ వాడిరి. కేవలము భక్తి కొఱకు భగవన్నామము పలుమాఱులు వర్ణించి ధన్యులగుట కిచూర్ణిక లుపయోగ పడుచుండెను. ఇవి పద్యములు గావు. పదములును గావు. స్తుతిమాలికలని చెప్పవచ్చును. ఇవి గేయములలోఁ జేర్పఁ దగినవి కాకపోయినను వీనికే యెక్కువ సన్నిహితములని యిందుఁ జేర్చితిని.

(7) జావళీలు.

ఇవి కేవల శృంగారపదములు. మిక్కిలి దుష్టముగాఁ గనఁబడు నివి సాధారణముగా మేజువాణీలయందు వేశ్యలు పాడుదురు. ఎంత శృంగారమున్నను, ఎట్టిశృంగారమున్నను, మనవారివి యే కృష్ణునిమీఁదనో, ఏ గోపాలునిమీఁదనో పెట్టి వ్రాయుచువచ్చిరి. అందువలన నివి సంఘమునకు మిక్కిలిగ నపకారజనకములయ్యె శృంగారరసాధిదేవత లగు రాధాకృష్ణుల జ్ఞప్తికిఁ దెచ్చుచుండును. రాధాకృష్ణుల ప్రేమము మోహము కాదని గ్రహించువారీపదము లుప యోగింపక కేవలము యువకుల హృదయముల రంజింప వేశ్యలే గానముచేయుటచే నీమాదిరి పదములు దుష్టశృంగా రమునఁ జేరిపోవుట తటస్థించినది. మవ్వగోపాలపదములు, దాసు శ్రీరాములుగారి జావళీలు నీతరగతిలోఁ జేసును.

(8) హరికథలు.

ఇవి గేయసంఘటితములే కాని గేయములు కావు. ఇవి యక్షగానములు, వీధి, మొదలగు నాటకనాట్యమునఁ జేరును. వానినిగుఱించి యీప్రకరణమునఁ జర్చించుకొనవలసియున్నది.

మహారాష్ట్రదేశమున "అభంగు"లను పేరుతోఁ దుకారామ్, నమదేవు, మొదలగు భక్తులు పాండురంగవిఠలదేవునిపై ననేకభక్తికీర్తనలు వ్రాసిరి. అవి యద్భుతకవితాకళాసమన్వితములు. మనకు భద్రాచలరాముఁడును, తిరుపతివేంకటేశ్వరులు నిట్టి దైవములు. తిరుపతిలో సంకీర్తనములొనరించుఁ దాళ్ళపాకవారిపదములు, కీర్తనలు, శతకములు ననంతములు. అవి యిటీవల భాషాభిమానులు కనుపెట్టి వెల్లడించిరి. అవి యన్నియు భక్తిసమన్వితములై యున్నవి. తాళ్ళపాకనారనేకగ్రంథములు తామ్రపత్రములపై వ్రాయించి వేంకటేశ్వరసన్నిధానమున నుంచిరని శ్రీజయంతి రామయ్యపంతులుగారు ప్రకటించియున్నారు. ఇప్పటికినిఁ దాళ్ళపాకవారు తిరుపతిలో దైవసన్నిధానమున భజనలొనరించుచు బహుశః కృష్ణదేవరాయనివంటి వేంకటేశ్వరభక్తులొసఁగిన భూము లనుభవించుచున్నారని తెలియుచు

న్నది.* భద్రాద్రిరామసంకీర్తనము లెఱుఁగనివారు లేరు. మన మీ గేయము లన్నియుఁ బ్రికటింపకొని యందలి కవితాభక్తిరసామృతములఁ గ్రోలువఱకును మనవాఙ్మయ మునకు సత్యమైనగౌరవము నిచ్చినవారము కాము. పున సరస్వతి సత్యస్వరూపమును గ్రహించినవారము కాఁజాలము.

ఆంధ్రదేశమునందు దాసులు, బిచ్చగాండ్రు, స్త్రీలు, బాలురు, బాలికలునుగూడ రామదాసుకీర్తనలు పాడుచుం దురు. తులసిపూసలతావళములమోపులు ధరించి యిత్తడి చిలుకలసెమ్మెలదీపము లుంచి, నెమలికుంచెలఁ ద్రిప్పుచుఁ బట్టుబట్టల నడుమును బిగించి, భక్త్యావేశమునఁనో – భుక్త్యా వేశమునఁనో -- "హైనాళ్ళ భోరామసెంద్రా! వెహన్న – ఆ –ళ్ళ-కో – ఓ – రామసెంద్రా" యని దాసరులు నృత్యము చేయుచుఁ బాడుపాటలు – పడుపాటులును – మన మెఱుఁగనివికావు. ఇతరులు భక్తికొఱ కవి విని, సంతసించి, బిచ్చ మిత్తురని రామదాసు కీర్తనలు పాడువారు బయలుదేరినను,

---

* Among these ancestors Tiruvengalanatha is said to have sung devotional songs and danced before God Venkatesa. These persons evidently belong to Tallapaka family and flourished in the reigns of Kristnaraya and Sadasivaraya of Vizayanagar." See p. 447 Triennial Catalogue of Mss. O. M. L. 1914 (3. 2.)

వారెల్లరు భక్తులుకారు. మనకు భక్తి కలిగించి మనయానం దమున మనమిచ్చినది స్వీకరించుచిచ్చగాంకు. వీరు భక్తులను కొనుట, యదియే మనభక్తి యని నవనాగరకులు విమర్శించుటయు సాహసము. మన మెంతదైవభక్తులమో మన మవి వినియానందించి, ధనమిచ్చెదమని యవి పాడుటయే వృత్తిగాఁ బెట్టుకొనిన దాసరులసంఖ్యనుబట్టియే తెలిసికొనవచ్చును. సత్యభామ కృష్ణవేషములువేయు భాగవతులు దైవములుకానట్లే, భక్తికీర్తనలఁ బాడు నటకులు భక్తులు కాఁజాలరు. వారిని మనము బిచ్చమిచ్చి యాదరించునది వారి భక్తికొఱకుఁగాదు. భక్తివాఙ్మయమును బాడి మనకు భక్తి కలిగించుటకని తెలిసికొనవలెను. దాసరులు వేయునది భద్రాచలరామదాసు వేషము. వారు నటకులు. రామదాసు పాడినట్లు పాడి యాతనిభక్తి మనకు బోధించుచున్నారు. రామదాసు కీర్తనలు పాములును, త్యాగయ్య కృతులు పండితులును విని ధన్యులగుచున్నారు. అంచేతనేయనేక దీకీర్తనలు, కృతులు, తత్త్వములును, సులభముగ భక్తిమార్గములఁ బోధించి మనజాతిని రక్షించుచున్నవి. మనమో మనకొఱకుగాకున్నట సంస్కరించుచున్నవో మనమెఱుఁగకున్నట విచారకరము. దేవాలయములలో భజనలు, పురాణోపన్యాసము, సంకీర్తనములు, వేదాధ్యయనము నొనరుచు మునిపుంగవులకాలమే పుణ్యకాలముకదా! పండరపురములో నిప్పటికి నట్టి భజన

NEHRU MEMORIAL LIBRARY
N.M.M.L. NEW DELHI
DPRI
Acc. No.


లున్నవి. * వానినిఁగూర్చి క్రైస్తవమతబోధకులు, మన మతమునకు వ్యతిరేకపక్షము వాఁడు, నెట్లు పొగడిరో వాసికో చదువుఁడు.

---

* What gives it its distinctive character is the special services, the KIRTANS and BHAJANS that are conducted for the instruction of pilgrims and in which their deep religious emotion finds its fullest utterance. Great numbers of pilgrims sit for hours at Pandharpur. *** With the teaching is skillfully combined the singing of a choir. These KIRTANS have a profound emotional effect upon the multitudes gathered with eager expectation at the holy place. The songs of the old saints awaken; and in some degree satisfy, the deep desires of their hearts. So also groups will gather for what are called BHAJANS, when there is no preaching but they continue often for hours singing those songs of longing and of ecstasy." p. 12, N. Macnicol's (Introd) Pslams of Mahratta Saints. 1919.

"Heritage of India Series" O. U. Press.

352A



శ్రీ వేమన యోగీంద్రుడు.

శతకములు.

సంస్కృతపురాణకావ్య సంపర్కమంతగాలేనివి శతకములు మనకనేకములున్నవి. ఇవి కవిహృదయము స్పష్టముగ వెల్లడింపఁగలవు. కావ్యములయందుఁ గవిభావము పాత్ర లనుతెరల యడ్డముచేఁ గొంతగ్రహింపఁ గష్టముగనుండును. కవులస్వతంత్రాభిప్రాయములు, నుపజ్ఞాసహితము లగుప్రాఁతలును సులభముగఁ గనుపెట్టుట కీశతకవాఙ్మయము చాలవఱకు సాయపడును. కవి యుద్రేకముననో, రసముపొ్వంగియో, ప్రవాసిన భావములు రసాత్మకములై సరాసరి చదువరులకు గోచరించుచుండును. పురాణములయందును, ప్రబంధములయందును మనకవు లంతగాఁ దమ స్వతంత్రాభిప్రాయములఁ జెప్పుటకు వీలు లేకపోయినది. వారిపూర్వనాఙ్మయభక్తి వారి నట్లొనర్చినదే యనుడు. మఱియొకవిధముగ ననుడు. స్థితిమాత్ర మిది. వారు స్వతంత్రాభిప్రాయప్రకటనమున కంతగా సాహసింపలేదు. అందువలననే యీగ్రంథములయందుఁ దెలుఁగుపద్యముల ధార, తెలుగుభాషప్రాణము, సంగీతము, శబ్దమాధుర్యమును సంస్కృతపుఛాయల (జాలరుల)చే నావరించినవే చూచి మనము మెచ్చుకొని వారిప్రతిభ నించుక నెఱుఁగఁగలుగుచున్నాము. కాని నిశ్చయముగ నెవ్వరు స్వతంత్రాభిప్రాయ

ములు గలమంచికవులో, యెవరు కాగో తెలిసికొనుట సం
స్కృతాంధ్రములు తెలిసి విమర్శనమొనరించుకొనువారికే
కాని యితరులకుఁ గష్టముగ నున్నది.

శతకములు ముఖ్యముగ శృంగారవైరాగ్యబోధక
ములు. స్తుతి, నింద, నీతి, మొదలగువిషయముల బోధించు
నవికూడ నున్నవి. భక్తిజ్ఞానప్రదములగు శతకము లెన్నియో
కనఁబడుచున్నవి. నవరసములఁ గుఱియు శతకములున్నవి.

శతకములను మన పూర్వులు క్షుద్రకావ్యములుగఁ
బరిగణించిరి. ముక్తకము, నవరత్నమాల, శశికళ, తారా
వళి, పంచవింశతి, శతకము, సహస్రము నిట్టివన్నియు నల్ప
కావ్యములనియే చెప్పివేసినారు. క్షుద్రములనఁగా నీచము
లని వారి యభిప్రాయముకాదు. అల్పములు, చిన్నవి యని
యైయుండవలెను. అట్లుగాకున్న వారి సూత్రమునకే
భంగమువచ్చును.

అప్పకవి మొదలగు లాక్షణికులు శతకములనుండి
ప్రయోగములఁజూపి వానికి శిష్టవాఙ్మయస్థానము నిచ్చి
యున్నను మనవారిలో ననఁగా నాధునికులలో శతకముల
యందంతగా గౌరవము కనఁబడదు. శబ్దరత్నాకరమునందు
శతకములనుండి ప్రయోగముల నీయలేదని నేనీవఱకు నాక్షే
పించితిని కాని యిటీవలఁ గొన్ని ప్రయోగములు కనఁబడి

నవి. గౌరవములేకయో, చరిత్రము వ్రాయనీలులేదనియో కవిజీవిత కవిచరిత్రకారులు శతకకవులనుగూర్చి వ్రాయరైరి. కవిజీవితకర్త్త శతకములనుగూర్చి వ్రాసెనందురుకాని యూగ్రంథమగపడదు.

ఐనను వేమనశతకము, సుమతిశతకము, దాశరథీశతకము మున్నగు పెక్కుశతకములు మనలోఁ జిరకాలమునుండి వ్యాప్తినొందియున్నవి. వీధిబడులలో దాశరథీశతకమును, నూతనపాఠశాలలలో సుమతిశతకమును వాడుచుండిరి. వేమనశతకమునందలి యొక్కపద్యమైనరాని యాంధ్రాభాస్యుఁడు లేఁడనుట యతిశయోక్తి కాదు. చౌడప్పకవ్వలచెన్న శతకములయందలి పద్యములువచ్చిన మనుష్యుఁడుండని పల్లెటూరులేదు. దాశరథీశతకపద్యము చదువలేని తాతగారరుదు. "ధరసింహాసనమై నభంబు గొడుగై" అను నారాయణశతకపద్యము చదువని దసరాలేదు. కావున శతక వాఙ్మయ మతివ్యాప్తిలోనుండెననియే చెప్పవలెను.

శతకము సాధారణముగా "దశరథరామా!" యని దైవమునో "వేంకటమంత్రీ!" యని ప్రభువునో "సుమతీ!" యని మానవసాధారణనామమునో, సంబోధించుచుండును. అట్టి సంబోధనవాక్యమే శతకమునందలి ప్రతిపద్యముచివరను వచ్చుచుండును. దానికి 'మకుట' మని పేరు. ఆ మకుటమును

బట్టియే శతకనామముకూడ స్థిరమగును. "విశ్వాభిరామ వినురవేమా!" "కవిచౌడప్పా!" మొదలగు సంబోధన ములు కవులు తమకుఁదామే చేసికొన్న యప్రఖ్యాతసిద్ధాంత మును జ్ఞప్తికిఁదెచ్చు మకుటములు కొన్నికలవు. శతకములు సాధారణముగా నొకేవిధమగు వృత్తమునందో, జాతియందో నుడువుదురు.

సంస్కృతమునందున్న భర్తృహరిసుభాషితరత్నావళి, శంకరాచార్యుని శివానందలహరి, మొదలగు శతకములు మన శతకస్వరూపమునకు మూలములైనను, కొన్ని శతకముల యందుండు భావములు భాషాంతరీకరణమొంది, కొన్ని యనుసరణ మొందినను, మన శతకవాఙ్మయము చాలవఱకు స్వతంత్రముగఁ బుట్టినదనవచ్చును. గాథాసప్తశతివంటి ప్రాకృతశతకములు, తమిళ, కన్నడ, మళయాళశతకములే కాక గ్రీకు, ల్యాటిన్, ఆంగ్లేయవాఙ్మయములయందుఁగూడ నచ్చముగ మన శతకములవంటివే యున్నవి.

కాళిదాసుని మేఘసందేశము 'లిరిక్' అనఁగా భావగీతరాజమని చెప్పుదురు. మోహాచేతస్కుఁడైన యక్షుఁడు, భూమజ్యోతిసలిలమరుత్సన్నివేశమైన మేఘము తనవార్త తన ప్రియురాలికిఁ దీసికొనిపోయి తన కామ్యము తీర్చునాయని సందియములేక మేఘముతో మాటలాడి

ప్రార్థించినట్లే, మన శతకములయందును రాముఁడో, కృష్ణుఁడో, సాకారుఁడైన తన యిష్టదైవము పరమాత్మనుండి తనకైన వియోగమును బాపి, సుఖమగు మోక్షము నీయఁ గలుగునా లేదా యని విచారింపకయే కావ్యసిద్ధికై జ్ఞాన ముగ్ధుఁడై యడిగినవలెనే భక్తుఁడు పాడును. కావున మన మంచిభక్తి శతకములన్నియు గీతాంజలు లనవచ్చును. అద్భుతభావగీతము లనవచ్చుననుకొందును.

శతకములలోఁ దిక్కనకుఁ బూర్వము పుట్టిన పండితయ్య శివతత్త్వసారము, పాలుకురికి సోమనాథుని వృషాధిప శతకము, యథావాక్కుల అన్నమయ్యగారి సర్వేశ్వరశతక మును బ్రథమశతకములుగాఁ గనఁబడుచున్నవి. ఇవి 12-వ శతాబ్దారంభమునందే బయలుదేరినవి. ఇవి శివమతప్రతి పాదక మైనవి. తిక్కనసోమయాజి కృష్ణశతకము వ్రాసెనని యొకానొకఁ డనినట్లు కవులచరిత్రము జెప్పుచున్న దదిత్యా జ్యము. "అరయన్ శంతనుపుత్రుపై" ననుపద్యము దేవకీ నందనశతకమునఁ గనఁబడుచున్నది. ఈ దేవకీనందనశతక మప్పకవినాఁటికే యున్నది. ఇదిగాక జక్కనకవి విక్రమార్క చరిత్ర కృత్యాదియందు వెన్నెలకంటి జన్నమంత్రినిఁగూర్చి యిట్లు చెప్పెను.

"పరమహృద్యం బైన పద్యశతంబుచే
దేవకీతనయు విధేయుఁ జేసె."

ఈ దేవకీనందనశతనమునందు నూరేపద్యము లుంట నది యిదియే కావచ్చును.* క్రీ॥శ॥ 1350 లో నున్న రావి పాటి త్రిపురాంతకుడు "అంబికాశతకమును" వ్రాసినట్లు ప్రబంధరత్నాకరమునందుఁ గొన్నిపద్యములు సాక్ష్యమిచ్చు చున్నవి.

క్రీ॥ శ॥ 1400 – 1500 నడుమపుట్టిన వేమనశతకము పేరునకు శతకమేకాని సహస్రపద్యములకంటె నధికముగ నున్నవి. ఇదియద్వైతమతబోధకమగు తెలుగుశతకము. ఇందలిభాష, భావములును దెలుఁగుజాతి కలంకారప్రాయము లని చెప్పవచ్చును.

క్రీ॥ శ॥ 15-వ శతాబ్దాంతమున నుండిన యయ్యల రాజు త్రిపురాంతకుఁ డొంటిమెట్టరఘువీరశతకమును వ్రాసెను. ఈకాలమునందేయున్న బమ్మెర పోతరాజుని దని సందేహాముగఁ దెలియుచున్న నారాయణశతక మొకటి కనఁబడుచున్నది.

ఇంతవర కీ పైశతకములు కృష్ణరాయనికిఁ బూర్వపు వని స్పష్టముగఁ దెలిసినవి. ఇంక నాకాలమునం దెన్నిశతక ములు మనప్రబంధములవలెనే పుట్టి నశించినవో తెలియదు.

---

* See Mss. of Academy of Adyar contains extra verses & "కవిరక్షుఃశ్రేష్ఠు। సామోదియై" కవిరాక్షసుఁడా? (అనిఉన్నది)

శ్రీనాథుఁడు భాషాంతరీకరించిన గాథాసప్తశతి దొరుకుట లేదు. ఒకటిరెండుపద్యములు చిక్కుచున్నవి. స్వల్పముగఁ జిక్కిన యీకాలమునందలి శతకములు మంచిమనోహర భావసంకలితము లయ్యు శివకేశవభేదమును సూచించుచునే యున్నవి.

కృష్ణరాయనికాలముననున్న ధూర్జటి కాళహస్తీశ్వర శతకము భావోద్రేకమునకు, కవిస్వతంత్రాభిప్రాయ ప్రకటన మునకు నిదర్శనముగఁ గనఁబడుచున్నది.

ఇట్టిదే సుమతిశతకము. దీనికర్తృత్వముకాని, కాలము కాని తెలియదు. ఇది బద్దెభూపాలుఁడు వ్రాసె నని యొక రనుచున్నారు. వేములవాడభీమకవి దని లక్షణగ్రంథములను చున్నవి. సుమతి యను జైనమునిజైయుండవచ్చు నని నా సందేహము. భూలురు పఠించుట కనువగు రాజనీతి, లోక నీతియు బోధించు కొన్ని పద్యములిందు వర్ణితమైనవి. ఈ నీతులనిధి యెన్ని వేలముద్రణము లందినదో యూహించుట కైన వీలులేదు.

శతకము లిటీవలఁ గవిత్వము చెప్పఁదలంచుకొనిన వారు వృత్తసాధకమునకు భగవత్పరమైన స్తోత్రిపూర్వక ముగ వ్రాసియుందురు. కొన్నిశతకము లందుపలనే వ్యాకరణదోషభూయిష్టములై కనఁబడుచున్నవి.

కవిచౌడప్పశతకము, వేణుగోపాలశతకము, చంద్ర శేఖరశతకము, రామలింగేశశతకము, కుక్కటేశ్వరశత కము, మొదలగు గ్రంథములు 16, 17 శతాబ్దములలో దూష ణకావ్యములు (Satires) కనఁబడుచున్నవి. ఇందు రాజులు, మంత్రులు, పండితులు, పామరులు, దుష్టులు నిందల నొం దిరి. కొన్ని కేవలహాస్యరసప్రతిపాదకములు. ఈ శతకములు నీతి, భక్తి చిట్టచివరకు బోధించుచునే యుండును.

వ్రజపంజరశతకము, మనున్నందనశతకము, శ్రీకాకు ళాంధ్రనాయకశతకము, గువ్వలచెన్న శతకము, మానసబోధ శతకము మొదలగునవి 15, 16 వ శతాబ్దములలో, తెలుఁగు నాడునందలి భట్టాజులు రచియించినట్లు తెలియుచున్నది.* ఇందలి యాంధ్రనాయకశతకము దైవమునుగుఱించి నిందా స్తుతిగ వ్రాసినది.

ఇంకను భాస్కర, వీరనారాయణ, కతివేల్పు, కలు వాయి, కస్తూరిరంగ, కృష్ణ, కుమారీ, జగన్నాయక, సీతా పతి, రాజగోపాల, భద్రాదిరామ, మదనగోపాల, మాతృ, రామతారక, సంపగిమన్న, రంగశాయి, ఉపమాకవేంక టేశ్వర, లావణ్య, చెన్న కేశవ, చక్రపాణి, విహంగవాహన మొదలగు శతకములు, మనోహరభావసంపూరితములై భక్తి శృంగారవైరాగ్యముల బోధించుచుండును. ఆంధ్రభాషలో

---

* పుట 125 ఆంధ్రపత్రిక ఉగాది 10.

నాధునికములు విడిచినను ప్రాచీనశతకములు రమారమి నాలుగువందలకుఁబైగా నున్నట్లు కనఁబడుచున్నవి. ఇంత వఱకు ముద్రితములు కానివి నూరు. ముద్రితములైనవి రెండు వందలు; ఆధునికములు రెండువందలునుఁ గలిసి మనశత కము లైదువందలకుఁ బైఁగాఁ జిక్కుచున్నవి.

18 వ శతాబ్దమునందున్న గోగులపాటి కూర్మకవి సింహాద్రినారసింహశతకమును రచియించెను. ఇది సింహాచల నరసింహదేవుని యాలయము తుఱకలు ముట్టడించినప్పుడు చెప్పినది. ఈతని భక్తికి మెచ్చి భగవంతుఁడనేక భ్రమర ముల నంపి తుఱకలఁ బారఁదోలినట్లు చెప్పుదురు. ఇప్పటికి విశాఖస్థురియం దొకకొండ కాతుమ్మెదలవలననే తుమ్మెదల కొండ యని పేరు వచ్చిన దని చెప్పుకొందురు. శతకమునం దలి భక్తి వర్ణనాతీతమై కథ సత్యమని ఋజువుచేయు చుండును.

మన శతకవాఙ్మయవిమర్శనమును, ప్రసిద్ధము లైన నూరుశతకముల చరిత్రమును, మనము ఎఱిఁగినంతలో నిందలిగుణము త్వరలో మనవారు గ్రహించి యానందింపఁ టకు వీలుండును.

V.R.NARLA D.P.R.I. Acc. No. LIBRARY

Discuss more (అనిఱున్నది).

వచనకావ్యములు.

ప్రతినాఙ్మయమునందును వచనకావ్యములు పద్యకావ్యములకుఁ బిమ్మటనే పుట్టును.*

సక్రమమైననడక, తీరు, హద్దులు నుండుటకు ముందే భాషయందైనఁ బద్యమయముగ వాఙ్మయ మారంభమగునని కొందఱు. "గట్టితనము కాదనో, వినసొంపుగా ఉండదనో, జ్ఞాపకముంచుకొనుట సులభము కాదనో, ప్రతిభాష

---

*ప్రతివాఙ్మయమునం దిట్లు గద్యము పద్యమునకుఁ బిమ్మటఁ బుట్టుటకుఁ గారణ మిట్లొక ప్రసిద్ధవాఙ్మయచరిత్రజ్ఞుఁడు చెప్పుచున్నాడు.

"It has been commonly observed that a literary prose is much later in its development than verse. This does not mean that there is no prose of any kind written, although this is true in some cases. The necessary business of life is of course carried on in prose. Speeches are made in it; laws are drawn up, and rude chronicles kept without any attempt at verse. But seems as though, when men first began to try to give artistic shape to the expression of their thoughts, the rigid limits of metre were needed to produce anything like form and order." p. 23, A. S. Wilkins, Roman Literature. 1914.

లోను మొదట పద్యకావ్యములే చెప్పఁబడుచు వచ్చిన'' వని కొండ అనిరి.[1]

అతిప్రాచీనమగు వేదములయం దక్కడక్కడ వచన మున్న నదికూడ నొకవిధమగు ఛందముగా సమర్థింపవచ్చు నని కొందఅమతము. ఆంగ్లేయవాఙ్మయములోఁ బ్రాచీన వచనము బైబిలుభాషాంతరీకరణము. "బేడా" యను నాం గ్లేయమహాగ్రంథకర్త (683 క్రీ॥శ॥) వచనములో నాంగ్లేయ మున గ్రంథములు వ్రాయవచ్చునని దారిచూపినవాఁడు. ఇతఁడు ''సెంటుజాను గాస్పెలు'' తుదివాక్యమును లేఖకు నిచే వ్రాయించి గ్రంథపరిసమాప్తి విని మరణించెను.''బేడా'' వచనరచన మెల్లు వృద్ధిలోనికి వచ్చినది, ఆంగ్లేయము వచన మునకుఁ దగని దను నమ్మకము నెల్లు పోగొట్టినది మనకుఁ బ్రస్తుతాంగ్లేయవచనవాఙ్మయమే నిదర్శనము. పిమ్మట 10-వ శతాబ్దములోఁ దిరుగ నాంగ్లేయవచన మభివృద్ధిఁ గాంచినది. పిమ్మట 14-వ శతాబ్దములో 'చాసరు' వచన మభివృద్ధి నొందించెను. (1390 క్రీ॥ శ॥) నాల్గవ ఎడ్వర్డు పరిపాలనకాల మున నాంగ్లేయవచనము రాజ్యాంగవిషయచర్చ కుపయోగ పడినట్లు తెలియుచున్నది. ఆంగ్లేయవచన మెంతకష్టముగ నభి వృద్ధినొందినదియుఁ జదివిన నాశ్చర్య మొదవింపకపోదు.[2]

---

(1) See Development of Telugu Prose. Part I. p. I. by M. Venkataratnam.

(2) Stafford Brooke's English Literature.

లిపిలేని సమయమున జ్ఞాపకముంచుకొనుటకు ఛందో బద్ధమైనచో సులభమని యట్లొనర్చిరని కొంద ఱనిరి. ఆవే శమునొంది గానము చేయునది కవిత. గానము లయబద్ధమై నది. కావున ఛందోబద్ధమైన పద్యము పుట్టుటయే కవితా రంభమని తోఁచుచున్నది. సర్వసాధారణసంభాషణభాష లో నుత్తమాభిప్రాయములు, నుదారాశయములు నుండు కవిత యున్నచో భేదముండదని, కవితాగౌరవము తగ్గునని కవులు భ్రాంతిపడి పద్యములే ప్రారంభించియుండవచ్చును. వచన రూపమున చెప్పినవానికంటెఁ బద్యరూపమునఁ జెప్పినవి యెక్కువ బలవంతములని, కార్యసాధకములని, శాశ్వతము లని, క్రీ॥ పూ॥ 61-వ శతాబ్దమునందున్న "గోమియా" గ్రంథకర్త యగు "సేనికా" చెప్పియున్నాఁడు.

గ్రీకులోఁ బురాణ, శతక, నాటకవాఙ్మయమునకుఁ బిమ్మట ననఁగా హోమరు (క్రీ॥ పూ॥ 940-850) నకుఁ దరు వాత 400 సం॥ రములకుఁ బ్రారంభమైనది.

గ్రీకులో వచన మింతయాలస్యముగ వచ్చుటకు హోమరు వంటి మహాకవుల పురాణపఠనప్రీతియే యని చెప్పుదురు. ఇదిగాక "ఎలిగేకు, అయాంబికు" లను వారి సులభఛందములుకూడ వచనరచన మవసరములేకుండఁ జేసిన వని కూడఁ జెప్పుదురు. క్రీ॥ పూ॥ 550 లో నైయోనా దేశమునందు గ్రీకుదేశము నందలి యుద్ధములును, పర్షియను

లతోఁ గలహాములును జరిత్రరచనకుఁ బురికొల్పఁ జరిత్రతో గ్రీకువచన మారంభమయ్యెను. (R. C. Jebb's Greek Literature).

రోమనుల వాఙ్మయము 250 క్రీ॥పూ॥ ప్రారంభమై నను పద్యమారంభమైన 200 యేండ్లకుఁగాని రోమనుల 'లేటిను' వచనము పుట్టుట కారంభముకాలేదు. క్రీ॥పూ॥ 80 మొదలు క్రీ॥ శ॥ 14 వఱకు రోమనులవచనము మంచి యభి వృద్ధికి వచ్చెను. లేటినులో మొదట "కేటో" యను రోమ నుఁడు వచన మారంభించెను. ఇతఁడు గ్రీకు పండితుఁడు కాఁడు. గొప్పకవి కాఁడు. అతని యవసరము ననుసరించి యాతఁడు వ్రాసెను. ఇతఁడు గొప్ప దేశాభిమాని. మంచి నడవడి కలవాఁడు. హాస్యరసము ప్రాయఁగలవాఁడు. ఇతఁడు మంచివక్త. బీదసైనికస్థితినుండి పైకి వచ్చినవాఁడు. ఇతని యుపన్యాసములే రోమనువచనమునకుఁ బునాదులు. తరు వాత చరిత్రరచన మారంభమైనది.

మన పొరుగువానినిఁ జూతము. కన్నడములోఁగూడఁ బద్యమునకుఁ బిమ్మటనే గద్యమువచ్చినది. క్రీ॥ శ॥ 978 లో నాల్గవరాచమల్లుని మంత్రియు రన్నఁడను కవిపోషకుఁడు నగు చాముండరాయఁ డనుమంత్రి వ్రాసిన త్రిషష్టిలక్షణమే ప్రథమకర్నాటక వచనకావ్యము. తమిళవాఙ్మయమునందు నట్లే కనఁబడుచున్నది. కానునఁ దెలుఁగులో వచనకావ్యము

లాలస్యముగ బయలుదేరుటలో నాశ్చర్యములేదు. కాని కొంద ఱనుకొనుచున్నట్లు చిన్నయసూరికిఁ బూర్వము తెలుఁగులో వచనములేదనుమాట పొరబాటు. వచనములనిన యంత గౌరవములేనట్లు మాత్రము కొన్ని యుదాహరణములఁ జూపవచ్చును.[1]

ఆదికావ్యమని పరిగణించుచున్న భారతమునందలి చంపువుపద్యములు విడిచిపెట్టి చూచినను మిక్కిలి ప్రాచీన కాలమునుండియు మనలో వచనకావ్యములు కాన్పించు చున్నవి.[2] ప్రబంధములయందును, మిక్కిలి ప్రాచీనకాలము నందును వచనములేల రచియించుచున్నారో మఱచి సులభ శైలిని విడుచుటచేతను, వచనకావ్యములుగూడఁ బద్యకావ్య ములవలె దీర్ఘసమాసాలంకారములతో నింపివేయుటచేతను నవి యాదరణపాత్రములు కాలేదు.

గోమనుదేశమునందలి సీజరు వ్రాసిన విజయయాత్ర యను వచనకావ్యమునందలి సులభశైలినిఁగూర్చి వ్రాసిన మాటలఁ బరీక్షింతము.[3]

---

(1) Quote "తిమ్మరాజుకథ పూర్ణముగా వచనంబుసేస్తి" చంద్ర శేఖరశతకము. 36 పద్యము.

(2) పరిషత్పత్రికలో మొదటి సంపుటములోఁ బ్రాచీనాంధ్ర వచన కావ్యములఁగూర్చి మొక సవిమర్శకవ్యాసమును శ్రీ వే. ప్రభాకరశాస్త్రి గారు వ్రాసియున్నారు.

(3) "The style is admirably suited to his purpose. Its perfect clearness leaves the strongest impression of candour. There is no eloquence to

సులభశైలి కద్భుతశక్తిగలదు. ఇది తెలియక మన వారు వచనములఁ బద్యములకంటెఁ గఠినముగ వ్రాసిరి. ఇది గాక వాక్యావసానమునఁగూడ విసంధివచ్చుట దోషమని మన వచనములఁ గొల్లేటి చేదతాళ్ళములవలె నతిదీర్ఘముగ వ్రాసిరి. పద్యమునం దుపయోగించుట కష్టమువచ్చిన దీర్ఘ సమాసములఁ దమ యిచ్చవచ్చిన ట్లుపయోగించిరి. అయితే యీస్థితి నిలువలేదు.

కన్నడములో బసవేశ్వరుఁడు షట్స్థలవచనము, కాలజ్ఞానవచనము, మంత్రగోప్యము, రాజయోగవచనము మున్నగు గ్రంథములు వ్రాసినట్లు చెప్పుదురు. ఇవి సులభముగ గ్రహించినచో మతవ్యాప్తియగుననికదా వ్రాసియుండవలెను. మనలో శైవులు వ్రాసిన వచనకావ్యములుగూడ

---

lead us to suspect exaggeration. No embellishment to detract from the simplicity of the effect. Even passages which are rhetorical seem to be so only from the way in which facts are grouped so as to tell their tale for themselves. It is only when we examine the narrative cirtically that we see how admirable is the art of this simplicity. It retains the same appearance of scrupulous truthfulness, even when we have evidence from other sources that it is wholly misleading" p. 63 Roman Literature.

నుండియుండును. పాలుకురికి సోమన్న కాలమున వచన కావ్యములుండెనని పండితారాధ్యచరిత్ర కృత్యాదినిఁ జెప్పి యున్నాఁడు. తానుఁ గొన్ని గద్యకావ్యములు వ్రాసియుండెను. నమస్కారగద్య, పంచపరికారగద్య.

"ఉపమింప గద్యపద్యోక్తులకంచె."

శ్రీనాథుఁడు వచనములో రణతిక్కనచరిత్ర (కాటమరాజు కథ) వ్రాసెను. (See ibid p. 339) *తాళ్ళపాక నరసింగన్న గద్యము వ్రాసెను.

1760 క్రీ॥ శ॥ ప్రాంతమున్నన్న నంజరాజు, మైసూరు రాజుల దళవాయి కుటుంబములోనివాఁడు. కన్నడములో శివభక్తిమాహాత్మ్యము, హరివంశము, లింగపురాణమును భారతేతిహాసమును వ్రాసెను. కడపటి రెండును వచనకావ్యములు. ఇతఁడే తెలుఁగులో ననేకకావ్యముల వ్రాసియున్నాఁడు. స్కాందపురాణాంతర్గతమగు దక్షిణమధురాపురీ మాహాత్మ్యమును హాలాస్యమాహాత్మ్యమనుపేర 72 అధ్యాయముల వచనకావ్యముగ రచియించెను. ఈతఁడు మైసూరు రాజులమంత్రి నృసింహకవిచే నంజరాజయశోభూషణమును గృతినందెను. నంజరాజు విష్ణుభక్తి విలాసము, హరభక్తివిలా

---

* తాళ్ళపాక నరసింగన్న వచనమును వ్రాసెను.

"చిన్నన్న ద్విపదకెఱుగును । బన్నుగఁ బెదతిరుమలయ్య పదమునకెరగుఁ: మిన్నంది మెరసె నరసిం । గన్న కవిత్వంబు గద్య పద్య శ్రేణిఁ."

సము, కాశీమహిమార్థదర్పణము మొదలగు గ్రంథములు వచనమున వ్రాసెను. కన్నడములో వచనమున వ్రాసిన నంజరాజు తెలుఁగున ననేకవచనకావ్యములు వ్రాసియుండఁగా మత వ్యాప్తికొఱకుఁ బాటుపడెడుశైవు లట్టివచన గ్రంథములు తెలుఁగులో వ్రాయకపోరు. కొన్ని సోమనాథుని గద్యము లున్నను వచనములు కావని తోఁచుచున్నవి. గద్యలక్షణము రంగరాట్ఛందమున వేఱుగనున్నది.

ఈ నంజరాజుతండ్రియు మైసూరు ప్రభువగు చిక్కదేవ రాయని (1650–1700 క్రీ॥ శ॥) దళవాయియగు దొడ్డరాజు పుత్రుఁడు నగు వీరరాజనుఁ గ్రియుఁడు భారతమును వచన ముగా వ్రాసియుండెను. ఈతఁడుకూడ వీరభూపాలీయమును గృతినండెను. ఇది నర్సభూపాలీయమువంటిది కావచ్చును. ఈతనిపుత్రుని నంజరాజయశోభూషణము ప్రతాపరుద్రయశో భూషణము వంటిది. ఈకళువె వీరరాజకృతమగు వచన భారతమే నిశ్చితముగఁ గాలమునిర్ణయింపఁదగిన ప్రథమవచన కావ్యముగ స్థూలదృష్టికిఁ గాన్పించుచున్నను, ఇంతకుఁ బూర్వము వచనకావ్యములు లేవనుకొనుట వెఱ్ఱితనము.

మైసూరురాజులకడఁ దెలుఁగులో నిట్టివచనకావ్యము లారంభమైయుండ మధురనాయకులదళవాయి యగు తుపాకుల యనంతభూపాలుఁడు వ్రాసిన శాంత్యనుశాసనికపర్వముల వచనములు, విష్ణుపురాణము, భగవద్గీత, మున్నగువచన

గ్రంథములును గాన్పించుచున్నవి. కత్తెబట్టి కదనరంగమున కురుకుచుండవలసిన దళవాయిలు నారిపుత్రులును గలముఁ బట్టి కావ్యరచనకుఁ గడంగిన యీ దినములలో మైసూరు మధురరాజ్యంబులు యుద్ధకల్లోలములు లేక శాంతిప్రదములై యుండెనని తోఁచుచున్నది. మధురనాయకుఁడగు విజయ రంగచొక్కభూపాలకుఁడే శ్రీరంగమాహాత్మ్య మువచనముగ వ్రాసియుండె నని మఱియొకచోటఁ జెప్పియుంటిని. (1704–1731 క్రీ॥ శ॥) ఈతఁడు వ్రాసిన శ్రీరంగమాహాత్మ్యము సుల భమైయున్నది. ఈతనియాస్థానమున శేషము వేంకటపతి, సముఖ వేంకటకృష్ణప్పనాయకుఁడు మొదలగుకవు లుండెడివారు. కృష్ణప్పనాయకుని జైమినిభారతవచనము తెలుఁగు వారెఱుఁగనిదికాదు. ఈతనికి సమకాలికుఁడగు నెలగపూడి కృష్ణకవి[1] వేదాంతసారసంగ్రహమను వచనమును వ్రాసెను. ఇప్పుడే యున్నకుందుర్తి వేంకటాచలకవి భారత, భాగవత, రామాయణముల వచనకావ్యములుగా రచియించెను.[2] ఇతఁడు విజయరంగచొక్కనాథుని కాలమువాఁడు. (క్రీ॥ శ॥ 1730.)

---

(1) "సన్నుతవేదాంతసారసంగ్రహశాస్త్రి మమరంగవచనకావ్యం బొనర్చి." (భానుమద్విజయము)

(2) "వచనకావ్యములుగా రచియించినావు భారత భాగవతములు రామకథయు" (మిత్రవిందాపరిణయము.)

సమీరకుమారవిజయము ప్రౌఢముగ ప్రాసినపుష్ప గిరి తిమ్మకవి భాగవతసారము వచనముగ సులభశైలిని ప్రాసియున్నాఁడు. ఇది యజువమునులోనికిఁ గూడఁ జన్నయ యనునాతఁడు భాషాంతరీకరించియున్నాఁడు.

ప్రాయికముగాఁ బైగ్రంథము లన్నియు మధుర, మైసూరుమున్నగు దక్షిణదేశప్రాంతముల బయలుదేరినవే. జొత్తరేయుల పురాణప్రబంధములు సులభగ్రాహ్యములు కావని దాక్షిణాత్యులు వచనగ్రంథములు ప్రాసియుందు రని కొంద అనుచున్నారు. ఇదిసత్యమే కావచ్చును. కాని యం తకుఁ బూర్వము వచనగ్రంథములు లేకపోలేదు. డొంకా గోపీనాథకవి యోష్ఠ్యభాషనుండి విచిత్రరామాయణమును దెలుఁగువచనముగఁ బరివర్తించెను. ఇవిగాక కాంచీక్షేత్ర మాహాత్మ్యము, శ్రీశైలక్షేత్రమాహాత్మ్యము. కాళహస్తి, చిదంబరక్షేత్రిమాహాత్మ్యములు మున్నగు గ్రంథములు కవి పేరు లేని వనేకములు వచనములోఁ గనఁబడుచున్నవి.

పులిపాక రామన్న శ్రీరంగమాహాత్మ్యము విజయరంగ చొక్కనాథునిదానికంటెఁ బూర్వపుదేమో విచారింపవలసి యున్నది.

నారాయణవిన్నపములు, రామానుజ విన్నపములు, వేంకటేశ్వరవిన్నపములు, భవానీశంకరవిన్నపములు, శర

కోప, హరి విన్నపములు ననుభక్త్యిప్రతిపాదకవచనములు, ప్రార్థనలును గనఁబడుచున్నవి. ఈ విన్నపములు సరిగ గీతాంజలికి భాషాంతరీకరణములవలెఁ గనఁబడును. సాకారముగ నుండు నీపార్థ్థనములు లేదాస్తుతులు నిరాకారముగ నొనరించిన గీతాంజలి కేభేదము నుండదు. భావములు మంచికీర్తనలు, శతకపద్యములకంటె రమణీయములుగ నుండును. దేహమునఁ బులకాంకురము లొదవించు నీవిన్నపములు మిక్కిలి ప్రాచీనము లని యవి వ్రాసిన తాళపత్రములు చెప్పుచున్నవి. భక్తులు తమయిష్టదైవముతోఁ జిన్నచిన్నవచనములలో నెదుట ముఖాముఖి మాటలాడినట్లో సంబోధించినట్లో యుండును. "ఎంబెరుమాళ్ళ తెచ్చిన యెనుఁబది రెండు వార్త్తలు" మొదలగువిచిత్రవచనములు మఱికొన్నియున్నవి. మన స్త్రీలును బురుషులును ప్రతిదినమును బారాయణ మొనరించు "భారతసావిత్రి" ఎల్లకర నృసింహకవిప్రణీతము. ఈతఁ డెప్పటివాఁడో తెలిసికొనవలసియున్నది.* ఇట్టిదే గోవ్యాఘ్ర చరిత్రము. పైవిన్నపములుకూడఁ బారాయణము కొఱకే భక్తులు వ్రాసియుందురు.

---

* "ప్రచురవాక్యములచే భరతసావిత్రి। రచియించితివి కవిరాజు లౌననఁగ." – ద్విపదమార్కండేయపురాణ కృత్యాది చూడుము.

See p. 418 Triennial catalogue of O.M.L. 1911 Part 3. Telugu.

ఇవిగాక యనేక వేదాంతగ్రంథములు వచనములలోఁ గూర్పించుచున్నవి. పరమానందయతి, దత్త్రాతేయయోగి, వాసుదేవయోగి, మొదలగు వేదాంతులు వ్రాసినట్లు కనఁబడుచున్న జీవప్రబోధము, బ్రహ్మవిద్య, వాసుదేవమననము, ఆత్మానాత్మవివేకము మొదలగునవి వ్యవహారకభాషలోనుండి యింకను గొన్ని ముద్రణ మందని వచనగ్రంథము లెప్పటివో తెలిసికొనుటకు వలనుగాక యున్నది. కొన్ని ముద్రితములైయున్నవి. శ్రీరామస్తవరాజమును పద్యకావ్యమును వ్రాసిన మల్లనార్యుఁడు నూరుసంవత్సరములకిందనుండువాఁడని కొంద ఱందురు. ఆతనిగురువునకు గురువుగా వర్ణించిన పూర్వవేదాంతుల కాలనిర్ణయ మూహలవలన నిర్ణయము కాదు. ఇదిగాక "అజ్ఞానధ్వాంతచండభాస్కరము, విద్వాన్యులు తెలుఁగువచనముగా వ్రాసినది" యని సకారణ పీఠిక వ్రాసినప్రతులు కొన్ని దొరుకుచున్నవి. ఇది నమ్మఁటకును నమ్మకపోవుటకును గూడ వీలు కానఁబడుటలేదు.

మనకు రామరాజీయము, కృష్ణరాయవిజయము మొదలగు పద్యకావ్యములేగాక వచనములోఁగూడఁ గొన్ని చరిత్రగ్రంథములు కనఁబడుచున్నవి.

ప్రతాపచరిత్రము.

ఇది యేకామనాథకవి ప్రణీతము*. ఇం దోరుఁగల్లు రాజులగు కాకతీయులచరిత్రము వర్ణించియున్నాఁడు. ఇం

* ఇది పరిషత్పత్రికలో ప్రకటించియున్నారు.

దిరువదేను కథలున్నవి. 990 వర్షములు కాకతీయులు భూమి నిఁ బాలించునట్లు చెప్పుచున్నాఁడు. మొదట సోమదేవ రాజు పరిపాలించెననియు నాతనికిఁ బిమ్మట మాధవరాజు మొదలుగా ననుమకొండలోనుండి కాకతిపోలరాజువఱకు నెనమండుగురు రాజ్యమేలినట్లును, ప్రోలరాజొరంగల్లు కట్టించినపిమ్మట నాఱుగురు పాలించినట్లును జెప్పుచున్నాఁడు. రుద్రమదేవికిని ప్రతాపరుద్రునకు నడుమ నామెయల్లుఁడగు నన్నమదేవరాజు పండ్రెండేండ్లు పరిపాలించెననుట యిందలి విశేషము. ఇందలి వచనము దీర్ఘముగ వాక్యావసానము లేకుండనుండును. ఒకొక్కవాక్య మిరువది ముప్పది పుటలుండును. అనఁగా వాక్యావసానము శూన్యమనియే చెప్పవచ్చును. దీని నాధారపఱచుకొనియే సిద్ధేశ్వరచరిత్ర మును ద్విపద (1450 క్రీ॥ శ॥)* లో, కాసె సర్వప్ప రచియించెను. కూచిమంచి జగ్గకవి 18-వ శతాబ్దములో సోమదేవరాజీయ మును ప్రవాసెను. ఈ కాకతీయరాజులే సత్యమయిన తెలుఁగు రాజులు. వీరు స్థాపించినదే నిజమైన యాంధ్రరాజ్యము. ఈ వచనకావ్యము సిద్ధేశ్వరచరిత్రకంటెఁ ప్రాచీనమో, యర్వాచీనమో సునిశ్చితముగఁ జెప్పలేము.

రాయవాచకము.

ఇది విశ్వనాథనాయకుని స్థానాధిపతి రచియించినది. ఇందు విజయనగరపురాజులు తుంగభద్రానదీతీరమునందుఁ

---

* చిలుకూరి వీరభద్రరావుగారు, ఆంధ్రపత్రిక 13-12-1919.

బాలించిన చరిత్రము వర్ణితము. వీరి సీతఁడు కర్ణాటకరాజు లని చెప్పుచున్నాఁడు. ఇది రాజబాలురకు రాజనీతిఁ గఱపు టకు ప్రాసినట్లు కవియే తెల్పుచున్నాఁడు.* కథ కర్ణాటక రాజుల దినచర్యతో నారంభమైనది. ఇది విశ్వనాథరాయని సంబోధించి "వారికి శాయంగలవిన్నపం" అని ప్రారంభించెను. భాష లక్షణబద్ధముకాదు. విజయనగరనిర్మాణాదులు చెప్పుటకుఁ బూర్వము వీరనరసింహరాయల దినచర్య వర్ణించెను. ఇది యిప్పుడు పామరులు చదివినఁ దెలియదు. గ్రంథము చివరభాగమును జదివినప్పుడిది కృష్ణరాయని సమకాలికుఁడు వ్రాసినట్లు కనఁబడును. కాని యది సరియైన యుక్తికాదని కొందఱు యభిప్రాయము. ఈ రాయవాచకము కృష్ణరాయవిజయమునకు మాతృకయని చెప్పవచ్చును.

ఇవిగాక సభాపతిలక్షణము, రాజధర్మముల బోధించు గ్రంథ మింకొకటి కానవచ్చుచున్నది. ఇందు రాజ్ఞుల

---

* "సుజనులచే విన్నయట్టి సూనృతవాక్కుల్."

క॥ బాలురు చదివిన బుద్ధివి
శాలురు గావలయు శాస్త్రిజాలంబులలో
లోలురు నవధచింతా
శీలురు గావలయు భక్తిశీలత నెపుడుఁ॥

రాయవాచకము 1–వ పుట.

ఇట్టి గ్రంథములు పఠనీయములుగ బడులలో వాడినట్లు కనఁబడుచున్నది. బడిపిల్లలకుఁ గృష్ణరాయని కాలమున ద్విపదకావ్యములు పఠనీయములుగ నున్నట్లు పెదపాటి ఎఱ్ఱాప్రెగడ మల్లాణ చరిత్రమువలనఁ దెలియుచున్నది.

నడుచుకొనవలెనో రాజలక్షణములెవ్వియో తెలుసుకొన వీలగుచున్నది. సభాపతిలక్షణమునకే సభాపతివచనమని రెండవ పేరు. ఈ గ్రంథములవలన మనపూర్వరాజు లివి కడచిన రాజుల యనుభవములు తెలిసికొనుటకు వ్రాయించుట సుస్పష్టముగఁ దెలియుచున్నది. కర్ణాటకరాజుల దినచర్య మొదలగునవి చదివినప్పుడు వారు భారత సావిత్రి, బద్దెనీతులు, భక్తిగ్రంథములు చదివించుకొని విని, రాజత్వము వలనను ధనమువలనను గలుగు గ్రుడ్డితనము లేకుండ బహు భద్రముగ దినములు పుచ్చువారని తెలియఁగలదు. ఆగ్రంథములు వినినందువలనఁ గలిగిన పురాణైరాగ్య మాదినము ననే మఱువకుండఁ బ్రతిదినము విని పవిత్రజీవితముల గడపు వారని మనమూహింపవచ్చును.

ఆధునికులులో ననేక చరిత్రగ్రంథములు బయలు దేరుచున్నవి. కవులచరిత్రములు, దేశచరిత్రములుకూడ బయలుదేరినవి. చరిత్రరచనమునం దుండవలసిన శైలి, సత్యప్రీతి, యహంకారశూన్యత మున్నగుగుణము లాంగ్లేయ గ్రంథకర్తలు మనకంటె బాగుగ నెఱిఁగియున్నారని చెప్పవలసి వచ్చుచున్నది.*

---

* "The historisn's duty is to seperate the true from the false, the certain from the uncertain, and the doubtful from that which cannot be accepted. Every investigator must

అదివఱకుఁ గొన్ని గ్రంథములున్నను వచనవాఙ్మయ మనేకవిధముల 17 వ శతాబ్దమునుండియే విరివిగఁ బెరిగినట్లు కాన్పించుచున్నది. 19 వ శతాబ్దమువఱకు మత గ్రంథములు పురాణములుమాత్రమే వచనమున నధికముగ వ్రాసిరి. పాటలు, ద్విపదకావ్యములవంటి జ్ఞాపకముంచుకొను వరుసలు మట్లుగల సులభశైలిగల వాఙ్మయము ముందర వచన కావ్యములు వాడుకలోనికి రాలేదు. కాని యనేక వచన కావ్యము లుద్భవించినట్లు నిదర్శనము లున్నవి. 19 వ శతాబ్దమునుండి పాశ్చాత్యసంపర్కమువలన నభివృద్ధికి వచ్చిన యాధునిక వచనమునుగూర్చి ముందు వీలుననుసరించి పరీక్షింతము. ప్రస్తుతము చిన్నయసూరి నీతిచంద్రిక, శేషాచల కవి నీలగిరియాత్రాచరిత్రము, చెదలువాడ సీతారామశాస్త్రి విసంధిసంఘటిత సంస్కృతనాటకకథలు, దక్కను పూర్వ కథలు, వావిళ్ళ రామస్వామిశాస్త్రిగారి రామాయణవచ నము, బ్రౌనుదొరగారి తాతాచార్యుల కథలు, మెకంజిదొర

---

before all things look upon himself as one who is summoned to serve on a jury. He has only to consider how far the statement of the case is complete and clearly set forth by the evidence. Then he draws his conclusion and gives his vote, whether it be that his opinion coincides with that of the foreman or not." The Maxims & Reflections of Goethe. Nos. 453, 543.

వారి కైఫీయతులు, మొదలగునవి వచనరచనావిభేదములఁ జూపుచున్నవి.

ఇవిగాక పంచతంత్రము,[1] శుకసప్తతికథలు, భేతాళ పంచవింశతికథలు, మదనకామరాజుకథలు, [2]మర్యాద రామన్నకథలు, తెనాలి రామకృష్ణునికథలు, పరమానంద శిష్యులకథలు, పండ్రెండురాజులకథలు, [3]ద్వాత్రింశత్పుత్తలి భంజికల కథలు, విక్రమార్కునికథలు, మొదలగు వచన గ్రంథములు ప్రాచీనములెన్నియో కన్పట్టుచున్నవి. ఇని యన్నియుఁ దాళపత్రములలోఁ జివికియుండుటచే నూరువత్స రముల కీవల వ్రాసినట్లు తోఁచదు. కొన్ని యేఁబది సంవత్స రములనుండి ముద్రణమందుచున్నవి. అందువలన నిందుఁ గొన్ని ప్రాచీనము లుండవచ్చును. ఇవి యొక్కొక్కగ్రంథ మెన్నివేల ప్రతులుపడి చెల్లిపోయినవో లెక్కించుట కలవి గాదు. చాలవర కివియన్నియు సంస్కృత భాషాంతరములు. ఇవి చంపువులుగా జక్కన, కదిరీపతి, ఎట్టయాదులు వ్రాయు

---

(1) రావిపాటి గురుమూర్తిశాస్త్రి

(2) మర్యాదరామసచివచరిత్రము వెలగపూడి కృష్ణయ్య తన పూర్వులు వ్రాసినట్లు భానుమద్విజయ కృత్యాదినిఁ దెల్పుచున్నాఁడు.
(క్రీ॥ శ॥ 1730)

(3) కట్టవరపు చిట్టింరా జొక ద్వాదశరాజచరిత్రము వ్రాసినట్లు కూచిమంచి తిమ్మకవి సర్వలక్షణసారసంగ్రహములో నున్నది. అది పద్య కావ్యము.

టకుఁ బూర్వమో, పరమో వచనములై యుండవలయును. లక్షలకొలఁది జనులకు వినోదము కల్పించుచున్న వీని కథా చమత్కారము మనోహరముగనుండును. కొన్నికథలు స్త్రీలును, పిన్నవాండ్రును జదువుట కనువుగాకుండ దుర్నీతి బోధకములుగఁ గాన్పించెడిని.

వీనితో సమముగ భక్తవిజయము, కాశీమజిలీలు నను గొప్ప వచనగ్రంథములు వ్యాప్తిలో నున్నవికాని, యిందలి కథలు కొన్ని ప్రాచీనములైనను సమకూర్చి ముద్రించిన దిటీవలయైనట్లు తెలియుచున్నది. వీనియందలి పూర్వకథలు కొన్ని వృద్ధపరంపరగ వాడుకలోనున్నవి.

అనేక కథలవలెనే మన సంస్కృత పంచతంత్ర కథలును, చిలుక హంస కథలును, అరేబికు భాషలోనికిఁ బరివర్తించుకొనిరి. పంచతంత్రకథలు *'ఫేబిల్సు ఆఫ్ బిద్పై (పిల్పై)'' అని యైరోపాభాషలలోనికి వెడలినవి. పంచతంత్రమునందలి "విద్యాపతి"యే "బిద్పై" యయ్యెను. ఇది మనకు ముదావహమైన విషయముకాదా?

పైనఁ జెప్పినవచనకావ్యములు 17, 18 శతాబ్దముల కంటెఁ బ్రాచీనములని ఋజువుచేయుటకుఁ గొంతచర్చ

---

* (1) దూబగుంట నారాయణకవి, (2) బైచరాజు వెంకటనాథుఁడు, (3) కంll వీరేశలింగము, (4) చిన్నయసూరి, (5) శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి, (6) కొకొండ వేంకటరత్నం పంతులు మొదలగువారు ప్రాసిరి.

యవసరము. ఉపపత్తులఁ జూపుట యగత్యము. అట్టిచర్చ యిట్టిచరిత్రగ్రంథములయందు వీలులేదు. ఐనను జదువరుల తృప్తి కొఱకొక్కయుదాహరణముఁ జూపుచున్నాను. భారత సావిత్రి యను చిన్నవచనగ్రంథము చాలప్రాచీనమైనదనియు, 15వ శతాబ్దమునాఁటికే తెలుగులో వచనగ్రంథము లారంభ మయ్యెననుటకు నీకింది సాక్ష్యము చాలియుండును.

విశ్వనాథరాయనిస్థానాధిపతి తనరాయవాచకములో "కర్ణాటకగాజులదినచర్య" యనుశీర్షికక్రింద నీవిధముగ వ్రాసి యున్నాఁడు.

" విద్యానగరమందు వీరనృసింహరాయలవారు బ్రాంహ్మముహూర్తాన లేచి ఆరాధ్యులునామావళులున్ను, అధ్యాత్మసంకీర్తనములున్ను, పాండవగీతలు, భ్రమరగీతలు, గజేంద్రమోక్షము, భారతసావిత్రి, దధివామనస్తోత్రము, గం

గావతరణము **బద్దెనీతి(?) ఇవి మొదలైనవిన్ని నీతివైరాగ్య శతకం పురాణశ్రవణమున్ను రాజనీతు లన్నియువిని దర్పణా వనాలోకనాంతరం**" 12వ పుట, రాయవాచకము, పరి షత్పత్రిక. సం. 3, సం. 1.

దీనినిఁబట్టి వీరనరసింహునికాలమునాఁటికే (1500 క్రీ॥శ॥) మనభారతసావిత్రి పారాయణయోగ్యమై వాడుకలోనున్న ట్లున్ను, రాజులు దినచర్యారంభమునఁ బురాణవైరాగ్యము

కలిగి ధర్మబుద్ధిచేఁ బరిపాలన మొనరించుట కనువగు గ్రంథ పఠనము దినచర్యగ నొనర్చుకొనెడువారనియు స్పష్టముగఁ దెలియుచున్నది. కావున మన మెఱిఁగియున్నంతలో సుస్థిరముగఁ బ్రాచీనమైన దని సునిశ్చితముగ నిర్ణయింపఁగల తెలుగువచనకావ్యము "ఎల్లకర నృసింహకవి భారత సావిత్రి"యని పరిస్తుతము చెప్పవీలగుచున్నది.* ఇప్పటికే యాంధ్రభాగవతమును, సుబ్రహ్మణ్యకవి (?) యధ్యాత్మ రామాయణకీర్తనలును వ్రాసియుండిట్లు కన్పట్టుచున్నది.

---

*సంస్కృతములోఁగూడ భారతసావిత్రి యున్నది కావున నదియే వీరనరసింహరాయఁడు చదివించి యుండవచ్చు నని కొంద ఱనవచ్చును. కాని రాయవాచకములోఁ జెప్పినపుస్తకము లాసందర్భమున నన్నియుఁ దెలుఁగువే కనఁబడుచున్నందున నిదియుఁ దెలుఁగనుటయే మంచిదని తోఁచుచున్నది. సకారణమైన వ్యతిరేకనిదర్శనములు దొఱకువఱకు నిది సందేహాస్పద మని చెప్పవచ్చును.

దండకము లు.

నిర్ణీతమైన యొకగణముతో ప్రారంభించి ముగించుట దండక లక్షణముగ లాక్షణికులు నిర్వాచించి యున్నారు. భయము, క్రోధము, ఆశ్చర్యము, బీభత్సము నివి దండక రచనకు ముఖ్యవిషయములుగాఁ గనఁబడుచున్నవి. ఉద్రేక పూర్వకమైనభక్తికూడఁ జేర్చి స్తుత్యాదులుకూడ దండకము లుగా వ్రాయుట కలదు. గ్రంథస్థములనఁగా, కావ్యములలో వ్రాసిన దండకములు సాధారణముగా స్తుతిమాత్రములై యున్నవి. కొన్ని దండకములపేరులు వినినచో మనకు దండక ములు సాధారణముగా భయంకరవిషయములఁ జూచినప్పుడు ను దలంచి నప్పుడును గలుగుభావోద్రేకమున కనువైన ఛం దము గల కూర్పులుగా మనవా రేర్పఱచినట్లు పొడఁగట్టును. అందువలన క్రోధభయాశ్చర్యభీభత్సరసములే దండక వాఙ్మ్మ యమునఁ బ్రధానరసములుగఁ గనఁబడునను కొంటిమి. నృసిం హదండకము, ఆంజనేయదండకము, సూర్యనారాయణదండ కము, కనకదుర్గదండకము, కన్యకాపరమేశ్వరీదండకము దుర్గాదండకము, దేవీదండకము, నూకాలమ్మదండకము వీరాంజనేయదండకము. హనుమంతదండకము నిట్లే భయంక ర మైన దేవతలపై నెక్కువ దండకములుండును. "ఆరక్కసిన్ బట్టి, యాలంకిణిన్ గొట్టి, వాలంబునన్ జుట్టి, కూళందగ్గ గొట్టి," ఇట్లే భయంకరచర్యలు వేడిమాటలు, పుట్టెలహార

ములు, కలశాగోగములు, మహిషాసురమర్దనములు, వర్ణించుసు. ఇంక గొన్నిదండకములు వినుడు. గాలివానదండకము, దోపిడీదండకము, ధూమశకటదండకము, పీపుల్సుపార్టీ అగ్ని ప్రళయదండకము, పొగాకుదండకము, జమాబందీదండకము, మొదలగునవెక్కడఁజూచినను దొందర, యడాహుడి, గందరగోళము, ఆపత్తు, భయము, ప్రాణనష్టము, అధికారబాధ ప్రదర్శిత మగుచుండును. లేదాగాలివానచేఁ బెంకులురాలిన గలగలధ్వని వినఁబడుచుండును. కరణములదస్త్రములు, తుఱుకబంటోర్తుల కేకలు, పరుగులు, నివియే కనఁబడుచుండును. అంతేకాని సీతాదండకము. సావిత్రీదండకము, శకుంతలపరిణయదండకము, కృష్ణనిర్యాణదండకము, రామవనవాసదండకము నని వినఁబడవు. ఒకవేళ నెవ్వరైనప్రవాసినసదితప్పక యందలియుదేర్కికరమైననడతనే ప్రకటించునట్టియుండును. లేనియెడల దండకము నడవదు. రసోదయము సులభముగఁగాదు. భావానుగుణ్యమైన భాష, నడకయుండదు. ఈ తత్వము నెఱిఁగి వ్రాసిన దండకములు రసవంతములు, ఎఱుఁగక వ్రాసినవి నీరసములు ననవచ్చును.

ఇవిగాక భక్త్యృంగారములుకూడ దండకములలోఁ గానవచ్చుచున్నవి. నన్నయభట్టారకుఁడు భారతమునం దారణ్యపర్వములో నర్జునుఁడు పరమేశ్వరస్తోత్రము చేయుటయందొక దండకమును వ్రాసియున్నాఁడు. తరువాత కవులు

కూడ స్తోత్రసమయములయందు దండకములు పురాణముల యందును, ప్రబంధములయందును వాడియుండువచ్చిరి. ఇవి సాధారణముగా భక్తి ప్రతిపాదకములు.

ఇవిగాక విచిత్రమైన కొన్ని శృంగారదండకములు కానవచ్చుచున్నవి. వీనికి భోగినీదండక ముదాహరణము. ఇది భాగవతమును రచియించిన బమ్మెర పోతనామాత్యుఁడు రచియించి సర్వజ్ఞసింగభూపాలునికిఁ గృతియిచ్చెనని కొంద అును – కాదు – పోతనామాత్యునివంటి విరాగి యీ దండ కము వ్రాయుటయేమి "మనుజేశ్వరాధములకు" తన నియ మమునకు వ్యతిరేకముగఁ గృతియిచ్చుట యేమి యని మఱి కొందఱును వాదించియున్నారు. దండకశైలి భాగవతశైలి ననుకరించుటచేతను, దండకముచివర నొక పద్యములో నిది పోతన్న విరచితమని యుండుట నిది పోతనకృత మనువారి కాధారములు. దండకములు సాధారణముగ లయప్రధా నములగుటను, అంత్యనీమయుతము లగుటను, దండకము లన్నియుఁ బోతన భాగవతశైలియండే యుండుననియు, కొన్ని తాళపత్రముద్రిత ప్రతులలోఁ జివరపద్యము కానఁ బడనందునను, ప్రథమపురుషలో నా పద్యముండుటను నది ప్రక్షిప్తమని ప్రతిపక్షులు నందురు. భోగినీదండకములోఁ జెప్పిన సింగభూపాలుని తలిదండ్రుల పేరులనుబట్టి చూడ వెలుగోటి వంశమునందలి సింగభూపాలు రిర్వురకు నీతఁడు

భిన్నుఁడైనట్లు కనఁబడుచున్నది. పైఁగా బోతన్నకాలము నకును వెలుగోటివంశమునంకలి సింగభూపాలునకును మనకుఁ గాలసామరస్యము కానవచ్చుటలేదు. కావున నీకథ యంతయు నసత్యమై సింగభూపాల పోతనామాత్యజీవిత ములు కళంకము లేనివనియు, వారికిని భోగినీదండకమునకును సంబంధమే లేదనియుఁ దెలుపుచున్నది.

ఒకవేళఁ బోతన్నకు సమకాలికుఁడయిన మఱియొక సింగభూపాలుఁడున్నను, దండకము కృతియిచ్చినది భాగవత మునకుఁ బూర్వమా? పరమా? అని విచారించినచోఁ బూర్వ మైనచో నొకకృతి యిచ్చినవానికి రెండవ దేల యీయ లేదు? పరమంటైనచో నట్టి దండకకృతి పోతన్నవంటి విరాగ మూర్తి కంటకట్టుటయే కాని మఱియొకటికాదు. నాకొకటి తోఁచుచున్నది. సింగభూపాలుఁడు సమకాలికుఁడుండి భాగ వతకృతి నీయకపోఁగా మఱియొక కవిచే నీ దండకమైన కృతి నిచ్చెనని పట్టుదలతోఁ జూపుటకు దీనిని సృష్టి యొనరింపఁ జేసి యుండవలెను. లేదా పూర్వులెన్వారైన నీ దండకమైలికి భ్రమపడి పోతన్నదనుకొని చివరపద్యమును దగిల్చియైన నుండవచ్చును. ఇది విచారణీయము. పరిశోధకుల కొకవింత వార తెలియఁజేసెదను.

ఇట్టి శృంగారదండకములు చాలఁగలవు. కథ, పాత్రలు సర్వము నిదేవిధము. భోగినీదండకము ప్రతికలే యనవచ్చును.

(1) పద్మావతీదండకము. ఇందు చంద్రకవి మైసూరు ప్రభువును, చామరాజపుత్రుఁడునగు కృష్ణభూపాలునిఁ బొగడి యుండెను.

(2) ఇట్లే పద్మనీదండకము నొకదానిని "సప్తసంతాన ధర్మైకనిస్తంద్రుఁ"డగు కూర్మేటి కొండరాజపుత్రుఁడగు రాయప్ప యను ప్రభువు లక్ష్మీశదాసుచే వ్రాయించెను.

(3) విద్యావతీదండకమును గణపవరపు వేంకటకవి రచియించెను.

(4) చంద్రాననాదండకమును నుదురుపాటి సాంబన్న తొండమాఁక రాజులపై వ్రాసెను.

(5) జగన్మోహినీదండకము. వెంట్లూరి ప్రభువును, విప్పర్ల గోత్రుఁడును, గారవంశజుఁడు కోనేరు భూశధపుత్రుండును, అగు చినరంగభూపాలుండు పాచ్చాహితంజాపురిపై దండెత్తి రంగభూపాలుఁ డెదిరించి జయించి నగరప్రవేశం బొనర్పఁజూచి వేశ్య ప్రేమించినట్లు తామ్ర అరుణాద్రికవి వ్రాసెను. Rentala, Vol. I. collection, Printed 1862.

(6) తాళ్ళపాకవారి శృంగారదండకము. Academy 1996. Mss.

ఇంక నెందఱు వ్రాసిరో. ఇవి యన్నియు భోగినీదండకమునకు నకళ్ళు. పదజాలము వేఱు. ఒకరాజు వాహ్యాళి

నెడలుట, మేడపైనుండి వేశ్యకన్య రాజునుఁ జూచుట, రాజులను మోహించుట, వేశ్యమాత మందలించుట, తుదకు వేశ్యబాలిక రాజును బెండ్లాడుట, వేశ్యమాత యేనుఁగు నెక్కుట, ఇదేకథ. ఇందుఁ గొన్నిముద్రితములు. చర్చనీయాంశమేమనఁగా? ఇందఱురాజుల కిందఱు వేశ్యబాలికలు సరిగ వాహ్యాళికి బయలుదేరినప్పుడు తటస్థపడుదురా? ఇన్ని చోట్ల నిదేకథ జరుగుట స్వభావమా? కాదు. కావున నీజాతి దండకములయం దితివృత్తము కల్పితము. ప్రయోజనాంతరాపేక్షచే నిట్లు మన పూర్వరాజులఁగూర్చి వ్రాసిరికాని యిది సత్యకథనము కాదని చెప్పవచ్చును. ఇట్లు కల్పించిన వివి యని మనము స్థిరపఱచినప్పు డీకల్పితగ్రంథముల కుపపత్తులఁ జూపవలసియుండును.

నేను సిద్ధాంతముగఁ జెప్పసాహసింపనుకాని నాకుఁ దోఁచిన విషయము లెఱుకపఱచెదను. పూర్వము రాజులను దానశీలురు, పరాక్రమవంతులు, సజ్జనులు నని వర్ణించినట్లే స్ఫురదూర్జితులనికూడ వర్ణింప మనకవులు పూనుకొనిరి. ఆజానుబాహువులుండుట, స్ఫురదూర్జితియగుట, తేజోవంతుఁడగుటయుఁ గూడ రాజలక్షణములో మనవారు చెప్పుచున్నారు. అందువలన నాయకులు తమ రాజుల స్ఫురద్రూపులని వర్ణించుట కీదండకములు వ్రాసిరి. వేశ్య ప్రేమధనసాధ్యమైనది. కాని ప్రేమ సాధ్యమైనది కాదు. ఇతర

కాంతలు నిర్వ్యాజ్యముగ నొకపురుషుని ప్రేమింపవచ్చును. కాని వేశ్య లట్లు ప్రేమించుట దుర్లభము. పడుచుతనమునం దున్న వేశ్య రాజురూపముఁజూచి ప్రేమించుటయు, వేశ్య మాత యెన్ని చెప్పినను వినక రాజునందే లగ్నమానసయై యున్నదనుటనుబట్టియు రాజురూప మత్యంతవర్ణనీయమైన దని చెప్పకయే తేలుచున్నది. మోహముండని వేశ్యకూడ మోహింపఁదగిన శరీరలావణ్య మన నవధిలేని లావణ్యమని మనకుఁ దట్టుచున్నది. ఇట్టి యత్యంతసురూపవంతుఁడగు రాజనుటకే యీ దండకకర్త లివి ప్రాసియుందురని తోఁచు చున్నది. "కాని మనరాజులెల్లరు వ్యభిచరించువారనికాని, వ్యభిచారము వర్ణనీయమైనగుణముగా నాకాలమున నెంచు నారనికాని యీ కథలు సత్యములనికాని" యీ దండకముల తత్త్వమును బరిశీలించిన వా రంగీకరింపరు. వ్యభిచార మేకాల మునందును దప్పే! అనేక భార్యాప్రియుఁడగు దశరథుని కాలమునందే రాముఁడను నేకపత్నీవ్రతుఁడు లేఁడా? మన పూర్వరాజులలో ననేకులు భోగపరాయణులై యనేకభార్యల గ్రహించుటవలన మనవారు వ్యభిచారము గుణముగా నెంచి నారనికాని, ఒకవేళ నెంచినను, అల్లించుట తప్పుగాఁదలం పక సిగ్గువిడిచి యీ నీతిమాలిన తమవర్తనములను గవ్వలకుఁ జెప్పి గ్రంథముల ప్రాయించుకొని మురిసి రనుకొనునంతటి మూర్ఖులనికాని తలంచుట తప్పా! ఆంధ్రకవులచరిత్రకర్త యిట్టి సిద్ధాంతము లొనర్చియుండె నది పరిత్యాజ్యము. ఈ

కాలమునందున్నట్లే యీకాలమునందును గొందఱు జారు లుండియుండవచ్చును. ఈ దండకములయందైన రాజువర్ణనములోఁ దప్పు కానఁబడదు. రాజనీతిజ్ఞులు రాజులకు భోగ భార్యలుండుటకూడ రాజ్యరక్షణార్థ మవసర మనువారు కలరు. కావున నీ దండకములు న్యాయమైన రాజసౌందర్య వర్ణనార్థమే పుట్టినవని తోఁచుచున్నది.

గ్రంథస్థములైన దండకములుగాక విడిగా సునిశ్చిత మైన కాలనిర్ణయమున్నది ముక్కు-తిమ్మన్న త్రిస్థలీదండక మొండు వినఁబడుచున్నది కాని గ్రంథముకానరాదు. నెల్లంకి తాతంభట్టు తన లక్షణగ్రంథములో భోగినీదండకము నుదా హరించినాఁడు. కావున నిది కృష్ణరాయనికిఁ బూర్వప్రదన వచ్చును. గణపవరపు వేంకటకవి చండవిద్యావతీదండకము, అడిదము సూరన్న రామదండకము, ఏనుఁగు లక్ష్మణకవి నర సింహదండకము, మదిన సుభద్రమ్మ శ్రీరామదండకమును వ్రాసిరి.* తరువాతఁ గ్రమముగా జనించినది, తిమ్మకవి "శతకదండకసత్కృతుల్ ప్రతిభ..." యనుటచే నింక ననేకులిట్టికృతులు వ్రాసినవి నశించినవి.

---

* భట్టు లక్ష్మీనరసింహకవి వ్రాసిన "రేచర్ల లక్ష్మీరాణీప్రతాపో దయ" మని మనుసోబుదార్ల లక్ష్మారాయఁడు మహమ్మదీయులతోఁ జేసిన యుద్ధము వర్ణితము. ఇవ్వుస్తాఁతో నల్లూరుఖిల్లా ముట్టడిచేసి జయించినకథ.

Rentala, Vol. 1. Collection.

V.R. NELLORE. D.P.R.I.

అనేక దండకముల కర్తలపేరులు తెలియవు. మటికొన్ని యాధునికములు. దండకములును శతకములవలెనే 16-వ శతాబ్దారంభమునుండియే వృద్ధినొందినట్లు కనఁబడుచున్నది.

ముఖ్యముగ భూతముల భయము పోఁగొట్టుట కొంజ నేయదండకము రాత్రివేళ నెల్లరు చదువుకొనుచుందురు. తక్కినవి వినోదప్రయనమున కుపయోగించెదరు.

అనేకార్థ గ్రంథములు.

—wwww★wwww—

వీనినిఁ గావ్యములనక గ్రంథములని పిలుచుచున్నాము.
కారణములఁ దెలియుఁడు. కావ్యములు పుట్టినకొలఁది
నూతనవిషయములఁ బ్రబదర్శించి తమ ప్రతిభను లోకము
మెచ్చునట్లు చేయవలెనను కోరిక కవులకుఁ బుట్టుటవలన
మన కనేకార్థకావ్యములు పుట్టి వానితోడనే యనేకానర్థ
ములుకూడఁ దెచ్చినవి. ప్రపంచము విపులపరిమితి కలది.
కవికి నూతనభావములకు, నూతనరంగములకు, నూతనవిషయ
ప్రదర్శనమునకు నెంతయేని యవకాశము కలదు. కొందఱు
పండితు లీసంగతి నెఱుఁగక కేవల శబ్దాడంబరమువలననో,
శబ్దప్రయోగవైచిత్ర్యప్రదర్శనముననో కావ్యములకు నవ్యత
కలుగఁజేసిరి. మొట్టమొదట కవిప్రణాసిన గ్రంథమునం దొక
చోట గ్రహచారవశమున నొకవాక్యమో, యొకపద్యమో
రెండుమూడర్థముల నిచ్చునది పడియుండును. అదివఱకుఁ
గావ్యములలోఁ నెక్కడనో యొకపద్య మచ్చతెలుఁగుపద
ములతోనే యుండుట కలదు. అదిమూచి పొన్నగంటి తెలఁ
గన్న కావ్యమంతయు నిట్లే యచ్చతెలుఁగు పదములతో
నేల వ్రాయరాదని యయాతిచరిత్రమును రచియించెను.
ఇట్టి కావ్యములు పట్టుదలతో వ్రాయుట నాకవులపాండిత్య
మును బ్రదర్శించి మనకాశ్చర్యమును, వారు కోరు నవ్యత

వారికిని సిద్ధింపకపోవు. కాని వారెంతపండితులైనను కావ్య గుణము కొంచె మీ పట్టుదల కావ్యములయందుఁ గ్రిందగుట సహజము.

సంస్కృతవాఙ్మయమునందు 7-వ శతాబ్దమువఱకు నిట్టి పట్టుదలకావ్యములు పుట్టినట్లు చరిత్రలలోఁ గనఁబడదు. కాని 7-వ శతాబ్దమునందు శ్రీధరసేనమహారాజు పోషణమున భర్తృహరి వ్రాసెనని చెప్పు భట్టికావ్యమునం దీదోషము ప్రారంభమైనది. ఇది వల్లభీభాషలో నున్నది. ఇందు శబ్దాడంబరము, శబ్దవైచిత్ర్యమును ప్రారంభమైనవి. ఇందు రామాయణకథ యిరువదిరెండు సర్గలలో వ్రాసెను. ప్రథానోద్దేశము సంస్కృత వ్యాకరణరూపములఁ ప్రదర్శించుటయే యగుట కావ్యగుణము లుప్తమైనది.

7-వ శతాబ్దమునందేయున్న భారవి తన కిరాతార్జునీయమునందు 15-వ సర్గలో నెన్నియో శబ్దాలంకారముల ప్రాసెను. దండికావ్యాదర్శమున కాదర్శమీసర్గ మనుట యతిశయోక్తికాదు. ఇందొక శ్లోకమునందు "న"కారము తక్క మఱియొక యక్షరము రాదు. సీతారామాంజనేయ ములయందిట్టి "నానీ - నున్నేనీనా" యను పద్యము లీగాలి తగులుటవలన బయలుదేరినవే. కొన్ని శ్లోకములయందు వెనుకకుఁ జదివిన నొకయర్థము, ముందునకుఁ జదివిన నొక

యర్థము, మొదటిపాదమే వెనుకకుఁ జదివిన రెండవపాద మగుట, యిట్టినేర్పులను జూపుచు వచ్చిరి.

మాఘకవి ప్రణీతమైన శిశుపాలవధయం దిట్టి వైచిత్ర్యము లనేకములున్నవి. ఇది పదియవశతాబ్దమునకుఁ బూర్వమే వ్రాయఁబడినది. కాని యిందుఁ గవిత్వము నీరసముకాక, కొన్నిచోట్ల ప్రశంసనార్హమై యున్నది.

నైషధీయముతోఁ బైకావ్యములు మహాకావ్యము లుగా మనపూర్వులు పరిగణించిరి. దండి కావ్యాదర్శమునఁ జెప్పిన ప్రసిద్ధకథ, నగరవర్ణనము, సముద్ర, పర్వత, ఋతు, సూర్యోదయ, కళ్యాణ, యుద్ధవర్ణనాదులీకావ్యములఁ దప్పక వర్ణించిరి. మన ప్రబంధములకు విన్నకోట పెద్దన్న యప్పకవు లీభిక్షము పెట్టిరి. ఇవి తప్పక మహాకావ్యములయం దుండి తీరవలెనను నియమమే మనవారి ప్రబంధములు పాడగుటకుఁ గారణమైనదని చెప్పియున్నాను. ఈ నియమము ననుసరించి నను నవ్యత చూపఁగలిగిన ప్రతిభ మన యిటీవలి ప్రబంధ కారులకు లేకపోయినదని మనము తలంపవలెను. పింగళి సూరన్న పైవర్ణనలన్నియుఁ దన ప్రభావతీప్రద్యుమ్నమునఁ జూపినను వర్ణింపవలసిన యవసరమునంద్రైన నవ్యతయు, ప్రయోజనమును బాగుగఁ గల్పించినాఁడు. కోటలు, కందకములు, ఆకాశమునకంటు మేడలు, పుష్పలావికలు, మన యిటీవలప్రబంధములయందు శబ్దములతోఁగూడ నరిగిపోయిన

నాణెములు. ఏమాత్రము నుపజ్ఞాసహితమగు ధోరణి కాన్పిం పదు. కొన్నికొన్ని పూర్వపద్యభాగములే యతుకులువేసి, మార్చి, సానఁబెట్టి, పద్యములు చెక్కఁదువచ్చిరికాని యూహించి వ్రాయలేదు. ఒక ప్రబంధమునందలి పరిఖ పాతాళమంటునట్లు లోతున్నదనిన రెండవప్రబంధకారుఁ డూరకొనునా? నవ్యత చూపవలెను. అందువలన నడుగున నున్న పాతాళమునందలి పాములఁ బైకిఁదెచ్చెను. ఇంకొకఁ డిదియే వారి కాకాశగంగస్వరూపమని పాతాళలోకవాసులు తలంచెదరని చెప్పెను. 9-వ॥ శ॥ కాశ్మీరదేశపు కవియగు రత్నాకరుఁడు హరవిజయమను నొకకావ్యమును రత్నాకర మంత వ్రాసెను. పొరబాటున కాళిదాసుని దని చెప్పినలో దయములో ఛందస్సుభేదములు చాలవఱకుఁ బ్రిదర్శించు టతో నాకర్త తృప్తినొందెను.

ఇఁక నవ్యతకు సాధనమేమున్నదని తరువాతకవులు తలపోయఁదొడఁగిరి. క్రీ॥ శ॥ 8-వ శతాబ్దాంతమునను న్న కవిరా జను బుద్ధిమంతుఁడు రాఘవపాఁడవీయమును వ్రాసెను. దీనితో నీపట్టుదలకావ్యముల కవధిచేకూరినదని చెప్ప వచ్చును. కవిరాజు పట్టాభిషిక్తుఁడయ్యెను. ఇతఁడు రాఘవ పాండవకథలను గలిపి వ్రాసెను. ఇట్టివాఁత ప్రపంచము నందు మఱియేభాషయందును వ్రాయుటకు వీలులేనిమాట నిశ్చయము. సీసమువలెవంగు సంస్కృతము కవిరాజునకుఁ

దిరిగినట్లే మన మెఱిఁగిన పింగళి సూరన్నకూడఁ దెలుఁగు భాషను దిద్ది యాతని పాండిత్యమునిఁ జూపియున్నాఁడు. 8-వ శతాబ్దమునందలి యీ కావ్యమునుఁజూచియే బహుశః మఱి 300 యేండ్లకున్న వేములవాడ భీమకవి యీ గ్రంథమును తెలుఁగులో వ్రాసియుండును.

నన్నయభట్టారకుఁడానఱకు రామాయణకథను రాఘవాభ్యుదయమనియు, పాండవకథను భారతమనియు వ్రాసియుండెను. బహుశః భీమకవి నవ్యతఁజూపి, నన్నయకంటె గొప్పవాఁడని రాజనుకొనవలెనని రెండు కథలు కలిసియున్న సంస్కృత రాఘవపాండవీయానుసారము భీమకవి తన రాఘవపాండవీయమును రచియించియుండును. ఈ యసాధారణ కావ్యము రాజు చూచినఁ దనకంటె భీమకవిపై ననుగ్రహము కలుగునని నన్నయ తలంచియుండును. ఐన నిది సత్య మనుటకు జనశ్రుతికంటె నాధారములు లేవు. పింగళి సూరన్న, అప్పకవి, అహోబలపండితులుమాత్ర మిది చెప్పుచున్నారు. ఇట్టి యపకీర్తివార్తలకు జనశ్రుతియేకాని పరిబలతరమగు శాసనాధారములుండనిమాట సత్యమే యైనను, నన్నయవంటి పాపభీతిగలకవి యిట్టిపని చేసెననుటకు మనసొప్పక యిది కొందఱు కాదనిరి. ఏమైననేమి? భీమకవి రాఘవపాండవీయము మనకుఁ జిక్కుటలేదు. బహుశః ఈ కావ్యము 11-వ శతాబ్దమున ననఁగా సంస్కృత రాఘవపాండవీయమును గవి రాజు వ్రాసిన 300 యేండ్లకుఁ బుట్టియుండును.

మన మెఱిఁగినంతలోఁ దెలుఁగులో నాదిద్వ్యర్థి కావ్యము పింగళి సూరన్న రాఘవపాండవీయమే. ఇది 1530 ప్రాంతమున రచియించెను.

ఇదిచూచి యాతని సమకాలికుఁడు సహాధ్యాయియు నగు రామరాజభూషణుఁడు హరిశ్చంద్ర నలోపాఖ్యానమను ద్వ్యర్థికావ్యమును, వసుచరిత్రమను శ్లేషకావ్యమును వ్రాసెను. హరిశ్చంద్రనలోపాఖ్యానమున శబ్దములకే వేఱర్థ ములు చెప్పుకొనిన నలచరిత్ర, హరిశ్చంద్ర చరిత్రలు వచ్చును. రాఘవపాండవీయమున కేవలము శబ్దము నొక్కదా నిని విరిచి చదువుటచేతనే రెండర్థము లేర్పడును. అందువలనఁ గొందఱు రాఘవపాండవీయమును మెచ్చుకొందురు. రామ రాజభూషణుఁడు కథలయందెంతో భేదమున్న నలహరిశ్చం ద్రోపాఖ్యానములఁ గలిపి యసమానార్థబోధకరంగములఁ గూర్చి వర్ణించిన ప్రతిభకుఁ గొందఱు "బలే" యందురు. నిజమున కీ రెంటియందును గవిత్వముకంటెఁ బాండిత్యమే యధికము. అట్లనఁజాల? కవిత్వమే లేదనవచ్చును. వసు చరిత్రమునందుఁ గవిత, గానము శ్లేషయొనర్చి రమ్యముగ వ్రాసెను. కాని కొందఱు లాక్షణికుల మతమువలన శ్లేష కావ్యము కావ్యమేకాదని తెలియుచున్నది. అప్రస్తుతమైన యర్థాంతరమువచ్చు శ్లేషకావ్యము వినుటకును, దాత్కాలి కముగ సుఖించుటకును కొంచెము పనికివచ్చినను సత్యకావ్య

స్వరూపమునకు దూరముగనుండుననియే చెప్పవచ్చును. దీనినిఁజూచి చంద్రికాపరిణయము, అచలాత్మజాపరిణయము మొదలగున వనేక శ్లేషకావ్యములు బయలుదేరినవి.

వీనికిఁ బిమ్మట ననేకార్థకావ్యము లనేకములు బయలు దేరినవి. వీనియందుఁ బాండిత్యమున్నది — ఓపికయున్నది — ధీబలమున్నది — పట్టుదల యున్నది — ప్రతిభకూడ నున్న దనవచ్చును. కాని ముఖ్యమైన కావ్యగుణముమాత్రము పూజ్యము. ఈజాతికావ్యములు సర్వాంగసౌందర్యవతియగు నారీరత్నమునకుఁ దిలకము లేనట్లుండవలసిన గుణము రసము మాత్రము లేకయున్నవి. ఇది మిక్కిలిశోచనీయము. రసాత్మకమైన యిట్టికావ్యములు వ్రాయువా గుండిన నదిపూజనీయమే! కాని యట్టిది కలుగుట దుర్లభము.

"రెండర్థములతో నేమివ్రాఁత? ఇదిగో! మూడర్థముల కావ్యము! ఇందు రాఘవపాండవచరిత్రములగు రామాయణము భారతములే గాక భాగవతపురాణమునుఁ గూడఁ గలిపి కట్టితిని చూడుఁడని 17 వ శతాబ్దమున మహామహోపాధ్యాయ ఎలకూచి బాలసరస్వతిపండితుఁడు రాఘవయాదవ పాండవీయ మను మూడర్థముల కావ్యమును రచియించెను.

18 వ శతాబ్దమునందు నెల్లూరి వీరరాఘవకవి కొంచెము పేరు తిరుగవేసి యాదవరాఘవపాండవీయము వ్రాసెను.

ఈశతాబ్దాంతమునసే కాఁబోలు వయ్యాగారి వీరభద్రకవి మఱియొక రాఘవయాదవపాండవీయమును రచియించెను. ఇంకొకబుద్ధిమంతుడు* నాలుగర్థములు వచ్చినట్లు నలయాదవరాఘవపాండవీయమును గూడ రచియించినట్లు తెలియుచున్నది. మఱియొకఁడొకరాజుపై నెనిమిదియర్థముల పద్యములు వ్రాసెను.

ఈజాతి కావ్యములతోఁ బోల్పఁదగినవి నిగోష్ఠ్య, శుద్ధాంధ్ర, యేకాక్షర, చిత్ర, బంధ కవిత్వాదులు. ఇవి 17, 18, 19 వ శతాబ్దములయందుఁ బెచ్చు పెరిగిపోయినవి. నిగోష్ఠ్యజానకీకళ్యాణము, నిగోష్ఠ్యనలచరిత్రము, దశరథరాజనందనచరిత్రము, అచ్చతెలుఁగురామాయణము, పరిబంధరాజవిజయవేంకటేశ్వరవిలాసము నిట్టివే. కడపటిగ్రంథము లక్ష్యలక్షణముల నేకీభవింపఁజేసిన చిత్ర, బంధ, యమక, గర్భ కవిత్వపూరితమైనది.

17 వ శతాబ్దములోఁ బోడూరి పెదరామకవి శివరామాభ్యుదయము వ్రాసి, శివకేశవులఁ గలిపెను. 19 వ శతాబ్దమున మంత్రిప్రెగడ సూర్యప్రకాశకవి కృష్ణార్జునచరిత్రమును వ్రాసెను. ఇంక ననేకశ్లేషయమకచక్రవర్తి బిరుద

---

* గునుకుటూరి వేంకటకృష్ణకవి (కోడూరి వెంకటాచలకవి మాకులుఁడు. See p. 308. D. C. of O. M. L.)

ములు, ప్రబంధసంబంధనిబంధన గ్రంథములును బయలు దేరినవి.

ఈ యనేకార్థకావ్యములను పండితోత్తములు లక్ష్మణకవి వంటి బుద్ధిమంతులు ప్రయోజనాంతరములకైకూడ నుప యోగించిరి. తమకుఁ గోపమున్నపురుషులను దిట్టుటకు వీలు కలిగించుకొనిరి. ఇఁతడు దమ్మన్నదొర యను వెలమదొర తనభూమి నపహరింపఁగా రామక్షేత్రము నపహరించిన రాన ణుఁడీదమ్మన యనియుఁ దాను రాముఁడననియు తనభూమియే సీతయనియుఁ గల్పించి రావణదమ్మీయ మను తిట్టుకావ్య మును గ్రహించెను. ఇందు రామాయణార్థమును, దమ్మన దొరకు దిట్లును రెండర్థములు వచ్చును.

ఇట్టిదే ఖిలకర్ణవిపాయనము. శ్రవణానందమునకు గులిమి తెడ్డీయ మని యొకకవి వ్రాసినట్లు, కవికర్ణరసాయన మునకు మారుపేరుగ నీఖిలకర్ణవిపాయనము బయలుదేరినది. ఇదికూడ శత్రువును దిట్టుటకే యుపయోగపడినది.

కావ్యలక్ష్మీ యీయనేకార్థకావ్యరచనమున నీవిధ ముగఁ దుదకు గాడిదవాలకములోనికి దిగి మనవాజ్మీయ చరిత్రమునందు శోచనీయమైన భాగముగఁ బరిణమించినం దులకు విచారింపవలసియున్నది. ఈ కడపటి గ్రంథము దురాత్మలగు ప్రభువులకు భయజనకములై సాధుహింస

లేకుండఁ జేయఁగలిగియున్నవి. కాని కావ్యవిమర్శనమునే మనసులోఁ బెట్టుకొనినప్పుడు నీచవాఙ్మయముగఁ బరిణమిం చుచున్నవని చెప్పవలసివచ్చుచున్నందుల కెంతయుఁ జింతిల్లు చున్నాను.

పిండిపోరులు లక్ష్మణకవికి జరిగిన యపకార మిప్పుడు మన మెఱుఁగము. ఆయపకారము చేసిన దమ్మనపై మనకా గ్రహ మొదవుటలేదు. కాని లక్ష్మణకవి యకృత్యము శాశ్వ తముగ నుండి దమ్మన దొరకంటె లక్ష్మణకవికే యెక్కువ యపకీర్తికరముగ నున్నదని బుద్ధిమంతులు తలంపకపోరు. విశ్వశ్రేయ మయినది కావ్యము — కాంతాసమ్మితమైనది కావ్యము – కాని భీమకవి వలెఁ గావ్యము లేమియు మిగులకుండఁ దిట్టుకవితలే మిగుల్చుకొనుట పరువుకాదు – ప్రఖ్యాతికాదు – వానికెప్పుడును గ్రంథనామము చెల్లినను కావ్యనామము చెల్లదుకదా!

శాస్త్రీయ గ్రంథములు.

—★—

తెలుఁగుభాషలోఁ బూర్వ మంతగా శాస్త్రీయగ్రంథములు (Scientific books) పెరుగలేదు. కొన్ని భాషాంతరీకరణమైనను దక్కినవి* సంస్కృతభాషనుండియే తెలిసికొనునా రనుకొందును. మనకు దొరికిన గ్రంథములను బట్టి చూడఁగా శాస్త్రీయగ్రంథములు సాధారణముగ రాష్ట్రిపాలన కనువైనవిగాఁ గన్పట్టుచున్నవి.

పావులూరి మల్లన్న.

ఇతఁడు రాజరాజనరేంద్రునకు నన్నయకు సమకాలికుఁడని కొంద అందురు. ఇది విచారణీయము. ఇతఁడు రాజరాజుచే నగ్రహారము (?) నందెను. ఇతఁడు జైనుఁడగు మహావీరాచార్యుఁడు సంస్కృతమున వ్రాసిన గణితసారసంగ్రహము ననుసరించి దశవిధగణితము లని పద్యరూపమున వ్రాసెను. దీనినే పావులూరి మల్లన్నగణిత మందురు. ఇందు

---

* "తెలుగుపండితులందఱు సంస్కృత మెఱిగినవారగుటను, శాస్త్రీయ గ్రంథములు జనరంజకములు గాకుంటను, భాషాంతరీకరించుకొనిరి. అరవవారు సంస్కృతమంతగా రానివారగుట మనకంటె నెక్కుడుగా శాస్త్రములు భాషాంతరీకరించుకొనిరి.

M. R. Kavi, Presidency College meeting. (అనిఉన్నది.)

క్షేత్రఖాత గణితాది ప్రకరణములు కరణముల కుపయోగ పడి పొలముల కొలతలకు మొన్న మొన్నటివఱకు నుపయో గించెడివారు. 40 సం॥రముల క్రితమువఱ కిది వీధిబడులలో నేర్పువారు.

మూలఘటిక కేతన.

ఇతఁడు విజ్ఞానేశ్వర మను ధర్మశాస్త్రగ్రంథమును పద్య రూపమున భాషాంతరీకరించెను. ఇతఁడు తిక్కనసోమయాజి సమకాలికుఁడు

భాస్కరుని కేతన.

ఇతఁడు భాస్కరమంత్రిప్రతిష్ఠాఁడనియు బహుశః తిక్కనపినతండ్రి యనియు నూహించుచున్నారు. ఇతఁడు కాదంబరియను గ్రంథము, రాజనీతిశాస్త్రమును (?) దెనిఁగించినట్లు నిదర్శనములు కనఁబడుచున్నవి. ఈ గ్రంథము చిక్కలేదు. బద్దెన, ప్రతాపరుద్రుఁడు, శివదేవయ్య, మడికి సింగనాదులుకూడఁ గొన్ని నీతిశాస్త్రగ్రంథములు వ్రాసినట్లు కన్పట్టును.*

మనుమంచభట్టు.

ఇతఁడు శాలిహోత్రుఁడు వ్రాసిన యశ్వశాస్త్రమును దెలుఁగుపద్యములుగ వ్రాసి కంపభూపతికిఁ గృతియిచ్చెను.

---

* Note about సకలనీతి సమ్మతము. (అని వున్నది.)

ఈకంపభూపతి యీబాబళునికొడుకు. ఎప్పటివాఁడో తెలియదు. బహుశః 15-వ శతాబ్దమువాఁడై యుండును. ఇట్టిద సహాదేవ పశుశాస్త్రము.[1]

పోలూరు గోవిందకవి.

ఇతఁడు భరతశాస్త్రమును దెలిఁగించి బుస్సన్నపాలు నకుఁ గృతియిచ్చెను. ఇతనికాలము తెలియదు. ఇంకొక భరతముకూడ క్రీ. శ. 1600 కు బూర్వమే రచియించినట్లు తెలియుచున్నది. గాన భరతశాస్త్రములపై ననేకగ్రంథము లిటీవలకూడఁ గొందఱు రచియించియున్నారు.

భీమకవిజోస్యము, సస్యానందము, రెట్టమతశాస్త్రము, సాముద్రికము, చరిగొండసింగన్నయజ్యోతిషరత్నాకరము నను కొన్నిజ్యోతిషగ్రంథములుకూడ భాషాంతరీకరించిరి. ఇవి వ్యాప్తిలో లేవు. రెట్టమతశాస్త్రము వర్షము, భూకంపములు, పిడుగులు, గ్రహములు, శకునములను, దెలియఁబఱుచు గ్రంథము. ఇది కన్నడమున రెట్టకవి క్రీ॥ శ॥ 1300 లో గ్రాసెను. దీని నయ్యలభాస్కరకవులు మఱేమూఁడువందల యేండ్లకుఁ బిమ్మటఁ దెలుఁగులో బద్యకావ్యముగ గ్రాసిరి. బహుశః తెలుఁగులోనికిఁ గన్నడమునుండి పరివర్తింపఁబడిన

---

(1) There are some more books. note. ధనుశ్శాస్త్రము etc., note.

(అని వున్నది.)

ప్రాచీనకావ్య మిదియొక్కటే యైయుండును. కొన్నికారణములచే శైవగ్రంథములుకూడఁ గొందఱు పరివర్తించిరి.

వేరుసోముల గణపయ్య.

ఇతఁడు వాస్తుశాస్త్ర మనఁగా గృహనిర్మాణమును గూర్చి యొకపద్యకావ్యమును వ్రాసెను. ఇంకఁ గొన్ని వాస్తు గ్రంథము లున్నట్లు తెలియుచున్నది.

భైరవికవి.

16-వ శతాబ్దప్రాంతముల నీతఁ డొకరత్నశాస్త్ర మును నవరత్నపరీక్షగ్రంథమును రచియించెను. ఇందు రత్నముల పేర్లు, లక్షణము, గుణదోషములపరీక్ష వివరించినాఁడు. ఇది కూడ రాజులయుపయోగమునకై వ్రాయఁబడినదే. అగస్త్య ముని ప్రణీతమైనదానికిఁ దెనిఁగింపు.

కామశాస్త్రము.

ఎఱ్ఱయకవి కొక్కోకమును, నెల్లూరి శివరామకవి కామకళానిధి యను గ్రంథమును వ్రాసిరి. ఇందు స్త్రీపురుష భేదములు, స్వభావములు, రతిరహస్యములు, మందులు మొదలగునవి వర్ణించిరి. నెల్లూరి శివరామకవి తనగ్రంథమును శివాజీతమ్మని మనుమఁడగు జయసింహునకు గృతియిచ్చెను. కావున నతఁడు 17-వ శతాబ్దము లోనివాఁడు.

ఈ నడుమ పాశ్చాత్యశాస్త్రీయగ్రంథము లనేకములు సులభమైన వచనములో వ్రాయఁబడినవి. పరవస్తు రంగాచార్యులుగారు మొదటఁ గొన్ని ప్రకృతిశాస్త్రగ్రంథములు రచియించిరి. పిమ్మట శ్రీకందుకూరి వీరేశలింగము పంతులుగారు జంతుస్వభావచరిత్రము. జ్యోతిశ్శాస్త్రము మొదలగు గ్రంథముల రచియించిరి. ఇటీవల వ్యవసాయము, పరిశ్రమలు, రసవాదశాస్త్రము, జంతువృక్షభూగోళశాస్త్రములు, ఆర్థికశాస్త్రములునుగూడఁ జాలవఱకు భాషాంతరీకరించిరి. రాజ్యాంగశాస్త్రము, జీవశాస్త్రము, ఆరోగ్యశాస్త్రము, పాకశాస్త్రము, సంగీత వైద్యశాస్త్రములయందు ననేకగ్రంథము లిటీవల భాషాంతరీకరింపఁబడినవి. ఈ శాస్త్రీయగ్రంథరచనమునకు ద్రోణంరాజు వేంకటాచలపతిశర్మగారు, ఆంధ్రభాషాభివర్ధనీసంఘము, విజ్ఞానచంద్రికాగ్రంథమండలి వారును జాల పట్టుదలతోఁ బనిచేసిరి. ఈ గ్రంథరచనమునకు ముఖ్యమైన యూటంకము పారిభాషికపదనిర్ణయము. ఇదియే యీ గ్రంథాభివృద్ధి కాటంకముగనున్నది. తెలుఁగులోనే యీ శాస్త్రములు బోధించుట కేర్పడినప్పుడింక నిట్టి గ్రంథములు వృద్ధియగునని చెప్పవచ్చును. వైద్యవాఙ్మయముకూడ నున్నది.

—+ :O: +—

అనుబంధము.

ఆంధ్రులు, సంస్కృతవాఙ్మయము.

సీ॥ చదివిరా ఋగ్యజుస్సామముల్ భూమ్యభ
స్సువరాదిలోకముల్ సుతులుముట్టు
మెదపిరా పెదవి గుంభితమృదుస్తుతిపాఠ
సల్లాపముల నల్లఁ జాళ్ళ గఱుఁగు
తలచిరా క్షేత్రయాత్రలు సేతుకాశికా
గంగోత్తరలకు మూడంగ లీడు
నిలిచిరా సత్కర్మనియతి న్మహాధ్వర
కాండంబు పుండరీకంబుఁ దట్టు

గీ॥ పఱచిరా పంచపాళి దర్భాసనములు
ముక్కుమూఁతల సరిపుత్తు రొక్కజాము
భళిర యీపాటి పరిపాటి తెలుఁగునాటి
నైదికునితోటి యేమేటి వచ్చుసాటి ॥

(తెలుఁగునాఁడు.)

ప్రాచీనాంధ్రవాఙ్మయచరిత్రముతోఁ బరవాఙ్మయ
ముబఁబోల్చుకొనుట యెంతయగత్యమో పరవాఙ్మయము
నందు మనయాంధ్రు లొనర్చిన యభివృద్ధిని గమనించుటయు

నంతయగత్యమే! ఆంధ్రులు ప్రపంచనాఙ్మయము నెట్లు పోషించిరో చూచుకొనినఁగాని యాంధ్రవాఙ్మయచరిత్రము సంపూర్ణము కానేరదు. ఆంధ్రేతరు లాంధ్రనాఙ్మయము నెట్లు పోషించిరి? ఆంధ్రు లితర వాఙ్మయముల నెట్లు పోషించిరి? యను విషయములు సంపూర్ణముగఁ బరిశోధింపవలసి యున్నది. ఆంధ్రులగు పాలకురికి సోమనాథుఁడు, నారాయణ భట్టు మొదలగునారు ప్రాసిన కన్నడ వాఙ్మయము, కీ॥ శే॥ శ్రీ కెంటూల వేంకటసుబ్బారావుగారు, సి. వి. నరసింహా రావు పంతులుగారు మొదలగువా రాంగ్లేయవాఙ్మయచరి త్రము నెట్లు పోషించినది, మనము విచారించినప్పుడే మన వాఙ్మయచరిత్రము సంపూర్ణమగును. మహారాష్ట్రులగు చిదం బరకవి, రఘునాథ భూపాలుఁడును, ద్రావిడులగు త్యాగరాజ మొదలి, అప్పావు మొదలియారును, ఆంగ్లేయులగు బ్రౌను, మెకంజీలును, మన వాఙ్మయమున కొనర్చిన మేలు మఱువ రానిది. ఇన్నివిధముల మనము మన వాఙ్మయచరిత్రమును జర్చించుకొనవలసియున్నది. ఈ పనులన్నియు నీ చిన్నచరి త్రమునందు నేను విన్నవింపఁ దలంపలేదు. కాని తెలుఁగు భాష కత్యంతసన్నిహితసంబంధముండి జన్యజనకసంధమే యనవచ్చును — యనేకవిధముల మన వాఙ్మయమునకు మాతృస్వరూపముగ నున్నది సంస్కృతము. ఈ సంస్కృత వాఙ్మయము దేశభాషలలోనికి మారుటకు బ్రాహ్మణులు ప్రత్యర్థులుగానుండిరని యొకటిరెండు చోట్ల మనము వారినిఁ

బేకొ-నియున్నాము. ఈ నిందలో సత్యమైనభారము బ్రాహ్మణులయం దున్నదియు లేనిదియు ననుమానాస్పదముగ నున్నను, మనము బ్రాహ్మణులనే నిందించుటవలన లాభములేదు. దేశభాషల యభివృద్ధి శ్లైణ్యములకుఁ బ్రజలకంటె బ్రాహ్మణులెక్కువ స్తుతులకు నిందలకు నర్హులు కాఁజాలరు. బ్రాహ్మణధర్మము బౌద్ధజైన మతాక్రాంతమై యాత్మరక్షణార్థము శంకరజననమునకుఁ బిమ్మటఁ గొంత చెడినమాట సత్యము. లోకముకొఱకు భిక్షకుఁడై స్వార్థత్యాగియైపోయిన బ్రాహ్మణుఁడు స్వార్థపరత్వమునకు దిగిపోయినది వాస్తవము. కాని యిది నిందార్హమైనదికాదు. బ్రాహ్మణుఁడు పూర్వాచారపరాయణత్వమునఁ దనమతము నాశనమగునను భయమున వేదశాస్త్రపురాణములఁ బవిత్రముగ నెంచి వాని నితరులపరముచేయుట కిష్టపడకపోయెను. ఇది స్వార్థపరత్వముచేఁ బ్రారంభమునఁ జేయలేదు. పాపురుల కీయాస్తినిచ్చిన పాడుచేయుదురని భయపడి బ్రాహ్మణుఁడట్లొనర్చెను.* దీనిఁ బూర్వకాలమునందే బ్రాహ్మణులలో భిన్నాభిప్రాయములు కలిగినవి. సంస్కృతవాఙ్మయమును దేశభాషలలోనికిఁ దేవచ్చునని కొందఱు, తేరాదని కొందఱు తగవులాడియుండవలెను. కొందఱు రాజసేవ నంగీ

---

* ఇప్పుడు వేదములయర్థము పంచములు సహితము చదువుకొని గ్రహింపవీలున్నది. ఇఁక బ్రాహ్మణుల నేల నిందింపవలెను?

కరించి తెలుఁగులోనికిఁ బురాణముల భాషాంతరీకరించిరి. కొందఱు వేదరక్షణ మొనర్చుఁ (బూర్వాచారపరాయణులై) యుండిరి. వీరే నియోగులు (Liberals) వైదికులు (Conservatives) నని గానురాను వేఱుపడిరని యూహింప వచ్చును. తన సోదరుల నియోగులఁజేసి, కొందఱిఁ బామరుల కర్పించి, తాను వేఱుగ వేదరక్షణ మొనర్చుచున్న బ్రాహ్మణుఁడు నింద్యుఁడు కాఁడు.

ఈ వైదికాచారసంపదగల బ్రాహ్మణులేగాక యనేకాంధ్రులు సంస్కృతవాఙ్మయమును బోషించుచు వచ్చిరి. ఆంధ్రదేశమునం దాంధ్రులొనర్చిన సంస్కృత వాఙ్మయాభివృద్ధి నించుక పరిశీలించెదముగాక !

ఆర్యుల పవిత్రవాఙ్మయము వేదములు, తదంగములును విషయము వివరింపనక్కఱలేదు. దక్షిణహిందూస్థానమున రాజులు చిరకాలమునుండి రాజ్యములు స్థాపించినప్పుడు పామరజనసంకీర్ణములగు జనపదములయందు మతము, నాగరకత, జ్ఞానము ప్రబలుటకు బ్రాహ్మణుల రావించి వారి కగ్రహారములిచ్చి వేదవిదులఁ బోషించినట్లు వేలకొలఁది శాసనములు సాక్ష్యమిచ్చుచున్నవి. ఆంధ్రదేశమునందలి వేదవిదుల యాచారములు, మతము, వేదస్వరము, దయాసత్యశౌచములును భరతఖండమునందైన మఱియొకచోటఁ జూచుట దుర్లభమనుట సాహసముకాదు. ఇప్పటికి నాకైతే

నిలువఁబడియున్నదని చెప్పవచ్చును. వేదవిదులు జడబుద్ధి కలవారని నన్నయకూడ వచియించియుండెను. కాని బ్రాహ్మణులు వేదరక్షణ మెన్ని వేలసంవత్సరములనుండియో నేటికినిఁ జేసికొనివచ్చుచున్న విషయము మానవశక్తి కతీతమైనదని మనమంగీకరింపక తప్పదు. యుగములనుండి వ్రాయకుండ శ్రుతిచేతనే వేదముల రక్షించుచున్న బ్రాహ్మణుని పట్టుదల, వాఙ్మయప్రీతి, స్వార్థత్యాగమును వినిన పరజాతుల వారు కొయ్యఁబారిపోవుచున్నారు. బుద్ధినిఁ బరీక్షించుటకు మానవచరిత్రమునం దింతకంటె నాశ్చర్యకరమైన విషయము లేదనవచ్చును.

ఆర్యావర్తమునందుఁ బెద్దలయస్తికలవలె మనపూర్వ పవిత్రవాఙ్మయమును వ్రాయకుండఁ జదువుచు నేటికిని రక్షించుచుఁ బ్రపంచమంతట నేటికిని మన ప్రాచీననాగరకతను వెల్లడించుచున్న బ్రాహ్మణధర్మము నెవ్వరు శ్లాఘింపకుండ నుండఁగలరు? మన మన్నిదేశములయెడఁ బితృస్థానమును వహించుట కీవేదములే కారణము. వేదములకంటెఁ బ్రాచీనగ్రంథము లీప్రపంచమున లేవు. ఎంతకాల మాంధ్రదేశమున వేదము లింకను బఠించువారు బయలుదేరుచుందురో – అంతవఱకును మన యాంధ్రుల వాఙ్మయప్రీతి యక్షరమైయుండును. వేదవిదులందఱు మరణించినను – ఒక్కవేదపఠకుడైన మిగిలియున్నంతకాలము, ఆంధ్రదేశము బ్రాహ్మణ

శూన్యము కాలేదని - కానేరదని - మనము నిశ్శంకతోఁ బలుకవచ్చును. ఆర్యావర్తపు నాగరకతకుఁ గారణములైన వేదములను రక్షించుచున్న బ్రాహ్మణులయెడ లోకము కృతజ్ఞతను జూపుచునేయున్నది. బ్రాహ్మణుఁడు లేనిది యార్యావర్తమున నెన్నానికి నొక్కయడుగైన సాగదు. ఇప్పటికిని బ్రాహ్మణుఁడే యార్యావర్తమున సత్యమైన ప్రభుఁడు. ఆంధ్ర బ్రాహ్మణులు పరులకంటె వేదము మంచి స్వరముతోఁ జదువఁగలరని కీర్తిగనిరి. ఇది యాంధ్రులు గర్వపడవలసిన విషయము. వంగ మహారాష్ట్ర కాశీదేశములయం దాంధ్రబ్రాహ్మణులకున్న గౌరవము మఱియెవ్వరికిని లేదనవచ్చును. ఋషుల కాలమునాఁటి బ్రాహ్మణధర్మము, దయ, సత్యము, శౌచము, నిరపాయజీవనము, వృత్తిరాహిత్యము, ఐహికవాంఛావైముఖ్యము, వేదవిక్రయములేమి, ధనాగమముకాని, గౌరవము కాని లేకపోయినను దానియందిప్పటికిని బ్రాహ్మణులుచూపు గౌరవము, పరమార్థచింత, యివి గ్రంథములయందాదర్శ వాక్యములుగాఁ గాక మనుజులయందుఁ జూడవలెనన్నచో స్వల్పముగనైన బ్రాహ్మణునియందే తేజోవంతములై ప్రకాశించుచున్నవి. ఋషులనాఁటి బ్రాహ్మణధర్మ మేమైన మిగిలియున్నచో - దాని లేశమునైనఁజూచి యీ కలియుగమున మనము సంతసింపవలెనన్నచో - మన యాంధ్రదేశమునందలి సప్తగోదావరుల నడుమనే యిప్పటికినిఁ జూడఁగలమనుట దేశాభిమానముచేఁ జెప్పుగర్వోక్తి కాదు. ఓ బ్రాహ్మణ

ధర్మమా! ఓ వైదికవిద్యాలక్ష్మీ! యని పిలిచిన "నూఁ" యని హీనస్వరమున నిప్పటికైనఁ బ్రత్యుత్తరము గోదావరీతీరముననే వినఁగలమనుట యతిశయోక్తికాదు.

ఈ వేదరక్షకులను వైదికబ్రాహ్మణులందురు. వీరిల్లోఁ గొందఱు రాజసేవ నంగీకరించి పూర్వము నియోగులైపోయిరని వైని మనవిచేసియున్నాను. రాజులకు మంత్రులైన నియోగిబ్రాహ్మణులలోఁ బ్రధములు వేదాచారసంపన్నులై తమ తల్లిశాఖయగు వైదికసంఘమును భక్తితోఁబూజించుచుండినట్లు చరిత్రలు సాక్ష్యమిచ్చుచున్నవి. ఇప్పటికిని నియోగులు వైదికుల ననేకుల దానధర్మములచేఁ బోషించుచున్నారు. ఈ మంత్రులసాహాయ్యమున ననేక బ్రాహ్మణులు పూర్వము రాజులకడ నగ్రహారములు పొందుచుండిరి. ఆము ష్మికక్షానప్రియులగు వైదికులయెడ నియోగులు భక్తినిఁ జూపిరనుట కాత్మవంశేములకు లాభమునైనఁ జూడకుండ వైదికులకే యగ్రహారము లిప్పించిన నిదర్శనము లనేకములున్నవి.* నియోగులలోఁ బురుషులు దానభాస్కరు

---

* ఈ విషయమును ప్రసిద్ధ న్యాయవాదులగుటచే లౌక్యబ్రాహ్మణులైపోయిన వైదికులగు శ్రీ పెద్దిభొట్ల వీరయ్యపంతులుగారు కృష్ణాపత్రికలో (1919) వ్రాసిన వ్యాసమును జూడుఁడు.

"పూర్వము హిందూదేశమును పాలించిన రాజులు చాలవరకు బ్రాహ్మణేతరులైయున్నారు. వారివద్ద మంత్రులుగనుండిన బ్రాహ్మణులు లౌకికులుగనుండిరి. వారిలోఁ చేరినవారే నియోగులు. కేవల వేదశాస్త్రాధ్యయనముల

లని, శ్రీ లన్నపూర్ణ లనియు, ఖ్యాతిని గడించిన వా రనేకులున్నారు. ఏ ప్రబంధము చూచిన నిట్టినారివర్ణనములే కానవచ్చుచుండును. కాని క్రమక్రమముగా నియోగుల యందు బ్రాహ్మణాచారములు, బ్రాహ్మణధర్మములును క్షీణించి, క్షత్రియుల స్నేహముచే క్షాత్రచిహ్నములు, రాజ సము నంకురించినవి. ఇందువలననే బ్రాహ్మణుఁడు వృత్తి నవలంబింపరాదని పూర్వాచారపరాయణులు పోరాడిరి. నియోగులు సంస్కరణప్రియులై రాజుల స్నేహముచేతను బ్రిజలసంబంధముచేతను దేశభాషలయందుఁ బ్రీతిఁ జూపి, జనసామాన్యమునందు విద్యావ్యాప్తి నొనరించిన యుదారస్వ భావులు. ఇప్పటి గ్రామ్యవాదులు విద్యావ్యాప్తినిఁ గోరి గ్రాంథికభాషను సులభముచేయఁ గోరుచున్నట్లే నన్నయభట్టు సంస్కృతవాఙ్మయమును దేశభాషలలోనికి దింపి విద్యా వ్యాపనమునకు సాయపడెను. దేశభాషలలో నీతులు గఱపిన బుద్ధుఁడు మొదటినాడుకభాషావాది యనియు, నన్నయభట్టు తెలుఁగు వాడుకభాషావాది యనియుఁ జెప్పవచ్చును. కాని వారెవ్వరును నియమసహితముగ గ్రంథములు వ్రాయుమన లేదు. కానున నన్నయభట్టు మొదటి ప్రసిద్ధ తెలుఁగుకవి. ఇంతటినుండి రాజసేవాపరాయణులగు వైదికబ్రాహ్మణులే నియోగులై, దేశభాషలయందు వాఙ్మయము నభివృద్ధిచేసిరి. ఈవిషయమును పరిషత్సభాధ్యక్షు లగు శ్రీమహోపాధ్యాయ

యందు కాలము గడిపినవారు వైదికులు. మంత్రులుగనుండిన నియోగులెంత వరకు నర్హులైన వైదికులకే యీనామముల నగ్రహారములను రాజులచే నిప్పిం చుటకు సహకారులుగనుండిరి, గాని వారు స్వార్థపరత్వముతో సంచరించిన వారు గారు." 6 పుట. కృష్ణాపత్రిక. 16-8-1919.

వేదము వేంకటరాయశాస్త్రిగారుకూడ వారిసహజౌదార్య బుద్ధితో నంగీకరించి, యధ్యక్షపీఠమునుండి నెల్లూరిలోఁ బ్రీతిం టించియున్నారు. [1]ఇంక నైదికులు వేదరక్షణమేగాక శాస్త్రములు, వేదాంగములు, కావ్యములను బఠించి, మీమాంస, వేదాంత, తర్క, వ్యాకరణశాస్త్రముల మధించి యనేక వ్యాఖ్యానగ్రంథములు రచియించి సంస్కృతభాషను బోషించి కీర్తిఁగొనినారు.

నాగార్జునుఁ డాంధ్రుఁడు.[2] ఉత్తరరామచరిత్రమును వ్రాసిన భవభూతి, కృష్ణకర్ణామృతములు వ్రాసిన లీలాశుకుఁడు,కృష్ణలీలాతరంగిణి వ్రాసిన నారాయణతీర్థులు మొదలగు ప్రాచీనమహాకవులాంధ్రులని చెప్పుచున్నాను. జగన్నాథపండితరాయలవా రాంధ్రులనియు, వారియింటిపే రుపదిష్టవారనియు వినియున్నాను. పండితరాయలు వా ररబ్బీభాష

---

(1) నన్నయోపజ్ఞమైన యాంధ్రభారతిని "Italian of the East" "దేశభాషలందుఁ దెలుఁగులెస్స," ఇత్యాద్యాభాణికఫణితనుగా దేదీప్యమానదివ్యమంగళసుధామూర్తింగావించినవారు నియోగిబ్రాహ్మణులు. కృతజ్ఞతలేనివారికి పురోవృద్ధియుండదు గావున భాషకు బలుపుఁగోరి వారిని ఇటభావించితిని. ఆ యమాత్యుల సిఫారుసుచేత కిరీటియే దేశభాష లన్నిఁటిలోను మనభాషకే కిరీటమిడినాఁడు; అనఁగా కిరీటధారియైన కృష్ణరాయఁడు తెనుఁగునకే "లెస్స" పలుకు పలికినాఁడు. ఆ కిరీటముం దాల్చిన యాత్రని యాస్థానియందు ఈమనయమ్మ ఏమహిమయం దుండెనో వెండియు మనము మనయమ్మను తేవలదా!" 99 వ పుట, సం. 8. సంపు. 1, 2, పరిషత్పత్రిక.

కుమారిలభట్టు, జయదేవుఁడు, (అని ఉన్నది.)

(2) Write who is Nagarjuna and why an Andhra. (అనిఉన్నది)



1148

నుండి జయపురమునసాహారాజావారి యాదరణమున జ్యామితి (Geometry) రేఖాగణితమును వ్రాసియున్నాను. ఇందు జ్యామితిలోఁ బోయిన గ్రంథములఁ బూరించియుండిరఁట! ఇది ప్రపంచగణితశాస్త్రచరిత్రమునకు బోషకముగ గణిత శాస్త్ర పరిశోధకులు చూడవలసియున్నది. దీనిప్రతులు విశాఖపట్టణమండలమున దొరుకుచున్నవి. కృష్ణదేవరాయలు సత్యభామాపీఠికనము, రసమంజరి మొదలగు గ్రంథములే కాక కొన్ని సంస్కృతనాటకములుకూడ రచియించినట్లు వినఁబడుచున్నది.*

మనయాంధ్రులు వ్రాసినకొన్ని వ్యాకరణభాష్యములు ముద్రితములై ప్రసిద్ధములు గాకపోయినను గాశీవిద్యాలయములయం దద్భుతగ్రంథములుగాఁ బఠించుచున్నారని వింటిమి. ఈశాఖాబ్రాహ్మణులు సంస్కృతభాషకుఁ జేసినసేవ మెచ్చఁదగినది. సంస్కృతమున శ్రీనాథుఁడు నైషధవ్యాఖ్య వ్రాసెనని యు, వేమారెడ్డి, సర్వజ్ఞసింగభూపుఁడు, కాటయ వేమారెడ్డి మున్నగురాజులును, నాదింట్లగోపన్నవంటిమంత్రులును గూడ సంస్కృతమున నాటకములకు వ్యాఖ్యలు మొదలగునవి వ్రాసి రనియు వింటిమి. వేమభూపాలుని అమరు

---

* See "Neglected Emperor Poet" by G. Harisarvothama Rao and "Mile stones of Telugu Literature" "Kristnaraya." by Subramiah Pantulu.

కావ్యము, మల్లినాథసూరివ్యాఖ్యానములు, మున్నగునవెన్నియో కనఁబడుచున్నవి. సంస్కృతవాఙ్మయపరిశోధకులాంధ్రిదేశస్థసంస్కృతవాఙ్మయచరిత్రిమును, సంస్కృతకావ్యములు, వ్యాఖ్యలు వ్రాసిన పండితకవిజీవితములనువ్రాసి యొకపెద్దగ్రంథముగాఁ బ్రకటింపవలసియున్నది.

వేదవేదాంగవేత్తలు, వేదాంతులు నగువైదికబ్రాహ్మణులు తమ బ్రాహ్మణధర్మములను విడిచి యిప్పు డాంగ్లేయభాష నభ్యసించి వృత్తి నవలంబించి, రాజసేవకులై నియోగులై పోవుచున్నారు. పూర్వము బ్రాహ్మణులకు రాజపోషణ ముండెడిది. ఇప్పుడు తగ్గిన దనవచ్చును. దేశకాలపాత్రముల ననుసరించి జరుగుచున్న యీ మార్పులకును, ఋషుల కాలమునాఁటి వైదికధర్మములకును వ్యత్యాసము మనవాఙ్మయమునందే చిహ్నితమైయున్నది. ఆలేశములున్న బ్రాహ్మణులు కనఁబడినప్పుడు మనప్రస్తుతస్థితికిఁ గడుపు చెఱువగుచున్నది. ఒక ప్రసిద్ధపత్రికాధిపతి చెప్పినట్లు* "బ్రాహ్మణుఁడే యార్యావర్తమును రక్షించెను. బ్రాహ్మణుఁడే యార్యావర్తమును భక్షించుచున్నాఁడు." అనఁగా నాముష్మికదృష్టిగల బ్రాహ్మణుని నైహికదృష్టిచేఁ జూచి చెప్పినమాట లివి. ఏమి చేయము? వర్ణాశ్రమధర్మములు విడిచిన బ్రాహ్మణునకు దేశమున స్థానము లేదని బ్రాహ్మణేతరులు చెప్పినది సత్యమే. కాని బ్రాహ్మణధర్మ మీ

---

* Quote Modern Review. (అనిఉన్నది.)

యుగమున నుండఁదగినదికాదు. పోవుచున్నది. పోవుచున్నం దులకు సంతసించువారుకూడఁ గలరు. మన వర్ణాశ్రమధర్మ ములు నశించిపోయినవి. జాతిభేదములుమాత్రము మిగిలి యున్నవి. మహోత్కృష్టదశనందిన బ్రాహ్మణధర్మము కలకాలము జీవించియుండఁ గలదా. దాని నెవ్వరు నేమియుఁ జేయఁజాలరు. ఐనను బ్రాహ్మణధర్మము తిరిగి వాల్మీకివంటి మహాకవి నొనరించునుగాక యనియే వాఙ్మయచరిత్రకా రుఁడు కోరఁదగినది.

ఇట్లే మన యాంధ్రదేశమున నితరభాషలలోఁ గావ్య ములు వ్రాసినవారుకూడ నున్నారు. వారి చరిత్రములు కూడఁ గోర్కిఁకరించివ్రాయుట భావిపరిశోధకుల ధర్మమని చెప్పవచ్చును. ఆంగ్లేయమున శ్రీ రెంటాల వేంకటసుబ్బా రావుగారును, సి. వి. నరసింహారావుగారును వ్రాసిన వాఙ్మ యము ప్రపంచము విడిచిపెట్టునది కాదు.

చ॥ శమము దమంబు శౌచమును సత్యము శౌర్యము స్మార్త్ర
ముఁ మృదు
త్వము సరసత్వ మార్యజనవందనతృప్తి విగర్హితక్రియా
విముఖత యప్రమాదము వివేకము నీశ్వరభక్తి నిశ్చల
త్వము నిరపాయజీవనము వైదికవృత్తినిమించనున్నదే।

(దాసు శ్రీరాములుగారి తెలుఁగునాడు.)

విశేష విషయ సూచిక.

(INDEX)

అ

అండయ్య 68
అంబికాశతకము 358
అకలంకుఁడు 148, 149
అకలంకభట్టు 148
అచ్చతెనుఁగు
రామాయణము 270, 398
అజంతభాష 284
అజ్ఞానధ్వాంతచండ
భాస్కరము 373
అడిదమువారు 99
అధర్వణుఁడు
xxiv, 56, 164, 165, 207
అధర్వణచ్ఛందము 167,255
అధోక్షజుఁడు 152, 172
అధోక్షజభక్తకులు 152,155
అనంతభూపాలుఁడు
తుపాకుల 369
అనంతకృష్ణశర్మ
రాళ్లపల్లి 264
అనుమకొండ 374
అన్నమయ్య
యథావాక్కుల 357
అన్నయ్య 211
అన్నయమంత్రి
బెండపూడి 294
అన్నవేమారెడ్డి 266
అప్పకవి 165, 395
అప్పకవి ప్రబంధ
లక్షణము 288
అబ్రాహ్మణపరిభవులు 181
అభిజ్ఞానశాకుంతలము 303
అభినవదండి 214
అభినవవాదివిద్యానంద 188
అభినవవ్యాస 221
అభిరామదేవ xxxiv
అమరనమంత్రి 314
అమరసింహ 237, 238
అమరావతిస్తూప 24

అమరేశ్వరుఁడు, చిమ్మపూడి 209
అమోదితాంధ్ర గ్రంథసర్వస్వము 217
అయ్యల భాస్కరకవులు 403
అరవిందఘోషు XVIII
అరికేసరి XXXIV
అరేబియా XXVI
అవతారగర్వణము 217
అవనీంద్రనాథతాకూరు XVII
అశ్వనైద్యము XXXVII
అష్టమహిషీకళ్యాణము 314
అష్టాదశపురాణములు 231, 235, 236
అహోబలపతి 165, 395

ఆ

ఆంగ్లేయనాజ్ఞాయ సంపర్కము 303
ఆంధ్రకవులచరిత్రము I, XXXVII, 295.
ఆంధ్రాక్షరతత్త్వము 24, 123
ఆంధ్రపత్రిక 25
ఆంధ్రపరిశోధక మహామండలి 173, 186
ఆంధ్రపురాణములు 275, 276, 277, 278
ఆంధ్రభాషాభూషణము XXV
ఆంధ్రభాషాభివర్ధనీ సంఘము 405
ఆంధ్రశబ్దచింతామణి 28
ఆంధ్రసాహిత్యపరిషత్తు 173, 186
ఆంధ్రస్త్రీయులు 99
ఆంధ్రులచరిత్రము 160
ఆంధ్రులు, గోమనులు 284, 285
ఆచార్యరత్నహారము 83
ఆదర్శకకళాభిజ్ఞులు XX
ఆదినారాయణశాస్త్రి పంచాగ్నుల 326
ఆదిపంపఁడు XXXIII
ఆనందగజపతి 100
ఆముక్తమాల్యద 307
ఆర్షగ్రంథాలయము 186

ఇ

ఇంద్రజిత్తు 92
ఇటాలియనుభాష 284
ఇలక్కనం XXIX

ఇలక్కియం XXIX

ఈ

ఈజప్పు XXVI

ఉ

ఉత్తరహరివంశము 292
ఉత్తరరామాయణము 269
ఉత్తారకపంచకా
భ్యుదయము 83
ఉమాకాంతము,
అక్కరాజు 326
ఉల్లాము 111
ఉషాభ్యుదయము 99

ఎ

ఎంబెరుమాళ్లు 372
ఎట్టాపైగడ 264, 269
ఎలమంచిలి 21

ఏ

ఏకనాథ 81
ఏకాదశీమాహాత్మ్యము 307
ఏకామ్రనాథ 373
ఏనుగువారు 99
ఏలపాటలు 345

ఐ

ఐతరేయబ్రాహ్మణము 2

ఒ

ఒంటిమెట్ట రఘువీరశత
కము 358

ఓ

ఓఢ్రదేశము XXVI
ఓరియంటలు లైబ్రరి 186
ఓరుగల్లు 95

క

కంపభూపతి 402
కడపమండలము IX
కథలు 377, 378
కన్నడకవిచరితె XXXIII
కన్నడ జైనభారతము
206, 207
కన్నడపద్యసారము XXXIV
కన్నడభారతము 261
కబ్బిగరకావ 68
కబీరు 81
కమలనాభామాత్యుడు
216, 296
కవికేతన 214
కవిచతుష్టయము 265
కవిజనకల్పవల్లి 200
కవిజనాశ్రయము 56

కవిజీవితములు I, XXXVII
కవిరాజమార్గము 23
కవిరాజు 394
కవిత్వతత్త్వవిచారము 115
కళాపూర్ణోదయము 311, 314
కళావిలాసము 208
కళింగదేశము 21
కాకతీయులు 70, 95, 373
కాటమరాజుకథ 335, 339
కాణ్వుడు XXIV
కాణ్వరాజులు 91
కాదంబరి 214, 422
కామధేనువుకథ 284
కాల్డువెల్లు 37, 153
కావ్యసారము 187
కావ్యాదర్శము 392
కాశీఖండము 72, 294 306
కాళహస్తిమహాత్మ్యము 306
కాళిదాసు 303
కిట్టెపుదుర్గము 161
కిరాతార్జునీయము 392
కీర్తనలు (రామదాసు) 344
క్రీడాభిరామము 233
కుమారసంభవము 185
కృతులు 344
కృష్ణకవి, వెలగపూడి 370
కృష్ణప్పనాయక, సముఖ 370
కృష్ణభూపతి, మూడుగుల 110
కృష్ణరాయవిజయము 375
కృష్ణవిజయము 99
కృష్ణార్జునసంవాదము 315
కృష్ణాజ ,, చరిత్రము 398
కెరయ XXXII
కేతన, భాస్కరుని 214
కేతనమంత్రి 214
,, మూలఘటిక 214
కేయూరబాహుచరిత్ర 213
కేశిరాజు 187
కొకోక్కము 404
కొణిదెనచోడులు 94
కొమ్మన, నిశ్శంక 224
కొరాను 83, 175
కోనేరుకవి, దొనేరు 274
కోన బుద్ధరాజు 267
కౌండిన్య XXXV

ఖ

ఖడ్గకేతన 214
ఖలకర్ణవిషాయనము 399

గ

గంజాముమండలము IX
గ్రంథములు, ప్రబంధనిర్మా
ణమునకు సాయపడిన 301
గ్రంథాలయసర్వస్వముXXIII
గణపతిదేవుడు 169
గణితసారసంగ్రహము 401
గరుడపురాణము 311
గిరిజాకళ్యాణము 311
గీతాంజలి 372
గ్రీకువాఙ్మయము 284
గుండన, నండూరి 213
గుణగవిజయాదిత్యుఁడు 157
గెటే 48
గొంకవిభుఁడు 213
గోదావరిమండలము IX
గోపన్న, నాదెండ్ల 315
గోపరాజు, కోవెల 217
గోపాలరాయకవి 101
గోపినాథరామాయణము 271
గోపీనాథుఁడు, డొంకా 271
గోవిందప్రధాని 213
గౌరాంగుఁడు 81

చ

చంద్రకవి 107
చంద్రతారావళి 216
చందాకొడ్డి, కొప్పూరి 97
చంద్రాననాదండకము 386
చంపున్న, పురాణములు
283, 284
చక్రపాణి, రంగనాథ XXXII
చాటుపద్యమణిమంజరి 194
చాటుపద్యములు 194
చామనామాత్య 212
చాముండరాయఁడు 365
చాముండికావిలాసము 166
చిట్టనకవి 215
చిత్రాడ 217
చిన్నన్న, తాళ్ళపాక
314, 324
చిన్నయసూరి 366, 377
చీనా XXVI
చీనాయాత్రికులు XXX
చూర్ణికలు 343
చెన్నబసవఁడు 64
చెన్నమరాజు 216
చెన్న, గువ్వల 355

చౌడప్ప 355

జ

జంగము పాటలు XXIV
జంపెనవాఁడు 101
జక్కన, పేరమరాజు 209
జగన్నాథకవి, పెదపాటి 188, 290
జటపోరులు 98
జన్నయ 371
జయసింహుఁడు 404
జల్హణుని సూక్తిముక్తావళి 187
జానుతెనుంగు 65
జావళీలు 348
జ్ఞానేశ్వర 81
జినేంద్రపురాణ 56
జైనవాఙ్మయము 62
జైనకావ్యములు 67
జైనులు 52
జైమినిభారతవచనము 370
జైమినీభారతము XXXVII
జ్యోతిషరత్నాకరము 403
జ్యోతిశ్శాస్త్రము 405

ట

టాలుస్టాయి XVI

డ

డాక్టరు భండార్కరు 90
డూపే 106

త

తంజావూరి ప్రభువుల భాండాగారము 223
తంజావూరు 176, 186
తత్త్వములు 347
తాతయ్య, తిరుమల 220
తాతంభట్టు, వెల్లంకి 389
తార్తార XXVI
తిక్కన 255, 262, 263, 291
తిమ్మన, ముక్కు- 305
తిమ్మకవి, కూచిమంచి 270
,, పుష్పగిరి 371
తిమ్మరుసు 118
తిరుకాళరాజు, నెల్లూరి 210
తిరుపతి వేంకటకవులు 274
తిరుపతి వేంకటేశ్వరులు XXXVIII
తీర్థంకరులు 55
తుకారాం 81

తునిరాజా 100
తురేనియా XXVI
తులసీదాసు 81
తెలఁగన్న, పొన్నకంటి 35, 391
తెలుఁగునాఁడు 406, 417
తెలుఁగువ్యాసభారతము 60
తొల్కఁప్పియము XXX
త్రికళింగ 22
త్రిపీఠకము (తెలుఁగులిపి) 25
త్రిపురాంతకోదా హరణము 164
త్రిభువనాంకుశుఁడు 161
త్రిలింగశబ్దానుశాసనము XXXVII, 151
త్రిలింగదేశము 22
త్రిషష్టి లక్షణము 365
త్యాగరాజకృతులు 83, 84, 344
త్యాగరాయఁడు 84

ద

దంతులూరివారు 101
దండకములు 382
దండి XXXII, 392
దమ్మన్న 399
దశకుమార చరిత్రము XXXVII
దశరథరాజనందనచరితము 398
దశమస్కంధము (మడికిసింగన) 334
దాట్లవారు 101
ద్విపదకావ్యములు 334, 335
దీక్షాసి 150
దుగ్గన్న, దగ్గుపల్లి 90, 224, 306
దేవకీనందనశతకము 212, 357, 358
దేవగుప్తాపువారు 99
దేవరాయ 212
దేవీభాగవతము 274
,, తమ్మనదొర 274
,, దాసు శ్రీరాములు 274
దేశభాషాభివృద్ధి 227
దేశభాషలు, ప్రాచీన 282
,, నన్నయ 255, 258
,, బుద్ధమూర్తి 257
,, శేంకరుఁడు 258

దేశభాషలు జైనభారతము 258

ధ

ధనాశ, శ్రీనాథ 295
ధనుశ్శాస్త్రము 101
ధర్మపురిరామాయణము 271
ధూర్జటి 306

న

నంది మల్లయ 300
నందంపూడిశాసనము 29
నంజరాజయశోభూషణము 368
నంజరాజు 368
నన్నయ I, XXXVI, XL, XLI 254, 258, 261, 262
నన్నెచోడుఁడు 72, 185, 207
నరసింహారావు సి. వి. 407, 417
నలహరిశ్చంద్రోపాఖ్యానము 313, 396
నలయాదవరాఘవ పాండవీయము 398
నాగలాంబిక 64
నాగవర్మ XXXII
నాగార్జున XXXII, 414
నామదేవు 81
నారదీయము 217, 218
నారాయణకవి, దిట్టకవి 338
,, మూబగుంట 301
నారాయణభట్టు XXXVI, 204
నారాయణరావు చిలుకూరి XXVI, XXXII, 247, 260
నారాయణశతకము 358
నాసికేతూపాఖ్యానము 224
నిరోష్ఠ్యములు 398
నిఘంటువులు 302
నీతిచంద్రిక 377
నూజివీడు 98
నృసింహకవి, ఎల్లకర 372
నృసింహపురాణము 291
నైషధము 295, 296
నైషధీయము 393

ప

పంచతంత్రము (చంపువు) 301
పండితరాయలు 414
పండితారాధ్యుఁడు 67
పండితారాధ్యచరిత్రము 72
పంపఁడు XXXII
పంపభారతము 261

పద్మకవి 56
పద్మనాయకులు 97
పద్మపురాణము 291
పద్మినీదండకము 386
పద్మరస XXXII
పద్మావతీదండకము 386
పరిషత్పత్రిక
XXVI, XXVIII, 124, 157
పల్నాటివీరచరిత్రము
297, 335, 338
పోతాపచరిత్రము 373
ప్రతాపరుద్రీయవ్యాఖ్య 177
ప్రతాపరుద్రుఁడు 209
ప్రతాపసింహమహారాజు 256
ప్రబంధములు 273 - 323
,, శ్రీనాథునకు పూర్వము
297
ప్రబంధరత్నాకరము
187, 290
పబంధరత్నావళి 187
,, దానివలన దెలియు
గ్రంథములు 188, 189 – 193
పబంధరాజవిజయ
వేంకటేశ్వరవిలాసము 398
ప్రబంధలక్షణము 285
ప్రబంధసృష్టి, శ్రీనాథుఁడు
298
ప్రభాకరశాస్త్రి, వేటూరి
72, 366
ప్రభావతీప్రద్యుమ్నము
311, 314, 393
ప్రభువులు, శృంగారము 107
ప్రస్తుతవాఙ్మయరంగము 110
ప్రబోధచంద్రోదయము 300
ప్రయోగరత్నాకరము 200
పాండురంగమహాత్మ్యము
21, 306
పాండురంగవిఠోబా 81
పాపరాజు, కంకంటి 269
పారసీకము XXVI
పారిజాతాపహరణము 305
పాశ్చాత్యకళ XVI
ప్రాకృతవాఙ్మయము 281
ప్రాచీనాంధ్రులు 281
ప్రాచ్యలిఖితాగారము
72, 189, 225
ప్రాచ్యకళ XVI
పిచ్చయ్యశాస్త్రి, దీపాల 194

పిఠికాపురాధీశ్వరులు 110, 111
పిఠాపురము 21, 111
పిఠాపురమురాజావారు 99
పినవీరన్న, పిల్లలమఱ్ఱి 299
పుణ్యకుమారుఁడు 160
పురాణతత్త్వము 279
పురాణభాషాంతరీకరణము, మతవిప్లవము 282
పురాణయుగము 282
పురాణములు, భారతము 246, 247
పురాణములు 231 – 280
పురాణనామములు 242, 243
పురాణసంఖ్య 242
పుష్పదంతుఁడు XXIV, 151
పూజ్యపాద XXXII, 147
పూనానగరము XVII
పూసపాటియాస్థానము 99
పెద్దన 304, 305, 308
పెద్దాపురము 99
పెద్దయామాత్యకవి 210
పెద్దిరాజు, పిల్లలమఱ్ఱి 217
పెనుమెచ్చవారు 101
ప్రేమాభిరామము 216
పోతన్న 272, 273
పొన్న XXXII
పోర్చుగీసుప్రాతలు 318
పోలాళ్వదండనాథ XXXII
పోలియరు 256

ఫ

ఫణిభట్టు, ఈశ్వరభట్లు 220

బ

బంగాళము XXVI
బటేవియా XXVI
బద్దెభూపాలుఁడు 359
బద్దెన 185, 225
బద్దెనీతులు 376, 380
బయ్యనమంత్రి 215
బసవయరాసువ 220
బసవన్న XXXVI
బసవపురాణము XXXVI, XXXVIII, 307
బసవేశ్వర 64, 367
బ్రహ్మయ్యపంతులు, కాశీభట్లు 311
బాలభాగవతము 274
బాలసరస్వతి, ఎలకూచి 154

బ్రాహ్మణభారతము XXXVII
బ్రాహ్మణమతము 57, 58
బ్రాహ్మణవాఙ్మయము XXX
బిజ్జలరాజు XXXVI
బుద్ధమూర్తి XIX
బైబిలు 85
బొబ్బిలిపాట XXIV, 336, 337, 338
బౌద్ధగ్రంథములు 51
బౌద్ధజైనగ్రంథములు XXX

భ

భట్టిపోలు 51
భట్టికావ్యము 392
భద్రబాహుడు 54
భరతశాస్త్రము 403
భర్తృహరి 392
భవ్యభారతి 215
భాగవతసారము 274
భాగవతము XXXVII, 259, 272, 291
,, దశమస్కంధము 274
భాగవతరామాయణములు
ద్విపద 331 335
భారతవ్యాప్తి 226, 227
భారతము XXXVIII
భారతము, భాషాంతరము
పై శంభుదాసు 248
సింగన 249
నన్నయ 249
తిక్కన 250
పౌరాణికవిప్రులు 253, 254
భారతసావిత్రి 372, 376
భారతీతీర్థయతి 218
భాస్కరుడు 268
భాస్కరరామాయణము XXXVII
భావగీతములు 302
భాస్కరమంత్రి 268, 269
భాస్కరుడు, హుళక్కి 269
భీమకవి XXXII, 167
,, వేములవాడ 209
,, XXXVI
,, 255
,, జోస్యము 403
భీమన్న 214
భీమఖండము 72, 294, 306
భీమనచందము 167

భేతాళపంచవింశతి XXXVIII
378
భోగినీదండకము 384, 385,
389
భైరవుఁడు, పోతరాజు 221
భౌతికకళానిధి 135, 143

మ

మంగళహారతులు 345
మంత్రిగుండన 214
మంథెనవారు 101
మందపాటివారు 101
మణిమేఖలె XXIX
మతము 54
మతకఱులు 307
మతసంస్కర్తలు 74
మతసిద్ధాంతములు 79
మదనవిజయము 73, 216
మధురనాయకులకవులు
103, 104
మధ్వాచార్యుఁడు 80
మనుచరిత్రము 304
మరుళదేవ XXXII
మలయా XXVI
మల్లయ, చెదలువాడ 316
మల్లన పోతృకవి 307
మల్లన, పావులూరి 251
మల్లన, మూదయగారి 314
మల్లికార్జున పండితారాధ్య
XXXII
మహాభారతము 258
మహామండలిస్థాపనము 111
మహారాష్ట్ర XXVI
మహారాష్ట్రులు
(తంజావూరి) 101
మాఘమాహాత్మ్యము 218
మాధవమంత్రి 294
మాధవరాజు 374
మాధ్వులగ్రంథములు 81
మానసోల్లాససారము 218
మార్కండేయపురాణము
(ద్విపద) 372
మార్కండేయపురాణము 291
మహాత్మ్యములు (వచన) 371
ముక్తాబాయి 81
మునగాలరాజావారు 97
ముప్పదియిద్దరు మంత్రుల
చరిత్ర 121
మొగలతుట్టు 93

మొల్ల రామాయణము 270
మొల్ల, కుమ్మరి 270
మోక్షమూలరు XLV
మోళిగయ్య XXXII
య
యథావాల్మీకి
రామాయణము 270, 272
యయాతిచరిత్రము 35, 391
యక్షగానములు 271
యాదవరాఘవ
పాండవీయము 313
యుద్ధమల్లుడు 157
ర
రంగనాథుడు, వెలిచేటి 268
రంగనాథరామాయణము
268, 334
రంగరాట్ఛందము 195
రంగరాయచరిత్రము 338
రంగాచార్యులు, పరవస్తు 150
రఘునాథభూపాలుడు
103, 407
రత్నశాస్త్రము 404
రత్నాకరుడు 394
రన్న XXXII
రష్యాదేశపుఁగవి XVI
రాఘవపాండవీయము
165, 166, 167, 312, 313
,, సంస్కృతము 395
రాఘవరెడ్డి 219
రాఘవ XXXII
రాజశేఖరచరిత్రము
306, 314
రాజమహేంద్రివరము 109
రాజాభుజంగరావు 111
రాజగోపాలరావుపంతులు 37
రాజాదిత్య XXXII
రాధాకృష్ణార్చనము 81
రామచంద్రరావు, వెన్నెటి
311
రామకృష్ణుడు, తెనాలి
XXXVIII, 306
రామకృష్ణకవి, మానవల్లి
123, 164
రామభద్రుడు
అయ్యలరాజు 270
రామయ్యపంతులు, జయంతి
122, 157, 349
రామయ్య ఆంధ్రకవి 306

రామరాజభూషణుఁడు 308, 310, 313
రామరాజీయము 373
రామలింగారెడ్డి, కట్టమంచి 115
రామానందుఁడు 81
రామానుజమతము 80
రామానుజవిన్నపములు 307
రామాయణము (కందపద్య) 326
,, (ఉత్పలమాల) 326, 327
,, (భాస్కర) 268
,, (చంపువు) 268
రామాభ్యుదయము 270
రాయవాచకము 374
రావణుఁడు XXIV, 92
రెట్టమతశాస్త్రము 403
రోమనులు, ఆంధ్రులు 284
రోమనువాఙ్మయము 284

ల

లాక్షణికులు 286
లచ్చారావు, శ్రీచెలికాని 99, 111
లక్షణగ్రంథములు, అందలి గ్రంథములు 194, 195 - 200
లక్ష్మణకవి, పిండిపోలు 180, 399
లక్ష్మీనృసింహాకవి, మండ 152
లక్ష్మీనరసారెడ్డి, రేబాల 93
లోమహర్షణ 240

వ

వంగదేశప్రఁగళ XVI
వచనరామాయణము 271
వరదరాజు, కట్టా 315
వరాహపురాణము 300
వల్లభదేవుని సుభాషితావళి 187
వల్లభామాత్యనివీధి 216
వసుచరిత్రము XX, 309
వసురాయకవి 114, 115, 117
వామనశివరామాప్తుఁడు 39
వాల్మీకి XXXVII
వాల్మీకిచరిత్రము 103
వాస్తుశాస్త్రము 404
వ్యాసుఁడు, పురాణములు 235
విచిత్రరామాయణము 271
వికృతివివేకము 166

విజయసేనము 184
విజయనగరము 99
విజయనగరాస్థానము 100
విజయవిలాసము 315, 316
విజయరంగచొక్కరాజు 370
విజ్ఞానసర్వస్వము XL, XLI
విద్వాన్యాలు 373
విద్వాపతీదండకము 386
విజ్ఞానచంద్రిక 97, 405
విజ్ఞానేశ్వరము 402
విఠలరంగనాథ 268
విద్వావాణీపతి 222
విన్నపములు 371
విభీషణుఁడు 92
విరాటోద్యోగపర్వములు 262
విశ్వేశ్వరభట్టాచార్యులు 138
విశ్వనాథపంచాననుఁడు 286
విష్ణుచిత్తీయము 175
విష్ణుపురాణము 240
విష్ణుభక్తిసుధాకరము 99
విష్ణుభజనానందము 101
విష్ణుకాంచీమాహాత్మ్యము 306, 307
వీరభద్రారెడ్డి 115, 294
వీరరాజు 369
వీరశైవము 67
వీరభద్రరావు, చిలుకూరి 160, 374
వీరేశలింగంపంతులు 146, 151, 405
వృషాధిపశతకము 357
వెంకటాచలకవి 370
వెంకనార్యుడు XXXVIII
వెంకయ్య, అందుగుల 315
వెన్నమయ్య XXXV
వెంకటాచలపతిశర్మ, ద్రోణంరాజు 405
వెంకటస్వామి, పాడి 123, 165
వెంకటగిరిమహారాజావారు 99
వెంకటమంత్రిశతకములు 99
వేంకటగిరి 98
వేంకటశాస్త్రి, ఆణివెళ్ళ 179
వేంకటకృష్ణప్పనాయక, సముఖ 104
వేంకటరాయశాస్త్రి, వేదము 414

వేంగిపట్టణము XXXV
వేంగిమండల XXXIV
వేంగిపళ్ళు XXXV
వేదాంతయోగులు 373
వేదాంతసారము 370
వేమనశతకము 355
వైద్యగ్రంథములు 302
వైష్ణవము 75
వైష్ణవభక్తిప్రతిపాదక గ్రంథములు 83
వైష్ణవగ్రంథములు 306

శ

శంకరవిన్నపములు 307
శంభుదాసుతండ్రి 208
శాతవాహనుఁడు 90
శార్ఙ్గధరునిపద్ధతి 187
శాలివాహనసప్తశతి 295
శాలిహోత్రుఁడు 402
శిలప్పాదిగారము XXIX
శిశుపాలవధ 393
శివకాంచీమాహాత్మ్యం 306
శివకేశవభేదము 306
శివతత్త్వసారము 67
శివదేవయ్య 402
శివధర్మోత్తరము 315
శివపురాణములు 234
శివరాత్రీమాహాత్మ్యము 306
శివరామాభ్యుదయము 398
శివరామకవి, నెల్లూరి 404
శివాజీ 101, 404
శ్రీకృష్ణదేవరాయలు 96, 304, 306, 307, 314, 318
శ్రీకూర్మక్షేత్రశాసనములు 260
శ్రీనాథుఁడు దారిద్ర్యము 294
,, 292
శ్రీరంగము 80
శ్రీరాములు, దాసు 274, 417
శ్రీరామమూర్తిపంతులు, గురుజాడ. 123
శుంగవంశము 92
శుకసప్తతి XXXVIII
శృంగారశాకుంతలము 299
శేషగిరిశాస్త్రి 153
శ్వేతాంబరులు 55
శైవగ్రంథములు 306

స

సంస్కృతభారతము 261
,, పురాణములు 259
సత్యాశ్రీయుఁడు 261
సప్తశతి 89
సభాపతివచనము 376
సభాపతిలక్షణము 376
సమీరకుమారవిజయము 371
సయామ్ము XXVI
సర్వప్ప, కాసె 374
సర్వజ్ఞసింగ 98
సర్వలక్షణసార సంగ్రహము 199
సర్వేశ్వరశతకము 357
సస్యానందము 403
సహస్రనామభాష్యము 2
సహదేవపశుశాస్త్రము 403
సామెతలు XXIII
స్కాందము 2
సింగన, మడికి 291, 402
సింగరాచారి 219
సిద్ధప్ప 347
సిద్ధమంత్రి 212
సిద్ధరాముఁడు 67
సిద్ధరామశతకము 67
సిద్ధేశ్వరచరిత్రము 169
స్మృత్తు XLVI
సీమంతినీకళ్యాణము 100, 217
సీతారామాంజనేయము 392
సుబ్బరాయశాస్త్రి
పండిత టి. 143
సుబ్బారావు, రెంటాల
వేంకట 284, 407, 417
,, వావిలకొలను 271
సుమతి 162
సూక్తిసుధార్ణవము 187
సూరన్న, పింగళి
311, 312, 395
,, వెన్నెలకంటి 82
సూరిశాస్త్రి. పు XXIII
సూర్యనారాయణరావు,
తల్లాప్రెగడ 312
సోమనాథుఁడు, నాచన
264, 265
,, పాల్కురికి XXXVI,
XXXVII, 70, 325, 337,
357, 368, 407

ష

షడ్భాషాచంద్రిక 90
షడ్విధపాక్రృతములు 89
షేక్స్పియరు XXI, XXII, 49

హ

హంసవింశతి XXXVIII
హరవిజయము 394
హరికథలు, హరికథాసారము 349, 306
హరివంశము 264
హరిశ్చంద్రచరిత్ర 334
హరిశ్చంద్రనలోపాఖ్యానము 396
హరీశ్వర XXXII
హాజిహాసేను 321
హాలాస్యమాహాత్మ్యము 368
హాలుఁడు 89
హేమచంద్రుఁడు XXIV
హేమశీతలుఁడు 149
హోరేసుకవిత్వము 263
హోరాలక్షణము 99

437

అనుబంధము

★

శ్రీ నిడదవోలు వేంకటరావు, ఎం వీ.,
ఆంధ్రశాఖాధ్యక్షులు
మదరాసు విశ్వవిద్యాలయము.

৪৫৮

439

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.



మొదటి తెలుఁగు
శా స న ము.

రేనాటి చోళులది.

క ల మ ళ్ళ శా స న ము -
ధనంజయుఁడు [క్రీ. శ. 575

1. .....
2. కల్ము [తు] రా
3. జుధనంజ
4. యున్తు రేనా
5. ణ్డు ఏలక్
6. చిఱుంబూరి
7. రేవణకాలు [పం]
8. పుచెనూరు కాజు
9. అళిక శా [ఱూరి]
10. ణ్డనారు [ఱూరి]

11-14 నాలుగుపంక్తులు శిథిలము.


15. పంచ [మ]
16. హాపాతకశ
17. కు.

(ఈ శాసనముయొక్క మిగతభాగము పక్కపుటలో ముద్రింపఁబడినది.)

4589 B



439c



4369

అనుబంధము

పరిశోధనల మూలమున నూతనముగ వెలువడిన శాఖలలో పేర్కొనదగినవి.

శాసన వాఙ్మయము.

ఆంధ్రవాఙ్మయమున మనకు క్రీ. శ. 575 నాటినుండి వచన శాసనములును, క్రీ. శ. 850 నుండి పద్యమయశాసనములును లభ్యమగుచున్నవి. మొదటిది రేనాటి చోళులది. కడపమండలమున లభించినది. ఇది మొదటి వచనశాసనము.

రెండవది తూర్పుచాళుక్యులలో గుణగవిజయాదిత్యుని కాలమునాటిది పండరంగని అద్దంకిశాసనము. ఇది మొదటి పద్యశాసనము. నన్నయకుఁ బూర్వము (క్రీ. శ. 1050) నూఱు వచన శాసనములును, నన్నయవెనుక నూఱు పద్యమయశాసనములును లభ్యమగుచున్నవి. పద్యమయ శాసనములలో యుద్ధమల్లశాసనము వెనుక, రేపటి భీమయపండనిశాసనము చాల ప్రశస్తమైనది. భీమయపండఁడు శాసన కర్త - సుప్రసిద్ధకవి.

ఉ॥ తలఁపుఁదదర్థభావమునుఁ దద్గతసూక్తులు నిండవర్ణనల్
గొలుసుగొనంగ ప్రౌఢులు గోరిన భంగినవచ్చి ముట్ట నో

మలగతి దేశిమార్గముల మట్టుపడం గటనంబుఁగొప్ప నా
ద్యులక్రియఁ జెప్పనేర్చె నృపభూషటి భీమయపండఁ
డిమ్మహిఁ.

అద్దంకి శాసనమున తరువోజవృత్తమును, యుద్ధమల్ల శాసన మున మధ్యాక్కరలును గలవు. కాని తరువాతి శాసనము లలో నివి కానరావు. చంప కోత్పల శార్దూల మత్తేభాది వృత్తములే కాన్పించుచుండును. ఈ శాసనములందలి కవితా రచన మనోహరముగనుండును.*

---

* చూడుఁడు. నా తెలుఁగుకవుల చరిత్ర, మద్రాసు విశ్వవిద్యాలయ ప్రకటితము. ఇందు పద్యమయశాసనములు క్రీ. శ. 1250 వఱకును వ్యాఖ్య తోగూడ నీయబడినవి. వచనశాసనములు "ఆంధ్ర వచనవాఙ్మయము" అను నాగ్రంథమున నీయఁబడియున్నవి.

యక్షగానములు

దేశి వాఙ్మయములో ఉదాహరణముల వెనుక పేర్కొ నదగినవి యక్షగానములు - ఈ శాఖలో కీర్తిశేషులు పంచా గ్నుల ఆదినారాయణశాస్త్రిగారు, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు మొదట పరిశ్రమ చేసినవారు. ప్రభాకరశాస్త్రి గారి సుగ్రీవవిజయపీఠిక యీ శాఖాపరిశ్రమకు దోహద మిచ్చినది. శ్రీ చింతా దీక్షితులుగా రీయక్షగాన వాఙ్మయ చరిత్ర నన్వేషించుటకు తమ ప్రశస్త వ్యాసమూలమున మార్గదర్శకులైరి. నేను క్రీ. శ. 1952 లో మైసూరి రాజగు కంఠీరవరాజు (1704 - 1713) యక్షగాన కృతులను పదు నాల్గింటిని కనుగొంటిని. అందు వసంతవిలాస మనునది రస వంతమైనది. బెంగళూరి నిర్మాత పెదకెంపరాయని విరచిత మగు గంగాగౌరీవిలాసమును, బాలపాపాంబ అక్క-మహాదేవి చరితమును యక్షగానమును తొలుత లోకమున కెఱుకపఱ చితిని. కొందఱు యక్షగాన కాలనిర్ణయముచేసితిని. ఇంకను నీ వాఙ్మయశాఖలో పరిశ్రమ చేయదగిన విషయము చాలగా గలదు. దక్షిణాంధ్ర వాఙ్మయమున రమారమి నూఱు యక్ష గాన నాటకము లుద్భవిల్లినవి. అందులో రంగాజమ్మ మన్నారుదాసవిలాస యక్షగాన నాటకము, విజయరాఘవ నాయకుని విప్రనారాయణచరిత్ర యక్షగాననాటకము ముఖ్య తములైనవి. ప్రాచీనముద్రిత యక్షగానము లెన్నియో

యున్నవి. వానిలో గోగులపాటి కూర్మనాథకవి మృత్యుం జయవిలాసకృతి యక్షగానములకు మకుటాయమానమైనది. ఇదివరలో ననాదృతమైన యీ శాఖలో ప్రస్తుతము కొంత పరిశ్రమ జరుగుచున్నందులకు మనము సంతసింపవలసి యున్నది.

ఉదాహరణ వాఙ్మయము.

సంస్కృతములోగాని యితర ద్రవిడ కర్ణాట మళయాళాది భాషలలోగాని లేనిది తెలుగుననున్నది ఉదాహరణ వాఙ్మయము. సప్తవిధవిభక్తులతో, సంబోధనతో, కళికోత్కళికలతో, సార్వవిభక్తిక పద్యముతో, భగవంతుని స్తుతిగాఁ జెప్పు కావ్యమున కుదాహరణ మని పేరు. తెలుగులోను, సంస్కృతములోను కూడ పాల్కురికి సోమనాథుని బసవోదాహరణములే ప్రధానములు, ప్రథమములు. వీనినెనుక ప్రసిద్ధి చెందినది రావిపాటి త్రిపురాంతకుఁడు రచియించిన త్రిపురాంతకోదాహరణము – దీనినెనుక

1. తాళ్ళపాక పెదతిరుమల — వేంకటేశ్వరోదాహరణము
   య్యగారి
2. చిత్రకవి పెద్దన — హనుమోదాహరణము
3. కాకునూరి అప్పకవి — శ్రీకృష్ణోదాహరణము
4. బాలకవి అనంతయ్య — శేషార్యోదాహరణము.

వాఙ్మయ వీథిని నిలిచినవి.

క్రీ. శ. 1937 లో నేను రావిపాటి త్రిపురాంతకుని త్రిపురాంతకోదాహరణమును పునర్మదర్శనముచేసి, యా గ్రంథపీఠికలో మొదట ఉదాహరణమను నొక విశిష్టశాఖ దేశి రచనలలో నెన్నదగినది కలదని నిరూపించితిని. అది

విమర్శకుల నాకర్షించినది. ప్రభుత్వమువారు శ్రేష్ఠ విమర్శక గ్రంథములలో నొకటిగా దీనిని పరిగణించి, 1949 లో నాకు బహుమతి నొసంగిరి. ఆ యుత్సాహమును పురస్కరించుకొని నేను ఉదాహరణ వాఙ్మయచరిత్ర - అని యీశాఖ సక్రమ పరిణామ చరిత్రను ప్రవాసితిని.

1937 లో త్రిపురాంతకోదాహరణమును ప్రకటించి నే నీశాఖను పునరుద్ధరించినవెనుక క్రీ. శ. 1940 నుండి సిద్ధహస్తులగు మహాకవు లీ యుదాహరణ కావ్యములు రచియించి నా యీపరిశ్రమను సఫలము గావించిరి.

1. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు — గోపాలోదాహరణము
2. శ్రీ మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు — నాగేశ్వరోదాహరణము
3. శ్రీ చలమచర్ల రంగాచార్యులవారు — ఆంధ్రలక్ష్మీయుదాహరణము
4. ,, — రామానుజోదాహరణము.
5. శ్రీ తిమ్మావర్ఝుల కోదండరామయ్యగారు — అన్నమాచార్యోదాహరణము.

అచ్చతెనుఁగు గ్రంథములు.

ఈ వాఙ్మయ చరిత్రమున నిదియొక ప్రత్యేకశాఖగా పేర్కొనబడలేదు. అనేకార్థ గ్రంథములలో సూచింపఁబడినవి. కాని యిదియును పృత్యేకశాఖగా పరిగణింపఁదగినది. ఈ శాఖాగ్రంథములు -

క్రీ. శ. 1600 - 1750.

1. యయాతి చరిత్రము - పొన్నగంటి తెలగన.
2. అచ్చతెనుఁగు రామాయణము - కూచిమంచి తిమ్మకవి.
3. నీలాసుందరీపరిణయము - కూచిమంచి తిమ్మకవి.
4. శుద్ధాంధ్ర రామాయణము - అడిదము బాలభాస్కర కవి. (అలభ్యము)
5. చిలువపడగ రాజేనికత - మఱింగంటి సింగరాచార్యుడు (అముద్రితము)
6. అచ్చతెనుఁగు భాగవతము - అల్లమరాజు రామకృష్ణకవి.
7. అచ్చతెనుఁగు భారవి - శ్రీరామకవి (అలభ్యము)

క్రీ. శ. 1800 - 1950. ముద్రితము.

శుద్ధాంధ్ర నిరోష్ఠ్య నిర్వచనకుశ చరిత్రము-మచ్చవెంకటకవి
శుద్ధాంధ్ర ,, ,, నైషధము - వీరేశలింగముపంతులు

శుద్ధాంధ్ర ,, నిర్వచన రుక్మిణీపరిణయము – సుందర రామయ్య
శుద్ధాంధ్ర భారతసంగ్రహము – వీరేశలింగముపంతులు.
శుద్ధాంధ్ర రామాయణసంగ్రహము ,,
శుద్ధాంధ్ర మేఘసందేశము – అడవి సాంబశివరావు.
శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రము – రాయవరపు గవర్రాజు
శుద్ధాంధ్ర ఋతుసంహారము – ఆకుండి వ్యాసమూర్తి
శుద్ధాంధ్ర ఋతుసంహారము – చింతలపల్లి రామకృష్ణశాస్త్రి
అచ్చాంధ్ర నిర్గద్యనిరోష్ఠ్య సారంగధర చరిత్రము } దేవులపల్లి నరసింహశాస్త్రి
కళావతీవిజయము – జయంతి భావనారాయణ.
సత్యవిజయము – అయ్యనకోట పార్థసారథిచెట్టి.

ఆధ్యతనకాలమున అచ్చతెనుగున నధికసంఖ్యాకగ్రంథములు రచియించినది – ఆదిభట్ల నారాయణదాసుగారును పోతాప్రగడ కృష్ణమూర్తిగారును నని చెప్పవచ్చును. దాసుగారి – మ్రొక్కుబడి వెన్నుని వేయిపేర్ల వినకరి – వేల్పువాట – మేలుకొలుపు మున్నగునవి. కృష్ణమూర్తిగారి తరిదాల్పు దళసరి – నెన్నెలవాక – జేజేమేలువానియింపుపుట్ట మున్నగునవి ముద్రితమై ప్రచారమున నున్నవి. ఖండకావ్యములలో "తెలుఁగు పొలుపు" పేర్కొనఁదగినది.

కవయిత్రులు - వారి రచనలు.

ఆంధ్ర వాఙ్మయచరిత్రలో కవులవలె కవయిత్రులకు స్థానముగలదు. మనకు తెలిసిన తొలి కవయిత్రి తాళ్ళపాక తిమ్మక్క. ఈమె క్రీ. శ. 1450 ప్రాంతముల విలసిల్లిన తాళ్ళపాక అన్నమాచార్యుల భార్య. ఈమె "సుభద్రా కల్యాణము" అను మంజరీద్విపదకృతిని రచియించెను. సుప్ర సిద్ధకవి చేమకూర వెంకటరాజు తన విజయవిలాసమున నీమె గ్రంథము ననుసరించెనన్నచో, నీమె కవితాసైష్ఠవమును గూర్చి వేఱుగా చెప్ప నావశ్యకతలేదు. ఆవెనుక యత్యంత యశస్సునవల్లీమతల్లియైన మొల్ల వెలసినది. ఆమె రామా యణ మాంధ్రుల కత్యంత ప్రేమపాత్రము. తంజాపురాస్థాన మున కవయిత్రులకు ప్రత్యేకస్థానము లభించినది. రంగాజమ్మ-కృష్ణాజీ - ముద్దుపళిని యక్కడివారు. కృష్ణాజీకృతులు లభ్య ముకాలేదు. ఛందశ్శాస్త్రమున చాలా ప్రవీణురాలని తెలి యుచున్నది. రంగాజమ్మ - మన్నారుదాసవిలాస, ఉషాపరి ణయ ప్రబంధములను, మన్నారు దాసవిలాస నాటకమును రచియించి, కనకాభిషేక సత్కారముగాంచిన నిరుపమమణి. ముద్దుపళిని రాధికాసాంత్వనము మురిపెములకు మోహితులు గాని రసికులు లేరు. పందొమ్మిదవ శతాబ్దిని - తరిగొండ వెం గమాంబ - కవయిత్రీలోకమునకు సువర్ణశిఖరము - ప్రబంధ శతక, ద్విపద, యక్షగాన శాఖ లన్నింటియందును బహుముఖ

గ్రంథములు వెలయింపజేసి, వేదాంత విద్యావిశారదయైన కవయిత్రి వెంగమాంబ. నేటి పరిశోధనమూలమున సంస్కృత, ప్రాకృత, ద్రవిడ, కర్ణాట కవయిత్రులందఱి కంటె, తెలుగు భాషలోనే యధికసంఖ్యాకులగు కవయిత్రు లున్నట్లు తెలియుచున్నది. (చూ. ఆంధ్రకవయిత్రులు - శ్రీమతి ఘంటసాల లక్ష్మీకాంతమ్మ రచన - శ్రీమతి యమ్. ఆదిలక్ష్మిగారి పంచామృతకావ్యపీఠిక. (ని. వె.) ఈ కృతిలో తిమ్మక్క, మొల్ల, వెంగమాంబ — యీ ముగ్గురి చరిత్రలు పద్యములతో నున్నవి. ఆంధ్రకవయిత్రుల చరిత్రమును పద్యములలో సమకూర్చుట కీ గ్రంథకర్త్రియే ప్రకారము చుట్టి నది. ఈమె బహుముఖ పరిజ్ఞాత. పంచభాషావిశారద. ఆంధ్ర వాఙ్మయమున నీ కవయిత్రుల సూచికను నిష్పాటికొక దశాబ్దికిందట శ్రీ నిడుదవోలు శివసుందరేశ్వరరావు సంత రించి యున్నాఁడు.

సవరణలు - వివరణలు.

పురాణములు :-

ప్రాచీనాంధ్ర వాఙ్మయమున మనకు లభించకపోయి నను ఉదాహృతులవలన తెలియనచ్చుచున్న - ఆదిపురాణము – జినేంద్రపురాణము– అనునవి యార్ష్యసంప్రదాయమునను సరించి, సర్గప్రతిసర్గాది పంచలక్షణలక్షితములగు పురాణములు కావు. ఈ రెండును జైనసంప్రదాయికములు.

ఆదిపురాణము – సర్వదేవునిది. జైనతీర్థంకరులలో ప్రథముఁడగు ఆదినాథతీర్థంకరుని చరిత్రము.

జినేంద్రపురాణము – జినేంద్రయసూరి యను నొక సుప్రసిద్ధ జైనసమయాచార్యుని జీవితచరిత్ర.

ఇట్లే పాల్కురికి సోమనాథుని బసవపురాణము. ఇది వీరశైవమత ప్రవర్తకుఁడగు బసవేశ్వరుని చరిత్రము – ప్రసక్తానుప్రసక్తముగ మఱికొందఱు భక్తులచరిత్రములును గలవు. (చూడుడు. నాబసవపురాణపీఠిక – ఆంధ్రగ్రంథమాల ముద్రణము 1952) ఇది వీరశైవులకు ప్రధానమైనది.

ఇట్లే వైశ్యకులదేవతయగు కన్యకచరిత్ర కన్యకాపురాణమని, విశ్వబ్రాహ్మణ కులసృష్టియగు విశ్వకర్మచరిత్ర, విశ్వకర్మపురాణమని వాఙ్మయమున వెలసినవి. పోచిరాజు వీరన

యను కవి విరచించిన మనువంశపురాణము తెలుకులిజాతి చరిత్రను, ఎల్లకర నృసింహకవి రచించిన మార్కండేయ పురాణము, పద్మసాలీల చరిత్రమును తెలుపును.

మన వాఙ్మయమున క్షేత్రమహాత్మ్యములుకూడ పురాణములను పేర వ్యవహరింపఁబడుచున్నవి. ఈ క్షేత్ర మహాత్మ్యములు పురాణాంతర్భాగములగుటచే, నిది సమంజ సమే యగుచున్నది.

శ్రీనాథుని భీమఖండమునకు భీమేశ్వరపురాణమని, నాగులూటి శేషనాథుని శ్రీశైలఖండమునకు, శ్రీ పర్వతపురా ణమని, అరుణాచలక్షేత్రమహాత్మ్యమునకు అరుణాచలపురా ణమని మన వాడుక. మాహురీక్షేత్ర మహాత్మ్యమునకు మాతపురాణము అని పేరు.

ప్రబంధములు.

పుట - 306. ఈ కావ్యయుగమునకుఁ బోషకముగ మాదయగారి మల్లన రాజశేఖరచరిత్రమను శైవగ్రంథము గ్రహించెను. ఇది సరికాదు - ఈ రాజశేఖర చరిత్రకు శైవమునకును నే సంబంధమును లేదు. రాజశేఖరుఁడను రాజకుమారుఁడు కాంతిమతియను కన్యను వివాహమాడిన కథ. కేవలము కల్పితము.

తెనాలి రామకృష్ణుఁడు, మొదట తెనాలి రామలింగడై ఉద్భటారాధ్యచరిత్రమను శైవగ్రంథమును రచియించెను. కాబట్టి శివకేశవభేద మాకాలమున లేదనియే చెప్పవలెను.

పుట - 314. ఈకాలమున బయలుదేరిన తాళ్ళపాక చిన్నన్న యష్టమహిషీకల్యాణము - సంకుసాల నృసింహకవి కవికర్ణరసాయనమువలె, పద్యకావ్యముకాదు. ద్విపద కావ్యము.

ఈనాడు రాయలయుగమున మన కెఱుకపడిన మహాకవి చింతలపూడి యెల్లకవి లేక రాధామాధవకవి. ఈతని కృతులు మూఁడు. (1) రాధామాధవము. (2) విష్ణుమాయానాటకము. (3) తారకబ్రహ్మమాహాత్మ్యము - మూడును నాపేరుతో తరువాతవచ్చిన గ్రంథములకు మాత్మ

కలు. ఇందు మొదటి రెండును ముద్రితములు - మూడవది యముద్రితము.

ఈ యుగమున కే చెందిన మఱియొక ప్రశస్తకవి నారన సూరన. ఈతని 'ఉదయనోదయము' బహుప్రాచీనుఁడగు ఉదయనుని (వత్సరాజు) చరిత్రము. ఈ రసవత్కృతి యింకను ముద్రితముకాలేదు.

బైచరాజు వేంకటనాథకవి పంచతంత్రము - పైడిమఱ్ఱి వేంకటపతి చంద్రాంగదచరిత్ర - మల్ల అనంతరాజ కవి ఖకుత్స్థవిజయము, సవరము చిననారాయణుని కువలయాశ్వచరిత్ర, దామోదర వెంకటపతి బహులాశ్వచరిత్ర, పాలవేకరి కదిరీపతి శుకసప్తతి - మున్నగునవి ప్రశస్త ప్రబంధములు.

ఆంధ్ర ప్రబంధములలో ప్రత్యేక కవితావిశిష్టతగలది గణపవరపు వేంకటకవి ప్రబంధరాజవేంకటేశ్వరవిజయ విలాసము - ఇది చిత్రబంధగర్భకవిత్వమునకుఁ బుట్టినిల్లు.

—o—

ద్విపదకావ్యములు

ద్విపదకావ్యములలో నాద్యములగు బసవపురాణ పండితారాధ్యచరిత్రలు సపరిష్కృతములై ప్రకటితములైన వెనుక ద్విపదవాఙ్మయ విశిష్టత తేటతెల్లమైనది. "ఏహికా ముష్మికద్విపద హేతువైన ద్విపదశాఖయందు, పాల్కురికి నాటినుండి రమారమి రెండువందల ద్విపదకావ్యములు వెలువడినవి. అందు శైవమతమునకు సంబంధించినవియేగాక, వైష్ణవమతమునకు సంబంధించినవి వెక్కులుగలవు. పాల్కురికి సోమనాథుని వెనుక ద్విపదకావ్య చక్రవర్తులు తాళ్ళపాక వారు. చిన్నన్న ద్విపదకృతులు - పరమయోగివిలాస - అష్టమహిషీకల్యాణ - ఉషాకల్యాణకృతులు ముద్రితములై నవి. ద్విపదరామాయణములలో కెల్ల పెద్దదియగు కట్టా వరద రాజు కృతి[1] యీ నడుమనే నాలుగు సంపుటములుగా ముద్రితమైనది. ద్విపదభారతము - (అతుకూరి వల్లభసూరి బాలసరస్వతి - సోమనలక్షణీతము) కూడ ప్రకటితమైనది. ఈవరకు ముద్రితముగాని, సింగన ద్విపదభాగవత దశమ స్కంధము - గౌరన నవనాథచరిత్ర మున్నగునవి యిపుడం దుభాటులోనున్నవి. సాహితీవిమర్శకులు వీనిని చక్కగా చదివి సారమును లోకమునకు వ్యక్తపఱచిన ద్విపద కావ్య విశిష్టత తేటపడును.

---

1. తంజావూరు సరస్వతీమహలువారు ప్రకటించినది. సంపాదకుడు పీఠికాకర్త నిడుదవోలు వేంకటరావు.

ద్విపదపేరు సంస్కృతమునసున్నను, ఆ వాఙ్మయమున ద్విపదరచనలులేవు. ద్రవిడ కర్ణాట మళయాళభాషలలో నంతకంటెలేవు. ఇదియే తెలుగు ద్విపదకావ్యప్రత్యేకత. సంస్కృతమున నుష్టుప్పువలె తెలుగున ద్విపద యను కూలమగు ఛందస్సు. తెనుగుభాషలో గల [2]ద్విపదకావ్య సూచికను నేనిదివఱకే వ్రాసి ప్రకటించియున్నాడను.

---

2. Annals of the Oriental Research Institute Madras University. Vol. IX & X. 1950-51.

వీరగీతములు

ఈ శాఖయందు - కాటమరాజు కథ కీ. శే. ప్రభాకరశాస్త్రిగారిచే పరిష్కృతమై ప్రకటితమైనది. పల్నాటి వీరచరిత్రము - ఇదివఱకు ప్రకటితమైనదిగాక తక్కినవి ముద్రితములు కావలెను.

గేయములు - ప్రజావాఙ్మయము

ఈ శాఖయే నేడు జానపదవాఙ్మయము అనుపేర దినదినాభివృద్ధి గాంచుచున్నది. ఈ వాఙ్మయమునుగూర్చి శ్రీ బి. రామరాజు ఎమ్. ఏ., గారు, ప్రశస్తపరిశోధనసల్పి "జానపదగేయవాఙ్మయము" అనుపేర నొక మహోద్గ్రంథము వ్రాసియున్నారు. ఈ శాఖను ప్రజావాఙ్మయశాఖయని చెప్పవచ్చును. ఇందు జానపదుల గేయములేకాక స్త్రీల పాటలుకూడ గలవు. కేవల ప్రాపంచిక విషయము మొదలు పరబ్రహ్మతత్త్వము వఱకునుగల జీవితసన్నివేశముల నీ గేయములు రసప్రపూర్ణములుగా నొనరించును. ఇందలిభాష భిన్నముగానున్నను, భావము లత్యున్నతములు. అతి గంభీరములు. ఈ గేయములలో చాలభాగము నేడు ముద్రితము లైనవి. ఇప్పుడిప్పుడే యీశాఖాప్రాముఖ్యత యెఱుకకు వచ్చుచున్నది.

పదవాఙ్మయము - సంకీర్తనలు

పద్యవాఙ్మయముకన్న పదవాఙ్మయమే ముందు పుట్టి నదని యాంధ్రకవితాపరిణామపరిశోధకుల సిద్ధాంతము. పదకవితనుండి పద్యకవిత- సంకీర్తనరచన యను రెండు మహా వాహిను లుద్భవిల్లినవి. పద్యకవిత, చంపూప్రబంధ కావ్య రూపములను దాల్చును. సంకీర్తనలు - లయతాళబద్ధమై, సంగీత వాఙ్మయములకుఁ జెందును. ఈ సంకీర్తన వాఙ్మయమునకు మూలపురుషులు తిరుపతిక్షేత్రమున సంకీర్తనాచార్యులు, తాళ్ళపాక అన్నమయ్యగారు. వీరు శ్రీ వేంకటేశ్వరునిపై పండ్రెండువేల కీర్తనలను పాడిరట. అందు మూడు వేలకుపైగా నిపుడు ముద్రితమైనవి. ఇవి సంగీతశాస్త్రజ్ఞులకే గాక సారస్వతజిజ్ఞాసువులకు పెన్నిధులు - ఇందలి పలుకు బళ్ళు - పదబంధములు — భక్తిపరతగూర్చి ప్రశంసించిన నది యొక పెద్దగ్రంథమగును. వీనితరువాత ప్రజాదరమును, రాజాదరమును పొందినవి భక్తశిఖామణి క్షేత్రయ్య పదములు. శృంగారరసగుళికలగు వీనిని తెలియని తెలుఁగు వాఁడుండరు. పదపరిశోధన దినదినాభివృద్ధిగాంచుచున్నది.

శతకములు

ఆంధ్రవాఙ్మయచరిత్ర రచన వెనుక శ్రీ సుబ్బారావు గారు ప్రత్యేకముగ నీ శాఖనుగూర్చి, "శతక కవులచరిత్ర" అనుపేర పరిశస్తవిమర్శక గ్రంథము రచించిరి. దానికి వారు వ్రాసిన "గ్రంథప్రవేశము" మిగుల విలువగలది. వీరేశ లింగము పంతులవారు విడిచిపెట్టిన కవులనుగూర్చి తెలుపు గ్రంథములలో శతకకవులచరిత్రము తొలిరచనము. ఇది యును పునర్ముద్రితమగుచున్నది. గాన విశేషముగ వివరణ మిచట యనవసరము.

———

వచనకావ్యములు

ఈ శాఖయందు ప్రత్యేకపరిశోధన జరిగినది. "ఆంధ్ర వచన వాఙ్మయము" అను గ్రంథమున, గద్యవచన భేద ములు, శాసనమునందలి వచనములు – దాక్షిణాత్యవచన గ్రంథములు – ఆంగ్లేయుల యేలుబడిలో వివిధశాఖలలో వెల సిన వచనరచనలు – విశేషలింగయుగము – ఇవి యన్నియు సమగ్రముగాఁ జర్చింపఁబడినవి. గ్రంథకర్త – నిడుదవోలు వేంకటరావు.

దండకములు.

ఈ శాఖనుగూర్చి పరిశోధన యింకను జరుగలేదు. దండకములలో భక్తి, శృంగార, చారిత్రక, సాంఘిక దండకములు గలవు. మనభాషలో నున్నన్ని దండకములు వేఱే భాషయందును లేవు. వీనిలో చాలవఱకు నముద్రితములు. గణపవరపు వేంకటకవి విద్యావతీదండకమును నేను ప్రథమముగాఁ బ్రకటించితిని. చూడుడు:— దండకములగూర్చిన నా వ్యాసము—పరిశోధన సం. 6. ఇంకను మన ప్రాచీనకావ్యకర్తలలో నన్నయమొదలు నిన్నటివరకుగల కవులందఱును దండకములు రచియించినవారే. ఆధ్యతనకాలమున కలుగోడు కరణము — అశ్వత్థ నారాయణరావుగారు రచించిన దండక రామాయణము, తెనుగు వాఙ్మయములోగల దండకములలోకెల్ల పెద్దది. దండకముల సంకలనముగూడ నిప్పటివఱకు జరుగలేదు.

అనేకార్ధగ్రంథములు

ఈ ప్రకరణమున నుదాహరింపబడిన – అయ్యగారి వీరభద్రకవి రాఘవయాదవపాండవీయము – ఆతని కృతి కాదు. అది వర్ధుల చింతామణిశాస్త్రియని ప్రసిద్ధికెక్కిన వర్ధుల నారాయణ విద్వత్కవీంద్రునిది. ఈతడు శ్రీ వర్ధుల చినసీతారామశాస్త్రిగారి గురువు – ఈ శాఖలో చేరదగిన మటికొన్ని కృతులు –

1. తంజావురి రఘునాథనాయకునికి కృతి – నైషధ పారిజాతీయము – కృష్ణాధ్వరి ప్రణీతము.

2. తిరుమల బుక్కపట్టణము వెంకటాచార్యులవారి అచలాత్మజాపరిణయము.

3. ఓరుగంటి సోమశేఖరకవి రామకృష్ణార్జున రూప నారాయణీయము.

4. శ్రీపాద వెంకటాచలకవి రామకృష్ణోపాఖ్యానము

పై వానిలో మొదటిది దక్షిణాంధ్రవాఙ్మయమునకు సంబంధించినది. అముద్రితము. తక్కినవి టీకలతోగూడ ప్రకటితములైనవి.

చిత్రబంధ కవిత్వరచనలు

చిత్రబంధ కవిత్వములు నన్నెచోడుని నాటనుండియు వెలసినవి. భారతకవులు – శ్రీనాథ యుగమునాటి కిన్నులు – ప్రబంధయుగమున కొంతమంది కవులు దీనిని చేపట్టలేదు. క్రీ. శ. 16 వ శతాబ్దినుండి ఈ కవిత విస్తరిల్లినది. ప్రబంధ రాజవేంకటేశ్వరవిలాసము, ప్రకృష్టబలరామ చరిత్రము అను రెండు గ్రంథములు – చిత్రబంధగర్భకవిత్వములకుఁ బుట్టినిండ్లని చెప్పనగును. ఈ సందర్భమున కీర్తిశేషులు మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారి "ప్రబంధ బంధ సంబంధ నిబంధనగ్రంథము"ను విస్మరింపఁజాలము. ఇందన్ని బంధములకు లక్షణములు గలవు. దీని వ్యాఖ్యానగ్రంథము కవితా వినోదకోశము. ఇందు లక్ష్యములు గలవు.

481

శాస్త్రీయ గ్రంథములు.

ఇందు పేర్కొనదగినవి - ఎచ్చటనుక లభ్యమైనవి

పద్యకృతులు :-

1. అప్పన చారుచర్య - ని. వేంకటరావుచే పరిష్కృతము
   క్రీ. శ. 13 వ శతాబ్ది ముద్రితము.
2. ఖడ్గలక్షణ శిరోమణి - నవనప్ప ,,
   క్రీ. శ. 18 వ శతాబ్ది.
3. ధనుశ్శాస్త్రము - అకలంకము కృష్ణమాచార్యుడు.
   కీ. శే. పరిభాకరశాస్త్రి పరిష్కృతము - ముద్రితము
4. అభినయదర్పణము - మాతృభూతయ్యకవి.
5. తాళదశ ప్రాణదీపిక - పోలూరి గోవిందకవి
   ముద్రితము.
6. రాగతాళచింతామణి - ,, ,,
7. భరతసారసంగ్రహము - చిల్లకూర దివాకరకవి.
   ముద్రితము.
8. బ్రహ్మవిద్యా సుధార్ణవము - పరమానందయతి
   (వేదాంతశాస్త్రము) ముద్రితము.

9 వ ప్రకరణము – అలభ్యకావ్యములు.

పరిబంధరత్నావళీయం దుదాహరింపఁబడిన కవులు – కావ్యములు. వీనిలో నేఁడు కొన్ని లభించినవి. కొన్నింటిని గూర్చి వివరములు తెలసినవి. వాని నిట పేర్కొందుము.

1. అన్నమయ్య, తాళ్ళపాక – తిరుపతి వేంకటేశ్వరశతకము ఇందుండి పరిబంధరత్నావళిలో నొకపద్యమే యుదాహృతమైనది. నేఁడు శతకమంతయు లభించినది. వావిళ్ళవారు నా పీఠికతోగూడ ముద్రించియున్నారు. (1952)

2. అప్పన – చారుచర్య–ఇది పూర్తిగ లభించినది. వావిళ్ళ ముద్రణము (1950)

3. ఎఱ్ఱయ – కూచిరాజు – ఇతని గ్రంథము సకలపురాణ సారము లభింపలేదు. సకల నీతి కథానిధానము అను గ్రంథము లభించినది. అది పాశ్చ్యలిఖిత పుస్తక 'భాండాగారమువారిచే ముద్రితము.

4. ఎఱ్ఱాప్రెగడ – లేక ఎఱ్ఱన – పెదపాటి – ఈతని మల్లాణచరిత్రము రెండు తడవలు ముద్రితమైనది.
   1. శృంగారగ్రంథమాల
   2. శృంగార కావ్యగ్రంథమండలి

5. తిమ్మయ - కుంటముక్కల - శైవాచారసంగ్రహము
ఈ గ్రంథము ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమువారిచే ముద్రితమైనది.

6. దుగ్గన - దగ్గుపల్లి -- నాసికేతూపాఖ్యానము-తృతీయాశ్వాసములో కొంత. ముక్త్యాల సరస్వతి పత్రికలో ముద్రితమైనది.

7. సూరయ్య - నూతనకవి - ధనాభిరామము - వావిళ్ళవారిచే నా పీఠికతో ముద్రితము (1950)

8. హరిభట్టు -- ఉత్తర నారసింహపురాణము - ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచే ముద్రితము.

ప్రబంధరత్నావళిలో "గ్రంథనామము కర్తనామము తెలియరానివి" అను శీర్షికగల పద్యములు (పుటలు 156-174) పరిశోధనమూలమున ప్రసిద్ధములైన, ఎఱ్ఱన నృసింహపురాణము, సింగన పద్మపురాణము, కాశీఖండము, పారిజాతాపహరణము మున్నగు గ్రంథములోనివేయని విస్పష్టముగాఁ దెలియుచున్నది. కాబట్టి వానిని యలభ్యవాఙ్మయ

ములోఁ జేర్చరాదు. మరియు ప్రబంధరత్నావళిలో నాయా కవుల శీర్షికలయం దిచ్చిన పద్యము లితరగ్రంథములలో కన్పట్టుచున్నవి. 65 పుటలో పెమ్మన – భావన అనిరుద్ధచరిత్ర మున పద్యము – 218. భైరవుని శ్రీరంగమహాత్మ్యము 2–241 లో నున్నది. 104 పుటలో మాధవుఁడు – ఘణిధవు. ప్రద్యుమ్నవిజయములో పద్యము 349 తపతీ సంవరణోపాఖ్యానము (గంగాధరకవి కృతము) 3–105 లో నున్నది. కాబట్టి యందలి పద్యములింకను జాగరూకతతో పరిశీలింపవలసియున్నవి.

లక్షణగ్రంథములు. వానివలనఁ దెలియుగ్రంథనామములు.

ఈ శీర్షికయందిచ్చిన పట్టికయందుగల గ్రంథములు కొన్ని లభించినవి. ఆ వివరముల నిచ్చుచున్నాను. (పుట 195 – 200)

1. అనంతచ్ఛందము – అనంతుఁడు – ఇది పూర్తిగ లభ్యమైనది. 1947 లో వావిళ్ళవారిచే నా పీఠికతోకూడ ముద్రితమైనది.

2. కవిగజాంకుశము – భైరవకవి – లభించినది. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలోను – వావిళ్ళవారిచేతను ముద్రితమైనది.

3. కవి సంజీవని – ముద్దరాజు రామన – వావిళ్ళ ముద్రణము.

4. కావ్యచింతామణి - తాతంభట్టు- గ్రంథములభ్యమైనది.

5. లక్షణసారసంగ్రహము - చిత్రికవి పెద్దనది. ఆంధ్రసాహిత్య పరిషత్తువారిచే ముద్రితము. పీఠికాకర్త ని. వేంకటరావు.

7. విద్వత్కవికర్ణరసాయన సకలవర్ణనాపూర్ణ రామాయణము. } చిత్రికవి రమణకవి - గ్రంథము ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోనున్నది.

7. లక్షణవిలాసము
8. లక్షణదీపిక
9. యాదవామాత్యచ్ఛందము } ,,

10. కూర్మపురాణము - మలయమారుతము మల్లనది కాదు రాజలింగకవిది. అది లభ్యము. అముద్రితము.

11. వీరరాఘవ శతకము - ఇదియే ఒంటిమెట్ట రఘువీర అయ్యలరాజు శతకము లభ్యము—ముద్రితము త్రిపురాంతకుఁడు

12. షడ్భాషాచంద్రిక. కర్త - చెఱుకూరి కొండుభట్టు. వాల్మీకి కాదు.

13. సాహిత్యచంద్రోదయ కర్త పేరు తెలియదు. చిత్రకవి పెద్దనకాదు.

14. శరభాంకుఁడు – ఇతఁడు శరభాంక లింగశతక కర్త. ఆ గ్రంథము లభ్యము – ముద్రితము.

ఇంకను ఆ పట్టికలో సాహిత్యరత్నాకరము, వ్యాకరణము (హరి) వ్యాకరణము (హేమచంద్ర) మొదలగు గ్రంథములు కేవలము సంస్కృతభాషలో నున్నవి కాని తెలుఁగున లేవు. మిగిలినవాని వివరణములకిట తావులేదు. లక్షణ గ్రంథములలో నుదాహృతములైన గ్రంథములనుగూర్చి యింకను పరిశోధన యెంతయేని జరుగఁదగియున్నది.

పుట 222.

సకలనీతిసమ్మతమునందలి గ్రంథముల పేళ్ళు.

I. ఈ క్రింది గ్రంథములు లభ్యములైనవి.

1. మహాభారతము – సభా, విరాటోద్యోగ, శాంతి, సౌప్తిక, ఆశ్రమవాస పర్వములు.
2. కుమారసంభవము – నన్నెచోడమహాకవి.
3. కవిజనాశ్రయము – మల్లియరేచన
4. నీతిసార ముక్తావళి – బద్దెన – బద్దెనీతులు.
5. కేయూరబాహుచరిత్ర – మంచెన.
6. మార్కండేయపురాణము – మారన.

7. చాపుచర్య – మంత్రియప్పన.
8. పద్మపురాణోత్తరఖండము – మడికి సింగన.
9. జ్ఞానవాసిష్ఠము లేక
వాసిష్ఠ రామాయణము. } ,,
10. శాలిహోత్రము – హయలక్షణవిలాసము –
మనుమంచిభట్టు.

II. గ్రంథములు లభ్యముకాక గ్రంథకర్తలపేళ్లు తెలిసినవి.

1. ముద్రామాత్యము – లక్కాభట్టు (క్షేమేంద్రుడు)
2. పురుషార్థసారము – శివదేవయ్య.
3. నీతిభూషణము – ఆంధ్రభోజుడు.
4. నీతిసారము – రుద్రభూపాలుడు.
5. నీతితారావళి – మడికి సింగన.

III. గ్రంథకర్తలపేళ్ళు తెలియదాని గ్రంథములు.

1. కామందకము – ఇందుండి పెక్కుపద్యము లుదాహృతములు. 2. పంచతంత్రము. 3. మిత్రనీతులు. 4. శ్రీరామాయణము. (నేడు ప్రాచీన రామాయణములలో నిందుదాహృతమైన పద్యము కానరాదు)
5. శ్రీగిరిశతకము.

IV. చాటువులు – అజ్ఞాతము అని గ్రంథకర్త యుదాహరించిన పద్యములు

పు రా ణ ము లు

పుట 264 – హరివంశముల కవులు.

సంస్కృత హరివంశమున నెట్టారైగడ విడిచిన భాగములను పూర్తిచేసిన కవి నేమాని భైరవావధాని. పారిజాతాపహరణము, ప్రభావతీ ప్రద్యుమ్నము మొదలగు కథాభాగములు గలిగిన యీ గ్రంథమింకను ముద్రితముకాలేదు. ప్రతి ఆంధ్రసాహిత్య పరిషత్తునందున్నది. హరివంశము ద్విపద తాళ్ళపాక పెదతిరుమలయ్యగారు రచించినది దొరకలేదు. హరివంశము – వచనము. – కొమాండూరి వేంకట రామానుజశర్మ. ముద్రితము.

పుట 267 : భారతము నెనుక – జైమిని – చమత్కార – చిత్రభారతములు వెలసినవి. వీనిలో చమత్కార భారతము కానరాలేదు. తక్కినవి లభ్యములు. క్రీ. శ. 1320 నాటికి పూర్తియైన భారతమునకు క్రీ. శ. 1650 ప్రాంతమున తిమ్మన – బాలసరస్వతి – సోమన – అనువువ్వుల కవులచే ద్విపదానువాదము కావింపఁబడినది. అది ముద్రితము.

కడచిన శతాబ్దిలో నీక్రింది మూలానుసార సంపూర్ణ భారత రచనలు వెలువడినవి. ఇట్టి భారత గ్రంథరచనకుఁ

ప్రబంధముఁడు

1. త్యాగరాజ మొదలి – జన్మముచే శుద్ధముగా తమిళుఁడు. సంస్కారముచే ప్రసిద్ధాంధ్రకవి.
(క్రీ. శ. 1833 – 1879)

2. ఆకుండి వ్యాసమూర్తి శాస్త్రి – మహాభారత నవనీతము. ఇం దాదిధారమాత్రము ముద్రితము.
(క్రీ. శ. 1860 – 1916)

3. కవిసార్వభౌము శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి – కృష్ణభారతము (క్రీ. శ. 1867 –)

పుట 269. జయంతి రామభట్టు అనుకవి తిక్కన నిర్వచనోత్తరరామాయణమున విడిచిపెట్టిన రామనిర్యాణ ఘట్టమును పూరించినాఁడు. గ్రంథము ముద్రితము కాలేదు.

పుట – 272. రామాయణగ్రంథసూచి.

ఆంధ్రవాఙ్మయములో రామాయణకథనుగూర్చి యన్ని శాఖలలోను రమారమి నాలుగువందల గ్రంథములు కలవు. వాని నన్నింటిని పేర్కొనుట దుస్తరము. అది ప్రత్యేకగ్రంథముగా నుండఁదగినది.

పుట – 274. భాగవతగ్రంథసూచి.

తెలుఁగులో భాగవతగ్రంథము నెవరెవరు వ్రాసిరో తెలుసుకొనుటకు, 1948 లో, వావిళ్ళవారు ప్రకటించిన

భాగవతమున నా పీఠికలో పై గ్రంథసూచిని సంపూర్ణముగా నిచ్చియున్నాఁడను.

ఇంకను అలంకారశాస్త్రగ్రంథములు, ఛందశ్శాస్త్ర గ్రంథములు మున్నగువానిని గూర్చి ప్రత్యేకముగా తెలుప వలసియున్నను గ్రంథవిస్తరభీతిని విరమించితిని. సంగ్రహముగా కొన్ని ముఖ్యవిషయములుమాత్రమే యిందు తెలుపఁ గలిగితిని. మనకు విశాలాంధ్రరాష్ట్రము వచ్చినను మన సాహిత్యముమాత్రము విశాల దృక్పథములో విస్తరిల్లుట లేదు. దీనికి నేటి మన సాహితీసంస్కృతుల ధోరణి, కేవలము వ్యక్తిగతమై, పాక్షికమై, సత్యాన్వేషకులైన సారస్వత క్షేత్ర కార్మికులకు సహజావరోధము కల్పించుచున్నది. ప్రస్తుతము మన వాఙ్మయక్షేత్రమెట్లున్నదో తెలుసుకొనుటకు శ్రీయన్. యస్. రావుగారు వ్రాసిన – "మనం – మన సాహిత్యం" అను వ్యాసము చదువఁగోరెదను.

ఈ సూచనతో గ్రంథములోని కొన్నింటికి గ్రంథ కర్త యభిప్రాయానుసారముగా సవరణలు, వివరణలు కావించినాడను. ప్రాజ్ఞులు మేలేర్చికొందురు గాక!

పత్రికల సమీక్షలు

★

ప్రముఖుల అభిప్రాయములు.

۱۱۸

473

THE GOVT. OF MADRAS

AN EXTRACT FROM THE MADRAS ADMINISTRATION REPORT, FOR THE YEAR 1920-21

LITERATURE & PRESS (1920—21)

Registration of Books 1920—21.

*"There were three noteworthy publications in Telugu. The most important was "The History of the Telugu Literature" by Mr. V. Subbarao. This production has been considered worthy of Government patronage and copies thereof are being purchased and distributed to important educational institutions."

Vide. Page 105 of Madras Administration Report. 1920—21.

U7M

PRESS OPINIONS.

(1) "Madras Mail" dated 24th March 1921.

"A History of the Telugu Literature" is a recent Telugu publication by Mr. V. Subba Row, with an introduction by Mr.C. Ramalinga Reddi, M. A., and deserves more than a passing notice. ** In it the Author has adopted a new and critical method of treatment of the subject and has given a succinct survey of the vast literature in Telugu. *** The work is interesting reading and will doubtless evoke much controversy in Telugu Literary Circles. *** The get up of the work is excellent and we heartily commend it to the Telugu reading public."

(2) "Madras Times" dated 30th December 1920.

"Pandit Vanguri Subba Row of the Telugu Research Institute, Pithapuram, has done a great service to the Telugu speaking public by bringing out his intersting and highly informing 'History of the Telugu Literature'. The work is probably the first of its kind in the Telugu Language and we are sure that a study of the Book will stimulate the production of similar works. * * * The whole subject is presented to the reader in a panoramic view which is at once interesting and instructive. * * * The language throughout is

simple, chaste, and elegant. The clear type and the elegant get up of the book leave nothing to be desired."

(3) "New India" dated 12th March 1921.

"Mr. Subba Row has already earned a name for himself in the literary circles of Andhra-Desa, and the publication of the Book under review, undoubtedly enhances his reputation as an honest and devoted worker in the cause of Telugu Literature. The book is a remarkable production in that it is the first of its kind and reveals the Author's laborious study, deep learning, ond penetrative insight into the things of the past. The writer appears to be in touch with the modern currents of thought as is evident from the Book itself. Mr. Subba Row does not content himself with casual and superficial observations, and hence his work bears the impress of accurate study and careful marshalling of facts *** Mr. Subbarao's book supplied a long felt need and gives an outline of the "History of the Telugu Literature" in simple and forcible style. ***. The get up of the Book is good. ***. The history of Modern Telugu Literature is a crying need, and it is hoped the Author will undertake this task also. Mr. Subba Rao deserves every encouragement and we wish him success."

(4) "Hindu" dated 14th January 1921.

" * * The book is also illustrated. An introduction by Mr. C. R. Reddi, M. A. (Cantab) Inspector-General of Education, Mysore Government, speaks highly of the pioneer work of the young Author. We hope the Book will be well appreciated by the Telugu Literary public and the Educational Authorities. The printing and get up of the book are excellent.

(5) "Justice" dated 14th January 1921.

" This is a general survey of ancient Telugu Literature in a short compass and is, generally speaking, interesting reading. It is in some respects, an improvement on its predecessors *** Mr. Subba Rao's work may be read with some profit by elderly readers."

(6) "Andhra Patrika" writes.

" It is commendable that Mr. Subba Row gathered all the information and grouped it in a readable form. Though everybody does not fall in with the Author's views, we cannot deny that he paved a Royal Road in his work for the construction of the History of Literature"

477

OPINIONS OF EMINENT SCHOLARS.

(1) Mr. S. Kuppuswami Sastri, M. A., F. M. U. Professor of Sanskrit and Comparative Philology, Presidency College and Curator, Government Oriental Mss. Library, Madras.

"I have tried to acquaint myself with the contents of Mr. Vanguri Subba Rao's "History of the Telugu Literature" and I am very fovourably impressed with the value of the work as a contribution to the Literary History of South India. In his endeavours to give a connected, readable and interesting account of the growth of the Telugu Literature, the author appears to have been considerably more successful than his predecessors in the same sphere and deserves a substantial encouragement at the hands of all lovers and patrons of the Telugu Literature."

(2) Rao Bahadur H. Krishna Sastri, B. A.,

Government Epigraphist for India, Madras.

"Mr. Vanguri Subba Rao has produced a veay readable little Book entitled a "History of Telugu Literature." It is full of interesting Chapters which cover a vast field of enquiry. * * * On the whole the book is admirably written. It is highly methodical and richly deserves the encomiums which the Scholarly

introduction of Mr. C. Ramalinga Reddi has bestowed upon it."

(3) Sri Mahopadhyaya Vedam Venkatraya Sastri Garu, Ex-Chairman, Telugu Board of Examiners, Oriental Title Examinations, University of Madras.

" This Book is useful in several ways, Such work in Telugu is a crying need for many years. It may be considerd that "lives of Poets" as flowers and this work as a fruit of the creeper, our mother tongue. This book as if by clairvoyance hereafter reveals wonders of our old Literature. The book is all merit and those who encourage it, will be doing their right duty."

(4) K. V. Lakshmana Rao Pantulu Garu, M. A., Editor, Telugu Encyclopaedia, Madras.

"There are no devotees of Telugu Literature because now-a-days it does not pay. Hence nobody even reads it. Yet you collected with perseverance and read with patience, all the books in Telugu, printed and unprinted, and wrote a very logical history of every praise. This prize of yours to Andhras is worth every praise. There are hitherto "lives of Poets" but there was no history of Telugu Literature. You did your best to remove that want. Your book may

be prescribed as a Text Book for proper standards and I belive the Educational Department and the University of Madras will give you proper encouragement."

(5) Mr. Jayanti Ramayya Pantulu, B. A., B. L. Chairman, The Telugu Academy and Member, Imperial Legislative Assembly.

"I know your work is dictated by a genuine love of Telugu literature and I hope that this love will lead you to higher performance in the field."

"I have read Mr. Vanguri Subba Rao's "History of the Telugu Literature" with much interest. This is the first attempt to trace the course of the history of the Telugu Literature and as such it is to be welcomed by lovers of that Literature. The author has brought together much of what has been said on the subject elsewhere, and has presented it in a readable form. The style is simple and fluent if some what prolix. ** The book on the whole is creditable to the author and I hope it will secure for him such encouragement as will prove an incentive for further work in this field.

(6) Mr. M. Ramakrishna Kavi, M. A. Assistant Curator, Oriental Manuscripts Library and

Chairman, Telugu Board of Examiners, University of Madras.

"I am extremely pleased with your production as it is almost the first attempt to view the Telugu Literature in the light in which you have represented. *** Your work which purports to be only a general survey of the development of the Literature, speaks of some latent capacity in you, which, if properly encouraged and generously applied, can accomplish the desideratum. * * * I hope God and the Telugu Public as well will give you strength and encouragement for the accomplishment of still greater deeds."

Note :-

Several other Eminent scholars spoke very high of the merits of this book. Opinions on this Revised Edition will be published in the next Edition. — Publishers.

BCÎ

AOUA 105 B 164

BC

★
★★

రెండవ ఎడిషన్

పండిత వంగూరి సుబ్బారావు పంతులు గారి

శతక కవుల చరిత్రము

నాలుగు భాగములు

* 200 పైగా శతక కవుల వివరములు
* వందలకొలది శతకముల వివరములు
* ప్రతి శతకమునుండి ఏరిన పద్యరత్నములు
* చిత్రపట సంశోభితము

మదరాసు యూనివర్సిటీ ఆంధ్రశాఖాధ్యక్షులగు

శ్రీ నిడుదవోలు వేంకటరావు, ఎం. ఏ., గారి

పీఠిక, అనుబంధాది సవరణలతో

మంచి గ్లేజు కాగితము — చక్కని ముద్రణము

అందమైన జాకెట్‌తో — వెల రు. 10–0–0

పోస్టేజీ అదనము

ప్రకాశకులు:

కమల కుటీర్ (ప్రెస్ అండ్ పబ్లికేషన్స్)

నరసాపురము (ప. గోదావరి జిల్లా)

★★
★

మనము హిందీపుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం పేరు	ఆంధ్రవాఙ్మయ చరిత్రము
రచయిత పేరు	
రచయిత చేసినది	
పేజీలు విడదీసినది	
మ్యాప్ చేసినది	
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిశీలనము	
టైపింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిష్కృతి	good